# SOCIAL DISORGANISATION & CRIMINOLOGY (DSOC25)

# (MA - SOCIOLOGY)


## ACHARYA NAGARJUNA UNIVERSITY

### CENTRE FOR DISTANCE EDUCATION

NAGARJUNA NAGAR,

GUNTUR

ANDHRA PRADESH

# SOCIAL DISORGANISATION AND CRIMINOLOGY

## (DSOC24)

## (M.A. SOCIOLOGY)


## ACHARYA NAGARJUNA UNIVERSITY

### CENTRE FOR DISTANCE EDUCATION

NAGARJUNA NAGAR,

GUNTUR

ANDHRA PRADESH

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| **యూనిట్ 1 : పాఠం - 1.1** | సామాజిక అవ్యవస్థ - సామాజిక అవ్యవస్థ భావనలు | 1 - 4 |
| **యూనిట్ 1 : పాఠం - 1.2** | సామాజిక అవ్యవస్థ - వివిధ విశ్లేషణ రీతులు | 1 - 4 |
| **యూనిట్ 1 : పాఠం - 1.3** | వైయక్తిక అవ్యవస్థ | 1 - 5 |
| **యూనిట్ 1 : పాఠం - 1.4** | కుటుంబ అవ్యవస్థ | 1 - 6 |
| **యూనిట్ 2 : పాఠం - 2.1** | నేరశాస్త్రం - సిద్ధాంతాలు | 1 - 7 |
| **యూనిట్ 2 : పాఠం - 2.2** | విచలనం - అపరాధం, నేరం - భావనలు | 1 - 7 |
| **యూనిట్ 2 : పాఠం - 2.3** | నేరశాస్త్రం-దృక్పథాలు : ప్రామాణిక, నూతన ప్రామాణిక, సకారాత్మక మరియు జైవిక, మనోవైజ్ఞానిక మరియు ఆర్థిక దృక్పథాలు | 1 - 9 |
| **యూనిట్ 2 : పాఠం - 2.4** | నేరశాస్త్రం - సామాజిక దృక్పథం | 1 - 8 |
| **యూనిట్ 3 : పాఠం - 3.1** | నేరముల అంశములు మరియు నేరస్థుల పద్ధతులు | 1 - 12 |
| **యూనిట్ 3 : పాఠం - 3.2** | నేరముల రకములు - స్వభావము మరియు వ్యాప్తి | 1 - 5 |
| **యూనిట్ 3 : పాఠం - 3.3** | నేరస్థుల తెగలు | 1 - 6 |
| **యూనిట్ 3 : పాఠం - 3.3** | నేరస్థుల తెగలు (పార్ట్ 1లో ముద్రించిన 3.3 పాఠం తరువాయి) | 1 - 3 |
| **యూనిట్ 3 : పాఠం - 3.4** | బాలనేరాలు | 1 - 16 |
| **యూనిట్ 4 : పాఠం - 4.1** | శిక్ష- ఉద్దేశ్యములు-మారుతున్న ధోరణులు | 1 - 14 |
| **యూనిట్ 4 : పాఠం - 4.2** | శిక్ష - సిద్ధాంతాలు | 1 - 8 |
| **యూనిట్ 4 : పాఠం - 4.3** | నేరస్థుల సంస్కరణ పరిపాలన విధానము | 1 - 10 |
| **యూనిట్ 4 : పాఠం - 4.4** | జైళ్ళ - జైలు వ్యవస్థ మరియు సంస్కరణలు | 1 - 8 |
| **యూనిట్ 5 : పాఠం - 5.1** | ప్రొబేషన్, పెరోల్ మరియు రిమాండ్ గృహాలు | 1 - 8 |
| **యూనిట్ 5 : పాఠం - 5.2** | బాల నేరస్థుల సంస్కరణ పాఠశాలలు | 1 - 4 |
| **యూనిట్ 5 : పాఠం - 5.3** | బహిరంగ కారాగారాలు | 1 - 4 |
| **యూనిట్ 5 : పాఠం - 5.4** | భారతదేశంలో చికిత్సానంతర రక్షణ సేవలు | 1- 4 |
| **యూనిట్ 6 : పాఠం - 6.1** | సామాజిక సమస్యలు - నిరోధం, పునరావాసం | 1 - 7 |
| **యూనిట్ 6 : పాఠం - 6.2** | వేశ్యావృత్తి | 1 - 6 |
| **యూనిట్ 6 : పాఠం - 6.3** | మాదక ద్రవ్యాల వ్యసనం | 1 - 6 |
| **యూనిట్ 6 : పాఠం - 6.4** | సామాజిక విపత్తు, నిర్వాసితత్వం | 1 - 5 |

**పాఠం - 1.1**

# యూనిట్ - 1

## సామాజిక అవ్యవస్థ (Social Disorganisation)

## సామాజిక వ్యవస్థ - సామాజిక అవ్యవస్థ భావనలు

### 1.1.0 లక్ష్యాం:

సామాజిక వ్యవస్థ, సామాజిక అవ్యవస్థల నిర్వచనవాన్ని వివరించడం, వీటి మధ్య గల తేడాలను తెలియజేయడం ఈ పాఠం యొక్క ఉద్దేశ్యం.

### విషయక్రమం:

**1.1.0. లక్ష్యం**

**1.1.1. పరిచయం**

**1.1.2. సామాజిక వ్యవస్థాపన**

**1.1.3. సామాజిక అవ్యవస్థ**

**1.1.4. ప్రక్రియగా సామాజిక అవ్యవస్థత**

**1.1.5. సామాజిక అవ్యవస్థత - లక్షణాలు**

**1.1.6. సామాజిక నిర్మితిలో మార్పు**

**1.1.7. సారాంశము**

**1.1.8. పదకోశం**

**1.1.9. నమూనా ప్రశ్నలు**

### 1.1.1. పరిచయం:-

సమాజ శాస్త్రజ్ఞులు సమాజంలోని సమస్యలను వివరించడంలోను, అసమయోజన పరిస్థితులను తెలియజేయడంలోను, సామాజిక అవ్యవస్థత అనే పదాన్ని ఉపయోగించడం జరుగుతుంది. సాధారణంగా ఒక క్రమం కాని, విధానం కాని విచ్ఛిన్నం కావడాన్ని అవ్యవస్థ అని అంటారు. మానవ సంబంధాల రీతులలో, విధానాలలో కలిగే భంగపాటును సామాజిక అవ్యవస్థత అని పేర్కొనవచ్చు. సామాజిక అవ్యవస్థత అనే భావనను హెగెల్, కారల్ మార్క్స్, చార్లెస్ డార్విన్ మొదలైన శాస్త్రజ్ఞుల రచనలలో వ్యక్తమయింది. మొట్ట మొదటి సారిగా ఈ భావనను డబ్ల్యు, ఐ.థామస్, ఫ్లొరియన్ అనే శాస్త్రవేత్తలు ప్రవేశపెట్టినారు. ప్రస్తుతం అమలులో ఉన్న ప్రవర్తన నిబంధనల ప్రభావము వ్యక్తుల మీద తగ్గడమే సామాజిక అవ్యవస్థత అని వారు పేర్కొన్నారు.

సామాన్య మానవుడు జీవితంలో అత్యధిక సంతోషాన్ని పొందడానికి వ్యవస్థిత సమాజానికే మొగ్గు చూపుతాడు. అయితే మానవుడే వివిధ కారణాలతో సామాజిక అవ్యవస్థత అవ్యవస్థత ఏర్పడటానికి కారణమవుతున్నాడు. సమాజము నిరంతరం మారుతూ వుంటుంది. మార్పు చెందని సమాజమంటూ ఏది లేదు. అయితే సమాజానికి, సమాజానికి పరివర్తన చెందుతున్న తీరులో, స్వభావంలో తేడాలుంటాయి. సమాజములో మార్పు చెందని భాగాలు, సంస్థలు సమస్యలకు లోనవుతాయి. దీని ప్రభావము వ్యక్తులపై అధికంగా ఉంటుంది. అందువల్ల వ్యక్తులు సర్దుబాటు చేసుకోలేక అవ్యవస్థతకు లోనవుతారు. సమాజములోని అధిక సంఖ్యాకులైన వ్యక్తులు మారుతున్న పరిస్థితులను తగిన సర్దుబాటు చేసుకోకుంటే అది సామాజిక అవ్యవస్థతకు దారి తీస్తుంది. దీని ఫలితంగా వ్యక్తిగతముగా, కుటుంబపరంగానే కాకుండా సామాజికగా ఎన్నో సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదముంది. ఏ సమాజమైన నూటికి నూరు పాళ్లు వ్యవస్థితంగా లేదా అవ్యవస్థతగా ఉండదు. అయితే ప్రతి ఒక్కరు సంతోషకరమైన జీవితానికి వ్యవస్థిత సమాజానికే ప్రాధాన్యతనిస్తారు.

### 1.1.2. సామాజిక వ్యవస్థాపన (Social Organisation):

సామాజిక నిర్మితిలో ఉన్న సమూహాల విభాగాలూ, సంస్థల విభాగాలు పరస్పర సహకారంతో, పరస్పర అధారంతో సామాజిక

సమైక్యత కోసం కలిసి ఉండటమే సామాజిక వ్యవస్థాపన. సమాజములో సభ్యులు పరస్పర సంబంధం కలిగి, సామాజిక సమైక్యత, ఏకత్వం కోసం కృషి చేస్తారు. సమాజములో విధించబడిన కట్టుబాట్లు, విలువలు, రీతులు, విధులు, చట్టంతో సమిష్టి చైతన్యం వలన సాధించవచ్చు.

### 1.1.3 సామాజిక అవ్యవస్థ (Social Disorganisation):

సమాజములోని వివిధ విభాగాల మధ్య సమన్వయలోపం వల్ల సామాజిక సమైక్యత బలహీన పడుతుంది. దీని ఫలితమే సామాజిక అవ్యవస్థ. ఎమిలీ దుర్క్‌హైమ్ అనే సమాజ శాస్త్రవేత్త సమాజంలో నైతిక బలం లోపించినప్పుడు అనియతి (Anomic) ఏర్పడుతుందని, ఫలితంగా ప్రజలు వివిధ రకాల నేరాలకు, సంఘ వ్యతిరేక పనులకు పాల్పడి సామాజిక అవ్యవస్తకు కారణమవుతారని పేర్కొన్నాడు. సమాజంలో ఉన్న వ్యక్తుల మధ్య సౌభ్రాతృత్వం ఏకత లేకపోవడంవల్ల ఏర్పడిన అసమతౌల్యస్థిని సామాజిక అవ్యవస్థగా దుర్క్‌హైమ్ నిర్వచించినాడు.

ఒక సమూహనికి చెందిన సభ్యుల మధ్య సంబంధాలకు భంగం కలిగితే అది సామాజిక అవ్యవస్థకు దారి తీస్తుందని మవురర్ (Mouer) భావించాడు. అదే విధంగా ఎలియట్ మరియు మెరిల్ అనే శాస్త్రవేత్తలు, ఏదైన సమూహానికి చెందిన సభ్యుల మధ్య సంబంధాలు దెబ్బ తిన్నప్పుడు సామాజిక అవ్యవస్థ ఏర్పడుతుందని అభిప్రాయ పడినారు. థామస్ (Thomas) అవ్యవస్థ అంటే సమాజంలో కలిగే తీవ్రమైన మార్పుల ఫలితమని ఆధునిక జనాభా లేదా అల్పజనాభా, సాంకేతిక మరియు భౌతిక సంస్కృతిలో మార్పులు అవ్యవస్థతకు కారణమవుతుందని అభిప్రాయపడినాడు.

పవిత్ర విలువల క్షీణత, వ్యక్తిత్వం అభిరుచులు, అలవాట్లలో మార్పు వ్యక్తిగత స్వేచ్ఛ, హక్కుల ప్రాధాన్యత, ప్రజలలో వైధర్మ్యత, సరస్పర అపనమ్మకం, అశాంతి మొదలైనవి సామాజిక అవ్యవస్థతకు చిహ్నాలుగా ఫారిస్ (Faris) గుర్తించాడు. అదే విధంగా ఇతర సామాజిక శాస్త్రజ్ఞులుకూడ, అధిక శాతంలో విడాకులు, అక్రమ సంతానం, పరిత్యాగము ఆత్మహత్య, తాగుబోతుతనము, నేరము, అపరాధ ప్రవర్తన వంటివి సామాజిక అవ్యవస్థ చిహ్నాలుగా పేర్కొన్నారు.

### 1.1.4 ప్రక్రియగా సామాజిక అవ్యవస్థత (Social Disorganisation is a Process)

సమాజ శాస్త్రజ్ఞుల అభిప్రాయంలో సామాజిక అవ్యవస్థత అనేది వ్యాధికాదు. ఇది ఒక సహజమైన ప్రక్రియ. ఏ సమాజంకూడా పూర్తిగా వ్యవస్థితమై కాని, పూర్తిగా అవ్యవస్థితమై కాని ఉండదు. సామాజిక అవ్యవస్థిత ప్రస్తుతం ఉన్న వ్యవస్థను తాత్కాలికంగా భంగపరచవచ్చు. తిరిగి నూతన వ్యవస్థ ఏర్పాటానికి వీలు కల్పిస్తుంది. సమాజములోని రోగగ్రస్తమైన అంశాలకు సామాజిక అవ్యవస్థ అద్దం పడుతుంది. దీని ద్వారా వ్యాధి (సమస్య) కారకాలను గుర్తించటానికి, పరిష్కరించటానికి అది మొత్తం సమాజాన్ని కబళించకుండా కాపాడటానికి వీలుంటుంది.

### 1.1.5 సామాజిక అవ్యవస్థత - లక్షణాలు :

సామాజిక అవ్యవస్థత లక్షణాలను తెలుసుకొకుండ దాని స్వభావాన్ని అర్థం చేసుకోలేము. సంస్థల మధ్య, కట్టుబాట్లతోను సంఘర్షణ, విధి నిర్వహణలో మార్పులు, సమాజ నిర్మితులలో మార్పులు వ్యక్తిగత చింతన మొదలైన ముఖ్య లక్షణాలను సామాజిక అవ్యవస్థ కలిగి ఉన్నది.

**కట్టుబాట్లుతో, సంస్థలతో సంఘర్షణ** - ప్రతి సమాజంలోను సభ్యుల జీవితం సాఫీగా గడిచిపోవటానికి కొన్ని సంస్థలు, కట్టుబాట్లు ఉంటాయి. కాలం గడుస్తున్న కొద్ది, సభ్యుల అవసరాలను సంతృప్తి పరచటంలో అవి విఫలం కావటంతో వాడుకలో వాటి అవసరం ఉండదు. ప్రస్తుతం ఉన్న సిద్ధాంతాల, అలోచనల తేడాల వల్ల నూతన సిద్ధాంతాలు, కొత్త సంస్థలు ఏర్పడతాయి. దీని వలన సమాజము విచ్ఛిన్నమై వివిధ సమూహలు గావిడ పోతుంది. ఫలితంగా ప్రాచీన కట్టుబాట్లకు, ఆధునిక సామాజిక న్యాయ సూత్రాలకు మధ్య ప్రాచిన ఆధునిక సంస్థల మధ్య సంఘర్షణలు ఏర్పడతాయి. సామాజిక ఐక్యత దెబ్బతిని అవ్యవస్థతకి దారి తీస్తుంది. ఆధునిక సమాజంలో దీనిని గమనించవచ్చు. ఒక వైపు కుల వ్యవస్థను సమర్థించే వాళ్లుంటే మరోవైపు తీవ్ర నిరసన వ్యక్తంచేసే విమర్శకులు ఉన్నారు. వివిధ సామాజిక సంస్థలు, చట్టాలకు సంబందించిన విడాకులు, స్త్రీవిద్య, ఉమ్మడి కుటుంబం, కుటుంబ నియంత్రణ,

వివాహానికి అర్హత, అంటరానితనం, వితంతు పునర్వివాహము మొదలైన వివిధ విషయాలలో వాదోపవాదాలు నెలకొని ఉన్నాయి.

**సమూహాల మధ్య విధుల బదిలీ** - వ్యవస్థీకృతమైన సమాజంలో ప్రతి సమూహానికి విధులను నిర్దేశించటం జరిగింది. సమాజం నిరంతరం మార్పుకి లోనవుతుంది. సమూహాల మధ్య విధులు ఎల్లకాలము ఒకేలా ఉండవు దీనిలో మార్పు ఖచ్చితంగా వస్తుంది. ఒక సమూహం చేసే పనులు వేరొక దానికి బదిలీ చేయటం జరుగుతుంది. వివిధ సమూహాలు నిర్వహించే విధులు సరిగా నిర్వహించక పోవడం అవ్యవస్థతకు దారి తీస్తుంది. సామాజిక అవ్యవస్థతని ప్రోత్సహించటానికి విధుల బదిలీ సహకరిస్తుంది.

**వ్యక్తిగత స్వేచ్ఛ** - వ్యవస్థీకృత సమాజంలో వ్యక్తి విధులు సమాజ వ్యవస్థపై ఆధారపడి నిర్ణయింపబడతాయి. సామాజిక పరంగా వివాహం, కుటుంబం, వృత్తి మొదలైవన్ని కొన్ని నిర్దేశించిన విధానాలకు లోబడి ఉంటాయి. అయితే ఆధునిక యుగంలో వ్యక్తి తన ఇష్టాలకు ప్రాధాన్యతనివ్వటం, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొవడం వల్ల సామాజిక అవ్యవస్థ ఏర్పడటానికి కారణమవుతుంది.

**1.1.6. సామాజిక నిర్మితిలో మార్పు** - సమాజంలోని సభ్యులు సంస్థల విధి నిర్వహణ, స్థాయిలో కలిగే మార్పునే సామాజిక నిర్మితిలో మార్పుగా చెప్పవచ్చు. కాలము గడిచే కొద్ది సామాజిక విలువలలో, ఆలోచనలతోపాటు విధులలోను, స్థాయిలో కూడా మార్పులు చోటు చేసుకొవడం వలన సామాజిక అవ్యవస్థకి దారి తీస్తుంది. సామాజిక వ్యవస్థ మరియు అవ్యవస్థ రెండు పరస్పర విరుద్ధమైన ప్రక్రియలు. వీటి మధ్య ఉన్న తేడాలను తెలుసుకుందాం.

| సామాజిక వ్యవస్థ | | సామాజిక అవ్యవస్థత |
|---|---|---|
| 1. ఏక గ్రీవత | - | బహుళాంశ అభిప్రాయాలు. |
| 2. సాధర్మ్యత | - | వైధర్మ్యత |
| 3. పరస్పర విశ్వాసం | - | పరస్పర అపనమ్మకం |
| 4. వైఖరి, ప్రయోజనాలలో ఒకే విధమైన పోలిక | - | వ్యక్తిత్వం, వైఖరి, ఆసక్తులలో వైవిధ్యం |
| 5. తెలివి తేటలతో కూడిన ప్రవర్తన | - | అతితెలివితో ప్రవర్తన |
| 6. విధులకు ప్రాధాన్యత | - | హక్కులకు ప్రాధాన్యత |
| 7. పవిత్ర అంశాల రక్షణ | - | పవిత్ర అంశాల విధ్వంసం |
| 8. నిజాయితీ | - | డంభము, నిజాయితీ లోపించటం |
| 9. శాంతి, సంతోషము | - | అశాంతి, విచారము |
| 10.అంతస్థు, కార్యక్రమాల సమన్వయము | - | అంతస్థు కార్యాలలో పరస్పర విరుద్ధం |
| 11. విధి నిర్వహణలో స్పష్టత | - | విధి నిర్వహణలో స్పష్టత లోపించటం |
| 12. కట్టుబాట్లలో పొందిక | - | కట్టుబాట్లలో సంఘర్షణ |
| 13. సంస్థల మధ్య సమన్వయం | - | సంస్థల మధ్య సంఘర్షణ |
| 14. ఉపకరణ, ప్రతీకల వ్యవస్థ సత్ సంబంధం | - | ఉపకరణ ప్రతీకల వ్యవస్థ సరిగా లేకపోవడం |
| 15. సామాజిక నియంత్రణ బలంగా ఉండటం | - | సామాజిక నియంత్రణ లోపించటం |
| 16. సమాజానికి వ్యక్తికి మధ్య సర్దుబాటు | - | సమాజానికి వ్యక్తికి మధ్య సంఘర్షణ |
| 17. సామాజిక చట్టాల పట్ల గౌరవం | - | సామాజిక చట్టాల పట్ల అగౌరవం |
| 18. సమాజంలో వివిధ అంగాల పట్ల సర్దుబాటు | - | సమాజంలోని వివిధ అంగాల పట్ల సంఘర్షణ |

పైన పేర్కొన్న విధంగా సామాజిక వ్యవస్థ సామాజిక అవ్యవస్థతకి పూర్తి విరుద్ధం. సామాజిక వ్యవస్థ సమైకత సాధనమైతే, అవ్యవస్థత అసమైక్యత సాధనంగా ఉంది.

### 1.1.7. సారాంశము:

సామాజిక వ్యవస్థ లేదా వ్యవస్థాపన అంటే సామాజిక నిర్మితిలో ఉన్న సమూహాలు, పరస్పర సహకారంతో, పరస్పర ఆధారంతో కలిసి ఉండటమే. సామాజిక సమైక్యతే దాని ప్రధాన ఉద్దేశం. కట్టుబాట్లు, విలువలు, విధానాలు చట్టాలకు ఉన్న సమిష్టి చైతన్యంతోనే సామాజిక వ్యవస్థాపన సాధ్యపడుతుంది.

సమాజంలోని సభ్యుల మధ్య సామాజిక స్పృహ లోపం, అసమత్వాల స్థితి నెలకొనడమే సామాజిక అవ్యవస్థ అని దుర్ఖైమ్ అనే సమాజ శాస్త్రజ్ఞుడు అభిప్రాయ పడినాడు.

సామాజిక అవ్యవస్థత అనేది ఒక ప్రక్రియ. సంస్థలూ, కట్టుబాట్లలో సంఘర్షణ, ఒక సమూహానికి చెందిన విధులలో, కార్యక్రమాలలో మరో సమూహనికి బదిలీ చేయ్యడం, సామాజిక నిర్మితిలో మార్పు వ్యక్తిగత వాదం మొదలైనవన్ని సామాజిక అవ్యవస్థత లక్షణాలుగా చెప్పవచ్చు.

కట్టుబాట్లు, విలువలూ పవిత్ర అంశాల పతనం కావటం, వ్యవక్తిగత స్వేచ్ఛకి హక్కులకి ప్రాధాన్యత పెరగడం, తెలివి తక్కువ ప్రవర్తన, వైధర్మ్యత, పరస్పర అవిశ్వాసం, అశాంతి, విడాకుల సంఖ్య అధికం కావడం, అక్రమ సంతతి, ఆత్మహత్య, తాగుబోతు తనం, విచలిత ప్రవర్తన నేర ప్రవృత్తి - ఇవన్ని సామాజిక అవ్యవస్థత చిహ్నాలుగా పేర్కొనవచ్చు.

సామాజిక వ్యవస్థ, సామాజిక అవ్యవస్థత రెండు పరస్పర విరుద్దమైనవి. ఒకటి సామాజిక సమైక్యతకైతే మరొకటి అనైక్యతకు సాధనాలుగా ఉన్నాయి.

### 1.1.8. పదకోశం (Glossary):

సామాజిక వ్యవస్థ (Social Organization)
సామాజిక అవ్యవస్థత (Social Disorganization)
సామాజిక సమైక్యత (Social Integration)
సామాజిక ఏకత్వం (Social Solidarity)
అనియతి (Anomic)
కట్టుబాట్లు (Mores)
తెలివి తక్కువ ప్రవర్తన (Hedonistic Behaviour)

### 1.1.9. నమూనా ప్రశ్నలు:

1. సామాజిక అవ్యవస్థతని నిర్వచించి, సామాజిక వ్యవస్థ మరియు అవ్యవస్థత గల తేడాలను పేర్కొనుము.
2. సామజిక వ్యవస్థా, అవ్యవస్థతల భావనలను క్లుప్తంగా వివరించండి.
3. సామాజిక అవ్యవస్థ లక్షణాలను సంక్షిప్తంగా విశదీకరించండి.
4. క్రింది లఘు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
   (అ) సామాజిక ఆవ్యవస్థత
   (ఆ) సామాజిక వ్యవస్థ
   (ఇ) సామాజిక వ్యవస్థ మరియు అవ్యవస్థతలు మధ్య తేడాలు
   (ఈ) సామాజిక అవ్యవస్థత చిహ్నాలు.

**పాఠం - 1.2**

# సామాజిక అవ్యవస్థ - వివిధ విశ్లేషణ రీతులు

## (Study of Social Disorganisation - Approaches)

### 1.2.0 లక్ష్యం:

సామాజిక అవ్యవస్థ విశ్లేషణలో వివిధ రీతులను వివరించడం, సామాజిక అవ్యవస్థకు గల కారణాలను, పర్యావసానాలను తెలియజేయడం ఈ పాఠం యొక్క ఉద్దేశ్యం.

### విషయక్రమం:


**1.2.0 లక్ష్యం**

**1.2.1 పరిచయం**

**1.2.2 సామాజిక విశ్లేషణ - రీతులు**

**1.2.3 సామాజిక విశ్లేషణ - కారణాలు**

**1.2.4 సామాజిక విశ్లేషణ - పర్యవసానాలు**

**1.2.5 సారాంశము**

**1.2.6 పదకోశం**

**1.2.7 నమూనా ప్రశ్నలు**


### 1.2.1 పరిచయం:-

సామాజిక సమస్యల విశ్లేషణలో ఏకకోణ విశ్లేషణ లేదా బహుముఖ విశ్లేషణ సహకరిస్తుంది. సామాజిక సమస్య ఏర్పడటానికి గల వివిధ కారణాలను విశ్లేషించటంలో బహుముఖ విశ్లేషణ పద్ధతి సరైనది. డా.మవురర్ అనే శాస్త్రజ్ఞుడు సామాజిక అవ్యవస్థత అధ్యయానికి ఐదు ప్రధాన పద్దతుల్ని సూచించారు. అవి సామాజిక సమస్యల రీతి, జైవిక, మానసిక, రీతి, భౌగోళిక రీతి, సాంస్కృతిక రీతి, సూక్ష్మ-స్థూల దర్శన రీతి లేదా అవయవ రీతి. వీటితో పాటు ప్రకార్యవాదులు, నిర్మితి వాదులు, పరస్పర చర్యవాదులు సామాజిక అవ్యవస్థతను సామాజిక దృష్టితో విశ్లేషించారు. దీనివల్ల సామాజిక అవ్యవస్థ కారణాలను, ప్రభావాన్ని అర్థం చేసుకోవటానికి వీలు కలుగుతుంది.

### 1.2.2 రీతులు(Approaches)

**సామాజిక సమస్యల రీతి**(Social Problems Approach)

సామాజిక సంక్షేమానికి, ఉద్ధరణకి పెద్దపీట వెయ్యడం ద్వారా సమస్యలను పరిష్కరించవచ్చునేది ఈ రీతి ప్రత్యేకతగా గమనించవచ్చు. సమిష్ఠి కృషితో సమస్యలు పరిష్కరించటానికి ఈ రీతిలో ప్రాధాన్యతనిస్తారు. వ్యక్తులు, సమూహాలు సామాజిక పరిస్థితులకు అనుగుణంగా సర్దుబాటు చేసుకోలేకపోవడాన్ని అసమయోజనము (Mal-adjustment) అంటారు. సామాజిక సమస్య లక్షణంగా ఉన్న దీనిని సరిచెయ్యడం ద్వారా అవ్యవస్థను మార్చవచ్చు.

**జైవిక మానసిక రీతి** (Bio-Psychological Approach)

వివిధ జాతుల కలయికతో తక్కువ, ఎక్కువ స్థాయిలు నిర్ధారింపబడటం జైవిక - మానసిక ఒత్తిడులు, లోపాలు ఏర్పడటంవల్ల సామాజిక అవ్యవస్థకు దారి తీస్తుందని ఈ రీతి తెలియజేస్తుంది. అయితే శాస్త్రీయంగా చేసిన అధ్యయనాలు దీనిని తిరస్కరించాయి.

**భౌగోళిక రీతి** (Geographical Approach)

ఈ రీతిలో ప్రధానంగా భౌగోళిక పరిస్థితులలో వ్యత్యాసాలు సామాజిక అవ్యవస్థకి కారణంగా పేర్కొంటారు. కేవలం భౌగోళిక కారణాలకే పరిమితమై, మానవుని, ప్రజ్ఞపాటవాలకు ప్రాధాన్యత నివ్వకపోవడం ప్రధానలోపంగా భావించవచ్చు.

**సాంస్కృతిక రీతి** (Cultural Approach)

ఈ రీతిలో ముఖ్యంగా సాంస్కృతిక అంశాలే ప్రాముఖ్యత వహిస్తాయి. సంస్కృతికి, వస్తుపర సంస్కృతికి మధ్య అసమతౌల్యస్థితి ఏర్పడితే అది సామాజిక అవ్యవస్థకి దారి తీస్తుంది. ఈ రీతిలో ఆర్థికపరమైన అంశాలకు ఎలాంటి ప్రాధాన్యత లేదు. అగ్ బర్న్ మరియు నింపు కాఫ్ అనే సమాజ శాస్త్రజ్ఞుల సాంస్కృతిక విలంబన (Cultural Lag) జైనిక్ (Znanieck) అనే శాస్త్రజ్ఞుని సంస్కృతీకరణ మొదలైనవి ఈ రీతిలో చెప్పుకోదగ్గ ఉదాహరణలు.

**అవయన రీతి (Organic Approach)**

ఈ పద్ధతి ముఖ్య ప్రతిపాదకుడు చార్లెస్ కూలే. దీనిలో మానవుడు సూక్ష్మంగాను, సమాజం స్థూలంగాను, కొన్ని ప్రత్యేక లక్షణాలలో కనిపిస్తుంది. వ్యక్తిగత వాదంతో, సామ్యవాద రీతిలో సామాజిక అవ్యవస్థ సమస్యను పరిష్కరిస్తుంది. అయితే విమర్శకులు ఈ రీతిని విమర్శించారు.

**ప్రకార్య వాదుల రీతి** (Functionalist Approach)

ప్రకార్య వాదులు సమాజాన్ని వ్యవస్థతో పోలుస్తారు. జీవికి వివిధ అవయవాలు ఉన్నట్లే సమాజానికి వివిధ అంగాలూ ఉంటాయన్నది వీరి భావన. వ్యవస్థ సక్రమంగా పని చెయ్యాలంటే వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండాలి.

**నిర్మితి వాదుల రీతి** (Structuralist Approach)

సామాజిక అసమానతలకు అవ్యవస్థతకు సామాజిక నిర్మితి కారణమనేది వీరి వాదన. దోపిడికి గురికాబడిన వర్గం దోపిడి చేసి వారిపై సమాజములో ఉన్న విలువలను సూత్రాలను ఖాతరు చేయకుండ ప్రతీకారము తీర్చుకోవటం ద్వారా సామాజిక అవ్యవస్థతకి కారణమవుతుంది.

**పరస్పర చర్యావాదుల రీతి** (Interactionist Approach)

సమాజంలోపల వివిధ రకాల సామాజిక సంబంధాలు ఏర్పడటానికి సామాజిక పరస్పర చర్య ప్రక్రియ దోహదపడుతుంది. కాని సమాజంలో తీవ్రమైన సామాజిక మార్పు సంభవించినపుడు, నూతన సామాజిక విలువలు ఏర్పడటంతో అప్పటి వరకు ఉన్న సామాజిక సంబంధాలు దెబ్బతింటాయి. ప్రస్తుత సామాజిక వ్యవస్థని అవివిచ్ఛిన్నం చేస్తుంది. సామాజిక వ్యవస్థ సమతౌల్యాన్ని తీవ్రంగా భంగపరుస్తుంది. కొన్ని సామాజిక సంస్థలతో సంబంధాలు దెబ్బతిని సామాజిక అవ్యవస్థకి దారి తీస్తుంది.

### 1.2.3 కారణాలు:

వివిధ కారణాల వల్ల సామాజిక అవ్యవస్థత ఏర్పడుతుందని సమకాలీన సమాజ శాస్త్రజ్ఞుల అభిప్రాయం. ఏదీ ఎప్పడు కారణమవుతుందని ఖచ్చితంగా చెప్పలేము. ఒక్కక్క కాలంలో అయా సమాజాలలో ఏదో ఒక రీతిలో సామాజిక అవ్యవస్థ ఏర్పడుతుంది.

ఎలియట్ మరియు మెరిల్ అనే సమాజ శాస్త్రజ్ఞులు సామాజిక అవ్యవస్థకు నాలుగు ప్రధాన కారణాలను తెలియజేశారు. అవి,

1. సామాజిక ప్రక్రియలు (Social Processes) (సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక విభాగాలు)
2. సాంస్కృతిక విలంబనము (Cultural Lag)
3. సంఘర్షణాత్మక దృక్పధాలు, విలువలు
4. సామాజిక సంక్షోభము.

మవురర్ మరియు పేజ్ అనే సమాజ శాస్త్రజ్ఞులు ఐదు రకాల కారణాలను వివరించారు. మానసిక, జైవిక, భౌతిక, సామాజిక మరియు సాంస్కృతిక పరమైన కారణాలు పేర్కొన్నారు. ఆదర్శ మరియు చింతనాత్మక సంస్కృతి నుండి వైషయిక సంస్కృతికి మారడం వల్ల కలిగే ఫలితమే సామాజిక అవ్యవస్థ అని సోరోకిన్ అభిప్రాయపడినాడు.

పైన ఉదహరించినవి కాకుండ ఎన్నో కారణాలున్నాయి. వీటిలో ప్రధానమైన వాటిని విపులంగా తెలుసుకుందాం.

**1. శ్రమవిభజన:**

ప్రతి సమాజంలోను ఏదో ఒకరూపంలో శ్రమ విభజన కనిపిస్తుంది. ఉదాహరణకు ప్రాచీన భారతీయ సమాజంలో కులం ప్రదానంగా ఉంది. వృత్తి కులాన్ని బట్టి ముందుగానే నిర్ణయించబడి అ వ్యక్తికి అపాదించబడుతుంది. మరోవైపు వర్గం ఆధారంగా నిర్మితమైన సమాజం ఉంది దీనితో వ్యక్తి, విద్య, ప్రజ్ఞా పాటవాలతో ఏ వృత్తినైన చేపట్టవచ్చు. పోటీకి తట్టుకోగలిగి ఉండాలి. అయితే దుర్ఖైమ్ అభిప్రాయంలో మితిమీరిన శ్రమ విభజన సామాజిక అవ్యవస్థకి దారితీస్తుంది. అధికమైన శ్రమవిభజనతో సామాజిక ఏకత్వం కుంటుపడుతుంది. సమాజ సమతౌల్య స్థితికి భంగం వాటిల్లుతుంది. అనియతస్థితికి రావడంతో ఆర్థిక సంక్షోభం ఏర్పడి అనేక సామాజిక సమస్యలకు కారణమవుతుంది.

**2. ప్రకృతి వైపరీత్యాలు :**

ప్రకృతి వైపరీత్యాలైన వరదలు, ఉప్పెనలు, భూకంపాలు మొదలైనవి సమాజ సమతౌల్యంపై అత్యంత ప్రభావాన్ని చూపుతాయి. ఇటువంటి ఆకస్మిక, అనూహ్య పరిణామాల వల్ల మానవులు బాగా నష్టపోతారు. వీటి వల్ల ప్రజలు ఇల్లని కొల్పోయిన వాళ్ళు, తల్లిదండ్రులను పొగొట్టుకుని, ఉపాధి కరువైన వాళ్లు, ఇలా ఎందరో బలవుతారు. మానసిక, సామాజిక సమస్యలతో సర్దుబాటు చేసుకొలేక సతమతమవుతుంటారు. చాలా మంది వీటిని అదిగమించటానికి వక్రమార్గాన నడుస్తారు. దీని ఫలితంగా నేరస్తులు, సంఘ వ్యతిరేక శక్తుల కార్యక్రమాలు పెచ్చు పెరిగి సామాజిక అవ్యవస్థకి దారితీస్తుంది.

**3. యుద్ధం:**

దేశంలో యుద్ధంవల్ల అర్ధిక పరిస్థితి దిగజారుతుంది. ఫలితంగా ఆర్థిక సంక్షోభం తలెత్తుతుంది. చీకటి వ్యాపారాలు బ్లాక్ మార్కెటర్లు ఈ అవకాశాన్ని తమ చేతుల్లో తీసుకొని నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతారు. ఎన్నో కుటుంబాల యజమానులు యుద్ధంలో చనిపోవడం వలన కుటుంబ సభ్యులు నిరాశ్రయులూ, నిస్సహాయులు కావడం జరుగుతుంది. చాలామంది స్త్రీలు తమ భర్తలను కొల్పోయి పిల్లలతో విధవలుగా మారతారు. ఎక్కువమంది పేద పిల్లలూ అనాథలుగా మారతారు. యుద్ధం వల్ల భయంకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. సంఘవ్యతిరేక కార్యక్రమాలు, నేరాలు మితిమీరిపోతాయి. సంఘంలో నెలకొన్న సామాజిక విలువలు సమాజాన్ని ఒక పద్దతిలో ఉంచటానికి ఏవిధంగాను సహకరించవు.

**4. సాంస్కృతిక విలంబనము** (Cultural Lag) :

అగ్ బర్న్ అభిప్రాయంలో భౌతిక, అభౌతిక సంస్కృతుల మధ్య వ్యత్యాసము వచ్చినట్లయితే సాంస్కృతిక విలంబనము ఏర్పడుతుంది. ఉదాహరణకు పారిశ్రామికీకరణ, సాంకేతిక విజ్ఞానం పెరుగుదల ఫలితంగా మార్కెట్‌లోకి కొత్త వస్తువులు వచ్చినట్లయితే దీనికి ప్రజలు స్పందించకుంటే సమస్యలెదురవుతాయి. ఫలితంగా సామాజిక అవ్యస్థ ఏర్పడుతుంది. మన ప్రవర్తన భౌతిక సంస్కృతికి తగ్గట్టుగా మారకుంటే వైయుక్తిక అవ్యవస్థతకు, కుటుంబ అవ్యవస్థతకు చివరికి సామాజిక అవ్యవస్థతకి దారితీస్తుంది.

**5. క్షీణించిన విలువలు** (Degeneration of Values):

సమాజంలో విలువలు, అచారాలు, కట్టుబాట్లు, నీతి నియమాలు క్షీణిస్తే, సన్నగిల్లితే సామాజిక నియంత్రణ కష్టమవుతుంది. దీనిని అవకాశంగా తీసుకొని ప్రజలు అనైతిక, సంఘ విద్రోహకర చర్యలకు పాల్పడుతారు. దిగజారుతున్న విలువలు నూతనంగా చోటు చేసుకున్న విలువల మధ్య సంఘర్షణ ఫలితంగా సమాజ ఏకత్వానికి భంగం వాటిల్లటమే కాకుండ మానవ సంబంధాలతో కార్యాలలో అవ్యవస్థత నెలకొంటుంది.

**6. పారిశ్రామీకీకరణ** (Industrialization):

ప్రణాళిక రహిత పారిశ్రామికీకరణ సామాజిక అవ్యవస్థతకి దారితీస్తుంది. పారిశ్రామికీకరణ ఫలితంగా మురికివాడలు అభివృద్ధి చెంది సగటు జీవితానికి సరియైన సామాజిక వాతావరణం లభించదు. మురికివాడల్లో నివసించే ప్రజలు వివిధ వ్యసనాలకు లోబడి, అనైతిక ప్రవర్తనతో నడుచుకుంటారు. పారిశ్రామికీకరణ ఫలితంగా నిరుద్యోగము, నేరము, దోపిడి, అనైతికత, కుటుంబ అవ్యవస్థత ఇంకా ఇతర సమస్యలు తలెత్తి చివరకి సాయాజిక అవ్యవస్థతకి దారితీస్తుంది.

### 1.2.4 పర్యావసనాలు (Consequences) :

సామాజిక అవ్యవస్థత వ్యక్తులమీద, వాళ్ల కుటుంబాలమీద తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తుంది. సంతోషకరమైన వ్యక్తిగత, కుటుంబ జీవితానికి భంగం కలుగుతుంది. దీనివల్ల ఆత్మహత్యలు ఎక్కువవుతాయి. వ్యాపారపరమైన వ్యసనాలూ, తాగుబోతుతనం, మత్తు మందులకు బానిస కావడం, విడాకులు, పరిత్యాగము, అక్రమ సంబంధం, పేదరికం, నిరుద్యోగం, నేరము, రాజకీయ అవినీతి, బాలనేరాలు, పవిత్ర విలువల క్షీణత, వెర్రి తనము (పిచ్చి) మనో నిలకడ లేకపోవడం, అతితెలివి ప్రవర్తన, వ్యక్తి వాదం, పరస్పర అపనమ్మకం మరియు తదితర సామాజిక సమస్యలూ తలెత్తుతాయి. ప్రాపంచిక విలువలైన పరోపకారం, ప్రేమ, సహకారం, సానుభూతి, ఓర్పు, సహనము, క్షమా గుణము మొదలైనవి శిథిలమవుతాయి. సామాజిక అవ్యవస్థత వల్ల అల్లరిచేసేవాళ్లు, చీకటి వ్యాపారస్తులు, స్మగర్లలు, పన్ను ఎగవేతదారులు, లంచగొండులు వీళ్లంతా రాజకీయ నాయకుల నీడలో ఉండి క్రియాశీలంగా వ్యవహరిస్తారు. చట్ట నిర్మాణకరులే వాటికి వ్యతిరేకంగా నడుచుకుంటారు. సామాన్య జనం దారుణంగా బలవుతారు.

ఎక్కడైతే సామాజిక అవ్యవస్థత ఉంటుందో అక్కడే అవినీతి, బంధుప్రీతి, అశ్రిత పక్షపాతం మొదలైనవి సామాజిక వర్గ శ్రేణిలో అటునుంచి ఇటువరకు వ్యాపించి ఉంటాయి. సక్రమ ప్రణాళిక పాలన కుంటుబడుతుంది. అనుకున్న దానికి, సాధించడానికి వైరుధ్యం కనిపిస్తుంది. ప్రధాన సామాజిక సంస్థలైన ఆర్థిక, రాజకీయ, మతపరమైనవి మానవాళికి హనిని కలిగిస్తాయి. సామాజిక సంఘర్షణలు, భాషా భేధాలు, ఉద్రిక్తతలు, ప్రాంతీయ బేధాలు మొదలైనవి విషమరూపం దాలుస్తాయి. సామాజిక అవ్యవస్థతతో ధనిక, పేదవారు, విద్యావంతులు అవిద్యావంతుల మధ్య దూరం బాగా పెరుగుతుంది. సామాజిక అవ్యవస్థత వల్ల సమ్మెలు, అందోళనలు, అశాంతి వివిధ వ్యవస్థలలో సంస్థలులో చోటు చేసుకుంటాయి.

వీటికితోడు వైయుక్తిక, కుటుంబ అవ్యవస్థ వాటిల్లుతుంది.

### 1.2.5 సారాంశం:

సామాజిక అవ్యవస్థత విశ్లేషనకు వివిధ రీతులను అవలంభించడం జరుగుతుంది. వీటిలో ప్రధానంగా సామాజిక సమస్యల రీతి, జైవిక మానసిక రీతి, భౌగోళిక రీతి, సాంస్కృతిక రీతి, అవయవ రీతి, ప్రకార్యవాదుల రీతి, నిర్మాణవాదులు రీతి, పరస్పర చర్యరీతి మొదలైనవి. సామాజికంగా ప్రకార్య వాదులు, నిర్మాణ వాదులు పరస్పర చర్య రీతులకే ప్రాముఖ్యత నివ్వటం అచరణలో ఉపయోగించుకోవడం జరుగుతుంది.

సామాజిక అవ్యవస్థకి ప్రధాన కారణాలు సాంస్కృతిక రాజకీయ మరియు ఆర్థిక ప్రక్రియ. సాంస్కృతిక విలంభన, సంఘర్షణాత్మక దృక్పధాలు, విలువలు సామాజిక సంక్షోభవము.

సామాజిక అవ్యవస్థలో చెడు వ్యసనాలు, ఆత్మహత్యలూ పెరగడం విడాకులు, నేర ప్రవృత్తి పెచ్చు మీరడం సామాజిక విలువల క్షీణత ఫలితంగా సంతోషం, సామరస్యం సమాజంలో లోపించడం జరుగుతుంది.

### 1.2.6 పదకోశం:

సామాజిక విలంభన (Cultural Lag)
సూక్ష్మదర్శిక (Micro Scope)
స్థూలదర్శి (Macro Scope)
పరస్పర చర్య (Interaction)

### 1.2.7 నమూనా ప్రశ్నలు:

1. సామాజిక అవ్యవస్థ విశ్లేషణలోని వివిధ రీతులను వివరించండి.
2. సామాజిక అవ్యవస్థ విశ్లేషణలో పరస్పర చర్య ప్రకార్య వాదుల రీతులను వివరించండి.
3. సామాజిక అవ్యవస్థత గల కారణాలను వివరించి పర్యావసనాలను తెలియజేయండి.

**పాఠం - 1.3**

# వైయుక్తిక అవ్యవస్థ
(Individual Disorganisation)

### 1.3.0 లక్ష్యం:

వైయుక్తిక అవ్యవస్థ అంటే ఏమిటో వివరించడం, వీటిలోని రకాలను, కారణాలను, పరిష్కార మార్గాలను తెలియజేయడం ఈ పాఠం యొక్క ప్రధానోద్దేశం.

### విషయక్రమం

**1.3.1 పరిచయం**

**1.3.2 వైయుక్తిక అవ్యవస్థలు - భావన**

**1.3.3 వైయుక్తిక అవ్యవస్థలు - రకాలు**

**1.3.4 వైయుక్తిక అవ్యవస్థత - కారణాలు**

**1.3.5 నిరోధిక చర్యలు**

**1.3.6 సారాంశము**

**1.3.7 పదకోశం**

**1.3.8 నమూనా ప్రశ్నలు**

### 1.3.1 పరిచయం:

అంతర్జాతీయంగాను, భారతదేశంలోను సమకాలీన సమాజంలో ప్రత్యేకంగా ఎన్నో సమస్యలు నెలకొన్నాయి. వీటిలో నిరుద్యోగం, నిరుపేదరికం, నేరం, మాదక ద్రవ్య, మత్తు మందుల వ్యసనం, వ్యభిచారం మొదగునవి ఉన్నాయి. వీటిలో వైయుక్తిక అవ్యవస్థ ప్రధాన సామాజిక సమస్య. ఇతర సామాజిక సమస్యలతో పాటు వైయుక్తిక అవ్యవస్థ తీవ్రమైన సమస్య. సమాజం బాగుండాలంటే సమస్యలను పరిష్కరించ వలసిన అవసరం ఎంతైనా ఉంది. భారతదేశము ప్రపంచంలో అభివృద్ధి చెందిన లేదా చెందని దేశాలతో పోలిస్తె దీని స్వభావంలో పెద్ద మార్పేమీ లేదు. వైయుక్తిక అవ్యవస్థను సామాజిక శాస్త్రజ్ఞులు బహుముఖ దృక్పథాన్ని, సమగ్ర విశ్లేషణ ద్వారా అర్థం చేసుకొంటారు. వైయుక్తిక అవ్యవస్థ వల్ల కలిగే అనర్థాలు సంబంధిత వ్యక్తి మీద, అతని కుటుంబం, ఇరుగు పొరుగు వారి వీద, మొత్తం సమాజం మీద తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తుంది. సమకాలీన భారతీయ సమాజంలో వైయుక్తిక అవ్యవస్థ అధ్యయనమనేది చాలా అవసరం, ఎందుకంటే దీని ద్వారా సమాజంలో వివిధ పరిధులలో ఉన్న మానవ క్రియలలోను, సామాజిక సంబంధాలలో కలిగే తీవ్ర పరిణామాలను తగ్గించటానికి వీలుంటుంది. వైయుక్తిక అవ్యవస్థత, కుటుంబ అవ్యవస్థ మరియు సామాజిక అవ్యవస్థ అనేవి ఒక దానితో ఒకటి ముడిపడి ఉండటమే కాకుండా ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నాయి. ఒక దానిపై ఒకటి ప్రభావాన్ని ఏదో విధంగా చూపుతున్నాయి. ప్రబలమవుతున్న పారిశ్రామికీకరణ, నగరీకరణ వల్ల భారతదేశంలో వైయుక్తిక అవ్యవస్థ ఉనికిని, కారణాలను, పర్యావసానాలను పరీక్షించి, దీనిని నియంత్రించటానికి సరియైన చర్యలు సామాజిక శాస్త్రజ్ఞులు చేపట్ట వలసిన అవసరం ఎంతైనా ఉంది.

### 1.3.2 వైయుక్తిక అవ్యవస్థత భావన:

వైయుక్తిక అవ్యవస్థత భావనను స్పష్టంగా తెలుసుకోవాలంటే సమాజం మొత్తం మీద, సంబంధిత వ్యక్తి కుటుంబం ప్రభావము అతడి మీద కలిగే తీవ్ర పరిణామాలను దృష్టిలో పెట్టుకోవాలి. వ్యక్తి అవ్యవస్థకులోనై ఉంటే పూర్తిగా వ్యక్తిని నిందించడం సరికాదు. వ్యక్తి పతనం కావడానికి అనుకూల వాతావరణాన్ని, సందర్భాన్ని, పరిస్థితులను సృష్టించిన సమాజం కూడా కారణమవుతుంది. వ్యక్తి మూర్తిమత్వ అభివృద్ధిలో మెలికలు రావడానికి సామాజికీకరణ కారణమవుతుందనే విషయాన్ని తీవ్ర స్థాయిలో పరిక్షించాలి. వైయుక్తిక

అవ్యవస్థను అర్థం చేసుకోవటానికి సమాజంలో సంబంధిత వ్యక్తి స్థాయి, అతని పాత్ర నిర్వహణ తీరు లేదా వివిధ సందర్భాలలో ఏవిధంగా ఉందో తెలుసుకోవాలి. సమాజం సవ్యంగా విధులు నిర్వర్తించటానికి కొన్ని నియమాలు, విలువలు, ఆచారాలు, కట్టుబాట్లు, నిబంధనలు ఉంటాయి. మానవుడు సంఘజీవి కావటం వల్ల ఇతర వ్యక్తులతో తన అభిప్రాయాలు, అలోచనలను పంచుకోవడం తన పాత్రను నిర్వహించడం వంటివి సమాజ ఐక్యతకు సహకరిస్తాయి. కాని వ్యక్తి నిర్ణయించబడిన నియమాల నుండి విడిపోయినట్లయితే, అతని లక్ష్య సాధనకు వక్రమార్గాన నడిస్తే అతను అవ్యవస్థకు లొనవుతాడు. ఇటువంటి ధోరణి సమాజం సభ్యుల మీద దుష్పరిణామాలను కలిగిస్తుంది.

వ్యక్తి స్వభావం పూర్తిగా ప్రయోజనాన్ని అశించే రీతిలో ఉండడానికి వ్యక్తి తన జీవితంలొ ఏదైనా లక్ష్యాన్ని సాధించాలనుకుంటే సంస్థలతో ప్రమేయం ఖచ్చితంగా ఉంటుంది. నైతికత, న్యాయం, మతం, విలువలు, కట్టుబాట్లు, సామాజిక సంబంధాలు నిర్వహణ పట్ల ప్రతివ్యక్తి స్పృహ కలిగి ఉంటాడు. వ్యక్తి తన శీలము నైతిక ప్రవర్తన కలిగి ఉండటానికి ఇది ఎంతో సహకరిస్తుంది. సామాజిక నియంత్రణ ప్రక్రియ ద్వారా వ్యక్తి మీద సామాజిక ఆంక్షలు, నిషేధాలతో అతని వ్యక్తిత్వం బలపడుతుంది. కాని కొన్ని సమయాలలో అతను అసాధారణ ధోరణలతో సందర్భాలకు, పరిస్థితులకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తుంటాడు.

డబ్లు.ఐ.థామస్ మరియు ఎఫ్.జాన్ని అనే శాస్త్రవేత్తల ప్రకారం సృజనాత్మకత అధికంగా ఉన్న వ్యక్తి సామాజిక పథకాలను వ్యతిరేకించటమేకాకుండా గ్రూపు రక్షణకు అపాయకరంగా ఉంటాడు. అతను క్రమేపి అవ్యవస్థత వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకొంటాడని తెలియజేశారు.

## 1.3.3 వైయుక్తిక అవ్యవస్థత - రకాలు ( Types of Individual Disorganisation):

వైయుక్తిక అవ్యవస్థ అనేది వివిధ కారణాల కలయికతో ఏర్పడుతుంది. వ్యక్తిగత, సామాజిక, సాంస్కృతికమైన కారణాలెన్నో ఉన్నాయి. ఒక వ్యక్తి తాను సంతృప్తికరంగా జీవన వ్యవస్థను సాధించుకోవడంలో విఫలమైతే అతని అవ్యవస్థతకు లోనుకావడం జరుగుతుంది.

మవురర్ (Mourer) అవ్యవస్థీకులైన వ్యక్తులను మూడు రకాలుగా విభజించినాడు.

**1. అననువర్తనులు (Non-conformists)** : అనువర్తనలు ప్రస్తుత పరిస్థితులలో సంతోషంగా ఉంటారు. తమ వ్యక్తిగత వాతావరణ పరిస్థితులే సమాజంలో ప్రతిబింబించాలని కోరుకుంటారు. నూతన కల్పనలు, నవ్యచలనాలను ప్రవేశపెట్టేవారు. ఈ కోవకు చెందిన వ్యక్తులు మొదటి సారిగా వీరు సమాజంలో అసమ్మతికి ఆగ్రహనికి గురి అవుతారు.

**2. తిరుగుబాటుదారులు, విప్లవకారులు (Rebels and Revolutionists):** ప్రస్తుతం ఉన్న వ్యవస్థను పూర్తిగా తొలగించాలని, దాని కొసం తీవ్ర చర్యలు చేపట్టాలని భావిస్తారు. నమ్మకాలు, అచారాలు, మత పద్ధతుల్లో మార్పును వీరు కోరుకుంటారు. తిరుబాటుదారులూ తమ వ్యక్తిగత ప్రయోజనాల కొసం వ్యతిరేక పద్ధతులను లేదా సాధనాలను అశ్రయిస్తారు.

**3. అసమయోజనకు లేదా విఘటనకు లోనైన వ్యక్తులు** (Maladjusted or Disintegrated Persons):

ఈ కొవకు చెందిన వ్యక్తులు సరియైన వ్యక్తిత్వం లేకపోవడంతో సమాజంలో నెలకొన్న పరిస్థిలతో సర్దుబాటు చేసుకోలేరు. పాత్ర సంఘర్షణ అనుసరించే వ్యక్తులు తిరుగుబోతులు, తాగుబోతులు, జూదరులు, జారులు, మనస్తాపము పొందిన వ్యక్తులు ఈ రకమైన వ్యక్తుల కింద చెప్పవచ్చు.

మవురర్ పైన వివరించిన వారే కాకుండా సర్దుబాటు లేని వ్యక్తిత్వాలు, పరస్పర విరుద్ధమైన రెండు పాత్రలు నిర్వహించేవారు. భ్రమ, అభూత కల్పనల పాత్రలు చేసేవారు, మారక వ్యసనము, ఆత్మహత్య ధోరణి గలవారు, సెక్స్‌లో మార్పును కొరేవారు, మానసిక రోగాలు మొదలైన వారిని కూడా చేర్చారు.

## 1.3.4 వైయుక్తిక అవ్యవస్థతకు కారణాలు:

సామరస్యపూర్వకంగా జీవన విననాల్సి లేని ఫలితమె వైయుక్తిక అవ్యవస్థత, అధునిక సమాజంలో జీవితం అత్యంత సంకీర్ణంతోను, చిక్కులతోను కూడుకున్నది. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు అటు కుటుంబము లోను ఇటు సమాజంలోను సర్దుబాటు లేక

సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. క్షణక్షణం వ్యక్తి మానసిక తీవ్రతకు లొనవుతున్నాడు. దీని ఫలితం మానసిక వ్యాధికి లోనుకావడం, భౌతికమైన సుఖాల కొసం పోరాటం, ఉపాధి లేకపోవడంలో ఆశాభంగం, ఎక్కడ చూసిన పోటీతత్వం సంతోషకరంగా లేని కుటుంబ సంబంధాలు- వైయుక్తిక అవ్యవస్థతకు దారితీస్తున్నాయి.

ఇలియట్, మెరిల్ (Elliot and Merrill) అనే సామాజిక శాస్త్రజ్ఞులు వైయుక్తిక అవ్యవస్థతకు గల కారణాలను నాలుగు రకాలుగా విభజించినారు. అవి జైవిక, పరిసరాలకు సంబంధించిన కారణాలు, భద్రత కోల్పోవడం జీవితంలో సంక్షోభము వైయుక్తిక అవ్యవస్థతకు వీటిలో ఏ ఒక్కటైన లేదా బహువిధ కారణాల కలయిక కూడ కారణం కావచ్చు.

**1. జైవిక కారణాలు** (Biological Factors):

శారీరక వైకల్యానికి సంబంధించి ఏదైన సమస్య వాటిల్లితే సామాజిక జీవనానికి అంతరాయం కలుగుతుంది. ఉదాహరణకు ఎవరైనా దీర్ఘవ్యాధితో కాని, లేదా నయంకాని రోగంతో బాధపడుతుంటే మానసిక సంఘర్షణకు గురవుతారు. సమాజంలోను, కుటుంబంలోను మానసిక దౌర్భల్యం మూలంగా అనేక సమస్యలతో సర్ధుబాటు చేసుకోలేకపోతారు.

**2. పరిసరాల పాత్ర** (Environmental Factors):

కుటుంబ అవ్యవస్థత వల్ల వైయుక్తిక అవ్యవస్థత పెరుగుతుంది. తరాల అంతరం సభ్యుల మధ్య అసంతమైన విలువలు, అర్థిక సంక్షోభం వంటివి కుటుంబంలో ఏర్పడితే ప్రతి సభ్యుడు ఉద్రేకానికి లోనై ప్రమాదాన్ని ఎదుర్కుంటాడు. అదే విధంగా ఇరుగు పొరుగు వారు పరిసరాలూ చెడుగా ఉన్నట్లయితే, జూద గృహాలు, మధ్యం షాపులు, వ్యభిచార కేంద్రాలు మొదలైన తక్కువ స్థాయి వినోద, అనైతిక ప్రదేశాల వల్ల సామాజిక వ్యతిరేక శక్తులుగా వ్యక్తులు మారే ప్రమాదం ఉంది.

**3. భద్రత కోల్పోవడం**

ప్రతి వ్యక్తి పుట్టింది మొదలుకొని మరిణించే వరకు జీవిత భద్రతను కొరుకుంటాడు. అయితే జీవితానికి భద్రత లేకపోవడం ఎప్పుడేం జరుగుతుందో తెలియకపోవడం వల్ల ప్రస్తుతం ప్రతివ్యక్తి అశాంతికి లొనవుతున్నాడు. పెరుగుతున్న తీవ్రవాదం, అధికమవుతున్న నేరశాతం వల్ల మానవుని జీవితం అభద్రతకు గురిచేస్తుంది. దీని వల్ల మానసికంగా, నిరాశకు లొనవుతారు. మనో వైకల్యంతో మానవుడు బాధపడతాడు.

సమకాలీన సమజంలో తగ్గుముఖం పడుతున్న మత విశ్వాసాలు, నీతులు, విలువల వల్ల మానవుడు జంతువుల్లా ప్రవర్తిస్తున్నాడు. చిన్న విషయానికి కూడ హత్య చేస్తున్నాడు. పోలీసు వ్యవస్థ, న్యాయ యంత్రాంగం ప్రజలకు ఏమాత్రము భద్రత కల్పించలేని పరిస్థితి నెలకొని ఉంది.

**4. జీవితంలో సంక్షోభము** (Crisis of Life)

వ్యక్తిగత, కుటుంబ సామాజిక కారణాలవల్ల జీవితంలో సంక్షోభము కలుగుతుంది. సమకాలీన ప్రపంచం మొత్తం సంక్షోభమవుతుంది. ఏదో విధంగా సంక్షోభం నుంచి బయటపడటానికి, సంక్షోభాలకు లొనుకాకుండటానికి ప్రతి ఒక్కరు ప్రయత్నాలు చేస్తుంటారు. ఫలించకుంటే వ్యక్తిత్వ వికాసానికి ఆటంకాలు ఎదురవుతాయి. దీని ఫలితమే మదిర వ్యసనపరుడిగా, జూదగాడుగా, మత్తుమందులకు బానిసగా మారే ప్రమాదం ఉంది. వైయుక్తిక అవ్యవస్థతకు లోనైతే జీవితం వైఫల్యాల బాట నడవడమే కాకుండా నేరస్తులుగా మారే అవకాశం ఉంది.

**5. వైయుక్తిక అవ్యవస్థత పర్యావసనాలు** (Consequences of Individual Disorganisation):

వైయుక్తిక అవ్యవస్థత వల్ల ఆ వ్యక్తికే కాకుండా, అతని కుటుంబ సభ్యులకు, బంధువులకు, తనతో పనిచేసే సహచరులను, మరియు మొత్తం సమాజం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఏదో విధంగా బాధింపబడుతుంది లేదా బలవుతుంది. వైయుక్తిక అవ్యవస్థతకు లోనైన వ్యక్తి కుటుంబంతోను మిగతా సభ్యులతోను సర్ధుబాటుకాలేక అనేక సమస్యలను ఎదుర్కొంటారు. ఎవరికైన ఉద్యోగం లేకున్న, లేదా ప్రమాదకరమైన వ్యాధి బారినపడిన అతను తీవ్రమైన సంక్షోభానికి గురవుతాడు. కటుంబ సభ్యులతోపాటు అతను కూడ ప్రతిక్షణం అర్థిక పరమైన మరియు మానసికమైన సమస్యలను ఎదుర్కొంటాడు. ప్రతి క్షణము సమస్యలతో కుటుంబాన్ని పోషించడం

తీవ్రమైన సమస్య, దానికోసం అతను, భార్య పిల్లలు చట్ట విరుద్ధమైన కార్యక్రమాలతో జీవితం గడపడానికి ధనార్జన చేస్తుంటారు.

ఉదాహరణకి భర్త చేత వదలివేయ బడిన భార్య పిల్లలను ఎవరి దగ్గరైన పెరుగుతుంటే వారిపై వ్యతిరేక భావాల ఒత్తిడితో బాలనేరస్తులుగా తయారవుతారు. విడాకులు తీసుకున్న, న్యాయపరంగా విడిగా ఉంటున్నవాళ్ళు వైయుక్తిక అవ్యవస్థతకు లోను కావడం సాధరణమైన విషయం. దంపతుల అనైక్యత వల్ల వాళ్ళిద్దరు విడిగా ఉండడం వల్ల వృద్ధాప్య తల్లిదండ్రులు మానసిక, ఆర్థిక, ఇతర సామాజిక సాంస్కృతిక సమస్యలకు గురువుతారు.

ఎవరైనా ఒక వ్యక్తి వ్యక్తిగతం లేదా కుటుంబ పరమైన సమస్యల వల్ల అవ్యవస్థతకు లోనైతే వివిధ వ్యసనాలు అతనిలో అభివృద్ధి చెందుతాయి దాంతో అతనికి సంఘ వ్యతిరేక శక్తులతో సంబంధాలు కలుగుతాయి. దీని పర్యావసానం అతడు మద్యపాన, మత్తుమందుల వ్యసనపరుడిగా, జూదరిగా మరియు అనైతిక శీలము కలిగిన వాడుగా ఉంటాడు. అతనిలో దురలవాట్ల వల్ల అతని కుటుంబ సభ్యులు, స్నేహితులు ఇరుగు పొరుగు వారు ఆ వ్యక్తిని ఎంత మాత్రం అంగీకరించరు. ఇటు వంటి వ్యక్తులు తీవ్ర మానసిక ఉద్వేగానికి లోనైతే ఆత్మహత్యలు చేసుకొనే అవకాశం ఉంది. అంతే కాకుండా శిక్షార్హమైన నేరాలకు పాల్పడితే పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉంది. అది అతని జీవితానికి మచ్చగా మిగిలిపోతుంది. అతడి కుటుంబాన్ని కూడా సమాజం చిన్నచూపు చూస్తుంది.

వైయుక్తిక అవ్యవస్థతను విమర్శనాత్మకంగా విశ్లేషించుకొంటే, దీని పర్యావసానాల ఫలితం సంబంధిత వ్యక్తి మీదేకాకుండా మొత్తం కుటుంబ సభ్యుల, సమాజం మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ప్రజలు సుఖ, సంతోషాలతో, సౌకర్యవంతంగా జీవించేటట్లు చూడటం సంక్షేమ రాజ్యంలో ప్రభుత్వాల బాధ్యతయైనా దానికి ప్రజలు కూడా భాగస్వాములు కావాలి.

### 1.3.5 నిరోధక చర్యలు (Preventive Measures):

వైయుక్తిక అవ్యవస్థత, కుటుంబ అవ్యవస్థత, సామాజిక అవ్యవస్థత ఒకదాని మీద ఒకటి అధారపడి ఉన్నాయి. అయితే సరియైన, సమగ్రమైన లేదా పరిపూర్ణ వ్యక్తిత్వాల వల్ల కలిగే ప్రయోజనాల ఫలితాలతో కుటుంబ, సామాజిక అవ్యవస్థతలను చాలా వరకు నిరోధించవచ్చు. వీటి నిరోధం వ్యక్తి తన వ్యక్తిత్వ వికాసాన్ని బట్టి ఉంటుంది. వైయుక్తిక అవ్వవస్థతను అంతమొందించడానికి ఈ రోజుకి అవసరమైనవి ఉన్నాయి. అవి విలువలను అర్థంచేసుకోవటం, సహకారం ప్రేమ, సహనం ఓర్పు, క్షమాగుణం, నిజాయితీ, పరహితం మొదలైన వాటివల్ల ప్రతి ఒక్కవ్యక్తి ఇతరులతో సహకరిస్తూ, సత్ సంబంధాలతో అన్ని విషయాలలోను ముందుకు వెళ్ళగలడు.

సమకాలీన అనిశ్చిత వాతావరణంలో కుటుంబంలో ఇరుగు పొరుగు వారిలో సముదాయంలో లేదా సమాజంలో, ఇతరులతో శాంతియుతంగా ఉండటానికి సర్దుబాటు చేసుకోవటానికి ప్రయత్నించాలి. ప్రస్తుతం మానవ జీవితం ఎన్నో సవాళ్ళతో కూడుకున్నది. కాబట్టి శాంతియుత సహజీవనానికి అత్యధిక ప్రాధాన్యత నివ్వాలి. పెరుగుతున్న నేరప్రవృత్తి, విచలన ప్రవర్తనను అరికడితే శాంతిమయ జీవనం సాధ్యపడుతుంది. ప్రాచీన విలువలను, సంప్రదాయాలను పునరుద్ధరించాలి. దీని ద్వారా శీల ప్రవర్తన సవ్యంగా ఉండటానికి వీలుంటుంది. అవినీతిని పూర్తిగా నిర్మూలించాలి, నియంత్రించాలి. కౌన్సిలింగ్ కేంద్రాలను స్థాపించి, వ్యక్తిగత సమస్యలతో ఉన్నవాళ్ళకి, వ్యక్తిత్వ వికాసం లేని వాళ్ళకి సరియైన మార్గదర్శకత్వాన్ని, చికిత్స, సలహా, సూచనలను, సమస్యల పరిష్కార మార్గాలను సూచించాలి. జీవితంలో అశాంతి లేకుండ, ఒత్తిడికి లోను కాకుండ ఉండటానికి భారీ ఎత్తున యోగా కేంద్రాలను ప్రారంభించాలి. ఉపాధి అవకాశాల గురించి సమాచారాన్ని అందించాలి. ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల సహకారంతో మత్తుమందుల అమ్మకాలని నిషేధించి కఠినంగా అమలు జరపాలి.

సమకాలీన సమాజంలో రాజకీయ నాయకులు అవినీతి పరులుగా, నీతి, నిజాయితీ లేని వారుగా, అనైతిక ప్రవర్తన ఉన్నవారు ఎక్కువుగా ఉన్నారు. నేర చరితులు అర్థబలంతో, అంగబలంతో నాయకులు కాగలుగుతున్నారు. కాబట్టి ప్రజలు రాజకీయ చైతన్యాన్ని కలిగి సంఘ వ్యతిరేక శక్తులు ఎన్నిక కాకుండా చుడాలి. వారిని ఎన్నుకోకుండ ఉండాలి. ఎవరైతే సమాజ సంక్షోభానికి, అనిశ్చితకు కారణమవుతారో వాళ్లను ఎన్నుకోకూడదు. ప్రజా చైతన్యంతో వైయుక్తిక అవ్యవస్థతను నివారించడానికి, నియంత్రించటానికి చాలా వరకు వీలుంటుంది.

వైయుక్తిక అవ్యవస్థతను నియంత్రించాలంటే నివారణ చర్యలతో పాటు వైయుక్తిక అవ్యవస్థతకులోనైన వ్యక్తులకు సరియైన

చికిత్స సదుపాయాలు కల్పించాలి. వారిని సంస్కరించి పునరావాసాన్ని కలిగించాలి.

### 1.3.6 సారాంశం:

సమాజం నిర్ధేశించిన కట్టుబాట్లను, విలువలను కాలరాసి ఏవైనా వక్ర మార్గాన సాధించాలనుకోవడం, అడ్డదారులు తొక్కడం వైయుక్తిక అవ్యవస్థ అని చెప్పవచ్చు. వైయుక్తిక అవ్యవస్థతకి ఒకటి లేదా అనేక కారణాలు కారణమవుతాయి. ప్రధానంగా అనను వర్తనులు, తిరుగుబాటు దారులు, విప్లవకారులు, అసమయోజనకు లోనైన వ్యక్తులుగా విభజించారు. ప్రధానంగా జైవిక, పరిసరాల కారణాలు సామాజిక భద్రత లేకపోవడం, జీవితంలో సంక్షోభం. వైయుక్తిక అవ్యవస్థతను నిరోధించటానికి సరైన, సమర్ధవంతమైన చర్యలు చేపట్టాలి. వైయుక్తిక అవ్యవస్థతకు లోనైన వారిని సంస్కరించి, పునరావాసం కల్పించాలి.

### 1.3.7 పదకోశం:

అసమయోజన (Maladjustment)
తిరుగుబాటుదారు (Rebel)
పునరావాసము (Rehabilitation)

### 1.3.8 నమూనా ప్రశ్నలు:

1. వైయుక్తిక అవ్యవస్థ అనగానేమి? వీటిలోని రకాలను, కారణాలను పర్యావసానాలను వివరించండి.
2. క్రింది వాటిని క్లుప్తంగా వ్రాయండి.

    (ఎ) వైయుక్తిక అవ్యవస్థత భావన.

    (బి) వైయుక్తిక అవ్యవస్థత రకాలు.

పాఠం - 1.4

# కుటుంబ అవ్యవస్థత

# (Family Disorganisation)

## 1.4.0 లక్ష్యం:

కుటుంబ అవ్యవస్థత అనే భావనను వివరించి, దీనికి గల కారణాలను, పర్యవసానాలను తెలియచేయడమే ఈ పాఠం యొక్క ఉద్దేశము.

## విషయ క్రమం:

**1.4.0. లక్ష్యం**

**1.4.1. పరిచయం**

**1.4.2. కుటుంబ అవ్యవస్థత - కారకాలు**

**1.4.3. సాంస్కృతిక భేధాలు**

**1.4.4. పర్యవసానాలు**

**1.4.5. కుటుంబ అవ్యవస్థత నివారణా మార్గాలు**

**1.4.6. ప్రేమ వివాహలకు అనుకూల వాతావరణము**

**1.4.7. సారాంశము**

**1.4.8. పదకోశం**

**1.4.9. నమూనా ప్రశ్నలు**

## 1.4.1. పరిచయం:

ప్రతి సమాజంలో ఉన్న ప్రాథమిక సమూహాలలో కుటుంబం చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తారు. కుటుంబంలో ప్రధానంగా తల్లి తీసుకొనే జాగ్రత్త, సమైక్యత రక్షణ చర్యలవల్ల బిడ్డ మనుగడ సాధ్యపడుతుంది. అవ్యవస్థతమైన, విచ్ఛిన్నమైన కుటుంబం కన్నా, వ్యవస్థీకృతమైన కుటుంబంలో పెరిగిన బిడ్డ సరియైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉంటుంది. కుటుంబమనేది మానవుల యొక్క జైనిక, మానసిక, సామాజిక అవసరాలను తీర్చే ఒక సంస్థ. సాంప్రదాయమైన ఉమ్మడి కుటుంబం ఆర్థిక, రక్షణ, విద్యా, మత, వినోద, జైనిక వంటి వివిధ విధులను నిర్వర్తిస్తుంది. కాలక్రమేణ నిర్మాణ పరంగా కార్యాలలోను, విధులలోను మార్పులు చోటు చేసుకున్నాయి. పారిశ్రామికీకరణ, నగరీకరణ ఫలితంగా ఆధునిక వృష్ఠి కుటుంబం నిర్వహించే అనేక విధులను వివిధ సంస్థలు తమ భాధ్యతగా స్వీకరించి నిర్వహిస్తునాయి. ఉదాహరణకు సంప్రదాయక కుటుంబం విద్యా భోధన నిర్వహణను చేపట్టగా, దానిని నేడు విద్యా సంస్థలు నిర్వహిస్తున్నాయి. అదే విధంగా క్లబ్‌లు, థియేటర్‌లు చలనచిత్ర ప్రధ్శనశాలలు ఆధునిక వినోద అవసరాలను తీరుస్తున్నాయి. ప్రాచీన సమాజంలో కుటుంబ సభ్యులు ఒకే విలువలను వైఖరులను అనుసరించేవారు. కుటుంబ సభ్యుల మధ్య అవగాహన, అసక్తి, మనోభావాలూ, ఉద్దేశాలు, సహకారం ఉంటూ ఏకీభావం బలంగా ఉండేది. అవేవీ ఆధునిక కుటుంబాలలో కనిపించవు. అనేక కారణాల వల్ల ఆధునిక కుటుంబం నిశ్చలంగా వుండలేకపోతుంది. కుటుంబం తమ సభ్యుల నియంత్రణ రానురాను దిగజారిపోతుంది. సంఘర్షణలూ, ఉద్రిక్తతలు, ఆధునిక కుటుంబంలో సర్వసాధారణం. పరిత్యాగము (Desertion) న్యాయపరంగా విడిపోవడం, సామరస్య లోపంవల్ల ఎక్కువవుతున్న దృశ్యాలు రోజూ చూస్తూనే ఉన్నాం. కుటుంబ అవ్యవస్థత అనే భావన సంకీర్ణమైనదికాదు క్లిష్టమైనది (అర్ధం చేసుకోలేనిది). అయితే ప్రధానంగా కుటుంబ సభ్యుల మధ్య సామరస్యం లోపించడమే దానికి కారణం. భార్యాభర్తల మధ్య, పిల్లల మధ్య ఏర్పడిన ఉద్రిక్తతల పర్యావసానమే కుటుంబ అవ్యవస్థత. కుటుంబ అవ్యవస్థతలో సభ్యుల మధ్య ఉన్న సత్‌సంబంధాల అల్లిక దెబ్బ తింటుంది.

### 1.4.2. కారణాలు:

సమకాలీన భారతీయ సమాజంలో కుటుంబ వ్యవస్థ రోజు రోజుకీ క్షీణిస్తుంది. కాలం గడుస్తున్న కొద్దీ వివాహవ్యవస్థలో కూడా ప్రధానంగా మార్పులు ఎన్నో చోటుచేసుకుంటున్నాయి. ప్రాచీన సమాజంలో మాదిరి తల్లిదండ్రులకు తమ పిల్లల వివాహ విషయంలో చెప్పుకో దగ్గ పాత్ర ఉండటం లేదు. జీవిత భాగస్వామి నిర్ణయంలో కుటుంబం కన్నా ఆయా సంబంధిత వ్యక్తులే కీలక పాత్ర నిర్వహిస్తున్నారు. కుటుంబ అవ్యవస్థత వల్ల ఎక్కువగా యువతీ యువకులు ప్రేమ వివాహల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ సందర్భంలో మెకైవర్ మరియు పేజ్‌ల అభిప్రాయాన్ని ఉటంకించవలసి వుంది. అధునిక కుటుంబ విచ్ఛిన్నానికి పరిత్యాగము, విడిపోవడం, విడాకులు, సామరస్యలోపం, కలిసి లేకపోవడం వంటి కారణాలను కోర్టులలో, సామాజిక సేవ మరియు కౌన్సిలింగ్ కేంద్రాలలో చూస్తున్నాం. కుటుంబ అవ్యవస్థత అనేక కారణాలతో ముడిపడి వుంది. ప్రత్యేకమైన సందర్భంలో ఒక కారణమే కావచ్చు. అయితే శాస్త్రీయంగా బహువిధ విశ్లేషణ రీతిని బట్టి సమస్యను అర్థం చేసుకోవచ్చు. కుటుంబ అవ్యవస్థతకి ప్రధాన కారణలేన్నో వున్నాయి.

### 1. నిరుపేదరికం :

సాధారణంగా కుటుంబం బలంగా, శాంతియుతంగా ఉండటమనేది అర్థిక పరిస్థితిని బట్టి ఆధారపడి వుంటుంది. అధిక జనాభా కలిగిన భారతదేశం వంటి దేశాలలో ఉద్యోగం దొరకడం కష్టం కాబట్టి కుటుంబ నిర్వహణ కష్టమే. చిరుద్యోగం చేసేవాళ్ళు, తక్కువ జీతాలతో పనిచేసేవాళ్ళు కుటుంబంలో వివిధ రకాల సమస్యలు కుటుంబ నిర్వహణలో ఎద్కుంటున్నారు. భార్యాబిడ్డల యొక్క అవసరాలను తీర్చలేని వ్యక్తి మానసికంగా ఉద్రిక్తతకు లోనవుతారు. అదికాస్తా కుటుంబ అవ్యవస్థతకు దారితీస్తుంది.

### 2. ఆర్థిక స్వాతంత్రం గల భార్య :

కుటుంబములో భార్యాభర్తలు ఇద్దరు ఉద్యోగం చేసే విషయంలో ఇద్దరి మధ్య సర్దుబాటు లేకపోవడం జరుగుతుంది. ఒకవేళ భర్త కన్నా భార్య హోదా విషయంలో, జీతం విషయంలో ఎక్కువ స్థాయి వున్నట్లయితే భార్య ప్రాబల్యం కనిపిస్తుంది. చదువుకున్న,ఉద్యోగం చేస్తున్న భార్య తన భర్త అధిపత్యాన్ని సహించదు. కొన్ని సందర్భాలలో సంపాదిస్తున్న భార్య ప్రజాస్వామ్యిక స్వేచ్ఛ కలిగి ఉన్నట్లయితే ఆమె భర్త, అత్త సహించలేకపోవడం వల్ల కుటుంబ అవ్యవస్థతకు దారితీస్తుంది. భార్యభర్తలు వేరు వేరు చోట్ల ఉద్యోగాలు చేస్తున్నపుడు పిల్లలను పట్టించుకోలేకపోవడం వలన ప్రత్యేక సమస్యలు కలిగే అవకాశం వుంది.

### 3. ప్రేమ వివాహాలు:

సమకాలీన భారతీయ సమాజంలో యువతరం ప్రేమ వివాహాలకు ప్రాధాన్యతనిస్తున్నారు. వారు తమ జీవిత భాగస్వాములను ఎన్నుకొని తల్లిదండ్రుల ఆమోదం లేదా కోర్డు ద్వారా వివాహము చేసుకుంటున్నారు. ఆధునిక జీవిత విధానంలో యువతరంలో ప్రేమ వివాహాలు చేసుకోవాలనే ధోరణి పెరిగింది. ఇద్దరూ సంపాదిస్తే హాయిగా జీవితం గడపవచ్చనే భావనతో ప్రేమ వివాహాలు జరుగుతున్నాయి. కానీ ఎక్కువ మంది యువతీ యువకులు సంస్కృతి నిషేధాలను, తల్లిదండ్రులను మరచి కేవలం బాహ్య ఆకర్షణకి లోబడి ప్రేమలో పడుతున్నారు. ప్రేమించి పెళ్ళి అయిన తర్వాత కుటుంబంలో సంఘర్షణలు తలెత్తుతాయి. తర్వాత వారి అభిప్రాయం తప్పని తెలుసుకుంటారు. ప్రచార సాధనాల ప్రభావంతో పరస్పర ఆకర్షితులై ప్రేమలో పడి వెంటనే పెళ్ళి చేసుకోవాలనే నిర్ణయానికి వస్తారు. వీటి ఫలితం కుటుంబ వ్యతిరేకతను ఎదుర్కోవలసి వస్తుంది. మొదట్లో ఉన్న ప్రేమ కాస్తా దూరం కావటంతో సంఘర్షణలు తలెత్తి కుటుంబ అవ్యవస్థతకు దారితీస్తాయి.

### 4. అత్తమామల జోక్యం:

భారతీయ కుటుంబాలు పెద్దల మార్గదర్శకతలో నియంత్రణలో ఉంటాయి. కొత్త కోడలు తమ అత్తా మామలతో వాళ్ళ కోరిక మేరకు సర్దుబాటు చేసుకోవాలి. తల్లి తండ్రులు ఎప్పుడూ పిల్లల సౌఖ్యాన్ని సంతోషాన్ని కోరుకుంటారు. దీనికనుగుణంగా పిల్లలకు సూచనలిస్తూ తమనిర్ణయాలకు అనుకూలంగా నడుచు కోవాలంటారు. అయితే ఎదిగిన పిల్లలు ముఖ్యంగా వివాహమైనవారు వీటిని సహించరు. సంప్రదాయం ఉమ్మడి కుటుంబాలలో బాగానే ఉన్నా నేటి కుటుంబాలలో వ్యతిరేకతవుంది. తల్లిదండ్రుల జోక్యం

వల్ల భార్యా పిల్లలతో విడిగా వుంటున్న కుటుంబాలు కనిపిస్తాయి. అదేవిధంగా కోడలి తరుపు తల్లిదండ్రుల జోక్యంతో కుటుంబ సమస్యలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి.

### 1.4.3. సాంస్కృతిక భేదాలు (Cultural Differences) :

సాంస్కృతిక తేడాల వల్ల భార్యాభర్తల మధ్య వివిధ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సాంస్కృతిక బేధాలతో వాళ్ళ అభిరుచులలోను, అలవాట్లలోను. ప్రవర్తనలోను, నమ్మకాలలోను సమస్యలు తలెత్తుతాయి. విద్యావంతులైన దంపతులలో కూడా ఇవి కనిపిస్తాయి. సాంస్కృతిక పరమైన బేధాల వల్ల వివాహ సంఘర్షణలతో కుటుంబం అవ్యవస్థతకు లోనవుతుంది.

### బిడ్డతో సంబంధం(Relation with Child):

పిల్లలు కలగకపోవడం కుటుంబ అవ్యవస్థతకు దారి తీస్తుంది. బిడ్డలు వుండటం వలన తల్లిదండ్రుల మధ్య సంఘర్షణలు తగ్గుతాయి. బిడ్డ భవిష్యత్తు గూర్చి సంఘర్షణాత్మక వైఖరిని విడనాడి తల్లి దండ్రులు సామరస్యముగా వుంటారు. బిడ్డ లేకపోవడంతో ఎవరికి వారే దానికి కారణంగా నిందించుకోవడం ఫలితంగా అది సంఘర్షణకి దారితీస్తుంది. బిడ్డలు వున్నట్లయితే ఆ బిడ్డని ఎవరూ పట్టించుకోనట్లయితే అదికూడ ఉద్రిక్తతలకు దారితీస్తుంది. బిడ్డ సరిగా చదువుకోకుంటే అది తల్లిదండ్రులకు తలనొప్పి. తల్లిదండ్రులు దీని కారణంగా పరస్పరం నిందించుకోవడం వల్ల కుటుంబంలో సంఘర్షణలు తలెత్తుతాయి. మొదట్లోనే పిల్లవాడిని నియంత్రించకుంటే తర్వాత విచలిత ప్రవర్తనకు లోనవుతాడు. అతడు బాల నేరస్తుడుగా మారితే కుటుంబానికి తీవ్ర సమస్య అవుతుంది.

### స్థాయి :

వరుడు కన్నా వధువు యొక్క సామాజిక ఆర్థిక స్థాయి ఎక్కువగా ఉంటే కుటుంబ జీవనం సంతోషకరంగా ఉండదు. భర్త తల్లిదండ్రులు ఆమె అహంవల్ల ఆమెని నిర్లక్ష్యం చేస్తారు. కొన్నిసార్లు ఆమె వారిమీద ఆధిపత్యం చెలాయిస్తుంది. దాంతో కుటుంబంలో శాంతి కరువవుతుంది. భార్య కుటుంబ సభ్యుల జోక్యంవల్ల అపోహలతో కుటుంబ శాంతి దూరమవుతుంది.

### 1.4.4. పర్యావసానాలు (Consquences)

పిల్లలకు విద్యనేర్పే మొదటి పాఠశాల కుటుంబమే సామాజికీకరణ దశ ప్రారంభానికి శ్రీకారం చుట్టింది కుటుంబమే, కుటుంబము కనుక సక్రమంగా,సవ్యంగా సత్సంబంధాలు సామరస్యం కుటుంబ సభ్యుల మధ్య లేకుంటే తీవ్రపరిణామాలు కలుగుతాయి. ఆయా సభ్యులతో పాటు ఇరుగు, పొరుగు, బంధువులు, స్నేహితులు మొత్తం సమాజం మీద దీని ప్రభావం ఉంటుంది.

కుటుంబ అవ్యవస్థకు విడాకులు ప్రధానమైన కారణం. భార్యాభర్తల మధ్య ఉన్న వైవాహిక బంధాన్ని పూర్తిగా తెగతెంపులు చేసుకొనుటకు న్యాయపరమైన విడాకులు సరైన పద్ధతిగా ,చెప్పవచ్చు విడాకులు పొందిన తరువాత భార్యాభర్తలిరువురు వివిధ రకాల సామాజిక, మానసిక సమస్యలతో సర్దుబాటు కాలేకపోతారు. వీరివల్ల పిల్లలు బలైయిపోతారు. ఎవరైనా న్యాయపరంగా విడిపోవటానికి రెండు సంవత్సరాల వరకు కోర్టు గడువు విధిస్తుంది. తరువాత వీరిద్దరు రాజీ కావచ్చు లేదా విడాకులు పొందవచ్చు.

తల్లిదండ్రుల్లో, కుటుంబ సభ్యులలో కుటుంబ అవ్యవస్థవల్లే పలుపరిణామాలు సంభవిస్తాయి. ప్రత్యేకంగా పిల్లల వ్యక్తిత్వం పెరుగుదలకు ప్రమాదకారిగా ఉంటుంది.

### 1. విడాకుల మీద ప్రభావం :

హిందూ వివాహ చట్టం 1955 ప్రకారం విడాకులు కొన్ని ప్రత్యేక కారాణాల వల్ల పొందే వీలున్నప్పటికి మన సమాజం విడాకులు తీసుకోవడాన్ని నైతికంగా సమర్ధించదు. నేటికీ హిందూ వివాహాలు విశిష్టమైనదిగా, పవిత్రమైనదిగా అధిక సంఖ్యలో హిందువులు విశ్వసిస్తారు. విడాకులు తీసుకున్న భార్య, భర్త కున్నా కుటుంబపరంగా, స్నేహితులు, బంధువుల పరంగా ఇబ్బందులు ఎన్నో ఎదుర్కొంటుంది. పిల్లలతో ఉన్న విడాకులు పొందిన స్త్రీ తిరిగి వివాహం చేసుకోవడం ఎంతో కష్టతరం. ఇటువంటి స్థితిలో ఆమె ఎన్నో సమస్యలను ఎదుర్కోంటుంది.. ఆర్థికంగా, భౌతికంగా, మానసికంగా వివిధ సమస్యలను ఎదుర్కొనటానికి పిల్లలతో సహా ఆత్మహత్యకు పాల్పడుతుంది. విడాకులు పొందిన స్త్రీలు వివిధ రకాలుగా హింసింపబడుతున్నారు. అత్యాచారాలు, అఘాయిత్యాలు ఎక్కువగా

వీరిపైనే జరుగుతున్నాయి. ఇంటా బయటా కూడా ఆమె అనేక సమస్యలను ఎదుర్కొంటుంది. ముఖ్యంగా తల్లిదండ్రులు విడిపోయినపుడు పిల్లలు బాగా బలవుతారు. విడాకులు పొందిన స్త్రీలు అక్రమ లైంగిక సంబంధాలు ఏర్పరచుకునే వీలుంది. విడాకులు పొందిన యువకులు వ్యభిచార కేంద్రాలకు వెళ్ళటం ఎక్కువవుతుంది.

### 2. పిల్లల మీద ప్రభావం :

పిల్లలెప్పుడూ తల్లిదండ్రుల నుండి ప్రేమ, అనురాగం, భద్రత ఆశిస్తారు. వారెప్పుడు సంఘర్షణను కోరుకోరు. పిల్లల వ్యక్తిత్వ వికాసంలో, ఉపాధి విషయంలో తల్లిదండ్రుల పాత్ర చాలా ఉంటుంది. ఏది ఏమైనా విడాకుల వల్ల లేదా న్యాయపరమైన ఎడబాటు వల్ల తల్లిదండ్రులు విడిగా ఉంటే పిల్లల భవిషత్ అయోమయస్థితిలో ఉంటుంది. విడాకులు పొందిన స్త్రీ పురుషుని కన్నా బాగా బలవుతుంది. అర్థిక పరమైన, సామాజిక పరమైన అటంకాలన్నీ పిల్లల పెంపకంలో ఎదుర్కొంటుంది. పురుషుని విషయంలో కూడా సరైన భద్రతను, రక్షణను ప్రేమను ఉద్యోగరీత్యా పిల్లవాడికి తండ్రి అందించకపోవడం జరుగుతుంది.

రెండో వివాహం చేసుకున్న తండ్రి లేదా తల్లి వల్ల పిల్లలు కష్టమైన సందర్భాలలో రాజీ పడలేరు. వారు కొత్తగా వచ్చిన వారిని ఆమోదించడం కష్టమవుతుంది. సర్దుబాటు, సహకారం, ప్రగతి, కొత్త సంబంధ బాంధవ్యం వంటి సమస్యలు పిల్లలకి కొత్త వ్యక్తికి కలుగుతాయి. సాధారణంగా సవతి తల్లి లేదా తండ్రి పిల్లలకు సరైన అనురాగాన్ని, రక్షణను అందించలేరు. విడాకులు పొందిన తల్లిదండ్రుల పిల్లలు సంఘ విద్రోహ శక్తుల చేతిలో చిక్కుకుంటారు. ఎందుచేతనంటే అటు తల్లి నుండి ఇటు తండ్రి నుండి లేదా ఇద్దరి నుండి సరైన అజమాయిషీ, నియంత్రణ, రక్షణ, మార్గదర్శకత్వం పిల్లలకు లభించకపోవటమే దీనికి కారణం. దీని వల్ల ఆ పిల్లవాడు వక్రమార్గాన నడుస్తాడు. నేరస్తులతో చేతులు కలుపుతాడు. సంఘ విద్రోహక శక్తులతో జతకట్టి నేరకార్యక్రమాలకు పూనుకుంటాడు.

### 3. అహాన్ని గాయపరచడం (Hurt One's Ego):

విడాకుల చివరి దశ కుటుంబ అవ్యవస్థతకు దారితీస్తుంది. విడాకులు కోర్టు నుండి పొందక ముందు, కోర్టు విడాకులు యివ్వక ముందు చాలా విధాలుగా బాధలు, అవమానాలకు గురవుతారు. సమాజానికి ఇది ఏమంత ఆరోగ్యకరమైనది కాదు. సంఘర్షణలతో వున్న జీవిత భాగస్వాములు కోర్టుకెళ్ళే ముందు చాలాసార్లు ఆలోచిస్తారు. పరువు పోతుందని, పిల్లలు బంధువులకు చులకన అవుతామని, అంతేకాకుండా కోర్టులో జరిగే వాదోపవాదాలతో స్థాయి దిగజారి వాళ్ళ అహం (Ego) దెబ్బతింటుందని భావిస్తారు.

### 4. సామాజిక సంబంధాలపై ప్రభావం:

మానవుడు సంఘజీవి. సమాజంలో ఇతరులతో సంబంధాలు కలిగి వుంటాడు. సమాజంతో సంబంధం అతనికి అమితంగా వుంటుంది. ఏదైనా మార్పు అతనిలో కలిగితే అది సామాజిక సంబంధాలపై పడుతుంది. విడాకులు, పరిత్యాగం వంటివి జరిగినపుడి సంబంధిత వ్యక్తులకు ఇతరుల సూచనలు, సలహాలు, సానుభూతి పొందడం సహజం. కాలం గడిచేకొద్దీ, విడాకులు పొందిన వ్యక్తులు తమ దగ్గరి వారి నుండి ప్రియమైన వారి నుండీ దూరమైనటు భావిస్తారు. అంతే కాకుండా ప్రజలు తాము చేసిన దానిని గురించి చెడుగా, నిందాపూర్వకంగా చెప్పుకుంటారని అనుకుంటారు. ఇది ఉద్రిక్తతలకు దారితీస్తుంది. పండగలలో పార్టీలలో వివిధ సందర్భాలలో స్నేహితులు సైతం వీరిని వ్యతిరేకిస్తారు. ఇరుగు పొరుగు వారు ప్రజలు అంతా దూరంగా ఉంచుతారు. ఇంతకు ముందున్న సామాజిక సంబంధాలు దెబ్బతింటాయి. కొత్త సంబంధాలు ఏర్పరచుకోవటం కష్టంగా వుంటుంది. ఇటువంటి స్థితిలో వైయక్తిక అవ్యవస్థకు లోనవుతారు.

### 1.4.5. కుటుంబ అవ్యవస్థత - నివారణా మార్గాలు:

సమాజంలో ఏ వ్యక్తికూడా అవ్యవస్థత కుటుంబానికి ప్రాధాన్యత నివ్వడు. వ్యక్తి, కుటుంబము, సమాజము ఒకదాని మీద ఒకటి ఆధారపడి పరస్పర సంబంధాన్ని గలిగి వుంటాయి. కుటుంబంలో ఏదైనా అపశృతి కలిగితే దాని ప్రభావం మిగతా రెండింటి మీద ఖచ్చితంగా వుంటుంది. కాబట్టి ప్రతి కుటుంబం శాంతి సంతోషాలతో ఉండటానికి ముఖ్యమైన చర్యలు తీసుకోవాలి. సరైన

అవగాహన, సహకారము, ప్రేమ, వాత్సల్యము భార్యాభర్తల మధ్య పిల్లల మధ్య ఉంటే స్థిరమైన, వ్యవస్థాబద్ధమైన కుటుంబం సాధ్యపడుతుంది. కుటుంబ అవ్యవస్థత నివారణకిది ఉపకరిస్తుంది.

### 1.4.6. ప్రేమ వివాహాలకు అనుకూల వాతావరణము:

ప్రేమ పట్ల అవగాహన లేకుండా వివాహం చేసుకుని తర్వాత విడిపోయిన దంపతులు ఉన్నారు. వారికి ప్రేమ వివాహాల పట్ల సరైన వాస్తవజ్ఞానం కొరవడటం, కుటుంబ జీవతంలో ఎదురయ్యే సమస్యలపట్ల అవగాహన లోపం ప్రధానకారణం. బాహ్య ఆకర్షణతో ప్రేమించుకోవడం వివాహం చేసుకోడం జరుగుతుంది. పరస్పరం ఆకర్షితులై ప్రేమ వివాహం చేసుకోవడం జరుగుతుంది. సాధారణంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రేమ వివాహాలను అంగీకరించరు.

పెండ్లికి ముందు ప్రేమికులకు వివాహం పట్ల సరైనా అవగాహన కలిగించాలి. ప్రేమ ఒక్కటే పెళ్ళికి ప్రధానం కాదు. సర్దుబాటు, పరస్పర అవగాహన, నమ్మకం, బాధ్యతలు, విధులు, తల్లిదండ్రుల పట్ల గౌరవం, సామాజిక ఆర్థిక స్థితిగతులు, స్థాయి, సహచరులతో సంబంధ బాంధవ్యాలు, కుటుంబ సభ్యులు పిల్లల పట్ల రక్షణ వంటివి వుంటాయి. కేవలం ఊహలతో ఉండకుండ జీవితంలో సాధక బాధకాలు కష్టనష్టాలు పెళ్ళికి ముందే అలోచించుకోవాలి. తర్వాత వైవాహిక జీవితంలో ఎదురయ్యే ఏ సమస్యనైనా ఎదుర్కొంటారు. ప్రేమించి పెళ్ళి చేసుకునే తమ పిల్లలకు వాళ్ళ జీవితం సుఖ సంతోషాలతో ఉండటానికి సరైన మార్గదర్శకత్వాన్ని, సూచనలను విధిగా ఇవ్వాలి. దాంతో వారు ఆనందంగా వుంటారు. పరస్పర అవగాహన, సర్దుబాటుతో కుటుంబ జీవితంలో ఎదుర్కోనే ఒడిదుడుకులను, ఉద్రిక్తతలను నివారించుకోవచ్చు.

### 1. జీవిత భాగస్వామి ఎంపికకు సంబంధించి జ్ఞానం :

వివాహానికి ముందు యువతీ యువకులు కలుసుకొని పరస్పరం ఇష్టాయిష్టాలను, అలవాట్లను, అభిరుచులను, ఆలోచనలను ఒకరికి ఒకరు అరమరికలు లేకుండా తెలిసుకోవాలి. దీని వలన భవిష్యత్ జీవతంలో ఎదురయ్యే సమస్యలను సునాయాసంగా అధిగమించవచ్చు. జీవిత భాగస్వామి ఎంపిక ముందు విద్యా, కుటుంబ పూర్వాపరాలు, గుణగణాలూ మొదలైనవి అమ్మాయి లేదా అబ్బాయిని తల్లిదండ్రులు తెలుసుకోవాలి. తద్వారా భవిష్యత్ వీరికి సమస్య కాదు.

### 2. కోర్టుల పాత్ర:

ఏదైనా విడాకుల విషయమై కోర్టుకి వెళితే త్వరితగతిన తీర్పు ఇవ్వకూడదు. సాధ్యమైనంత వరకు విడాకులు మంజూరు చేయకుండా ఉండేటందుకు ప్రయత్నించాలి. ఇది భవిష్యత్‌లో పిల్లలకు బాధలు కలగకుండా ఉండటానికి దోహద పడుతుంది. భార్యా-భర్తల మధ్య నెలకొన్న సంఘర్షణ అసలు కారణాల్ని తెలుసుకొని పరిష్కరించడానికి పూనుకోవాలి. న్యాయపరంగా కొంతకాలం విడిపోవడాన్ని కోర్టు సమ్మతించినా విడాకులిచ్చే విషయంలో జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలి.

### 3. సామాజిక సంస్థల పాత్ర:

దంపతుల మధ్య ఉద్రిక్తతలు స్వభావంలో అసమానతలు, వైఖరులు, సామాజిక విలువలు ఆర్థికపరమైన ఇబ్బందులు మొదలైనవి చోటుచేసుకుంటాయి. వీటిని దూరం చేయటానికి కుటుంబ సలహా సంస్థలు, సంక్షేమ సంస్థలు ఉద్రిక్త నివారణకు పూనుకోవాలి. స్వచ్ఛంద సంస్థలూ, సామాజిక కార్యాకర్తలకూ కుటుంబంలో నెలకొన్న ఉద్రిక్తతానివారణలో శిక్షణనివ్వాలి. సామాజిక శాస్త్రం, మనోవిజ్ఞాన శాస్త్రం, సంఘ సేవశాస్త్రం జ్ఞానం కలిగినవారు కార్యకర్తలుగా వుండే బాగుంటుంది. సమస్యల పరిష్కారానికి వీలుంటుంది.

### 4. విలువలతో కూడిన విద్య:

వ్యక్తులు లేదా కుటుంబ సభ్యులు లేదా సాధారణ ప్రజలకు విలువలతో కూడిన విద్యను అందించే అవకాశాలు కల్పించాలి. విలువలతో కూడిన విద్య సామాజిక, మానసిక సర్దుబాటులో ప్రధాన పాత్ర పోషిస్తుంది. భారతీయ సంస్కృతి, విలువలు కలిగిన వ్యక్తులు ఉద్రిక్తతలు లేకుండా వుంటారు. వీరు సమర్థతతో, యోగ్యతతో వివిధ రకాలైన గృహసంబంధమైన సమస్యలను హేతువాద బుద్ధితో (తార్కిక బుద్ధితో) విలువలతో కూడిన పద్ధతితో అధిగమిస్తారు.

### 5. ఆత్మ చైతన్యం:

కుటుంబ అవ్యవస్థత వల్ల కలిగే అనర్థాల పట్ల, కుటుంబ సభ్యులలో ఆత్మచైతన్యం లేకుంటే, ఆత్మ చింతన కలగకుంటే అన్ని రకాల ప్రణాళికలు, కార్యక్రమాలు విఫలమవుతాయి.

కుటుంబ అవ్యవస్థత వల్ల బిడ్డ వ్యక్తిత్వ వికాసానికి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. అటువంటి పిల్లవాడు వైయుక్తిక అవ్యవస్థతలో తనకు తాను కటుంబానికి ఎన్నో సమస్యలను సృష్టిస్తాడు. కాబట్టి ప్రతి కుటుంబ సభ్యుడు తన ప్రయోజనాల కోసం వ్యవస్థీకృతమైన కుటుంబం పట్ల చైతన్యం కలిగి వుండాలి.

### 1.4.7. సారాంశము:

కుటుంబ సభ్యుల మధ్య సామరస్యం లోపించడమే కుటుంబ అవ్యవస్థత. సాధారణంగా కుటుంబ సభ్యుల మధ్య అనంగీకారాలు, ఉద్రిక్తతలు, పాత్ర సంఘర్షణలు, సామాజిక సంక్షోభాలు, యజమాని లేకపోవడం, పేదరికం మొదలైనవి కుటుంబ అవ్యవస్థతకు కారణాలుగా చెప్పవచ్చు. విలులతో కూడిన విద్య కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ద్వారా, పునరావాస చర్యల ద్వారా కుటుంబ అవ్యవస్థతను నిరోధించవచ్చు.

### 1.4.8. పదకోశం:

మనస్తాపము (Estrongament)
సామరస్యం (Harmony)
పాత్ర సంఘర్షణ (Role Conflict)
విలువలతో కూడిన విద్య (Value Oriented Education)

### 1.4.9. నమూనా ప్రశ్నలు:

1. కుటుంబ అవ్యవస్థత అంటే ఏమిటో వివరించి వాటికి గల కారణాలని విశదీకరించండి.
2. భారతదేశంలో కుటుంబ అవ్యవస్థత వల్ల కలిగే పర్యావసానాలను వివరించండి.
3. క్రింద వాటికి సక్షిప్తంగా సమాధానాలు వ్రాయండి.
   (అ) కుటుంబ అవ్యవస్థత భావన.
   (ఆ) కుటుంబ అవ్యవస్థ - నియంత్రణ చర్యలు.

**యూనిట్ - ౨**

**పాఠం - 2.1**

# నేరశాస్త్రం - భాగాలు

## (Schools of Criminology)

## నేరశాస్త్రం : నిర్వచనం, స్వభావం, పరిధి

## (Criminology : Definition, Nature and Scope)

## నేరశాస్త్రం, శిక్షాశాస్త్రం, నిరపరాధ శాస్త్రాల మధ్యగల బేధాలు

## (Distinction of Criminology, Penology and Victimology)

### 2.1.0 లక్ష్యం :

నేరశాస్త్రం, శిక్షాశాస్త్రం మరియు నిరపరాధ శాస్త్రాల పరిచయాన్ని మరియు నేరశాస్త్రం యొక్క స్వభావాన్ని, పరిధిని వివరించడమే ఈ పాఠ్యాంశం యొక్క ప్రధాన లక్ష్యం.

### విషయసూచిక :


2.1.1 పరిచయం

2.1.2 నేరశాస్త్రం

2.1.3 నేరశాస్త్రం, స్వభావం, పరిధి, ప్రాముఖ్యత

2.1.4 శిక్షా శాస్త్రం

2.1.5 నిరపరాధ శాస్త్రం

2.1.6 నేరశాస్త్రం, శిక్షా శాస్త్రం, నిరపరాధ శాస్త్రం మధ్యగల తేడాలు

2.1.7 సారాంశం

2.1.8 కఠిన పదాలు

2.1.9 నమూనా ప్రశ్నలు

2.1.10 చదువదగిన గ్రంథాలు


### 2.1.1. పరిచయం :

నేరానికి సంబంధించిన వివిధ అంశాలను మరియు నేరశాస్త్రాన్ని గూర్చి పరిపూర్ణంగా అధ్యయనం చేయడానికి నేరశాస్త్రం ఎంతో దోహదపడుతుంది. ప్రధానంగా మానవ ప్రవర్తనను అధ్యయనం చేయడం పట్ల దృష్టిని కేంద్రీకరిస్తుంది. మానవ ప్రవర్తన ఎప్పుడు ఒకే విధంగా ఉండకుండా గతిశీల స్వభావాన్ని కలిగి వుంటుంది. నేరం చేయడానికి దారి తీసే పరిస్థితులను, దానిని నివారించే మార్గాలను ఇందులో పరిశీలించవచ్చును. మానవ ప్రవర్తన వివిధ రకాలుగా ఏ విధంగా పరివర్తన చెందుతుందో మరియు పలురకాల అంశాలు ఏ

విధంగా నేరశాస్త్ర భాగాలైన శిక్షాశాస్త్రం (Penology) మరియు నిరపరాధ శాస్త్రం (Victimology) లలో ప్రస్ఫుటంగా కనపడతాయో తెలుసుకొనవచ్చును. క్రింద పేర్కొనబడిన వివిధ విషయాలను వివరించడం ద్వారా పాఠకులు నేరానికి సంబంధించిన వివిధ అంశాలను అవగాహన చేసుకొనవచ్చును.

## 2.1.3. నేరశాస్త్రం (Criminology)

నేరశాస్త్రం శాస్త్రీయ పద్ధతిలో నేర సంబంధ ప్రవర్తనను అధ్యయనం చేస్తుంది. చట్టంతో గల పరస్పర చర్యలను ప్రధానంగా నేర చట్టాలతో గల సంబంధాన్ని తెలియజేస్తుంది. నేరశాస్త్రం ప్రధానంగా 1) నేరం చేయడానికి గల కారణాలను, స్వభావాన్ని, సమాజంలో అది విస్తరించే విధానాన్ని 2) నేరస్థుల శారీరక, మానసిక లక్షణాలను పరిశీలించడానికి 3) నేరానికి బలి అయ్యే వారిని మరియు వారికి నేరస్థులతో గల పరస్పర సంబంధాలను, చర్యలను వివరించడానికి అను మూడు రకాల అంశాలను అధ్యయనం చేస్తుంది.

నేరశాస్త్రం సాధారణంగా నేరాన్ని మరియు అట్టి నేరానికి పాల్పడే నేరస్థులను గూర్చి శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేస్తుంది. ఈ విధంగా నేరాలకు పాల్పడే నేరగాళ్ళకు సంబంధించి అధ్యయనం చేసే వారిని 'నేరశాస్త్రజ్ఞులు' (Criminologists) అంటారు. నేరశాస్త్రాభివృద్ధి ముఖ్యంగా మనోవిజ్ఞాన శాస్త్రం (Psychology), మానవ శాస్త్రం (Anthropology), మనో రోగ శాస్త్రం (Psychiatry),, సమాజ శాస్త్రం (Sociology) జీవ శాస్త్రా (Biology) ల అభివృద్ధిపై ఆధారపడుతుంది. వాస్తవానికి సామాజిక, భౌతిక శాస్త్రాలు పలు అంశాలతో సంబంధాన్ని కలిగి ఉన్నప్పటికి నేరశాస్త్రం వీటిపై కూడా ఆధారపడుతుంది. మానవ స్వభావాన్ని అధ్యయనం చేయడం, దానికి సమాజంలో ఉన్న స్థానాన్ని తెలుసుకొనవచ్చును. ఎక్కడైతే విజ్ఞానం అనేది వివిధ సన్నిహిత సామాజిక శాస్త్రాలతోను, భౌతిక శాస్త్రాలతోను సంబంధాన్ని కలిగి ఉంటుందో అక్కడ నేరశాస్త్రం అభివృద్ధి చెందడానికి అవకాశమున్నది.

క్లిఫర్డ్ (Clifford) 1974లో నేరశాస్త్రం అనేది నేర చట్టాలలోనే గాకుండా అది ఏ విధంగా చట్టాలలో పొందుపరచబడి ఉన్నదో తెలిపాడు. నైతిక విలువలు కలిగిన విద్యార్థులు, సామాజిక విలువలు మరియు సహనానికి సంబంధించిన అంశాలు ఏ విధంగా అంగీకరింపబడిన ప్రవర్తన (acceptable behaviour) కు దారి తీసే మార్గాలను అన్వేషించడంలోను దోహదపడతాయో నేరశాస్త్రం విశదపరుస్తుంది. నేరానికి విభిన్న అంశాలను సమీకరించడంలో, నేవ వివరాలను సూక్ష్మీకరించడంలో వివిధ రకాల గణాంకాలను భద్రపరచడంలోను, కొలవడంలోను నేరశాస్త్రం ఎంతగానో ఉపకరిస్తుంది. (క్లిఫర్డ్, W, 'యాన్ ఇంట్రోడక్షన్ ఆఫ్ ఆఫ్రికన్ క్రిమినాలజి, 1974, p 8.)

యంగ్ (Young, 1974) నేరశాస్త్రంలో ప్రధానంగా నేడు చోటుచేసుకున్న ఒక ఆరు ప్రశ్నలను లేవనెత్తినాడు. అవి ఈ విధంగా ఉన్నాయి.

1. వ్యక్తిగత నేర ప్రవర్తనను ఏ విధంగా వివరించవచ్చును ? నేరానికి పాల్పడుతున్నప్పుడు అంటే ఉదా : ఒక వేళ అతను హత్యకు పాల్పడితే అది తన ఇష్ట ప్రకారం చేసినాడా లేదా దాని వెనక బలమైన కారణాలు ఏమైనా ఉన్నాయా ?

2. సామాజిక క్రమం ఏ విధంగా పనిచేయుచున్నది ? అత్యధికంగా అది ఏ విధంగా సమాజంలో ఆమోదింపబడుచున్నది లేదా నిర్భంధంగా సామాజిక అవగాహనను కలిగి ఉన్నది. ?

3. నేరము ఎట్లు నిర్వచింపబడినది ? ప్రత్యేక సముదాయాలలో లేదా సమాజాలలో ఏ విధంగా నేరం సామాజిక ధర్మశాస్త్రం లేదా న్యాయ ధర్మశాస్త్రాలలో తన యొక్క ప్రభావాన్ని కలిగి ఉన్నది ?

4. నేరదృశ్యం ఏ విధంగా విస్తరించబడినది లేదా వ్యాప్తి చెందినది ? ఈ నేర దృశ్యం ఏ విధంగా పరిమిత దృగ్విషయంగా తక్కువ మందిలో కనపడుచున్నది లేదా ఎక్కువ మందిలో అపరిమిత దృగ్విషయంగా కనపడుచున్నది ?

5. నేర కారాణాలను ఏ విధంగా వివరించవచ్చును ? ఈ నేర కారణాలు ప్రాథమిక స్థాయిలో వ్యక్తికి సంబంధించి ఎట్లా పొందుపరచబడినవి లేదా వ్యక్తి నివసించే విశాల సమాజంలో ఏ విధంగా ప్రస్ఫుటిస్తాయి ?

6. నేరస్థులకు సంబంధించిన విధానము అంటే ఏమిటి ? ఈ విధానము నేరస్థులను తగిన స్థాయిలో శిక్షింపబడడానికి ఉపకరిస్తున్నదా లేదా నేర సమస్య పరిష్కారం కొరకు కృషి చేయుచున్నదా ?

డైకోటమీలు (dichotomies) ఆధారంగా ప్రశ్నావళి ఈ క్రింది విధంగా రూపొందించబడినది.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఎ) | వ్యక్తిగత ప్రవర్తన | : | స్వేచ్ఛా లక్ష్యం | వర్సస్ | నిర్ణయాంశకత్వం |
| బి) | సామాజిక క్రమ ప్రకారం | : | సమ్మతం | వర్సస్ | నిర్బంధం |
| సి) | నేరం యొక్క నిర్వచనం | : | న్యాయం లేదా చట్టం | వర్సస్ | సామాజిక |
| డి) | విస్తరణ మరిము నేర వ్యాప్తి | : | పరిమిత | వర్సస్ | అపరిమిత |
| ఈ) | నేరానికి గల కారణాలు | : | వ్యక్తిగత | వర్సస్ | సామాజిక |
| యఫ్) | నేరస్థులకు సంబంధించిన విధానము | : | శిక్ష | వర్సస్ | పరిష్కారం |

## 2.1.3. నేరశాస్త్రం - స్వభావం, పరిధి, ప్రాముఖ్యత : (Natures Scope and Importance of Criminology)

నేరశాస్త్రాన్ని గూర్చి విశదంగా వివరించడం కష్టమైన పనే, అయినప్పటికి తప్పనిసరిగ అధ్యయనం చేయాల్సిన అవసరము ఉన్నది. ఎందుకంటే చట్టాలను తయారుచేయడం, రూపొందించడం, చర్య జరపడం, చట్టాలకు వ్యతిరేకంగా పని చేయడం లాంటి అనేక విషయాలను ఇందులో గమనించవచ్చును. నేర ప్రవర్తనకు, నేర తీవ్రతకు దారితీసే పరిస్థితులను గుర్తించవచ్చును. ఈ రోజులలో నేరం చేయడమనేది సాధారణ విషయమైపోయినది. నేరం చేయడానికి ముందున్నటువంటి తీవ్ర పరిస్థితే వారిని నేరస్థులుగా మారుస్తున్నాయి. నేరశాస్త్ర పరిధిలో మనకు ఇటువంటి విషయాలన్ని గోచరిస్తాయి. నేరశాస్త్రం, విద్య, శిక్షణ, పరిశోధన, వృత్తి పరమైన అభ్యసనాల లాంటి రంగాల్లో ఇవన్ని ఒకదానిపై ఒకటి ఆధారపడి, పరస్పరంగా పురికొల్పబడుచున్నాయి. (ఖాన్ (Khan 1984, p.70.). 1984లో ఖాన్ పేర్కొన్నదాన్ని బట్టి చూస్తే నేరశాస్త్రం అభ్యసన సంబంధమైన క్షేత్ర అలవాటు లేదా క్షేత్ర పని కార్యక్రమ సంబంధమైన శిక్షణాయుత భాగాలు లేదా శాఖలు (disciplines) తీవ్రమైన లేదా పరిపూర్ణ పర్యవేక్షణకు దోహదపడే విధానాన్ని అధ్యయనం చేస్తుంది.

నేరశాస్త్రానికి సంబంధించిన శిక్షణాయుతమైన అంశాలు పోలీస్ సిబ్బందికి అమితంగా ఉపకరిస్తాయి. జాతీయ పోలీస్ అకాడమి, హైద్రాబాద్ దేశానికి అవసరమ్యే మధ్యమ, ఉన్నత పోలీస్ అధికారుల శిక్షణ అవసరాలను అందిస్తుంది. సుమారు అన్ని రాష్ట్రాలలోఉన్నటువంటి పోలీస్ శిక్షణ కళాశాలలు క్రింది తరగతి అధికారులను మరియు పోలీస్ కానిస్టేబుల్స్‌కు శిక్షణ అందిస్తాయి. నేరశాస్త్ర మరియు ఫోరెన్సిక్ శాస్త్రాల సంస్థ (The Institute of Criminology and Forensic Sciences), న్యూఢిల్లీ పునశ్చరణ మరియు ఒరియంటేషన్ కోర్సులను పోలీస్ సిబ్బందిని, న్యాయ సిబ్బందిని, జైలు, విద్యా సంస్థలకు సంబంధించిన సిబ్బందిని నైపుణ్యం గల వారిగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తుంది. కారాగార శిక్షణ పాఠశాలలు (The Jail Training Schools) వివిధ రాష్ట్రాలలోని కారాగార సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి ఏర్పాటు చేయబడినది. శిక్షణ పొందే కారాగార అధికారుల అవసరాలను తీర్చడానికి వెల్లూర్‌లో 'రీజియనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్'ను కూడా నెలకొల్పారు. కొన్ని ప్రత్యేకమైన ప్రాంతాలలోని అభ్యర్థులను సుశిక్షితులను చేయడానికి శిక్షణా కార్యక్రమాలను, ఒరియంటేషన్ కార్యక్రమాలను అమలు పరచడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడానికి జాతీయ సామాజిక రక్షణ సంస్థ (The National Institute of Social Defence), న్యూఢిల్లీ తగిన విరాళాలను అందిస్తుంది. The Beauro of Police Research and Development, New Delhi) నేరశాస్త్రానికి సంబంధించిన అంశాలపై పరిశోధన గావించే స్కాలర్స్‌కు మరిము Ph.D పరిశోధకులకు ఫెల్లోషిప్స్‌ను అందించడానికి అయ్యే విరాళాలను సమకూరుస్తుంది.

అంతేగాకుండా నేరశాస్త్రం అనేది నేరము, అపరాధం, మోసం లేదా దగా మొదలగు నేరపూరిత సంఘటనలు అధికమవటం మూలంగా ఉపాధి ఉద్యోగాల అవకాశాలను ఈ రంగంలో కల్పించడం జరిగింది. నేరశాస్త్రంలో గ్రాడ్యుయేషన్‌లో పట్టా పొందిన అభ్యర్థులకు వివిధ

రాష్ట్రాలలోను కేంద్ర పాలిత ప్రాంతాలలోను పోలీస్ సిబ్బందిని భర్తీ చేయడంలో ప్రాధాన్యతను ఇవ్వబడుచున్నది. అంతేగాకుండా ఆయా రాష్ట్రాలలో 'ఉమ్మడి పాలన సర్వీస్‌ల' (Combined Administrative Services) కు సంబంధించిన పరీక్షలలో ఐచ్ఛిక విషయం (Optional Paper) గా నేరశాస్త్రానికి ప్రత్యేక స్థానం కల్పించబడుచున్నది. న్యాయ స్థానాలలో అనగా న్యాయ శాస్త్ర పట్టభద్రులకు మాత్రమే అవకాశముంటుంది. అంతేగాని నేరశాస్త్రానికి మాత్రం ఇట్టి సంస్థలలో పదోన్నతి విషయాలలోను ప్రాధాన్యత ఇవ్వడం జరగదు. భర్తీ విధానంలో కూడా ప్రాధాన్యం ఉండదు. సంస్కరణ సంస్థలలో నేరశాస్త్రాన్ని ఆచరణ చేయడానికి అవకాశం ఉంది. అంతేగాకుండా వృత్తి సంబంధ వ్యవహారాలలో కూడా నేర శాస్త్రంలో ప్రత్యేక అనుభవం ఉన్న వారికి గుర్తింపును ఇవ్వాలి. వివిధ రాష్ట్రాలలోను, కేంద్ర పాలిత ప్రాంతాలలోను వివిధ స్థాయిలలో అధికారుల నియామకం జరుగుచున్నది. ఇట్టి భర్తీ ప్రక్రియలో నేరశాస్త్ర పట్టభద్రులకే ప్రాధాన్యత ఇవ్వబడుచున్నది. అందులో నుండి కొంత మంది అధికారులను విద్యాసంబంధ సంస్థలలోకి, విశ్వ విద్యాలయాలలోకి శిక్షణకు పంపించడం జరుగుచున్నది. స్వచ్ఛంద సంస్థలకు చెందిన ఏజెన్సీలు నేర నియంత్రణలోను, మహిళా సంక్షేమ కార్యక్రమాలలోను మరియు బాలల సమస్యలను గురించి పనిచేసే సంస్థలలో నేర శాస్త్ర పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కొంత వరకు కల్పించడం జరుగుతున్నది. ముఖ్యంగా గమనించినట్లైతే చాలా తక్కువ ఏజెన్సీలు లేదా వ్యవస్థాపనలు మాత్రమే నేర శాస్త్రంలో పరిజ్ఞానం వున్న వ్యక్తులకు ప్రాముఖ్యాన్నిస్తున్నాయి (ఖాన్, 1984). భారతదేశంలో శీఘ్రగతిలో పెరుగుచున్నటువంటి నేరాలను కనుక పరిశీలించినట్లైతే గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిలలో విశ్వవిద్యాలయాలు తప్పనిసరిగా నేరశాస్త్ర ప్రాథమిక అంశాలను చేర్చవలసిన అవసరము వున్నదని తెలుస్తున్నది. దీనిని బట్టి ఆయా కళాశాలలో విశ్వ విద్యాలయాలలో ఉద్యోగాల భర్తీ, ప్రక్రియ బోధనారంగంలో చేపట్టడమే గాకుండా ప్రతి రాష్ట్రంలో పరిశోధన సంస్థ తెరవబడాలి. కొంతమంది పరిశోధకులు మరియు అధికారులు కూడా వారు నేరశాస్త్రంను ప్రత్యేకాంశంగా కలిగి ఉన్నట్లైతే ఉద్యోగస్తులుగా నియమింపబడటానికి అవకాశం కల్గుతుంది.

## 2.1.4. శిక్షా శాస్త్రం (PENOLOGY)

నేరశాస్త్రంలో 'శిక్షాశాస్త్రం' అనేది ఒక శాఖ (branch of Criminology) గా గుర్తింపబడుచున్నది. పీనాలోజి (Penology) అనే ఆంగ్ల పదం, గ్రీకు భాషా పదాలైన 'పాయినె' (Poine) మరియు 'లాగోస్' (Logos) అనే రెండు పదాల కలయికతో ఏర్పడినది. 'పాయినె' అనగా 'శిక్ష' అని, 'లాగోస్' అనగా 'శాస్త్రం' అని అర్థం. శిక్షా శాస్త్రం చట్టానికి వ్యతిరేకంగా నేరానికి పాల్పడిన వ్యక్తులకు ఎలాంటి శిక్ష విధించాలి అనే విషయాన్ని అధ్యయనం చేస్తుంది. ఇది నియమాలు, నిబంధనలు, పద్ధతులు, విధానాలు, శిక్షా రకాలు, నేరానికి పాల్పడే వారికి సంబంధించిన వివిధ అంశాలను వివరిస్తుంది. పి.కె. సేన్ (P.K. Sen) అభిప్రాయం ప్రకారం "శిక్షా శాస్త్రం'' అనేది ఒక శాస్త్రం. ఇది ముఖ్యమైన సూత్రాలను ఆధారం చేసుకొని, అవి రాజ్యం లేదా సార్వభౌమాధికారం, శిక్షా విధానానికి చెందిన అంశాల వైపు మార్గం చూపుతుంది'' అని పేర్కొనవచ్చును. లీబర్ (Lieber) శాస్త్రజ్ఞుని ప్రకారము శిక్ష శాస్త్రం అనునది నేర సంబంధ శాస్త్రాలలో ఒక శాఖ. ఇది నేరానికి సంబంధించిన శిక్షను నిర్ధారించడంలో దృష్టిని కేంద్రీకరిస్తుందన్నాడు.

శిక్షా శాస్త్రం నేరశాస్త్రంలో ఒక శాఖగా అభివృద్ధి చెందడంతోపాటు సమాజంలో జరిగే నేరాన్ని నిరోధించటంలోను, నియంత్రించడంలోను శ్రద్ధ వహిస్తుంది. ప్రజలలో ప్రశాంతమైన మనుగడ కల్పించడానికి అవసరమయ్యే సామాజిక సమైక్యతను (Organic Solidarity) పెంపొందించడంలో ఇది ఎంతగానో తోడ్పడుతుంది. నేరస్థులను పట్టుకోవడంలోను వారిని శిక్షించడంలోను శిక్షా శాస్త్రం అనుసరించవలసిన నియమాలను సూచిస్తుంది. శిక్షా శాస్త్రానికి వివిధ రకాలైన పద్ధతులు, విధానాలు ఉన్నప్పటికి నేరాన్ని పూర్తిగా అరికట్టడం లేదు. అందువలన నేరాన్ని నివారించడంలో, నియంత్రించడంలో సఫలీకృతం కావాలంటే పలు ప్రాపంచిక దేశాలలో ప్రధానంగా శిక్షా శాస్త్ర పరిశోధనలు అభివృద్ధి చెందవలసి వున్నది. దానితో పాటు పటిష్టమైన శిక్షా విధానాలను నిర్ణయించటానికి శిక్షా శాస్త్రంలో పరిశోధనలు జరుగుతున్నాయి. అధ్యయనాంశంగా గమనించినట్లైతే శిక్షా శాస్త్రం శిక్షకు సంబంధించిన ఉద్దేశ్యాలను, లక్ష్యాలను వివరిస్తుందని తెలుస్తున్నది. శిక్షా శాస్త్రాన్ని చారిత్రక దృక్పధం దృష్ట్యా పరిశీలించినటైతే అది ఉద్దేశ పూర్వకంగా సామాజిక స్పందన వలన వివిధ రకాలైన నేరాలు మరియు ప్రత్యేక ప్రణాళికలను పెంపొందించడం మరియు నియంత్రణ పద్ధతులు మరియు నేరస్థులు రేకెత్తించే నేర సమస్యలను పరిష్కరించడం వైపు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. ఈ విధమైన అధునాతన పరిశోధన నేర శాస్త్రం యొక్క మూడు స్కూల్‌ల మీద ఆధారపడి ఉంటుంది.

ప్రామాణిక స్కూల్, నూతన ప్రామాణిక స్కూల్ మరియు సకారాత్మక స్కూల్ (Classical School, Neo-classical School and Positive School) అను మూడు రకాల స్కూల్‌లు శిక్షా శాస్త్రంలో అభివృద్ధి చెందినాయి. ఇవి వాటి సిద్ధాంతాల ద్వారా, ఆలోచన విధానం ద్వారా అభివృద్ధి చెంది నేరస్థులను శిక్షించడం జరుగుతుంది. ప్రామాణిక నూతన సామాజిక నేర సంబంధమైన చర్యకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తారు. కాని నేరానికి వెనుకనున్న ఉద్దేశాన్ని తెలియచేయవు. మరొక రకంగా సకారాత్మక స్కూల్‌కు చెందిన పరిశోధకులు నేరము చేసిన వ్యక్తుల చుట్టూ వుండే పరిసరాలను, పరిస్థితులను పరిశీలిస్తారు. సమకాలీన కాలంలో శిక్షా శాస్త్రవేత్తలు (Penologists) మరియు సమాజ శాస్త్ర వేత్తలు (Social Scientists) నేరస్థులను సంస్కరించడం పట్ల, పునరావాసం కల్పించడం పట్ల దృష్టిని కేంద్రీకరిస్తారు. విభిన్న రకాల సరిదిద్దే కార్యక్రమాలు (Correctional Programmes) చేపట్టడం మూలంగాను, వివిధ రకాల ప్రయోగాత్మక విధానాల ద్వారాను వివిధ రకాల నేరాలకు పాల్పడే వ్యక్తులను తగిన విధంగా సంస్కరించి, వారికి పునరావాసం కల్పిస్తారు.

## 2.1.5. నిరపరాధ శాస్త్రం (Victimology)

విక్టిమాలోజి (నిరపరాధ లేదా బలి శాస్త్రం) అనునది నేరశాస్త్రంలో ఒక శాఖగా ఉంటూ క్రమేణా గడచిన రెండు దశాబ్దాల నుండి అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకొంటున్నది. నిరపరాధ శాస్త్ర పరిశోధనలో వివిధ నేరాలకు బలి అయ్యే వ్యక్తులను అధ్యయనం చేయడం పట్ల దృష్టి పెడుతుంది. వాస్తవానికి వివిధ రకాల మోసాలకు, అన్యాయాలకు గురయ్యే స్త్రీలు, పిల్లల సమస్యలను పరిష్కరించడం పట్ల శ్రద్ధ వహిస్తుంది. కుటుంబ దురవస్థను గూర్చి కనుక ఊహించినట్లైతే బీదవారు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటో తెలుస్తుంది. దుర్భరమైన పరిస్థితులలో, సమయాల్లో కుటుంబ సభ్యులు వివిధ రకాల మోసాలకు, దురాగతాలకు బలి అవుతారు.

బెంజమిన్ మండేబ్సన్ (Benjamin Mandebson) "ఒక సమూహానికి చెందిన వ్యక్తులు మరొక సమూహానికి చెందిన వ్యక్తుల మీద దాడులు చేస్తూ, మోసాలు, నష్టాలకు గురిచేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ నేరానికి పాల్పడే పనులకు సంబంధించిన విషయాలను అధ్యయనం చేయడమే విక్టిమాలోజి" అని పేర్కొన్నాడు.

రాజ్ కుమార్ (Raj Kumar) నేరాలకు బలి అయిన వారి గురించి అధ్యయనం చేయడాన్నే విక్టిమాలోజి అని పేర్కొన్నాడు. వివిధ రకాల దౌర్జన్యాలకు గురయ్యేవారి సమస్యలు, అణచివేత, పరాధీనమగుట, దుర్భాషలాడుట, క్రూరమైన చర్యలు, అశ్రద్ధ మున్నగు మోసపూరిత అంశాలను పరిశీలించడాన్ని విక్టిమాలోజి అని వ్యవహరించవచ్చు. అంతేగాకుండా మోసాలకు బలి అయ్యే వారి నష్టాలను మరియు వీరు నేరానికి సంబంధించిన న్యాయ వ్యవస్థ నుండి పొందే రక్షణను గూర్చి చర్చిస్తుంది. నిరపరాధులు ఎదుర్కొనే భిన్న సమస్యలకు గల కారణాలను, వారి పాత్రలను, ప్రయోగాత్మక అవగాహన గూర్చి వివిధ అధ్యయనాలు జరిగాయి. ఈ విధంగా నిరపరాధులు ఎదుర్కొంటున్న మోసాలు, అన్యాయాలు మొదలగు సమస్యలను అధ్యయనం చేయడం పట్ల పరిశోధకులు కూడా ఎంతో ఆసక్తిని కనబరుస్తారు. వీరు క్రైం కమీషన్ (Crime Commission) కేసులలో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని పాల్గొంటారు. ఎన్నో రకాల ఉద్యమాలు (Movements) కూడా నిరపరాధుల హక్కులను కాపాడటం పట్ల చొరవ తీసుకొన్నాయి. కారాగారాలలో ఉన్న వ్యక్తుల (Prisoners) హక్కులను కాపాడటంలో, సంస్కరించడంలో, పునరావాసం కల్పించడంలో కూడా 'మానవ హక్కుల కమీషన్', (Human Rights Commission) ఎంతో కృషి సల్పింది. మానభంగాలకు గురయ్యే స్త్రీలకు రక్షణ కల్పించడానికి పునరావాస కేంద్రాలు ప్రారంభించబడినాయి. అంతేగాకుండా అక్కడ అలాంటి స్త్రీకు శిక్షణ, నివాసం మొదలగు వసతులు కల్పించబడినాయి.

## 2.1.6. నేరశాస్త్రం, శిక్షాశాస్త్రం, నిరపరాధ శాస్త్రాల మధ్య గల బేధాలు :

### (Distinctions Between Criminology, Penology and Victimology)

నేరశాస్త్రం, శిక్షాశాస్త్రం, నిరపరాధ శాస్త్రం (విక్టిమాలోజి)లు అనేవి నేర శాస్త్రం (Criminal Science) లోని శాఖలని (Branches) లేదా భాగాలని ముందు చర్చించిన అంశాలను బట్టి తెలుస్తుంది. ఈ మూడు శాస్త్రాల ఉప విభాగాలను (Sub Branches) వివరించడం ద్వారా వ్యక్తిపైన, కుటుంబంపైన సమాజంపైన నేరం యొక్క ప్రభావం ఏ విధంగా పడుచున్నదో వివిధ దృక్పథాల ద్వారా అవగాహన చేసుకోవచ్చును. విభిన్న మార్గాలు నేరాన్ని, నేర సమస్యను అవగాహన చేసుకోవడానికి దోహదపడతాయి. అంతేగాకుండా బహుముఖ

కారణాల ద్వారా సమగ్రంగా విశ్లేషించడానికి, అవగాహన చేసుకోవడానికి పరిశోధకులు కృషి చేస్తున్నారు. విశాల దృక్పధం ద్వారా అర్థమయ్యే విషయమేమంటే ఈ మూడు శాస్త్రాల ఉప విభాగాలు ఒక దానితో ఒకటి పరస్పర సంబంధాన్ని, ఆధారాన్ని కలిగి ఉన్నాయి. వివిధ శాస్త్రజ్ఞులు పరిశోధకుల అధ్యయనాలు, అభిప్రాయాలు నేరాలు, నేరస్థుల (Crimes and Criminals) ను నేర శాస్త్రం ద్వారా నేరశాస్త్రం అధ్యయనం చేయవచ్చును. అంతేగాకుండా నేరం యొక్క రకాలు, నేరానికి గల కారణాలు, సిద్ధాంతాల అభివృద్ధి కూడా చర్చించబడినాయి. శిక్షా శాస్త్రం అనునది శిక్షాతత్వం, మోసాలకు పాల్పడిన వాళ్ళను, నేరస్థులను గుర్తించి చట్టరీత్యా వారిపై శిక్ష అమలు జరపడంలోగల విభిన్న రకాల దశలను పరిస్థితులను గూర్చి పరిశీలిస్తుంది. మరొక రకంగా విక్టిమాలోజి అనునది దాని ఆవిర్భావం, అది ఏ విధంగా నిరపరాధికి మరియు నేర న్యాయ వ్యవస్థకు (Criminal Justice System) మధ్య సంబంధ కలిగి వున్నదో అనే విషయాన్ని తెలియజేస్తుంది. నేర కమీషన్ (Crime Commission) లో నిరపరాధి యొక్క పాత్రను కూడా విక్టమాలోజి అధ్యయనం చేస్తుంది. ఇంకా నిరపరాధుల సమస్యలు, ఆ సమస్యలను నివారించే విధానం, వారి సంక్షేమానికి తీసుకోవలసిన జాగ్రత్తలను విక్టిమాలోజి ద్వారా అవగాహన చేసుకోవచ్చును.

## 2.1.7. సారాంశం

నేరశాస్త్రం, శిక్షాశాస్త్రం, మరియు విక్టిమాలోజీలు నేరం దాని ప్రభావం వ్యక్తిపైన సమాజంపైన పడుచున్న దృగ్విషయాన్ని అవగాహన చేసుకోవడానికి దోహదపడతాయి. నేరము, నేరస్థులు, నేర రకాలు, నేర కారణాలు, సిద్ధాంతాల గూర్చి నేరశాస్త్రం పరిశీలిస్తుంది. శిక్షా శాస్త్రం అనునది శిక్షాతత్వం, దానిని అమలు పరచడాన్ని గూర్చి అధ్యయనం చేస్తుంది. విక్టిమాలోజి అనునది ఇటీవలి కాలంలో ఆవిర్భవించింది. అది నిరపరాధికి, నేర సంబంధమైన న్యాయ వ్యవస్థకు మధ్యగల సంబంధాన్ని పెంపొందిస్తుంది. అంతేగాకుండా నిరపరాధులు ఎదుర్కొంటున్న సమస్యలు, నివారణోపాయాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి చర్చించడం పట్ల విక్టిమాలోజి చొరవ చూపుతుంది.

## 2.1.8. కఠిన పదాలు (Key Words)

శిక్షాశాస్త్రం (Penology)

నిరపరాధ శాస్త్రం (Victimology)

వైమనస్కత (Alienation)

## 2.1.9. నమూనా ప్రశ్నలు

1. నేరశాస్త్రం, శిక్షాశాస్త్రం, విక్టిమాలోజీల మధ్య గల బేధాలను వివరించుము

2. నేరశాస్త్రం స్వభావాన్ని, పరిధిని చర్చింపుము

3. నేరశాస్త్రం అంటే ఏమిటో తెలుపుము.

## 2.1.10. చదువదగిన గ్రంథాలు


| | | | |
|---|---|---|---|
| 1. | Tappon, Paul. W | : | Crime,Justice and Correction |
| 2. | Reekless, W.G. | : | Hand Book of Practical Suggestions for the Treatment of Adult and Juvenile Offenders. |
| 3. | Reig, Sue Tifus | : | Crime and Criminology |
| 4. | Ahuja, Ram | : | Social Problems in India |

| | | | |
|---|---|---|---|
| 5. | Ahuja, Ram | : | The Prison System |
| 6. | Mohanty, S | : | Crimes and Criminals |
| 7. | బ్రిజ్ మోహన్ | : | India's Social Problems |
| 8. | జోషి N.C | : | Readings in Social Defence |
| 9. | మూర్తి, (M.V) | : | Beggar Problemin Greater Bombay |
| 10. | మదన్, G.R. | : | Indian Social Problems Vol. I |
| 11. | కుమరప్ప, (J.M) | : | Our Beggar Problem : How to tackle it? |

పాఠం - 2.2

# విచలనం, అపరాధం, నేరం - అంశాలు

## (Concepts of Deviance, Delinquency and Crime)

### 2.2.0. లక్ష్యం :

విచలనం, అపరాధం, నేరం అనే అంశాలకు సంబంధించిన వివరాలను వివరించడం మరియు వాటి పట్ల ఆధారపూరిత అవగాహనను పెంపొందించడమే ఈ పాఠ్యాంశం యొక్క ముఖ్య లక్ష్యం.

### విషయసూచిక :


2.2.1 పరిచయం

2.2.2 విచలనం

2.2.3 అపరాధం

2.2.4 నేరం

2.2.5 నేరం - చట్టబద్ధమైన నిర్వచనం

2.2.6 నేరం-సామాజిక భావన

2.2.7 సారాంశం

2.2.8 కఠిన పదాలు

2.2.9 నమూనా ప్రశ్నలు

2.2.10 చదువదగిన గ్రంథాలు


### 2.2.1. పరిచయం

విచలనం, అపరాధం, నేరం అనే అంశాలు సహజ సిద్ధంగా ఒక దానితో ఒకటి సంబంధాన్ని కలిగి ఉంటాయి. విచలనం అనేది మిగతా రెండు అంశాలకు కొంచెము భిన్నంగా వుంటుంది. ఆపరాధ ప్రవర్తనకు విచలనం అనేది దారి తీయకపోవచ్చును. కాని అది నేరానికి మాత్రం దారి తీస్తుంది. అదే విధంగా బాల నేరానికి సంబంధించిన సామాజిక ప్రవర్తన విధానాలను సాధారణంగా అపరాధం అనే పదాన్ని ఉపయోగిస్తుంటాం. మనకు ఇక్కడ అర్థం అయ్యే విషయం ఏమిటంటే నేరాలన్ని విచలనాలకు, అపరాధాలకు దారి తీయవచ్చును. కాని విచలనాలు, అపరాధాలు అన్ని నేరానికి దారి తీయకపోవచ్చును. అందువలననే ఈ పాఠ్యాంశంలో విచలనం, అపరాధం నేరం అనే అంశాల మధ్య ఉన్న బేధాలు వివరించబడినాయి.

### విచలనం (DEVIANCE)

అనుదినం మనం ఉపయోగించే భాషలో విభేధించు (deviate) దారి తప్పిపోవు అనే పదాలను సమ్మతించిన విధంగా వాడుతుంటాం. సామాజిక నిర్వచనాలు చాలా వరకు ఇదే భావాన్ని ఇస్తున్నాయి. విచలనం అనేది వివిధ చర్యల ద్వారా ఉత్పన్నమౌతుంది. విచలనం ఎప్పుడు కూడా ప్రత్యేక సామాజిక సమూహం అనుకున్న రీతిలోగాని, ప్రమాణాల ఆధారంగా గాని ప్రయోగించబడదు. విచలనం అనేది సకారాత్మకంగా ఆమోదించవచ్చును లేదా నకారాత్మకంగా వ్యతిరేకించవచ్చును. సకారాత్మక ఆమోదానికి బహుమానం (reward), నకారాత్మక వ్యతిరేకతకు శిక్షించడం (Punishment) అనే పదాలను ఉదాహరణగా తీసుకొనవచ్చును. సర్వ సాధారణంగా సామాజిక

విచలనం అధ్యయన క్షేత్రంలో నకారాత్మక వ్యతిరేకతను తెలియజేస్తుంది. మార్షల్ బి క్లినార్డ్ (Marshall B. Clinard) అను అమెరికన్ సమాజ శాస్త్రవేత్త అభిప్రాయం ప్రకారం లేదా సలహా ప్రకారం "విచలనం అనేది సమాజానికి ఇబ్బంది కలిగించే విధంగా, సమాజానికి వ్యతిరేకంగా సహనాన్ని కోల్పోయే విధంగా అపరిమిత పరిస్థితులు" ఏర్పడినప్పుడు ఉత్పన్నమవుతుంది. ఇతని నిర్వచనం ప్రకారం నేరం, బాల నేరం ఎక్కువగా విచలనంలో కనిపించే చర్యలు. సమాజ శాస్త్రవేత్తలు తమ యొక్క శ్రద్ధనంతా విచలనం రకాలు వైపు ఇక్కడి పేర్కొన్న విధంగా దృష్టి సారించాడు. చట్టవిరుద్ధంగా నేరం, అపరాధం, పడుపు వృత్తి, మానసిక రుగ్మతలు, ఆత్మహత్య, మద్యపానం, స్వలింగ సంపర్కం (హారలాంఫోస్ అండ్ హీల్డ్, 1990, పి.పి. 406-407) మున్నగు దురలవాట్లతో ప్రస్ఫుటంగా కన్పిస్తుందని చెప్పారు. ఏది ఏమైనప్పటికి సమాజశాస్త్రవేత్తలు అందరు విచలనానికి తోడ్పడే పైన పేర్కొన్న పదాల వరకు మాత్రమే పరిమితమైందనే వాదనను (క్లినార్డ్ నిర్వచనాన్ని) వ్యతిరేకించారు.

విచలనం విభిన్న పదాల కలయికతో ఏర్పడినది. ఇది విభిన్న కాల మాన పరిస్థితులను బట్టి మారుతుంటుంది. ప్రత్యేకమైన కాలంలో ఆయా సంబంధాల పరిస్థితులను బట్టి దీనిని ఆమోదించడం లేదా వ్యతిరేకించడం జరుగుతుంది. పాశ్చాత్య సమాజంలో గతంలో స్త్రీలు పొగత్రాగడం, బహిరంగంగా మత్తు పానీయాలు సేవించడం లాంటి వాటిని విచలనానికి ఉదాహరణగా తీసుకోవచ్చును. ఇటువంటివి ఈ రోజులలో అలా పరిగణించడం లేదు. కాలానుగుణ పరిస్థితులను బట్టి సామాజిక విలువలు, ప్రమాణాలు మారుతూంటాయి. కొంతమంది ఎందుకు మామూలు జీవనం గడపకుండా విచలిత ప్రవర్తనకు గురవుతున్నారనే విషయానికి రెండు వాదనలు ఉన్నాయి. మొదటిది కొంత మంది జీవ సంబంధం లోపాలుండడం మూలంగా విచలిత ప్రవర్తనను పెంపొందడానికి అవకాశమున్నది. రెండవది కొంతమంది మానసిక అందోళనలకు, తీవ్ర ఆలజడులకు గురికావడం మూలంగా విచలిత ప్రవర్తన ఏర్పడుతుంది.

జీవ శాస్త్రవేత్తలు, మనో వైజ్ఞానిక శాస్త్రవేత్తలు, సామాజిక శాస్త్రవేత్తలు, విచలిత ప్రవర్తనకు దారితీసే విభిన్న రకాల సిద్ధాంతాలను రూపొందించినారు. కొంత మంది జీవశాస్త్రవేత్తలు కొందరు వ్యక్తులు వారి జన్యు సంబంధ నిర్మాణం వలన విచలిత ప్రవర్తన కలిగిన వారుగా మారుచున్నారనే అభిప్రాయాన్ని వ్యక్తపరచినారు. సాధారణంగా సంక్రమించే వంశపారంపర్య లక్షణాలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో విచలిత ప్రవర్తనకు దారితీస్తున్నాయని వెల్లడైంది. మనోవైజ్ఞానిక సిద్ధాంతాలు కూడా జీవ శాస్త్ర సిద్ధాంతాల లాగే విచలిత ప్రవర్తనకు కారణమవుతున్నాయని తెలుస్తున్నది. ఇక్కడ మనం మూడు విషయాలను గమనించవచ్చును. మొదటిది విచలిత వ్యక్తి మొత్తం జనాభాలో విభేదించి యుంటాడు. రెండవది సాధారణమైన వ్యక్తిగా సమాజంలో గుర్తింపబడడం. మూడవది అతని అసాధారణత్వమే అతనిని విచలనానికి గురిచేస్తుంది. ఏది ఏమైనప్పటికి మనోవైజ్ఞానిక సిద్ధాంతాలు విచలన అసాధారణత్వమే జన్యు సంబంధం కంటే, వ్యక్తి నేర్చుకున్న విషయంగా పరిగణిస్తాయి. అసాధారణ అనుభవమే అసాధారణ జన్యువులకంటే ఎక్కువగా ప్రభావం చూపుతున్నాయని మానసిక శాస్త్రవేత్తలు అభిప్రాయపడినారు. ఈ విధమైన అనుభవం ద్వారా ఏర్పడే 'ప్రవర్తన లోపాలు' (Character defects) మరియు 'అనుచిత సర్దుబాటు కలిగిన మూర్తి మత్వాలు' (Maladjusted personalities) విచలనాన్ని ఉత్పన్నం చేస్తాయని గమనించవచ్చును. జీవ శాస్త్ర సిద్ధాంతాల వలె సమాజ శాస్త్రవేత్తలు కూడా మనో వైజ్ఞానిక శాస్త్రవేత్తలు చేసిన విచలనానికి చెందిన వివరణాలను త్రోసి పుచ్చారు. మొదటిది మనో వైజ్ఞానిక శాస్త్రవేత్తలు సామాజిక, సాంస్కృతిక లక్షణాలను నిర్లక్ష్యం చేశారు. ఇవి సామాజిక సిద్ధాంతాలకు ప్రధాన ఆధారాన్నిస్థాయి. రెండవది వారు ఉపయోగించిన పరిశోధనా పద్ధతులను ఆమోదించలేదు. మూడవది బాల్యదశకు చెందిన అనుభవానికి ప్రాధాన్యత ఇవ్వడాన్ని నిరాకరించారు. ఎందుకంటే అక్కడ సామాజిక-సాంస్కృతిక లక్షణాలు కూడా విచలిత ప్రవర్తనను పెంపొందించడంలో సమాన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తాయి.

## 2.2.3. అపరాధం (DELINQUENCY) :

అపరాధం అనునది బాలలకు చెందిన సామాజిక వ్యతిరేక ప్రవర్తనా విధానాలకు సంబంధించి వుంటుంది. అన్ని రకాల నేరాలు అపరాధానికి దారి తీస్తాయి. కాని అపరాధాలన్ని నేరాలు కానవసరం లేదు. న్యాయ వాదులకు, న్యాయ శాస్త్ర ప్రామాణికులకు బాల అపరాధం లేదా బాల నేరం అనునది చట్ట సంబంధమైన బాలల పట్ల కోపము కలిగించెడు అంశాలతో మిళితమై వుంటుంది. దీనినే కనుక పాఠశాల ఉపాధ్యాయుడికి అనువయింపజేసినట్లైతే చాలా మంది యువకుల దుష్ప్రవర్తన అనేది సాధారణంగా పాఠశాల క్రమ శిక్షణకు సంబంధించినది కాదు. తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలు ఒక మంచి పౌరులుగా ప్రేమ, అప్యాయత, భద్రత, చక్కని క్రమశిక్షణ కలిగి

ఉండాలనే ప్రధాన ఆశయాన్ని కలిగి ఉంటారు. సామాజిక శాస్త్రవేత్తలకు ఇది ఒక ప్రత్యేకమై అధ్యయన లేదా పరిశోధనా విషయము. సామాజిక సేవకులకు (Social Workers) సమాజంలో జరుగుచున్న బాల నేరాలకు సరిదిద్దడంలో, సమాజ సంక్షేమానికి సంబంధించిన విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. పరిపాలకులు, యువకులు ప్రవర్తన పట్ల దృష్టిని కేంద్రీకరిస్తారు. వారు ఏ విధంగాను దారి తప్పకుండా నేరస్థులుగా మారి సంఘ విద్రోహ శక్తులుగా మారకుండా చర్యలు తీసుకొంటారు. సమాజం దృష్టిలో బాల నేరాల వలన భవిష్యత్తులో సంభవించబోవు ప్రమాదాలను ఎలాంటి దుష్ప్రవర్తనకు పాల్పడకుండా తేవడానికి కృషి సల్పుతారు. వారు ఎలాంటి దుష్ప్రవర్తనకు పాల్పడకుండా చూస్తారు (చంద్రా, 1967 పి. 36).

అపరాధం అనే పదానికి సరైన అర్థాన్నివ్వడం జటిల సమస్యే. మౌరర్ (Mowrer) "వ్యక్తి తాను ఉండే సమాజంలో కావాలని సామాజిక విలువలను తెలిసి ఉండి కూడా పాటించకుండా ఉన్నట్లైతే దానిని అపరాధం" అని నిర్వచించినాడు. మరికొంతమంది అభిప్రాయం ప్రకారం అపరాధం అనేది ఉద్వేగపూరితమైన సంఘర్షణ, వివిధ రకాల మానసిక శారీరక అవసరాలను తీర్చుకోవడానికి పాల్పడే చర్య" అని పేర్కొన్నాడు.

బాలపరాధం లేదా బాల నేరం అనునది ఎంతో కాలంగా వస్తున్న భయంకరమైన సమస్య. ఇటీవలి కాలంలో ఈ సమస్యపై తక్షణ దృష్టి సారించబడుచున్నది. సామాజిక, ఆర్థిక జీవితంలో మరియు సాధారణ సంబంధాలలో కూడా విచ్ఛిన్నత కల్గటం వలన ఈ సమస్య తీవ్రమైనది. సమాజ శాస్త్రవేత్తలు, మనోవైజ్ఞానిక శాస్త్రవేత్తలు, మానసిక నిపుణులు అయిన విలియం హీలి, గ్లూఎక్, క్లిఫర్డ్ షా, హెన్రీ డి. మెకే మరియు అమెరికాలో సిరిల్ మొదలగు శాస్త్రవేత్తలు అందరిని కూడా బాలపరాధం సమస్యను గూర్చి కృషి చేసిన వారిగా చెప్పవచ్చును. ఇంకా ఇంగ్లాండ్‌లో బర్ట్ మరియు అయిబార్న్ కూడా బాల నేర సమస్య గూర్చి, నివారణ, నియంత్రణ, నిషేధం లాంటి పరిష్కార మార్గాలను రూపొందించడంలో ఎంతో కృషి చేసినారు.

బెకర్ (Becker, 1966, pp. 226 - 236) సమాజంలో నాలుగు రకాలైన అపరాధాలుంటాయని చెప్పాడు. 1) వ్యక్తిగత ఆపరాధం 2) సమూహ ఆధార అపరాధం 3) వ్యవస్థాపన పరమైన అపరాధం 4) సంఘటన పరమైన అపరాధం అనునవి. ఆర్.కె. మర్టన్, ఫ్రెడరిక్ థ్రాషర్, జార్జ్ హెర్బర్ట్ మీడ్, ఆల్బర్ట్ కోహెన్, క్లోవార్డ్ మరియు బహ్లిన్, వాల్టర్ మిల్లర్, డేవిడ్ మాట్జా అను సామాజిక సిద్ధాంతకర్తలు బాలపరాధాన్ని గూర్చి అధ్యయం చేసిన వారిగా పేర్కొనవచ్చును. ఇండియాలోని అట్లర్ (Atlar, 1964) బ్రార్ (Brar, 1973) దొరైస్వామి (Dorai Swamy, 1940), కులకర్ణి (Kulkarni, 1952), పానక్కాల్ (Panakkal, 1961), పాథక్ (Pathak, 1963, 1967), పిళ్ళై మరియు కపాడియా (Pillai and Kapadia, 1971), రస్తోగి (Rastogi, 1954), షేత్ (Sheth, 1960), శ్రీవాస్తవ (Srivastava, 1956, 1963), వర్మ (Varma, 1969), బన్సాల్ (Bansal, 1999), వాడకుమ్‌చారి (Vadakumchary, 1996), మిశ్రా అండ్ త్రిపాఠి (Mishra and Tripathi, 1978) మరియు తిలాగ్రాజ్ (Thilagraj, 1987) అను శాస్త్రవేత్తలు బాలపరాధం మీద తమ తమ అధ్యయనాలు చేశారు. బాలాపరాధం అనే సమస్యను పరిపూర్ణంగా అవగాహన చేసుకోవాలంటే స్పష్టమైన నిర్వచనాన్ని తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంటుంది. అనేక దేశాలలో బాలపరాధానికి విశాలమైన అర్థాన్ని కలిగివుండి బాలల ప్రవర్తన పట్ల ఎంతో ఆసక్తిని కలిగి ఉంటున్నది. వినయ విధేయతలు లేని మూర్ఖపు పట్టుదల గల, గౌరవ మర్యాదలు లేని, సంస్కరింపదగని, అనుమతి లేకుండా పొగత్రాగడం, సిగరెట్ల శాషాల్ని సేకరణ, వీధుల వెంట తిరిగి అమ్మడం లాంటి సమాజ వ్యతిరేక కార్యక్రమాలు బాలపరాధం క్రిందకు వస్తాయి. అయినప్పటికి దీనిని ఒక నిర్దిష్టమైన నిర్వచనాన్ని ఇవ్వడం అనేది భావన విశ్లేషనకు అవసరమవుతుంది. ఫ్రైడ్ లాండర్ (Friedlander)" చట్ట పరిధిలో బాలల్లో చోటు చేసుకొన్న దుష్ప్రవర్తనను బాలపరాధం"గా పేర్కొన్నారు. సైరిల్ బర్ట్ (Cyril Burt) బాలలు లేదా పిల్లవాండ్లలో సామాజిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడాలనే చెడు ఆలోచన ప్రబలినప్పుడు, పాల్పడినప్పుడు లేదా వారి అభిప్రాయాలు సమాజానికి వ్యతిరేకంగా ఉండి, భయంకరంగా మారినప్పుడు ఉత్పన్నమయ్యేదానిని బాల అపరాధంగా" చెప్పాడు. విలియం హెచ్. షెల్డన్ (William H. Shelden) దృష్టిలో మన ఊహకి అందని విధంగా నిరాశను స్పృహను కల్గించే ప్రవర్తనను అపరాధంగా వివరించాడు.

## 2.2.4. నేరం (CRIME)

చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన నేరస్థునికి శిక్ష విధించే ప్రక్రియను నేరంగా పేర్కొనవచ్చు. నేరం అనునది సహజ సిద్ధమైన దృగ్విషయం కాదు. కాని చట్ట బద్ధమైనది. చట్ట నిర్మాతలు నిర్వచించే నేరమే నేరము అని అనవచ్చును.

నేరమనేది అంతర్గతమైనది కాదు. చట్ట నిర్మాతలు తప్ప ఇతరులు నేరానికి, నేర పూరితం కాని పరిస్థితుల మధ్యగల బేధాలను గుర్తించలేరు. హత్యలు, మానభంగాలు, దొంగతనాలు, దండెత్తడం, వశపరచుకోవడం, పరుల సొత్తును కొల్లగొట్టడం లాంటి హింసాత్మక కార్యకలాపాలకు ప్రత్యక్షంగా పాల్పడినట్లైతే వారిని నేరస్థులుగా పరిగణిస్తారు. ఈ విధంగా నేరాలుగా పరిగణించడం అనేది సమాజాన్ని బట్టి, కాలమాన పరిస్థితులను బట్టి మారుతూంటుంది. విశ్వానికి చెందిన నేర ప్రక్రియ చాలా పరిమితమైనది.

చాలా వరకు పేర్కొనదగిన నేరాలన్ని ఒక సంస్కృతితో గల వారిలో ఉండవచ్చు, మరొక సంస్కృతి గల వారిలో లేకపోవచ్చును. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో తండ్రి తన సంతానాన్ని హతమార్చడం నేరమవుతుంది. అదే ప్రాచీన గ్రీస్‌లో అది నేరము కాదు. జారి పడటం, గర్భస్రావం, మందుకు, మత్తు పానీయాలకు అలవాటు పడటం మరియు ఏకీభావంతో కూడుకొన్న లైంగిక చర్యలు అమెరికాలో నేరము కొన్నిసార్లు కావచ్చును, మరికొన్ని సార్లు నేరం కాకపోవచ్చును. అందువలన నేరము అనేది వివిధ సమయాలలో వివిధ రకాలుగా వుంటుందని విధితమవుతున్నది. కాబట్టి సామాజిక మనోవిజ్ఞాన పద్ధతుల ద్వారా నేరాన్ని అధ్యయనం చేయడం లాంటి ప్రయత్నాలు జరిగినాయి.

## 2.2.5. నేరం - చట్టబద్ధమైన నిర్వచనం (LEGAL DEFINITION OF CRIME)

నేరము అనునది కావాలని చేసే చర్య లేదా నేర సంబంధమైన చట్టాన్ని ఉల్లంగించడం, ఎలాంటి న్యాయ విచారణ లేకుండా లేదా న్యాయ నిర్ణయంతో సంబంధం లేకుండా మరియు మహాపరాధం లేదా దుర్మార్గంతో కూడిన పనులకు పాల్పడడమే నేరం. (ట్రాఫన్, 1960).

హాల్ జెరోమ్ (Hall Jerome, 1947, pp 8-18) "కావాలని చేసే చర్యను, చట్టానికి వ్యతిరేకంగా జరిగే చర్యను నేరం"గా పేర్కొన్నాడు. అంతేగాకుండా ఒక విధమైన ప్రమాదకర ప్రభావం సామాజిక సంక్షేమం మీద పడుతుంది ఏదైతే చట్ట వ్యతిరేక నేర సంబంధ పనులను కావాలని చేయగలుగుతుంది. దీని యొక్క నిర్వచనం రెండు అంశాల సమ్మేళనం. **మొదటిది** నేరం ప్రవర్తనకు సంబంధించినది. ఎవరి పనులు వారు చేయవలసి ఉంటుంది. **రెండవది** వాస్తవమైన చట్టానికి చెందిన పదాలలో ఈ ప్రవర్తన గుర్తింపబడినది. చట్టాన్ననుసరించి విభిన్న రకాల ప్రత్యేక లక్షణాలు సహజంగా కొన్ని చర్యలతో కలిసి నేరానికి దారి తీస్తాయి, మరియు వ్యక్తులు తాము చేసే పొరపాట్లే వారిని నేరస్థులుగా మారుస్తాయి. మొదటిది, ప్రవర్తన ఉండాలి (నేరాలకు సంబంధించిన ఆలోచనలు నేరాలుగా పరిగణించబడవు. రెండవది ప్రవర్తన సామాజిక నష్టం కలిగించేదిగా ఉంటుంది. రాజ్యానికి లేదా ప్రజలకు ప్రవర్తన గాయపరిచేదిగా, ఇబ్బందికరంగా వుంటుంది. మూడవది, ప్రవర్తనను చట్టం ద్వారా అధికార పూర్వకంగా నిషేధించాలి. నాల్గవది, ప్రవర్తనను స్వచ్ఛందంగా నిర్వహించాలి. ఐదవది ప్రవర్తన సాధారణంగా కావాలని చేసే ప్రక్రియ. ఏది ఏమైనా అశ్రద్ధతో కావాలని చేసే చర్యలు లేదా కొన్ని కేసులలో న్యాయానికి విరుద్ధంగా కొన్ని చర్యలను చేయకపోవడం కూడా నేరమవుతుంది. ఆరవది, నష్టం లేదా ప్రమాదం కలిగించేది. ప్రవర్తనతో కారణాయుత సంబంధాన్ని కలిగి ఉండి ప్రమాదాన్ని కలగజేస్తుంది. చివరిగా ప్రవర్తన అనేది చట్టంతో శిక్షింపబడాలి. (స్కాట్, 1990).

పరిశోధకులు కొన్ని సంవత్సరాల వరకు నేరానికి చట్టబద్ధమైన నిర్వచనాన్ని ఇవ్వడం గూర్చి సమావేశమై అనుకూల, ప్రతికూల వాదనలు చేశారు. జెరోమ్ మరియు ఆడ్లర్ (Jerome and Adler, 1933, p2) చట్ట బద్ధ నిర్వచనం ఇవ్వటం పట్ల దృష్టి సారించి నేరానికి అనుకూల నిర్వచనాన్ని ఇచ్చారు. వారి దృష్టిలో చట్టంతో సంబంధాన్ని కలిగి వుండి, నిర్వచనం అనేది తగిన విధంగా మరియు గుర్తింపబడేదిగా వుండి విషయానికి (Subject) హృదయంలా ఉంటుంది. ఇక్కడ మూడు రకాలైన సాధారణ పరిశీలనలను గమనించవచ్చును. అవి 1) మానవుని ప్రవర్తనకు ఒక సాధారణ దారం (Thread) వలె బంధాన్ని కలిగి ఉండడాన్ని చట్టబద్ధమైన నిర్వచనంలో గమనించవచ్చును. 2) నేరం అనే పదం మినహాయింపబడి కొన్ని చర్యలతో కళంకంగా ఏర్పడి, చట్ట విరుద్ధ విలువలతో అంటి పెట్టుకొని నిర్వచనాన్ని మార్పిడి

చేస్తూ, ఇతర పరిపాలన విఫలత లేదా విచ్చిన్న ప్రవర్తనను అనవసరంగా కళంకితత్వ పరిధిని పెంచుతుంది. 3) ఈ నిర్వచనం స్పష్టంగా విరచించబడినది లేదా గుర్తించబడినది. నేర శాస్త్రం సరిహద్దులు తొలగించబడి, ఖచ్చితత్వం లేని మరియు విచలనాల యొక్క పరిసర ప్రాంతాలతో విభేదించబడి ఉంటుంది.

ఒకదాని స్థానంలో దానికి బదులుగా మరొక స్థానాన్ని గమనించినట్లైతే సెల్లిన్ (Sellin, 1938) "విశ్వవ్యాపిత పొందిక గల నిర్వచనాన్ని గూర్చి చెబుతూ ప్రవర్తన ప్రమాణాలు'' (Conduct norms) పేరుతో కూడుకొని ఎలాంటి హింసాత్మక పరిస్థితులు చోటు చేసుకొన్నా దానిని చట్టబద్ధమైన నేరం''గా పేర్కొనవచ్చును. న్యాయబద్ధమైన పాలన నియమాలు ప్రవర్తనను క్రమబద్ధీకరించే సామాజిక ప్రమాణాలలో అధికంగా ఉండే భాగం మరియు అట్టి చట్టాలు కాలాన్ని బట్టి, స్థలాన్ని బట్టి వివిధ రకాలుగా మారుతూంటుంది. సెల్లిన్ (1938)'' సాధారణ సామాజిక శ్రేయస్సు (General Social interest) తో నేరాన్ని ఒక మంచి కృత్రిమంగా మరియు అసహ్యమైన అశ్రద్ధ చేసే ఇతర సామాజిక ప్రాముఖ్యతతో కూడిన చర్యలు, సాధారణ సామాజిక శ్రేయస్సుకు విరుద్ధంగా ఉండవచ్చు. సెల్లిన్ దృష్టిలో నేర శాస్త్రజ్ఞులు చట్ట విరుద్ధమైన చర్యలను అధ్యయనం చేయడమే గాకుండా అన్ని రకాల ప్రవర్తనలను, సమూహాల ప్రమాణాలను వ్యతిరేకించే చర్యలను అధ్యయనాలు చేయవలె.

ప్రస్తుతం నేర దృగ్విషయం కొన్ని వయస్సులకు సంబంధించిన వాళ్లలోను, అన్ని కాలాలలోను, అన్ని సమాజాలలోను కనపడుచున్నది. కాకపోతే హెచ్చు తగ్గుల మోతాదులలో ఉంటుంది. మానవ సమాజంలో నిరంతరంగా కొనసాగే ప్రక్రియగా మారినది. ఈ నేర సమస్య తప్పించ వీలుకానిదిగా, విశ్వ వ్యాపితమైనదిగా వివిధ రకాల సమస్యలను సృష్టించే ప్రక్రియగా తయారైంది. దుర్కెహెమ్ (Durkheim, 1964) "నేరమనేది సామాజిక వాస్తవమైన మానవ చర్య. నేరం సహజంగాను ప్రకార్యంగాను వుంటుంది. ఏ సమాజం కూడా ఈ సమస్య నుండి తప్పించుకోలేదు'' అని వివరించాడు.

గతంలో నేరం అనేది పిశాచమైన, భూతం లాగ పీడించే ప్రక్రియగా నియత ప్రభుత్వాలు ఏర్పడక పూర్వం స్పష్టంగా నిర్వచించబడిన నేరాలు గుర్తించబడినవి. వాటిలో అతి తీవ్రమైన నేరం బహిరంగంగా దేవుళ్ళను కించపరిచే నేరం. ఎందుచేతనంటే దేవతలు సమాజాన్ని రక్షిస్తారని నమ్మకము. దేవతలను ఏ చిన్నతనంగా చూసినా (తక్కువ అంచనా వేసినా) సమాజాభివృద్ధికి ఆటంకం కలిగే విధంగా ఉండేది. మంత్రాలు, పిశాచాలు లేదా భూతాల ప్రభావాలకు లోనై నేరాలు జరుగుచుండేవని విశ్వాసం.

మిల్లర్ (Miller, 1934) "నేరం అనేది చట్ట విరుద్ధమైన చర్య లేదా చట్టాన్ని విస్మరించే చర్య. చట్టానికి విరుద్ధంగాను, ఆదేశాలకు ప్రతికూలంగాను ప్రవర్తిస్తే ప్రభుత్వం అట్టివారిని శిక్షిస్తుంది. ఏ చర్య అయినా ఎంత తప్పిదమైన చర్య అయినా చట్టం విరుద్ధం కాని యెడల అది నేరము కాదు.

## 2.2.6. నేరం - సామాజిక భావన : (SOCIOLOGY CONCEPTION OF CRIME)

రెక్లెస్ (Reckless, 1940) నేర పూరిత ప్రవర్తన అనేది సామాజిక వ్యవస్థ నియమాల్ని, సూత్రాలను వ్యతిరేకించే ప్రక్రియ. నేరాన్ని సామాజికంగా చూస్తే ప్రాథమికంగా ప్రవర్తనా ప్రమాణాలను ఉల్లంఘించే ప్రక్రియగా గమనించవచ్చును. ఈ ఆంక్షలు ప్రత్యేక సామాజిక సమూహాల సూత్రాలాధారంగా ఉండవచ్చు లేదా ఆధునిక రాజ్య చట్టంలోనైనా ఉండవచ్చు.

క్లినార్డ్ (Clinard, 1957) ఏది ఏమైనా ప్రమాణాలను భిన్నంగా తప్పుడు మార్గాలలో నిర్వహించే అన్ని చర్యలు నేరాలు కావు. ఇతడు మూడు రకాల తప్పుడు మార్గాలను సూచించాడు. 1) సహనంతో ఉండేది 2) కొద్దిగా వ్యతిరేకింపబడేది 3) తీవ్రమైన అసమ్మతి కలిగేది. మూడవ రకానికి చెందిన తప్పుడు మార్గమే సమాజంలోని అధిక మంది చేత నిరాకరింపబడినదని మరియు దానిని నేరంగా పరిగణించవచ్చు.

న్యాయబద్ధమైన మరియు సామాజిక నిర్వచనము మధ్య ఉన్న స్థితిని సమన్వయము చేస్తూ నేరాన్ని రీడ్ (Reid, 1976) చట్టబద్ధమైన నిర్వచనం ప్రకారం నేరానికి చెందిన గణాంకాలను క్రోడీకరించటానికి మరియు నేరస్తుడనే ముద్ర వేయటానికి ఉపయోగించవచ్చు. నేరానికి గల కారణాలను అవగాహన చేసుకోవడానికి మొదలైనవి నేరాన్ని అంగీకరించి, న్యాయ స్థానంలో శిక్ష పడని వారిని కూడా ప్రతిచయనము (Sample) లో చేర్చవలసి యుంటుంది.

దారో (Darrow, 1934) ప్రకారం నేరం అనేది చట్టం చేత నిషేధించబడిన చర్య మరియు చర్య యొక్క తీవ్రత వలన శిక్షను విధించవలసియుంటుంది. ఇతని నిర్వచనం పార్మేలీ (Parmalee, 1918) నిర్వచనానికి దగ్గరి సంబంధముంటుంది. చట్టం దృష్టిలో నిషేధించబడినది మరియు శిక్షింపతగినది. నాటి ప్రబలియున్న నైతిక విలువల వ్యతిరేకమైన చర్య. నేరం సమాజానికి హాని కలుగజేస్తుంది. నేరాన్ని శిక్షలు ద్వారా అణచివేయటానికి వీలు కల్గుతుంది. నేరాన్ని నియంత్రించడము అవసరమవుతుందని దారో (Darrow 1934) యొక్క అభిప్రాయము.

## 2.2.7. సారాంశము :

ప్రత్యేక సామాజిక సమూహం యొక్క ప్రమాణాలను, ఆశయాలను పాటించకుండా జరిగే చర్యల మిళితమే విచలనం. విచలనం అనేది అనుకూలమైన ఆమోదంగాను ప్రశంసింపబడేదిగాను మరియు వ్యతిరేకమైన ఆంక్షలగాను, శిక్షింపబడేదిగాను, సమ్మతించే విధంగా ఉండవచ్చు లేదా విస్మరించే విధంగా ఉండవచ్చును. విచలనం అనేది ఆయా సమయాన్ని బట్టి, స్థలాన్ని బట్టి వుంటుంది. విచలిత ప్రక్రియ అనేది బాలల సామాజిక ప్రవర్తన విధానాలను ఉల్లంఘించే విధంగా ఉంటుంది. వివిధ రకాల విచలనాలన్ని నేరానికి సంబంధించినవి కావాలని లేదు. మరొక రకంగా చెప్పాలంటే చట్ట విరుద్దమైన చర్యలన్ని ప్రధానమైనవి మరియు చట్టం వాటికి శిక్షలను కూడా విధిస్తుంది. సమాజ శాస్త్ర విషయంగా నేరాన్ని గమనించినట్లైతే ప్రవర్తన ప్రమాణాలను ప్రాథమికంగా ఉల్లంఘించేది గాను మరియు ఆంక్షలతో కూడినది. ఈ ఆంక్షలు నేర చట్టాలలోను ఉండవచ్చు. లేదా కొన్ని ప్రత్యేక సమూహాల నియమాలలో ఉండవచ్చు.

## 2.2.8. కఠిన పదాలు (Key Words)

విచలనం (Deviance)

అపరాధం (Delinquency)

ప్రమాణాలు (Norms)

## 2.2.9. నమూనా ప్రశ్నలు

1. విచలనం, అపరాధం మరియు నేరాల మధ్య ఉన్న బేధాలను తెల్పుము

2. నేరం అనే అంశాన్ని వివరించి, చట్టబద్దంగా, సామాజిక పరంగా నేరాన్ని గూర్చి విశదపరచండి.

3. క్రింది అంశాలను సంక్షిప్తంగా వివరించుము.

   ఎ) విచలనం (Deviance)

   బి) అపరాధం (Delinquence)

   సి) సామాజికంగా నేరాన్ని నిర్వచించుము. (Sociological Definition to Crime)

## 2.2.10. చదువవదగిన గ్రంథాలు


1. Tappon, Paul. W : Crime,Justice and Correction

2. Reekless, W.G. : Hand Book of Practical Suggestions for the Treatment of Adult and Juvenile Offenders.

| | | | |
|---|---|---|---|
| 3. | Reig, Sue Tifus | : | Crime and Criminology |
| 4. | Ahuja, Ram | : | Social Problems in India |
| 5. | Ahuja, Ram | : | The Prison System |
| 6. | Mohanty, S | : | Crimes and Criminals |
| 7. | బ్రిజ్ మోహన్ | : | India's Social Problems |
| 8. | జోషి N.C | : | Readings in Social Defence |
| 9. | మూర్తి, (M.V) | : | Beggar Problemin Greater Bombay |
| 10. | మదన్, G.R. | : | Indian Social Problems Vol. I |
| 11. | కుమరప్ప, (J.M) | : | Our Beggar Problem : How to tackle it? |

పాఠం - 2.3

# నేరశాస్త్రం – దృక్పధాలు : ప్రామాణిక, నూతన ప్రామాణిక, సకారాత్మక మరియు జైవిక, మనోవైజ్ఞానిక మరిము ఆర్థిక దృక్పధాలు

# (Schools of Criminology : Classical, Neo Classical Positive and Biological Psychological And Economic Schools)

## 2.3.0. లక్ష్యం :

నేరానికి చెందిన వివిధ స్కూల్‌లకు సంబంధించిన పరిచయాన్ని మరియు సామాజిక దృక్పథం లోపించిన నేరశాస్త్రం మున్నగు అంశాలను పరిశీలించడమే ఈ పాఠ్యాంశం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

## విషయసూచిక :


2.3.1 పరిచయం

2.3.2 ప్రామాణిక దృక్పథం

2.3.3 నూతన ప్రామాణిక దృక్పథం

2.3.4 సకారాత్మక దృక్పథం

2.3.5 ఛార్లెస్ గోరింగ్

2.3.6 రఫేలే గారోఫాలో

2.3.7 ఎన్రికో పెర్రి

2.3.8 ఎర్నెస్ట్ ఆల్బర్ట్ హూటన్

2.3.9 మనో వైజ్ఞానిక సిద్ధాంతాలు (సిగ్మండ్ ఫ్రాయిడ్)

2.3.10 ఆర్థిక సిద్ధాంతాలు - (విలియం ఆడ్రియన్ బోంగర్)

2.3.11 సారాంశము

2.3.12 కఠిన పదాలు

2.3.13 నమూనా ప్రశ్నలు

2.3.14 చదువదగిన గ్రంథాలు


## 2.3.1. పరిచయం :

నేరం మరియు దాని కారణాలు (Causation) అనేది ముఖ్యమైన అంశం. వివిధ పరిశోధకులకు వివిధ అధ్యయన శాఖలకు చెందిన వారికి ఇది ప్రముఖమైనది ఆకర్షింపదగినది. వివిధ రకాల వివరణల ద్వారా లేదా సిద్ధాంతాల ద్వారా వివరించవచ్చు మరియు నేరం, దాని హేతురూప దృశ్యాన్ని వివరించడానికి, అవగాహన చేసుకోవడానికి అవకాశం వుంటుంది. ఇందులో కొన్ని సిద్ధాంతాలు కాలక్రమేణా పరీక్షలకు

నిలవలేదు. శాస్త్రీయమైన మరియు ప్రయోగాత్మక పరీక్షలకు (emperical validation) నిలవలేవు. అయినప్పటికి వారు అధిక అవగాహనకు కృషి చేసారు. ప్రముఖ ఆలోచనా విధానాలను సామాజిక సంబంధమైన దృక్పధాలను మినహాయించి అధికంగా ఈ పాఠంలో వివరించబడినాయి. అట్టి ఆలోచనా విధానాలు గడచిన రెండు శతాబ్దాలలో జరిగిన అభివృద్ధిని వివరిస్తాయి. ఆలోచనా విధానాలలో ముఖ్యమైనవి ప్రామాణిక స్కూల్, నూతన ప్రామణిక స్కూల్, సకారాత్మక స్కూల్‌లు జైవిక, మనోవైజ్ఞానిక, ఆర్థిక స్కూల్‌ల సిద్ధాంతాలు ఆలోచనలను ఎంతో ప్రభావితం చేస్తాయి.

## 2.3.2. ప్రామాణిక దృక్పధం (Classical School)

**1. సిసేర్ బెకారియ (Cesaire Beccaria) :** సిసేర్ బెకారియ మరియు జెరమి బెంథామ్ (Cesaire Beccaria and Jeremy Bentham) అను ఇద్దరు ప్రామాణిక స్కూల్‌కు చెందిన శాస్త్రజ్ఞులు నేరశాస్త్రానికి సంబంధించిన గ్రంథాలను రచించినవారిలో పేర్కొనదగిన వారు. క్లాసికల్ స్కూలు ప్రముఖుడైన బెకారియ ఇటలీలోని మిలన్‌లో మార్చి 15, 1738లో జన్మించినాడు. బెంథామ్, జాన్‌హోవర్డ్ వంటి పరిశోధకులు రచనల ప్రభావం బెకారియపై పడినది. తన వ్యాసమైన "డీ డిలిట్ ఇ డెల్లీ పీనె' (Dei delittie delle pene) అనునది తన 'ఆన్‌క్రైమ్స్ అండ్ పనిష్మెంట్స్' (On Crimes and Punishments) 1764 లో ఇటలీలో, 1767లో ఇంగ్లాండ్‌లో ప్రచురితమైంది. 'ద పనిష్మెంట్ షుడ్ ఫిట్ ద క్రైం' (The Punishment should fit the Crime) అనే తన రచనలో అధిక భాగం 'శిక్ష నేరానికి సరిపోయే విధంగా ఉండవలెననే అంశాన్ని ప్రతిపాదించాడు. ఇది ఆలోచన యొక్క ప్రామాణిక స్కూల్‌కు ఈ అంశం తప్పని సరౌతుంది. ఆధునిక శిక్షా సంబంధమగు సంస్కరణలు అన్ని కూడా తన చిన్న వ్యాసంలో పొందుపరచబడినాయి. 'నేర పూరిత చట్టంలో వరుసగా వచ్చే మార్పులపై పునాదులు' (The foundation it laid for subsequent changes in Criminal Legistation) వేసినాడు (Stephen, 1969, p. 106).

18వ శతాబ్దం వరకు ప్రబలి ఉన్నటువంటి కఠినమైన శిక్ష మరియు కఠినమైన చట్టాలకు వ్యతిరేకంగా ప్రామాణిక స్కూల్ అభివృద్ధి చేయబడినది.

వోల్టేర్, మాంటేస్క్యూ రూసో (Voltaire, Montesquieu and Rousseau) వంటి ప్రముఖ సిద్ధాంతుల రచనల ప్రభావం బెకారియ పైన బాగా పడినది. బెకారియ సిద్ధాంతం వివేకంతో కూడి వుంటుంది. ఎందుకంటే అది ప్రాధమిక విజయవంతమైనదిగా ప్రయత్నించడానికి ఎన్నుకోబడి మరియు తార్కికంగా నిర్మింపబడిన శిక్షా సంబంధమైన వ్యవస్థలో ముఖ్యమైనదిగా పేర్కొనబడింది. తికమక పడడం, ఖచ్చితత్వం లేని, దూషింపదగిన మరియు మానవత్వం లేని ఆనాటి శిక్షా విధానానికి ప్రత్యామ్నాయంగా ఈ సిద్ధాంతము ఆవిర్భమయింది. (మోనో చేసి, 1973, పి 48) ఈ సిద్ధాంతాన్నే మరో రకంగా 'ఆనందం - బాధ సిద్ధాంతం' (Pleasure and Pain Theory) గా పిలవవచ్చును.

బెకారియా అభిప్రాయం ప్రకారం చట్టాలకు మార్గదర్శమైన సూత్రం చాలా మంది సుఖ సంతోషాలను పంచుకొనలెననే విధంగా ఉండవలె. స్వేచ్ఛా లక్ష్యంగా గల తత్వం ప్రకారము మానవుని ప్రవర్తన అన్ని విధాలుగా సుఖ సంతోషాలతో నిండి ఉండాలని మరియు బాధను తొలగించాలని బోధించాడు. ప్రవర్తనను పెంపొందిచేదిగా ఉంటుంది. కాని అలాంటి అభిప్రాయం సమాజంలోని సభ్యులు సహించరు. ఎందుకంటే సమాజం చట్టానికి నియమాలకు రక్షణగా ఉండి సమాజ సభ్యులకు రక్షణగా ఉంటూ ఎలాంటి వివక్ష లేకుండా చూస్తుంది. చట్టం బలవంతంగా వ్యక్తి ప్రమాణాలను ఆచరించే విధంగా చేస్తుంది. గతంలో న్యాయ, అన్యాయ విచక్షణను బట్టి శిక్షను విధించడం జరిగేది. కాని కొన్ని సార్లు ఈ రకమైన తీర్పుల వలన జడ్జి తన అధికారముతో తక్కువ అపరాధాలకి కూడా కఠిన శిక్షలను విధించడం జరిగేది. దీనిని బెకారియ విమర్శించాడు. నేరానికి తగిన శిక్ష విధించటం వలన అనుకున్న పాటు సమాజం మొత్తం మీద దీని ప్రభావం ఫలితాలను పొందవచ్చని అభిప్రాయపడ్డాడు. తన వ్యాసమైన నేరం, శిక్ష (Crime and Punishement) లో కఠినమైన శిక్షను జడ్జి ఇచ్చిన తీర్పు అమానుషంగా ఉండేది. అంతే గాకుండా మరణ శిక్షను రద్దు చేయడం వైపు మొగ్గు చూపాడు. శిక్షా స్వభావాన్ని ఒక శాసనం మాత్రమే ప్రత్యేకించి చెప్పకలుగుతుందన్నాడు. న్యాయాధిపతి నిందితుడు నిజంగా దోషి లేదా నిర్ధోషియా అని నిర్ణయించవలె. అతని అభిప్రాయం ప్రకారం చట్టం యొక్క ఉద్దేశము నేరాన్ని నిరోధించడం కాని శిక్షించటానికి కాదు. ఒక వేళ శిక్ష అనేది చట్టరీత్యా

విధించబడినప్పటికి నియంత్రించడానికే దాని ఉద్దేశము. చట్టాలు, న్యాయ నిర్ణయ పద్ధతులు ప్రచురించవలసిన అవసరం వుంది. సాధారణంగా ప్రజలు కూడా ఆ చట్టాలకు సంబంధించిన ఉద్దేశాన్ని అవగాహన చేసుకోవాలి. నేరస్థుని చెరసాలయందుంచడం శిక్షా పద్ధతిగా ఆలోచించకూడదు. సమాజం నుండి నేరస్థులను విడదీసినట్లుగా భావించవలె. అందువలన నిరోధించే మార్గాలు, విధానాలు సరిగ పనిచేయటానికి కారాగార శిక్ష ఉపయోగపడుతుంది.

బెకారియా సిద్ధాంతంలో ప్రధాన లోపం ఏమిటంటే నేరము చేసిన వాళ్ళను, నేరానికి దారి తీసిన పరిస్థితులు, అతని అంశాలలో కఠినతను గూర్చి సరిగా చెప్పబడలేదు. పరిస్థితులను దృష్టిలో తీసుకొనకుండా ఒకే విధమైన నేరానికి ఒకే విధమైన శిక్షను విధించడము న్యాయము కాదు.

**2. జెరమి బెంధామ్ (Jeremy Bentham) :** బెంతీమ్ బ్రిటిష్ తత్త్వవేత్త. చట్టాలలో, శాసనాలలో బెంధామ్ శిక్షణ పొందినటువంటి, అనుభవం ఉన్నటువంటి వ్యక్తి బెకారియాకు సమకాలీన వ్యక్తి మరియు ప్రామాణికమైన స్కూల్‌కు చెందినవాడు. ఇతను కూడా స్వేచ్ఛా లక్ష్యాన్ని (free will) తన నేర పూరిత చట్టంలో చెప్పాడు. స్వేచ్ఛా నేరపూరిత లక్ష్యం నేర పూరిత చర్యకు కారణమవుతుంది. నేరపూరిత ప్రవర్తన అభ్యసన వల్ల ఏర్పడిన ప్రవర్తనగా కావచ్చునని వివరించాడు. అతడు ఒక గొప్ప న్యాయ సంబంధ తత్వవేత్త మరియు సంస్కరగా కీర్తించబడినాడు. అధికమైన శ్రేయస్సు ఎక్కువ మందికి చెందవలెనని అతడు చెప్పాడు. కాని సమాజంలో అ విధంగా జరగడం లేదు. ఎందుకంటే వ్యక్తి ఇతరుల కష్టాలలో కూడా తన సుఖాన్ని చూసుకుంటాడు. అందువలన శిక్షలు అనేవి నిర్ణయించవలసిన అవసరం ఉంది. నేరనికి తగిన శిక్ష ఉండవలె మరియు సమాజం లోపల నేరాలను నియంత్రించవలసి యుంటుంది. వాస్తవానికి జైవిక, వాతావరణ, సామాజికేతర కారణాలు గాకుండా సామాజిక కారణాలే నేరానికి ప్రధాన కారణమని బెంధామ్ వాదించాడు.

బెకారియా వలెనే బెంధామ్ కూడా నేరపూరిత చట్టాన్ని తీక్షణ దృష్టితో సంస్కరించిన వ్యక్తి. సామాజిక నియంత్రణ నూతన నైతిక సూత్రం ద్వారా చేపట్టవచ్చుని నమ్మిన వ్యక్తి. సాధారణ నైతిక సూత్రాన్ననుసరించే మానవ ప్రవర్తనను నియమ బద్ధం చేసే పద్ధతి ననుసరించినాడు. దీనినే అతడు ఉపయోగితావాదం (Utilitarianism) అన్నాడు. చర్య వాస్తవ నిరూపణ పై ఆధారపడి చేయడం జరుగుతుంది. అధికమైన సంతోషము అధికమైన జనాభాకు కల్గవలెనని ఆయన వాదిస్తాడు. దురదృష్టవశాత్తు బెంధామ్ అతని సూత్రానికి సిద్ధాంతపరమైన ఆధారాన్ని వివరించలేదు. అంతేగాకుండా ఉద్దేశ పూర్వకంగా, ప్రయోగాత్మకంగా ఈ సూత్రాన్ని ఏ విధంగా కొలవవలెనో సరిగ చెప్పలేదు. (Gilbert, 1973)

ఆహుజా (Ahuja, 1997, p. 317) అతని అభిప్రాయం ప్రకారం ప్రామాణిక స్కూల్‌లోని లోపాలను వివరించాడు. 1) వయస్సు లింగం, జీవాన్ని బట్టి నేరాలన్ని ఏ మాత్రం తేడా లేకుండా ఒకే విధంగా పరిగణించడం ప్రామాణిక దృక్పధం యొక్క లోపం. 2) నేరస్వభావాన్ని బట్టి ప్రాముఖ్యం ఇవ్వబడలేదు. అనగా నేరము చిన్నదిగాని లేదా తీవ్రమైనదిగాని పరిగణించ లేదు.) 3) స్వేచ్ఛా లక్ష్యం వ్యక్తిగత ప్రవర్తనను వివరించడం, మరియు ఉపయోగితావాదంపై శిక్షను విధించడం అనేది అనుభవ జ్ఞానం లేకుండా తత్వాన్ని బోధించడం. నేరాన్ని శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనము చేయకుండా ప్రయోగాత్మకంగా పరిశీలించకుండా చెప్పడం శాస్త్రానికి విరుద్ధమవుతుంది. న్యాయ పూర్వక నేర పూరిత చర్యలకు ఇందులో స్థానం లేదు. 5) బెకారియ మరియు బెంధామ్‌లు నేరపూరిత చట్టంలోని సంస్కరణలతో సంబంధాన్ని కలిగి ఉన్నారు. కఠినమైన శిక్షను తగ్గించడం న్యాయ వ్యవస్థలోని పొరపాట్లను తొలగించడం, రవాణాను మరియు మరణశిక్షను కఠినమైన లేదా యావజ్జీవ కారాగార శిక్షను, కారాగా తత్వాన్ని దత్తత తీసుకోవడం, నైతికతను క్రమబద్ధీకరించడం లాంటి పద్దతులు నేరాన్ని నియంత్రించే లేదా నేర శాస్త్రీయ సంబంధ సిద్ధాంతాలను పెంపొందించడం లాంటి వాటి కంటే అధికంగా ఉంటాయి.

## 2.3.3. నూతన ప్రామాణిక దృక్పధం (Neo classical School) :

19వ శతాబ్దంలో ఈ సనాతన ప్రామాణిక భాగం నేరశాస్త్రంలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది. 1791 లోని ఫ్రెంచి శిక్షా శాస్త్ర పద్ధతి ప్రకారము కఠిన శిక్షలను విధించడము మంచిది కాదని గుర్తించి 1810 మరియు 1819లో చట్టం ద్వారా కొన్ని సవరణలు చేయడం

జరిగింది. ఈ సవరణల ద్వారానే న్యాయ, అన్యాయాలను నిర్ణయించడం (న్యాయాన్ని సమీక్షించడం) మరియు కనిష్ట, గరిష్ట శిక్షల పరిచయం చేయడం సాధ్యమైంది. (Vold, 1958, pp 25-26) న్యాయ సంబంధ సమీక్ష ఒక న్యాయాధిపతి మాత్రమే నిష్పాక్షిక పరిస్థితులలో ప్రవేశపెట్టే అవకాశముంది. నేరగాళ్ళ ఉద్దేశాలను ఆలోచించకుండా వారికి శిక్ష విధించడం జరుగుతుంది. నూతన ప్రామాణిక శాస్త్రవేత్తలు కొన్ని మార్పులు చేసినప్పటికి చట్టంలో పాక్షిక పరిస్థితుల గురించి ఎటువంటి మినహాయింపులు చేయడం జరగడం లేదు.

నూతన శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం చెప్పే ముఖ్య విషయమేమంటే ఏడు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలను చట్టరీత్యా శిక్షించకూడదు. ఎందుకంటే వారికి తప్పొప్పుల విచక్షణ జ్ఞానం వుండదు. అంతకంటే కూడా వారు చేసే చర్యల పరిణామాల ఫలితాల గురించిన పరిజ్ఞానం వారికి ఉండదు. అందువలన ఆ అమాయక పిల్లల లేదా పిచ్చి పిల్లలకు ఈ చట్టంలో శిక్షలను పేర్కొనలేదు.

## 2.3.4. సకారాత్మక దృక్పథం (Positive School) జైవిక సిద్ధాంతాలు (Biological Theories)

సిసేర్ లాంబ్రోసో (Cessaire Lambroso) ఆధునిక నేరశాస్త్ర పితామహుడుగా గుర్తింపబడినాడు. నేర ప్రవర్తనలో శాస్త్రీయ పద్ధతులను వివరించిన ప్రథమ వ్యక్తి. అతడు వైద్య శాస్త్రాన్ని మరియు మనోవైజ్ఞానిక శాస్త్రాలను అభ్యసించిన వ్యక్తి. డార్విన్ (Darwin) మానవ పరిణామ సిద్ధాంత ప్రభావం లాంబ్రోసో పై ఎంతగానో పడినది. నేరస్థులను మానవ శాస్త్రీయ అధ్యయనం చేయడం పట్ల అతడు ఎంతగానో శ్రద్ధ వహించాడు. ఒకసారి అతడు పేరుగాంచిన నేరస్థుని పుర్రెను పోస్టుమార్టం (శవ పరీక్ష) చేస్తుంటే పరిశీలించాడు. అట్టి నేరస్థుని పుర్రె మామూలు లేదా సాధారణ పుర్రెలకు భిన్నంగా ఉండడమే గాకుండా, అది మానవ లక్షణాల శ్రేష్టము కాని మృగాల లక్షణాలను పోలినట్లుగా అతనిలో కనిపించాయి. తక్కువ జాతి జంతువుల, ఆది మానవ లేదా తక్కువ జాతి మానవ శారీరక మానసిక లక్షణాలు నేరస్థులలో ఉండే లక్షణాలు సామాన్య మానవులకంటే భిన్నంగా ఉంటాయనే విశ్వాసాన్ని అతడు పెంపొందించుకొన్నాడు. ఆదిమ మరియు మారుమూల ప్రాంతాలలో ఉన్న మానవ లక్షణాలు నేరస్థుల లక్షణాలను ప్రతిబింబిస్తాయి. పిచ్చివాళ్ళ నేరస్థులు, సామాన్య వ్యక్తులలో ఉండే పుర్రెను తాకి పుర్రె నిర్మాణాన్ని గూర్చి తులనాత్మక అధ్యయనం చేసినాడు. అప్పుడు పిచ్చి వాళ్ళలోను, నేరస్థులలోను ఒకే రకమైన లక్షణాలు ఉన్నాయని అతడు గమనించాడు.

వివిధ రకాల ప్రయోగాల ద్వారా నేరస్థులలో కొన్ని సాధారణమైన లక్షణాలుండడాన్ని పరిశీలించాడు. అసాధారణ జైవిక లక్షణాలైన తక్కువ నుదుటి భాగం, చిన్న గడ్డం, తలకు దూరంగా వెడల్పైన చెవులు, మామూలు కంటే ఎక్కువ వ్రేళ్ళు (Fingers) ఉండడం, అపరిమిత ముడతలు, విచిత్రమైన తల, వింతగా ఉన్న కళ్ళ నిర్మాణం, ఉంగారాల వెంట్రుకల జుట్టు, పొడుగాటి చేతులు, సమమైన లేదా సతికి ఉండే ముక్కు మొదలైన లక్షణాలు ఉన్నవారు నేరాలు ఎక్కువగా చేస్తారు. అని ఋజువైంది. ఇట్లాంటి శారీకర లక్షణాలు కలిగిన వాళ్ళంతా పుట్టుకతోనే నేరస్థులు (born Criminals) గా మారుతారని విశ్వసించాడు. ఆ తర్వాత అతను పిచ్చి నేరస్థుల (insance Criminals) పై దృష్టి మళ్ళించాడు. ఆపస్మారం లేదా మూర్ఛ, నరాల బలహీనత, మద్య పానం అలవాటుగా గలవారు మానసిక బాధలకు లేదా మానసిక రోగాలు లేదా రుగ్మతలకు గురైన వారు నేరస్థులుగా మారతారని లోంబ్రోసో అభిప్రాయం. చివరగా అతడు 'క్రిమిన లాయిడ్' (Criminaloid) అనే అంశాన్ని అభివృద్ధి పరచాడు. ఎలాంటి శారీరక, మానసిక లోపాలు లేకున్నప్పటికి పరిస్థితుల ప్రభావం దృష్ట్యా నేరస్థులుగా మారతారు. ఈ విధంగా వివిధ రకాలైన లక్షణాలు నేరస్థులుగా మారడానికి దోహదపడతాయని చెప్పినప్పటికి లోంబ్రోసో పరిశోధనా సిద్ధాంతంలో శాస్త్రీయ విధానం లోపించడం వలన గోరింగ్, హుటన్‌లచే విమర్శింపబడినది.

## 2.3.5. చార్లెస్ గోరింగ్ (Charles Goring)

లోంబ్రోసో కాలంలో ఇంగ్లీష్ పరిశోధకుడైన చార్లెస్ గోరింగ్ 3000ల మంది నేరస్థులు మరియు నేరస్థులు కాని వారిపై తులనాత్మక అధ్యయనం చేశాడు. మైక్రోమీటర్ (Micrometre) ఇతర కొలమాన పరికరాల సహాయంతో అతడు 8 (ఎనిమిది) సంవత్సరాలు గడ్డాలు, నుదురులు, మరియు చెవులు నిర్మాణంలో తేడాలు కలిగిన ఈ రెండు రకాల ప్రజలపై పరిశోధనలు చేశాడు. ఆ తర్వాత రెండు సంవత్సరాలు గణాంక పద్ధతులను ఉపయోగించి దత్తాంశ సేకరణను వర్గీకరించాడు. ఈ విధంగా ప్రయోగాత్మకంగా పనిచేసిన తర్వాత శారీరక లక్షణాలను బట్టి నేరస్థులు (Physical Criminal type or the form Criminal) గా మారతారనే అభిప్రాయాన్ని గోరింగ్

విభేదించాడు. ఎందుకంటే నేరస్థులు, నేరస్తులు కాని వారికి ఒకే విధమైన శారీరక మరియు మానసిక లక్షణాలు కలిగియుంటారు. ఒకే వయస్సు, స్థాయి, వర్గం, జ్ఞానం ఉన్న నేరస్థులకు నేరస్థులు కాని వారి యొక్క శారీరక లక్షణాలు, మానసిక లక్షణాలు ఒకే విధంగా ఉంటాయి. (Gorings, 1913). గోరింగ్ ప్రతిపాదించిన సిద్ధాంతం కూడా క్రింద పేర్కొనబడిన కారణాలతో విమర్శింపబడింది. (Reid, 1976, p.p. 120-121) గోరింగ్ కూడా లోంబ్రోసో మాదిరిగా గణాంక విశ్లేషణలో పొరపాట్లు చేయడం వలన విమర్శకు గురైనాడు. అతడు అందుబాటులో ఉన్న సైమన్ - బైనెట్ పరీక్షలు (Available Simon - Binet tests) సహకారంతో జ్ఞానాన్ని కొలవలేకుండా తన స్వంత అభిప్రాయాన్ని వ్యక్తీకరించాడు. 2) అతను పూర్తిగా నేరస్థుల మానసిక సామర్థ్యంపై పరిసరాల ప్రభావం గురించి విస్మరించాడు. 3) నేరస్థులు కానివారిలో గ్రాడ్యుయేట్ చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థులు, హాస్పిటల్‌లోని రోగులు మానసిక రోగులు మరియు సైనికులను శాంపిల్‌గా తీసుకోవటంలో లోపాలున్నవి. 4) గోరింగ్ కావాలని లోంబ్రోసో సిద్ధాంతంపై దురభిప్రాయాన్ని కలిగి ఉన్నాడు.

## 2.3.6. రఫేలె గారోఫాలో (Raffaele Garofalo)

సాంఖ్యక గణాంక పద్ధతి ద్వారా వ్యక్తమయినది, ఏమంటే నేరపూరిత సహజ ప్రేరణలు పుట్టుకతోను, వంశపారంపరంగాను సంక్రమిస్తాయి. వారసత్వంగా శిశు దశలో సంక్రమిస్తాయి. అవి నేరస్థుల మానసిక వ్యవస్థ (Psychic Organism) నుండి వేరు చేయలేనిదిగా ఉంటుంది. దీనిని బట్టి అసాధారణ మానసిక లోపం (Psychic anomaly) కలిగి ఉండి నేరస్థులుగా మారతారు. తక్కువ నైతిక విలువలను బట్టి నేరస్థులను వివిధ రకాలుగా వర్గీకరించినాడు. ఈ విధంగా నేరస్థులు పరోపకార సహాయాన్ని చేయాలనే ఆలోచనను అభివృద్ధి చేసుకోరు. పరిసరాల లేదా ఆర్థిక పరిస్థితుల కారణంగా ఈ విధమైన దృక్పథము ఏర్పడదు. వారసత్వ లక్షణాల కారణంగానే నేరస్థులుగా మారతారని గారోఫాలో విశ్వసించాడు. గారోఫాలో నేరస్థులను నాలుగు రకాలుగా విభజన చేసాడు. 1) ఎండమిక్ క్రిమినల్స్ (Endemic Criminals) అనేవారు వారి ప్రాంతీయ లక్షణాలతో హత్యలు చేస్తూ నేరస్థులుగా మారుతారు. 2) నేరస్థులలో సత్ప్రవర్తన లోపించి దొంగలుగా మారుతారు. 3) పోకిరి చేష్టలు కలిగిన నేరస్థులు (Lascivious Criminals) శీలానికి సంబంధించిన అత్యాచారాలు చేస్తారు. 4) హింసాత్మక నేరస్థులు (Violent Criminals) గౌరవ మర్యాదలు, రాజకీయాలు, మతం వంటి పరిసరాల ప్రభావము వలన నేరాలు చేస్తారు. (Siddique, 1993, p. 30)

శిక్షను నిరోధించే పద్ధతులు నేర స్వభావమున్న వారిని నేరము చేయకుండా నిరోధిస్తుందని గారోఫాలో విశ్వసించలేదు. కాని శిక్షాభయం కొంతవరకు ప్రజలు సమాజంలోని నీతులు, ప్రమాణాలు, ఆమోదాలను ఆచరించేటట్లు చేస్తుంది. గారోఫాలో హత్యలకు పాల్పడిన వారికి మరణశిక్ష, ఇతర నేరాలు చేసిన వారికి జైలు శిక్ష నేరాన్ని బట్టి తగిన రుసుము వసూలు చేయాలని అభిప్రాయపడినాడు.

## 2.3.7. ఎన్రికో ఫెర్రి (Enrico Ferri)

నేరపూరిత చట్టంలో అనుకున్నది చేసే స్వాతంత్ర్యానికి ఎలాంటి స్థానం లేదని ఫెర్రి భావించాడు. అతడు నేరస్థులను పిచ్చి వాళ్ళుగా, పుట్టుకతో నేరస్తుడనీ, సందర్భము లేదా ఎప్పుడో ఒకప్పుడు నేరము చేయడం, అలవాటైన, భావోద్రేకాల వలన నేరం చేయడం అనే రకాలుగా వర్గీకరించాడు. వ్యక్తి నేరాలను చేయడానికి వివిధ రకాలైన శారీరక (వాతావరణ భౌగోళిక స్థలం, ఋతు ప్రభావం, ఉష్ణోగ్రత మొదలైనవి) మానవ శాస్త్ర సంబంధమైన వయస్సు, లింగం, జైవిక, మనోవైజ్ఞానిక పరిస్థితులు మొదలైనవి) మరియు సామాజిక (జన సాంద్రత, ఆచారాలు, మతం, ప్రభుత్వ వ్యవస్థాపన, ఆర్థిక మరియు పారిశ్రామిక పరిస్థితులు) కారణాలు మూలంగా నేరానికి పాల్పడతారు. విభిన్న నియంత్రణ పద్ధతుల ద్వారా నేరాలను నివారించవచ్చన్నాడు. నేరము అనేది సామాజిక అవసరం కాదు. కాని సమాజంలో సాధారణంగా జరుగుతాయి. అందువలననే ప్రతి సమాజంలో శిక్షించడం సమాజాన్ని రక్షించడం కోసము జరుగుతుంది. రాజ్యం లేదా ప్రభుత్వం విడుదలైన ఖైదీల పట్ల తగు శ్రద్ధ వహించడం, వివిధ వసతులు కల్పించడం, వారిని పర్యవేక్షించడం లాంటి చర్యలు తీసుకొని తగిన పునరావాస వసతులు కల్పించాలి అని సూచించాడు.

## 2.3.8. ఎర్నెస్ట్ ఆల్బర్ట్ హుటన్ (Earnest Albert Hooton)

హుటన్ పేరుగాంచిన శారీరక మానవ శాస్త్రవేత్త. అతని యొక్క 'నేరం మరియు మానవుడు' (Crime and the Man 1939) అనే ఉన్నత రచన ద్వారా ప్రసిద్ధి పొందినాడు. తాను నిర్వహించిన పరిశోధన ద్వారా శారీరక లక్షణాలను బట్టి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ నేరస్థులుగా మారుతున్నారు అనే విషయాన్ని కనుక్కోవడానికి ప్రయత్నించినాడు. అతడు 12 సంవత్సరాల పాటు 13,873 పురుష ఖైదీలను మరియు 3,203 నేరానికి పాల్పడని పురుషుల మధ్య తులనాత్మక అధ్యయనం చేసి చివరకు 'జైవిక బలహీనత' (Biological inferiority) లే నేరాలకు ప్రాథమిక కారణమన్న ముగింపు చేసాడు. అతడు 1939 లో చేసిన తన అధ్యయనం ద్వారా నాలుగు రకాల నిర్ణయాలను తెలియపరచినాడు. 1) ఎగుడు దిగుడుగా ఉండే నుదుటి భాగం, పలచని పెదవులు, నిటారుగా ఉండే తల వెంట్రుకలు, శారీరక వెంట్రుకలు, చిన్నని చెవులు, పొడవైన పలచని మెడ మరియు దిగుడుగా ఉండే భుజాల లాంటి వారసత్వంగా సంక్రమించే జైవిక అవయవాలు బలహీన లక్షణాలు నేర ప్రవర్తనకు ప్రత్యక్ష కారణాలవుచున్నాయని హుటన్ వ్యక్తపరచినాడు. 2) వివిధ రకాల జైవిక హీనతలు మూలంగా వివిధ రకాల నేరాలకు పాల్పడడం జరుగుచున్నది. పొడుగాటి మరియు బక్క పలచగా ఉండే వ్యక్తులు హత్యలు మరియు దొంగతనాలు చేయడం పట్ల ఆసక్తి చూపుతారు. ఎత్తైన బరువైన వ్యక్తులు ఎక్కువగా మోసాలు చేస్తారు. పొట్టిగా, సన్నగా ఉండే వ్యక్తులు దొంగతనాలు చేస్తారు. పొట్టిగా మరియు లావుగా ఉండే వ్యక్తులు లైంగిక నేరాలు చేస్తారు. 3) నేరస్థులు జైవిక పరంగా బలహీనంగా ఉంటారు. 4) శారీరక, మానసిక బలహీనతలున్న వానిని పిల్లలు కలగకుండా చేయడం వలన లైంగిక సంబంధమైన అవయవాలన్నీ తొలగించడం వలన నేరాన్ని అరికట్టవచ్చు. ఇంకా అతను ప్రతి సమాజంలో కొద్ది మంది మేధావులు, అధికంగా తక్కువ తెలివితేటలు గలవారు, అధికంగా ఉండే మూర్ఖులు మరియు నియమాలకు లోబడిన నేరస్థులు వుంటారని చెప్పాడు. అతడు మూడు రకాల జైవిక లోపాలు కలిగిన వ్యక్తులుంటారని అభిప్రాయపడినాడు. 1) జైవికంగా లేదా అవయవాల లోపం వలన సర్దుబాటు కానివారు 2) మానసికంగా ఎదుగనివారు 3) సామాజికంగా తప్పుత్రోవలో నడుచువారు (Ahuja, 1997, p 319) అనునది.

హుటన్ పరిశోధనా ఫలితాలలో లోపాలున్నవి. ప్రతిచయన లోపాలు మరియు శాస్త్రీయమైన స్పష్టత జైవిక బలహీనతల గురించి లేకపోవడం లాంటి వాటి కారణంగా చాలా మంది పరిశోధకులు విమర్శించినారు.

## 2.3.9. మనోవైజ్ఞానిక సిద్ధాంతాలు : (Psychological Theories)

### సిగ్మండ్ ఫ్రాయిడ్ (Sigmund Freud) :

ఫ్రాయిడ్ మనో వైజ్ఞానిక విశ్లేషణ సిద్ధాంతం ద్వారా అసాధారణ ప్రవర్తన విధానాన్ని అవగాహన చేసుకోవడానికి పునాదులు వేసి అభివృద్ధి పరచినాడు. విచలిత ప్రవర్తన అనేది జన్యు సంబంధ నిర్ణయాల ద్వారా కాకుండా అభ్యాసము వలన జరుగుతుందని మనో వైజ్ఞానిక శాస్త్రవేత్తలు వాదించారు. శీలము యొక్క లోపాలు మరియు అనుచిత సర్దుబాటు కలిగిన మూర్తి మత్వాలు (Character defects and maladjusted personalities) అసాధారణంగా ఏర్పడి క్రమంగా విచలనానికి, నేరానికి దారి తీస్తాయి. కేవలం సామాజీకీకరణ లోపం (Deficiency of Socialisation) ద్వారానే విచలిత మూర్తిమత్వం ఏర్పడుతుందన్నాడు.

ఫ్రాయిడ్ నేరతత్వ సిద్ధాంతాన్ని ప్రతిపాదించలేదు. కాని అతని మనో విశ్లేషణ సిద్ధాంతం మరియు ఇడ్, ఆహాం, అధ్యహం (Id, Ego and Sunrego) లాంటి అంశాలను ఆల్డర్, ఎయిక్ హార్న్, అబ్రహాంసన్, ఫ్రీడ్ లాండర్ (Aldrer, Aichhorn, Abrahamson, Fried lander) లాంటి వ్యక్తులు, పరిశోధకులు ఉపయోగించి నేరపూరిత ప్రవర్తనను వివరించారు. ఇడ్ (Id) అనేది జైవిక సహజీతం. (Instunet) ఇది మానవుడు జన్మించిన దగ్గర నుండి అతనిలో ఉండి స్పృహ లేని సమయంలో పనులను చేయిస్తుంది. అహం (Ego) అనేది మూర్తిమత్వమూలకంగా చేతనంగా ఉంటూ సామాజిక పరస్పర చర్య నుండి అభివృద్ధి చెందుతుంది. మరియు అధ్యహం (Super Ego) సమాజంలోని ప్రమాణాలను, విలువలను ఆధారం చేసుకొని అభివృద్ధి చెందుతుంది. అధ్యహం, ఇడ్‌లు ప్రాథమికంగా అచేతనంగా ఉంటాయి. అహం అనునది వ్యక్తి మూర్తిమత్వంలో చేతనంగా ఉండే ప్రక్రియ. ఇడ్, అధ్యహాల మధ్య అహం మధ్యవర్తిత్వంగా ఉంటుంది. అహం బలహీనపడితే వ్యక్తి సరిగా పనిచేయలేడు. అందువలననే విచలిత ప్రవర్తన విధానాలకు దారి తీసే మూర్తిమత్వ సమస్యలు వస్తాయి.

## 2.3.10. ఆర్థిక సిద్ధాంతాలు (Economic Theories)

## విలియం ఆల్డ్రియన్ బోంగర్ (William Aldrian Bonger)

బోంగర్ నేరపూరిత ప్రవర్తన దృగ్విషయాన్ని వివరించడానికి ప్రయత్నం చేశాడు. ఇది నేరము, ఆర్థిక నిర్మితుల మధ్య సంబంధాన్ని ఏర్పరుస్తుంది. అతడు నేరానికి గల కారణాన్ని వివరించడానికి మార్క్సియన్ సిద్ధాంతాన్ని అవలంభించాడు. అతని నేరశాస్త్ర పరిచయం (An Introduction to Criminology) అను గ్రంథం అతని డాక్టరేట్‌కు సిద్ధాంత వ్యాసం (Thesis) గా ఉపయోగపడినది. 'నేర తత్వం, ఆర్థిక స్థితిగతులు' (Criminality and Economic Conditions) అనే అతని రచన అతనికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చినది.

పెట్టుబడిదారీ సమాజం (Capitalistic Society) ఎక్కువ ద్రవ్యాన్ని కూడబెట్టడం మరియు మిగులు ధనం కోసం పోటీపడటం అనునది ఒక ముఖ్యమైన లక్షణం. అలాంటి వైఖరి వ్యక్తి స్వార్థానికి దారి తీస్తుంది. అతడు ఇతరుల అవసరాలు శ్రేయస్సు పట్ల ఏ మాత్రం పట్టించుకోరు. పెట్టుబడిదారి వ్యవస్థలో ప్రొలెటేరియన్ల అశ్రద్దకు గురై విభిన్న నేరాలకు, సంఘ వ్యతిరేఖ చర్యలకు పాల్పడతారు. బోంగర్ అభిప్రాయం ప్రకారం నేరానికి సామాజిక బాధ్యత లేకపోవటానికి పెట్టుబడిదారి వ్యవస్థ బీజాలు వేసినది. ఉదాహరణకు ఆర్థిక వ్యవస్థ వివాహం చేసుకొనలేనని అనుకొన్నప్పుడు వివాహాన్ని నిరోధించవచ్చు. మానభంగానికి, సాంప్రదాయ విరుద్దతకు, శిశు హత్యలు పెరగడానికి పెట్టుబడి దారి వ్యవస్థే కారణమవుతుంది. పెట్టుబడిదారి వ్యవస్థ మూలంగానే బాల కార్మిక వ్యవస్థ ఆవిర్భవించింది. విభిన్న రకాల అపరాధ చర్యలలో బాల కార్మికులు ఆధికంగా కనపడుచున్నారు. అంతేగాకుండా నిరుద్యోగం మరియు ఆర్థిక భద్రత లోపాలు కూడా పారిశ్రామికీకరణ ద్వారా నేరాలు జరగడానికి కారణమవుతాయి. అదే విధంగా నిరక్షరాస్యత మరియు పేదరికం అనే సమస్యలు బోంగర్ దృష్టిలో నిమ్న వర్గాల ప్రజలలో ప్రత్యేకంగా కనపడే లక్షణాలు. ఎందుకంటే వీరిలో ఉత్పత్తి వస్తువులపై నియంత్రణ శక్తి ఉండదు. అధికార గణాంకాలు వెల్లడించిన దానిని బట్టి చూస్తే అధిక సంఖ్యాకులైన నేరస్తులు నిరక్షరాస్యులు మరియు పేదరికానికి చెందినవారు అని తెలుస్తున్నది. పెట్టుబడిదారి పరిసరాలు అహంభావ పూర్వకమైన ప్రభావాలను కలుగజేస్తాయి. కాని పరోపకార దృక్పదమును అందించవు. అందుచేత ప్రజలు ఎక్కువగా నేరాలకు గురవుతారు. నేరాలు వర్గ నిర్మితితో సంబంధాన్ని కలిగి ఉంటాయని బోంగర్ పేర్కొనడాన్ని ఇంతకు ముందే చర్చించడం జరిగింది. అతని అభిప్రాయం ప్రకారం నేరం వర్గ విభాగాలను బట్టి వివిధ రకాలుగా వర్గీకరించవచ్చును. అతని ఉద్దేశాలను ఆర్థిక నేరాన్ని మూడు రకాలుగా విభజించాడు. అవి 1) పేదరికపు నేరాలు 2) అత్యాశ లేదా లోభపూరిత నేరాలు 3) వృత్తి పరమైన నేరాలు. ఖచ్చితంగా పేదరికం వల్లనే నేరాలు ఉద్భవిస్తాయి. వస్తువులకు ధరలు అధికంగా పెరిగినప్పుడు లేదా ధరలు పూర్తిగా పడిపోయినప్పుడు నేరాలు చోటు చేసుకొంటాయి. ప్రజల కోరికలు పెరిగినప్పుడు చట్టపరంగా తాము వాటిని తృప్తి పరచలేనపుడు తృప్తి అత్యాశ నేరాలు సంభవిస్తాయి. ప్రకటనలు మరియు ఉత్పత్తైన వస్తువుల ప్రదర్శన ప్రజలలో ప్రేరణ కల్గించి నేరస్థులుగా తయారుచేయడానికి బాధ్యత వహిస్తాయి. వృత్తి పరమైన నేరాల విషయానికొస్తే భవిష్యత్తులో వచ్చే ఫలితాల చర్యలను ఆలోచించకుండా తల్లి దండ్రులు తమ పిల్లలను దొంగతనం చేయడానికి కావలసిన శిక్షణను ఇస్తారు. పిల్లలను అశ్రద్దగా పెంచే గృహాలు, మోసం మరియు అవినీతికి పాల్పడే కుటుంబాల చరిత్ర గల వారంతా వృత్తిపరమైన నేరస్థులుగా మారతారు. మరొక విషయమేమంటే జైలు శిక్ష అనుభవించిన వారు జైలు ప్రభావం వలన కొన్ని సమయాలలో సంభవించే దుర్ల క్షణాలు కలవారని నేరము చేసిన వారు కూడా వృత్తి పరమైన నేరస్తులుగా తయారు చేయారవటానికి అవకాశం ఉంది.

సమాజంలో కన్పించే భిక్షాటన మరియు దేశ ద్రిమ్మరితనం ఆర్థిక నిర్మితి కారణంగా సమాజంలో సంభవిస్తున్నాయని పేర్కొన్నాడు. వ్యక్తులు నేరాలకు పాల్పడటం వారికు పని చేయటం విషయాల పట్ల అశ్రద్దగా ఇష్టము లేక కాదు. అయితే ప్రతికూలమైన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కూలికి తగిన వేతనాలు లభించకపోవడం మూలంగా బాగా సంపాదించవచ్చనే ఉద్దేశంతో భిక్షాటనకు పాల్పడుతారు. 'వైట్ కాలర్ నేరం'ను గూర్చి కూడా బోంగర్ విశ్లేషించాడు. మోసగాళ్ళు, దివాల కోరుతనం, కల్తీ ఆహారం మరియు ఇతర ఆర్థిక సంబంధ నేరాలు మొదలైన వైట్ కాలర్ నేరాలలో ప్రజలు లోనవుతారు. రాజకీయ నేరాలు, లైంగిక నేరాలు లేదా పగదీర్చుకోవడం వంటి నేరాలన్ని కూడా ఆర్థిక కారణాలుగా జరుగుతాయని అతడు వివరించాడు. అయినప్పటికి బోంగర్ సిద్ధాంతం చాలా మంది పరిశోధకులచే విమర్శింపబడినది. ఆర్థిక కారణం ఒక్కటే వ్యక్తులు నేరాలు చేయడానికి కారణం కాదు. ఇదే గాకుండా సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మతపరమైన కారణాలే గాకుండా ఇంకా ఎన్నో ఇతర కారణాలు కూడా వ్యక్తులు నేరాలు చేయడానికి దోహదపడతాయి.

## 2.3.11. సారాంశము

ప్రామాణిక స్కూలు 18వ శతాబ్దం వరకు హేతువాదాన్ని ఆధారంగా చేసుకొని కఠోర శిక్షకు మరియు కఠోర చట్టాలకు వ్యతిరేకంగా ప్రతి చర్యగా మనుగడ చెందింది. సిసేర్ బెకారియ మరియూ జెరోమి బెంథామ్‌లు ఈ స్కూల్‌లో పేరుగాంచిన వారు. నేర శాస్త్రంలో నూతన ప్రామాణిక స్కూల్. 'నేరగాళ్ళ ఉద్దేశము (Intent of the offenders) అనే అంశంపై శ్రద్ధ వహించి న్యాయ విచక్షణను బట్టి 'కనీస గరిష్ట శిక్షలు' (Minimum and Maximum Sentences) అనే ఆలోచనను పరిచయం చేసి శిక్షా విధానంలో ఎన్నో మార్పులు తీసుకొని వచ్చినాడు. అంతేగాకుండా శిక్షా చట్టాన్ని బట్టి 7 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను, పిచ్చి వాళ్ళను శిక్షించడాన్ని తొలగించారు. నేర శాస్త్రం యొక్క సకారాత్మక స్కూల్ జైవిక లక్షణాలను బట్టి వివరించబడినాయి. సిసేర్ లాంబ్రోసో (Father of Modern Criminology) చార్లెస్ గోరింగ్, రఫాలే గార్‌ఫాలో, E.A. హట్టన్‌లు ఇందులో ప్రసిద్ది చెందిన సిద్ధాంతులు. మనోవైజ్ఞానిక సిద్ధాంతాల దృష్ట్యా విచలిత ప్రవర్తన అభ్యాసము వలన ఏర్పడుతుంది గాని, వంశపారంపర్యంగా సంక్రమించదు. ఆ విధంగా మనో వైజ్ఞానిక విశ్లేషణ సిద్ధాంతాన్ని అభివృద్ధి చేసారు. సిగ్మండ్ ఫ్రాయిడ్ ఈ సిద్ధాంతానికి ముఖ్యుడు. ఆర్థిక తత్వ వేత్తలు నేరము మరియు ఆర్థిక నిర్మితుల మధ్య ఉండే సంబంధాన్ని ఆధారంగా చేసుకొని నేర ప్రవర్తనను వివరించడానికి ప్రయత్నించినారు. ఈ స్కూల్‌లో విధియాన్ ఆల్ట్రేన్ బోంగర్ నేరానికి గల కారణాలను మార్క్సియన్ దృక్పథం దృష్ట్యా వివరించిన ప్రముఖ పరిశోధకుడుగా గుర్తింపు పొందినాడు.

## 2.3.12. కఠిన పదాలు (Key Words)

హేతువాదం (Rationalism)

నేరతత్వం (Criminaloid)

ఎండమిక్ నేరస్థులు (Endemic Criminals)

పోకిరి చేష్టలు కలిగిన నేరగాళ్ళు (Lascivious Criminals)

## 2.3.13. నమూనా ప్రశ్నలు

1. నేరశాస్త్రంలోని ప్రామాణిక, నూతన ప్రామాణిక స్కూల్‌లను సంక్షిప్తంగా వివరించుము

2. నేరశాస్త్రంలోని సకారాత్మక స్కూల్ యొక్క దృక్పధాన్ని చర్చించుము

3. ఈ క్రింది వాటిపై లఘు సమాధానములు వ్రాయుము

   ఎ) మనో విశ్లేషణ సిద్ధాంతం - నేరం

   బి) ఆర్థిక సిద్ధాంతం - నేరం

## 2.3.14. చదువదగిన గ్రంథాలు


| | | | |
|---|---|---|---|
| 1. | Tappon, Paul. W | : | Crime,Justice and Correction |
| 2. | Reekless, W.G. | : | Hand Book of Practical Suggestions for the Treatment of Adult and Juvenile Offenders. |
| 3. | Reig, Sue Tifus | : | Crime and Criminology |

4. Ahuja, Ram : Social Problems in India

5. Ahuja, Ram : The Prison System

6. Mohanty, S : Crimes and Criminals

7. బ్రిజ్ మోహన్ : India's Social Problems

8. జోషి N.C : Readings in Social Defence

9. మూర్తి, (M.V) : Beggar Problemin Greater Bombay

10. మదన్, G.R. : Indian Social Problems Vol. I

11. కుమరప్ప, (J.M) : Our Beggar Problem : How to tackle it?

పాఠం - 2.4

# నేరశాస్త్రం - సామాజిక దృక్పథం
## (Sociological School of Criminology)

### 2.4.0. లక్ష్యం :

నేరానికి చెందిన వివిధ సామాజిక దృక్పథాల వివరణ మరియు నేరానికి దారితీసే పరిస్థితులను గూర్చిన పరిచయాన్ని అధ్యయనం చేయడమే ఈ పాఠ్యాంశం ప్రధాన ధ్యేయం.

### విషయసూచిక :


2.4.1 పరిచయం

2.4.2 ప్రకార్యవాద సిద్ధాంతాలు

2.4.3 నేరము మరియు అనియతి - దుర్క్‌హైమ్ మరియు మెర్టన్

2.4.4 ఉప సాంస్కృతిక వివరణలు

2.4.5 పరస్పర చర్యా సిద్ధాంతాలు

2.4.6 అభ్యసన విచలనం, బేధాత్మక సంబంధం

2.4.7 సంఘర్షణ సిద్ధాంతాలు

2.4.8 సారాంశము

2.4.9 కఠిన పదాలు

2.4.10 నమూనా ప్రశ్నలు

2.4.11 చదువదగిన గ్రంథాలు


### 2.4.1. పరిచయం

ఇటీవల వచ్చిన పరిశోధకుల తరాల కాలంలో ఇంతకు ముందున్నటువంటి సకారాత్మక నేరశాస్త్రం వివిధ విమర్శలకు గురైనది. నేర స్వభావాన్ని సామాజికంగా వివరణ చేయటం అవసరమవుతుంది. నేరం సమాజం యొక్క సామాజిక సంస్థలపై ఆధారపడి ఉంటుందని వారు వాదించారు. కాల క్రమేణా వ్యక్తికి సంబంధించిన నేర వివరణలలో మార్పు వచ్చిన సామాజిక, మరియు సంస్కృతికి సంబంధించిన సిద్ధాంతాలు నేర వివరణ చేయటం జరిగింది.

### 2.4.2. ప్రకార్యవాద సిద్ధాంతాలు (Functionalist Theories)

సమాజంలో నీతి, నియమాలు క్రమంగా లేదా సరైన పద్ధతిలో లేకపోవడం వలన ఏర్పడే నిర్మితి ఒత్తిడుల ఫలితంగానే నేరం మరియు విచలనం ఏర్పడటం జరుగుచున్నదని ప్రకార్యవాద సిద్ధాంతులు విశ్వసించారు. వ్యక్తుల కోరికలు మరియు సమాజంలో ఉండే సమూహాలకు లభించే వనరులు లేదా పారితోషికాలు (rewards) పొందడంలో సయోధ్య కుదరక, కోరికలకు వాటిని తీర్చుకొనడం మధ్య వ్యత్యాసము ఏర్పడినప్పుడు ఆయా సభ్యులలో విచలనపు ప్రేరణలు చోటు చేసుకొంటాయి.

## 2.4.3. నేరము మరియు అనియతి : దుర్క్‌హైమ్ మరియు మెర్టన్ :

### (Crime and anomic : Durkheim and Merton) :

అనియతికి సంబంధించిన అభిప్రాయాన్ని ప్రథమంగా దుర్క్‌హైమ్ పరిచయం చేశాడు. ఆధునిక సమాజాలలో సాంప్రదాయక ప్రమాణాలు, నియమాలు ఏ మాత్రం నూతనంగా వస్తున్న మార్పులు లేకుండా విచ్ఛిన్నమవుతాయి. నూతన సాంప్రదాయాలు, ప్రమాణాలు వాటి స్థానంలో ఏర్పడవు అని భావించాడు. నిర్ణీత సామాజిక జీవన విధానంలో ప్రవర్తనకు ప్రమాణాలు ఎప్పుడైతే స్పష్టంగా మార్గదర్శంగా ఉండవో అప్పుడు అనియతి (anomic) ఉద్భవిస్తుంది. అట్లాంటి పరిస్థితులలో ప్రజలు అసంతృప్తికి, బాధలకు గురవుతారని, అందువల్లనే ఆత్మహత్యకు దారితీసే సామాజిక కారణాలలో అనియతి ఒక్కటని దుర్క్‌హైమ్ భావించాడు.

నేరము, విచలనాలను దుర్క్‌హైమ్ సామాజిక వాస్తవాలుగా చూశాడు. ఆధునిక సమాజాలలో ఈ రెండు మూలకాలు తప్పించ వీలు కానివి లేదా ఒక దానినొకటి అంటి పెట్టుకొని తప్పనిసరిగా కన్పిస్తాయి. దుర్క్‌హైమ్ అభిప్రాయం ప్రకారం సాంప్రదాయక సమాజాలకు చెందిన వ్యక్తుల కంటే ఆధునిక సమాజాలకు చెందిన వ్యక్తులు తక్కువగా నియంత్రించబడతారు. ఎందుకంటే ఆధునిక ప్రపంచంలో కొంత ఖచ్చితత్వం లేనప్పటికి వ్యక్తి ఏది చేయాలనుకుంటే అది చేయడానికి పూర్తి స్వేచ్ఛ ఉన్నది. అందుచేత ప్రమాణాలకు లోబడి ఉండదు. ఏ సమాజంలో కూడా అందులో ఉండే ప్రమాణాలు మరియు విలువల గూర్చి సంపూర్ణ ఏకీభావం ఉండడాన్ని గమనించలేమని దుర్క్‌హైమ్ గుర్తించాడు.

ప్రధానమైన ప్రకార్యాలను భర్తీ చేయడంలో సమాజంలో విచలనం కూడా తప్పనిసరిగ అవసరమని దుర్క్‌హైమ్ భావించాడు. విచలనం రెండు ముఖ్యమైన ప్రకార్యాలను చేస్తుంది. **మొదటిది**, విచలనం అనేది సవరింపబడే ప్రక్రియ. ఇది సమాజంలో నూతన ఆలోచనలను, సవాళ్ళను పరిచయం చేసేటటువంటి బలవత్తర శక్తిని కలిగి ఉంటుంది. ఇది మార్పులను తెస్తుంది. **రెండవది**, సమాజంలో మంచి చెడుల ప్రవర్తనల మధ్య హద్దులను నిర్వహించడానికి కాపాడడానికి విచలనం ప్రయత్నం చేస్తుంది. నేర పూరిత చర్య వలన సామాజిక సమూహ సమైక్యతను పెంపొందించడం మరియు సామాజిక ప్రమాణాలను విశదీకరించడం జరుగుతుంది.

నేరం మరియు విచలనాలపైన ఉండే దుర్క్‌హైమ్ ఆలోచనలన్ని వ్యక్తిగత వివరణల నుండి సాంఘిక శక్తులుగా మార్పు చెందడం పట్ల ఎంతో ప్రభావాన్ని చూపాయి. అనియతి పట్ల దుర్క్‌హైమ్‌కు వుండే అభిప్రాయ ప్రభావం అమెరికన్ సమాజశాస్త్రవేత్తైనా రాబర్ట్ కె. మెర్టన్ పై పడినది. అమెరికన్ సామాజిక నిర్మితిలో కూడా నేరానికి దారితీసే విచలనం ప్రభావ సిద్ధాంతం ఎంతో సహకరిస్తుందని మెర్టన్ అభిప్రాయపడినాడు. **(1957)**, నేరాలకు దారితీసే పరిస్థితులు సామాజిక నిర్మితిలోనే ఉంటాయని మెర్టన్ వివరించాడు.

సామాజిక వాస్తవికతతో అంగీకరింపబడిన ప్రమాణాలు సంఘర్షణ పడినప్పుడు వ్యక్తి యొక్క ప్రవర్తనపై ఒత్తిడి పడుతుంది. అమెరికన్ సమాజంలో మరియు ఇతర పారిశ్రామిక సమాజాలలో సాధారణంగా కష్టపడి పనిచేయడాన్ని మరియు సత్ప్రవర్తనను పెంపొందించుకోవడం లంటి వాటిని జయించడానికి వస్తు విషయాలను జయించడం ఎంతగానో దోహదపడతాయని చెప్పాడు. ఆయన ఉద్దేశం ప్రకారం కష్టపడి పనిచేస్తే సాధించలేనిదంటూ ఏమీ ఉండదు. ఈ ఆలోచన వాస్తవిక విలువను కలిగి లేదు. ఎందుకంటే చాలా వరకు ప్రయోజనం పొందని వారంతా అభివృద్ధి చెందాలన్నా వద్దనుకున్నా వారంతా పరిమిత సాంప్రదాయక అకాశాలను పొందారు. అయినప్పటికి ఎవరు కూడా విజయం సాధించలేదు. ఎవరైతే వస్తు సంబంధమైన విజయం సాధించలేదో అది వారి అసమర్థత అని వారిని ఖండించడం జరిగింది. ఇట్లాంటి పరిస్థితిలో న్యాయమైన లేదా అన్యాయమైన పనులను చేయడం పట్ల ఆసక్తి కనబర్చారు. మెర్టన్‌ననుసరించి ఆర్థిక అసమానతల ఉత్పన్నం మరియు సమాన అవకాశాలు లేకపోవడం మూలంగా విచలనం ఏర్పడుతుందని తెలుస్తున్నది.

నేరశాస్త్ర అధ్యయనంలో ప్రధాన ఆశ్చర్యకర విషయాలను మెర్టన్ వ్యక్తం చేశాడు. సమాజం సంపన్నంగా తయారవుతున్న కాలంలో నేరాలు ఎందుకు అధికమవుతున్నాయి. ఒక ప్రక్క ప్రజల కోరికలు పెరగటం మరొక ప్రక్క అసమానతలు కొనసాగటం మధ్య ఉన్న వ్యత్యాసము వలన, సమాజిక వనరులు కొందరికి అందుబాటులో లేకపోవటం విచలన ప్రవర్తనకు కారణమవుతుంది.

## 2.4.4. ఉప సాంస్కృతిక వివరణలు (Sub-Cultural Explanations)

నేర ప్రవర్తనను ప్రోత్సహించడంలో లేదా పెంపొందించడంలో ఉప సాంస్కృతిక సమూహాలు పాటించే ప్రమాణాలు నేర ప్రవర్తనను ప్రోత్సహిస్తాయి. మెర్టన్, ఆల్బర్ట్ కోహెన్ లాంటి వారు అమెరికన్ సమాజంలోని విరుద్ధ భావాలు, విలువలు నేరానికి ప్రధాన కారణమన్నారు. విలువలు మరియు వాటిని సాధించే సాధనాల మధ్య ఒత్తిడి పెరగడానికి వ్యక్తిగత విచలనమే కారణమని మెర్టన్ భావించనప్పటికి ఉప సంస్కృతుల ద్వారా సామూహికంగా విచలనం ఏర్పడుతుందని కోహెన్ పేర్కొన్నాడు. అతడు తన 'బాలుర అపరాధం' (Delinquent Boys 1955) లో నిమ్న తరగతికి చెందిన కార్మిక వర్గాల పిల్లలంతా వివిధ బాధలకు గురై కలసికట్టుగా ముఠా (Gang) లాగ తయారై విచలిత ఉప సంస్కృతుల అంశాల పట్ల ఆకర్షితులౌతారు. ఇట్లాంటి ఉప సంస్కృతులన్ని మధ్య తరగతి వర్గాల్లోని విలువలని త్రోసి పుచ్చి విచలిత ప్రవర్తనకు, మిగతా ప్రమాణాల ఉల్లంఘనకు పాల్పడతారు.

రిచర్డ్ ఎ. క్లోవార్డ్ మరియు లిడ్ ఇ ఓహ్లిన్ (The Richard A. Cloward and Liyd E. Ohlin, 1960) లు కోహెన్ అభిప్రాయాన్ని ఏకీభవిస్తూ ఎక్కువ మంది అపరాధాలు చేస్తున్న యువకులు నిమ్న తరగతి కార్మిక వర్గాలకు చెందినవారని చేస్తాడు. వీరి వాదన ప్రకారం వారిలో మధ్య తరగతి వర్గాల వారి విలువలు అంతరీకరణము చేసుకొని, వాటిని సాధించటానికి ప్రయత్నించినవారు విచలనకు లోనవడానికి అవకాశం ఉంటుంది. అట్టి బాలురు వారి లక్ష్యాలను చేరుకోనప్పుడు వారు అపరాధ చర్యలకు లోనవుతారు. బాలుర ముఠాలు (Boys Gang) అనే అధ్యయనంలో క్లోవార్డ్ మరియు ఓహ్లిన్‌లు 'అపరాధ మూకలు' (Delinquent Gangs) ఉప సాంస్కృతిక సమాజాలలో ఏర్పడతాయని కనుగొన్నారు. ఈ ఉప సంస్కృతి సమాజాలలో చట్టబద్దంగా విజయము సాధించే అవకాశాలు తక్కువగా ఉంటాయి. పేదరికంలో ఉన్న నిమ్న జాతులలో ఈ అవకాశాలు తక్కువగా ఉంటాయి.

ప్రకార్య సిద్ధాంతాలు వివిధ సామాజికంశాలలో ఉండే ఖచ్చితత్వం మరియు విచలనాల (Conformity and Deviance) మధ్య ఉండే సంబంధాల గూర్చి నొక్కి చెబుతాయి. సువిశాల సమాజంలో విజయవకాశాలు లేనటువంటి సందర్భాలలో నేర ప్రవృత్తి గల వారిలో మరియు నేర ప్రవృత్తి లేనటువంటి వారిలో చేసే అటువంటి పనులలోని ముఖ్య బేధాలను గమనిస్తుంది. మెర్టన్, కోహెన్ మరియు క్లోవార్డ్, ఓహ్లిన్ (Merton, Cohen and Cloward, Ohlin) లు సమాజంలోని ఎక్కువ మంది మధ్య తరగతి వారి విలువలను సమ్మతించడాన్ని విమర్శించారు. కోరికల లోపాలు మరియు తక్కువగా ఉండే అవకాశాల మూలంగా దీనికి ఆధారం కల్పించడం కూడా పొరపాటే ఆవుతుంది. వైట్ కాలర్ నేరస్థులు చేసే మోసాలు, పన్నులు కట్టకుండా తప్పించుకోవడం, ఇతరుల సొమ్మును అన్యాయంగా అనుభవించడం లాంటి నేర పూరిత చర్యలకు పాల్పడుతూ వుంటారు.

## 2.4.5. పరస్పర చర్యా సిద్ధాంతాలు (Interactionist Theories)

విచలనం సామాజిక నిర్మితమైన దృగ్విషయాన్ని పరస్పర చర్యా సాంప్రదాయంలో నేరం మరియు విచలనాలను సమాజ శాస్త్ర వేత్తలు అధ్యయనం చేస్తారు. సహజ సిద్దమైన విచలనా ప్రవర్తనలను సమాజ శాస్త్రవేత్తలు త్రోసి పుచ్చారు. పరస్పర చర్యావాదులు ప్రాథమికంగా ప్రవర్తనలు ఏ విధంగా విచలనాన్ని నిర్వచిస్తాయి మరియు ఆయా సమూహాలకు చెందినవారు ఇతరుల వలె గాకుండా విచలనానికి ఎందుకు పాల్పడుతున్నారనే విషయాన్ని ఆసక్తిగా తెలుసుకొంటారు.

## 2.4.6. అభ్యసన విచలనం : బేధాత్మక సంబంధం (Learned Deviance, Differential Association)

ఎడ్విన్ హెచ్. సదర్లాండ్ (Edwin H. Sutherland) విచలనం అనునది అభ్యసనం ద్వారా ఇతరులతో పరస్పర చర్య జరిపినప్పుడు వస్తుందని తెలియజేసిన తొలి రచయితలలో ఒకరు. పరస్పర చర్యల పనులచే ప్రభావితుడైన సదర్లాండ్ 1949 లో బేధాత్మక సంబంధం అనే అంశాన్ని ప్రతిపాదించాడు. నేరం బేదాత్మక సంబంధాలలో ముడిపడియున్నది. ఈ ఆలోచన చాలా సులభంగా ఉంటుంది. వివిధ రకాల ఉప సంస్కృతులను సమాజం కలిగి ఉంటుంది. కొన్ని సామాజిక పరిసరాలు చట్ట వ్యతిరేక చర్యలను ప్రోత్సహిస్తాయి. మరికొన్ని ఆ విధంగా ప్రోత్సహించవు. నేర ప్రవృత్తి ప్రమాణాలు కలిగిన వ్యక్తులతో కలవడం ద్వారా కొంతమంది వ్యక్తులు నేరస్థులుగా అపరాధులుగా

మారతారు. చాలా వరకు ప్రాథమిక సమూహాల (Primary groups) చేత ప్రత్యేకంగా సహచరుల (Peer Groups) తో కలసి జరిపే చర్యల మూలంగా నేర పూరిత ప్రవర్తన కలిగిన వ్యక్తులుగా మారతారని సదర్లాండ్ అభిప్రాయపడినాడు. మానసిక విభేదాల వల్లనే వ్యక్తులు నేరస్థులుగా మారతారనే అభిప్రాయాన్ని ఈ సిద్ధాంతం విబేధిస్తుంది. చట్ట పూరిత చర్యలన్నీ అభ్యసన వలన ఉత్పన్నమవుతాయని ఈ సిద్ధాంతం చెబుతుంది. దొంగతనాలు చేసే వారంతా ఒకే విధమైన ఆలోచనా ప్రవృత్తిని కలిగి ఉండి సంప్రదాయ ఉద్యోగలలో ఉన్న వారు డబ్బును సంపాదించటానికి ఏ విధంగా ప్రయత్నం చేస్తారో అదే విధంగా దొంగలు కూడా డబ్బులు సంపాదించడానికి చట్ట విరుద్ధమైన పద్ధతులు అవలంభిస్తారు.

**Labelling Theory** : నేరతత్వాన్ని గూర్చి అవగాహన చేసుకొనే ప్రముఖ సిద్ధాంతాలలో ల్యాబెలింగ్ సిద్ధాంతం ఒకటిగా పేర్కొనవచ్చును. ఈ సిద్ధాంత వేత్తల అభిప్రాయం ప్రకారం వ్యక్తులు లేదా సమూహాలకు ఉన్న లక్షణాలనే విచలనంగా వివరించకూడదు. విచలిత ప్రవర్తన కలవారు మరియు విభేదించని లేదా విచలితులు కాని వారి మధ్యలో జరిగే పరస్పర చర్యల ప్రక్రియ గూర్చి పరిశీలిస్తుంది. కొంత మంది ఎందుకు విచలిత ప్రవర్తన కలవారిగా మారతారో తెలుసుకోవటానికి విచలన స్వభావాన్ని అవగాహన చేసుకోవడం అవసరమవుతుంది.

వ్యక్తులు ఎవరైతే చట్టం మరియు ఆజ్ఞలను (Law and order) ప్రాతినిధ్యం వహిస్తారో లేదా సాంప్రదాయక నీతులను ఇతరులకు విధిస్తారో వారే లేబెలింగుకు ఎక్కువగా పాల్పడతారు. సమాజంలో విచలన వర్గీకరణలను సృష్టించిన లేబిలస్ సమాజంలోని అధికార నిర్మితిని తెలియజేస్తాయి. ధనవంతులు బీదలకోసం, స్త్రీల కొరకు పురుషులు, యువకుల కొరకు వృద్ధులు, అల్పసంఖ్యాకుల కొరకు అధిక సంఖ్యాకులు మొత్తానికి విచలనానికి సంబంధించిన అంశాలు సూత్రాలను రూపకల్పన చేస్తారు. ఉదా : ఇతరుల తోటలలో పిల్లలు వృధాగా అటు ఇటు తిరగడం పండ్లను తొలగించడం, పాఠశాలలకు పోకుండా తిరగడం, ఆడడం, ఇంటి చుట్టు ప్రక్కల ఉండే ఇతర ఉన్నత కుటుంబానికి చెందిన వాళ్ళు (Affluent neighbourhood) తల్లి దండ్రుల, ఉపాధ్యాయుల మరియు పోలీస్ లాంటి వారు అమాయకంగా వినోద కాలక్షేపం కోసం తిరిగే బాల్య దశకు చెందిన ప్రవర్తనగా పరిగణిస్తారు.

అలాంటి వారి ప్రవర్తనను బాలపరాధాలుగా పరిగణిస్తారు. ఒకసారి ఒక పిల్లవాడు అపరాధిగా గుర్తించబడితే అతడు లేదా ఆమె నేరస్తులుగా ముద్ర వేయబడితే వారిని ఉపాధ్యాయులు, ఉద్యోగమిచ్చే యజమానులు ఏ మాత్రం కూడా విశ్వసించరు. ఈ రెండు ఉదాహరణల చర్యలు ఒకే విధంగా ఉన్నప్పటి అర్థాలలో మాత్రం తేడాలున్నాయి.

ల్యాబెలింగ్ సిద్ధాంతాన్ని గూర్చి చెప్పిన సాన్నిహిత్య సంబంధ సమాజ శాస్త్రజ్ఞులలో హోవర్డ్ బెకర్ (Howards Becker) ఒకరు. ముద్ర వేయడం ద్వారా విచలిత ప్రేరణల లేదా ప్రవర్తనల కంటే ఎక్కువగా గుర్తించవచ్చని ఆయన పేర్కొన్నాడు. బెకర్ అభిప్రాయం ప్రజలలో ముద్రవేయబడిన ప్రవర్తనే విచలిత ప్రవర్తన (Deviant behaviour is behaviour that people so label) నేర శాస్త్ర సంబంధ దృక్పథాలలో అతడు 'సాధారణ' మరియు 'విచలితల' మధ్య ఉండే స్పష్టమైన వర్గీకరణల గూర్చి ప్రతిపాదించిన సిద్ధాంతాల గురించి విమర్శించాడు. విచలిత ప్రవర్తన అనునది విచలనాన్ని నిర్ణయించే అంశం కాదు అని బెకర్ చెప్పాడు. ప్రవర్తనతో సంబంధం లేని ప్రక్రియలు ఒక వ్యక్తిని విచలితునిగా ముద్ర వేయడంలో ప్రభావాన్ని చూపించవచ్చు. ఒక వ్యక్తి యొక్క దుస్తులు, మాట్లాడే విధానం, అతడు జన్మించిన దేశం లాంటి అంశాలు ఒక వ్యక్తిని విచలిత ప్రవర్తన కలవారిగా ముద్రించడానికి ముఖ్య కారణాలవుతాయి.

ల్యాబెలింగ్ సిద్ధాంతం బెకర్ అధ్యయనమైన మరిజువాను స్మోకర్స్ (Marjuana Smokers, 1963) తో సంబంధాన్ని కలిగి ఉన్నది. 1960 తొలి దశలో Marjuana పొగ త్రాగడం ఉప సంస్కృతులలో ఉండే ఉపాంత చర్యల కంటే నేటి రోజులలో ఉండే జీవన శైలిలోని పొగ త్రాగడం అధికమైనదని బెకర్ వెలిబుచ్చాడు. మారిజునా పొగత్రాగడం ఆ ఉప సంస్కృతిని ఆమోదించడం పై ఆధారపడుతుంది. మరియు ఎక్కువగా పొగ త్రాగేవారితోను, పొగ త్రాగని వారితోను ఉన్న సంబంధాలపై ఆధారపడుతుంది.

ల్యాబెలింగ్ వ్యక్తిని ఇతరులు ఏ విధంగా చూస్తారనే దాని మీదనే కాకుండా వ్యక్తి యొక్క వ్యక్తిత్వము పై కూడా ప్రభావాన్ని చూపుతుంది. విచలనం ఏ విధంగా ఏకకాల ముందుంటుంది లేదా ఒకరిని గుర్తించడంలో ప్రధానంగా ఏ విధంగా వస్తుంది అనే విషయాన్ని అవగాహన చేసుకోవడానికి ఎడ్విన్ లెమర్ట్ (Edwin Lemert, 1972) ఒక నమూనాను ముందుగా ఏర్పాటు చేశాడు. లెమర్ట్ వాదనను బట్టి మనం

సాధారణంగా ఆలోచించడానికి విరుద్ధంగా మరియు వాస్తవానికి విచలనం అతి సాధారణంగా జరిగే విషయము. ఉదా : కొన్ని విచలిత చర్యలు అరుదుగా వెలుగులోకి వచ్చే ట్రాఫిక్ ఉల్లంఘనలు ఇంకా కొంతమంది పని చేసే స్థలాల్లో చిన్న తరహా దొంగతనాలు జరగడం లాంటివి తరచుగా క్షమించి వదిలివేయబడతాయి (Over Looked). లెమర్డ్ విచలిత ప్రారంభ చర్యను ప్రాథమిక విచలనమన్నాడు. ఎన్నో కేసులలో ఈ చర్యలన్ని వ్యక్తి ఆలోచనను గుర్తించడానికి ఉపాంతంగా మిగిలినాయి. విచలిత చర్య సాధారణమైనప్పుడు ఈ ప్రక్రియ సంభవిస్తుంది. ఇంకా కొన్ని కేసులలో ఏ విధంగానైనను సాధారణీకరణం సంభవించదు మరియు ఆ వ్యక్తి నేరస్థునిగా లేదా అపరాధిగా గుర్తించబడతాడు. లెమర్ట్ 'గౌణ విచలనం' (Secondry Deviance) అనే పదాన్ని ఎక్కడైతే వ్యక్తులు తప్పు చేసినట్లుగా సమ్మతిస్తారో మరియు విచలితులుగా చూపబడతారో అక్కడ ఆ కేసులను వివరించడానికి గౌణ విచలనం అనే పదాన్ని ఉపయోగించాడు. ఉదా : అట్లాంటి నేరానికి పాల్పడిన విచలితులు వ్యక్తిని గుర్తించడంలో కేంద్రకంగా పని చేయడం మరియు విచలిత ప్రవర్తనకు దారి తీసే విధానాన్ని కొనసాగించడం లేదా తీవ్రతరం చేయడం జరుగుతుంది.

ఉదాహరణకు చందు (Chandu) తన యొక్క స్నేహితులతో కలిసి పట్టణంలో శనివారం రాత్రంతా గడుపుచూ దుకాణం కిటికి తలుపును పగులగొట్టారు. బహుశ ఇట్టి చర్యపైన ఆధారపడునట్టి ప్రవర్తన హఠాత్సంభవపు ఫలితం (Accidental Result) అని పిలవబడుతుంది. అది యువకుల యెడల క్షమించదగిన లక్షణం కలది. చందు నిందించబడడం చేత మరియు చిన్న రుసుము చెల్లించడంతో శిక్ష నుండి తప్పించుకొనవచ్చు. అతడే కనుక 'గౌరవప్రదమైన' (Respectable) చరిత్రను కలిగి ఉన్నట్లైతే ఇది ఈ విధంగా సంభవించే ఫలితం. తలుపు పగుల గొట్టడం అనేది ప్రాథమిక విచలనంగాను, ఒకవేళ ఈ యువకులే కనుక మంచి శీలముగ వానిగా పరిగణించి, ఈ సందర్భములో అతడు ఆకతాయిగా మారడం జరిగింది. మరి ఈ సందర్భం మరో రకంగా పోలీసులు మరియు కోర్టులు శిక్షను కనుక నిలుపు చేస్తే చందుని సమాజ సేవకునికి అప్పగించిన ఈ సంఘటన గౌణ విచలనానికి మొదటి దశ అవుతుంది. 'అభ్యసనం ద్వారా విచలితుడు' (Learning to be deviant) గా అయ్యే ప్రక్రియ ద్వారా ఏ సంస్థలైతే విచలన ప్రవర్తను సరిచేయటానికి ఏర్పడినచో, ఆ సంస్థల వలననే, విచలన ప్రవర్తన అరికట్టటానికి అభ్యాసము జరుగుతుంది. కారాగారాలు మరియు సాంఘిక సంస్థలు ఈ కోవకు చెందుతాయి.

ల్యాబెలింగ్ సిద్ధాంతం ముఖ్యమైనది ఎందుకంటే ఏ చర్యలైనా అంతర్గతంగా నేరము కాదనె భావనతో ఈ సిద్ధాంతము చెప్తుంది. నేరతత్వం యొక్క నిర్వచనాలన్ని అధికారబద్దంగా స్థాపించబడినవి. అందువలన చట్టాల వలన రూపొందించబడినవి మరియు పోలీసుల చేత కోర్టుల చేత మరియు సరిదిద్దే సంస్థల చేత వాటిని వివరించడం జరిగింది. ల్యాబెలింగ్ సిద్ధాంతం యొక్క విమర్శకులు హత్యలు, మానభంగాలు, దొంగతనాలు లాంటి చర్యలన్నిటిని అన్ని సంస్కృతులతో నిషేదించటం జరిగినదని వాదిస్తారు.

ల్యాబెలింగ్ ప్రక్రియకు ఎక్కువ ప్రాధాన్యము ఇవ్వటం వలన, లేబెలింగ్ సిద్ధాంత కర్తలు విచలన చర్యలకు దారి తీసే ప్రక్రియను విస్మరించడం జరిగింది. కొన్ని చర్యలను విచలన ప్రవర్తనగా ముద్రించడం హేతుబద్ధం కాదు. సాంఘికీకరణలోని బేధాలు, వైఖరులు మరియు అవకాశాలలోని బేధాలు విచలన ప్రవర్తనను ప్రభావితం చేస్తాయి. పేదరిక కుటుంబాలలోని పిల్లలు సంపన్న కుటుంబాలలోని పిల్లల కంటె దుఃఖానాలలో దొంగతనాలు చేయటానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీనిని బట్టి లేబెలింగు వలన దొంగతనాలకు దారితీయకపోవచ్చు. వారి యొక్క పరిస్థితులు చరిత్ర నేరాలకు దారి తీయవచ్చు.

వాస్తవానికి పెరిగే విచలిత ప్రవర్తనపై ల్యాబెలింగ్ ప్రభావం కలిగి ఉన్నదనేది స్పష్టంగా లేదు. అపరాధ ప్రవర్తన శిక్ష పడినప్పుడు ఎక్కువ అవటానికి కారణమవుతుంది. కాని ఇది ల్యాబెలింగ్ వలన జరిగిందా ? ఇతర కారకాలు బాల నేరస్తులతో ఎక్కువ అంత్యక్రియలు లేదా కొత్త నేర అవకాశాలను అభ్యసము చేసుకొనుట వలన విచలన ప్రవర్తన అధికమవుతుంది.

## 2.4.7. సంఘర్షణ సిద్ధాంతాలు (Conflict Theories)

టేలర్ (Taylor) వాల్టన్ (Walton) మరియు యంగ్‌లు ముందున్న విచలన సిద్ధాంతాలలోను, విబేధించి ఒక ముఖ్యమైన ఘట్టంగా 1973లో నూతన నేరశాస్త్రం (The New Criminology) ను ముద్రించారు. వీరు మార్క్సిస్ట్ ఆలోచనా విధానాన్ని తీసుకొని, విచలనము అనేది ఉద్దేశ పూర్వకంగా ఎన్నుకోవడం జరుగుతుందని దాని స్వభావము రాజకీయ పరమైనదని వాదిస్తారు.

వారు జైవిక, మూర్తిమత్యం, అనియతి సామాజిక అవ్యవస్థాపన లేదా ల్యాబెల్స్‌లే విచలనాన్ని నిర్ణయిస్తాయి అనే వాదాన్ని వ్యతిరేకించారు. అంతే గాకుండా పెట్టుబడిదారి వ్యవస్థలో ఉండే అసమానతలే విచలిత ప్రవర్తనకు దారి తీస్తాయని వాదించారు. ఎదిరించే సంస్కృతి స్వభావం ఉండే సమూహాలు 'విచలిత'గా గుర్తించబడినది. నూతన నేరశాస్త్ర సిద్ధాంతులు సామాజిక నిర్మితి మరియు పాలక వర్గాలలో అధికారాన్ని నిలుపుకోవడం ద్వారా నేర విశ్లేషణని వివరించారు.

నూతన నేరశాస్త్రంలో విశాల అవగాహనలను ఇతర పరిశోధకులు తమ నిర్ణీత దిశలలో అభివృద్ధి చేశారు. స్టూవార్ట్‌హాల్ మరియు ఇతరులు (Stuart Hall & Others) సమకాలీన సాంస్కృతిక అధ్యయనాల బర్మింగ్ హామ్ కేంద్రం వద్ద దృగ్విషయంపై ఒక ముఖ్యమైన అధ్యయనాన్ని నిర్వహించారు. ఈ అధ్యయనం 1970 తొలి దశలో బ్రిటన్‌లో ఎంతో ఆకర్షింపబడినది. వీధి నేరం (Street Crime) పెరిగి పోవడంలో ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగింది. వలస వచ్చే వారు సమాజంలో సమస్యలు సృష్టించడంలో ప్రాధమిక బాధ్యత వహిస్తారు.

అదే కాలంలో సమాజంలోని చట్టాలను రూపొందించడం మరియు చట్టాల ఉపయోగాలను ఇతర నేరశాస్త్రవేత్తలు పరీక్షించారు. చట్టాలు అధికారంలో ఉన్న వ్యక్తులు తమ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ఉపయోగించే పరికరాలు అని వాదించారు. చట్టాలు తటస్థంగా ఉంటాయని ప్రజలపై వాటిని సమానంగా అన్వయిస్తారని అనే అభిప్రాయాన్ని వారు నిరాకరించారు. దానికి బదులుగా వారు పాలక వర్గానికి కార్మిక వర్గానికి మధ్య అసమానతలు పెంపొందినప్పుడు అధికారులకు శాంతి భద్రతలను కాపాడటంలో చట్టము ముఖ్య భూమికగా పని చేస్తుంది. నేర పూరిత న్యాయ వ్యవస్థ కార్మిక వర్గాలకు చెందిన నేరస్థులను అణచి వేయటానికి మరియు ధనికులకు పన్నుల విధించటంలో వారికి సహాయపడడానికి ఉపయోగపడుతుంది. ఇలాంటి అసమతుల్యం (The power of imbalance) చట్టాలు రూపకల్పనకే పరిమితం కాదు. అధికారంలో ఉన్నవారు చట్టాలను ఉల్లంఘిస్తారు. కాని వారు పట్టుబడరు అని శాస్త్రజ్ఞులు వాదించారు. మొత్తం మీద ఇలాంటి నేరాలన్ని ప్రతిరోజు మామూలుగా చేసే అపరాధాలు, నేరాల కంటే ఎక్కువగా ప్రాముఖ్యము వహిస్తాయి. వైట్ కాలర్ నేరస్థులను శిక్షించడానికి అధికారులు వెనుకాడతారు. అందుచేత వారు సమాజములో బలహీన వర్గాలకు చెందిన సభ్యులను శిక్షించడానికి శ్రద్ధ వహిస్తారు. పడుపు వృత్తి (Prostitution), మత్తు మందులను ఉపయోగించువారు (Drug Users) మరియు చిన్న చిన్న దొంగతనాలు చేసే వారు మొదలగు వారిని శిక్షించడానికి చర్యలు తీసుకుంటారు. (Pearce, 1976, Chambiss, 1978)

ఈ అధ్యయనాలు మరియు 'నూతన నేరశాస్త్రం'లో సంబంధాన్ని కలిగియున్న అధ్యయనాలు నేరం మరియు విచలనానికి సంబంధించిన విశాల చర్చలో ప్రధాన సామాజిక న్యాయానికి అధికారం, రాజకీయాలకు చెందిన ప్రశ్నలను చేర్చవచ్చు. సమాజం అన్ని స్థాయిలలో నేరం సంభవిస్తుంది మరియు అసమానతలు మరియు సామాజిక సమాజాల మధ్య గల పోటీ సందర్భంలో నేరాలు జరుగుతాయని వారు తెల్పారు.

**(New Left Realism)** : 1980 లో నేరశాస్త్రంలో ఎన్నో నూతన పద్ధతులు చోటు చేసుకున్నాయి. వాటినే New Left Realism అని వ్యవహరిస్తారు. నూతన నేరశాస్త్రజ్ఞులు కొంత మంది నూతన మార్క్సిస్ట్ ఆలోచనలు అభిప్రాయాలు ఆధారంగా చర్చించారు. వారు లెఫ్ట్ ఐడియలిస్టులకు విబేధించింది. లెఫ్ట్ ఐడియా లిస్టులు విచలనానికి ప్రాముఖ్యతనిచ్చి, నేరాల గురించి ప్రజలు భయపడటాన్ని విస్మరించారని కొత్త లెఫ్ట్ రియాలిజము యొక్క వాదం. చాలా కాలం వరకు ఎంతో మంది నేరశాస్త్రజ్ఞులు అధికార నేరాల రేటు (Offcial Crime Rates) పెరగటానికి ప్రాముఖ్యత ఇవ్వలేదు. అనవసరంగా మీడియా నేరాల గురించి ప్రజల అశాంతిని పరిగణించారు. లేదా అసమానత్వానికి వ్యతిరేకంగా నేరం అసమ్మతిని తెలియజేస్తుందని వారు వాదించారు. వాస్తవంగా నేరం పెరగడం సంభవించడాన్ని నొక్కి చెప్పారు మరియు ఆ సమయంలో ప్రజలంతా వారి నుండి భయపడతారు. New Left Realists వాదించిన దానిని బట్టి నేర నియంత్రణ నేర శాస్త్రజ్ఞులు మరియు సామాజిక విధానము గురించి వివరించవలెనని వాదించారు.

**New Left Realism :** నేరం యొక్క నిరపరాధుల పట్ల శ్రద్ధ వహిస్తుంది. అంతే గాకుండా నిరపరాధులను సర్వే చేయడం అనేది అధికార గణాంకాల కంటే నేరానికి ఎక్కువ అవగాహనను కలుగజేస్తుంది. (Evans, 1992) ఆ విధమైన సర్వేలు నేరం తీవ్రమైన సమస్య అని తెలుపుతాయి. అంతర్ నగరంలో ఉండే దారిద్ర్యముతో ఉన్న ప్రదేశాలలో ఇది తీవ్రమైన సమస్య. New Left Realists పేదరిక ప్రాంతాలలో పేద ప్రజలలో నేరాల రేటు మరియు వాటికి లోనయే వారు అధికంగా ఉంటారని ఈ సర్వేలు తెలియజేస్తాయి. మెర్టన్,

క్లోవార్డ్, ఓహ్లిన్ మరియు ఇతరులు సూచించిన సలహా దృక్పథం ప్రకారం నగరం లోపలి ప్రాంతాలలో నేర పూరిత ఉప సంస్కృతులు వృద్ధి చెందుతాయి. అలాంటి ఉప సంస్కృతులు పేదరికంలో ఉద్భవించవు. కాని విస్తృత సమాజమును వాటిని వైదొలగించటం వలన ఆ ఉప సంస్కృతులు వృద్ధి చెందుతాయి. ఉదా : 'గౌరవ సమాజం' చివరలో నేరస్తులైన యువకులు నేరాలు చేస్తారు. నల్లజాతివారు చేసిన నేరాల రేట్లు ఇటీవల పెరగటానికి గల కారణం జాతి సమైక్యత విధానాలు విఫలమవడం.

నేరంలో ఈ అంశాలు గూర్చి చర్చించినప్పుడు New Left Realism పోలిసింగ్ పద్దతులలో మార్పులను గురించి వాస్తవిక ప్రతిపాదనలు చేసింది. చట్టాన్ని అమలు చేయటానికి ప్రజల సహకారం తీసుకోవలసి యుంటుంది. మిలటరీ పోలిసింగ్ పద్దతుల వలన ప్రజల మద్దతు లభించదు. రాణువకు సంబంధించిన New Left Realists కనీస పోలిసింగ్ ప్రతిపాదన చేసారు. ఆ ప్రాంతంలో ఎన్నుకోబడిన పోలీస్ అధికారులను నియమించవలె. అక్కడ ఇంకా ఎక్కువ నేరాలను పరిశోధించటానికి మరియు నేరాల పరిశోధన పూర్తి చేయటానికి ఎక్కువ సమయము వినియోగించవలె. నిత్యము ఉన్న ఆ పరిపాలనా సంబంధమై పనికి తక్కువ సమయము కేటాయించవలె. ఆ విధంగా పోలీసులు తిరిగి ప్రాంతీయ ప్రజల మొత్తం మీద New Left Realism విశ్వాసాన్ని పొందగలరు. ఆ విధంగా New Left Realism వాస్తవికమైన విధాన సంబంధమైన సిద్ధాంతము మిగతా నేర సిద్ధాంతాల కంటే వాస్తవికమైనది.

New Left Realism విమర్శకులు నిరపరాధీకరణపైన గల ఒత్తిడి ప్రాధాన్యతను విమర్శకులు సమ్మతించారు. ఏ విధంగానైన నేరం గురించి ప్రజల అవగాహన తరచుగా కొన్ని నిర్ణీతమైన భావనలపై ఆధారపడి యుంటాయి. (Stereotypes) అనగా నేరస్తుడు అనే భావన ప్రజలలో ముద్రపడి ఉంటుంది. నేరాలకి లోనైన బాధితుల గురించి ఈ సిద్ధాంతము ప్రాధాన్యత ఇవ్వడం కూడా విమర్శకు గురైంది. నిరపరాధులు మరియు నేరస్థులు గురించి తెలుసుకోవడం అనవసరం. నిరపరాధులపై శ్రద్ధ వహించే New Left Realism ఏ మాత్రం నేర ప్రవర్తన వెనకున్న ఉద్దేశాల వైపు శ్రద్ధ చూపలేదు. (G. Hughes, 1991)

## 2.4.8. సారాంశము (Summary)

నేరము, విచలనము ఆధునిక సమాజాలలో మరియు సామాజిక వాస్తవాల దృష్ట్యా ఏ మాత్రం తప్పించ వీలుకాని మరియు తప్పనిసరిగ అవసరమయ్యే సామాజిక వాస్తవాలని దుర్క్‌హైమ్ విశ్వసించాడు. అనియతికి చెందిన అభిప్రాయాన్ని దుర్క్‌హైమ్ పరిచయం చేశాడు. మెర్టన్ అనియతి భావనలో సవరణ చేసి, వ్యక్తి ప్రవర్తన పై ఒత్తిడిని అనియతిగా వివరించాడు. ఆమోదించిన ప్రమాణాలు సామాజిక వాస్తవాల మధ్య సంఘర్షణ జరిగిన వ్యక్తి ప్రవర్తనపై ఒత్తిడి ఏర్పడుతుంది. అతడు పెరుగుతున్న ఆశయాలు, కొనసాగుతున్న అసమానతలు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెల్పాడు. పేదరికం విచలన ప్రవర్తనకు కారణమని చెప్తాడు.

ఉప సంస్కృతి వివరణలు ఉప సంస్కృతి సమూహాలు ఆచరించే ప్రమాణాలు నేర ప్రవర్తనను ప్రోత్సహిస్తాయని చెప్పాయి

ప్రకార్య సిద్ధాంతాలు అనువర్తన మరియు విచలన మధ్య ఉన్న సంబంధాన్ని తెలియజేస్తాయి. విజయాన్ని సాధించే అవకాశాలు విస్తృత సమాజంలో లేకపోవడం అనేది నేర ప్రవర్తనకు మిగతా వారికి మధ్య ఉన్న విభేదం.

పరస్పర చర్య వాద సాంప్రదాయం ప్రకారం విచలనం సామాజిక నిర్మాణాత్మక దృగ్విషయంగా పరిగణించారు. లేబెలింగ్ సిద్ధాంతాన్ని (Labelling Theory) హోవర్డ్ బెకర్ చే మరియు అభ్యసన విచలన బేధాత్మక సంఘం E.H. సదర్లాండ్ సిద్ధాంతము ప్రతిపాదించారు.

సంఘర్షణ వాద సిద్ధాంతులు నేరం నేరానికి గల కారణాల యొక్క పూర్వ వివరణలను వ్యతిరేకించారు. పెట్టుబడిదారి వ్యవస్థలోని అసమానతలు వ్యక్తులు విచలిత ప్రవర్తనలో పాల్గొనే చర్యలకు బాధ్యత వహిస్తాయి. సామాజిక నిర్మితిలో నేరము మరియు విచలనం విశ్లేషణ మరియు పాలక వర్గాలలో అధికారాన్ని కాపాడడం, వాటి మీద నూతన నేరశాస్త్ర సైద్ధాంతిక వేత్తలు విశ్లేషణ చేశారు. New Left Realism శాస్త్రవేత్తలు నేర నియంత్రణ మరియు సామాజిక విధానము వంటి వాస్తవిక అంశాలతో నేర శాస్త్రం శ్రద్ధ వహించడం ఎంతో అవసరమని వాదించారు. నేరం, నిరపరాధుల పట్ల మరియు అవసరమయ్యే నేరపరాధ సర్వేలు విలువైన సమాచారాన్ని అందించడానికి ఎంతో అవసరమౌతాయి.

నేరాల రేట్లు మరియు నేరాలకు లోనైన బాధితుల రేట్లు (Crime Rates) పేదరిక ప్రాంతాలలో ఎక్కువగా కేంద్రీకరించబడినవి.

## 2.4.9. కఠిన పదాలు (Key Words)

అనియత (Rationalism)

పేదరికం (Criminaloid)

లేబెలింగ్ (Endemic Criminals)

ఉప సంస్కృతి (Lascivious Criminds)

అభ్యసన విచలనం (Criminaloid)

బేదాత్మక సంఘం (Endemic Criminals)

గౌణ విచలనం (Lascivious Criminds)

## 2.4.10. నమూనా ప్రశ్నలు

1. నేరం మరియు విచలనాలపై వివిధ సామాజిక దృక్పథాలను సంక్షిప్తంగా చర్చింపుము
2. నేరం మరియు విచలనాల యొక్క ప్రకార్యవాద మరియు పరస్పర చర్యావాద సిద్ధాంతాలను వివరించుము
3. ఈ క్రింది వాటిపై లఘు సమాధానములు వ్రాయుము
   - ఎ) నేరం యొక్క ఉప సంస్కృతి వివరణ (Sub Cultural Explanation of Crime)
   - బి) న్యూలెఫ్ట్ రియాలింజ (New Left Realism)
   - సి) నూతన నేరశాస్త్ర సంఘర్షణ సిద్ధాంతాలు (Conflict theories of New Criminology)

## 2.4.11. చదువదగిన గ్రంథాలు


| | | | |
|---|---|---|---|
| 1. | Tappon, Paul. W | : | Crime,Justice and Correction |
| 2. | Reekless, W.G. | : | Hand Book of Practical Suggestions for the Treatment of Adult and Juvenile Offenders. |
| 3. | Reig, Sue Tifus | : | Crime and Criminology |
| 4. | Ahuja, Ram | : | Social Problems in India |
| 5. | Ahuja, Ram | : | The Prison System |
| 6. | Mohanty, S | : | Crimes and Criminals |
| 7. | బ్రిజ్ మోహన్ | : | India's Social Problems |
| 8. | జోషి N.C | : | Readings in Social Defence |
| 9. | మూర్తి, (M.V) | : | Beggar Problemin Greater Bombay |
| 10. | మదన్, G.R. | : | Indian Social Problems Vol. I |
| 11. | కుమరప్ప, (J.M) | : | Our Beggar Problem : How to tackle it? |

## విభాగము-3

## మానవ సమాజము - నేరము

## పాఠము-1- నేరముల అంశములు మరియు నేరస్థుల పద్ధతులు

**ఉద్దేశ్యములు:-**

ఈ పాఠ్యాంశము యొక్క ఉద్ధేశ్యము పలు విధములైన నేరములు మరియు నేరస్తుల గురించి వివరించు చున్నది.

**పరిచయము:-**

నేరమనునది మానవ సమాజములో తప్పని సరిగా ఒక భాగమైపోయినది. నాగరికత పుట్టినప్పటి నుండి మానవుడు నేర భావన కలిగి యున్నాడు. అప్పుడప్పుడు మానవుని స్వార్థము సమాజము యొక్క క్షేమమును ధిక్కరించునో, అందులో కొన్నింటిని నేరములుగా ఆపాదించబడుచున్నది.

నేరము దిగువ శ్రేణి సమాజమునకు మాత్రమే పరిమితము కాలేదు. సమాజ సంపదలను దోచుట, శరీర కష్టము లేకుండా తెలివితో చేయు నేరములు నేడు పై తరగతి, మరియు మధ్య తరగతి ప్రజలు చేయుచున్నారు. పలు పరిస్థితులలో పలు విధములైన నేరములు చేయుట, అప్పుడప్పుడు ఆధునిక పద్ధతులలో చేయుట ఇవన్నియు నేరములు చేయుట మూల కారణములై వున్నవి.

**నేరముల మూల కారకములు:-**

పూర్వ కాలములో ప్రభుత్వములకు ప్రజలలో శాంతి భద్రతలు నెలకొల్పుట బయటి దాడి నుంఇ దేశమును కాపాడుట విధిగా వుండెను. పరాయివాడిని కీడు చేయుట, అంతని ఆస్తికి నష్టము చేయుట, నేరముగా పరిగణింపబడు చుండెను. అప్పుడు ప్రభుత్వము వాటిని నేరస్థులుగా పరిగణించి, శిక్షించు చుండెను.

వివిధ ప్రజా సంక్షేమ కార్యములు తీసుకున్న ప్రభుత్వ బాధ్యతలు పెరిగాయి. అత్యవసర వస్తువుల సరఫరా, ఆరోగ్యము, విద్య సమాచారము, రవాణా, మొదలగునవి ప్రభుత్వ సేవలలో విస్తరించాయి. ప్రభుత్వము వాటిని సమాజమునకు అవసరముగా గుర్తించి, అవి పొందుటలో గల కష్ట నష్టాలను గుర్తించి, వాటిని కలుగజేయుటకు ప్రభుత్వము బాధ్యతలను తీసుకొన్నాడు. వాటిని నెరవేర్చుటలో కలుగు అడ్డంకులను, నష్టములను నేరములుగా భావించినది.

సాధారణముగా సమాజములో అప్పటి పరిస్థితులను బట్టి కొన్ని నీతి నియమములను చేయబడును. వాటిని ఉల్లంఘించినచో అవి సమాజమునకు నష్టము చేసినట్లు భావించబడును. ఒక్కొక్కప్పుడు చిన్న చిన్న ఉల్లంఘనలు, నేరాలుగా పరిగణించబడవు. మనుష్యుల యొక్క ఆలోచనలు, న్యాయాన్యాయ నిర్ణయింపులో మార్పుల వలన అటువంటి పరిస్థితి సంభవించును.

నేరములు ఒకడు కాని, కొందరు కాని పలు రకాలుగా నేరములు చేయుదురు. వాటిలో ఎన్నో తారతమ్యములు మోతాదులుండును. సాధారణముగా క్రమ పద్ధతిలో చేయు నేరములు, శారీరకంగా కష్టపడకుండా తెలివితేటలతో చేయు నేరములు మానభంగములు, అలవాటుగా పెట్టుకున్న నేరగాళ్ళ నేరములను తీక్షణమైన నేరములు, అవి చేయువాడిని నేరస్తులుగా పరిగణించబడును. వాటిని ఈ క్రింది కనబరచిన విధముగా చర్చించబడినది.

***నిర్వచనము:-***

**క్రమ పద్ధతిలో చేయు నేరము:-**

సాధారణముగా ఇద్దరుగాని, మరెక్కువ మందిగాని నేరస్తులు కలిసి ఒక పద్ధతి ప్రకారము నేరములు చేయుదురు. ఇవి చట్టబద్ధముకాని సంస్థల చట్ట సమ్మతము కాని పనులు ధైర్యముగా చేయుదురు.

సెలిన్ మహాశయుని చెప్పినట్లు క్రమ పద్ధతిలో చేయు నేరములు ఆర్థిక సంస్థలు చట్ట విరుద్ధమైన పనులకు (క్రమ పద్ధతిలో చేయు నేరములు, ఆర్థిక సంస్థలు చట్ట విరుద్ధమైన పనులకు) పోలియుండును.

వారి కార్యక్రమములు లక్ష్యము చట్ట విరుద్ధముగా అంతులేని లాభములు సంపాదించుట. ఆ లాభాములలోని చాలా భాగము సంస్థాధిపతి పతి మరియు వారిలో ముఖ్యులైనవారికి పోవుచున్నవి. మిగతా సంస్థల వలె కొందరు నేరమే వృత్తిగా చేసుకొని ముఠాలుగా ఏర్పడి సమాజ ధిక్కారముల పనులు చేయుచు తమ నేర్పరితనము, సమర్థతను ఉపయోగించుకొని

లాభములు సంపాదించుకొనుచున్నారు.

ఈ విషయములో వ్యాఖ్యానిస్తూ **డోనాల్డ్ టాఫ్ట్** మహాశయుడు ఇలా చెప్పెను. నేరస్థుల సంస్థలు తమ సంస్థలలో నాయకత్వము, తరగతుల వారిగా క్రమ శిక్షణ, విధేయత, ఆజ్ఞ పాలన, సఖ్యత, త్యాగము, సహకారము, వ్యూహ రచనలు మొదలగునవి ఆచరించి, ఆర్థిక సామాజిక, రాజకీయ రంగములలో తమదైన ముద్రలు వేయుచున్నవి.

చాలా మంది నేరస్తులు తమలో సమూహముగా ఏర్పడి ఒక్కొక్క విద్యలో ప్రావీణ్యమును సంపాదించి వాటిని తను వృత్తిగా చేసికొనిరి, ఒక వృత్తిగా స్వీకరించిన ఒక ముఠా, మిగతా ముఠాల జోలికి పోదు. కాని ఒక్కొక్క సర్యాయము, వారిలో వున్న అనుబంధము వలన ఒక పనిని వారి కలిసి పనిచయవలసి వలస్తున్నది.

అప్పుడప్పుడు నేరస్థులు తమ సంస్థలను ఏర్పాటు చేసి ఒకరి ప్రయోజనాలను మరొకరు కాపాడుతూ తమకు కావలసిన న్యాయమైన ప్రయోజనములకు నేరములను చేస్తూ నేర సంస్థలుగా వ్యవహరిస్తూ తమకు న్యాయముగా రావసిన ప్రయోజనముల కొరకు ప్రయత్నిస్తూ వుంటారు.

ఎడ్విన్ సదర్ల్యాండ్ మహాశయుడు, వ్యాఖ్యానిస్తూ ఈ నేర సంస్థలలో ఒక సాధారణ విషయము కనబడుచున్నది. వారందరు ఒకటిగా కూడి చట్టములను వ్యతిరేకించములోను, వాటిని ఎదుర్కొనుటకు ఒకొరికొకరు సహకరించుకొందురు.

కొన్ని నేరస్తుల లక్షణములు ఇచ్చట చెప్ప వలసి వున్నది. వారిలోని ఐక్యత, కలుపుతనము వారియొక్క సాహస కార్యములు విజయవంతమగుటకు మూలమగుచున్నది. అందువలన వారి నేరములు పోలీసులు కాని, మరితర చట్టములు అమలు పరచు సంస్థలు కనుగొనలేక పోవుచున్నవి. ఈ నేరస్తుల సంస్థలకు నాయకులందరు వారు ఒకరికొకరు. సమన్వయముతో పని చేయుదురు. వారికి కూడా కొన్ని నీతి నియమములు కలవు. కొన్ని సందర్భములలో తమ ప్రాణములు సైతము త్యాగము చేయుదురు కాని, తమ సంస్థల రహస్యములను బయలుపరచరు. అదికాక వారిలో ఎవరెవరు ఏ విధులను నిర్వహించవలయునో బాగుగా ఎరిగి వారు నిర్వహించెదరు. వారికి వచ్చు లాభములు వారి సంస్థల నాయకుల అజమాయిషీని పంచబడును.

వారిలోని ఐక్యత, చేయవలసిన విధాలు ఇతరులతో కలసి నిర్వహించ వలసి యున్నది. వారిలో ఒకరితో ఒకరు శతృత్వము మహించరు. ఒక్కొక్కప్పుడు రెండు లేక మూడు ముఠాలు ఒకటిగా చేరి వారి వారి నేరాలు ఒకరికొకరు ఆటంకము కలుగకుండా, స్పర్థలు రాకుండా నిర్వహించెదరు. ఎందుకంటే వారిలో కొద్దిపాటి మనస్పర్థలతో అవి పోలీసుల దాకా వెళ్ళి, వారి నాశనమనకు కారణమగును.

ఆర్థిక, పారిశ్రామిక, ఆధునీకరణలో నేరస్తుల నేరములు అభివృద్ధి చెందుచున్నవి. ప్రస్తుతము నేరములు జాతీయ మరియు అంతర్జాతీయముగా ఎదుగుచున్నది.

నేరముల సంస్థలు ఈ విధముగా వర్గీకరించవచ్చును.

1. ప్రిడేటరీ నేరము(**Organised Predator Crime**)
2. నేరములు చేయుటకు ఏకమైన వ్యక్తులు(**Crime Syndicate**)
3. నేరస్తుల కుంభకోణములు(**Criminal Rocket**)
4. రాజకీయ లంచములు(**Political Graft**)

నష్టపడిన మనిషికి గాని, మనుష్యులకు గాని సేవలు అందించకుండా చేయు నేరములను **ప్రిడేటరీ నేరము** లంటారు. ఇచ్చట అపరాధము చేయువాడు నష్టము పడినవానికి ఎటువంటి సేవలందించకుండా లాభమంతయు తానే స్వంతము చేసికొనును. నదర్లాండ్ మహాశయుని ప్రకారము నేరమే వృత్తిగా చేసికొన్న వారికి సరియైన ఏర్పాట్లు చేయు తెలివి, నేర్పరి తనము కావలసియుండును. కులవృత్తి నేరగాళ్ళకు నేరములు చేయు శక్తియే కాక, ఎచ్చట ఎచ్చట నేరములు చేయవలయును, తరువాత ఎలా తప్పించుకొనవలయును, ఆ తరువాత నేర పరిశోధనకు వస్తే ఎలా తప్పించుకొనవలయును మొదలగునవి తెలిసియుండ వలయును.

ప్రిడేటరి నేరములలో దొంగతనము దోపిడి బలవంతపు వసూళ్ళు, మనుష్యులను తస్కరించుట, జేబు దొంగతనాలు సాధారణములుగానున్నవి. దీని వలన బాధితుడు పూర్తిగా కోలిపోయి నష్ట పెట్టిన వాని నుండి ఎటువంటి సహాయము, లాభము అందురు. అటువంటప్పుడు సమాజము అతని పట్ల స్పందించ వలయును. కొందరు నేరస్తులు ముఠాగా ఏర్పడి

కలిసి నేరములు చేయుదురు. ప్రతి చోట వీరు కనిపిస్తుంటారు.

ఇప్పుడు తీవ్రవాదమును కొత్త ఉద్యమము ఊపు అందుకొను చున్నవి. దీనిలో సమాజములో శాంతి భద్రతలకు విఘాతము కలుగుచున్నది. కొత్త కొత్త సాంకేతిక విజ్ఞానము ఆయుధాలు వచ్చే అవి మరి మిర వృద్ధి పొందుచున్నవి. వీటి మూలములు జాతులు లేక మతముల ప్రాతిపదికపై ఏర్పడినవి. వీరిని అవకాశముగా తీసకొని వృత్తి నేరస్తులు తమకు నేరని లక్ష్యములను సాధించుటకు పథకములను పన్నుచున్నారు.

క్రైం సిండికేట్ అంటే కొన్ని ముఠాలు నిషేదిత, చట్ట సమ్మతము కాని సౌకర్యముల వినియోగదారులకు కల్పించి వారి వద్ద నుండి తగిన మూల్యమును పొందుచున్నారు. కొన్ని నిషేదిత వస్తువులు, సౌకర్యములు బజారులో వున్నందు వలన వాటిని వారు వినియోగదారులకు అందించు చున్నవి. ఆ విధముగా జూదము, అక్రమ రవాణా, వేశ్యా వ్యాపారము, మత్తు పదార్థములు మొదలగునవి ఇటువంటి నేరగాళ్ళ నిర్వహించు చున్నారు. ప్రజలలో అటువంటి వినియోగదారులు వుండబట్టి, ఈ నేరగాళ్ళు సమాజములో తిరుగుచున్నారు. దీని వలన వారికి మంచి ప్రతిఫలాలు ముట్టడము వలనే ఇటువంటి సంస్థలు వృద్ధిలో వచ్చు చున్నవి.

ఈ క్రిమినల్ సిండికేట్లు అపారమైన ధనమును ఆర్జించి, వారి వారి శాఖలలో గుత్తాధిపత్యమును సంపాదించు కున్నారు. వీరిని అడ్డగించిన వారిని నొప్పించో, బెదిరించో, దౌర్జన్యమును చేసో, లేక చంపో వారిని తొలగించు చున్నారు. అదియును కాకుండా వారికి మంచి పలుకుబడి, అధికారము గల పెద్ద మనుష్యుల అండదండలున్నవి.

ఈ క్రైం సిండికేటులు ఎంతటి వారయ్యారంటే వారిని బంధించి జైళ్ళలో పెట్టి, కోర్టు చుట్టూ తిప్పించినను, వారికి వ్యతిరేకము ఎన్ని కేసలున్నను, తుదకు వారి నాయకులను నిర్భంధించలేని పరిస్థితులు ఉత్పన్నమవుతున్నవి. వారిలో క్రింది తరగతి వారు మాత్రమే విచారణకు గురియై విడుదలగుచున్నారు.

రాకెటింగ్ క్రిమినల్ వరల్డ్ అంటే పద్ధతి ప్రకారము కొందరి ప్రాణములకు, ఆస్తులకు హాని చేస్తామని, దానికి బదులు డబ్బులు వసూలు చేయు ముఠాలు. టాఫ్ట్ మహాశయుడు చెప్పినట్లుగా కొందరు నేరస్తులు చట్ట ప్రకారముగా వ్యాపారము చేయు సంస్థలు వారు సహాయమును అందించెదరు. కాబట్టి ప్రిడేటరి క్రైం కంటే విరుద్ధమైనది, ఇది దోపిడితనము కాదు. ఇది క్రిమినల్ సిండికేటుకు కూడ విరుద్ధము, ఏమంటే వారు చట్ట ప్రకారము వ్యాపారము, వ్యవహారము చేసికొన్న వారికే సహాయ పడుదురు. వ్యాపార సంస్థలు చట్ట పరిధిలో పనిచేయనప్పుడు, లేక వాటిని దాటు సమయము వచ్చినప్పుడు వారికి కలుగు దుష్ఫలితాలను తప్పించుకొనుటకు పోలీసు సహాయముకూడ పొందజాలనప్పుడు ఈ రాకెటింగ్ ముఠాల సహకారాన్నందిస్తాయి. కాబట్టి రాకెటింగ్ అనునది చట్టపరమైన లేక విరుద్ధమైన పనులకు సహాయము చేయుటకు దోపిడి చేయుట.

ఇప్పటి ఆర్థిక పోటీ ప్రపంచములో వ్యాపారస్తులు మరియు కార్మిక సంఘాలు ఈ రాకెటింగ్ ముఠాలపై ఆధారపడి బేరాలుసారాలు సాగించెదరు. అటువంటప్పుడు ఒక్కొక్కసారి బలాత్కారములు చేయవలసి వచ్చును. ఈ విధముగా వ్యవహారము చేయువారిని కొందరిని క్రింద వివరించబడినది.

యజమానులు చట్ట విరుద్ధమైన పనులు ద్వారా పని మనుష్యులను నియమించి ఈ రాకెటీర్ల ద్వారా వారి కూలీలను తగ్గించి అధిక లాభములను పొందుచున్నారు.

ఇంకొక విధముగా లేని కూలీల పేర్లతో కూలి సొమ్ములను వసూలు చేసి, అసలు కూలీల ఆగ్రహమునకు యజమానులకు ఈ రాకటీర్స్ రక్షణ కల్పించెదరు.

సముద్రపు రేవులలో వీరు కనిపిస్తూ వుంటారు. అచ్చట దిగుమతి ఎగుమతి దారులకు వారి అవసరమును బట్టి శ్రామికులను సరఫరా చేస్తూ వారు పెట్టిన సమయములలో వారి పనిని నెరవేర్చుచుందురు. ఈ విధముగా వారు అమితమైన లాభములను సంపాదించుచుందురు.

**జూదపు కలాటాలు: –**

తక్కువ పెట్టుబడితో తక్కువ సమయములో ఎక్కువ డబ్బు సంపాదించవలెనన్న కొందరు మానవుల కోరికపై జూదాలు, గుర్రపు పందెములు, మొదలగునవి వచ్చినవి, అవి నడుపు ముఠాలు విపరీతమైన లాభాలను సంపాదించు చున్నవి.

**(Political Graft)**

***రాజకీయ అక్రమ ధనార్జన:-***

సమాజంలో పెద్ద పెద&ద వ్యాపారస్తులు చేయు పెద్ద మనుష్యులు మరియు కొందరు నేరస్తుల ముఠాలు వీరిద్దరి సంబంధాలు కలవని భావిస్తారు. ఎన్నికల సమయంలో అటువంటి వారిని చేరదీసి, తాము గెలుచుటకు వారి సహాయమును కోరి, వారికి పారితోషికములు యిస్తుంటారు. దీనినే పొలిటికల్ గ్రాఫ్ట్(**Political Graft**) అంటారు. అటువంటి వారు చట్టవిరుద్ధమైన పనులు చేస్తూ తమ యజమానులను గెలిపిస్తూ ఉంటారు.

***గౌరవ వ్యక్తుల ముసుగులో చేయు నేరాలు(White collar crime):-*** ఇ.హెచ్, నదర్‌లాండ్ మహాశయుడు దీనిపై చాలా పరిశోధనలు చేసెను. ఆయన ప్రకారము సాంప్రదాయ నేరాలు కాక దౌర్జన్యము, దోపిడి, బందిపోటు, హత్య, మానభంగము, మానవ తస్కారము మరియు ఇతర హింసాత్మక, కాక మరి కొన్ని సమాజాన్ని చెడుపు చేసే పనులు ఉన్నత తరగతి ప్రజలు వారి ఉద్యోగము, వ్యాపార వ్యవహారములలో చేస్తూంటారు. దీనిని వారి యొక్క వ్యవహార నైపుణ్యముగా పరిగణిస్తుంటారు.. అటువంటి వారిపై ఆరోపణలు చేసిననూ అంతగా పట్టించుకోరు.

అటువంటి నేరాలు చేయు పై తరగతి మనుష్యులు నేరాలను "***White collar crime***" అని అంటారు. ఇది సాంప్రదాయ నేరాలకు "***Black collar crime*** " భిన్నము. ఆ విధముగా ఒక దళారి ఒక మనిషి యొక్క భార్య యొక్క ప్రిమునిని తుపాకీతో కాల్చినచో, అది చట్టోలంఘన అగును. కాని అతనిని తన వ్యాపార వ్యవహారలలో జరిగిన విషయముగా పరిగణించబడును. ఇతడు "***White collar*** " నేరస్తుడు.

నదర్ లాండ్ మహాశయుడు చెప్పుచున్నారడు ఈ ***White collar*** నేరములు కొన్ని నేరస్తుల నిర్వహించు విధానము వేరుగానుండును. ఈ తేడా వారి యొక్క హోదా బట్టియుండును. సమాజములో గౌరవము గల ఒక వ్యక్తి నాణ్యత లేని వస్తువులు విక్రయించు చున్నచో అతడు ***White collar*** నేరమును చేయుచున్నాడు. కాని అదే వస్తువులను గుర్తింపు లేని వ్యక్తులు అమ్మితే "గౌరవ ప్రదమైన" నేరము కాదు.

సూదర్ లాండ్ విశదముగా పరిశీలించి సుమారు 70 పెద్ద వ్యాపార సంస్థలు " గౌరవ ప్రద" ముసుగు నేరములు చేసినట్లు కనుగొనెను మరియు సదరు నేరములలో వ్యాపార ఒడంబడికలు, వ్యాపార కార్యక్రమములను అడ్డుకొను ముఠాలు గాను, మోసపూరిత ప్రకటనలు, రచనలు హక్కులకు భంగము, ఆర్థిక పరమైన మోసములు మరియు నమ్మకద్రోహం, యుద్ధ ఒడంబడికల ఉల్లంఘన మరియు ఇతర నేరములు కలవు. కాని ప్రజలకు పెద్ద వ్యాపారస్తుల నేరములు ఎక్కువగా తెలియదు, ఒక వేళ తెలిసినను న్యాయస్థానములలో ఇటువంటి నేరములను, నేరస్థులను మరచిపోవడం జరుగుతుంది అను ఉదాసీనతా భావమును కలిగి ఉందురు.

సూదర్‌లాండ్ మహాశయుడు 1941వ సంవత్సరమున మొట్టమొదటి సారిగా "గౌరవ ప్రద ముసుగు"(***White collar crime***)లో నేరమును గురించి నేర విజ్ఞాన శాస్త్రము (***criminology***)లో ప్రస్తావించెను. అతడు "సమాజములో ఉన్నత స్థానమును పొందిన వ్యక్తుల తమ వృత్తి పరముగా చేయు నేరములే ఈ గౌరవప్రద ముసుగులోని నేరములు(***White collar crime***)" అని నిర్వచించెను. పెద్ద ఉత్పత్తిదారులు, పారిశ్రామిక వేత్తలు మరియు ఇతర ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు అధిక లాభార్జన ధ్యేయముతో చేయు మోసపూరిత ప్రకటనలు, వ్యాపార ముద్రలు, ప్రచురణ హక్కులు ఇతర గుత్తాధికారముల ఉల్లంఘన మొదలగునవి ఈ కోవకు చేరుతాయి. ఇదే కాక తప్పుడు ఆర్థిక గణాంకాలు (***Balance Sheets***), లాభనష్టముల పట్టికల విక్రయ నిమిత్త వస్తువులలోని లోటుపాట్లను దాచి పెట్టుట, మొదలగునవి కూడా ఈ నేరములో చేర్చవచ్చు.

సదరు నేరముల స్వభావము సంఘములో పలుచగా విస్తరించుట వలన ఒక వ్యక్తికి ఏర్పడు వ్యక్తి గత నష్టము నిర్లక్ష్యమై పోవుచున్నది. బహుశా ఈ విధమైన నేరములు చేయు వ్యక్తులు దొరికినను, కనుగొన్నను ఇటువంటి నేరములు సదరు నేరస్తుని యొక్క అంతస్తు సంఘములో తగ్గదు కావున ఇటువంటి గౌరవప్రద ముసుగులో నేరములు ఎక్కువగా వెలుగులోకి రాదు.

సర్ వాల్టర్ రెక్లెస్ అను గొప్ప అమెరికా నేరవిజ్ఞాన శాస్త్ర వేత్త వ్యాపార లావాదేవీలను నియంత్రించు స్థానములో ఉన్న వ్యాపారస్తులచే చేయు నేరములే గౌరవప్రద ముసుగులోని నేరములు అని వక్కాణించెను. ఈ విధమైన నేరములను సదరు గొప్ప వ్యక్తులు అవసర నిమిత్తం కాక అత్యాశతో చేయుదురు.

గౌరవప్రద నేరములు ప్రజల యొక్క సానుభూతి లేకపోవడం వలనే వర్ధిల్లుచున్నది. సదరు నేరస్థులు చట్ట పరిధిలోనే ప్రజల నమ్మకాన్ని కొల్లగొట్టుట మొదటి కారణం కాగా, న్యాయ స్థానాలలో న్యాయవిచారణలు సంవత్సరముల తరబడి జరుగుట వలన నేర తీవ్రత మరుగున పడిపోవుట రెండవ కారణం. ఇంతే కాక సదరు నేరము యొక్క ప్రభావము సంఘముపై ఎక్కువ తీవ్రత చూపక ఏ కొద్ది మందికో భాధ కలిగించడం వలన ప్రజలు ఈ నేరముల గురించి సులభంగా మర్చిపోతారు.

ఈ మధ్యకాలమున ప్రపంచవ్యాప్త ఆర్థిక మరియు పారిశ్రామిక అభివృద్ధి ఇటువంటి నేరములు పెరుగుటకు ఒక ముఖ్య కారణముగా చెప్పవచ్చును. సంఘములో సాంఘిక, ఆర్థిక అభివృద్ధి ఇటు వంటి నేరములు చేయుటకు అవకాశం కల్పించు చున్నవి. మన దేశంలో గౌరవప్రద ముసుగులోని నేరముల పెరుగుదల గురించి లా కమీషన్ తన 21 వ నివేదికలో ఆధునిక విజ్ఞాన మరియు సాంకేతిక పరిజ్ఞానము అభివృద్ధి చెందుట వలన మరియు వ్యాపార రంగముల గుత్తాధిపత్య పోరాటం వలన ఇటువంటి నేరములు విపరీతముగా పెరుగుచున్నవి అని తెలియజెప్పింది.

ఇటువంటి నేరములు పెరుగుటకు గౌరవప్రద ముసుగులో నేరములు చేయు నేరస్థుల యొక్క ఉన్నత, సాంఘీక, ఆర్థిక అంతస్తు కూడా మరొక ముఖ్య కారణం. వీళ్ళు గొప్ప పలుకుబడి కలిగినవారై వారి యొక్క వ్యాపార వృత్తులను తెలివిగా నిర్వహించగల సామర్థ్యమును కలిగి ఉందురు మరియు వారిచే బాధింపబడిన వ్యక్తులు సదరు భాదింపును గుర్తింపలేరు మరియు ప్రజల యొక్క నిరాశక్తత, సదరు నేరస్తులను విచారించి శిక్షించుటకు వీలుకాక పోవుచున్నది.

గౌరవప్రద ముసుగులోని నేరములు ప్రపంచమంతట ఉన్నది. ఇతర దేశముల వలె భారత దేశం కూడా సదరు నేరస్థుల పిడికిలో చిక్కుకున్నది. సంతానము కమిటి కూడా తన రిపోర్టులో గౌరవ ప్రదమైన వ్యాపారస్తుల, పారిశ్రామిక వేత్తలు, కాంట్రాక్టర్లు మరియు అవినీతిపరులైన ప్రజాధికారులు చేయు నేరములు గురించి విశదముగా తెలియజెప్పినది. గౌరవప్రద ముసుగులో తప్పుడు మరియు మోసపూరితమైన లెక్కను స్వలాభంనకై రికార్డులను తారుమారు చేయడం మరియు పన్ను ఎగవేత మొదలైన విషయములపై 1963వ సం॥లో దాల్మియా–జైన్ గ్రూపు కంపెనీ పై నియమించిన వివింటోస్ విచారణ కమీషన్ రిపోర్టు ఎత్తి చూపినది. ఇదే విధముగా అనిశ్చిత వనరులపై పారిశ్రామిక రాజ్యమును స్థాపించుటకు ప్రయత్నము చేసిన గొప్ప వ్యాపారవేత్త ముంద్ర విషయములో కూడా జస్టిస్ ఎం.సి.ఛాగ్లా ఇదే విధముగా వ్యాఖ్యానించారు.

భారత వాణిజ్య విపణి వీధిలో నల్ల బజారు అధిక లాభాపేక్ష అక్రమ వస్తు నిల్వలు మొదలగునవి సర్వసాధారణము. విదేశీమారక చట్ట ఉల్లంఘన ఎగుమతి, దిగుమతి చట్టాల్లోంఘన, అత్యధిక లాభం నిమిత్తమై ఎక్కువగా చేయు నేరములు, ఇవి కాక ప్రజారోగ్య హానికరమైన ఆహార వనస్పతి మరియు మందుల కల్తీ కూడ మన దేశంలో సర్వ సాధారణముగా జరుగు నేరము.

***లైంగిక నేరస్థులు:–***

లైంగికపర నేరములు పురాతన కాలమునుండి నెలకొని ఉన్నవి. ఏ సంఘము కూడా భార్యాభర్తల మధ్య తప్ప ఇతరుల మధ్య లైంగికపర సంబంధమును ఒప్పుకోదు. అయినప్పటికి కొన్ని (సంఘములలో) చోట్లలో లైంగికపర చర్య సర్వసాధారణమైనది. విద్యార్థులు లైంగిక అనుభవమును పొంది ఉండుట చూడవచ్చును. భారతదేశంలో భార్యాభర్తల మధ్య తప్ప ఇతరుల మధ్య గల అక్రమ లైంగిక సంబంధము చట్ట విరుద్ధం మరియు అన్ని వర్గాలలో అనైతికముగా భావించబడును. తఫ్ట్ మరియు ఇంగ్లాడు కొన్ని అసంపూర్తి లైంగిక నేరాలను ఉదహరించబడెను. అవి ఏమనగా:–

వ్యభిచారము, జంతువులతో సంపర్కం, అవివాహితుల మధ్య అక్రమ సంబంధం, అంగ ప్రదర్శనము, తోబుట్టువులతో లైంగిక సంబంధం, అసభ్యకర దౌర్జన్యం, అసభ్యకర మాటలు, హస్త ప్రయోగం, బలవంతముచే మౌఖిక సంభోగం, నీలిచిత్రములను చూచుట, వివాహ ప్రమాణం చేసి తప్పుడు పనులకు బలవంతముగా, చట్టబద్దముగా ప్రోత్సమించుట, సమసంభోగం, చిన్న పిల్లలపై లైంగిక వేదింపులు, మలద్వార సంభోగం, బూతు మాటలాడుట మొదలగునవి.

లైంగిక పరిణతి సంపూర్ణముగా లేక తమ లైంగిక సామర్థ్యమును స్వాభావిక పద్ధతిలో సాధించలేక పిన్న వయస్సులోనే లైంగిక సంబంధములతో తృప్తి చెందు వ్యక్తులను లైంగికపర నేరస్థులు అని డాక్టర్ ప్రెస్కాట్ డబ్ల్యు తాంప్సన్ అభిప్రాయడ్డారు. లైంగిక నేరములలో మన దృష్టినాకర్షించునవి:–

1. మానభంగం(రేప్)
2. ఏకలింగ వ్యక్తుల మధ్య లైంగిక చర్య
3. వ్యభిచారము
4. పడుపు వృత్తి
5. నీలి చిత్రాలు మరియు అసభ్యకరమైనవి.

లైంగిక ఉన్మాదులచే జరుపు అతిహేయమైన నేరములలో మానభంగం ఒకటి. ఇది స్త్రీ యొక్క వ్యక్తిగత గౌరవమునకు మరియు స్త్రీత్వమునకు పెద&ద అవమానకరం. సంఘములో ఈ నేరము ప్రతికాలములోను జరుగుచున్నది. రాచకిక కాలంలో నిరక్షరాస్యత, పేదరికం పేదలపాలిట శాపమై ఉండి యజమానులు దీనిని అవకాశముగా తీసుకొని తమ శారీరక అవసరమై స్త్రీలను తమ వద్దకు పంపమని బలవంతం చేసెడివారు. కానీ ప్రస్తుతం ప్రజలలో అక్షరాస్యత పెరుగుట చేతను, ప్రజాస్వామ్య, పరిస్థితులు ఏర్పడుట వలన ఇటువంటి పద్ధతులు తగ్గుచున్నవి. కొంతమంది నేరస్థుల మానభంగం చేసి తరువాత బాధితులను చంపివేస్తారు. మరి కొంతమంది పసిపిల్లలతో స్నేహం పెంచుకొని తర్వాత వారిని లైంగికముగా వేధిస్తారు.

ఇద్దరు మగవాళ్ళ మధ్యకానీ, ఇద్దరు స్త్రీల మధ్య కానీ ఏర్పడు అసహజ లైంగిక సంబంధమే ఏకలింగ వ్యక్తుల మధ్య సంభోగత్వము. సర్వసాధారణముగా ఇద్దరు వ్యక్తుల ఒప్పుదల మేరకు జరుగును. పాశ్చాత్యదేశాలలో ఇది ఎక్కువగా ప్రాచుర్యం ఉంది మరియు కొన్ని దేశాలు ఏ లింగస్థుల మధ్య ఏర్పడు లైంగిక సంబంధం వివాహములను చట్టబద్ధము చేసినవి. ఇట్టి నేరములు చేయువారు సంకుచిత మనస్తత్వం కలవారు గా ఉందురు, కాని వారు పుట్టుకతోనే ఏకలింగ లైంగికిలు అను మాట నిజము కాదు.

అల్లెన్ ఉద్ధేశ్యం ప్రకారం ఏకలింగ సంభోగత్వమునకు ఈ క్రిందివి కారణములుగా చెప్పవచ్చును.

1) తల్లి పై అసహ్యత
2) తల్లి పై అమిత ప్రేమ
3) తండ్రి పై ఏహ్యత
4) ద్విలింగస్వభావతను చూపలేని తండ్రి పై అమిత ప్రేమ, అసాధారణ గణములు కలిగిన తండ్రి

నేరస్థులతో బాలల యొక్క సాంగత్యము కూడా వారిని ఏకలింగ సంభోగ నేరస్తులుగా మార్చు చున్నది. కొన్ని సందర్భములలో జైళ్లలోని నేరస్థులు బాలనేరస్తు తెలియుట వలన, వీరు కూడా ఏకలింగ సంభోగ నేరముతో బాటు ఇతర దరలవాల్లు నేర్చుకొను చున్నారు.

సాధారణముగా ఈ నేరము మనవారిలో మాత్రమేగాక స్త్రీలలో కూడా చూడవచ్చును. ఇద్దరు స్త్రీలు ఇటువంటి చర్యలు చేస్తే వారిని లెస్బియన్లు అని అంటారు. ఇటువంటి అసాంఘిక నేరములను చట్టబద్ధత చేయుట సాంఘిక విలువలను రక్షించుటలో విఫలమగునట్లేయగును భారత దేశములో భారత శిక్షాస్మృతి 277 ప్రకారము అసహజమైననందు వలన నేరముగా పరిగణించబడినది.

వ్యభిచారము లైంగిక నేరము అయినప్పటికిని వివాహ సంబంద నేరముగా చెప్పవచ్చును. భార్యాభర్తలు కాని ఇద్దరు స్త్రీ పురుషులు మద్య ఏర్పడు లైంగిక సంబందమును వ్యభిచారము అని చెప్ప వచ్చును. భారత దేశములో అట్లు వ్యభిచరించు మగవారు మాత్రమే శిక్షార్హులు కానిస్తే కాదు. వ్యభిబార నేరములో అన్యాయము వివాహిత భర్తకు జరుగునుగాని, ఏ వివాహిత ప్రోత్సాహముతో పాల్గొను మగవాని భార్యకు ఏ విధమయిన అన్యాయము జరుగదు. వ్యభిచరించు వివాహిత ప్రోత్సాహకారిగా కూడా శిక్షింపబడదు. మన దేశ ప్రత్యేక సాంఘిక పరిస్థితులు వలన బాలికలు తమ విషయములను తెలుసుకొను వయసు రాక మునుపే వారి తల్లి తండ్రులు బాల్య వివాహములు చేయుటచే భారత లా కమీషను ఈ విషయములో స్త్రీ ని

శిక్షార్హరాలుగా చేయలేదు. 1860 సం॥లో భారత శిక్షాస్మృతి అమలుకు వచ్చినప్పటి నుండి సంఘము చాలా మారినది. ఇప్పటి స్త్రీలు 1860 సం॥ల నాటి వారు కాదు. అక్షరాస్యత వలన స్త్రీ పురుషులు కలసి చదువుట వలన స్త్రీలు పురుషులతో బాగుగా కలియుచున్నారు. ఒక్క పురుషుని మాత్రమే నిందించుట సరికారు, కాని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(3) ప్రకారము స్త్రీ వివక్షతకు రక్షణ కల్పించినందువలన భారత శిక్షా స్మృతిలోని 497 స్త్రీలనువ్యభిచార నేరము నుండి శిక్షను తప్పించుట తప్పు పట్టలేనిది.

లైంగికపరమైన కోరికలు తీర్చుకొనుటకై కొంత మంది వ్యభిచారమును చేయుదురు. ఈ వృత్తిని చేపట్టువారు ఎక్కువ ధనము లభించుట వలన తమకు అవసరమైన ఒక పెద్ద వలయమును ఏర్పరచుకొందురు. సాధారణంగా ఈ వృత్తిని చేయువారు. నీతి బాహ్యమైన గుణమును కలిగియుండి, వ్యాపార నిమిత్తమై ఎంతటి పనినైనను చేయుటకు సిద్ధపడుదురు. స్త్రీలు పడపు వృత్తిని స్వీకరించుటను రకరకాలైన కారణములు ఉంటాయి. సాధారణంగా చిన్న వయసులోనే బాలికలను బలవంతముగా వ్యభిచార గృహములు నిర్వహించు వారికి అమ్ముటచేతను అదే వాతావరణములో పెరుగట చేత పడుపు వృత్తిని మాత్రమే స్వీకరించుదురు.

కొన్ని కుటుంబములలో డబ్బు సంపాదించుట కొరకే పడుపు వృత్తిని ఒక సాధారణ వ్యాపారముగా నడుపుచున్నారు. అట్టివారు డబ్బు కోసమై ఏర్పరచుకొను అక్రమ సంబందములు తప్పుగా భావించరు. కొంత మంది స్త్రీ పేదరికము వలన పడుపు వృత్తిని స్వీకరించెదరు. శారీరక కష్టము వలన వచ్చు ఆదాయం కంటేనే ఇందులో వచ్చు ఆదాయం ఎక్కువగా ఉండుటవలనను ఆమె తన్ను మాత్రమే కాక, తమ కుటుంబ సభ్యులను కూడా పోషించు చున్నది. సాధారణంగా ఆడవాళ్ళు పస్తులుండుటకైనను సిద్ధపడుదురు కాని అగౌరవముగా జీవించుటకు ఒప్పుకొనదు. కాని కొన్ని పరిస్థితుల వలన స్త్రీ మానసిక చర్యలు పడుపు వృత్తిని స్వీకరించునట్టు చేస్తాయి.

భారత దేశంలో తల్లిదండ్రులు తమ కుమార్తెలను దేవతకు అర్పించుట వలన పడుపు వృత్తినే జీవనముగా చేసుకొను దేవదాసీ వ్యవస్థ ఒకటి కలదు. ఇప్పటికిని భారతదేశంలో కొన్ని వేలమంది దేవదాసీలు కలరు. బాల వ్యభిచారము పైని సెంట్రల్ అడ్వైజరి రిపోర్టు మేరకు భారత దేశంలోని వ్యభిచారినుల సంఖ్య సుమారు ఒక లక్ష ఇందులో 15% 15 సం॥లలోపు వారు మరియు 24.5% 16–18 సం॥ల మధ్య వారు ప్రతి సంవత్సరము నేపాల్ దేశము నుండి భారత దేశమునకు దిగుమతి అయ్యే అమ్మాయిలు సంఖ్య 5000 నుండి 7000ల వరకు మరియు గత దశాబ్ద కాలంగా 14–16 వయస్సు వారి నుండి 10–14 సం॥ల వయసుకు పడిపోయింది.

భారత శిక్షాస్మృతి లో పడుపు వృత్తిని మరియు అక్రమ సంబంధములను అరికట్టుటకు కొన్ని సెక్షన్‌ల ఉన్నాయి. ఇది కాక ఇమ్మారల్ ట్రాఫిక్ (ప్రవెన్షన్) చట్టము 1956 అను ఒక ప్రత్యేక చట్టము కూడా కలదు.

నీలి చిత్రాలు యువకుల వయసును మరియు మనసులను కలుషితము చేయు చున్నాయి. నీలి చిత్రాలు మరియు అసభ్యకర రచనలు బహిరంగముగా అమ్ముచున్నారు. అభ్యంతరకర మరియు అసబ్యకరమైన చిత్రాలు, దృశ్యాలు కూడా లేత మనసులను కలుషితం చేస్తాయి.

అసభ్య రచనలు, చిత్రాలు, అమ్మకము, పంపిణీ మరియు అసభ్యకర చేష్టలు మరియు పాటలు పాడుట, చేయుట, భారత శిక్షాస్మృతి లోని సెక్షన్‌లు 292 నుండి 294 వరకు నేరము, కాని ఇటువంటి విషయముల పై తగిన చర్యలు లేవు. వీడియోలలో, సహజ, అసహజ లైంగిక పద్ధతులను ప్రదర్శించు నీలి చిత్రాలు కూటమి తొందరగా ప్రబలమవుతున్నదను విషయము పోలీసు వారి ఆకస్మిక దాడి రిపోర్టుల వలన తెలియుచున్నది.

***నేర ప్రవృత్తి గల నేరస్థులు:–***

ఎప్పుడు నేరములు, నేరవిషయములలో పాల్గొనుటను నేర ప్రవృత్తి గల నేరములు అనబడును. జాన్ డబ్ల్యు మానరింగ్ నేర ప్రవృత్తి గల నేరస్థుల యొక్క వ్యక్తిత్వమును మరియు వాటికి గల కారణములను, నేర ప్రవృత్తికి సరియైన విశ్లేషణము గురించి వివరించుటయే నేర విజ్ఞాన శాస్త్రము ఉద్దేశ్యం అని నిర్వచించెను. పదే పదే నేరములు చేయువారు సాధారణముగా సంఘ వ్యతిరేకులు, ఉద్రేక స్వభావం, ఎక్కువ పోటీతత్వం, ఇతరుల పట్ల అసూయ మరియుదురహంకార పూరితులుగా ఉందురని అభిప్రాయపడినారు. అతి పెద్ద నేర చిట్టాను కలిగి, నేర సంస్కరణ సంస్థలలో ఉండికూడా

సంస్కరణలకు అనుగుణంగా మార్పుచెందని "నేరస్థున్ని నేర ప్రవృత్తి గల నేరస్థుడు" గా చెప్పవచ్చును.

"ప్రస్తుత కాలంలో మనము చూస్తున్న నేరవృత్తి గల నేరస్థుడు, పేదవాడు, అనగతాక్కబడినవాడు, పిచ్చిగా ప్రవర్తించు మానసిక స్థితి కలవాడు కాదు. అతడు చేయు నేరములే అతని గురించి తెలియచేయుచున్నవి. సాంకేతికత, సరియైన మానసిక స్థితి, తెలివితేటలు, ఓపిక, పరిశీలన, శాస్త్రజ్ఞత, అత్యాశ మరియు చెడు వాతావరణం కలిగి ఉంటాడు" అని కాతలిన్ స్మిత్ సరిగా అభిప్రాయపడ్డారు.

ప్రొఫెసర్ సూథర్ లాండ్ నేరస్థుల యొక్క నేర ప్రవృత్తికొ అతని య్కొ సాంఘిక మానసిక స్థితి ఒక కారణమనియు పల్లె ప్రాంతాలలో కంటేనూ పట్టణ వాతావరణంలో నేర ప్రవృత్తి కీలకమనియు అభిప్రాయ పడ్డారు. ఇరుకు నివాసస్థానములు, అధిక జీవన వ్యయము, పట్టణాలలో యాంత్రిక జీవనము మరియు పెద్ద పట్టణములు నేరస్థులకు నిలయమై వారు చేయు నేరములు సంవత్సరముల బాటు వెలుతురు చూడవు. అందువలన ఇటువంటి నేర మనస్తత్వం వారిలో ఒక అలవాటుగా మారి వారిని ఎప్పుడూ నేరముల చేయువారిగా మార్చుకుందురు.

నేరస్థుల తమ నేర ప్రవృత్తి కారణముగా గుంపులుగా సంఘములుగా ఏర్పడి నేర ప్రపంచమునకు దాసోహమగుట కూడా మరియోక కారణము.

***నేర పోకడలు:-***

కాతలిన్ స్మిత్ నేరస్థులను వారి యొక్క నేర ప్రవృత్తి సమస్యల కోసం 4 తెగలుగా విభజించినాడు.

1. మానసిక సంక్షోభం వలన తమ ఉద్రేకములను అణచుకోలేక నేరములు చేసెడివారు.

2. తక్కువ చదువు, సామర్థ్యం, ఏ వృత్తిలో నిపుణత లేనివారు నేరస్థులగు చున్నారు. ఇటువంటి వారు మానసికముగా బాగుంటారు. కానీ ఆత్మన్యూనత భావముతో ఉంటారు. కావున ఆధునిక పోటీ తత్వ సంఘములో లేరు. అందువలన తమ లోపాల నుండి బైట పడుటకు గాను తమే గొప్ప భావమును కలిగి నేరములు చేయుటకు పాల్పడుదురు.

3. వీరు మంచి మానసిక స్థితిని మంచి చదువును కలిగి ఉన్నప్పటికిని చట్టమును ఉల్లంఘించు వారి సహవాసము వలన నేరస్థులుగా మారు చున్నారు. రాజకీయ శత్రుత్వముతో అసాంఘిక పనులు చేయు వ్యక్తులను ఈ వర్గములో నేరస్థులుగా చేర్చవచ్చును.

4. ప్రొఫెసర్ కోల్డ్ ప్రకారము నేరమునే వృత్తిగా, అదే వారి జీవన విధానముగా మార్చుకున్న. కరుదు గట్టిన నేరస్థులు ఈ వరుసకు చెందుతారు. ఇటువంటి నేరస్థులు ఒక నేర కూటమిగా ఏర్పడి, ముందుగానే ఏర్పాటు చేసుకున్న ఒక ప్రత్యేక ఒకవడిలో తమ నేరకలాపములను సాగిస్తారు. సాధారణముగా ఇటువంటి కూటములు వ్యభిచార గృహములు, జూద గృహములు మరియు మధ్యపాన విక్రయశాలలు కేంద్రముగా చేసుకొని తమ కార్యకలాపాలను చేస్తుంటారు. ఇటువంటి వారికి తమ నేరముల యొక్క ఫలితములు తెలిసినను తమ తెలివితేటలను నేర కార్య కాలాపములతో మాత్రమే చూనుటకు ఇష్టపడతారు. కాని సక్రమముగా సంపాదించి జీవించుటకు ఇష్టపడరు.

***నేర ప్రవృత్తి నేరస్థులు:-***

నేర ప్రవృత్తి పదే పదే నేరములు చేయుట గురించి విశ్లేషించగా కొన్ని ప్రత్యేక నేరములను మాత్రమే ఎక్కువ సార్లు నేర ప్రవృత్తి గల అదే నేరస్థులు ఇతర నేరస్థుల కంటే ఎక్కువ సార్లు చేసినట్లు తెలియుచున్నది. దొంగతనము, దారిదోపిడి, ఇండ్లలో దోపిడి, దొంగ సంతకములు చేయుట మొదలగునవి పదే పదే చేయు నేరములు కాగా, హత్య, దౌర్జన్యము, మానభంగము, నమ్మక ద్రోహము. అదాయ పన్ను ఎగవేత మొదలగునవి పదే పదే చేయు నేరములు కావు. మాదకద్రవ్యచట్ట ఉల్లంఘన, మోసము, ఇంటికి కన్నము వేయుట, వాహనములు దొంగతనము చేయు నేరస్థుల చేయరు. లైంగిక పర నేరములను స్త్రీ నేరస్థులు పదే పదే చేయుదురు.

ఆధునిక నేర సంస్కరణ విధాను నేరస్థులను తగు విదముగా శిక్షించుటకు, లేక సంస్కరణ సంస్థలకు పంపుటకై వివిధ రకములుగా విభజించబడెను. అవి:-

1. అమాయక నేరస్థులు
2. మానసిక పరిణతి లేని నేరస్థులు

3. అకస్మాత్తు నేరస్థులు

4. అవసర నిమిత్త నేరస్థులు

5. అలవాటుగా నేరము చేయువారు.

6. గౌరవ ప్రద వ్యక్తుల ముసుగులో చేయు నేరములు

7. రాజకీయ నేరస్థులు

ఈ విభజన నేరస్థుని యొక్క నేర భాధ్యత పై అధారపడినది. అమాయక నిందితులు అనగా న్యాయస్థానములలో తప్పుడు సాక్ష్యముల మీద వచ్చిన తీర్పుల వలన శిక్షింపబడిన వారు. తమ ప్రమేయము లేకనే తమ అమాకత్వము వలన కేసులలో తప్పుగా ఇరికించి శిక్షి పడేటట్లు చేసి జైలుకు లేక సంస్కరణ సంస్థకో పంపబడినవారు. ఇటువంటి వారిని దయతో చూడవలెను. ఎందుకనగా సాధారణముగా వీరు నేర ప్రవృత్తి గల నేరస్థులను మరియు కరడు గట్టిన నేరస్థులతో చేరుటకు ఇష్టపడరు.

మానసిన పరిణతి లేని వారు కొన్ని సందర్భములలో నేరములు చేస్తారు. ఆ నేరము యొక్క తీవ్రత గురించి వారికి తెలియదు. కావున ఇటువంటి వారికి వైద్యపరమైన విధానములను ఆచరణీయము. శిక్షించుట తగదు. సాధారణముగా ఇటువంటి నేరస్థులు, నేరప్రవృత్తి కలిగిన వారుగా ఉండరు. అకస్మాత్తు నేరము చేయువారిని " సందర్భానుకూల నేరస్థులు" అని కూడా అందురు. వీరు వృత్తిరీత్యా గాని, ప్రవృత్తి రీత్యాగాని నేరస్థులు కారు. కాని కొన్ని పరిస్థితులలో నేరస్తులుగా మారుదురు. వీరి నేరములు ముందుగా అనుకొని చేయరు, కాని కొన్ని అవకాశములు వీరిని నేరములు చేయుటకు ప్రేరేపించును. ఇది లైంగిక నేరస్థులలో కనబడును. సాధారణంగా వీరిలో ఎప్పుడు నేరము చేయు ప్రవృత్తి కనబడదు.

అప్పుడప్పుడు నేరము చేయువారు తమ నేరములలో ముందుగానే ప్రణాళిక ఏర్పాటు చేసుకొని అదే పద్ధతిలో చేస్తారు. కాని నేరములు చేయుట వీరి వృత్తిగా ఒప్పుకొనరు. వీరి యొక్క మానసిక పరిస్థితిని అనుసరించి తగిన విధానములో అనుసించమారుదురు. కావున వీరిని జాగ్రత్తగా పరిగణించవలెను.

అలవాటుగా నేరము చేయు వ్యక్తి అదే అలవాటుకు లోనై నేరములను పదే పదే చేయును. వీరు నేరాలే జీవితముగా మార్చుకొని ధైర్యముగాను చాలా సాహసముగాను చేయుదురు. ఇట్టి వారిలో సంస్కరణ పథకములు పూర్తిగా విఫలమగును. ఇట్టి వారిని జైళ్ళలో ఉంచుట వలన అలవాటుగా నేరము చేయుటను అరికట్టవచ్చును.

గౌరవ ప్రద ముసుగులో నేరములు చేయు వారు ఒక తరగతికి చెందిన నేరస్థులు. ఇట్టి వారు సంఘములో ఉంటూ వారి వ్యాపార లావాదేవిలలో నేరము చేయుదురు. ఇట్టి వారిని కనుగొనుట కష్టము. ఒక వేళ కనుగొన్నను వీరి శిక్షించలేరు. ఇంతే కాక సంఘములలో వీరి పై దురభిప్రాయము కూడా ఏర్పడదు. కావుననే కొన్ని దశాబ్దాలుగా ఇటువంటి నేరస్థులు పెరుగుచున్నారు. ఇటువంటి వారిని పటిష్టమైన చట్టముల ద్వారా కఠినముగా శిక్షించిన ఇటువంటి నేరములు తగ్గించవలెను.

పైన తెలిపిన తరగతులకు స్త్రీ పురుషులు ఇరువురికి సమానముగా వర్తించును. సాధారణముగా స్త్రీలు ఈమ స్వభావముచే నేరములు చేసినను కనుగొనుట కష్టము. అట్లు తెలుసుకొన్ననూ వారి పై ఫిర్యాదు చేయుటగాని శిక్షించుట గాని చాలా అరుదుగా జరుగును. ఇంతే కాక చట్టం దృష్టిలో స్త్రీ పురుషులిద్దరు సమానులే. అయినప్పటికి న్యాయస్థానములు స్త్రీల విషయములో కొంచెము దయతో వ్యవహరించు చున్నది.

పదే పదే నేరములు చేయుట మన దేశములో కూడా, ఇతర దేశముల వలె ఈ మధ్య కాలమున పెరుగుచున్నవి. నేర గణాంకాల ప్రకారము మన దేశములో రాష్ట్రల మధ్య ఎక్కువ వ్యత్యాసములు కనబడుచున్నది. కాని గత రెండు సంవత్సరములుగా పదే పదే నేరము చేయుచున్న నేరముల శాతము తగ్గుట గమనించ తగిన విషయము. ఇటువంటి నేరములు 1992 సం॥లో 8.7 నుండి 1993లో 8.2 శాతమునకు తగ్గినది. 1993వ సం॥లో జరిగిన ఇటువంటి మొత్తము నేరములలో 75.7 శాతము ఒక సారి శిక్షించువారు, 17.2 శాతము రెండు సార్లు శిక్షించినవారు కాగా, 7.1 శాతము, మూడు లేక ఎక్కువ సార్లు అరెస్టు కాబడివారు. పోలీసులచే అరెస్టులచే " అలవాటు నేరస్థుల" సంఖ్య బొంబాయి, సూరత్ నగరములలో ఎక్కువకాగా వారణాసి మరియు లూథి నగరములలో పూర్తిగా "లేదు()"గా నమోదైనది. పదే పదే చేయు నేరముల గణాంకములలో తగ్గుదల చూపినది.

***సారాంశము:-***

నేరములను వ్యక్తి పరముగా గాని లేక సంఘటితముగా గాని చేయబడును మరియు వాటి యొక్క స్వభావము మరియు తీవ్రత హెచ్చు తగ్గులుగా వుండును. సాధారణముగా వివిధ రకములైన నేరములు వ్యవస్థీకృత నేరములు, గౌరవప్రద ముసుగులో చేయు నేరములు, లైంగికపర నేరస్థులు మరియు, అలవాటు నేరములు చేయువారుగా వుందురు. అలవాటుగా నేరములు చేయువారు నేరములు పదే పదే చేయువారు వుందురు.

ఇద్దరు లేక ఎక్కువ మందిచే చేయబడు నేరములను వ్యవస్థీకృత లేక సంఘీకృత (ఆర్గనైజ్డ్) నేరములు అని చెప్పవచ్చును. ఇటువంటి వ్యవస్థీకృతములో నేరస్థులు ఒకటిగా చేరి తమ యొక్క నేర కార్యకలాపములను కొనసాగిస్తారు. ఇ.హెచ్. సుథర్లాండ్ సాధారణ నేరములను (***White collar crime***) వెలుగుటోకి తెచ్చును. సంఘములో ఉన్నత స్థితిలో వున్నవారు తమ వృత్తి పరములగా చేయు చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఈ తరగతి క్రిందకు వచ్చును. పదే పదే నేరములు చేయుటను అలవాటుగా చేయు నేరములని(***Recidivism***) చెప్పవచ్చును. ఆధునిక సంస్కరణల మేరకు నేరస్థులను క్రింది విధుగా విభజించబడును.

1. అమాయక నేరస్థులు
2. మానసిక పరిణితి లేని నేరస్థులు
3. అకస్మాత్తుగా చేయు నేరములు
4. సందర్భానుసారముగా నేరములు చేయువారు.
5. అలవాటుగా నేరము చేయువారు.
6. గౌరవ ప్రదముసుగులో నేరములు చేయువారు
7. రాజకీయ నేరస్థులు

***పరిపదములు(Keywords):-***

వ్యవస్థీకృత నేరము
నేర సంఘము
దోపిడీ నేరము
రాజకీయ అవినీతి
నేర సందోహము
గౌరవ ప్రద ముసుగులోని నేరము
ఏకలింగ లైంగిక నేరము
నీలిచిత్రములు(***Pornography***)
పదే పదే నేరములు చేయువారు

***అభ్యాసము:-***

1. నేరముల యొక్క గుణములు, రకములు మరియు నేరస్థులను గురించి వివరించండి
2. గౌరవప్రద ముసుగులోని నేరము అనగానేమి? వీటి స్వభావమును ఉదాహరణతో వివరించుము?
3. వ్యవస్థీకృత లేక సంఘటిత నేరము అనగా ఏమి? వీటి యొక్క ముఖ్యాంశములను గురించి వివరింపుము?
4. క్రింది వాటికి లఘు వ్యాఖ్య వ్రాయుము:-

   ఎ) పదే పదే నేరములు చేయువారు

   బి) లైంగిక పర నేరస్థులు

   సి) నేరస్థుల వర్గీకరణ

-----()()()()()-----

# పాఠ్యాంశము-2

# నేరములు రకములు - స్వభావము మరియు పరిధి

# (*Types of Crime - Nature and Spread*)

***ఉద్ధేశ్యములు:-***

మన దేశములో జరుగుచున్న వివిధరకములైన నేరములు మరియు నేర పరిస్థితులను గురించి వాటి యొక్క స్వభావము మరియు పరిధిని గురించి తెలుసుకొనుట ఈ పాఠ్యము లోని ముఖ్య అంశము

***ఉపోద్ఘాతము:-***

భారత దేశములో వివిధ రకములైన నేరములు చేయబడుచున్నవి. నేరములోని రకములు, స్వభావము మరియు పరిధిని గురించి చదువుటకు మందు చట్టవిరుద్ధ కార్యము(***Ofence***) మరియ నేరము (***crime***) అను రెండు పదముల యొక్క అర్థములు తెలుసుకొనుట చాలా అవసరము. 'చట్ట విరుద్ధ కార్యము' భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 40 వివరించు చున్నది. దీని ప్రకారము ఏదేని చట్ట ప్రకారంము చేయకూడని పని చేయుట, చేయవలసిన పనిని చేయక వదిలి వేయుట (***Omission***) శిక్షార్హము అయినచో దానిని చట్ట విరుద్ధ కార్యము అనబడును. చట్టవిరుద్ధ కార్యము ప్రత్యేకము కాగా 'నేరము' అనునది సాధారణముగా తీవ్ర గుణమును కలిగి యుండును.

భారత శిక్షాస్మృతి మనదేశములో వివిధ చేయదగిన పనులను వదిలి వేయుట చేయకూడని పనులను, నేరములుగా గుర్తించి అటువంటి కార్యములను శిక్షార్హములుగా పేర్కొంటున్నది. ఇదియే కాక రకరకములైన నేరముల పెరుగుదలను అరికట్టుటకు అనేక ప్రత్యేక మరియు ప్రాంతీయ చట్టములను ప్రవేశపెట్టబడుచున్నవి.

***నేరములోని రకములు:-***

వివిధ0 రకములైన నేరములను గురించి తెలుసుకొనుటకు ముందు ప్రతి ఒక్కరు తీవ్ర గుర్తింపు (***Cognizable***) మరియు తీవ్రత లేని గుర్తింపు (***Non-ognizable***) నేరముల యొక్క అర్థములు తెలుసుకొనవలెను.

తీవ్ర గుర్తింపు నేరములు(***Cognizable Ofences***) పోలీసు అధికారి అరెస్టు వారెంటు లేకనే ముద్దాయిని అరెస్టు చేయవచ్చును. ఇటువంటి తీవ్రమైన నేరములను గురించి ఏదైన ఫిర్యాదు అందిన, లేక నమ్మదగిన సమాచారము అందిన వెంటనే నేరస్థులను చేరి విచారణను మొదలు పెట్టుటకు నేరస్థున్ని వెంటనే అదుపులోనికి తీసుకొనుటకు మరియు న్యాయస్థానము ఎదురుగా హాజరు పరచుటకు ప్రత్యేక అధికారములు కలదు. భారత శిక్షాస్మృతి మరియు ప్రత్యేక, భారతీయ చట్టముల క్రింద కూడ తీవ్ర స్వభావ నేరములు గుర్తించబడినది. తీవ్ర స్వభావము లేని నేరములు (***Non-ognizable***) సాధారణంగా బాధితులే న్యాయ స్థానము నందు జరిపించు కొనవచ్చును. న్యాయాధికారి ఉత్తర్వులు లేకుండా పోలీసులు ఈ సాధారణ నేరములను పరిశోధించరు.

***భారత శిక్షాస్మృతి వివిధ రకముల నేరములు:-***

*1.జీవితమునకు సంబంధించిన నేరములు:-*

హత్య, హత్యా ప్రయత్నము, హత్యకాని ప్రాణహాని మైనరులను సంరక్షకుల నుండి బలంతంగా తీసుకొని పోవుట(***Kidnapping*** ) మరియు ఒక వ్యక్తిని ముఖ్యంగా స్త్రీని దౌర్జన్యంగా తీసుకొని వెళ్ళుట (***Abduction***), గాయములు(***Hurt***).

*2.అస్థిసంబంధ నేరములు:-*

దోపిడి వాటికవసరమైన ఏర్పాట్లు ఒక కూటమిగా ఏర్పడుట, కొల్లగొట్టుట లేక దోచుకొనుట, ఇంటికి ఖన్నము వేయుట(***Burglary***), దొంగతనము, స్త్రీబాలికలను తమ సంరక్షకుని నుండి దౌర్జన్యముగా తీసుకొని వెళ్ళుట.

*3. స్త్రీ సంబంధ నేరముల:-*

వరకట్న చావు, భర్త మరియు బంధువులచే జరుపు హింస, స్త్రీ గౌరవ భంగకరము, లైంగిక పరవేధింపులు, అమ్మాయిల దిగుమతి.

*4. ప్రజాశాంతికి భంగము కలిగించు నేరములు:-*

కొట్లాటలు, ఆస్తులను తగుల బెట్టి నష్టము కలుగ చేయుట.

*5. ఆర్థిక సంబంధ నేరములు:-*

నమ్మక ద్రోహము, మోసము, నకిలీ వస్తువుల చలామణి.

*6. బాలల పై జరుగు నేరములు:-*

బాలల పై లైంగిక వేధింపు(***Child Rape***), బాలలను సంరక్షకుని నుండి బలవంతంగా దౌర్జన్యముగా తీసుకొని వెళ్ళుట, యుక్తవయసుగాని బాలికల సమీకరణ, వ్యభిచారమునకై బాలికలను అమ్ముట మరియు కొనుట, ఆత్మహత్యా ప్రోత్సాహము, బాలబాలికలను నిరోధించుట, పసిపిల్లలు హత్యలు, భ్రూణ హత్యలు(***Abortions***).

***ప్రత్యేక చట్ట ఉల్లంఘన నేరములు:-***

| | |
|---|---|
| 1. ఆయుధ చట్టము | 2. మారక ద్రవ్య చట్టము. |
| 3. జూదపు చట్టము | 4. సారా నిషేద చట్టము |
| 5. నిరోధక చట్టము | 6. ప్రేలుడు మరియు ప్రేటుడు వస్తువుల చట్టము |
| 7. వ్యభిచార నిరోధక చట్టము | 8. భారత రైల్వేస్ చట్టము |
| 9. విదేశీయుల నమోదు చట్టము | 10. పౌర హక్కుల రక్షణ చట్టము. |
| 11. భారత పాస్‌పోర్టు చట్టము | 12. నిత్యావసర వస్తువుల చట్టము |
| 13. తీవ్రవాద దౌర్జన్య చర్యల చట్టము | 14. పురాతన కళల, నిధుల చట్టము |
| 15. వరకట్న నిషేద చట్టము | 16. బాల్య వివాహ నిరోధక చట్టము |
| 17. స్త్రీ అసభ్య ప్రదర్శన నిరోధక చట్టము | 18. ప్రచురణ హక్కు చట్టము |
| 19. సతీ సహగమన నిషేదిత చట్టము | 20. దళితుల పై దౌర్జన్య నిషేదిత చట్టము |
| 21. అడవుల చట్టము | 22. ప్రత్యేక మరియు ప్రాంతీయ చట్టములోని ఇతర నేరములు. |

***నేరము యొక్క స్వభావము మరియు పరిధి:-***

వివిధ రాష్ట్రములు మరియు కేంద్రపాలిత ప్రాంతములలో నేరము యొక్క స్వభావము పరిధి మరియు తీవ్రమైన నేరముల వివరములు 1,2,3 పట్టికలో చూపబడినది. ఈ పట్టికలోని వివరణములు గత 5 దశాబ్దములుగా మన దేశములో వివిధ ప్రాంతములలోని నేరముల పరిస్థితులు మరియు తీవ్రతలు గురించి వివరములు చూపబడుచున్నవి.

మన దేశములో 20వ శతాబ్దము యొక్క చివరి 5 సం॥లలో (1995-99) భారత శిక్షాస్మృతిలో చూపబడిన నేరములను పరిశీలించినచో ఈ కాలములో మానభంగము, సంరక్షకుల నుండి పసిపిల్లలను బలవంతముగా తీసుకొని పోవుట, మరియు ఒక వ్యక్తిని దౌర్జన్యంగా తరలించుట, మోసము, గాయపరచుట, స్త్రీ గౌరవ భంగము, మరియు భర్త లేక బంధువలచే హింసింపబడుట మొదలగునవి ప్రతి సంవత్సరము పెరుగుదలను సూచించుచున్నది. కాని ఇంటికి కన్నము వేయుట, దోపిడి, దొంగతనము మరియు దౌర్జన్యాలు తగ్గుముఖము పట్టింది. పై వివరములను పరిశీలించగా తీవ్రస్వభావ నేరముల పెరుగుదల మరియు ఆస్తి ఆర్థికపర నేరములు తగ్గుటకు చూడవచ్చును.

తీవ్ర స్వభావ నేరములు ప్రజానీక జీవితము పైన తీవ్ర స్వఆవమును చూపుతాయి. ఇటువంటి నేరములు ప్రజలలో అభద్రత. భయాందోళన భావములను కలిగిస్తాయి. నేర తీవ్రత తరుచుగా జరుగు నేరములు వలన ప్రజల శాంతి భద్రతకు చట్టము పరిరక్షించు యంత్రాంగమునకు సమస్యలు సృష్టించును. తీవ్రమైన నేరములు కౄర స్వభావములోను కౄరమైన, దౌర్జన్యముగా ప్రణాళికబద్ధముగా చేయబడును. భారత శిక్షాస్మృతిలో ప్రాణ హింస కలిగించు తీవ్రమైన నేరములలో హత్యా ప్రయత్నము హత్యకాని ప్రాణ హాని, వరకట్న, చావులు, సరక్షకుని నుండి పసిపిల్లలను బలవంతముగాను మరియు ఒక వ్యక్తిని అతని ఇష్టముతో పని లేక దౌర్జన్యంగా తరలించుట మొదలనైవి కూటమిగా ఏర్పడి

సమాయత్తము అగుట, దోచుకొనుట చెప్పుకనవచ్చును. అదే విధంగా దౌర్జన్యము, ఆస్తులను తగల బెట్టుట మొదలగునవి. ప్రజల భద్రతకు సంబంధించిన తీవ్రమైన నేరములు. స్త్రీల పై జరుగు మానభంగము కూడా తీవ్రమైన నేరము క్రిందకు వచ్చును. దేశ వ్యాప్తంగా 1999వ సం॥మున 238,081 తీవ్ర నేరములు నమోదు కాగా ఇందులో 42.3% ప్రజలు ప్రాణ హాని తీవ్ర నేరములు కాఆ 12.6% ఆస్తి నష్టము తీవ్రనేరములుగాను, ప్రజాశాంతి భంగము, నేరములు 38.7% మరియు స్త్రీలపై జరిగిన అకృత్యము 6.5 శాతంగా నమోదైంది.

1999వ సం॥న నమోదైన హత్యల సంఖ్య 37170. ఇందులో అత్యధిక శాతం 21.1 (7850) హత్యలు ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే నమోదు కాగా బీహార్ రాష్ట్రంలో 5116 హత్యలు నమోదు అయినది. అదే విధముగా హత్యా ప్రయత్న నేరము ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా(7849), బీహార్‌లో 3818 కేసులు నమోదు చేయబడినది. అదే విధంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రములో హత్యకాని ప్రాణహాని నేరములు అత్యధికంగా(1354) నమోదు కాబడినది. మానభంగము నేరములలో మధ్యప్రదేశ్ రాష్ట్రములో అత్యధికంగా 3354 కేసులు నమోదు చేయబడినది. ఇది దేశవ్యాప్తంగా నమోదు కాబడిన మానభంగ కేసులలో 23 శాతం. బీహార్‌లో 3561 మరియు ఉత్తరప్రదేశ్‌లో 1593 కేసులు నమోదు అయినాయి. 1999 సం॥ము 23,326 కిడ్నాప్ మరియు అబ్డక్షన్ నేరాలు నమోదు కాగా అందులో 4158 కేసులు ఒక్క ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోనే నమోదైనది. మియు 236318 గాయముల తీవ్ర గాయములతో చేర్చి కేసులు దేశ వ్యాప్తంగా నమోదు కాగా ఇందులో మహారాష్ట్రలో 30530 కేసులు, ఆంధ్ర ప్రదేశ్ 30086 కేసులు నమోదు కాబడింది. 1999 సం॥లో దేశవాప్తంగా నమోదైన దోపిడి కేసులలో అత్యధికంగా 2153 కేసులు అనగా 30.4 శాతం నమోదు కాగా, ఉత్తప్రదేశ్ 927 కేసులతో రెండవ స్థానంలో ఉన్నది. దోపిడి, దోపిడి ప్రయత్నము, సమూహము కేసుల మొత్తము 199 సం॥న 1501 కేసులు నమోదుకాగా, ఇందులో 475 కేసులతో పశ్చిమ బెంగాల్ రాష్ట్రమున్ను, 257 కేసులతో మహా రాష్ట్ర రెండవ స్థానంలో నిలిచి ఉన్నది. దోచుకొను నేరములు 21,332 కాగా ఇందులో ఉత్తర ప్రదేశ్ 4,190 కేసులు నమోదు అయినది. బీహార్ రాష్ట్రములో 2,691 నేరములు నమోదయినది. అదే విధముగా 199లో 89838 తగాదా నేరములు నమోదు కాగా, రాజస్థాన్‌లో మాత్రమే, 16598 సంఘటనలు జరిగినది. బాహార్ లో 11,160 కేసులతో బీహర్ రెండవ స్థాంలో నిలిచినది. 1999వ సం॥లో 11,218 గృహదహనాలు, కేసులు నమోదయినది. ఇందులో మహారాష్ట్ర 1234 కేసులతో ప్రథమ స్థానాన్ని ఆక్రమించినది. దేశం మొత్తం మీద 6699 వరకట్న చావుల కేసులలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రములో మాత్రమే 2088 నేరములతో ప్రథమ స్థానమును, బీహార్ 1021 కేసులతో రెండవ స్థానంలో ఉన్నది.

1999 సం॥లో నమోదైన 15,454 నమ్మక ద్రోహం నేరములలో ఉత్తర ప్రదేశ్ 3495 మరియు గుజరాత్‌లో 2,029 కేసులు నమోదయినది. అదే విధముగా మోసం నేరములు 41403 కాగా, ఉత్తరప్రదేశ్‌లో 5,211 మహారాష్ట్ర లో 3,773 నేరములు జరిగినది. నేరాల అదుపు గొడవలు1347 కాగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర 175 మరియు 159 కేసులతో 1,2 స్థానములు ఆక్రమించినవి.

బాలురపైన జరుగు నేరములు చాలా తీవ్రముగా వుంటూ అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు మరియు ప్రభుత్వ దృష్టికి ఆకర్షించుచున్నాయి. బాలలపై జరుగు నేరములను అదపు చేయుటకు వారి పై జరుగు హింస, అమానుష చర్యలను అరికట్టుటకు అనేక చర్యలు చేపట్టడం జరుగుచున్నవి. అయినప్పటికిని చాలా సంఘటనలు తీవ్ర ఆందోళనను కలుగ చేస్తున్నాయి. జువైనల్ చట్టము 18 సం॥లకు లోబడి యున్న అమ్మాయిని బాలికగా నిర్వచించు చున్నది. బాల్య వివాహ నిరోధక చట్టము కూడా 18 సం॥లను వివాహ వయస్సుగా నిర్ణయించినది. శిక్షాస్మృతి 375 ప్రకారము భార్య వయస్సును పరిగణనకు తీసుకోనగా, 376 ప్రకారము 12 సం॥లలోపు వయస్సు గల భార్య అని నిర్వచించినది. ఇందు వలన చట్టమును నిర్వచించుటలో చాలా కష్టము ఎదురవుతున్నది. కావున చట్ట పరిధిలో బాలలు అను పదమును సరిగా నిర్వచించవలసిన అవసరమున్నది. బాలల పై జరిగిన లైంగిక నేరములు 1999సం॥లో 3153గా నమోదు కాబడినది. బాలలను బలాత్కారముగా తీసుకొని వెళ్ళు నేరములు 791గా నమోదు అయినది. 172 మంది మైనర్ బాలబాలికలను వ్యభిచార నిమిత్తము అమ్ముట, కొనుట, ఆత్మహత్యకు పురికొల్పుట చిన్న పిల్లలు హత్యలు, భ్రూణ హత్యలు మొదలగునవి వరుసగా 13, 5 24, 5993, 87, 61, 58 నేరముల నమోదు అయినవి.

వివిధ నేరములను గురించి ఇంత వరకు మనము వివరించుకున్నాము. కాని వివిధ సంధ్భములలో వివిధ మనుష్యులచే నేరములు చట్ట పరిధిలోనికి రాలేదన్న విషయమును గురించుకోవలెను. కావున మన దేశములో జరిగిన నేరములు, అధికారపూర్వకముగా తెలియజేసిన సంఖ్య కంటే ఎక్కువగా ఉంటుంది.

-----()()()-----

*సంగ్రహము:-*

పోలీసులచే విచారణ చేయబడు నేరములు గుర్తింపు పొందిన నేరములు "అనగా ***Cognizable Ofences*** " అని చెప్ప వచ్చును. నేరములను భారత శిక్షాస్మృతి మరియు ప్రత్యేక, ప్రాంతీయ చట్ట పరిధిలో రాగలవు. ఐ.పి.సి(***I.P.C***) అనగా ఇండియన్ పీనల్ కోడ్ అనగా భారత శిక్షాస్మృతి. ***SLL*** అనగా "స్పెషల్ అండ్ లోకల్ లా " ప్రత్యేక, ప్రాంతీయ చట్టములు అనబడును. గుర్తింపు లేని నేరములు" అనగా నాన్ కాగ్నిజబుల్() నేరములలో బాధితులు న్యాయ స్థానములను ఆశ్రయించవలెను. గత అయిదు దశాబ్దములుగా మన దేశములో పెరుగుతున్న నేరములు, నేర స్వభావము నేర పరిధి చాచా అందోళనకరంగాయున్నది. ప్రత్యేకముగా తీవ్ర నేరములు, గౌరవ ప్రద ముసుగులో జరుగు నేరములు ఎక్కువగా ఉన్నవి.

-----()()()-----

*ముఖ్య పదాలు:-*

1) గుర్తింపు పొందిన నేరాలు(***Cognizable Ofences*** )
2) గుర్తింపు పొందని నేరాలు(***Non-ognizable Ofences*** )
3) భారత శిక్షాస్మృతి (***I.P.C***)
4) ప్రత్యేక మరియు ప్రాంతీయ చట్టము(***SLL*** )
5) నేరముల సంఖ్య(***Rate of Crime***)
6) నేర సంఘటనము(***Incidence of Crime***)

*ప్రశ్నలు:-*

*1) భారత దేశములో నేర స్వభావము పరిధిన గురించి వివరించండి.*
*2) నేర సంఘటనలు తీవ్రతను గురించి వివరించండి*
*3) సంక్షిప్త జవాబు వ్రాయండి*

*ఎ) గుర్తింపు పొందిన నేరములు(**Cognizable Ofences**)*
*బి) నేర పెరుగుదల(**Spread of Crimes**)*
*సి) తీవ్ర నేరముల(**Violent Crimes**)*

# యూనిట్ - 3

# సామ్యవాద శాస్త్రము మరియు నేరములు

## పాఠము-3

### 1. నేరస్థుల తెగలు:-

ఉద్దేశ్యములు:-

భారత దేశంలోని ప్రజలలో నేరస్థుల తెగలకు చెందిన పూర్వ చరిత్రను మరియు ప్రస్తుతం వారి యొక్క స్థోమతను గురించి తెలియజేయుట ఈ పాఠ్యాంశము యొక్క ఉద్దేశ్యము.

పరిచయము:-

నేరములే వృత్తిగా కలిగి ఇతర కుటుంబ సభ్యులను కూడా నేర జీవితం గడుపులాగునా తర్ఫీదిచ్చి అటువంటి నేర జీవితము గడుపు వారిని ఇరాన్ దేశములో వలె భారత దేశంలో కూడా "నేరస్థుల తెగ" అని పిలువబడుచున్నది.

భారత దేశంలో కొన్ని తెగలు వారి నేరముల స్వభావమును బట్టి "నేరస్థుల తెగల చట్టము 1871" ప్రకారం నేరస్థుల తెగగా పరిగణింపబడినది. మనక స్వాతంత్ర్యం వచ్చిన పిదప ఈ "నేరస్థుల తెగల చట్టము 1871" ను 1952వ సంవత్సరమున రదు&ద పరచబడినది. అప్పటి నుండి ఈ తెగల వారిని "ప్రత్యేకముగా పరిగణింపబడిన తెగలు"గా పిలువబడుచున్నారు. 1981వ జనాభా లెక్కలు ప్రకారం 6.7 కోట్ల మంది ప్రజలను " ప్రత్యేకముగా పరిగణించబడిన తెగ" గా ప్రజలు పిలువబడుచున్నారు.

ఈ (తెగకు) తెగలవారు అపాయము చేయనివారు. కానీ కొన్ని క్లిష్టపరిస్థితులలో నిజాయితీ పర వృత్తులను చేయలేక నేరములు చేయుటకు సిద్ధపడెదరు.

మన దేశంలో నేరస్థుల తెగకు చెందిన పిండారీలు మరియు థగ్గులను సైనిక బలముతో అణచి వేయవలెను. ఎంత కఠినమైన శిక్ష అయినా వీరిలో ఏ విధమైన సంస్కరణలను కానీ, మార్పులను గానీ తేలేదు.

కొన్ని శతాబ్దములుగా సంచార జవనం వలన కుల వివక్షత వలన వీరికి సరైన జీవనోపాధి లేకపోవుటచేత ఇటువంటి జీవితమును గడిపినారు. బ్రిటిషు ప్రభుత్వంచే నేరస్థుల చట్టము 1871 ఇట్టి వారిని జన్మతా నేరస్థులుగా పరిగణించినందు వలన ఇప్పుడు వీరిని "విముక్త జాతి" లేక " మాజీ నేరస్థుల తెగ" వారుగా పిలువబడుచున్నారు. 1952వ సంవత్సరమున ఈ చట్టమును రద్దు చేసినప్పటికినీ పోలీసులు మరియు ప్రభుత్వ యంత్రాంగం ఈనాటికి కూడా వీరిని నేరస్థుల గానే పరిగణించి వేధించు చున్నారు.

భారత దేశంలో ఈ " సంచార మరియు ప్రత్యేకముగా పరిగణింపబడిన తెగ"కు చెందిన వారి సంఖ్య సుమారు 6 కోట్లు, సుమారు 313 సంచార తెగలు మరియు 198 ప్రత్యేక పరిగణ తెగలు కలవు.

### 2) "విముక్త జాతి" ప్రత్యేక లక్షణాలు:-

*ప్రాచీన లక్షణాలు:-*

ఈ తెగలు వారు ఇప్పటికి కూడా పురాతన లక్షణాలు కలిగున్నారు. వీరందరూ బ్రతుకు తెరువు కోసమై గుంపు కట్టి ఒక ప్రాంతము నుండి మరొయొక ప్రాంతమునకు వలసపోతుంటారు. ప్రకృతిని వివిద రీతులలో పూజించుట, జంతుబలి, తలపైన జంతువులను కొమ్ములను పెట్టకొనుట(బంజారా స్త్రీ) రవికను వేయకపోవుట (వడర్ స్త్రీ) వీరి యొక్క లక్షణములను తెలియజేయుచున్నది. వీరి సాంఘిక జీవనము ఇప్పటికి కూడా "జాట్ పంచాయితీల పురాతన వ్యవస్థ" చే నడుచుచున్నది. ప్రతి సంవత్సరము వీరందరూ మహా రాష్ట్రంలో నాగ జిల్లాలో మది అను గ్రామంలో సమావేశమగుదురు. అప్పుడు వారి వారి తెగలు పెద్దలు ప్రజల యొక్క స్వంత, సాంఘిక సమస్యలను పరిష్కరించెదరు.

*ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపు:-*

ఈ సంచార మరియు ప్రత్యేక గుర్తింపు తెగలవారు ఇతర తరగతుల వారికంటెను భిన్నమైన సంస్కృతి కలవారుగా

ఉంటారు. వేషధారణ, భాష, గ్రామీణ వాతావరణం, ఆచారవ్యవహారాలు వలన వీరిని సులభంగా గుర్తించవచ్చు. వీరి వృత్తులు మరియు జీవన శైలి తెలిపిన ప్రత్యేక గుణములతో సాంఘీక జీవనమును ప్రతిబింబిచును.

***భౌగోళిక ఏకాంతము:-***

ఈ తెగల వారు తరాలుగా సంచార జీవితము గడుపుచున్నందు వల్ల సంఘముతో కలసే అవకాశం లేకపోయినది. ఒక విధముగా ఈ తెగలువారు నేరస్థులని అపవాదు ఉన్నందు వలన సంఘం వీరిని అపనమ్మకంతో సందేహముతో చిన్న చూపు చూచినది. అందువలన వీరు సంఘం నుండి విడి వడి ఒంటరిగా జీవించుటకు ఇష్టపడుదురు. కాబట్టి వీరిలో కొన్ని తెగలు ఇప్పటికి గ్రామాలకు దూరంగా అటవీ ప్రాంతములలో నివసించుటకు ప్రాధాన్యత ఇస్తారు. వీరి యొక్క తాత్కాలిక నివాసస్థలములను “పాత” లేక “పద” అని పిలుస్తారు.

***సాంఘిక అసమానత:-***

తగిన ఉత్పాదకత మరియు బ్రతుకు తెరువు లేనందువల్ల ఈ సంచార మరియు ప్రత్యేక గుర్తింపు తెగలవారు గుంపులుగా ఏర్పడి గ్రామ గ్రామాలకు వలసపోతుంటారు. కావున వీరి పిల్లలకు చదువుకునే అవకాశం ఉండదు. సంఘములో స్థిరముగా నివాస మేర్పరచుకుని బడులకు క్రమం తప్పక వెళ్ళలేరు. వీరు సాధారణ జీవన స్రవంతిని వదలి జీవించుట వలన పేదరికం, మూఢనమ్మకం మరియు(అమాయకత్వం) అజ్ఞానంలో మునికి ఉంటారు. వీరు ఆర్థికముగా, సాంఘీకముగా, వెనుకబడే ఉంటారు. పైన వెలిపినవే కాక మరి రెండు కారణముల వలన ఇతర షెడ్యూలు తెగలలో సమానముగా వీరికి కూడా రాజ్యాంగబద్ధ హక్కులను అనుభవించు అర్హత కలదు.

***సంచార జీవన విధానం:-***

పైన తెలిపిన విధముగా ఈ తెగల వారు సంచార జీవనమునకు అలవాటు పడ్డారు. ఇతర బ్రతుకు తెరువు లేక సంఘములో కలిసిపోవుటకు అవసరమైన విద్య లేనందు వల్ల బ్రతుకు తెరువు నిమిత్తమై చాలా దయనీయ, అమానుష పరిస్థిఉతలలో బ్రతుకుతున్నారు. ఇటువంటి తెగలకు చెందిన వేల కుటుంబాలు ఒక చోట నుండి మరొక చోటకు కదిలి వెళుతు మాన మాత్రులు కూడా నివసించలేనటువంటి గుడారములలో నివసిస్తారు. వీరికి స్థిర నివాసము, చదువు ఉద్యోగవకాశములు కల్పించక పోతే సంఘ జీవన స్రవంతిలో ఎప్పటికి కలవలేరు మరియు ఆధునిక జీవ ఫలములను అనుభవించలేరు.

***నేరచరిత్ర మచ్చ:-***

1952వ సంవత్సరములన “ నేరస్థుల తెగల చట్టము రద్దు చేసినప్పటికి వీరి పై పడిన అపవాదు తొలగి పోలేదు. ఈ అపవాదు వలన బ్రిటీషు మరియు రాష్ట్ర యంత్రాంగం చేతిలో బలి పశువులుగా విక్షకు గురి అవుతున్నారు. ఎక్కడ దొంగతనము, దోపిడి, జరిగితే ఆ చుట్టు ప్రక్కల ప్రాంతములలో ఉన్న ఈ తెగల వారిని పోలీసులు అరెస్టు చేసిన తీవ్రముగా హింసిస్తారు. సంఘం దృష్టిలో ఇప్పిటికి కూడా ఈ తెగల వారు నేరస్థులుగా చూడపడుచున్నారు. ఇందువలన వీరికిని సంఘమునకు మధ్య అఘాతము పెద్దదగుచున్నది.

***భారత దేశంలో నేరస్థుల తెగ:-***

నేరస్థుల తెగలవారు వారి యొక్క స్వంత సాంఘిక సంప్రదాయాలను, నియమములను కలిగుంటారు. అందువలన ఇవి ప్రభుత్వ చట్టములకు పోలీసులకు వ్యతిరేకముగా ఉంటాయి. కావున డాక్టర్ హైకర్‌వల్ వీరి పరిస్థితులను తమ “నేరస్థితి కాక యుద్ధస్థితి”గా వివరించారు. వీరు మిక్కిలి ధైర్యవంతులు గాను, వంచకులుగాను ఉంటారు. ఈ నేరస్థుల తెగ భార దేశంలో పూర్తిగా సుమారు 4 కోట్ల మంది ఉన్నారని అంచనా. గుర్తింపదగని అంశమేమనగా ఈ నేరస్థుల తెగల వారు వేట మొదలగు వాటిని అలవాటును వదలి వేసినారు. ఇందువలన వీరు పుట్టకతో నేరస్థులు అన్న అపవాదును తొలగిపోయినది.

రాజస్థాన్ ప్రాంతములో భార్యాలు, సాంశీలు, మినాలు, కంజార్లు, బగ్రీలు, బడక్‌లు, బహేలియాలు, అహేరియాలు, బరియాలు, భాటులు, రాద్‌లను నేరస్థుల తెగలుగా, కలకత్తాలో భార్‌లు, భార్వాదులు, కుటియాలు, కేవట్‌లు, బొంబాయిలో చోరాలు మరియు గుజరాత్‌లో భౌర్యాలు, దక్కన్ ప్రాంతంలో పార్థిలు మరియు కంజార్లు నేరస్థుల తెగలకు చెందినవారు.

కొన్ని తెగలు ప్రత్యేకమైన నేరాలు చేయుటకు అలవాటు పడి ఉంటారు. చప్పర్ బంద్‌వాళ్ళు నకిలీ నాణేలు తయారు

చేయుటలో మరియు గంటి చోర్లు మార్కెట్లలో మూటలను దొంగలించుటలో ప్రసిద్ధులు. సంచార తెగలవారికి ప్రత్యేక శ్రద్ధతో గౌరవమైన జీవనం గడుపులాగున తగు తర్ఫీదు ఇచ్చుటయే సరైన పరిష్కారమని "స్టార్ట్" సూచించాడు.

గంగ బ్రహ్మపుత్ర ప్రాంతాల్లో మల్లాస్ అను వారు దాడులకు, తీవ్రమైన దోపిడీలకు సిద్ధహస్తులు.

చార్‌మల్లాస్ అను తెగలవారు జేబు దొంగతనాలు వస్తువులను అపహరించడంలో తెలివైనవారు. దక్కన్ ప్రాంతంలోని బాబ్టాస్ అను తెగలవారు పక్షులను పట్టుకొనుట వ్యవసాయం చేయుట తెలిసిన వారు. వీరు రైల్వే ప్రాంతాలలో దొంగతనాలు చేయుదురు. తొమ్మర తెగవారు దోపిడీలు దొంగతాలలలో ఆరి తేరినవారు.

బొంబాయి ప్రాంతంలోని బెరాడ్ తెగ వారు పశువుల దొంగతనాలు, దారిదోపిడీలు, పంటల దొంగతనము మరియు ఇతర దొంగతనాలకు పేరు పొందిన వారు. కానీ వీరు నేరస్థుల తెగల చట్టము 1924 క్రింద పురోగతి చెందిన జీవన పరిస్థితుల వలన తమ నేర ప్రవృత్తిని వదలి వేశారు.

బంబ్టాస్ లేక పరదేశి బంబ్టాస్ అను వారు వస్తువులను ఎత్తుకుని వెళ్ళుటలో సిద్ధహస్తులు. వీరు మారు వేషాలలో కూడా తిరుగుతుంటారు. వీరు చిన్న పిల్లల వద్ద ఉన్న విలువైన వస్తువులు, నగలను తీసుకొని వెళ్ళుటలో గొప్పవారు. వీరు స్నానం చేస్తున్న వారి బట్టలను కూడా దొంగలించెదరు. పోస్టాఫీసులలోని ఇన్సూర్ చేయబడిన ఉత్తరాలు మరియు పార్శిల్లను దొంగతనం చేస్తారు. 1937వ సంవత్సరం చివరిలో ఈ తెగలో గుర్తింపు పొందిన 99 మందిలో 51 మంది పై 4 సంవత్సరాల పై బడి ఏ శిక్షలు లేనందున హాజరు పట్టిక నుండి తొలగించ వలసి ఉన్నది. వీరిలో మార్పులు వస్తున్నందనటానికి ఇరి ఒక ఉదాహరణ.

బంబ్టాస్, తక్కడా అనే గంటి చోర్లు (మూటల దొంగలు), ఉఛలియాలు(వస్తువులను దొంగలించువారు, కిసకత్‌లు( జేబుదొంగలు), వడ్డెరలు, కల్వదుర్లు, తుడుక్‌వారు, ఆమాటి, పత్రూట్ మరియు దొంగదాసరులు రైళ్ళలో భారత దేశంమంతయూ తిరుగుతూ అన్ని రకాల దొంగతనాలు చేస్తుంటారు. వీరిలో అమ్మాయిని పెళ్లి చేసుకొనే వారు ఆరి తేరిన దొంగగా ఉండాలి. 1937వ సంవత్సరాంతలో ఈ తెగలకు చెందిన 77 మందిలో 55 మంది 4 సంవత్సరాల పైబడి శిక్షలేనందు వల్ల హాజరు పట్టి నుండి తొలగించుటకు అర్హత పొంది ఉన్నారు. చిన్నప్పటి నుండి దొంగలుగా పెంచబడిన వారు తమ తప్పులను సరిదిద్దుకుంటున్నారని తెలియు చున్నది.

భౌర్యా అను తెగవారు దొంగ బైరాగుల వేషంలో తిరుగు తుంటారు. వీరు ఇంటికి కన్నం వేసి దొంగతనం చేయుటలో ఆరితేరినవారు. వీరు స్థిర నివాసులు కారు. 1937వ సంవత్సరం చివరికి వీరి యొక్క జన సాంద్రత 60 కాగా ఇందులో 42 మంది హాజరు పట్టిక నుండి తొలగింపబడుటకు అర్హత పొంది ఉన్నారు.

క్రేంద ప్రాంతమునకు చెందిన భార్‌లు పసీలు ఒంటరిగా గాని, గుంపులుగా గాని బాంబె ప్రాంతమునకు వచ్చినారు. బాంబె మరియు ఖాందేశ్ ప్రాంతాలలో ఉన్న వారు దారి దోపిడీలు, ఇంటికి కన్నం వేసి దొంగలించుటలో గొప్ప వారు. ఎవరైనా అడ్డు పడితే వారిని హత్య చేయుటకు కూడా వెనుకాడరు. 1937వ సంవత్సరాంతమునకు ఈ తెగలకు చెందిన 7 మందిలో 5 మంది హాజరు పట్టి నుండి తొలగింపబడుటకు అర్హత పొంది ఉన్నారు.

బిల్లులు అను వారు ఆర్థిక సమస్యల వలన కొన్ని తరాలుగా దోపిడీలకు, దొంగతనాలకు అలవాటు పడ్డారు. ప్రత్యేకముగా పంట కోతల కాలంలో వీరిలో కొన్ని తెగల వారు పంటల దొంగతనం పై ఆధార పడి జీవించేవారు. 1937వ సంవత్సరాంతమునకు 2235 మందిలో సుమారు 1051 మంది హాజరు పట్టీ నుండి తొలగింపబడుటకు అర్హత కలిగి ఉన్నారు.

చప్పరబంద్ అనువారు భారత దేశంమంతా తిరిగే సంచార తెగకు చెందినవారు. మొగలుల కాలంలో వీరు సైనిక గుడారములను వేసే వృత్తిలో ఉండేవారు. తరువాత కాలంలో నకిలీ నాణేలు తయారు చేయుట మొదలు పెట్టారు. రైళ్ళు రాక పూర్వ సంస్కరణ సంస్థలో చేర్చబడిన మొట్టమొదటి తెగ వీరిదే.

దరలలు అనువారు దారి దోపిడీలు, దోచుకొనుట, పశు దొంగతనాలు, ఇండ్లకు కన్నం వేయుట, దొంగతనం చేయుటకు అలవాటు పడ్డారు. 1937వ సంవత్సరాంతమునకు 2228 మంది పట్టికలో ఉండగా వీరిలో సుమారు 1482 మంది సంస్కరింపబడిరి.

20వ శతాబ్దం చివరికి ఫత్గుడీస్ అను దోపిడీ తెగ ఉండేది. వీరు ఎక్కువగా థానా జిల్లాలో ఉండేవారు. 1937వ

సంవత్సరం చివరిలో 48 మంది నమోదు కాగా వీరిలో 15 మంది హాజరు పట్టి నుండి తొలగింపబడుటకు అర్హత పొంది ఉన్నారు.

1912 వ సంవత్సరం మధ్య ప్రాంతములోని ఏడు జిల్లాలలో దారి దోపిడీలు ఇంటిక కన్న వేయుటలో అనుభవం గల కైకడీలు అను తెగల వారే మొట్టమొదటి సారిగా నేరస్థుల తెగల చట్టం క్రింద గుర్తింపబడినవారు. 1924వ సంవత్సరాంతమున సంస్కరణ సంస్థలకు బైట 357 ఉన్నట్లు నమోదైంది.

బీజాపూర్ మరియు బెల్గామ్ జిల్లాలలో ఉండిన కమ్మీలు అను చిన్న తెగవారు దొంగతనాలు, ఇంటికి కన్నం వేయుటకు అలవాటు పడినారు. కానీ తర్వాత కాలలో వీరిలో గొప్ప మార్పులేర్పడి నేర అలవాట్లను వదలి వేసినారు.

బీజాపూర్ జిల్లాలో ఇంటికి కన్నం వేయుట, దొంగతనం చేసే ఖద్బూలు అను వారు మొదటి సారిగా ఈ జిల్లాలో గుర్తింబడినారు. 1932వ సంవత్సరంలో 154 మంది నేరస్థులుండగా 1937వ సంవత్సరమునకు 25 మంది అయినారు. ఇందులో కూడా 15 మంది 4 సం။రాలకు పైబడి ఏ విధమైన నేరములు చేయలేదు. ఇప్పుడు వీరు జింక చర్మంతొ తోలుబొమ్మలు చేయుటలో నిపుణులు.

కాతోనీలు లేక కట్కారీలు అను వారు ఒకప్పుడు చిన్న చిన్న దొంగతనాలు చేసెడివారు. 1937వ సంవత్సరం చివరకు 35 మంది నమోదు కాగా, వీరిలో 11 మంది నమోదు పట్టి నుండి తొలగించుటకు అర్హత పొందారు.

కోలీలు అను వారు వ్యవసాయదారులుగా జీవించేవారు. వీరిలో కొంతమంది ఫారెస్టు పోలీసు డిపార్టెమెంట్లలో ఉద్యోగాలు చేసేవారు. ఇందులో కోంత మంది దొంగతనాలు, దోపిడీలు చేసేవారు. 1935-36 మధ్య కాలంలో లాద్యాకోలి నేతృత్వంలో ఈ తెగవారు నాసిక్ మరియ అహ్మద్ జిల్లాలో అనేక దారి దోపిడీలు మొదలగునవి చేసినారు. వీరు చాలా ప్రమాదకరమైన వారు. 1937వ సంవత్సరాంతమునకు 324 మంది నమోదు కాగా ఇందులో 138 మందికి పైగా నమోదు పట్టి నుండి మినహాయింపు పొందారు. తర్వాత కాలంలో ఈ తెగవారు తమనేర జీవితం వదలి అభివృద్ధి చెందారు. ఒకప్పుడు లామనీల అనువారు 16,17 శతాబ్దంలో మొగత సైనికులకు తర్వాత ఆంగ్లేయ సైనికులకు అవసరమైన ఆహార ధాన్యాలు, ఉప్పు, ఇతర సామాగ్రిలు అమ్మేవారు. తర్వాత కాలంలో రైలు రవాణా అభివృద్ధి చెందుట వలన వీరి వ్యాపార వృత్తి నశించినది. అందువలన వీరు దారి దోపిడీలు పశు దొంగతనాలు మొదలగునవి వీరు చేసిన దొంగతనాలు. కర్నాటక ప్రాంతంలో వీరు దొంగసారా కాసెడివారు. 1937వ సంవత్సరమున నమోదైన 311 మందలో 91 మంది పేర్లు తొలగింపబడుటకు అర్హత పొందినారు.

దక్కన్ ప్రాంతంలో సతారా జిల్లాలోని మాంగులు, ముఠా దోపిడీలు ఇంటికి కన్నం వేయుట, పశువుల దొంగతనాలలో పేరు పొందిన వారు. వారు బంగారునగలకు బదులుగా ఇత్తడి నాగలు ఇవ్వడం మరి ఇతర రకములైన మోసములు చేయుటలో ప్రసిద్ధులు.

మంగ్ గరుడీలు సంచార తెగ బిక్షమెత్తుట, దొంగతనమ, మోసం చేయుట, పశు దొంగతనాలు, అప్పుడప్పుడు దారి దోపిడీలు ఇంటికి కన్న వేయుట మొదలగునవి నేరాలు చేస్తారు. ఈ స్త్రీల గుడ్డల దొంగతనాలు, ఇతర దొంగతనాలు మరియు ఇండ్లలో దొంగతనాలు చేస్తారు. 1937 సంవత్సరం చివరకు 232 మందిలో 136 మంది హాజరు పట్టిక నుండి తొలగింప బడుటకు అర్హత పొందినారు. దానితోపాటు 1937 చివరకు ఈ తెగలో 716 మంది సంస్కరణల సంస్థల నుండి విడుదల అయినారు.

మార్వార్ బోయరీలు అను తెగవారు సన్యాసి ముసుగులో నేరాలు చేసేవారు. వీరు నకిలీ నాణాలు చేయుటలో తర్ఫీలు ఉన్న వారు. 1937 చివరకు 54 మందిలో 39 మంది హాజరు పట్టి నుండి తొలగింపబడులకు ఉత్తీర్ణత పొంది ఉన్నారు.

మినాలు వృత్తి రీత్యా ఇంటికి కన్న వేసేవారు. 1920 నుండి నేరస్థుల తెగల చట్టం సెక్షన్ 10 ప్రకారం వీరిని నిఘాలో ఉంచబడినారు.

మినాలలాగానే ఔదియాలు కూడా విదేశీ తెగకు చెందినవారు. వీరు మోసాలు, జేబు దొంగతనాలు, ఇండ్ల దోపిడీలు, చేసేవారు. కొన్ని సంవత్సరములుగా ఈ తెగల వారిపై ఏ విధమైన నేరాలు లేదు.

పర్దీస్ అనే సంచార తెగల వారు. నకిలీ మందులు, పశువుల దొంగతనాలు, దోపిడీలు, ఇండ్లలో దొంగతనాలు చేసేవారు. 1937 వరకు 333 మందిలో 107 మంది పై నిఘా తొలగించడమైనది.

రామోషీలు అనే వారు ఒకప్పుడు మారారా ప్రాంతంలో దోపిడీలు, దారి దోపిడీలు, దొంగతనాలు చేసేవారు. ప్రస్తుతము తెగలో చాలా మంది వ్యవసాయము వ్యవసాయ కూలీలుగా పోలీసు ఉద్యోగాలలో స్థిరపడినారు.

సన్సియా తెగల వారు ఇప్పుడు నేత మిల్లులలో మంచి జీవితం పై గౌరవముగా బ్రతుకుతున్నారు. ఈ తెగలవారు ఒకప్పుడు ప్రయాణం చేస్తూ పంటలను ఇతర వ్యవసాయ ఉత్పత్తులను రైళ్ళలోను దొంగతనాలు చేసేవారు.

బిల్లు జాతిలో తాడ్వి అనే ఉపతెగవారు 1937సంవత్సరములో 188 మందికాగా అందులో 60 మంది రాయితీలు పొందుటకు అర్హత కలిగియున్నారు.

వంజరీలు లామనీల వలె నేర అలవాట్లు ఉన్నప్పటికిని అభివృద్ధి పథంలో ఉన్నారు. 1937 చివరకు 66 మంది పేర్లు నమోదు కాగా వీరిలో 40 మంది పట్టీ నుండి తొలగింపబడినారు.

1937కి వడ్డెర జాతి వారు అభివృద్ధి చెందినారు. 1937 సంవత్సరానికి ఈ తెగలో 163 మంది ఉండగా వీరిలో 68 మంది నిబంధనలు నుండి తొలగించగా 69 మంది ఉచిత సంస్కరణ సంస్థలలో నమోదైనారు.

1937వ సంవత్సరంలో సతారా, పూణా, బెల్గాం నివసించే బగిడీలు అను సంచార తెగలో 14 మంది పేర్లు నమోదు కాగా ఇందులో 13 మంది పేర్లు తొలగించబడినది.

1937వ సంవత్సరంలో చివరకు చిన్న చిన్న దొంగతనాలు, మోసాలు మొదలగు నేరాలు చేసే వాఘ్రీలు అను తెగలో 335 మంది నమోదు కాగా వీరిలో 256 మంది మినహాయింపులు పొందినారు.

***నేరతెగలకు సంబంధించిన చట్టములు:-***

1871వ సంవత్సరమున నేర తెగల చట్టమును తయారు చేయడమైనది. దీని ప్రకారంగా నేర తెగలను నమోదు చేయడమైనది. ఇట్లు నమోదు చేయబడిన తెగలకు చెందినవారు వారి వారి గ్రామాలలో, లేక వారు తిరుగాడే ప్రాంతాలలోనే ఉండాలి. ఇందుకోసమే నేర చరిత్రగల మగవాళ్ళ పేర్లను నమోదు చేయుటకు ఒక చిట్టాను ఉంచేవారు. స్త్రీలు నేరములు చేసే మంగరూధి అను తెగలవారి పేర్లను కూడా నమోదు చేసేవారు.

నేర తెగ సభ్యులుగా నమోదు కాబడిన వారిపైన అనేక నిబంధనలు విధింపబడి ఉండేవి. అటువంటి వారు వారి గ్రామము నుండి బయట వెళ్ళుటకు అనుమతి పొందవలసి ఉండేది. వారు హాజరు నమోదుకు రావలసి ఉండేది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వ్యక్తి జరిమానా లేక జైలు శిక్షకు పాత్రుడు . నేర తెగల చట్టము మేరకు వీరిని అదుపు చేయబడినారు.

ఒక తెగలోని సభ్యులందరిని నేరస్తులుగా చెప్పుటకు వీలు లేదు. నేరములలో శిక్షింపబడినవారిని మాత్రమే సభ్యులుగా గుర్తింపబడినది.

ఈ నేర తెగలవారికి వివిధ రకములైన స్థిర నివాసములు ఏర్పాటు చేయడమైనది. సంస్కరణలో భాగంగా ఈ తెగల వారిని స్థిర నివాస పరిధిలోనే ఉంచి పనులకు ఏర్పాటు చేయడమైనది. పారిశ్రామిక వాడలో ఈ తెగల వారికి తరగతులను నిర్వహించి ఆనకట్టలను, నీటి పారుదల కాలువలను త్రవ్వుటలో త్రవ్వు పనులను ఏర్పాటు చేయడమైనది. శాశ్వత, పారిశ్రమిక వాడలో ఈ తెగలవారికి పరిశ్రమలో రైలు కంపెనీ వర్క్‌షాపులో ఏర్పాటు చేయడమైనది. కొన్ని ప్రాంతాలలో వీరిని ఆటవిక పనులలో ఉపయోగించుకోవడమైనది. ఇందులో ముఖ్యమైనది వ్యవసాయరంగం. కాని ఈ తెగల వారికి అవసరమైనంత భూమిని ప్రభుత్వం సమకూర్చలేక పోయింది. భూములు ఉన్న ప్రాంతములోనే వ్యవసాయం స్థిర నివాస ప్రాంతములు ఏర్పాటు చేయడమైనది.

స్థిర నివాసములలో ఇట్టివారిని చాలా కాలము పాటు ఉంచడం అవసరము కాని నేర తెగల చట్టము ప్రకారం ఇటువంటి ప్రాంతములలో ఉన్న వ్యక్తిని ఈ క్రింది కారణముల పై తాత్కాలిక మంచి నడవడికపై విడుదల చేయవచ్చును.

1) స్థిర నివాసము కలిగిన తెగకు చెందిన వ్యక్తి 6 సం॥ పైబడి నివశించి ఉండినచో లేక సంచార తెగకు చెందిన వ్యక్తి అయితే 8 సం॥ పైబడి (ఇది నేరస్థులకు తెగల చట్టములలోని సెక్షన్ 16 ప్రకారం బాంబే ప్రాంతమునకు మాత్రమే

వర్తించును) ఈ సెటిల్మెంట్ ప్రాంతంలో న్యాయస్థానంచే విధించబడిన చివరి శిక్షాకాలము పూర్తి అయిన తర్వాత నుండి నిశించి ఉండవలెను మరియు

2) ఈ స్థిర నివాస ప్రాంతములో నివశించునప్పుడు చివరి 3 సం॥ల అతని పైన నియమ ఉల్లంఘన శిక్ష ఉండవలెను. మరియు

3) నేరస్థుల తెగల సంస్కరణాధికారి సదరు వ్యక్తి విడుదల అయిన తర్వాత తాను, తనపై ఆధారపడినవారిని నీతిఆ పోషించగలడు అను నమ్మకము ఏర్పడవలెను.

నేరస్తుల తెగలు సంస్కరణ అధికారికి పైన తెలిపిన కాల పరిమితి లోపలే సదరు వ్యక్తిని విడుదల చేయుటకు విచక్షణ అధికారము కలదు.

నేరస్తుల చట్టములోని 16వ సెక్షన్ ప్రకారం నమోదిత వ్యకి&త సంస్కరణ నివాసము నుండి విడుదల చేసిన తరువాత నేరస్తుల తెగల సంస్కరణ అధికారికి సూచించిన ప్రదేశంలో నివశించవలెను మరియు ఆ నివాస ప్రదేశము నుండి 2 మైళ్ళులోపల ఉన్న ప్రాథమిక పాఠశాలకు తన పిల్లలను పంపవలెను. సదరు వ్యక్తి మంచి నడవడికతో ప్రయాణ అనుమతి పత్రమునకు సంబంధించిన నిబంధనలను పాటిస్తూ హాజరు సమయమున తప్పక హాజరు కావలెను. ఈ విడుదల షరతులను ఉల్లంఘంచిన వ్యక్తిని సంస్కరణ నివాసమునకు మళ్ళీ పంపవచ్చును. 1930–31వ సంవత్సరమున బాంబే, ముంబాయి సంస్కరణ నివాసము నుండి 789 మంది విడుదల కాగా ఇందులో 24 మందిని వెనుకకు పిలువబడినది. పిల్లలు వారి తల్లిదండ్రులతో ఉండుట అపాయమని భావించినప్పుడు ఆ పిల్లలను సదరు తల్లిదండ్రుల నుండి వేరు చేయవచ్చును. 1931వ సం॥లో బొంబాయి ప్రాంతములో 4,121 మంది బడికి వెళ్ళు పిల్లలలో 91 మంది బాలల ఉంచబడినారు. ఇందులో 79 కుటుంబములను దోషపూరితముగాను మిగిలిన కేసులలో తల్లిదండ్రులు చెడునడక కలిగినవారు.

నేరస్తుల తెగల సవరణ చట్టము ప్రకారము 4 నుండి 18 సం॥ల మధ్య వయసు కల పిల్లలను సంస్కరణ నిలయములలో చేర్చడమైనది.

***సమస్య:–***

1950వ సంవత్సరమున షెడ్యూలు జాతుల మరియు షెడ్యూలు తెగల పట్టికను విడుదల చేసినారు. నేరస్తుల తెగల చట్టమును 1952వ సంవత్సరమున రద్దు చేయడమైనది. నేరస్తుల తెగల చట్టము విచారణ సంఘము. ఈ తెగల వారికి రాజ్యాంగ భద్రతలు చేయలేదని కేంద్ర ప్రభుత్వమునకు ప్రతిపాదములు పంపినప్పటికి భాషా ప్రయుక్త రాష్ట్రములను ఏర్పరచు సమస్యల వలన ఈ ప్రతిపాదనలు ప్రక్కన పెట్టబడినది. అందువలన ఈ తెగల వారు ఈ సమస్యలకు బలి పశువులు అయినారు. ఉదాహరణకు ప్రాచీన నిజాము ప్రాంతమును ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, రాష్ట్రములు పంచుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక ప్రాంతములలో ఉండు ఈ తెగల వారు రాజ్యాంగ పరమైన హక్కులను అనుభవించు చుండగా మరట్వాడా ప్రాంతము మహారాష్ట్రలలో ఇదే తెగల వారికి రాజ్యాంగ భద్రత మరియు హక్కులు లేవు. ఒకప్పటి మధ్యప్రదేశ్ రాష్ట్రమునకు చెందిన విదర్భ ప్రాంతమునకు చెందిన కైకడి మరియు పార్ధి తెగల వారు రాజ్యాంగ హక్కులను అనుభవించుచుండగా మహారాష్ట్రములలోని వారికి ఈ హక్కులు లేవు. సంఘములో అట్టడుగు వర్గమునకు చెందిన సంచార మరియు ప్రకటిత తెగలవారు. షెడ్యూలు తెగలకు గల అర్హతలను పొంది రాజ్యాంగపర హక్కులను ఇతర చాలా రాష్ట్రాలలో మాత్రం ఈ తెగల వారి ఇదే విధమైన జీవన, సాంఘీక ఆచార వ్యవహారములు మరియు రక్త సంబంధము కలిగి యున్నను. వీరికి జరిగిన అన్యాయమును తొలగించుటకు బదులుగా, ప్రభుత్వం కూడా సంచార మియు ప్రకటిత తెగల పట్టికలో ఇంకా చాలా జాతులను చేరుస్తూ అసలు తెగల వారిని వెనుకకు నెట్టి వేయుచున్నారు.

సంచార మరియు ప్రకటిత తెగల వారు జాతీయ తెగగా చెప్పవచ్చును. వీరికి స్వంత ప్రాంతములేనివారు. వీరి జీవిత చరిత్ర మొత్తఉ జీవన ఉపాధి లేక సంఘము చేత నేరస్థుల అను ముద్ర వేయబడి కష్టాలు, అవమానాలతో నిండి యున్నది. వీరి పై ఏర్పడిన ముద్రను తొలగించుటకు చాలా కాలము పట్టినను నిర్లక్ష్యత వలన కలిగిన అన్యాయమును మాత్రం జాగు లేక సరిచేయ వచ్చును. ప్రభుత్వము వీరికి రాజ్యాంగ భద్రత ఏర్పరచకపోతే, ఇతర భారతీయుల వలె మానవ వలె సాంఘిక హక్కులను అనుభవించలేరు.

**సంగ్రహము:–**

కొన్ని శతాబ్దాలుగా తగిన జీవన వనరులు లేనందువలన కుల వివక్షత  కారణముగా కొన్ని సంచార తెగల వారు. హీనముగా బ్రతుకుచున్నారు.  ఈ తెగల లో ఎక్కువ శాతం దయనీయ స్థితిలో బ్రతుకు చున్నారు.  ఈ తెగలలో ఎక్కువ మంది నేరస్థుల తెగల చట్టము 1871 మేరకు నేర తెగలుగా ముద్రింపబడినారు.  మనకు స్వతంత్రము వచ్చిన తరువాత 1952వ సం॥న ఈ చట్టము రద్దు పరచబడి ఇప్పుడు ఈ నేర తెగలను విముక్త జాతి లేక అప్రకటిత తెగ అని పిలువబడుచున్నారు.

భౌగోళిక  ఏకాంతము సాంఘీకముగా వెనుకబడి ఉండుట సంచార జీవనము నేరస్థులుగా మాయని మచ్చగా గలవారుగా చిత్రీకరించబడినారు.  313 మంది సంచార తెగలు 198 అప్రకటిత తెగలు భారతదేశం మొత్తము 6 కోట్లమంది ఉంటారు.

**ముఖ్య  పదములు:–**

1. విముక్త జాతులు
2. అప్రకటిత జాతులు
3. నేర తెగలు
4. సంచారము
5. మాయని మచ్చ
6. నేరమయము.

***అభ్యాసము:–***

1. నేరస్తుల తెగలు అనగా ఎవరు? వారి జీవన శైలిని వివరించండి?
2. నేరస్తుల తెగలు మరియు వారి ప్రధాన సమస్యల గురించి వివరించండి.

## Unit - III

## Society and Crime

### 3.3 Criminal Tribes

1) స్థిర నివాసము కలిగిన తెగకు చెందిన వ్యక్తి 6 సం॥ పైబడి నివశించి ఉండినచో లేక సంచార తెగకు చెందిన వ్యక్తి అయితే 8 సం॥ పైబడి (ఇది నేరస్థులకు తెగల చట్టములలోని సెక్షన్ 16 ప్రకారం బాంబే ప్రాంతమునకు మాత్రమే వర్తించును) ఈ సెటిల్‌మెంట్ ప్రాంతంలో న్యాయస్థానంచే విధించబడిన చివరి శిక్షాకాలము పూర్తి అయిన తర్వాత నుండి గణించవలెను.

2) ఈ స్థిర నివాస ప్రాంతములో నివశించునప్పుడు చివరి 3 సం॥ల అతని పైన నియమ ఉల్లంఘన శిక్ష ఉండకూడదు మరియు

3) నేరస్థుల తెగల సంస్కరణాధికారి సదరు వ్యక్తి విడుదల అయిన తర్వాత తాను, తనపై ఆధారపడినవారిని నీతితో పోషించగలడు అను నమ్మకము ఏర్పడవలెను.

నేరస్తుల తెగలు సంస్కరణ అధికారికి పైన తెలిపిన కాల పరిమితి లోపలే సదరు వ్యక్తిని విడుదల చేయుటకు విచక్షణ అధికారము కలదు.

నేరస్తుల చట్టములోని 16వ సెక్షన్ ప్రకారం సమోదిత వ్యక్తి సంస్కరణ నివాసము నుండి విడుదల చేసిన తరువాత నేరస్తుల తెగల సంస్కరణ అధికారికి సూచించిన ప్రదేశంలో నివశించవలెను మరియు ఆ నివాస ప్రదేశము నుండి 2 మైళ్ళలోపల ఉన్న ప్రాథమిక పాఠశాలకు తన పిల్లలను పంపవలెను. సదరు వ్యక్తి మంచి నడవడికతో ప్రయాణ అనుమతి పత్రమునకు సంబంధించిన నిబంధనలను పాటిస్తూ హాజరు సమయమున తప్పక హాజరు కావలెను. ఈ విడుదల షరతులను ఉల్లంఘించిన వ్యక్తిని సంస్కరణ నివాసమునకు మళ్ళి పంపవచ్చును. 1930-31వ సంవత్సరమున బాంబే, ముంబాయి సంస్కరణ నివాసము నుండి 789 మంది విడుదల కాగా ఇందులో 24 మందిని వెనుకకు పిలువబడినారు. పిల్లలు వారి తల్లిదండ్రులతో ఉండుట అపాయమని భావించినప్పుడు ఆ పిల్లలను సదరు తల్లిదండ్రుల నుండి వేరు చేయవచ్చును. 1931వ సం॥లో బొంబాయి ప్రాంతములో 4,121 మంది బడికి వెళ్ళు పిల్లలలో 91 మంది బాలల గృహాలలో ఉంచబడినారు. ఇందులో 79 కుటుంబములను దోషపూరితముగాను మిగిలిన కేసులలో తల్లిదండ్రులు చెడునడక కలిగినవారు.

నేరస్తుల తెగల సవరణ చట్టము ప్రకారము 4 నుండి 18 సం॥ల మధ్య వయసు కల పిల్లలను సంస్కరణ నిలయములలో చేర్చడమైనది.

### సమస్య :

1950వ సంవత్సరమున షెడ్యూలు జాతుల మరియు షెడ్యూలు తెగల పట్టికను విడుదల చేసినారు. నేరస్తుల తెగల చట్టమును 1952వ సంవత్సరమున రద్దు చేయడమైనది. నేరస్తుల తెగల చట్టము విచారణ సంఘము. ఈ తెగల వారికి రాజ్యాంగ భద్రతలు చేయలేదని కేంద్ర ప్రభుత్వమునకు ప్రతిపాదనలు పంపినప్పటికి భాషా ప్రయుక్త రాష్ట్రములను ఏర్పరచు సమస్యల వలన ఈ ప్రతిపాదనలను ప్రక్కన పెట్టబడినది. అందువలన ఈ తెగల వారు ఈ సమస్యలకు బలి పశువులు అయినారు. ఉదాహరణకు ప్రాచీన నిజాము ప్రాంతమును ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, రాష్ట్రములు పంచుకున్నాయి.

ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక ప్రాంతములలో ఉండు ఈ తెగల వారు రాజ్యాంగ పరమైన హక్కులను అనుభవించు చుండగా మరట్వాడా ప్రాంతము మహారాష్ట్రలలో ఇదే తెగల వారికి రాజ్యాంగ భద్రత మరియు హక్కులు లేవు. ఒకప్పటి మధ్యప్రదేశ్ రాష్ట్రమునకు చెందిన విదర్భ ప్రాంతమునకు చెందిన కైకడి మరియు పార్థి తెగల వారు రాజ్యాంగ హక్కులను అనుభవించుచుండగా మహరాష్ట్రములలోని వారికి ఈ హక్కులు లేవు. సంఘములో అట్టడుగు వర్గమునకు చెందిన సంచార మరియు ప్రకటిత తెగలవారు. షెడ్యూలు తెగలకు గల అర్హతలను పొంది రాజ్యాంగపర హక్కులను ఇతర చాలా రాష్ట్రాలలో మాత్రం ఈ తెగల వారి ఇదే విధమైన జీవన, సాంఘీక ఆచార వ్యవహారములు మరియు రక్త సంబంధము కలిగి యున్నను. వీరికి జరిగిన అన్యాయమును తొలగించుటకు బదులుగా, ప్రభుత్వం కూడా సంచార మియు ప్రకటిత తెగల పట్టికలో ఇంకా చాలా జాతులను చేరుస్తూ అసలు తెగల వారిని వెనుకకు నెట్టి వేయుచున్నారు.

సంచార మరియు ప్రకటిత తెగల వారు జాతీయ తెగగా చెప్పవచ్చును. వీరికి స్వంత ప్రాంతములేనివారు. వీరి జీవిత చరిత్ర మొత్తఢ జీవన ఉపాధి లేక సంఘము చేత నేరస్థుల అను ముద్ర వేయబడి కష్టాలు, అవమానాలతో నిండి యున్నది. వీరి పై ఏర్పడిన ముద్రను తొలగించుటకు చాలా కాలము పట్టినను నిర్లక్ష్యత వలన కలిగిన అన్యాయమును మాత్రం జాగు లేక సరిచేయ వచ్చును. ప్రభుత్వము వీరికి రాజ్యాంగ భద్రత ఏర్పరచకపోతే, ఇతర భారతీయుల వలె మానవ హక్కులను సాంఘిక హక్కులను అనుభవించలేరు.

## సంగ్రహము :

కొన్ని శతాబ్దాలుగా తగిన జీవన వనరులు లేనందువలన కుల విచక్షత కారణముగా కొన్ని సంచార తెగల వారు. హీనముగా బ్రతుకుచున్నారు. ఈ తెగల లో ఎక్కువ శాతం దయనీయ స్థితిలో బ్రతుకు చున్నారు. ఈ తెగలలో ఎక్కువ మంది నేరస్థుల తెగల చట్టము 1871 మేరకు నేర తెగలుగా ముద్రింపబడినారు. మనకు స్వతంత్రము వచ్చిన తరువాత 1952వ సం॥న ఈ చట్టము రద్దు పరచబడి ఇప్పుడు ఈ నేర తెగలను విముక్త జాతి లేక అప్రకటిత తెగ అని పిలువబడుచున్నారు.

భౌగోళిక ఏకాంతము సాంఘీకముగా వెనుకబడి ఉండుట సంచార జీవనము నేరస్థులుగా మాయని మచ్చగా గలవారుగా చిత్రీకరించబడినారు. 313 మంది సంచార తెగలు 198 అప్రకటిత తెగలు భారతదేశం మొత్తము 6 కోట్లమంది ఉంటారు.

## ముఖ్య పదములు :

1. విముక్త జాతులు
2. అప్రకటిత జాతులు
3. నేర తెగలు
4. సంచారము
5. మాయని మచ్చ
6. నేరతత్వము

## నమూనా ప్రశ్నలు :

1. నేరస్తుల తెగలు అనగా ఎవరు? వారి జీవన శైలిని వివరించండి?

2. నేరస్తుల తెగలు మరియు వారి ప్రధాన సమస్యల గురించి వివరించండి.

3. పూర్వ నేర తెగల లక్షణాలను వివరించుము.

**చదువదగిన గ్రంథాలు :**


1. Barnes H E and Teeters N.K. - New Horizons in Criminology
2. Reekless, W.C. - Criminal Behaviour
3. Yilliny, J.K - Criminology and Penology
4. Swetherland E.H. - Principles of Criminology
5. Shaco. C and MC Kay H.D. - Social Factors in Juvenile delinarian
6. Rao, S. Venugopala - Facets of Crime in India
7. Chandra, S - Sociology of Deviation in India

# 3.4 బాలనేరాలు

## 3.4.0 లక్ష్యం :

బాల నేరస్థుల, నేర స్వభావము, ర~ములు, పరిస్థితులు, బాల నేరసిద్ధాంతములు ఇందుకు సంభందించిన బావనలు అయిన కా(గ్రాన్సి మరియు (టాకాన్సి (Vegram by and Virancy) గురించి వివరించుట ఈ పాఠ్యాంశం యొక్క ముఖ్య ఉద్దేశ్యములు.

## విషయసూచిక :

3.4.1 పరిచయము

3.4.2 బాల్యనేరస్థుల వర్గీకరణ

3.4.3 భారతదేశంలో బాలనేరస్థుల స్వభావము

3.4.4 బాలల నేరములను గురించి సిద్ధాంతములు

3.4.4.1 రాబర్ట్ కె. మోర్టన్ యొక్క "ఆవ్యవస్థ" సిద్ధాంతము

3.4.4.2 ఆల్బర్ట్ కె. కొహెన్ యొక్క నేరమందు ఉపసాంస్కృతిక సిద్ధాంతము

3.4.4.3 డేవిడ్ మాజ్గా యొక్క బాలనేరములు మరియు నిర్దేవకమనలేమి సిద్దాంతము

3.4.5 బాల నేరస్థుల న్యాయ చట్టము 1986

3.4.6 నియంత్రణ మరియు నిరోధన విధానాలు

3.4.7 సంగ్రహము

3.4.8 ముఖ్యపదములు

3.4.9 అభ్యాసము

3.4.10 నమూనా ప్రశ్నలు

3.4.11 చదువదగిన గ్రంథాలు

## 3.4.1 పరిచయము :

సంఘము ఎంత ప్రాచీనమో అటువంటిదే ఈ బాలనేరములు. పెద్దవారిచే చేయబడు నేరములకు ఇదయే మూల కారణము అయినందువలన సంఘమునకు పెద్ద సవాలుగా నిలిచినందువలన సంఘములో నేరములను తగ్గించుటకు ముందు ఈ బాల నేరములను అడ్డునిరోదించుటకు ప్రతి ఒక్కరు ప్రయత్నించవలెను. సామాజిక శాస్త్రము, మనస్తత్వ శాస్త్రము, మానసిక విశ్లేషణ శాస్త్రము, నేర శాస్త్రము, సామాజిక సంక్షేమ మరియు శిక్షా శాస్త్రములకు చెందిన శాస్త్రజ్ఞులు మన దేశంలోను, విదేశములలోను బాల నేరస్థులను అదుపులో పెట్టుటకు, అరికట్టుటకు అనేక విధానములను కనుగొని ఉన్నారు. పైన చెప్పిన

విధంగా పెద్దలచే చేయు నేరములకు బాల్యవయస్సులో చేయు నేరములు ప్రవేశ ద్వారములుగా చెప్పవచ్చును. ఒక దేశము యొక్క మంచి భావి పౌరులుగా తీర్చి దిద్దుటకు బాల్య వయస్సులోనే చేయు నేరములను నిరోధించి కట్టడి చేయవలెను.

## బాల్యనేరస్థులు ఎవరు?

పెద్దలకు భిన్నముగా, శారీరకముగా, మానసికముగా, సరియైన పరిపక్వత లేని పిన్న వయస్కులను బాలలు అందురు. అందువలన వీరిలో చాలా మంది ఉద్రేకములకు, ప్రోత్సాహములకు, సులభముగా నేర జీవిత మార్గమునకు మరలుదురు. ఇటువంటి బాలురచే చేయబడు నేరములు ఒక్కొక్కప్పుడు చిన్నవిగాను మరియు నీచమైనవిగాను ఉండును. ఇటువంటి బాలనేరస్థులకు ప్రత్యేకమైన చికిత్సలే కాక అవసరమైన మంచి సలహాలు, ప్రత్యేక శ్రద్ధ మరియు పునరావాసములను ప్రత్యేక చట్టముల ద్వారా ఏర్పాటు చేయవలసిన అవసరము ఉన్నది. బాలనేరస్థుల చట్టము 1986 బాలనేరస్థులకు లేక నిర్లక్ష్యము చేయబడిన బాలుర పట్ల ప్రత్యేక శ్రద్ధ, రక్షణ, విశ్లేషణ, అభివృద్ధి, పునరావాసము కల్పించుటయే కాక వీరికి నడవడిక, మరియు తత్త్వాము గురించి తెలుపుతుంది. ఈ చట్టము ప్రకారము 18 సం॥లోపలి బాలికలు 16సం॥లోపల గల బాలలను "పిన్న వయస్కులు" అని అంటారు.

బాలురు యుక్తవయస్కులకు ఆమోదించని నడత కలిగి నేర చట్టనియమాలకు వ్యతిరేకముగా ఉన్నప్రవర్తన పద్ధతులను బాలనేరములు అని రెక్లెస్ (1956) చెప్పాడు. నిరాశ, నిరాశక్తతో ప్రతి విషయమునకు అలవాటుగా చాలా తీవ్రముగా స్పందించు యువకులే బాల్యనేరస్థులు అని ప్లాంట్ (1970) అభిప్రాయపడ్డారు. ఊహించనివిధంగా ప్రవర్తన విచలితంగా ఉన్నయెడల బాలనేరాలని అని షెల్డన్ నిర్వచించెను. నేరస్థుల నడవడిక, న్యాయస్థానములచే అనుసరించు విచారణ పద్ధతులు, నేరతత్వము, విశ్లేషణ పద్ధతులుల, వ్యక్తిగత అంతస్థు తీర్పు తరువాత సంఘములో లభించు గౌరవము మరియు హక్కులను అనుసరించి బాల నేరస్థులు మరియు ఇతర నేరస్థుల మధ్య తేడాలు ఏర్పడతాయి.

## 3.4.2 బాల్య నేరస్థుల వర్గీకరణ :

నేరస్థుల నడత స్వభావమును బట్టి బాల్యనేరస్థులను ఆరు రకములుగా విభజించవచ్చును(హిర్ష్ 1937)

1) మార్పులేని స్వభావం కలవారు (ఉదా:-చాలా రాత్రి సమయము వరకు ఇంటికి దూరంగా ఉండుట, అవిధేయత మొ॥)
2) బడికి వెళ్ళకుండా తిరుగువాడు.
3) దొంగతనము (చిన్న చిన్న దొంగతనముల నుండి దోపిడీల వరకు)
4) ఆస్తి ధ్వంసం (ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర ఆస్తులు)
5) దౌర్జన్యము లేక హింస (వ్యక్తిగత మరియు ఇతర ఆయుధాలతో దాడి)
6) కామప్రేరిత నేరములు (అస్వభావిక, రతి మరియు మానభంగము)

ఈటన్ మరియు పోక్ (1969) నేర స్వభావములను బట్టి బాల నేరస్థులను 5 తరగతులుగా విభజించారు.

1) చిన్న లేక స్వల్ప (వక్రనడత నుంచి స్వల్పముగా ట్రాఫిక్ నియమాలను ఉల్లంగించుట)
2) తీవ్రమైన ఉల్లంఘనలు (వాహనములు దొంగతనములతో కలిపి)
3) ఆస్తి నేరాలు

4) వ్యసనలోలత (తాగుడు, మాదక ద్రవ్యములకులోనవుట)

5) శారీరక హాని (హత్య, మానభంగము మొ॥)

మానసిన శాస్త్రజ్ఞులు బాల నేరస్థులను వారి యొక్క వ్యక్తి గత స్వభావము, మానసిక పరిణతిని బట్టి 5 రకములుగా విభజించినారు.

1) బుద్ధి మాంద్యత,

2) మానసిక వైకల్యము

3) నరాల బలహీనత

4) పరిస్థితులు

5) సాంస్కృతిక పరమైన

## 3.4.3 భారతదేశంలో బాలనేరస్తుల స్వభావము :

1995 గణాంకాల ప్రకారము బాల నేరస్థులు కూడా పెద్ద నేరస్తుల వలే హత్య, వ్యక్తులను దౌర్జన్యంగా తీసుకొనిపోవుట, చిన్న పిల్లలను దొంగలించుట, మానభంగము, దారిదోపిడి, దోచుకొనుట, ఇంటికి కన్నం వేయుట,దొంగతనము, దౌర్జన్యం చేయుట, నమ్మక ద్రోహము, మోసము, దొంగనోట్లను తయారు చేయుట, మొదలగు నేరములు చేయుచున్నారు. 1995 సం॥ బాల నేరస్థుల పై నేరా శిక్షాస్మృతి ప్రకారు 9,766 నేరములు నమోదు చేయబడినది. ఇది 1994వ సం॥ కంటెను. 14.1 శాతము పెరుగుదలను సూచిస్తుంది. మొత్తము పైన నేరముల సంఖ్య పెరుగుచున్నవి. మోసము (125%) చిన్న పిల్లలను దొంగలించుట, మరియు వ్యక్తులను బలవంతంగా తీసుకొని పోవుట మొదలగునవి. (95.5%) నమ్మక ద్రోహములు, (94.1%) దారి దోపిడీ, (75%) దోచుకొనుట (55.1%) సామూహిక అలజడులు (49.9% మొదలగు నేరములు ఎక్కువ పెరుగుదలను సూచిస్తుంది మరియు 1995 సం॥న 5255 కేసులు ప్రత్యేక మరియు ప్రాంతీయ చట్టముల క్రింద బాల నేరస్థుల పైన నమోదు కాబడినది. 1994 సం॥తో పోల్చి చూడగా, 1995 సం॥న 11.9% తగ్గుదల చూపినది. ఇండియన్ పాస్‌పోర్ట్ చట్టము (73.3%) ఆయుధాల చట్టము (51.3%) నిత్యావసర వస్తువుల చట్టము (40%) జూదముల చట్టము (33.9%) పౌరహక్కుల రక్షణ చట్టము (33.3%) మత్తు పదార్థములు నిషేద చట్టము (21.2%) మొ॥వాటి నేరములు 1995 సం॥ గత సంవత్సరం కంటెను తక్కువగా నమోదు కాగా, విదేశి వ్యక్తుల నమోదు చట్టము (1300%), వరకట్న నిషేద చట్టము (222.2%) మరియు ఎక్సయిజ్ చట్టము (71.7%) పెరుగుదలను చూపినది (భారత దేశంలో నేరములలో 1995)

భారత దేశంలో బాల నేరస్తు సంఖ్యను నిర్ణయించుటలో నమోదు కాబడిన ఆ నేరము అధికార గణాంకములను 2 కారణము వలన పరిగణనములోకి పూర్తిగా తీసుకొనుటకు వీలు లేదని చట్టోరాజ్ (1997) అభిప్రాయపడినారు. సాంఘీకంగా ఇన్ని మార్పులు ఏర్పడినను, మన కుటుంబం, మత, జాతి పరంగా తగిన నియంత్రణ వుండుట మొదటి కారణము, వలస సిద్ధాంతము, త్వరిత పురోగతిని చూపకపోవుటము, బాలల న్యాయసిబ్బందికి, తగిన వృత్తి నిపుణత లేక పోవుట వసతులు లేకపోవుట, ప్రజలలో బాల నేరస్తుల చట్ట యంత్రాంగము గురించి ప్రజలలో సరియైన గుర్తింపు లేక పోవుట 2వ కారణము. ఇందువలన ఏవో కొన్ని తీవ్ర నేరములను తప్ప మిగిలిన బాలలు చేయు నేరములను పోలీసులకు తెలియబడుట లేదు. ఇది గ్రామీణ ప్రాంతములలో ఎక్కువగా జరుగుచున్నవి. అయినప్పటికి ఇతర ఆధారిత సమాచారము లేనప్పుడు అధికార గణాంకములే సమస్యల యొక్క తీరును మరియు తీవ్రతలను మూల కారణములను తెలియచేస్తాయి.

## 1) బాలల చేయు నేరములు :

నేర స్వభావము పెరుగుటకు అనేక పరిస్థితులు కారణ భూతములు అగుచున్నవి.

***1) వ్యక్తిగత పరిస్థితులు :***

**ఏ) మెదడు గాయము మరియు మానసిక మాంద్యము :**

మెదడుకు గలిగిన గాయము వలన మరియు మానసిక పరిణతి లేక పోవుట వలన ఇటువంటి యువకులు తీవ్ర ఉద్రేకతకు లోనైనపుడు, చాలా ఉత్తేజితులుగాను, తమ ఆలోచనలోను అదుపు చేయలేక ఏదో చేయాలనే తీవ్రమైన ప్రేరణ కలిగి వుంటారు. తెలివితేటలు తక్కువగా ఉండుట కూడా నేరపూరిత అలవాట్లుకు కారణమవుచున్నది. ఇటువంటివారు నేరస్వభావం గలవారితో కలిసినప్పుడు ఇటువంటి నేర అలవాట్లకు సులభంగా లోనౌతారు. ఇటువంటి వారు పర్యవసానమును చిన్న చిన్న దొంగతనాలు, చిన్న చిన్న ఉద్రేకపు పనులను, అప్పుడప్పుడు వ్యక్తుల మీద దాడి చేస్తుంటారు.

**బి) నరముల బహీనత మరియు మానసిక కారణములు:**

నరముల బలహీనత మరియు మానసిక రుగ్మతలు నేర నడవడికకు ప్రత్యక్ష కారణము అవుతున్నది. వారు పరస్పర సంబంధాలను ఏర్పరచుకోలేరు. క్షణికమైన ఉద్రేకానికి లోనవుతారు. బాలలలో అధిక కాలము పాటు మానసిక గాయములు అవమానములు, తీవ్ర నిరాశక్తత మొదలగునవి తీవ్రమైన నడవడిక కారణములు అవుచున్నవి పరిశోధనలు తెలుపుతున్నాయి.

**సి) మనోవైకల్య వ్యక్తిత్వము :**

నేర అలవాట్లుగల నేరస్థులలో మనోవైకల్యములు అనగా వీరి ఆలోచనలు తీవ్రముగాను, కోట్లాట స్వభావ, ధిక్కరించు, తమ తప్పులను ఏవిధమైన పశ్చాత్తాపము పడకపోవుట, ఇతర వ్యక్తులతో సన్నిహిత సంబంధము ఏర్పరచుకొనకపోవుట, తమ అనుభవాల నుండి గుణపాఠము నేర్చుకొనకపోవుట, లక్షణముల కలిగి ఉంటారు. వీరు క్షణకాల ఉద్రేకముతో అవసరము లేకపోయినప్పటికి డబ్బులు దొంగలించుట, కార్లను దొంగలించి కాసేపు వాడుకొని ఎక్కడో ఒక చోట వదిలి వేయుట మొదలగు పనులు చేస్తారు. కొన్ని కొన్ని సమయాలలో తమకు లాభము లేనప్పటికి, ఉక్రోషంతో తీవ్రమైన పనులు అనగా ఆస్తులను ధ్వంసం చేయుట వ్యక్తులపై దాడి చేయుట మొదలగునవి చేస్తుంటారు.

**డి)మాదకద్రవ్య దుర అలవాట్లు :**

దొంగతనము, వ్యభిచారము, దౌర్జన్యాలు, మొదలగు నేరాలు మాదకద్రవ్యములు వలన ఏర్పడతాయి. ఈ మాదక వస్తువులను కొనుటకు డబ్బులు లేనప్పుడు మగవారు దొంగతనాలు చేస్తారు. ఇటువంటి అలవాట్లు చిన్న చిన్న నేరములు చేయుటకు ప్రోత్సహిస్తాయి. స్త్రీలైతే ఇటువంటి మాదకద్రవ్యములు కొనుటకుగాను వ్యభిచారిణిలుగా మారుతున్నారు.

***2) కుటుంబ జీవన పద్ధతులు :***

**ఏ) విచ్ఛిన్న కుటుంబాలు :**

తల్లిదండ్రులు విడిపోవడం ఒకరిని ఒకరు వదిలివేయుట, విడాకులు జైలుశిక్ష, తల్లిలేక తండ్రి మరణము ఇత్యాది విచ్ఛిన్న కుటుంబములు నుండి వచ్చు యువకులలో నేర నడవడిక పోకడలు ఎక్కువగా ఉంటాయని పరిశోధనల వల్ల తెలియుచున్నది. తల్లిదండ్రుల మధ్య కలతలు గల కుటుంబములలో పెరుగు పిల్లలలో నేర స్వభావము గల మూర్తిమత్వము కనబడుచున్నది.

**బి) తల్లిదండ్రుల నిరాదరణ మరియు అసమంజస క్రమశిక్షణ :**

తల్లిదండ్రుల ఇరువురుకాని లేక ఏ ఒక్కరైనాగాని పిల్లలను నిరాదరించుట వలన నేరస్థులుగా మారుటకు అవకాశము కలదని 26 మంది తీవ్రమన బాలనేరస్థులలో తేలినది. తండ్రి నిరాదరణకు గురియైన బాలురుని తల్లిదండ్రులు సక్రముగా పెంచకపోయే పరిస్థితినే కారణమని బంధుర మరియు వాల్టేస్ (1963) ప్రతిపాదించారు. వీటితో తండ్రి చూపించు శారీరక కఠినమైన క్రమశిక్షణా పద్ధతులు కూడా కారణములు. ఇటువంటి పద్ధతులు బాలురలో గల ఏహ్యత మరియు తీవ్రమైన నడవడికను పెంచుతాయి.

తల్లిదండ్రుల నిరాదరణ, కఠినమైన క్రమశిక్షణ తండ్రికి మాత్రమే వర్తించదు. తల్లిదండ్రులలో ఏ ఒక్కరు ఈ విధంగా ప్రవర్తించినను తిరుగుబాటు తనము, అబద్ధములు చెప్పుట, దొంగలించుట ఇంటి నుండి పారిపోవుట, ఇతర వివిధ కష్టములు ఏర్పడును (లాంగర్ ఎట్ అల్ 1974, లెఫ్కోవిస్, హ్యూస్మాన్, వాల్డర్ మరియు ఎరాన్ 1973 పబర్సన్ మరియు బెనడి 1973). తల్లి తన బిడ్డ నడవడిక పై తీవ్రమైన కట్టడి ఏర్పచినప్పుడు పెరిగి పెద్దవారైన తర్వాత తల్లిమీద పెంచుకున్న ద్వేషములను సంఘ వ్యతిరేక నడవడిక ఏర్పడునని సింగర్ (1974) పరిశోధన తెలియచేస్తున్నారు.

**3) అస్తవ్యస్తమైన తల్లిదండ్రుల నమూనాలు :**

గ్లూమెక్ మరియు గ్లూయెక్ 1969, అల్మర్ 1971 మరియు బంధూర 1973ల పరిశోధనల మేరకు బాల నేరస్థుల తల్లిదండ్రులు ప్రత్యేకించి తండ్రి యొక్క సామాజిక పర నడతలో అనగా త్రాగుడు, క్రూరత్వము, సమాజ వ్యతిరేక నడత, తగిన వసతలులు కల్పించకపోవుట, చాలా కాలము పాటు ఇంటి నుండి పారిపోవుట, మొదలగునవి కారణములని తేలినది. బాలికలలో నేర ప్రవృత్తిలకు 1) కుటుంబ విచ్ఛిన్న 2) హేతుబద్ధముకాని, తీవ్రమైన తల్లిదండ్రుల క్రమశిక్షణ 3) పిన్న వయస్సులోని శారీరక వాంఛలు మరియు మానసిక పరిణతి లేని తల్లిదండ్రుల మధ్య ఉండు తీవ్రమైన కుటుంబ విభేదాలు కారణములు అవుతాయని ఛ్చార్ఫ్మెన్ మరియు క్లార్క్ 1967 తెలియజేస్తారు.

**4. అవాంఛనీయ బాంధవ్యాలు :**

మూడింటి రెండు వదంతులు నేరములను నేరస్థుల ఇతర వ్యక్తులతో కలసి నేరములు చేస్తారని, మిగిలిన వంతులోనివారు ముగ్గురు నలుగురితో కలసి నేరాలు చేస్తారని హని మరియు గోల్డ్ (1973) తెలుసుకున్నారు. సాధారణంగా నేరస్థుడుగా అతని సహచరుడును ఒకే లింగ వర్గమునుకు చెందిన వారుగా ఉంటారు. ఈ విషయంలో మగవారికంటేను స్త్రీలే ఈ విధముగా ఉండటానికి ఎక్కువ ఇష్టపడతారు.

**సాదారణ సామాజిక సాంస్కృతిక కారణములు :**

*1) విబేదము మరియు తిరుగుబాటు :*

యువకులలో ఏదో ఒక విధముగా విబేదము తిరుగుబాటు తనము సహజముగా ఏర్పడును. కుటుంబం నుండి దూరమవుట వలన ఈ విశాల సంఘంలో సరియైన మార్గ నిర్దేశ్యకులను వెతుక్కొనివారి వద్ద నుండి సరియైన సలహాలు కోసం ఎదురు చూస్తుంటారు. ఇటువంటి సందర్భంలో నేర ప్రపంచములో సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించి వారి వద్దకు చేరుతారు. కొన్ని సందర్భాలలో నిరాదరణకు గురియైన యువకులు తిరుగుబాటు చేసి ఇంటి నుండి వెళ్లిపోయి నేరములే జీవితముగా కలవారితో చేరిపోతారు. యుక్తవయస్కులైన అమ్మాయిలైతే సమీకృత వ్యభిచారం సంఘములలో చేరుతారు. ఇటువంటి ప్రవర్తనలకు పేదరికం అవకాశము లేకపోవుట వివక్షత కూడా కారణముటు అవుచున్నవి.

*2) సామాజిక తిరస్కృతి :*

తక్కువగా చదువుకున్న విద్యావంతులలో తమ చదువుకు తగిన ఉద్యోగములు దొరకక నిరుద్యోగ సమస్యలో కూరుకుపోయినప్పుడు సమాజం నుండి వెలివేయబడినట్లు భావిస్తారు. చదువుల నుండి మధ్యలో విరమించు కున్న వారు నిరుద్యోగ సమస్య వలన తీవ్ర నిరుత్సాహమునకులోనై ఇటువంటి నేరపరమైన కార్యక్రమాలకు పాల్పడగారు.

3) *నేరముఠాల సంస్కృతి :*

నేరస్థుల ముఠాలో చేరక పోతే ముఠా సభ్యుల వలన ప్రాణ హాని కలుగవచ్చునను ఒక భయము ఒక కారణములో ఒకటి. ఇటువంటి ముఠాలలోని చాలా మంది సభ్యులు సంఘము నుండి వెలివేయబడినట్లుగా భావిస్తూ ఉంటారు. ముఠా సభ్యత్వము ఇటువంటి వారికి ఒక విధమైన గౌరమును మానసిక ధైర్యమును ఇస్తాయని స్వతంత్రముగా చేయలేని కొన్ని ఆర్థిక పర నేరములు ముఠాగా ఏర్పడుట వలన చేయవచ్చును. (ఫీల్డ్‌మెన్ మరియు వైస్ ఫీల్డ్1973). బాలికలలో కూడా మనము ముఠా సంస్కృతిని చూడవచ్చును. ముఠా యొక్క నిబంధనలను, నిజాయితీని, క్రమశిక్షణ మరియు అధికారమును పాటించుటకు సిద్ధపడతారు.

*4) అసాధారణ ఒత్తిళ్ళు మరియు ఇతర కారణములు :*

క్లార్క్ 1961 ప్రకారము 500 నేరస్థులు బాలురలో మూడింటి ఒక భాగము తల్లిదండ్రులు మరణము కుటుంబ జీవన విచ్ఛిన్నత మొదలగు తీవ్రమైన ఒత్తిళ్ళు నేర జీవితమునకు ముందు కారణములుగా చెప్ప వచ్చును. బడికి వెళ్ళకపోవుట, తమ సమస్యలను గురించి కష్టముల గురించి ఎక్కువగా ఆలోచించుట ఇవన్నీ కూడా నేర స్వభావములను పురికొల్పు సంఘటనలు గా నిరూపించబడినది. యువకులలో తీవ్ర అసాంఘీక కార్యక్రమాలను పురిగొల్పు తీవ్ర మానసిక ఆందోళనలు కారణములని బర్గ్ మరియు హరిసన్ (1962) అభిప్రాయపడ్డారు.

తిరుగుబోతు తనము :

బాలలు నేరస్థులుగా మారుటకు తిరుగుబోతు తనము మరియు బడికి వెళ్ళక చిల్లరమల్లరగా తిరిగుట ముఖ్యమైన కారణములుగా చెప్పవచ్చును. ఈ రెండు విషయములను గూర్చి చాలాలోతుగా చూడవలసిన ఆవశ్యకత ఉన్నది.

బాలుర చేయు నేరములకు వెనుక గల కారణమైన బాలుర తిరుగుబోతు తనము మరియు కాన్పూర్ ప్రాంతములో ప్రొ॥.ఎస్.ఎస్. శ్రీవత్సవ క్షేత్ర పరిశోధన చేసినారు. "బాల తిరుగుబోతు తనము తల్లిదండ్రుల, సంరక్షణ కర్త అనుమతి లేక ఇంటి నుండి దూరంగా నివశిస్తు తన నడవడికలో వ్యక్తి సామాజిక, అసంఘటితముగా ప్రవర్తించు ఏడు నుండి 18 సం॥ మధ్య బాలురు అని, నిర్వచించెను. శ్రీవత్సవ ఈ తిరుగుబోతులను రెండు పెద్దతరగతులుగా విభజించెను.

**1) పేవ్‌మెంట్లపైన నిద్రించు తిరుగుబోతులు:-**

ఈ పిల్లలు సాధరణముగా దూర ప్రాంతం వారై ఉంటారు. వీరు రైల్వే స్టేషన్లు ప్రాంతాలలో బహిరంగ ప్రదేశములో, పచ్చికబయళ్లలో మరియు పేవ్‌మెంట్ల పైన నిద్రిస్తారు.

**2) రెండవ ప్రధాన తరగతిని & ఉపతరగతులుగా విభజింపవచ్చును.**

ఎ) గృహ బహిష్కృతులు:- తల్లిదండ్రులను పోగొట్టుకొని ఇంటిలో శాశ్వత బంధములను తెంపుకొని వచ్చినవారు.

బి) సాధారణ తిరుగుబోతులు:- వీరు అప్పుడప్పుడు రోజుల తరబడి ఇంటి నుండి పరారు అవుదురు.

సి) తాత్కాలిక తిరుగుబోతులు:- వీరు ఇంటితో సంబంధము కలిగి ఉంటారు. పగలంతయూ తిరిగి రాత్రి వేళలో మాత్రము ఇంటిలో ఉంటారు.

డి) నేర మరియు నీతి బాహ్య గృహములలోని తిరుగుబోతులు:- వీరు తిరుగుబోతు తనము నిర్లక్ష్యము మరియు నేరములు, కుటుంబ గత చరిత్రగా కలవారు.

**తిరుగుబోతు తనము మరియు సంఘము మధ్య గల సంబంధము:-**

బాల నేరస్థుల తిరుగుబోతులుగా కూడుకొను లేక ఒక చోట చేరు ప్రాంతములను శ్రీవత్సవ పరిశీలించును. మురికి ప్రాంతములు, కిక్కిరిసి ఉండు ఇండ్లలో కనీస అవసరములు తీరని యువకులు సాధారణముగా బయట ప్రాంతములలో సమావేశమవుటకు ఎక్కువగా ఇష్టపడతారు. ఇటువంటి ప్రాంతముల వలన నేరాలు వాటి తరగతులను అనుసరించి విభాగములుగా విభజింపబడినది.

1) బయట ప్రాంతములు:-

నదులు, ఉద్యానవనములు, ఆటస్థలములు, మరియు విశాల ప్రాంతములు ఇటువంటి పనులకు అవసరమైన ఎక్కువ సమయము మరియు ప్రదేశము లభించును. తిరుగుబోతులకు మరియు బడికి వెళ్ళని వారు ఈ ప్రాంతములలో చేరి పేకాట మరియు ఇతర పనులు చేస్తుంటారు.

2) రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతములు:-

ఇటువంటి ప్రాంతాలు కూడా తిరుగుబోతులకు సమావేశ కూడలిగా ఉంటున్నవి. ఈ ప్రాంతాలలో జూదము, బిక్షాటన, దొంగతనము, జేబుదొంగతనాలు మరియు లైంగిక దుర్వ్యాపాలు జరుగుతుంటాయి.

3) తాతాల్కిక ప్రాంతాలు:-

వారమునకు, రెండువారములకు ఒకసారి సంత జరుగు ప్రాంతముల వ్యాపారస్తులను వినియోగదారులను ఆకర్షిస్తుంటాయి. ఇటువంటి ప్రాంతాలు తిరుగుబోతులకు ఆశ్రయం కల్పించడం వలన అంగళ్ళలో దొంగతనాలు, చిన్న చిన్న మొత్తాల్లో దొంగతనాలు మరియు దొంగలించిన వస్తువుల వ్యాపారాలు జరుగుతుంటాయి.

4) శాశ్వత వ్యాపార కూడలి ప్రాంతాలు:-

శాశ్వత వ్యాపార కూడలిలో దొంగతనాలు, జేబు దొంగతనాలు, దుకాణాలలో దొంగతనాలు మరియు ఆవారాగా తిరుగుటకు అనుకూలమైన ప్రదేశాలు.

పైన చెప్పినవే కాక తిరుగుబోతులు మత్తు ద్రవ్యాల ప్రభావంతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతుంటారు. గంజాయి, భంగు, బీడి, సిగరెట్లు, సర్వసాధారణలు చాలా మంది రకరకాల మత్తు పదార్థములను తీసుకొనుటకు అలవాటుగా పడతారు. పట్టణ, గ్రామీణ ప్రాంతా యువకులకు పొగాకు(గుట్కా) నములుట సాధారణ అలవాటైనది. వీటితో బాటు తిరుగుబోతు బాలనేరస్థులు దొంగ వ్యాపారము మరియు నిషేదిత వస్తువుల దొంగ రవాణా చేస్తుంటారు.

*బడికి వెళ్ళక చిల్లరమల్లరగా తిరుగుట:-*

బాల నేరస్థుల నేర జీవితంలో బడికి వెళ్ళక చిల్లర మల్లరగా తిరుగుటక నేరమును చేయుటకు అవసరమైన ప్రాథమిక విద్యలాంటిది అని ఎలియెట్ రియు సెరిల్ అను వారు అభిప్రాయపడ్డారు. 1951వ సంవత్సరములన రాజనాథ్ కన్నా అనువారు

లక్నో విశ్వవిద్యాలయంలో పరిశోధక వ్యాసమును సమర్పించుటకు " బడి మరియుఉ చిల్లర మల్లరగా తిరుగు బాలురు " అను విషయమును ఎంచుకొనెను. 6 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు వారు బడి సమయములలో ఉద్దేశ్యపూర్వకంగా గాని లేక అదే విధమైన మనస్తత్వం కలవారి ప్రోద్బలం చేతగాని లేక ఇతరుల ప్రోత్సాహముమైన గాని బడిపరిసర ప్రాంతములలోనే బడి సమయములో తిరుగుతూ లేక ఒకటి, రెండు తరగతులకు హాజరు వేసుకొని తర్వాత సరియైన కారణములు లేక మిగతా సమయములను ఎగొట్టువారు అని ఖన్నా గారు అభిప్రాయపడినారు.

1) సరియైన బోధనా పద్ధతులు లేని వ్యావిధానం

2) ఇంటి వాతావరణము సరిగా లేకపోవుట

3) సావాస దోషము మరియు తన పై వాళ్ళను అనుకరించుట

4) ఆటలపైన ధ్యాస ఉంచుట

5) బడిలో విధించు శిక్ష నుండి తప్పించుకొనుటకు చేయు ప్రయత్నము

6) ఇంటి పని అనగా ఇంటిలో చదువుట యందు అనాశక్తి మొదలగునవి ముఖ్య కారణములు అగుచున్నవని ఖన్నా (1951) తెలియపరిచినారు.

సాధారణముగా ఇటువంటివారు సుఖాలు అనుభవము కొరకు బడులను వదలి వెలుతుంటారు. దుర్మార్గులతో చేరుట, వారితో కలసి నేరములు చేయుటలో ఒక విధమైన ఉత్తేజితమును పొందుతారు. రాను రాను ఇటువంటి ఉత్తేజిత అనుభవములు వివిధ రకములైన నేరములు చేయుటకు మొదలై తర్వాత నేరమయ వ్యక్తిగా మారిపోతాడు. శ్రీ ఖన్నా (1951) ఇటువంటి వారిని మూడు తెగలుగా విభజించినారు.

***1) యథాలాపముగా బడిని ఎగొట్టువారు :***

సాదారణముగా స్కూల్లలో జరుగు అసంతృప్తికర పరిస్థితులలో నుండి తప్పించుకొనువారు ఉంటారు. బడి సమయాలలో బడి బయట తిరుగుటలో ఒక మానసిక ఆనందమును పొందుతారు. ఇటువంటి వారు తగిన సూచనలు పర్యవేక్షణ ఉంటే మార్చవచ్చును. నిర్లక్ష్యము చేస్తే బడికి వెళ్లని తిరుగుబోతుగా మారుదురు. సక్రమముగా శిక్షణ ఇచ్చిన సరియైన మార్గములో తిప్ప వచ్చును.

***2) అలవాటైన బడిదొంగ :***

ఇటువంటి వ్యక్తి బడిని వదిలి తన స్నేహితులతో ఇతర గుంపుతో చేరి యథాలాపముగా అప్పుడప్పుడు బడిని ఎగొట్టు వారిని కూడా ప్రభావితం చేయచుండును. లోపభూయిష్టమైన అనగా అపవిత్రమైన భాషను ఉపయోగించుట వీరి సాధారణ లక్షణము.

***3) బడి ఎగొట్టు నేర ప్రవృత్తి :***

ఇంటి నుండి పారిపోతూ బడికి వెళ్ళకుండా అలవాటుగా తిరిగి వీరు మార్చుటకు చాలా కష్టమైన వారు. వీరికి ఉపాధ్యయులన్న గౌరవం ఉండదు. శిక్షలు విధించినప్పుఉడు వీరు ఎదిరించుట లేక కక్ష సాధించువారు. కఠినమైన శిక్షలు వీరి పై ఏ విధమైన ప్రభావము చూపలేదు. ఇతను ముఠాలతో కలసి తిరుగుట˘ ఇష్టపడతాడు కాని ఎప్పుడు ఒంటరిగా ఉండడు. వీరిలో ముఠా నాయకత్వ లక్షణాలుంటాయి. ధైర్యము, ఇతరుల విషయములలో జోక్యం చేసుకొనుట, కక్షసాదించుట, వాచాలత్వము తన గురించి డంభములు పలుకుట, సాహసములు చేయుట వీరు ఎక్కువగా ఇష్టపడతారు.

### *3.4.4 బాలల నేరములను గురించి సిద్ధాంతములు :*

3.4.4.1 <u>రాబర్ట్ కె. మోర్టన్ యొక్క "అవ్యవస్థ" సిద్ధాంతము:-</u>

సంఘములోని వివిధ రంగముల లోను ఒత్తిడిల వలన కొంత మంది వ్యక్తులు సిద్ధాంతములకు అనువర్తనంగా మొదట వీరు కొన్ని లక్ష్యములు కలిగియుంటారు. రెండవది లక్ష్యములను సాధించుటకు కొన్ని మార్గములు నిర్దేశింపబడుతాయి. ఈ మనుష్యులు సంఘములలోనికి వివిధ స్థాయిలలో యుండుట వలన తమ లక్ష్యములను చేరుటకు సరైన అవకాశము ఉండదు. ఈ పరిస్థితులు మనిషి ఏదో విధముగా తమ లక్ష్యమును సాధించుటకు ప్రయత్నించుచుండును. మోర్టన్ ప్రకారము ఈ విధమైన అసమాన్యతయే కొంతమంది అనను వర్తనులుగా మారడానికి ప్రేరేపించును అమెరికా దేశము యొక్క సమాజమును ఉదహరిస్తూ ఏదో విధంగా విజయసాధన ముఖ్యముగాని ఆమోదయోగ్యమైన విధానము ముఖ్యముకాదు అని మొర్టన్ తెలియజేసెను. విజయసాధనకు ఏదో ఒక విధమును పాటించుటయే గాని సరియైన విధివిధానములను పాటించుట ముఖ్యంకాదు. ఈ విధము పేకాటతో పోల్చవచ్చును. కొంత మంది ఆటగాళ్ళకు ఆటను గెల్చుటయే ముఖ్యముగాని ఏ విధముగా గెల్చినా అనునది ముఖ్యముగాదు. ఎప్పుడైతే నియమాలు వదిలి వేయడం జరుగుతుంలో అప్పుడు అనియతి అవ్యవస్థ ఏర్పడుతుంది.

కాని ఈ విధానములకు అలవాటుపడిన వ్యక్తులు వివిధ పద్ధతులులలో అనియతకులోనుకారు. సంఘములో వీరి యొక్క అంతస్తు బట్టి వీరి విధానములు ఏర్పడతాయి.

సూథర్ లాండ్ యొక్క "భిన్నత్వ సహవాసము" సిద్ధాంతము :

1939వ సంవత్సరములో నేర తత్వ శాస్త్రములో " భిన్నత్వ సహవాసము " సిద్ధాంతమును ప్రతిపాదించి. సూదర్ లాండ్ ప్రసిద్ధి చెందారు.. ఉన్నతస్థాయి వ్యక్తులచే చేయబడు నేరాలు పై సూథర్ లాండ్ చేసిన పరిశోధనలు ఇతనికి గుర్తింపు తెచ్చినాయి. వ్యక్తులతో ఏర్పడు పరస్పర సంబంధాలు, జ్ఞాన ప్రసారము వలన అనేక రకములైన నేరములను అభ్యాసించవచ్చు. సంఘములోని అనేక అవాంచనీయ పరిచయాలు ఒక వ్యక్తిని ప్రభావితుల్ని చేస్తాయి.ఈ సమయములోనే నేరమయ ప్రవర్తనకు లొంగిపోయి నేరస్థులుగా మారుచున్నారు. దీనినే సూథర్‌లాండ్ భిన్నత్వ కలయిక సహవాసము అని చెప్పెను. నేర ప్రవృత్తిని రెండువిధాలుగా విభజింపవచ్చును. 1. ఈ పరిస్థితుల కారణములు, 2. వంశపారంపరమైనది లేదా చరిత్రాత్మకమైనది. సూదర్ లాండ్ యొక్క సిద్ధాంతము ఈ వర్గానికి చెందినది. పరిస్థితుల వలన గాక, తన అభ్యాసము వలన ఏర్పడిన వైఖరి మరియు నమ్మకము వలన నేరములు చేయుటకు ఇష్టపడుదురని సూదర్‌లాండ్ అభిప్రాయపడినారు.

తొమ్మిది విషయాలపై ఆధారపడి తన "భిన్నత్వ సహవాస" సిద్ధాంతమును సూదర్‌లాండ్ ప్రతిపాదించెను. అవి:

1) నేర నడతను నేర్చుకొనబడుతుంది.

2) ఇతర వ్యక్తులతో కలసి పరస్పర సంబంధాలలో, అభిప్రాయములను పంచుకొనుట వలన నేర నడతను నేర్చుకొనుట.

3) సన్నిహిత వ్యక్తులతో కలిసి తిరుగుట వలన నేర నడతను నేర్చుకొనుట.

4) నేర ప్రవర్తనను నేర్చుకొనుటలో నేరములు చేయు విధానములు ఇందులో సులభ మరియు క్లిష్ట పద్దతులు, నిర్దేశిత మార్గములు, ఉద్దేశ్యములు, సహజసిద్ధ ఉద్రేకాలు, వైఖరులు ఉంటాయి.

5) చట్ట నిర్వచనములోని అనుకూల, ప్రతికూల విషయాలనుబట్టి ప్రేరణలు, ఉద్రేకములు నిర్ధేశించబడతాయి.

6) చట్ట ఉల్లంఘన ప్రతికూల అంశముల కంటె చట్ట ఉల్లంఘనకు అనుకూల అంశములు తెలసుకొనుట వలన ఒక వ్యక్తి నేరస్థులుగా మారుచున్నాడు.

7) తరచుగా సంభవించుట, కాలపరిమితి ప్రాముఖ్యత ప్రాధాన్యతలనుబట్టి భిన్నత సహవాసము మారుతుంది.

8) సాధారణ అభ్యాసములోని పద్ధతుల మాదిరిగానే నేర ప్రవర్తన అభ్యాసము యొక్క ప్రక్రియ జరుగుతుంది.

9) సాధారణ అవసరములకు, విలువలకు నేర ప్రవృత్తి వివరణ చేస్తుంది. అదే సాధారణ అవసరములకు విలువలకు నేర ప్రవృత్తి అవసరం లేదని సూదర్‌లాండ్ చెప్తారు. (సూదర్ లాండ్ 1947)

"భిన్నత్వ సహవాసము నేర స్వభావమునకు కారణమని భావించిన ఎడల పెద్ద నేరస్థలందరు నేర తత్వ శాస్త్ర అధ్యాపకులగాను, జైలు అధికారులుగాను, జైలులో మత బోధకులుగాను ఉండవచ్చును. ఏల అనిన వారు ఎల్లప్పుడు వివిధ నేరస్థులతో కలిసి యుందురు" అని గ్లూయెక్ (1956) తన వ్యాసములో విమర్శించినారు. "సహవాసము" లేక "స్నేహము" అను సిద్ధాంతము, దానియొక్క ప్రాముఖ్యత, తీవ్రత సమయము, సంబంధ భాంధవ్యములను, ఏదో ఒక సిద్ధాంతము అనుసరించి పరీక్షించుట చాలా కష్టము, రీడ్ (1974) అను శాస్త్రజ్ఞుడు నేర స్వభావమును వివరించుటకుగాని, లేక ముందుగగా ఊహించి చెప్పుటకు సాధ్యపడదని వాదించెను మరియు అమలు చేయలేని భిన్నత్వ సహవాసము సిద్ధాంతములు మొదలగునవి నేరతత్వ శాస్త్రమును ప్రత్యేక శాస్త్రీయ పద్ధతిలో అభివృద్ధి చేయుటకు పెద్ద ఆటంకములుగా ఏర్పడునని కూడా విమర్శలు కలదు. నేరమయ నడవడికకు ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వము, శారీరక మానసిక విషయములు కూడ అవసరమగునని. సూధర్‌లాండ్ మరచినారని తప్పన్(1960) అభిప్రాయము. వ్యక్తుల కలయికలు కలిసేవారిపై ప్రభావముంటుందను సూదర్ లాండ్ అభిప్రాయముతో ఏకీభవిస్తు దీనితోబాటు పుట్టుకతో ఏర్పడు లక్షణములు, పరిసర ప్రాంత ప్రోత్సాహములు కూడ కారణములుగా చెప్పవచ్చునని కాడ్‌వెల్(1956) అభిప్రాయపడెను.

### *3.4.4.2 ఆల్బర్ట్ కె. కొహెన్ యొక్క నేరమయ ఉపసాంస్కృతిక సిద్ధాంతము:-*

నేరమయ ఉప సంస్కృతి సందర్భంగా నేరమయ నడవడికను గురించి కూలంకుషంగా వివరించిన ప్రథమ వ్యక్తి అల్బర్ట్ కె.కొహన్, నేర నడవడికను గురించిన వివరణ 1950 సంవత్సరములో అమెరికా దేశములో ప్రాధాన్యత పొందినది. బాలలచే చేయు నేరములు సామూహిక పరమేగాని, వ్యక్తిగత సంఘటన కాదని కొహెన్ చెప్పెను. క్రింది స్థాయి కష్టజాతి పిల్లలలో సరియైన విద్యా విధానము లేక పోవుట వలన , వారి మనస్సులలో ఈ విధమైన ఆలోచనలు రేకెత్తుటకు ప్రధాన సంస్కృతి కారణమని తెలియచేసెను. పేదరిక సంస్కృతిలో కొట్టుమిట్టుకొన్నను క్రింది స్థాయి కష్ట జీవుల పిల్లలు ప్రధాన సంస్కృతిలో విజయ లక్ష్యము కోరుకుంటారు. కాని చదువు విషయములో అపజయము పొందుట వలన కోరుకున్న అంతస్తు మంచి ఉద్యోగ అవకాశములు తక్కువగా ఉంటాయి. అందువలన ఒక విధమైన నిరాశకు గురియై వున్నత తరగతి సిద్ధాంతములను విలువలను వ్యతిరేకిస్తారు. సాధారణ విలువలకు భిన్నముగా నిరుపయోగమైన, వ్యతిరేక విలువలను, సాధారణ విలువలను విరుద్ధంగా పెంచుకుందురు. ఈ విలువల కారణంగా నేర ఉప సంస్కృతి ఏర్పరచుకొని, సాంఘిక వ్యతిరేక పనులు చేస్తూ తమలో తామే పోటీపడుతుంటారు. నేర మయ ఉపసంస్కృతిలోనే తమ స్వంత సిద్ధాంతములను ఏర్పరచుకొని వీటి ద్వారా తమ వారి మధ్య తాముకోల్పోయిన అంతస్థ తారతమ్యమును అనుభవించెదరు. నేరమయ ఉపసంస్కృతి ప్రధాన సంస్కృతిని వ్యతిరేకించుటయేగాక, సదరు సంస్కృతిని వ్యతిరేకపరుస్తారు. నేర మయ సంస్కృతి ప్రధాన సంస్కృతికి వ్యతిరేక దిశ అనగా తలక్రిందలుగా అనుసరించును. ఈ నేరమయ ఉప సంస్కృతికి బాల నేరస్తులు దొంగతనము, తిరుగుబాటుధోరణి, బడికి వెళ్ళకుండా మొదలగు పనులలో గొప్ప విలువలు ఆపాదిస్తూ ఉంటారు. నేరస్తులు ఇతరులకు హాని చేయు ఉద్దేశ్యము, ఇతరులకు జరుగు అసౌకర్యముల వలన గొప్ప ఆనందమును పొందుతుంటారు. బాల నేరస్తులు ఈ విధమైన నేరములు చేయుట వలన

తమ తోటివారి మధ్య గొప్ప గౌరవము గుర్తింపును పొందుతుంటారు. దొంగతనము అనునది ప్రధాన సంస్కృతి అనుసరించు విధనముగాక, వైబవము, అసమాన నైపుణ్యము, అంతులేని తృప్తిని కలిగించు గొప్ప కార్యముగా భావించబడును అని కొహెన్ సెలవిచ్చెను. సాంఘిక నిర్మితి ఒత్తిడి వీరిని ప్రక్కదోవ పట్టించునని తెలియజేసెను మరియు నేర మయ ఉప సంస్కృతి ఒత్తిడిలు ప్రక్కదోవలు బట్టు విధానములను బలపరచును.

### *3.4.4.3 డేవిడ్ మాజ్గా యొక్క బాలనేరములు మరియు నిర్దేవకమనలేమి సిద్ధాంతము:-*

బాలనేరములు గురించి మాజ్గా (1964) అను అమెరికా శాస్త్రవేత్త 1960 సంవత్సరములో అనేక వ్యాసములు రచించెను. ఇతను నేర సంకల్పమును గురించి ఉద్ఘాటించెను. ఒకే వాతావరణములో ఉండు బాలురలో నేర సంకల్పము ఈ సంకల్పమువలన కొందరు బాలనేరములకు పాల్పడతారు. అదే పరిసరాలలో మిగతవారు నేరములు చేయరు.

సైక్స్(1962) లో కలసి వ్రాసిన “తటస్థ విధాన పద్ధతులు మరియు నేర సిద్ధాంతములు” అను వ్యాసములో మాజ్గా బాల నేరస్తులు మరియు ఇతర యువకుల మధ్య గల పోలికలను గురించి వివరించెను. ప్రధాన సంస్కృతి విలువలకు వ్యతిరేకముగా నేరమయ ఉపసంస్కృతి బాల నేరస్తుని నిర్దేశిస్తుంది అను కొహెన్ సిద్ధాంతమును ఇతడు వ్యతిరేకించినాడు. నేర ఉప సంస్కృతి ప్రధాన సమాజ విలువలను వ్యతిరేకిస్తుందనే భావనను ఇతడు ఒప్పుకొన లేదు. చాలా మంది బాల నేరస్తులు తమ నేరములను గురించి సిగ్గు మరియు తప్పును ఒప్పుకొనుట వలన, వీరు ప్రధాన సాంఘిక వ్యవస్థకు పాక్షికముగా కట్టుబడియుంటారని మాజ్గా వాదించెను. ప్రక్కదోవ నడత ప్రధాన సంస్కృతి సిద్ధాంతములను, విలువలను వ్యతిరేకించుట వలనగాదు గాని “తటస్థ విధానములు” గా పిలువబడు అనేక క్షమాపనలు, సమర్థనలు ప్రక్కదోవ బట్టుటకు కారణముల వలన నేరనడత సంభవించునని తెలియజేసెను. ఇటువంటి తటస్థ విధనముల వలన బాలనేరస్థులు తమ తప్పులు ఏమియు లేదని, తప్పులన్నీయు తమ తల్లిదండ్రుల, తమ పెరుగు వాతావరణమునదే అనియు తన చేష్టల వలన ఇతరులకు నష్టము కలుగుతుందని అంగీకరించని తెలియజేసెను. ఉదాహరణకు దొంగతనము చేసిన వ్యక్తి తన సంతోషముగా తిరుగుటకు కారు కాసేపు వాడుకోవడానికి తీసుకొన్నాను గాని దొంగతనము చేయలేదని తాము చెప్పినది తప్పు కాదని వాధిస్తారు. తప్పుడు వ్యాపారస్తుని పైన స్వలింగపరులపైన చేయు దౌర్జన్యము ఖఠినమైన న్యాయం అని సమర్ధించుకొంటారు. వీరి దృష్టిలో పోలీసులు లంచగొండియులుగాను, ఉపాధ్యాయులు అన్యాయపరులు మరియు ధంబాచార్యులగను కనబడుదురు. చట్టమును ఉల్లంఘించుట తన కొరకు గాదనియు, తన కుటుంబమునకు లేక తన స్నేహితుల కొరకే అని వాదిస్తారు. ( హరలంబూస్ మరియు హెరాల్డ్ 1990 పేజీలు 423)

### *3.4.5 బాల నేరస్థుల న్యాయ చట్టము 1986 :-*

బాల నేరస్థులను పట్టు పరిస్థితులలోను పోలీసు జైళ్ళలో నిర్భందించక, వారి అభివృద్ధిఇ కోసం పాటు పడే సేవా సంఘములు, న్యాయ వ్యవస్థకు మధ్య సమన్వయము కొరకు మరియు సంఘములో సరిగా ఇమడని, తల్లిదండ్రులచే నిర్లక్ష్యము చేయబడిన బాలుర క్షేమము కొరకు ఏర్పడిన బాలనేరస్థుల న్యాయ చట్టము ఇతర బాలల చట్టములను తొలగించి, 2-10-1987వ సంవత్సరమున అమలులోకి వచ్చినది.

ఈ చట్టము యొక్క ఉద్దేశ్యములను చట్ట ఉపోద్ఘాతము ఈ విధముగా నిర్వచించుచున్నది.

“నిర్లక్ష్యము చేయబడిన, లేక బాలనేరస్థుల గురించి విచారణ మరియు వారి జాగ్రత్తలు, సంరక్షణ, అభివృద్ధి మరియు పునరావాసము ఏర్పరచుట కొరకు ఈ చట్టము” చేయబడినది.

బాల నేరస్థుల న్యాయ చట్టములోని క్రొత్త అంశమును గురించి ఛట్టోరాజ్(1997) ఈక్రింది విధముగా విరించెను:

1) బాలనేరస్తులకు నిరాదరింపబడిన వారి అందరికి వయస్సు పరిధి దేశమంతటా ఒకే విధంగా వివరించెను (16 సం॥లోపు బాలురు, 18 సం॥లోపు బాలికలు)

2) నిర్లక్ష్య బాల నేరస్తుల నిర్వచనము స్పష్టముగా ఉంచుట.

3) రిమాండు సమయము నుండి బాలనేరస్థులను తరగతులుగా విభజించారు.

4) నిర్లక్ష్య బాల నేరస్తుడిని బోర్డు ఎదురుగా త్వరగా హాజరు పరచుట

5) బాల నేరస్తున్ని ప్రత్యేక పాఠశాలకు పంపుటకు, సముచిత సంస్థల యొక్క రిపోర్టును త్వరితం చేయుట.

6) బాలల కేసులను త్వరితముగా విచారణ పూర్తి చేయుట

7) బాల నేరస్తుల పై చేయు నేరములకు శిక్షను కఠినంచేయుట.

8) బాలనేరస్తుని సరయైన వ్యక్తి లేక సంస్థ పర్యవేక్షణకు పంపుట

9) మదక ద్రవ్యములకు అలవాటైన బాల నేరస్తులకు సంస్కరణ ప్రదేశములకు పంపుట.

10) సలహా సంఘమును ఏర్పాటు చేయుట.

11) ఉద్యోగేతరపర్యవేక్షక సందర్శకులను నియమించుట.

నిర్లక్ష్యము చేయబడిన బాలురు నేరస్థులుగా మారకుండుట, నేరస్థులుగా మారిన బాలురు ఈ చట్ట పరిధిలోకి వస్తారు. బాల నేరస్తులు, భిక్ష మెత్తుట, వ్యభిచారము మరియితర నేరములు చేయకుండా, సంస్కరింపబడుట ఈ చట్టము యొక్క లక్ష్యము - ఇందు కొరకై ఈ చట్టము.

1) బాల నేరస్తుల అభివృద్ధి సంస్థ మరియు బాల నేరములు విచారించు ప్రత్యేక న్యాయస్థానములు

2) పర్యవేక్షణ గృహము బాల నేరస్తుల గృహమును ఏర్పాటు చేయబడినది.

బాలనేరస్తుల చట్టము నిర్లక్ష్య చేయబడిన బాల నేరస్తులకు కట్టడి చేయుటకు అనగా వీరిని గుర్తించుట, విచారణ, సంస్కరణ, పునరావాసము మొదలగు వసతులను విస్తారముగా చేయబడినది. మన దేశములో 1994-05 మద్య 116 బాల నేరస్థులు న్యాయ స్థానములు. 139 బాలనేరస్తుల సంక్షేమ సంస్థలు 280 పర్యవేక్షణ గృహములు. 251 బాలల గృహములు, 36 ప్రత్యేక గృహములు. 46 చికిత్సానంతర రక్షణ సంస్థలు పని చేస్తున్నాయి. ఇవిగాక రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయముతో 33 పర్యవేక్షక గృహములు. 74 బాలల గృహములు 700 నిరాదరణ బాలల గృహములు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యమును నడుచు చున్నది. 31.12.1994వ తేదీనాటికి మన దేశములో ముందు ఇటువంటి 613 సంస్థలలో 32,162 మంది(457 బాలుర సంస్థలు మరియు 156 బాలికల సంస్థలు) ఉన్నారు. (చట్టోరాజ్ 1997 పేజీ 7)

బాల నేరస్తుల కేసులను విచారించుటకు బాల నేరస్తుల న్యాయ స్థానము ఏర్పడినది. బాల నేరస్తుల సంక్షేమ సంస్థ వదలి వేయబడిన, లేక నిర్లక్ష్యము చేయబడిన బాలురను ఆదరిస్తుంది. పర్యవేక్షణ గృహములు, బాల నేరస్తుల పై న్యాయ స్థానములలో, బాల సంక్షేమ సంఘము ఎదురుగా ఉన్న కేసును విచారణ పూర్తియగునంత వరకు తాత్కాలిక వసతి ఏర్పాటు చేస్తాయి. బాలల గృహములు లేక ప్రత్యేక గృహములు కేసు విచారణ పూర్తైన నిర్లక్ష్యం చేయబడిన బాల నేరస్తులకు అవసరమైన నివాసంను, చదువు కొనుటకు తగిన వసతులు, చేతివృత్తుల శిక్షణ మొదలగునవి చేస్తాయి. ఈ గృహములో ఉండువారు పూర్తిగా సంస్కరించుటకు, అభివృద్ది చెందుటకు అవసరమైన కనీస అవసరాలను ఏర్పాటు చేస్తాయి. ఇంతేకాక చట్టంలోని 21వ

సెక్షన్ ప్రకారం ఒక బాలనేరస్థుడు నేరము చేసినప్పటికి మంచి నడత చూపినట్లుగా బాలనేరస్థుల న్యాయస్థానం భావించినట్లైతే అటువంటి వారిని తాత్కాలికంగా విడుదల చేసి ఎవరైనా తండ్రిలేక సంరక్షణకర్త లేక అనువైన వ్యక్తి పర్యవేక్షణలో పూచికత్తుపై కానీ లేక పూచికత్తు లేకనే బాండు రాయించుకొని సదరు బాలుని మూడు సంవత్సరములు వరకు సదరు వ్యక్తి ఆ ధీనంలో ఉండవచ్చు.

### *3.4.6 నియంత్రణ మరియు నిరోధన విధానాలు :-*

బలహీనమైన ఆరోగ్యం, శారీరక అంగవైకల్యం, జైవికలోపాలు, గ్రంధులకు సంబంధించు లోపాలు, మానసిక వైకల్యం, మనోరుగ్మతలు, అవయవ కదలికలు సరిగా లేకపోవుట, అభద్రత, అదుపు చేయలేని శారీరక వాంఛలు, నరములు బలహీనత వల్ల నడవడికలు నేరమయ నడత అభివృద్ధి చెందుటకు కారణాలని అనేక మంది శాస్త్రజ్ఞులచే చెప్పబడినది. నిర్లక్ష్యం లేక తల్లిదండ్రులచే నిరాధారణ, స్నేహితులు మరియు సన్నిహితులు, విచ్ఛిన్న కుటుంబ అసాంఘిక కార్యకలాపాలు, కుటుంబ సభ్యుల యొక్క నేర విధానాలు, ఇరుగుపొరుగు మరియు నేరస్థుల గుంపులతో సావాసం మొదలగునవి కూడా నేరములను పెంపొందింప చేస్తాయి. పేదరికం దుష్ట సాంగత్యం, సరైన చదువు లేకపోవుట, బడికి ఎగ్గొట్టుట, తిరుగుబోతు తనం, ఆరోగ్యపర వినోదము లేకపోవట, రేడియో, టెలివిజన్, వార్తా పత్రికల వలన ఉత్తేజమగుట, నేరకథలు, హాస్య పుస్తకాలు, చలన చిత్రాలు కూడా నేరమయ వ్యక్తిత్వంను ప్రభావితం చేస్తాయి. ఇటువంటి అంశాలు బాలనేరస్థులపై తమ ప్రభావం చూపకుండా ఉండుటకుగాను మరియు ఈ క్రింది విధానాలను అనుసరిణీయాలు.

ప్రజా సంస్థలు మరియు

1) ప్రభుత్వేతర వ్యక్తుల యొక్క సామూహిక కార్యక్రమాలు:-

ప్రజా సంస్థలు మరియు ప్రభుత్వేతర సంస్థలకు చెందిన చిత్తశుద్ధి కలిగిన వ్యక్తులు ఇటువంటి నిరోధక చర్యలకు అవసరం. బాల నేరస్థులను నిరోధించుటకు మరియు అదుపులో పెట్టుటకు బదులు, తల్లిదండ్రులు చెప్పు పాఠములు, ఉపాధ్యాయ సంఘాలు, యువ సంఘాలు, సంఘ కార్య సంస్థలు (వై.యం.సి.ఎ., వై.డబ్ల్యూ.సి.ఎ., వై.ఎం.హెచ్.ఎ., బాలస్కౌట్) బాలికల స్కౌట్‌లు, బాల నేరస్థుల న్యాయస్థానాలు,పర్యవేక్షణాధికారులు, సాంఘిక కార్యకర్తలు, పోలీసు అధికారులు మొదలగువారు కీలక పాత్రను పోషించవచ్చు.

*1) సంస్థలలోని ఉద్యోగస్థులును సభ్యులకు శిక్షణ*

నేరాలను నిరోదించటానికి, నియంత్రించటానికి నియమించిన సభ్యులకు శిక్షణ ఇవ్వటం వలన నేరాలను నిరోదించవచ్చు. బాల నేరస్తుల మార్గదర్శక నేరాలను అదుపు చేయుటలో ఉత్సాహముగా పాల్గొనవలెను.

*2) బాల మార్గదర్శ సంస్థలను స్థాపించుట :-*

తీవ్ర సంఘర్షణ మరియు దోవ తప్పిన పిల్లలకు సరియైన మార్గదర్శక, మానసిక పరిణతి కలుగజేసే సంస్థల అవసరము. సంఘ సేవకులు మానసిక శాస్త్రజ్ఞుల సహాయముతో ఇటువంటి కార్యక్రమములను ఏర్పాటు చేయటవలన భవిష్యత్తులో బాల నేరస్తులకు తగ్గించ వచ్చును. సేవా సంస్థల సహాయముతో బడులలో ఈ విధమైన పిల్లలను గుర్తించవచ్చును.

*3) కుటుంబ విద్య:-*

బాలురుకు సరియై విద్య పర్యవేక్షణ లేకపోతే బాల నేరస్తులుగా మారుతున్న విషయమును తల్లిదండ్రులకు వివరించవలెను. ఈ విషయమున తల్లిదండ్రులకు సరియైన అవగాహన ఏర్పరచవలెను.

*4) వినోద సంస్థలను ఏర్పాటు చేయుట:-*

బాల నేరస్థులను అరికట్టుటలో వినోద సంస్థలన ఏర్పాటు చేయుట చాలా అవసరము. ఇందుకు ఆటల పోటీలు, ఆటస్థలములు, సంగీత సమ్మేళనములు, నాటకములు బొమ్మలాటలు మొదలగునవి ముఖ్యమైనవి. ఇంతేగాక యువకుల ఉత్సాహముతో పాల్గొను సాంఘిక కార్యకలాపాలకు ఏర్పాటు చేయుట ముఖ్యము.

5) బలహీనవర్గాల బాలలకు సహాయము : పేదవారి పిల్లలకు సహాయము ద్వారా ఈ పేదవారి పిల్లలు బాలనేరస్తులుగా మారే అవకాశము తక్కువగా ఉంటుంది.

*6) ప్రచారము:-*

వార్తా పత్రికలు, రేడియో, టెలివిజన్, చలన చిత్రములు, బాల నేరములను గురించి బాల నేరస్తుల అనుభవములను ప్రచారము చేయుట వలన ఇతర బాలురను నేరమయ జీవితమునకు మరలకుండా చేయవచ్చును.

ముత్తుస్వామి(1999 పేజి 67) ఈ క్రింది 10 సూత్రములను ప్రతి పాదించెను.

1) బాలనేరస్తులను దయతో చూడవలెను.

2) స్నేహ పూరితముగా యుండుట.

3) దృఢత్వము

4) వీలయితే బాలల సమస్యలను తెలుసుకొనవచ్చును.

5) వీలయినంత వరకు బాలుర యొక్క నమ్మకము, గౌరవము పొందవలెను.

6) నేటిబాలురే రేపటి పౌరులు

7) మన దృక్పథము సహాయపడేవిధంగా ఉండవలె

8) బాల నేరస్తుడు అను ముద్ర వేయరాదు.

9) నీచత్వమునకు పాల్పడరాదు.

10) ఉద్రేకము, విచక్షత కోల్పో కూడదు.

బాల నేరస్తులను సంస్కరించువారు పైన తెలిపిన విషయములను దృష్టిలో ఉంచుకొని సమస్యను పలుకోణముల నుండి పరిష్కరించవలెను.

***3.4.7 సంగ్రహము :-***

పెద్దల చేయు నేరములకు బాల్య వయస్సులో చేయు నేరములు కారణములవుతాయి. బాల నేరస్తుల చట్టము 1986. 16 సం॥లోపు బాలురను. 18 సం॥లోపు బాలికలను బాలనేరస్తులుగా నిర్దేశించినది. బాలనేరములు అనగా బాలురచే చేయకూడని చట్ట విరుద్ధ పనులు అని చెప్పవచ్చును. తిరుగుబోతుతనము మరియు బడి ఎగవేత అనునవి బాల నేరస్తులు తయారగుటకు మూల కారణములగుచున్నవి. బాల తిరుగుబోతు అనగా 7 నుండి 18 సం॥ మధ్య ప్రాయముగా ఇంటికి, బడికి దూరముగా తల్లిదండ్రులకు తెలియకుండా ఉండటం. 6 సం॥ నుండి 18 సం॥ మధ్య వారు బడిలో చేరి బడికి వెళ్ళక, అదే పరిసరాలలో తిరుగువారు బడిదొంగలు అని అంటారు.

బాలనేరస్తులను వారి గుణ గణాలను బట్టి 6 తరగతులు గాను, చేయు నేరములు బట్టి 5తెగలుగా విభజింప వచ్చును. మనస్తత్వ శాస్త్రజ్ఞులు వారిని 5 తెగలుగా విభజించినారు. బాల నేరస్తులకు వ్యక్తిగత కారణములు, తల్లిదండ్రుల సాంఘిక నడవడిక, ఇతరులతో అభిలాషణీయం కాని సన్నహిత్వం కారకములు అగుచున్నవి. సాంఘిక, సాంస్కృతిక పరమైన కారణములు; తిరుగుబాటు తనము, సాంఘిక బహిష్కరణ, నేరస్థుల కలయిక, అసాధారణ ఒత్తిడిలు బాల నేరములకు కారణములగుచున్నవి. బాల నేరస్తుల శాస్త్ర విజ్ఞానంలో ఆర్.కె. మెర్తాను సిద్ధాంతము, సూదర్‌లాండ్ భిన్నత్వ కలయిక సిద్ధాంతము, కొహెన్ యొక్క ఉపసంస్కృతి సిద్ధాంతము, డేవిడ్ మజ్జా యొక్క బాల నేరము మరియు గమన నిర్దేశకలేమి సిద్ధాంతము ముఖ్యమైనవి. ఒకే విధమైన బాల నేరస్తుల న్యాయమునకూ 1986లో బాలనేరస్తుల న్యాయచట్టం నిరోధకము, సంస్కరణ పునరావాసముల విధానములను గురించి సంపూర్ణముగా వివరిస్తుంది.

### *3.4.8 ముఖ్యపదములు:-*

1) బాలనేరస్తుడు

2) బడికి వెళ్ళక అటు ఇటు తిరుగువాడు

3) విచ్చిన కుటుంబము

4) మానసిక పరము

5) సాంఘిక పరము

6) మాదకద్రవ్య అలవాటు

### *3.4.9 అభ్యాసము:-*

1) 'బాల్యనేరములు' అనగానేమి? వివిధ బాలనేరస్తులను గురించి వివరించండి?

2) భారత దేశములోని బాలనేరస్తుల స్వభావమును, నేరముల వివరములను చర్చించుము మరియు బాలనేరాల నిరోదము మరియు చికిత్సను తెల్పుము.

3) సంగ్రహ వాఖ్యలు వ్రాయండి

ఎ) బడి ఎగవేత

బి) తిరుగుబోతుతనము

సి) బాలనేరస్తుల చట్టము

4) బాలనేర సిద్ధాంతములను సంగ్రహముగా వివరించండి

## 3.4.10 నమూనాప్రశ్నలు:-

1) నేరతత్త్వ శాస్త్రము, స్వభావము, ప్రాముఖ్యము, పరిధిని వివరించండి.

2) నేరతత్త్వ శాస్త్రము శిక్షా శాస్త్రము మధ్య తేడాలు వివరించండి

3) నేరమును గురించి అర్థము చేసుకొను సిద్ధాంతాలను తెలియచేయండి.

4) నేరమయ వివిద రకములు మరియు నేరస్థుల గురించి చర్చించుము.

5) బాలనేరస్తులు కారణములను వివరించండి.

6) భారత దేశములో బాల నేరస్తుల నిరోదించటానికి, నియంత్రించడానికి అవసర విధానములను తెలియజేయండి.

### 3.4.11 చదువదగిన గ్రంథాలు :


1. Barnes H E and Teeters N.K. - New Horizons in Criminology
2. Reekless, W.C. - Criminal Behaviour
3. Yilliny, J.K - Criminology and Penology
4. Swetherland E.H. - Principles of Criminology
5. Shaco. C and MC Kay H.D. - Social Factors in Juvenile delinarian
6. Rao, S. Venugopala - Facets of Crime in India
7. Chandra, S - Sociology of Deviation in India

# యూనిట్ - 4

## 4.1 శిక్ష - ఉద్దేశ్యములు - మారుతున్న ధోరణులు

### 4.1.0 లక్ష్యం

శిక్షలు, అర్థములు, క్రమాభివృద్ధి, ఉద్దేశ్యములు, వివిధ రకములైన శిక్షలు, శిక్షా విధానములలో మారుతున్న ధోరణులు వివరించుట ఈ పాఠముల యొక్క ఉద్దేశ్యములు.

**విషయసూచిక**


4.1.1 పరిచయము

4.1.2 శిక్ష - అర్థము

4.1.3 శిక్ష - అభివృద్ధిక్రమము

4.1.4 శిక్షలు యొక్క ఉద్దేశ్యములు

4.1.5 శిక్షలు మారుతున్న ధోరణి

4.1.6 శిక్షలు విధానాలు

4.1.7 శిక్షలో రకాలు

4.1.8 సంగ్రహము

4.1.9 ముఖ్యపదాలు

4.1.10 అభ్యాసం

4.1.11 చదువవదగిన గ్రంథాలు


### 4.1.1 పరిచయము

శాంతి భద్రతలు, క్రమ శిక్షణతో కూడిన సంఘమును కోరుకొను మానవ నైజము, నేరములను అదుపు చేయుచున్నవి. ఒకరినొకరు చంపుకొనుట చట్టలేమిని సూచిస్తుంది. కావును ప్రతి సమాజము నేరమును అదుపు చేయుటకు కొన్ని పద్ధతులను ఏర్పరచుకొన్నవి.

సంఘములో తారతమ్యముల ఏర్పడుట వలన మానవుల మధ్య సహజ ప్రేమవాత్సల్యము మరుగు పడుచున్నది. అందు వలన కఠిన శిక్షలు అమలు చేయుట ప్రభుత్వ భాధ్యత అయినది. నేరములు, దౌర్జన్యము ఆస్తి నష్టమునకు మాత్రమే గాక ఇతర విధములైన నేరములు కూడ తలెత్తతున్నాయి. కావున నేరస్తులను శిక్షించుటకు అవసరమైన నీతులు, ఆచారములు

లభించబడినవి. చట్టములను క్రోడీకరించబడినవి. పాశ్చాత్యులు బాబిలోనియా న్యాయ సూత్రము హమ్మూరాబీ చట్టము పురాతనమైనదని భావిస్తారు గాని దీనికంటెను, లిపిఇస్తర్, విష్నువా సువేరియన్ కాలముల కంటెను పురాతనమైనవి.

కాలము మారుతున్న కొలది, ఆదిమ సంఘములు నాగరికతను పొంది వివాదములు పరిష్కరించుటకు రాజరిక వ్యవస్థ ఏర్పడినది. ఇందు వలన వ్యక్తి గత కక్షలకు స్వస్తిపలికి నేరస్తులను శిక్షించుట సామాజిక పరమైనది. నేర న్యాయములను అమలు పరచు భాధ్యత రాజ్యము స్వీకరించుట వలన రాజ్యపర భాద్యత మెల్లగా ప్రస్తుత ఆధునిక నేర న్యాయ విధానముగా మారినది" నేరములకు తగిన శిక్ష విధించుట రాజ్యపరమైనందు వలన నేరములను అదుపు చేయుటకు పోలీసు వ్యవస్థ, నిష్పాక్షిక న్యాయ వ్యవస్థ ఏర్పడినది.

## 4.1.2 శిక్ష - అర్థము

నేరములను, నేరస్తులను అదుపులో ఉంచుటకు తగిన శిక్షా విధానము పురాతమైనది. వివిద చట్ట ఉల్లంఘనకు వివిధ రకములైన శిక్షలు, అనగా తీవ్రమైనవి, సాధారణమైనవి, నిర్దుష్టమైనవి చూడవచ్చును. కొన్ని సమాజములో శిక్షలు చాలా నిర్ధిష్టముగాను, త్వరితముగాను ఉండగా కొన్ని సమాజంలో ఈ విధంగా ఉండవు. అందువలన కాలానుగుణంగా శిక్షా విధానములు మారుతుంటాయి.

సామాజిక పరిరక్షణకు శిక్ష చాలా ముఖ్యమైనది. ఇది ఐదు లక్షణములు కలిగియుంటాయి.

1) అసంతృప్తి పరమైన బాధ లేక ఇతర పరిణామాలు

2) చట్ట విరుద్ధ నేరమునకు సంబంధించినవి.

3) నేరస్తుడు చేసిన నేరమును అనుసరించుట

4) నేరస్తుడుగాక ఇతరులచే అమలు చేయుట

5) నేరములు చేసినపుడు నాయ్య పరమైనది అధికారిచే శిక్ష విధంపబడి అమలు చేయబడుట.

శిక్ష అనునది సామాజిక న్యాయ విధానము అధికారముచే సమాజములోని ఒక వ్యక్తిపై విధించు ఆంక్షను శిక్ష అని సూథర్ లాండ్ రియు క్రెస్సి అభిప్రాయపడినారు. న్యాయ సిద్ధాంత విలువల ప్రకారము బాధింపవలెనను సూత్రము ప్రకారము కలుగజేయుబాధ లేక నొప్పిని శిక్ష అన వచ్చును. కావున శిక్ష అనగా, చెడ్డది, ఇతరులకు కలుగు కష్టము, విలువలేమి వలన ఏర్పడునది. చాలా తీవ్రమైనది మరియు ప్రభుత్వముచే ఆమోదించబడి విధించునది. నేరమలకు సంబంధించి నేరస్తులకు విధించునది.

## 4.1.3 శిక్ష - అభివృద్ధిక్రమము

ఆదిమ సంఘములో అభివృద్ధి చెందిన నేర న్యాయ విధానములు లేవు. అందువలన ఎవరికైనను ఏదైన అన్యాయము జరిగినపుడు అన్యాయము జరిగిన వ్యక్తి , నేరము చేసిన వ్యక్తిలో ముఖ్యముగా తెల్చుకోనెడివారు. రక్తమునకు రక్తము అనునది సాధారణ శిక్షగా ఉండెడిది. ఇదే కాలక్రమేణ ఆచరణ విధానముగా మారినది. కంటికి కన్ను, పంటికి పన్ను అను ప్రతీకార

చర్యగా యుండెడిది. ఒక్కొక్కసారి ఈ ప్రతీకార చర్య ఇరు తెగల మధ్య తీవ్రముగా చెలరేగి జీవితములు దుర్భరముగా ఉండెడిది. కొంత కాలము తరువాత అన్యాయము వలన జరిగిన నష్టమునకు తగిన నష్టపరిహారము చెల్లించుట అమలులోనికి వచ్చినది. ఈ నష్టమపరిహారము, బాధితులలోని వయస్సు, లింగభేదము, అంతస్తులను బట్టి మారు చుండెడిది.

పురాతన సమాజములో రెండు తెగల మధ్య యుద్ధము జరిగినప్పుడు అతని బంధు మిత్రులు బాధ్యత వహించవలసి యుండెడిది. ఎదుటి తెగవారు తప్పు చేసిన తెగవారి బంధుమిత్రులు పై ప్రతీకారము తీసుకొనెడివారు. ఈ శిక్షలను బంధు తెగవారు విధించెడివారు. ఒకే తెగలోనే జరిగినప్పుడు ఆ తెగలోని పెద్దలుగాని, రాజుగాని ఆ తప్పు తెగ మొత్తమునకు జరిగినట్లు భావించి శిక్షలను విధించెడివారు. దొంగతనము, హత్య మొదలగువాటికి బంధుమిత్రులు బాధ్యత వహించవలెను. చేతబడులు, మోసము గురించి తెగ మొత్తం బాధ్యత వహించవలయును. హత్య, దొంగతనము మొదలగు నేరములకు తగిన నష్టపరిహారమును నేరము చేసిన తెగ నుండి రాబట్టబడును. ముఖ్యులు, పెద్దలు, రాజులుగాని తమ తెగలలో నేరములను అదుపు చేయుటకు, విచారించి శిక్షలు విధించేవారు. శిక్షలను క్రమబద్ధీకరించుటకు మూడవ వ్యక్తి జోక్యము అవసరమైనది. ఈ అవసరమే కాలక్రమేణ న్యాయ స్థానములుగా మార్పు చెందినది.

సంఘము కొన్ని తెగలుగా విడిపోయిన తరువాత మానవ సంబంధములు మరుగైపోవడము వలన నేరస్తున్ని సంఘము మొత్తంనకు శత్రువుగా భావించబడినది. అందువలన తీవ్ర శిక్షలు అవసరమయినాయి.

చరిత్ర పుటలను తిరగవేసినపుడు, ముద్రలు వేయుట, అవయములు నరకుట, చీల్చుట, జంతువులకు ఆహారముగా వేయుట, నిదానముగా ఆకలి చావుకు గురి చేయుట, తగులబెట్టుట, నడివీధిలో నిలబెట్టి పాదచారులచే అవమానించుట, బానిసలుగా మార్చుట, శిలువ వేయుట తొక్కించి చంపుట మొదలగు తీవ్రమైన బాధాకరమైన శిక్షలు అమలులో ఉండుటను చూడ వచ్చును. కాని ఆధునిక కాలములో శిక్షలు తీవ్రముగాను, అమానుషంగాను ఉండరాదను సిద్ధాంతముతో ఈ విధమైన కఠిన శిక్షలను రద్దు చేయబడినది. నేర తీవ్రత, నేరస్వభావము, శిక్షను అనుసరించి శిక్షా కారణములు ఏమైనప్పటికిని నేరస్తునిపై కక్ష సాధించే చర్యగా భావించబడినది. సంఘము మరియు బాధితుని అసహనము శిక్ష విధించుట ద్వారా బహిర్గతమవుతుంది. శిక్ష రకాలు కాలము మరియు సంఘమును బట్టి మారుతుంది.

## 4.1.4 శిక్షలు యొక్క ఉద్దేశ్యములు

అన్ని కాలములలోను, అన్ని వయసులలోను నేరములు హెచ్చు తగ్గులుగానే ఉంటున్నాయి. అనగా ఎంతో కాలముగా ఈ సమాజము నేరములతోను, నేరస్తులతోను ముడిపడియున్నది. కావుననే, వివిధ సమాజములు నేరస్తులను దండించుటలో రకరకములైన విధానములు అవలంభించుచున్నాయి.

ఒకప్పుడున్న, ఇప్పటికిని నేరాలను, నేరస్తులను అదుపులో ఉంచుటకు శిక్షలు అవసరమని భావించబడుతున్నది. కాని మానవీయత, సంఘములో నాగరికత పెరుగుట వలన నేరములు, నేరస్తుల విషయములలో మార్పులు ఏర్పడుట వలన శిక్షలు, ఉద్దేశ్యములు, విధానముల రకాలలో కూడా మార్పులు ఏర్పడుచున్నది.

పాత తరమునకున్న ఇప్పటికున్న శిక్షల విషయాలలో చాలా మార్పులు ఉన్నవి. ఈ క్రింది విధముగా తెలియచేసినట్లు కొన్ని సమర్థనీయ శిక్షలు కొన్ని పురాతనములు, మరి కొన్ని నవతరమునకు చెందినవిగా ప్రొ॥రెక్లెస్ వివరించెను.

1) ప్రతికి ప్రతి (లేక) సరికి సరి(లేక) చెడుకు చెడు నష్టపరిహారం (Rtritution)

2) ప్రాయశ్చిత్త (Atonement)

3) నిరోధించు (Deterrence)

4) రక్షణ (Protection)

5) సంస్కరణ (Reformation)

ప్రస్తుత నవ సమాజంలో శిక్షా విధనమును పై తరగతుల వలనను సమర్ధించబడుతున్నది. మారుచున్న శిక్షా విధానమును మూడు ప్రధాన ఉద్దేశ్యములుగా వివరింపడుచున్నది.

1) నష్టపరిహారం (Retrifortion)

2) నిరోధించు (Deterence Preventim / Protectim)

3) సంస్కరణ (Reformation Protectim / Curative of Thecause)

పైన తెలిపిన 1,2 రకాలు 20వ శతాబ్దము మొదలు వరకు ప్రాబల్యములో ఉండెడిది. అందువలన పురాతన కాలములో శిక్ష యొక్క ఉద్దేశ్యములు ప్రతీకార చర్యగా భావించబడేది. అందువలన నీతి బాహ్యాపనులకు శిక్ష తగిన పరిహారముగా భావింపబడేది.

ఈ సందర్భముగా ఒక మనిషి యొక్క చేతలు తిరిగి అతని తల మీదకే వస్తుంది. అనగా తాను చేసే పనులు ప్రభావము ఇతరులకు కీడు కలిగించుటయేగాక, తనను తానే బాధ్యత వహించేలా చేస్తుంది అని అని మెకంజీ అభిప్రాయపడినారు.

మానవ జీవితములో సామాజిక సంస్థలు అవసరము మారుటలో నేర నిరోధము శిక్ష యొక్క ముఖ్య ఉద్దేశ్యముగా మారినది. ఇతరులకు గుణపాఠమయింది ఇతరులెవ్వరు మరి ఈ నేరములు చేయకుండా ఉండుటకున్న, ఈ విధముగా సంఘమును నేరములు, నేరస్తుల నుండి కాపాడుట ఈ విధమైన శిక్ష ముఖ్య ఉద్దేశ్యము. శిక్ష యొక్క ఉద్దేశ్యము నేరస్తున్ని శిక్ష పేరిట హింసలు పెట్టుటగాక, ఇతరులు ఈ విధమైన నేరములు చేయక నిరోధించుటయే అని బెక్రియా తెలియజేసెను.

మానవీయత, నాగరిక సంఘము, నవీన జీవిత పోకడలు ప్రజలలో నేరము గురించి ఆలోచించు విధానమును మార్పు చేసినది. ఇందువలన నేరముల కారణములను గురించి పరిశోధనలు మొదలై నేర విధానములు గురించి క్రొత్త ఆలోచనలు మరియు శిక్షల యొక్క ప్రాముఖ్యత వెలుగులోకి వచ్చి శిక్షాస్మృతి శాస్త్రము ఆవిర్భవించినది. ఈ క్రొత్త ఆలోచన సంఘములోని వ్యక్తి యొక్క ప్రాముఖ్యతను గుర్తించినందువలన శిక్ష ప్రతీకార చర్యకాకుండా మార్పు తెచ్చేవిధంగా ఉండాలని భావించబమైనది.

నేర స్వభావము మరియు నేరచర్యల పెరుగుదల మరియు తీవ్ర నిరోధక శిక్ష యొక్క ప్రాబల్యము నేర పెరుగుదలపై తక్కువగా ఉండుట మరియు మానవ జీవితము వ్యర్థం అవుట మొదలగు కారణములు శిక్షలో మార్పుతేవాలన్న వాదానికి బలమును ప్రాముఖ్యతను పెంచాయి. ఈ విధంగా నవీన కాలంలో శిక్షలు నేరమును అదుపు చేయుట గాక నేరస్తునిలో మార్పు తీసుకుని వచ్చుటయే ముఖ్య ఉద్దేశ్యముగా ఉన్నవి.

ఒక వ్యక్తి తన తప్పులను తెలుసుకొని పశ్చాత్తాపము చెంది తనను తాను సరిదిద్దుకున్నప్పుడే నేరమును సమూలముగా అరికట్టవచ్చును. సాంప్రదాయబద్ధమైన శిక్షా పద్ధతులకు బదులుగా వ్యక్తిగత ప్రవర్తనను మార్చవలెను. ఈ విధానంతో నేరమును అదుపు చేయుటలో పురోగతి సాధించినట్లైతే న్యాయదృష్టితో కాక ఒక శారీరక రుగ్మతగా చూసి ఒక వ్యక్తికి తగు విధముగా సంస్కరించి చట్టమును సంఘమును గౌరవించు వ్యక్తిగా మార్చవచ్చును.

## 4.1.5 శిక్షలు మారుతున్న ధోరణి

వివిధ సమాజాలలో కాలానుగతంగా అనుసరిస్తున్న వివిధ రకములైన శిక్షలు ముఖ్యముగా ప్రతీకార మరియు నిరోధక చర్యగా ఉండుట సిద్ధాంతము నవీన శిక్షాస్మృతి దృష్టి నుండి తొలగిపోతున్నది అని విచారణలో తేలినది.

## 4.1.6 శిక్షలు విధానాలు

వివిధ దేశాలలోని పురాతన శిక్షావిధాన చరిత్రను చూచినట్లైతే దుర్భర వేదన క్రూరత్వము అనాగరిక స్వభావము కలిగి ఉండేది. 18వ శతాబ్దం చివరన మానవతా వాదము ప్రబలి శిక్ష తీవ్రతను చాలా తక్కువగా అమలు చేయు శిక్షాస్మృతి అవసరమని నొక్కి వక్కాణించారు. ప్రపంచంలో వివిధ దేశములో అమలులో ఉండు సాధారణ శిక్షా విధానములు ఏమనగా తీవ్రముగా దండించుట, అంగములను తొలగించుట, ముద్రలు వేయుట, నేరస్తుని తల చేతులు రెండు కొయ్యదిమ్మెల మధ్య బిగించుట, ముద్దాయిలందరిని ఒకే తాడుతో కట్టివేయుట సాధారణ లేక కఠిన కారాగారము, సొత్తులను స్వాధీనము చేసుకొనుట మరియు జరిమానా విధించుట మొదలగునవి.

## 4.1.7 శిక్షలో రకాలు

శిక్షలలోని రకాలు :- 1) శారీరక హింస 2) ద్వీపాంతర వాసము 3) మరణ దండన 4) కారాగార వాసము

5) ద్రవ్యపరము

## 1) శారీరక హింస

కారాగారశిక్ష, ద్వీపాంతర వాసములతో బాటు శారీరక హింసలు నుండి మరణము వరకు విధించు శారీరక శిక్షలను చరిత్రలో చూడ వచ్చును. శారీరక పరశిక్ష ఈ క్రింది విధంగా ఉంటాయి.

### ఎ) తీవ్ర దండన

నేరస్తులను తీవ్రముగా దండించుట ప్రతి దేశములోను ప్రాచుర్యములో ఉన్న శిక్ష కాని ఇది క్రూరమైన శిక్ష. సాధారణముగా ఈ శిక్షను కొరడాలతో కొట్టు ప్రదేశమున అమలు చేయుదురు. శారీరక పర శిక్షలో కొరడాలతో కొట్టుట సర్వసాధారణము. కొరడా దెబ్బల చట్టము 1864 నుండి గుర్తింపబడినది. ఈ చట్టమును రద్దు చేయబడినది అదే విధమైన మరొక చట్టమును 1909 సంవత్సరమున ప్రవేశపెట్టబడినది. కాని 1955వ సంవత్సరమున ఈ శిక్ష రద్దు చేయడమైనది.

**బి) అంగవిచ్ఛేదన**

ప్రతీకార చర్యకు మారుపేరుగా చెప్పబడినది. నేరస్తుని అంగములు అనగా కాళ్ళు, చేతులు తీసివేయుట వలన అతను తిరిగి నేరములను చేయలేడు. అంగవిచ్ఛేదన అనునది పురాతన వ్యక్తులు నేరములు చేయకుండా నిరోధించగలవిగా ఉండేవి. అంగవిచ్ఛేదన అనునది పురాతన కాలంలో అమలులో ఉండిన శారీరక హింసా విధానము. ఈ అమానుష స్వభావములను ప్రస్తుత కాలములో ఈ శిక్ష పూర్తిగా రద్దు చేయబడినది. ఇటువంటి శిక్ష వలన ప్రజల మధ్య క్రూరత్వము ఏర్పడగలదని భావించబడినది.

**సి) ముద్ర వేయుట**

నేరస్తులకు ముద్రలు వేయుట ఒక రకమైన శిక్ష. రోము దేశము నేరస్తుని యొక్క నుదురుపైన తగు నేరములైన ముద్రలు వేసేవారు. **1929** వరకు ఇంగ్లాండు ఆ శిక్ష అమలులో ఉండేది. అమెరికాలో కూడా ముద్రవేయు శిక్ష ఉండేది. ప్రాశ్చమరియు ఉన్నత శ్రేణి సంఘాలలో ఖైదీలకు ముద్రలు వేయు శిక్ష సర్వసాధారణంగా ఉండేది. రోము శిక్షాస్మృతి చట్టము ఈ విధమైన శిక్షను గుర్తించి నందు వలన నేరస్తుల నుదురుపై ప్రత్యేకమైన ముద్రలు వేసేవారు. ప్రజలు అటువంటి ముద్రలు సహాయముతో నేరస్తులను గుర్తించి అవమానించేవారు. ఈ విధానము నేర తీవ్రతను తగ్గించుటకు బలమైన ఆయుధంగా ఉపయోగపడెడిది.

అమెరికా శిక్షాస్మృతిలో కూడా ఇది సర్వసాధారణము ఇండ్లకు కన్నము వేసి దొంగలించువారు చేతులపై “టి” అను అక్షరమును ముద్రించెడివారు. ఇదే నేరములను తిరిగి చేసినచో అట్టివారి నుదుటను “ఆర్” అను అక్షరమును ముద్రించెడివారు. అమెరికాలోని మెరిలెండ్‌లో మతమును గురించి చులకనగా మాట్లాడు వారి నుదుట “బి” అను అక్షరమును ముద్రించి శిక్షించెడి వారు. మన దేశంలో మొగలుల కాలంలో ఈ శిక్ష అమలులో ఉండెడిది. శిక్షాస్మృతి శాస్త్రములో మానవతా వాదము పెరుగుట వలన ఇటువంటి శారీరక హింస శిక్షావిధానమును రద్దు పరచినారు.

**కొయ్యదుంగలలో బిగించుట**

ముద్దాయిని కూర్చుండబెట్టి అతని కాళ్ళు చేతులను కొయ్య దుంగలను బిగించుట ఒక రకమైన శిక్ష లేకపోతే నేరస్తుని తల చేతులు భుజములను కలిపి రెండు చక్రముల మధ్య బిగించుట మరియొక విధమైన శిక్ష ఈ విధముగా ప్రజల మధ్య అవమానించుట ఈ శిక్ష యొక్క ముఖ్య ఉద్దేశ్యము. ముద్దాయి తీవ్రమైన నేరములు చేసినపుడు అతనిని రాళ్ళతో కొట్టుట కూడ ఒక విధమైన శిక్ష.

**19**వ శతాబ్దమనకు నేరస్తుని తల, చేతులు రెండు కొయ్యల మధ్య బిగించి కఠినమైన అనాగరిక శిక్ష అమలులోయుండెడిది. ఇనుపబడ్డీలు మధ్య తల చేతులను బంధించుట వలన నేరస్తుడు ఏ విధముగాను కదలుటకు వీలులేదు. ఈ విధమైన శిక్ష అనుభవించునప్పుడే అతనిని కొంరడాలతో కొట్టుటగాని లేక ముద్ర వేయుట జరిగేది. **20**వ శతాబ్దము మధ్య వరకు తీవ్రనేరస్తుడిని ప్రజా సంచారము గల ప్రదేశములలో బహిరంగముగా ఉరితీయు శిక్ష అమలులో ఉండెడిది.

**డి) ఇతర శిక్షలు**

ఇనుపబడ్డీల మధ్య బంధించుట ఒక రకమైన శిక్ష ఇరుకు గదిలో నేరస్తున్ని ఇనుప గొలుసులతో కాళ్ళు చేతులను ప్రక్కలకు గాని, కప్పునకు గాని నేలకు గాని బంధించెదరు. ఇనుప బద్దీల పై వాలిన విధముగా బంధించుదురు. రాత్రు యందు బోనులలో ఉంచుట. ఇరుకు గది తలుపులకు చేతులను కట్టివేయుట మొదలగునవి క్రూరమైన శిక్షలు ఉండెడిది.

మధ్య కాలముతో నేరస్తున్ని రాళ్ళతో కొట్టి చంపు శిక్ష అమలులోయుండెడిది. ఇప్పుడు కూడ ఈ విధమైన శిక్షలు కొన్ని ముస్లిం రాజ్యాలలో అనగా పాకిస్థాన్, సౌదీ అరేబియాలలో అమలులోయున్నది. ఈ శిక్షలు చాలా క్రూరమైనప్పటికిని, శిక్ష తీవ్రత వలన శారీరక వాంఛ నేరములు, ప్రత్యేకముగా స్త్రీల జరుగు అత్యాచారములు ఈ దేశాలలో అదుపులో యున్నది. గ్రామాలలో ఇతరులను అకారణముగా నిందించెడి వారిని చెడు ప్రచారము చేయు వారిని కుర్చీలలో కట్టివేసి ఈ కుర్చీని బలమైన కొక్కికి తగిలించి,ప్రజల వేళా కోళ అరుపులు మధ్య నదికాలువలోగాని, చెరువులోగాని ముంచి ముంచి ఎత్తు శిక్షను "బాతుమునక " అని అంటారు.

పుకారులను పుట్టించెడి వారికి అందరితోను అకారణంగా కాట్లాడే వారిని, గయ్యాళి స్త్రీలను నోటిని తెరచియుంచు శిక్షలను విధించెడివారు. దీనికి పదునైన చిన్న ఇనుప చక్రము ఉండును. ఇనుప చక్రమును నోటిలో జోని నోరునుతెరచి యుండునట్లు బిగించెదరు. నేరస్తుడు ఏదైనా మాట్లాడుటకు ప్రయత్నము చేసినచో నాలుక ఈ పదునైన చక్రమునకు తగిలి గాయమయ్యెడిది. ఈ క్రూరమైన శిక్షను యూరపు దేశములోని మత సంస్థల సభ్యులు, నిరసించినారు. ఈ నిరసన అమెరికాలో కూడా జరిగినది. తరువాతి కాలములో ఈ శిక్షను జైలు శిక్షగా మార్చబడినది.

**ద్వీపాంతర వాసము**

నేరస్తులను వెలివేయు పురాతన శిక్షకు మారు పేరు ద్వీపాంతర వాసము. సంఘములో బ్రతుకు అర్హత లేని నేరస్తున్ని మరణానంతర మత క్రియలను నెరవేర్చిన తరువాత ఏకాంత ద్వీపాలకు వలస పంపెడివారు. దీనితో ఇక అతను చనిపోయినట్లేయగును. రానురాను రాజకీయ ప్రవేశము వలన ఈ మత పర ఆచారములు మరుగుపడిపోయినాయి. అటు తరువాత ఈ నేరస్తులను యుద్ధ నౌకలను నడిపించు బానిసలుగా మార్చి పనిచేయని వారిని కొరడాలతో శిక్షించెడివారు. లేకపోతే వీరిని గనులలో పని చేయించెడివారు. ద్వీపాంతర వాసము శిక్ష వేయబడిన స్త్రీ పురుషుల పైన దౌర్జన్యము సర్వసాధారణములు.

భారత దేశంలో జీవితకాలం ద్వీపాంతర వాస శిక్ష పడిన నేరస్తులను బ్రిటిష్ వారు అండమాను పోర్టుబ్లెయిర్ దీవులకు పంపెడివారు. వెలివేయుట అనగా దేశ బహిష్కరణ శిక్ష "లా కమీషన్" ఆమోదమును పొందలేదు. ద్వీపాంతర వాసమును యావజ్జీవ కారాగార శిక్షగా మార్చబడినది.

**దేశ బహిష్కార శిక్ష**

సంఘములో జీవించు అర్హత లేని వ్యక్తులను దూర ప్రాంతములకు పంపివేయు శిక్ష కొన్ని శతాబ్దములుగా అమలులో ఉండెడిది. ఇంగ్లాండు దేశములో యుద్ధఖైదీలను ఆస్ట్రో ఆఫ్రికా ప్రాంతమునకు తరలించెడివారు. ద్వీపాంతర వాసము దేశ బహిష్కరణ, వెలివేయుట మొదలగునవి ఒకే అర్థమును సూచించినను సందర్భానుసారము వివిధ అర్థములను తెల్పుతుంది. ఈ వ్యత్యాసమును ప్రస్తుత పాఠ్యమునుకు అవసరము లేదు.

19వ శతాబ్దములో ఫ్రెంచి దేశంలోని నేరస్థులను ఫ్రెంచి వలస ప్రాంతములైన గుయానా న్యూకలడోనియాకు పంపెడివారు. ఈ విధమైన శిక్షను మార్పు నమ్మకములేని నేరస్థులను, మరియు రాజకీయ నేరస్థులకు విధించబడినది. జ్వరపీడిత అటవీ ప్రాంతము, ఆఫ్రికా దీవుల్లో వీరు మరణించుట తథ్యము గనుక ప్రాణములతో తిరిగి వచ్చెడి అవకాశము లేదు. ఫ్రెంచి వారి బహిష్కరణ విధానమును చాలా కఠినము, క్రూరము మరియు అమానుషమైనది. రెండవ ప్రపంచ యుద్ధానంతరము స్వతంత్ర ఫ్రెంచి ఏర్పడిన తర్వాత ఈ విధానము రద్దు పరచబడినది.

రష్యా దేశము వారి నేరస్తులను సైబీరియా వలస ప్రాంతమునకు పంపెడివారు. ఫ్రెంచి గయానా పరిస్థితుల కంటెను ఈ వలస ప్రాంతము చాలా దారుణంగా ఉండును. ఈ సైబీరియా ప్రాంతము భూలోక నరకముగా ప్రసిద్ధి చెందినందువలన దస్తావ్‌స్కీ ఈ ప్రాంతమును మరణించిన వారి గృహముగా వర్ణించెను. ఈ వలస ప్రాంతమును పౌరహక్కులను హరింపబడిన వారైన రాజకీయ ఖైదీలకు ఉద్దేశింపబడినది.

బ్రిటిష్ పాలిత భారత దేశంలో కూడా ద్వీపాంతరవాస శిక్షాస్మృతిలో కలదు. ఈ శిక్షను " కాలాపాణి" అని ప్రసిద్ధికెక్కినది. ప్రమాదకర నేరస్తులను అండమాన్ నికోబార్‌లలోని మారుమూల దీవులకు పంపేవారు. హిందూ మతాచారము ప్రకారము ఎవరైనా సముద్రమును దాటినచో వారిని సంఘమునుండి బహిష్కరించు ఆచారము వలన భారతీయుల మానసిక ప్రభావమును కలిగి ఉండేది. ఈ దీవులు 1940వ సం॥ కాలమున జపనీయుల ఆధీనమునకు వచ్చినందువలన ఈ శిక్షా విధానము ముగింపునకు వచ్చినది. చివరకు 1955వ సంవత్సరమున ఈ శిక్షను పూర్తిగా రద్దు పరచడం జరిగినది.

కొంతమంది నేర శాస్త్రవేత్తలైన లాంబ్రోసో మరియు గారోఫాలో ద్వీపాంతరవాసము నేరమునకు తగిన శిక్షయే అని సమర్థించినారు. ఈ విధానము మార్పురాదను నమ్మకము కలిగిన నేరస్థులను సమాజము నుండి తొలగించుట వలన నేర నిరోధకము సులువగునని లాంబ్రోసో ఈ విధానమును సమర్థించెను. ఆచరణ పరముగా చూడగా ఆశించిన ఫలితం రాకపోవడం వలన ఈ ద్వీపాంతర శిక్ష విఫలమైనది. ఈ విధానము పురాతనము కఠినము మరియు అనాగరి˘మైనదే గాక ద్వీపాంతరవాసులకు అవసరమైన శిక్షావలస ప్రాంతములను ఏర్పరచ వలసియుండుట వలన ప్రభుత్వ ఖజానాకు భారముగా ఏర్పడినది. ఈ విధానము కొన్ని లాటిన్ అమెరికా రాష్ట్రములలో తప్ప మిగిలిన దేశములలో రద్దు పరచడమైనది.

దేశ బహిష్కరణ శిక్ష ఇప్పుడు కూడా "వెలివేయుట"గా రూపాంతరము చెందినది. నేరస్థులు తన పరిసరలతో కలవనీయక పోవడం వలన అతనిలో నేరము చేయు సామర్థ్యాన్ని తగ్గించుటయే ఈ విధానము యొక్క లక్ష్యము. భారత శిక్షా విధానము దీనిని సమర్థించుచున్నది.

**కారాగారము**

కారాగార వాసమును క్రింది తరగతులుగా విభజింపవచ్చును.

1) సాధారణ (Simple Imprisonment)

2) కఠిన (Rigorous)

3) ఏకాంతవాసము మరియు (Solitary)

4) యావజ్జీవ కారాగారము. (Confinement for life)

*1) సాధారణ జైలు*

తీవ్రముకాని చిన్న చిన్న నేరములకు ఈ శిక్షను విధించుదురు.

*2) కఠిన కారాగార శిక్ష*

ముద్దాయి జైలుశిక్ష అనుభవించునప్పుడు పనిచేయవలెను. కావున సాధారణ జైలు శిక్షకు విభిన్నముగా ఉండును. శిక్షను అనుభవించువారు విడుదలైన తర్వాత సంఘములో సాధారణ మరియు గౌరవప్రద జీవనమునకు అవసరమగు వృత్తి శిక్షణ ఇవ్వబడును.

*3) ఏకాంత వాసము*

ఏకాంతవాసము చాలా క్రూరమైన శిక్ష వీరిని ఇతరులలో కలవనీయక ఏకాంతముగా గదులలో ఉంచెదరు. కాలక్రమేణ నేరస్థునిలో మార్పు ఏర్పడి సంఘమునకు ఉపయోగపడుదురను ఉద్దేశ్యముతో ఈ విధమైన శిక్షన విధించబడును.

*4) యావజ్జీవ కారాగార శిక్ష*

సాధారణముగా మరణ శిక్షకు బదులు ఈ శిక్షను విధించెదరు. ఇందులో నేరస్థుడు జీవితాంతము వరకు జైలులోనే ఉండవలసి వచ్చును.

**ఏకాంతవాసము**

మధ్య కాలంలో కఠినమైన నేరస్థులను ఏ విధమైన పనులు లేక ఏకాంతగదిలో నిర్భంధించుట కూడా సాధారణమైన శిక్ష. ఏకాంతవాసము నేరస్థులను సంఘము నుండి ఏరివేయుటయే కాక నేరములను తిరిగి చేయు అశక్తులుగా మార్చుటకు ఈ శిక్షను విధించబడును. ఈ విధమైన శిక్ష నేరములను నిరోధించుట కొరకై ఒక నిరోధకముగా పరిగణింపబడినది. ఈ విధమైన శిక్ష నేరస్తులపై తీవ్ర వినాశన ప్రభావము కలిగి ఉండును. మానవుడు సహజముగా సంఘజీవి. కావున ఇతను అతని సహచరులు నుండి విడివడి ఏకాంతంగా జీవించుటను భరించలేడు. కావున నేరస్థులను విడిగా ఏకాంత కారాగార గదిలో ఉంచుట వలన ఘోర పరిణామములు ఏర్పడి నిందితుడు శిక్షాకాలము పూర్తి కాకమునుపే అకాల మరణము పొందుట కాని లేక పిచ్చివాడిగా గాని మారును. దీనితోబాటు వీరు ఇంకా క్రూరులుగా తయారై శిక్షాకాలము పూర్తయి బయటకు వచ్చిన పిదప సంఘమునకు ప్రమాదకారులుగా మారుదురు. ఈ దుష్పరిణామముల వలన ఈ ఏకాంతవాసము మరుగునపడి చివరకు శిక్షావిధానము నుండి తొలగింపబడుచున్నది.

ఏకాంతవాసములోని శిక్షాతీవ్రతను గురించి డా॥పి.కె.సేన్ “నేరస్తుని రక్తము కారకుండా, హత్యచేయకుండ, చంపె ఒక విధమైన శిక్ష” అని అభిప్రాయపడినారు. భారత ప్రాచీన శిక్షా శాస్త్రములో ఈ విధమైన శిక్ష నేరమును అదుపు చేయు ప్రాయశ్చిత పద్ధతిగా బలపరచబడినవి. ఏకాంతవాస శిక్ష వలన మనిషి తపస్సు చేయుటకును, తన తప్పును తెలుసుకొని పశ్చాత్తాప పడుట వలన అతనిలో త్వరితముగా మంచి మార్పును తెచ్చుటకు ఇది ఒక మంచి అవకాశమని నమ్మబడినది.

భారత నేర శిక్షాస్మృతి (ఇండియన్ పీనల్ కోడ్)లోని 73,74 సెక్షన్లు ఏకాంతవాసమును గురించి తెలిజేయుచున్నవి. 73వ సెక్షన్ ప్రకారము కోర్టువారు అవసరమైనచో విధించబడిన శిక్షాకాలము నుండి కొంత భాగమును, మొత్తము మీద 3 నెలలకు మించకుండా ఈ క్రింది ప్రకారము ఏకాంతవాస శిక్షను విధించవచ్చును.

1) పూర్తి శిక్షాకాలము 6 నెలలకు మించకుండా ఉన్నప్పుడు ఒక నె రోజుల లోపల;

2) ఒక సంవత్సరము మించని శిక్షలో 2నెలల కాలము మించకుండా;

3) ఒక సంవత్సరము పైబడి జైలు శిక్షను విధించినప్పుడు 3 నెలలకు మించకుండా ఏకాంతవాస శిక్ష విధించవచ్చును.

74వ సెక్షను ఏకాంత శిక్షను అదుపులో ఉంచబడుతుంది. శిక్షాకాలము 3 నెలలు మించినపుడు ఏదైనా 1 నెలలో 7 రోజులు మించరాదు. అనగా ఏకాంతవాస శిక్షను విరామము ఇచ్చి విధించవలెను. 14 రోజుల లోపే విధించవలసిన శిక్షను జైలు శిక్ష పూర్తి కాలమును ఏకాంత వాసముగా గడుపుట చట్ట విరుద్ధము.

మద్రాసు హైకోర్టు మునసామి వెర్సెస్ స్టేట్ కేసులో ఏకాంతవాస శిక్ష చట్టబద్ధమైనప్పటికి న్యాయ స్థానములు చాలా అరుదుగా మాత్రమే విధించవలెనని స్పష్టము చేసినది. ఈ శిక్షను చాలా అరుదుగా తీవ్ర క్రూరమైన నేరములలో మాత్రమే అమలు చేయవలెను. సునీల్ బాత్రా వెర్సెస్ స్టేట్ అను కేసులో సుప్రీం కోర్టు కూడ ఈ విషయమును విశదపరిచనది. కారాగార చట్టములోని 29,30 సెక్షన్లు ప్రకారం ఈ ఏకాంత వాస శిక్ష చట్టబద్ధమైనప్పటికిని, సంఘములో నుండి విడదీయుటవలన మానసిక రుగ్మతలకు దారితీస్తుంది. ఇది న్యాయబద్ధమైనప్పటికి, దీనిని అరుదుగా కొన్ని తప్పనిసరికేసులలో విదించవలెను.

**యావజ్జీవ కారాగార శిక్ష**

జనవరి 1వ తేది 1956వ సంవత్సరంలో అమలుకు వచ్చిన భారతీయ నేర శిక్షాస్మృతి సవరణ చట్టము 26/1955 లోని 53వ సెక్షను ప్రకారము యావజ్జీవ కారాగారము చట్టబద్ధమైన శిక్షగా గుర్తింపబడినది. నాయిబ్ సింగ్ వెర్సెస్ స్టేట్ కేసులో యావజ్జీవ కారాగార శిక్ష కఠినముగాయుండవలెను. కావున నేర విచారణ స్మృతిలోని (Code of Criminal & ) 1973లోని 418 సెక్షను ప్రకారము యావజ్జీవ జైలులో గడపవలసినదిగా వారుంటలో తెలియజేయాలి అని వివరించబడినది. నేరన్యాయ (సవరణ) చట్టము 1983 ప్రకారము భారత నేరశిక్షాస్మృతిలోని 376 సెక్షను విధించు యావజ్జీవ కారాగార శిక్ష కఠినముగా గాని, సాధారణముగాగాని యుండవచ్చును. భారతీయ నేరశిక్షాస్మృతిలో మొత్తంమీద యాభై ఒక్క సెక్షనులు ప్రకారం యావజ్జీవ కారాగార శిక్షను విధించవచ్చును.

భారత నేర శిక్షాస్మృతిలోని 55వ సెక్షను, మరియు నేర విచారణ స్మృతిలోని 433(బి) సెక్షను ప్రకారము యావజ్జీవ శిక్షను 14 సంవత్సరము మించకుండ అనుభవించులాగున తగ్గించు అధికారము ప్రభుత్వ యంత్రాంగమునకు కలదు. ఈ విధముగా తగ్గించిన శిక్షాకాలము అన్ని తగ్గింపులతో కలిపి 14 సం॥ ముగిసిన వెంటనే నేరస్తుని విడుదల చేయవచ్చును. కాని జైలు అధికారులు యావజ్జీవ శిక్షా పేరున నేరస్థులను భారత నేర శిక్షాస్మృతి మరియు నేర విచారణ స్మృతి ప్రకారము 14 సం॥ల వరకు తగ్గించలేదను కారణముతో జీవితం జైలులోనే ఉంచుచున్నారు. పార్లమెంటు తగిన విధముగా నేర చట్టములను సవరించి ఈ ద్వంద్వ విధానమునకు స్వస్తి పలుకవలెను.

**జైలు శిక్ష**

నేరస్తులను అదుపులో ఉంచుటకుగాను విధించు సాధారణ శిక్ష జైలు శిక్ష. నేరస్థులను తాత్కాలికముగా సంఘమునుండి వేరుగాయుంచుట వలన ఈ శిక్ష ఉపయోగకరముగా యున్నది. ఈ మధ్య దశాబ్దాల కాలముగా నాగరిక దేశములలో జైలు విధానములు అనేక మార్పులు చెందినది. నేరస్తులను శిక్షించుటకు తక్కువ రక్షణ కలిగిన బహిరంగ జైలు, జైలు వసతి గృహమును ఏర్పాటు చేయబడుచున్నది.

**మరణశిక్ష**

ఈ శిక్ష చాలా కౄరము మరియు అనాగరికము. చరిత్రలో పురాతన కాలము నుండి ఇప్పటి కాలము వరకు ఈ శిక్ష అమలులోయున్నది. ఈ శిక్ష అమలు విధానము వివిధ రకములుగా యుండును. ఈ శిక్ష వలన ఇతరుల ఈ విధమైన నేరములు చేయుటకు వెనుకాడుదురు. కావున ఇది సమర్థనీయమైనది.

తీవ్ర పరిణామాలు ఉండుట వలన మరణ శిక్షను సమీక్షించబడినది. కాని ఈ తీవ్రత మానవుడు మరణ శిక్ష విధింపగల నేరములు చేయుటను సమర్థవంతముగా నిలువరించలేకపోతున్నారని అనుభవ పూర్వకముగా తెలియుచున్నది. అనేక దేశములలో మరణ శిక్ష విధించు హత్యల సంఖ్య పెరుగుటకు తేట తెల్లముగా ఉన్నది.

**భారతదేశములో మరణశిక్ష**

భారత దేశములో భారత నేర శిక్షాస్మృతి మరియు ఇతర చట్టముల క్రింద వివిధ నేరాలకు మరణ శిక్షను విధించుట కలదు. భారత శిక్షాస్మృతి ప్రకారము ఈ క్రింది నేరములకు మరణ శిక్ష విధించవచ్చును.

1) ప్రభుత్వము పై యుద్ధము ప్రకటించుట (Sec 121)

2) తిరుగుబాటు మరియు ప్రోత్సహించుట (Sec 132)

3) అమాయకునికి మరణ శిక్ష విధించులాగున తప్పుడు సాక్ష్యములు తయారు చేయుట లేక సాక్ష్యము చెప్పుట (Sec 192).

4) హత్య (Sec302)

5) స్త్రీలను మతిస్థిమితం లేని వారిని, మత్తులో ఉన్న వారిని ఆత్మహత్యకు ప్రోత్సహించుట (Sec 305)

6) హత్యతో కూడిన దోపిడి (Sec 396)

7) యావజ్జీవ కారాగార శిక్షను అనుభవించు సమయమున హత్య చేయుట లేక హత్యా ప్రయత్నము చేయుట (Sec 301)

8) పెద్ద మొత్తమునకు సంరక్షకుని నుండి మైనరును తప్పించుట (Sec 364ఎ)

9) 10 సంవత్సరములోపు బాలికలను గాని, బంధువుచే 18 సంవత్సరాల వయస్సులోపు బాలికలను మానభంగము చేసినప్పుడు (Sec 376).

1973వ సంవత్సరములో నేర విచారణస్మృతి అమలు వచ్చిన పిదప యావజ్జీవ శిక్షగాని అంతకు తక్కువ శిక్షగాని విధించవలెను. మరణ శిక్షకు తగిన కారణములను చూపవలెను. భారత లా కమీషను కూడ మరణ శిక్షను సమర్థించినది కాని చాలా అరుదుగా మాత్రమే మరణ శిక్షను విధించవలెను. 1956 సం॥న కేంద్ర ప్రభుత్వము రాష్ట్రముల అభిప్రాయము కోరినపుడు, అనేక రాష్ట్రములు మరణ శిక్ష రద్దును వ్యతిరేకించినవి.

అనేక విధములైన శిక్షలలో మరణ శిక్ష మాత్రమే చర్చనీయాంశమైనది. ఈ శిక్షకు అనుకూలముగా, వ్యతిరేకముగా అనేక వాదనలు ఉన్నవి.

**మరణ శిక్ష ప్రతీకార విధానము**

చాలా శతాబ్దాలుగా మరణ శిక్షను ప్రతీకార చర్యగా ఉపయోగిస్తున్నారు. ఎదుటి వ్యక్తి ప్రాణములు తీసిన నేరస్తుని ప్రాణములు తీయుట చట్టబద్ధమను వాదనయున్నది. ఎదుటి వ్యక్తిని హత్య చేసిన నేరస్తుని సంఘము నుండి తొలగించుట అవసరమని భావించడమైనది. ఈ విధముగా బాధితుని , బాధిత సంఘమునకు ఊరట కల్గించు ఉద్దేశ్యమే మరణ శిక్ష ప్రతీకారమును సక్రమముగా వినియోగించిన అది సంఘమునకు ఉపయోగకరము. చట్టమును ఉల్లంఘించు తీసుకొను వ్యక్తిగత కక్ష్యల కంటెను సంఘమును బలపరచు మరియు కాపాడు చట్టబద్ధమైన ప్రతీకార చర్య సమర్థనీయము.

**మరణ శిక్ష నిరోధక పరిణామములు**

నేరస్తుడు మరణశిక్షకు గురి అగుదుననియు భయము అతనిని నేరములు చేయకుండా నిరోదిస్తుంది. హత్యకేసులో విధించు మరణ శిక్ష హంతకుడికి తను చేసిన నీచమైన నేరముపట్ల చట్టము తీవ్రముగా ఉంటుందని భయం కలుగుట వలన హత్యానేరములను తగ్గించవచ్చును. ప్రాచీన కాలంలో బహిరంగముగా మరణ శిక్ష అమలు చేయుట వల్ల ఎక్కువ భయమును కలుగచేసెడిది. కాని ప్రస్తుతం మరణ శిక్ష విధించు నేరములను వీలైనంతగా తగ్గించి మరణ శిక్షను, చట్టములో సమర్థించినప్పటికి వీలైనంత తక్కువగా విధించుచున్నారు. 19వ శతాబ్దంలో నీచమైన నేరములకు తప్ప మిగిలిన నేరములకు మరణశిక్షను విధించుటకు ప్రజలు వ్యతిరేకించారు. బెంతాం మరియు బ్రైట్ అను ఇరువురు ప్రముఖ ఆంగ్లేయ న్యాయ సంస్కర్తలు మరణశిక్ష విరివిగా అమలు పరచుటను ఖండించినారు. సర్ శామ్యూల్ రోమిల్లి కూడా మరణశిక్షను ఇచ్ఛాపూర్వక హత్యానేరములలో మాత్రమే మరణశిక్షను విధించవలెనని ప్రచారం చేసినారు.

ఇంగ్లాండు మరియు సేల్స్ ప్రాంతంలో 1965 నుండి 5 సంవత్సరాల వరకు మరణ శిక్షను తాత్కాలికంగా నిలిపివేసి అటు తర్వాత 1969 సంవత్సరాంతంనకు పూర్తిగా రద్దు చేసినారు.

**సిలోన్ (శ్రీలంక)**

శ్రీలంక నేర శిక్షా చట్టము 1956వ సంవత్సరాన మరణశిక్షను రద్దు చేసినది. కానీ శ్రీలంక ప్రధాన మంత్రి శ్రీభండారనయకే ఘోరముగా హత్యచేయబడుట వలన సంఘ సంరక్షణ విధానముగా మరల మరణశిక్షను అమలు చేయుచున్నారు.

ఫ్రాన్స్

ఈ మధ్యకాలమున నేరశిక్షా శాస్త్రవేత్తలు, న్యాయ సంస్కర్తలు, వాదనలు బలంతో ఫ్రాన్స్ దేశము మరణశిక్షను రద్దు పరచినది. నాగరిక సంస్కరణ నేర శిక్షాశాస్త్రం ప్రకారం మరణ శిక్షను ఉంచుట సమర్థనీయము కాదని అభిప్రాయపడినారు.

అమెరికా దేశములో ప్రస్తుత విధానం ప్రకారం మరణ శిక్షను హత్య మరియు మానభంగం నేరములలో మాత్రమే అమలు పరుస్తారు. పురాతన కాలంలో బహిరంగంగా హింసాత్మకంగా అమలు చేయబడినది. మరణ శిక్షను ఏకాంతముగా ఏవిధమైన బాధ మరియు కాలయాపన లేకుండా సులభంగా మరణించులాగున అమలు చేయుచున్నారు. ప్రస్తుతం అమెరికా దేశంలో విద్యుదఘాతము, ఉరితీత, విషవాయువులతో ఊపిరాడక చేయుట మరియు బుల్లెట్ ద్వారా మరణ శిక్షను అమలు చేయుచున్నారు. చాలా అమెరికా రాష్ట్రాలు మరణశిక్షను పూర్తిగా రద్దు చేసినవి.

**ద్రవ్యపర శిక్ష**

*1) జరిమానా*

కొన్ని నేరములకు జరిమానా మాత్రమే శిక్ష. కొన్ని నేరములకు జరిమానాతో బాటు జైలు శిక్ష కూడా విధించబడును. ముద్దాయి నుండి వసూలు చేసిన జరిమానా ప్రభుత్వ ఖజానాకు చేరుతుంది. ప్రస్తుతం శిక్షా విధానములో సంస్కరణల వల్ల ఈ జరిమానాపైకం బాధితుడికి కానీ లేక అతని బంధువులకు కానీ చెందును.

2) ఆస్తి స్వాధీనం

చర, స్థిర ఆస్తులను స్వాధీనం చేసుకొనుట మరొక శిక్షావిధానం. నేరస్తుని యొక్క ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనును. కానీ ఈ విధమై శిక్ష వలన నిందితుడు తనకున్న ఆస్తిని మొత్తం పోగొట్టుకొనుట వలన వేరే బ్రతుకు తెరువు లేక ఇంకను కఠినముగా మారుటవల్ల సామాజిక సమస్యగా మారును.

## 4.1.8 సంగ్రహము

శిక్ష అనునది సామాజిక బాధ్యత మరియు ప్రజాన్యాయ ఆయుధం. ఇది 5 లక్షణాలను కలిగి ఉంటుంది.

1) ప్రతీకారం

2) ప్రాయశ్చిత్తం

3) నిరోధించుట

4) రక్షణ,

5) సంస్కరణ అనునవి శిక్ష యొక్క ఉద్దేశ్యములు.

ప్రతీకారం మరియు నిరోధించుట అనునవి 20వ శతాబ్దం వరకు ప్రాముఖ్యతను కలిగి ఉండినవి. మానవతావాదం నాగరిక సంఘము, మరియు ఆధునీకరణ యొక్క విధానములను ఉద్దేశ్యములను మార్చి సంస్కరణ విధాన శిక్ష అమలుకు

వచ్చినది. పురాతన, క్రూరమైన, కఠినమగు శిక్షలు అనగా కొరడాదెబ్బలు, కాళ్ళు - చేతులు నరుకుట, ముద్రలు వేయుట, రాళ్ళతో కొట్టుట, కొయ్య దుంగలతో కట్టుట మొదలగునవి అనేక దేశాలలో రద్దు పరచబడినది. మరణ శిక్ష వల్ల నేర నిరోధక పరిణామము ప్రశ్నార్థకమైనది. ప్రస్తుతం సరళమైన మానవీయత కలిగిన మరియు పునరావాస సంస్కరణ శిక్షావిధానముల పట్ల శాస్త్రవేత్తలు అభిలాసిస్తున్నారు.

### 4.1.9 ముఖ్య పదాలు

1) సరికి సరి లేక ప్రతీకారం
2) ప్రాయశ్చిత్తం
3) నిరోధించుట
4) సంస్కరణ
5) శారీరక శిక్ష
6) మరణ శిక్ష

### 4.1.10 అభ్యాసం

1) శిక్ష యొక్క ఉద్దేశ్యములు మారుతున్న ధోరణుల గూర్చి సోదాహరణముగా వివరించండి.

2) శిక్ష యొక్క అర్థం పరిణామం మరియు లక్ష్యాలను వివరించండి.

3) ఈ క్రింది వాటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి.

   ఎ) శారీరక హింస - శిక్ష

   బి) మరణ శిక్ష

### 4.1.11 చదువదగిన గ్రంథాలు :


1. Barnes H E and Teeters N.K. - New Horizons in Criminology
2. Reekless, W.C. - Criminal Behaviour
3. Yilliny, J.K - Criminology and Penology
4. Swetherland E.H. - Principles of Criminology
5. Shaco. C and MC Kay H.D. - Social Factors in Juvenile delinarian
6. Rao, S. Venugopala - Facets of Crime in India
7. Chandra, S - Sociology of Deviation in India

# 4.2. శిక్ష సిద్ధాంతాలు

## 4.2.0 లక్ష్యం :

ఆచరణలో ఉన్న శిక్షల యొక్క సిద్ధాంతములు గురించి తెలియజేయుట ఈ పాఠ్యము య్యొ ముఖ్యాంశం

**విషయసూచిక**

4.2.1 పరిచయము

4.2.2 శిక్ష - సిద్ధాంతములు

4.2.3 భారతదేశంలో సంస్కరణలు

4.2.4 సంగ్రహము

4.2.5 ముఖ్యపదాలు

4.2.6 నమూనా ప్రశ్నలు

4.2.7 చదువదగిన గ్రంథాలు

## 4.2.1 పరిచయము

మానవ సంఘంలో శిక్ష అనునది చాలా పురాతనమైన విషయము. కాలము గడిచే కొద్దీ శిక్ష యొక్క స్వభావము, తత్వము అనేక మార్పులు చెందినది. దీని ప్రకారము అమలులో ఉన్న చట్టములు సవరించబడి ముద్దాయిలను అదుపులోనికి తీసుకొని శిక్షించుటకు కొత్త చట్టముల ఏర్పడినది. ప్రస్తుతము "శిక్ష" అనుపదము మారి దాని స్థానంలో సంఘములో గౌరవముగా బ్రతుకుటకు అవసరమగు పునరావాసమును కల్పించు సంస్కరణ అను అర్థము ఏర్పడినది. ప్రస్తుత కాలంలో మార్పు పరిశీలన మరియు శిక్షా కాలంలో కొంత సమయం బయట తిరుగు అవకాశములను (ప్రొబేషను, పెరోల్) ముద్దాయిలలో సంస్కరణ మరియు పునరావాసములకై అవకాశములను ఏర్పాటు చేయడమైది. సంస్కరణ కార్యక్రమములు ఎక్కువ ఫలవంతమగుటకు అనుగుణంగా "ఆరుబయలుజైలు" కూడా పనిచేయుచున్నది. అయినప్పటికి సంఘంలో నేర సంఖ్య పెరుగుచూనే ఉన్నది. అందువలన మనము పురాతనమైన కఠిన శిక్షలు విధించవలెయునా, లేక ఇంకా ఇతర సరళ పద్దతులు ఉపయోగించవలెనా అను విషయములు చర్చనీయాంశంగా మారినది.

నేరతత్వ శాస్త్రవేత్తలుగా, మనస్తతత్వ శాస్త్రవేత్తలుగా, సామాజిక శాస్త్రవేత్తలుగా, సామాజిక సేవ కార్యకర్తలుగా మనము శిక్ష యొక్క సిద్ధాంతములను చాలా లోతుగా పరిశీలించినచో భవిష్యత్తు సంస్కరణలకు అవసరమగు కొత్త భావాలు తోచవచ్చును.

వివిధ కాలాలలో శిక్షలకు సంబంధించి వివిధ సిద్ధాంతములు ఉన్నది అని చాబ్రా(1992) తెలియజేసెను. ఇప్పుడు కూడా వివిధ దేశములలోని నాగరికత మరియు సంస్కృతిని అనుసరించి శిక్షలకు సంబంధించిన వివిధ న్యాయపరమైన

సిద్ధాంతములు ఉన్నాయి. శిక్షా సిద్ధాంతములు నాలుగు ముఖ్యమైనవి.

1) ప్రాయశ్చిత్తము (Expriation)

2) ప్రతీకారము (Retrifertion)

3) నిరోధము మరియు (Old terrence)

4) సంస్కరణము. (Reformatim)

ఈ పాఠములో ఈ 4 సిద్ధాంతములు మరియు " ముద్దాయిలో మార్పు పరిశీలన" మరియు "శిక్షా అనుభవించు సమయములో కొంత కాలముబాటు స్వేచ్ఛగా తిరుగుట" (ప్రొబేషన్ మరియు పెరోల్) అను ఆధునిక ప్రక్రియలను గురించి వివరించుటయే ముఖ్యోద్దేశ్యము.

## 4.2.2 శిక్ష-సిద్ధాంతములు (Theory of Expriation)

### *1) ప్రాయశ్చిత్త సిద్ధాంతము*

ఈ శిక్ష సిద్ధాంతము వెనుక ఉన్న తత్వము ఏమనగా ముద్దాయి తాను చేసిన నేరములకు పశ్చాత్తాపము పొందుట. ఒకసారి మనిషి తన తప్పును తెలుసుకొని నిజ మనసుతో పశ్చాత్తాపము చెందినట్లైతే అతని లెక్క సరిపోయినట్లుగా భావించబడేది. ప్రతీకార చర్య సిద్ధాంతములో కూడా నేరమునకు తగిన శిక్ష వలన రెండిటి మధ్య సమతౌల్యము ఉండుటవలన ఈ రెండు సిద్ధాంతములను వేరు చేయుట కష్టము. మత దృష్టితో చూసినప్పుడు ప్రాయశ్చిత్తమునకు గురైన శిక్ష అని ఎంచబడినది. ఒక సారి నేరమును ఒప్పుకొని ప్రాయశ్చిత్తము చేసుకున్న తర్వాత సంఘము నేరస్థునికి తనను తాను సంస్కరించుకొని సాధారణ జీవితము గడుపుటకు అవకాశము ఇవ్వవలెనను వాదన కూడా కలదు. కాని ప్రాయశ్చిత శిక్ష అనంతర సంరక్షణ గురించి తర్వాత అనుసరించవలసిన విధానములను చాలా సంఘములు విస్మరించింది.

ఈ ప్రాయశ్చిత్త సిద్ధాంతము ఆచరణలో నేరమునకు సరైన శిక్షా నిష్పత్తిని గుర్తించుట కష్టమైనది. ఇంతేకాక దీని ప్రకారము అనేక పాపములు నేరములు కాలేవు మరియు అనేక నేరములు పాపము కాదు.

ప్రాయశ్చిత్త శిక్ష పురాతనమైనది మరియు నేరము బాధతో పశ్చాత్తాపము ప్రకటించిన సరిపోతుంది.

### *2) సరికిసరి లేక ప్రతీకార శిక్ష సిద్ధాంతము :* (Theory of retribution)

"నీవు నన్ను గాయ పరిస్తే నేను నిన్ను గాయ పరుస్తాను" అనుటయే ఈ సిద్ధాంతము యొక్క అర్థము. సరికి సరియను సిద్ధాంతము దీని అర్థము ఇందులో నేరస్థుడు చట్టమును ఉల్లంఘించి మరి ఒకరిని భాదించుట వలన కంటికి కన్ను పంటికి పన్ను అను విధానమును ఈ సిద్ధాంతములో అనుసరించబడును. సరికిసరి సిద్ధాంతము నేరములను నేరస్థులను అదుపు చేయబడును అను వాదన కలదు. భాదితుడు బాధించిన వానిపై కక్ష తీర్చుకొనును. 18వ శాతాబ్దములో కాంట్ అను తత్త్వవేత్త నేరము చేసినందువలన నేరస్థునికి శిక్ష విధించవలెను. అని ప్రతీకార సిద్ధాంతమును సమర్థించెను. హెగెల్ కూడా ప్రతీకార శిక్షను తీవ్రముగా సమర్ధించును.

సంస్కరణ విధానమునకు ఇది వ్యతిరేకమని విమర్శించబడినది. నేరము చేయువ్యక్తి ఒక్కటే గాక అతని నేర ప్రవర్తనకు తోడ్పడే ఇతర విషయములు కూడా పరిగణించవలెనని విమర్శకుల అభిప్రాయము. ఇంతియేగాక ప్రతీకార విధానము చాలా తీవ్రమైనదనియు మరియు ప్రస్తుత మానవతా వాదముచే నేరస్థుని సరిదిద్దు విధానమునకు సరిపడదని వాదన కలదు. నవీన శిక్షా శాస్త్రము. రక్త పిపాశ శిక్షా విధానములను సమర్థించుటలేదు. శారీరక హింస మరియు బహిరంగముగా శిక్షించుట అనునది ప్రస్తుత సంఘములో ప్రతీకార సిద్ధాంతమును వ్యతిరేకించుచున్నది. కొంతమంది వ్యక్తులు ఒకే విధానమైన నేరము చేసినందువలన ఒకే రకమైన శిక్షలు విధించుట సరికాదు. ఎందుకనగా కొంతమంది యువకులుగాను, మొదటిసారి నేరము చేసినవారుగాను ఉండుదురు మరియు నేర ప్రవృత్తితో నేరములు చేయువారు కంటెను ఇటువంటివారికి దయతో కూడిన శిక్షను విధించుట మంచిది.

### *3) "నిరోధకపర సిద్ధాంతము"*

తీవ్రమైన శిక్షలు భయము వలన మానవులు నేరములు చేయుటకు వెనుకాడుదురు అనుటయే ఈ సిద్ధాంతము వెనుక ఉన్న ఆలోచన. నిరోధకపర శిక్ష విధించుట వలన రెండు విధములైన ఉపయోగములు, వ్యక్తిగతము, సాధారణమైనవి ఏర్పడును అని భావించడమైనది. నేరస్థుడు మళ్ళీ మళ్ళీ నేరములు చేయకుండా తగిన గుణపాఠము నేర్పుటయే గాక, ఇతరులకు కూడా చట్టమును ఉల్లంఘించుటవలన ఏర్పడు పరిణామములను గురించి తెలియచేయుట దీని యొక్క లక్ష్యము. తీవ్రమైన శిక్ష ఎక్కువ నేర నిరోధక ప్రభావమునకు కలిగి యుంటుంది. అనునది తర్కబద్ధము కాని నిజముగా చలించినచో తీవ్రమైన శిక్ష నేర సంఖ్యను తగ్గించలేదు. ఉదాహరణకు మొదటి ఎలిజబెత్ రాణి కాలములో మరణశిక్ష కారణంగా దొంగతనాలు ఎక్కువగా జరగటానికి దారితీసాయి. (చాబ్రా1992).

ఇతరులు నేరములు చేయకుండా నిరోధించుటకు శిక్ష అవసరము. ఒక నేరస్థుని శిక్షించినచో చట్టము ఉల్లంఘించినచో జరుగు పరిణామముగా ఒక ఉదాహరణ నిలబడుటవలన నేరమును నిరోధించు లక్ష్యము చేరువకాగలదు. వ్యక్తిగత స్వేచ్ఛను నమ్మువారు నేరస్థులకు తీవ్రమైన శిక్షలు విధించకపోతే ఇతరులు కూడా నేరస్థులుగా మారుట వలన సాంఘిక జీవనమును స్తంభించుపోవునని అభిప్రాయపడినారు.

అనేక శాస్త్రజ్ఞులు దీనిపై పరిశోధనలు జరిపి అమెరికా లో మరణ శిక్ష యొక్క తీవ్రత హత్యా నేరములుపై ప్రభావము చూపలేదని కనుగొన్నారు. అయినప్పటికిని అన్ని నేరవిధానాలకు ఇదే అభిప్రాయమును వర్తింప చేయలేవు. నిరోధక చర్య అసలు ప్రభావము లేదని చెప్పలేము. అన్ని సందర్భాలలో కాక పోయినను కొన్ని ప్రత్యేక విషయములలో పనిచేయు చున్నది. శిక్ష యొక్క నిరోధక ప్రభావము నేరము యొక్క రకమునకు సమాంతర వ్యతిరేక కలిగి ఉండునని 'దాస్'(1983) తెలియజేసెను. కౄరమైన నేరమునకు శిక్ష యొక్క నిరోధక విలువ తక్కువగా యుండును. చిన్న నేరమునకు శిక్ష ప్రభావము ఎక్కువగా ఉంటుంది.

అనేక శాస్త్రవేత్తలు నేర నిరోధక శిక్షలు, అత్యాచార నేరస్థులు మరియు తక్కువ జ్ఞానముకల వారి పై పని చేయదని తెలిపినారు. మరియు కఠినమైన నేర జీవనమునకు అలవాటు పడిన నేరస్థులు విషయంలో కూడా నేర నిరోధక ప్రభావము పనిచేయుట లేదను వాదన కూడా కలదు.

### *4) సంస్కరణ సిద్ధాంతము :*

జైళ్ళలో జరుగుచున్న శారీరక హింసలు దీని వలన ఏర్పడుతున్న నీతి బాహ్య పరిస్థితులకు వ్యతిరేకంగా నేరస్థుల సంస్కరణ శిక్ష విధానము మొదలయినది. చాలా కాలము పాటు జైళ్ళను శుద్ధి చేయడం మత, నీతి పరమైన మార్గములో

నేరస్థుడు తను చెడు ద్రోవను మార్చుకొనునట్లు సరియైన మార్గములో ఆహ్లాదకర పరిస్థితులు ఏర్పరుచుట అను ద్వంద్వ ఆలోచనతో ఈ సంస్కరణ విధానమును చాలా కాలము తోడ్పడినది. ప్రథమముగా నేరస్థుడు తన చెడు నడతను మార్చుకొని, మంచి చెడులను తెలిసికొని నీతిగా నడుచుకొను స్వతంత్రము కలవాడు. కాని అతనిని సరిగా చూసుకొని అతని నడచు మార్గములోని తప్పులను ఎత్తిచూపినపుడే అతనిలో మార్పు అనునది సంభవము. (చెబ్రా, 1992)

ప్రస్తుతము ఖైదీలను జైళ్ళలోను, బయటను, నీతి మార్గమును చూపి సంస్కరించు విధానము జరుగుచున్నవి. అధికారి పర్యవేక్షణలో మార్పుల పరిశీలన, శిక్షాకాలములో కొంత కాలము తనవారితో కలసియుండుట. లేక కొంతకాలము శిక్షను అనుభవించిన తరువాత అతని నడవడిక, గుణములలో మార్పుకనపడినప్పుడు షరతులపై విడుదల చేయుట మొదలగు సంస్కరణ చర్యలు అమలులో యున్నవి. శిక్షను అనుభవిస్తున్నపుడే నేరస్తున్ని సరియైన విద్యా, ఆరోగ్య పరిస్థితులు ప్రభావముతో సంస్కరించుట ఈ సిద్ధాంత ఉద్దేశ్యము. నేరస్తుని శిక్షించుటకు బదులు సరిగా చూసుకొనుట దీని ముఖ్య లక్ష్యము. ప్రస్తుత కాలములో శిక్ష అనునది నేరస్తుడు తనకు తానే తన చెడు నడతను మార్చుకొనవలెనను వాదము కలదు.

సంస్కరణల క్రింద తన శారీరక లోపాలను, తన వ్యక్తిత్వమును సరిదిద్దుకొనుట,సంఘమునకు వ్యతిరేక భావములు తగ్గించుకొనుట, మంచి పౌరుని లక్షణములను పెంపొందింప చేసుకొనుట ముఖ్యము. ఇటువంటి కార్యక్రమములు స్వతంత్రతను అదుపు చేయుటవలన నిర్బంధముల గురించి కొంచెము బాధాకరముగా యుండును. అటువంటి సహేతుక కారణములను నేరస్థునికి వివరించవలెను. సంస్కరణ సులభతరము అగుటకు దీని యొక్క ప్రాముఖ్యతను నేరస్థుడు తెలుసుకొనులాగున చేయవలెను. కాని కొంతమంది వృత్తిపర నేరస్తులు అధిక తెలివితేటలు, నేరనిపుణతను కలిగి యుంటారు. అటువంటివారి విషయములో సంస్కరణలకు అవకాశము లేదు (చాబ్రా 1992).

అనేక సిద్ధాంతమును పరిశీలించిన పిమ్మట, ఏ ఒక్క సిద్ధాంతము కూడా ఒంటరిగా శిక్ష యొక్క అసలు ఉద్దేశ్యమును సాధింపజాలదు అని తెలియుచున్నది. అందుకే కాడ్‌వెల్ అనునతడు " శిక్ష అనునది కూడా నేరస్థుడు న్యాయస్థానము మధ్య ప్రతీకారము, నిరోధకము సంస్కరణ పాటించుటయేగాక, వీటి మధ్యగల విలువలను ఒక దాని వెనుక మరొకటి అమలులో యుండుట వలన సమతౌల్యమును పాటించు ఒక కళగా చెప్పవచ్చును" అని తెలియజేసెను.

అనేక పరిస్థితులను పలు కోణములను పరిశీలించి ప్రతినేరమునకు ఒకే విధానమైన శిక్షగాకుండా పరిస్థితులకు తగు విధముగా ఒకటి లేక ఇతర విధానములను కూడా అవలంభించుటయే శిక్షకు సరియైన అర్థము. సంస్కరణము మరియు పునరావాసము సమర్థవంతంగా పని చేయుటకు, నేరస్థులు మరియు సంస్కరణాధికారుల మధ్య సదవగాహన ఏర్పరచుట చాలా ముఖ్యము జైళ్ళలో పని కార్యక్రమాలు ఏర్పాటు చేయుటవలన నేరస్తునిలో తను ప్రభుత్వమునకు, సంఘమునకు భారము కాదని, తనుకూడు కష్టపడి సంపాదించగలనను అభిప్రాయము ఏర్పడును ఆరుబయట జైలు ఏర్పాటు వెనుక నేరస్తుడు తను సంఘమునకు దూరము కాలేదను విశ్వాసము ఏర్పరచుట ముఖ్యోద్దేశ్యము. జామీను పై విడుదల , శిక్షా కాలము తగ్గించుట, శిక్షాకాలములో కొంత కాలము తన వారి మధ్య యుండు అవకాశములు కల్పించుట, (ప్రొబేషను, పెరోల్ షర్లో) నేరస్తులు సంఘము, తన కుటుంబసభ్యుల మధ్య ఉన్నాయను అభిప్రాయము ఏర్పడును.

## 4.2.3 భారతదేశంలో సంస్కరణలు :

ప్రస్తుతము సంస్కరణ తత్వం మేరకు నేరస్తులను రోగాలతో బాధపడుతున్న రోగులుగా పరిగణించవలె. భాదపడుతున్నారు. రోగిలాగా భావించి సరియైన వైద్య విధానముతో (సంస్కరణ) రోగమును కుదుర్చవలెను. నడవడిక

మార్పు అవకాశం మరియు శిక్షా కాలంలో కొంత కాలంలో తన వాళ్ళల్లో కలిసి ఉండుటకు అవకాశము సంస్కరణ పునరావాస విధానము ఇది వరకే సులభతరము చేయబడినది. దీనితో పాటు నేరస్తులు సంఘమునకు సులభముగా కలిసి పోవుటకు వీలుగా "ఆరు భయళ్ళు జైళ్ళు" ఏర్పాటు చేయబడినవి. కాని ఈ సౌకర్యములు మొదటి సారిగా చిన్న నేరములు చేసిన ప్రథమ నేరస్తులు మరియు తమ నడవడికను సులభంగా సాధారణ పరిస్థితులకు అనుకూలంగా మారగల వారికి మాత్రమే ఉపయోగపడుతున్నది. ఇంతేకాక మూసివున్న జైళ్ళలో కఠినమైన తీవ్రమైన నేరస్తులు ఎందరో జైలు శిక్ష అనుభవిస్తున్నారు. ఇటువంటి వారు విడుదలలైన పిమ్మట చాలా కాలము సమాజమునకు దూరముగా ఉన్నందు వలన వీరిపైన తదుపరి జాగరూకత పర్యవేక్షణ చాలా అవసరము. చాలా కాలము తన వారికి దూరముగా జైలు శిక్షను అనుభవించి విడుదలైన వ్యక్తిని అతని బంధు మిత్రులకు తమలో ఒకడిగా కలుపుకొనుటకు మానసికముగా సిద్ధపడివుండరు. నేరస్తులను ముద్ర అతనిపై సామాజికంగా ఉన్నంత వరక అతనిని సాధారణ వ్యక్తిగా భావించుకును అవసరమైన సహాయం చేయుటకు సిద్ధముగా వుండరు. కుటుంబ సభ్యులు కూడ అతనికి స్వాగతముకు చెప్పుటకు సిద్ధముగా వుండరు. అందువలన విడుదలైన ఖైదికి అనేక కోణములలో సర్దుకు పోవటానికి చాలా ఇబ్బంది పడతారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని పునరావాస కార్యక్రమాలను ఏర్పాటు చేయుటవలన తన యొక్క ఇబ్బందుల నుండి బయటపడి సంతోషకరమైన పునరావాసమునకు సిద్ధపడును.

నేరస్తుని సాంఘీక బహిష్కరణ మరియు ఇతరులపై ఆధారపడుటకు తగ్గించుట, సామాజిక పరసమస్యల నుండి బయటపడుటకు సహాయము, అతని సామాజిక ఒంటరితనమును తగ్గించుట చీకటిమయము చేసే నేర జీవిత మచ్చను తొలగించుట, మానసికముగా సామాజికంగా అతనికి సర్దుబాటు చేయుటకు విడుదల పిదప జాగ్రత్త సంస్కరణల చట్టములో ముఖ్య భాగములుగా భావించబడినది. (యం.ఎస్. సచ్‌నిస్) సామాజిక కార్యక్రమ గ్రంథము. సంక్షేమ మంత్రిత్వ శాఖ(పుట22) జైలు నుండి విడుదలైన ఖైదికి అవసరమైన ధ్యాన, పర్యవేక్షణ దిశా నిర్దేశాలకు అవసరమైన కార్యక్రమాలను ముందుగానే రూపకల్పన చేసికొనుట దీని ఉద్దేశ్యము. ఇంతయే కాక సమాజము మరియు కుటుంబము అతనిని ఆమోదించే విధంగా సంస్కరణలు చేయవలె. (రిపోర్ట్ ఆఫ్ ది అడ్వైజరీ కమిటి ఆన్ ఆఫ్టర్ కేర్ ప్రోగ్రామ్స్ 1955 పుట 214)

శిక్ష అనుభవించిన తర్వాత విడుదలైన ఖైదీ యొక్క తీవ్ర నేర స్వభావమును అరికట్టుటలో మరియు వారు మరల నేరం చేయకుండా ఉండడానికి విడుదల తార్వత సంరక్షణ చాలా ప్రాముఖ్యతను కలిగి ఉన్నవి. జైలు నుండి విడుదల అయిన వెంటనే ఖైదీ అనేక విధములైన సామాజిక మరియు వ్యక్తిగత సమస్యలను అనగా కుటుంబ సంబంధమునకు దూరమవుట, సరైన ఉద్యోగ అవకాశములు లేక పోవుట నేరస్థుడు అను సామాజిక పర మచ్చను కలిగియుండుట మొదలగునవి ఎదుర్కొనవలసి ఉంటుంది. ఇటువంటి తీవ్రమైన సమస్యలను విడుదలైన ఖైదీ ఎదుర్కొనుట వలన అవసరమైన ఓదార్పు, సానుభూతి, సహాయము సరైన సంరక్షణ లేకపోతే అతను మళ్ళి నేరజీవితమునకు మళ్ళే ప్రమాదము ఉన్నది. విడుదలైన ఖైదీకి అవసరమైన విడుదల తర్వాత సంరక్షణ లేకపోతే తీవ్రమైన నేర స్వభావమునకు దారితీస్తోంది. (గుహరాయ్ 1977 పుట 73) కృత్రిమ మరియు పరిమితము చేయబడిన అదుపు జీవితము సందేహములు, కష్టములు, సంకోచములు మొదలగువాటికిన్ని, తృప్తి కరమైన పౌరజీవనము సుస్థిరత వలన సంఘములో స్వేచ్ఛా పునరావాసమునకు మధ్య విడుదల తర్వాత రక్షణ వారధిలాగా పని చేస్తుంది. భారత ప్రభుత్వ ఆధునిక జైలు పుస్తకము 1970 పుట 264) ఆధునిక జైలు పుస్తకములో విడుదల తర్వాతి రక్షణ సేవల యొక్క ఉద్దేశ్యములు:-

1. సహాయము, దిశానిర్దేశము, సలహాలు, ఆసరా మరియు సంరక్షణ ఏర్పాటు చేయుట.
2. విడుదలైన వ్యక్తి తన యొక్క మానసిక, సామాజిక, ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడుటకు అవసరమగు సహాయము చేయుట.

3. శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి లేక అతని కుటుంబంకు శిక్ష వల్ల ఏర్పడిన సామాజిక ముద్రను తొలగించుటలో సహాయపడుట.

4. విడుదలైన వ్యక్తి సామాజిక బాధ్యతను అతని యొక్క కర్తవ్యమును సమాజంలో నివశించుటకు కావలసిన ఆవసరములను, అతని అలవాట్లను దృక్పథమును విధానములను గురంచి అవగాహన ఏర్పరచుట.

5. విడుదలైన తర్వాతి వాతావరణమునకు, సులభముగా అలవాటుపడుటలో సహాయము చేయుట.

6. కుటుంబ సభ్యులతో, ఇరుగుపొరుగు వారితో, సహ ఉద్యోగులతో మరియు సమాజంలో తృప్తికరముగా జీవించునట్లు ప్రోత్సహించుట.

7. తనకాళ్ళపై తాను నిలబడి సమాజమునకు ఉపయోగపడు పౌరునిగా మారుటకు తగు తోడ్పాటునిచ్చుట.

8. వృత్తి నైపుణ్యమును, ఆర్థిక, సామాజిక, స్పృహను కలిగి సత్పునరావాస విధానంలో తగు తోడ్పాటునందించుట.

9. స్వేచ్ఛా జీవన ప్రవంతిలో అన్ని విధములుగా అమరుటకు అవసరమైన విధానములను చివరి సారిగా పూర్తి చేయుట మొదలగునవి భారత ప్రభుత్వం ఆధునిక జైలు పుస్తకం 1970)

విడుదల తర్వాతి సంరక్షణ సేవల యొక్క ప్రాముఖ్యత మనక తెలిసినప్పటికి మనదేశంలో 20వ శాతాబ్దము సామాజిక సంఘములు తగిన తోడ్పాటకను ఇచ్చుటలో కొంతమేరకు మాత్రమే ప్రయత్నములు జరిగినవి. ఆర్థిక సమస్యలు నేరములకు సంబంధించిన ఆర్థిక సామాజిక సమస్యల పై అవగాహన లేక పోవుట మరియు సాధారణ నిర్లప్తత ఈ విధానమునకు ముఖ్యమైన ఆవరోధములు.

అమెరికాలో అప్పటి సంయుక్తరాష్ట్రాలలో 1893వ సంవత్సరమున ఈ సంస్కరణను అవసరమగు చిన్న మొత్తంతో నిధి క్లాండామార్టిన్ నిధులు అన్న పేరుతో ఏర్పాటు చేయడం మొట్టమొదటిసారిగా నమోదు కాబడిన కార్యక్రమము. ఈ నిధుల నుండి అనేక మంది విడుదల అయిన ఖైదీలకు క్రొత్త జీవితమును ప్రారంభించుటకు అవసరమగు ఆర్థిక సహాయమును అందించంబడినది. 1894వ సంవత్సరమున ప్రథమముగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రములో విడుదలైన ఖైదీల సహాయ సంఘము అనునది ఏర్పాటు చేయడబడినది. అటు పిమ్మట1921-1933 మధ్య ఇటువంటి అనేక సంస్థలు మద్రాసు మధ్య ప్రాంతము పంజాబు, బెంగాల్, బొంబాయి రాష్ట్రములలో స్థాపించబడినది. నిధుల కొరత, ప్రభుత్వ సహాయలేమి వలన కొన్ని సంఘములు మూసి వేయబడినది. అయినప్పటికి ఉత్తరప్రదేశ్ నేర నిరోధక సంస్థ, అఖిల భారత నేర నిరోధక సంఘము, మద్రాసు విడుదల ఖైదీల సహాయ సంఘము మరియు మహరాష్ట్ర వ్యక్తి నడవడిక పర్యవేక్షణ మరియు విడుదల తర్వాతి సంరక్షణ సంఘము ఇప్పటికిన్ని పని చేయుచున్నవి. 1928వ సం॥న బెంగాల్‌లో పశ్చిమ బెంగాల్ బాల మరియు ఇతర నేరస్థుల విడుదల తర్వాతి సంరక్షణ సంఘమును, బాల నేరస్థుల బడి మరియు సంస్కరణ బడులు, నుండి విడుదలైన బాల మరియు కౌమార వయస్సు నేరస్థుల పునరావాస పర్యవేక్షణకై స్థాపించబడినది మరియు విడుదలైన నేరస్థుల కొరకు పూణాలో నవజీవన్ మండల్ అను సామాజిక సేవా సంఘము చాలా కాలము బాగుగా పని చేయుచున్నది. పంజాబ్ మరియు ఢిల్లీ ప్రాంతములలో కూడా ఇటువంటి సంస్థలు బాగా పని చేయుచున్నవి.

ప్రతి జిల్లాలోనూ విడుదలైన ఖైదీలకు అవసరమగు అందించు సేవా సంఘము ఒకటి అయినను ప్రారంభించవలెనని ముళ్ళా కమిటి సలహా ఇచ్చెను. “ఇటువంటి సేవా సంఘములను విడుదలైన నేరస్థుల సహాయము కొరకు ఏర్పాటు

చేయుటకు అవసరమగు ప్రోత్సాహము ఇచ్చుట ప్రభుత్వము యొక్క లక్ష్యముగ ఉంచుకొనవలెను. ఇటువంటి సేవా సంఘములకు అవసరమగు ఆర్థిక మరియు ఇతర సహాయమును అందించిన, ఇటువంటి కార్యక్రమములు చేయుట, సులభమవును. 'సేవా కార్యకర్తలు తమ విరామ సమయము కొరకై వినియోగించుటను సామాజిక పరముగా గుర్తించవలెయును'' అని ఈ కమిటి తెలియజేసినది. (అఖిల భారత జైలు సంస్కరణలు భారత ప్రభుత్వ నివేదిక 1980-83 2వ సంపుటి పుట 267)

విడుదల తర్వాతి సంరక్షణ కార్యక్రమాల సలహా సంఘము 1955 సిఫార్సుల మేరకు సంస్కరణ, మరియు ఇతర సంస్థలలో తర్ఫీదు పొందినవారికి అవసరమైన పునరావాస కార్యక్రమమును శీఘ్రతరము చేయుటకై అనేక రాష్ట్ర ప్రభుత్వములు అనేక చర్యలు చేపట్టినది. కేంద్ర ప్రభుత్వము నుండి అనేక సంస్థలకు అందుతున్న ఆర్థిక సహాయముతో విడుదలైన ఖైదీలకు అవసరమైన పునరావాసములను చేయుచున్నవి. ఇటువంటి సేవా సమాజముల ద్వారా సేవలందిస్తున్న రాష్ట్రములలో ఆంధ్రప్రదేశ్, ఆస్సాం, బీహార్, హిమాచల్ ప్రదేశ్ తమిళనాడు మరియు త్రిపుర రాష్ట్రమును ప్రత్యేకముగా పేర్కొనవచ్చును.

అనేక కమిటీల ఎన్నో సిఫార్సులు చేసినప్పటికిని మన దేశంలో ప్రస్తుతము అమలులో ఉన్న విడుదల తర్వాతి సంరక్షణ సేవలు తృప్తికరముగా లేవు. సంస్కరణల సంస్థలలో ఉండిన వ్యక్తులకు ఏర్పడిన మచ్చ, సాధారణ ప్రజానీక సానుభూతి లేకపోవుట, పూర్వాశ్రమ నిందితులు కుటుంబ సభ్యుల యొక్క సహకారము లేకపోవుట పునరావాసమునకు ప్రతిబంధములుగా నిలుచు చున్నవి. ప్రభుత్వ ప్రోత్సాహము లేకపోవుట, ఆరకొర వసతులు, చాలినంత ఆర్థిక వ్యసలుబాటు లేకపోవుట అవసరమైన సుశిక్షుతులు మరియు శిక్షణా పరికరములు అవసరమగుట మొదలగునవి ఆర్థిక, సామాజిక పునరావాసమునకు అవసరమైన విడుదల తర్వాతి సంరక్షణ కార్యక్రమములకు అవరోధముగా ఉన్నవి (చట్టోరాజ్ 1988) ఆధునిక శిక్షా విధానము నేరస్థుడు సమాజంలో చట్టవిధేయులుగా బ్రతుకులాగున పునరావసమును ఏర్పాటు చేయుచున్నవి. కాని నేరస్థుడు సమాజంలో తనకూడా ఒక భాగమేననియు మరియు సమాజము కూడా అతని యొక్క సంక్షేమములో ఆసక్తి చూపనంతవరకు ఇది సాధ్యముకాదు. విడుదలైన తర్వాతి సంరక్షణ మానవీయత మరియు సమర్థవంతంగా నిర్వర్తించకపోతే జైలు లోపల ఇచ్చిన సంస్కరణ కార్యక్రమములు ప్రయత్నములు సఫలీకృతము కావు అని శ్రీవత్సవ (1977) సరిగా ప్రవచించెను.

నేరస్థుని పునరావాసము నేరస్థుడు సుశిక్షుతుడైన కార్యకర్త మరియు సమాజము యొక్క సమన్వయ ప్రయత్నము సమాజము తన యొక్క భాద్యతను తెలుసుకొని సరైన వ్యూహముతో నడుచుకొనకపోతే విజయవంతంగా ముగిసిన నేరస్థుని పునరావాస కార్యక్రమము నష్టమైపోవును అని మార్గోలిన్(1967) యొక్క సంక్షిప్త అభిప్రాయము.

ఈ విధముగా విడుదల తర్వాతి సంరక్షణ సేవా ఇందుకోసమే ఉన్న ఏ కొద్ది మంది బాధ్యత అని భావించరాదు. సమాజంలోని వ్యక్తుల మరియు ప్రభుత్వము ఇది మనందరి లాభము కొరకు ఏర్పాటు చేయబడినది. పవిత్ర కార్యక్రమము అని భావించవలసిన గొప్ప సమయము ఆసన్నమైనది. ఈ సందర్భంగా ప్రభుత్వము మరియు ప్రభుత్వేతర సంస్థలు విడుదలైన ఖైదీలకు అవసరమైన సేవలనందించు ప్రాముఖ్యతను గురించి ప్రజలలో సద్భావనా కార్యక్రమము ప్రచారం చేసినచో అందరు ఈ కార్యక్రమమును అర్థవంతముగా మార్చగలరు.

## 4.2.4 సంగ్రహము

వివరముగా చెప్పవలెనంటె ప్రాయశ్చిత్తము, ప్రతీకారము, నిరోధకము మరియు సంస్కరణ అను నాలుగు ముఖ్యమైన శిక్షా సిద్ధాంతములు కలదు. ప్రాయశ్చిత్తము అనునది పురాతన శిక్షా విధనము. ఇందులో ముద్దాయి మాత్రమే తను చేసిన నేరమునకు పశ్చాత్తాపము ద్వారా నేర పరిహారము చేసుకొనును. ప్రతీకార సిద్ధాంతము బాధితుడు నేరస్థుని పై తీర్చుకొను

ప్రతీకారమునే శిక్షగా చూడబడినది. శిక్ష అనునది ఇతరులను నేరములు చేయుట నుండి నిరోధించుట నిరోధక సిద్ధాంతము. ఇతరులు నేరములు చేయకుండా నేరస్థుడిని ఉదాహరణగా చూపించి శిక్షించడము వలన ఇతరులలో భయము కలుగును.

సంస్కరణ సిద్ధాంతము మేరకు శిక్షించుటయే కాక సంస్కరణ కూడా శిక్షలో ఒక భాగము.

## 4.2.5 ముఖ్యపదాలు

ప్రాయశ్చిత్తము (***EXPIATION***)

చికిత్స (***TREATMENT***)

ప్రతీకారము (***RETRIBUTION***)

నిరోధకము (***DETERRENCE***)

సంస్కరణ (***REFORMATION***)

## 4.2.6 నమూనా ప్రశ్నలు

1) నేరములలో సంస్కరణ శిక్ష యొక్క ఆవశ్యకతను, ప్రాముఖ్యతను వివరించండి?

2) వివిధ శిక్ష సిద్ధాంతములను సంక్షిప్తముగా వివరించండి.

3) ఈ క్రింది వాటికి సంక్షిప్త సమాధానములు వ్రాయండి?
   ఎ) ప్రతీకార సిద్ధాంతము బి) నిరోధక సిద్ధాంతము.

## 4.2.7 చదువదగిన గ్రంథాలు


1. Barnes H E and Teeters N.K. - New Horizons in Criminology
2. Reekless, W.C. - Criminal Behaviour
3. Yilliny, J.K - Criminology and Penology
4. Swetherland E.H. - Principles of Criminology
5. Shaco. C and MC Kay H.D. - Social Factors in Juvenile delinarian
6. Rao, S. Venugopala - Facets of Crime in India
7. Chandra, S - Sociology of Deviation in India

# యూనిట్ - 4

## 4.3 నేరస్థుల సంస్కరణ పరిపాలన విధానము

### 4.3.0 లక్ష్యం

నేరస్థుల సంస్కరణ పరిపాలన విధానాల గురించి వాటికి సంబంధించిన పద్ధతుల గురించి ఈ పాఠ్యాంశము యొక్క లక్ష్యం.

**విషయసూచిక :**

4.3.1 పరిచయము

4.3.2 నేరసంస్కరణ - భావన

4.3.3 నేరస్థుల సంస్కరణ పరిపాలన విధానము

4.3.4 బాలనేరస్థుల సంస్కరణ

4.3.5 సమాజపర సంస్కరణ - సముదాయపర సంస్కరణ

4.3.6 ప్రస్తుత రీతులు

4.3.7 సంగ్రహము

4.3.8 ముఖ్యపదములు

4.3.9 చదువదగిన గ్రంథాలు

### 4.3.1 పరిచయము

సామాజిక శాస్త్రము ప్రవర్తనా శాస్త్రములు అభివృద్ధి చెందినందువలన నేరములను నియంత్రము చేయు పురాతన శిక్షా విధానములైన నేర నిరోధము ప్రతీకారము, నేరస్తుణ్ణి నేరము చేయుట నుండి అశక్తున్ని చేయుట మొదలగునవి కాల క్రమేణ తన తప్పులు తెలుసుకొని సమాజంలో చట్టమును గౌరవించు వ్యక్తిగా స్వతంత్రముగా గౌరవముగా బ్రతుకు పౌరునిగా తీర్చిదిద్దు విధానములు ప్రవేశించినవి. ఒక వ్యక్తి యొక్క నమ్మకాలను జీవిత విధానమును సరిదిద్దుట ద్వారా సంఘమును నేరములు నుండి రక్షింపవచ్చును అని అనుభవ పూర్వకముగా తెలిసినది. సాంఘిక జీవమునకు దూరముగా బ్రతుకు పరిస్థితులను మార్పు చేయలేనప్పుడు నేరములను అదుపు చేయుటకు ఉపయోగించు పద్ధతులు అవసరమౌతాయి. మానవ జీవితమును కొన్ని వేల సంవత్సరములుగా అల్లకల్లోలముగా చేస్తున్న నేరసంఘటనలోను ఇది సామాజిక మరియు నేరమయ విషయములపై నడవడిక ప్రభావము చూపకలదను ఉద్దేశ్యముతోనే తప్పును సరిదిద్దుకొను విధానము ఏర్పడినది. ఇతర దేశములలోనే లాగానే మన దేశమందు కూడ నేరస్తుని వరకు వ్యక్తిగత పర్యవేక్షణ అతని యొక్క వ్యక్తిగతంగా అతనిలో మార్పు చేసుకోవచ్చు నేరస్తున్ని సంస్కరించు తప్పుదిద్దుకొనే కార్యక్రమము సామాజిక అవసరాలను, ప్రమాణాలకు అనుగుణంగా వారిని తయారు చేయటానికి పద్ధతులను ప్రవేశపెట్టారు.

## 4.3.2 నేరసంస్కరణ - భావన

పురాతన కాలంలో తప్పు చేయు వ్యక్తులను దండించుట ద్వారా మార్చుట అను ప్రాథమిక విషయమునకు పూర్తిగా భిన్నమైన సంస్కరణల విధానము వచ్చినది. మన దేశములో శిక్షాస్మృతి, నీతి కోవిదులైన మనువు, కౌటిల్యుడు, యజ్ఞవల్క్యుడు, బృహస్పతి, కామందక మొదలైన వారు సామాజిక శ్రేయస్సు - దృష్ట్యా నేరస్తుల యొక్క తరగతులను నడవడిక విధానమును బట్టి; వివిధ రకములుగా శిక్షింపబడినారు. మధ్యకాలమున న్యాయ విధానము పురాతనముగా ఉండినను అధికారములో వున్న వ్యక్తుల యొక్క ఇష్టాయిష్టములపై మతపర సిద్ధాంతములపై అనుసరించి శిక్షలు ఉండెడివి. ఆంగ్లేయుల కాలంలో కూడ నేరచట్టములు విదేశీపరిపాలకుల యొక్క ప్రయోజనములకు కాపాడుట కొరకే వుండెడిది. మానవ హక్కులకు తక్కువ ప్రాధాన్యత ఉండెడిది. 1836వ సం॥న లార్డ్ మెకలే అధ్యక్షతన జైలు క్రమశిక్షణ సంఘము ఏర్పడినప్పటి నుండి జైళ్ళ పర్యవేక్షణకు ఒకే విధమైన చట్టమును జైళ్ళలోని ఆరోగ్య పరిశుభ్రత, రక్షణ సమస్యలకు సంబంధించి జైళ్ళ పర్యవేక్షణ విధానమును మొదలగు ముఖ్యమైన చర్యలను తీసుకోబడినది. జైళ్ళ చట్టము 1894 సంస్కరణ పాఠవాలల చట్టము 1897 బాల మరియు పెద్ద వయస్సు నేరస్తుల యొక్క శిక్షావసర సమస్యల గురించి తీవ్రమైన ఆలోచనలను రేకెత్తించినది. అయినప్పటికిని 20వ శతాబ్ద ప్రారంభములోనే నేరస్థుల సంస్కరణల సంఘములో పునరావాసము ప్రాముఖ్యతను శిక్షాస్మృతి విధానముగా గుర్తించి సంస్కరణల విధానముగా మొదలుపెట్టబడినది. స్వాతంత్ర్యానంతరము ఈ అభివృద్ధి శీఘ్రత దృష్ట్యా నేరసంస్కరణలనే నవీన పద్ధతులకు దారి తీసినది.

## 4.3.3 నేరస్థుల సంస్కరణ పరిపాలన విధానము :

నేరస్థులను గుర్తించి, చదువు, పునరావాస కార్యములు ప్రభుత్వము స్వయముగా గాని లేక ఇతర సామాజిక సంస్థల సహకారముతో ఏర్పాటు చేయు అన్ని కార్యక్రమములను ఈ సంస్కరణలలో సంక్షిప్తపరచబడియున్నది.

దేశములో జైలు అనునది సంస్కరణలకు గొప్ప ప్రదేశము. జైలు సంస్కరణ ఉద్యమము వలననే వివిధ రకములైన బాల మరియు పెద్ద వయస్సు నేరస్థులకు నేరసంస్కరణసేవలు అభివృద్ధి చెందినవి. 1919-20 మధ్యకాలములో భారత జైళ్ళ కమిటి జైళ్ళలోని పరిస్థితులను అధ్యయనము చేయుటకు మొదటిసారిగా ఏర్పడినది. జైళ్ళను సంస్కరణ కేంద్రముగా పేర్కొంటు జైళ్ళ విధానము పై న్యాయపరమైన మార్పులు, నిర్మితిని పునర్నిర్మాణము మరియు సిబ్బంది అభివృద్ధిపై అనేక విలువైన సలహాలను ఇవ్వబడినది. ఈ కమిటి సలహాల ముఖ్య ఉద్దేశ్యము వివిధ నేరస్తులకు అవసరమైన మానవతా దృష్టిలో సంస్కరణ చికిత్స చేసే కేంద్రముగా మార్చుటయే. జైళ్ళలో ఎక్కువ మంది కిక్కిరిసినట్లు యుంచుట., పురాతన విధానములను నిరసిస్తూ, ఈ కమిటి, బాలనేరస్తులను పెద్దవయసు నేరస్తులతో కలిపియుంచుట వలన వారిపై ఏర్పడు విషపరిణామమును నివారించుటకు అనేక జైలు సంస్కరణలను సూచించినది. తక్కువ జైలు శిక్ష విధించుటకంటెను, అధికారి పర్యవేక్షణలోయుంచుట, జుల్మానీ వేయుటలేక హెచ్చరించుట మొదలగు ఇతర విధానములను అనుసరించవచ్చును. సంస్థ సిబ్బంది యొక్క ప్రాముఖ్యతను గుర్తించినందువలన ఈ కమిటి నేరస్తులను సరియైన శిక్షణ, నేర్పుగల వ్యక్తుల ఆధీనములో ఉంచవలెనని సలహానిచ్చారు. జైలు ఉద్యోగుల పనితనమును పెంపొందింపచేయుటకు, కార్యనిర్వాహక మరియు గుమస్తా పనులను విడదీసి, సుశిక్షితులను ఆస్థానములో నియమించుట చాలా అవసరము. నేర సంస్కరణ విధానము మరియు న్యాయ చట్ట సంస్కరణలు పెనవేసుకున్న ఈ విధానముపై కమిటి చేసిన సలహాలు సూచనలు చాలా ఉపయోగకరమైన ప్రభావమును కలిగి యుంటుంది.

బాల నేరస్తులకు అవసరమైన ప్రత్యేక విధానమును ఏర్పరచు దిశగా 20వ శతాబ్ద ప్రారంభములో మద్రాసు, బొంబాయి, కలకత్తా మొదలగు ప్రాంతములు బాల చట్టములను రూపొందించినవి. అటు తరువాత కాలమున ఇతర ప్రాంతములు కూడ

ఈ విధమైన చట్టములను తయారు చేసినవి. యుక్త వయస్సు నేరస్థులను సరిదిద్దుటకు అవసరమైన సంస్కరణ పాఠశాలల చట్టములు కూడ కొన్ని రాష్ట్రాలు తయారు చేసినవి.

భారత ప్రభుత్వ చట్టము 1935 మేరకు జైళ్ళ నిర్వహణ అధికారిములను స్వతంత్ర ప్రతిపత్తిగల రాష్ట్రాలకు బదిలీ చేయుటవలన, అనేక రాష్ట్రాలలో సంస్కరణ ఆచరణ సూచలకు జైలు సంస్కరణ సంఘములను ఏర్పాటు చేసినవి. కాని భారత దేశంలోని జైళ్ళపైన ఆంగ్ల ప్రభుత్వము శీతకన్ను వేసియుండినందు వలన అణచివేత విధానం వలన మరియు స్వతంత్ర పోరాట కాలములోయుండిన సాంఘిక, రాజకీయ పరిస్థితుల వలనను, భారతదేశంలోని జైళ్ళను నిర్లక్ష్యము చేసినది.

భారత స్వతంత్ర పోరాటంలో రాజకీయ నాయకులు అమానుష చిత్రహింసలు జైళ్ళ దుర్భర పరిస్థితులను అనుభవించినందువలన స్వతంత్రానంతరము దేశ పునర్నిర్మాణ స్ఫూర్తితో ఆధునిక సంస్కరణల ముసాయిదాను మన దేశ సాంఘీక పరిస్థితులకు అనుగుణంగా సంస్కరణ సేవల రూపకల్పన జరిగినది. 1952వ సంవత్సరమున దేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మన దేశములోని జైల విధానంలోని సమస్యలను సమీక్షించుటకు ఐక్యరాజ్య సమితి ద్వారా డా॥డబ్ల్యు.సి. రెక్లెస్ ను ఆహ్వానించినది. అతనిచే సమర్పించబడిన చారిత్రాత్మక నివేదిక 1957లో సంస్కరణ సేవల ఏకీకృత విధానము గురించి అవసరమైన సూచనల కొరకు అఖిల భారత జైల్ల సలహా సంఘమును ఏర్పాటు చేయుటకు దోవ చూపినది. ఈ సంఘముచే తయారు చేయబడిన జైళ్ళ మేన్యువల్ నమూనా ప్రస్తుత జైళ్ళను సంస్కరణ కేంద్రములుగా అభివృద్ధి చేయుటకు అవసరమైన విధానములను విశదముగా తెలియపరచు చున్నది. జైళ్ళ అనుబంధ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్నందువలన కేంద్ర ప్రభుత్వంచే తయారు చేయబడిన జైలు ముసాయిదా సూచనలను తమ తమ జైళ్ళ మేన్యువల్‌లలో అనుసరింపచేయుట కేంద్ర ప్రభుత్వ కృషికి ఉదాహరణ. ఇన్ని ప్రయత్నములు చేసినప్పటికి అమలు చేయు విషయములో మాత్రము చాలా వెనుకబడి సంస్కరణ విధానములు ఎండమావిలా మారుతున్నాయి.

పెద్దలు, యుక్తవయస్కులు, బాలనేరస్థులు, స్త్రీలు మరియు మానసిక రోగులందరికిని ఒకే విధమైన సంస్థలలో ఉంచబడుతున్నారు మరియు ఎప్పుడో విదేశీ పాలనలో ఉండిన పురాతనమైన జైలు కర్మాగారములు మరియు వ్యవసాయమును ఇప్పటికి కూడా అనుసరించుచున్నారు. ఈ వ్యవస్థ మొత్తము అనేక సంస్కరణ విధానములో మళ్ళీ పూర్తిగా సరి చేయువలెనని కిక్కిరిసి ఉన్న జైళ్ళ వ్యక్తిగత సంస్కరణ విధానమునకు అవసరమైన సంస్థాగత వనరులు లేక సమస్యలు జైలు సంస్కరణలకు అవరోధంగా ఏర్పడినది. కొన్ని దశాబ్దములుగా జైలులోని ఖైదీలసంఖ్య మరియు విచారణలో ఉన్న ఖైదీల సంఖ్య పెరిగిపోవు చున్నది. అనేక రాష్ట్రములలో సంస్థ పరిమితికి మించి జైళ్ళలోని జనాభా పెరుగుటకు జైళ్ళ క్రిక్కిరిసి ఉండడమే కాక వివిధ రకములైన నేరస్థులను ఒకే గుంపుగా ఉంచడం కూడా కారణము. విచారణలో ఉన్న ఖైదీల సంఖ్యయే కాక జైళ్ళలో జనసమ్మర్దంగా ఉండుటక అనేక కారణములు కలవు. కొన్ని ప్రాంతాలలో విచారణలో ఉన్న ఖైదీలే కాక కొత్త చట్టములు క్లిష్టతరమైన న్యాయవిధానములు ఆర్థిక స్థోమతలేని ఖైదీలకు అవసరమైన ఉచిత న్యాయ సహాయము లభించక పోవుటయే కాక రాజకీయపరమైన ఉద్యమములు సందర్భమున వచ్చు ఖైదీలు కూడా జైళ్ళ కిక్కిరిసి ఉండుటకు ఒక కారణముగా చెప్పవచ్చును. భారత లా కమీషను తన 78వ రిపోర్టులో కేసుల విచారణ యంత్రాంగము పటిష్టపరచుట మరియు జామీను విధానం కూడా సరళతరము చేయవలెనని అభిప్రాయపడినది. ఇంతయే కాక శిక్ష అనుభవిస్తున్న వారి మధ్యన విచారణలో ఉన్న ఖైదీలను కలిపి ఉంచకుండా వీరిని వేరుగా ఉంచవలెనని కూడా సూచించినది. ఇంతకు ముందు అఖిల భారత జైలు మాన్యువల్ కమిటి(1957-59) కూడా ఒక సంవత్సరములోపల శిక్షింపబడిన నేర జీవన అలవాటు లేని నేరస్థులను వ్రాత పనులకు ఇంతకంటెను ఎక్కువ శిక్షింపబడిన నేరజీవన అలవాటు లేని నేరస్థులను ఆరుబయలు సంస్కరణ సంస్థలకు పంపవలెనని సూచించినది. యుక్త వయస్సు నేరస్థులకు, స్త్రీ నేరస్థులకు మానసిక అనారోగ్య ఖైదీలకు వేరు వేరు సంస్థలు అవసరమని భావించబడినది. అందువలననే

బాల నేరస్థులకు యుక్త వయస్సు నేరస్థులకు, నేర జీవన అలవాటు లేని నేరస్థులకు, నేర జీవన అలవాటు మరియు సమీకృత నేరస్థులకు సంస్కరణలకు లొంగని వారికి, స్త్రీ నేరస్థులు, మానసిక వికలాంగ ఖైదీలకు, వయస్సు మల్లిన రోగ గ్రస్త ఖైదీలకు వేరు వేరు సంస్థలను మెడల్ ప్రిజన్ మాన్యువల్ తెలియజేసినది. రెండు సంవత్సరములకు పైబడి శిక్షింపబడిన నేరజీవన అలవాటులేని నేరస్థులను 750 మందికి మించని కేంద్ర కారాగారములోను రెండు సంవత్సరముల వరకు శిక్షింపబడిన వారిని 400 మందికి మించని జిల్లా జైళ్ళలో ఉంచవలెను.

భారత జైళ్ళ కమిటి (1919-20) ఏర్పడినప్పటి నుండి జైళ్లలో నేరస్థుల సంస్కరణ పునరావాసము ముఖ్య ఉద్దేశ్యము అయినప్పటికి ఈ మధ్యకాలము వరకు జైళ్ళ పరిస్థితులను మార్చుటలోను, ఖైదు చేయుట ద్వారా అణిచివేయు దృక్పథమును తొలగించుటకును ముఖ్య విషయముగా భావించబడినది. ఈ విషయములో కూడ అనేక రాష్ట్రములలో జైళ్ళలో అజమాయిషీ లోపపూరితముగాయున్నది. నేర న్యాయ విధానములలో జైళ్ళకు తగిన ప్రాతినిధ్యము ఇవ్వకపోవుట, జైలు సంస్కరణ కార్యక్రమములు నిర్లక్ష్యముచేయుట ముఖ్యకారణములు. వివిధ మనస్తత్త్వములు గల వారికి ఏకకాలంలో సమీక్షించుట, కాలంచెల్లిన విధానములు, అవసరమైనను బాగుగా పరిశీలించి అందుకు అవసరమైన శిక్షణ ఏర్పాటు చేయుటకు అవకాశము లేదు. దేశమంతా ఒకే విధమైన జైలు అజమాయిషీ యుండవలెనని ఒత్తిడి తెచ్చినను, అట్టి అనుకూల పరిస్థితులు ఇంకను ఏర్పడలేదు. జైలు కార్యాచరణ కమిటి(1972-73) జైళ్ళలోని సంస్కరణ అజమాయిషీ ఏకీకృత విధానము దేశములో అమలు చేయు సమయము వచ్చినదను అభిప్రాయము నేర అజమాయిషీ అధికారులు మరియు విధానకర్తల యొక్క చూపును ఆకర్షించాలి.

1978-80 ఆర్థిక సం॥ నుండి ఏడవ ఆర్థిక సంఘము సూచన మేరకు భారత ప్రభుత్వము అయిదు సంవత్సరములకుగాను 48.31 కోట్ల రూపాయల నిధులను కేటాయించింది. జైళ్ళ యొక్క ఆధునీకతకు, సంస్కరణ సేవల అభివృద్ధి అవసరములను నొక్కివక్కాణించుటకు తగిన అధికారము లేదని ఆర్థిక సంఘము భావించినది. ఖైదీల సంక్షేమము యొక్క మెరుగైన నివారణ పరిస్థితులు ఏర్పరచుట మొదలగునవి విదానములను నిర్దేశించినది. ఖైదీలపై పెట్టు ఖర్చులకు ప్రథమ స్థానమును, వారికి అవసరమైన కనీస అవసరములను అనగా నీటి సరఫరా, పారిశుద్ధ్య సౌకర్యములు, విద్యుత్ సరఫరా మొదలగువాటికి రెండవ స్థానమును, అధిక ఖైదీలకు అవసరమైనని కొత్త జైళ్ళ నిర్మాణమునకు మూడవ స్థానము ఇవ్వబడినది.

ఆర్థిక సంఘము జైళ్ళ అభివృద్ధికి అవసరమైన అనేక ముఖ్య విషయములను వదిలి వేసినది. జైళ్ళ ఆధునీకరణకు అవసరమైన కట్టడములు, సాంకేతిక నిపుణులు, పరికరాలు, సంస్కరణలు, అదుపు అజమాయిషీ అవసర సామగ్రిల సమస్యలను ఇంకను పరిష్కరించవలసియున్నది. జైళ్ళలోని అధికసంఖ్యను తగ్గించినచో కొత్త జైళ్ళ కట్టడములు ఏర్పాటు చేయువచ్చును. జైళ్ళలోని వివిధ రకములైన నేరస్తులను సంస్కరణ నిమిత్తము శాస్త్రపర వర్గీకరణ చేసిన బాల మరియు యుక్త వయస్సు నేరస్థులు, మహిళా ఖైదీలు, నేర విచారణలోయున్న ఖైదీలు, ఎక్కువ కాలం శిక్ష వేయబడిన నేరస్థులు, మానసిక, శారీరక వికలాంగుల ఖైదీలకు అవసరమైన ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేయవచ్చును. జైళ్ళలోని ఖైదీల సంస్కరణలో భాగంగా వ్యక్తిగత తర్ఫీదు, ఉత్పాదక పనితనము, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధి అనే విషయములను మరువరాదు.

సంస్కరణ జైలు కార్యక్రమములో ఒక భాగంగా పటిష్టము చేయుట అవసరము అని జైలు అజమాయిషీని దేశ అభివృద్ధిఇ కార్యక్రమములో ఒకటిగా చేర్చబడినది. సామాజిక అభివృద్ధిఇలో జైళ్ళను మనుష్యులను సంస్కరించు సంస్థగా ముఖ్య పాత్రను పోషించుచున్నదని అభిప్రాయము. జైళ్ళలోని కార్యక్రమములు నాణ్యమైన జీవన విధానమును తద్వారా సామాజిక రక్షణ పై ప్రభావమును కలిగియున్నది. జైళ్ళలోని వ్యక్తులను సరియైన మార్గమున సంస్కరించి తగినవి విద్యాబోధన గావించి సమాజములో గౌరప్రద పునరావాసము కల్గించినచో వారిపై పెట్టు ఖర్చు సద్వినియోగమైనదని భావించవచ్చును. సరియైన అవగాహన, శాస్త్రపర పునరావాస విధానములు లేకున్నచో కొత్త రకములైన నేరములను, నేరస్థులను అదుపు చేయలేము. ఇన్ని

తీర్మానములు ఉన్నప్పటికి జైళ్ళలో సంక్షేమాధికారిని నియమించుట, మహిళా ఖైదీల పిల్లలకే అవసరమైన సంరక్షణ కేంద్రములు ఏర్పరచుట మాత్రమే ప్రారంభించబడినది. 1980వ సం॥ల దేశం మొత్తం మీద పరిశీలనాధికారులు గాక 80 మంది జైలు సంక్షేమాధికారులుగా పనిచేయుచున్నారు. సంస్థాగత నేరస్తున్ని సంస్కరించుటలో సంక్షేమాధికారి ప్రముఖ పాత్ర వహించుచున్నారు. అంతయేగాక, నేరస్థునికి జైలు అధికారులకు మధ్యను, నేరస్థునికి సంఘమునకు మధ్య సంధానకర్తగా వ్యవహరించుచున్నాడు. సంస్థ లోపల బయటల సంక్షేమ వనరులను. ఖైదీల వినియోగమునకు తెచ్చి బాగుగా అవగాహన చేసుకొని వారి క్లిష్టమైన రంగములో తగిన తర్ఫీదు పొంది సామాజిక అవగాహన పెంపొందులాగున సంక్షేమాధికారి పాటుపడవలెను. హృదయ సౌందర్యమును చూడనివారు, చిక్కులను విడదీయక ఇంకను ఇక్కట్లు కల్గించువారును, దయతో ఆహ్వానించక, నిర్ణయంతో తొసివేయుదురు చుట్టిముట్టియున్న ఈ సమాజములో సంస్కరణ పనులు ఖైదీలకొడారిలో మంచినీటి సరసువంటిది.

## 4.3.4 బాలనేరస్థుల సంస్కరణ :

సంస్కరణ సేవల అభివృద్ధి పునఃపరిశీలించినచ అనేకరకములైన నేరస్థులలో బాలల చట్టముల క్రింద నేరస్థులకే అగ్రపీఠము వేయబడినది. బాల నేరస్థుల సంస్కరణ కొన్ని మౌళిక సిద్ధాంతములను అనుసరించి అభివృద్ధి చెందినది. మానసిక, సామాజిక, బుద్ధికుశలత పరముగా బాలనేరస్థున్ని పెద్దవయస్సు నేరస్తులతో సమానముగా చూడలేము. అందువలన వారికి ప్రత్యేక పర్యవేక్షణ, విద్య, శిక్షణ ఇవ్వవలెను. సామాజిక సూత్రమును యావత్‌ప్రపంచము ఒప్పుకొన్నిది. బాలురు సరిగా పెరుగుటకు అవసరమైన అవకాశములు లేకపోవుటయే బాలల జీవితము ఒడిదుడుకులపాలగుట ప్రతి సమాజములో జరుగుచున్నది. బాల నేరస్థులను సరిదిద్ది సమాజమునకు ఉపయుక్తముగా మార్చుటకు అవసరమైన పెట్టుబడిపెట్టుట వలన సమాజములో నేరములను అరికట్టుటయేగాక, మానవ వనరుల అభివృద్ధి కూడా లాభదాయకము. అందుకే ప్రాంతీయ మరియు బాలల చట్టములలో బాల నేరస్థులను ప్రత్యేకముగా సంస్కరించు విధానములను పొందుపరచబడియున్నది. 1960వ సం॥ బాలల చట్టముగాక, 1981వ సం॥లో నాగాలాండు, ఒరిస్సా, త్రిపుర మరియు సిక్కిం రాష్ట్రముల తప్ప ఇతర రాష్ట్రములలో ప్రత్యేక చట్టములు కలవు. బాలల చట్టము 1960, ప్రాచీన శిక్షా విధానమునకున్న నవీలన సంస్కరణలకు మధ్య సమతౌల్యమును పాటించు చున్నది. బాల నేరస్థునిచే చేయబడు పనులకు ఏ విధమైన విలువలేనందువలన, ఇతర నేరస్థుల ప్రభావము లేకుండ ప్రత్యేక విచారణ అదుపు మరియు నివారణ ద్వారా కాపాడబడుతున్నారు. అదే సమయమున బాలల చట్టాలు బాలల నేర పరిస్థితుల ప్రభావమున పడకుండ, వారిని అసాంఘిక శక్తుల క్రూరత్వము బాధింపు, స్వార్థ ప్రయోజనముల నుండి కాపాడుచున్నది. ఈ చట్టములు బాల నేరస్థుల అదుపు, ఆధీనము, పర్యవేక్షణ, క్రమపద్ధతిలో యుంచుట, సంరక్షణ విడుదల, తరువాత సంరక్షణ మొదలగు క్రమ విధానములను ఏర్పాటు చేసినవి.

వివిధ రకములైన బాల నేరస్థులను, విచారించు న్యాయస్థానమును బట్టి వారి వారి సంరక్షణ విధానము ఉంటుంది. బాల నేరస్థుల ప్రత్యేక న్యాయస్థానము లేని ప్రాంతములో సాధారణ న్యాయస్థానములు పెద్ద వయస్సు నేరస్థుల విచారణ చట్టమును గాక ప్రత్యేక విధానమును అనుసరించవలెనని చట్టము కొరుచున్నది. కొన్ని కేంద్రపాలిత, రాష్ట్రములలో బాలల మనస్తత్వమును బాగుగా అవగాహణ చేసుకున్న వ్యక్తులు బాల నేరస్తుల న్యాయమూర్తులుగాని నియమించబడెదరు. ఈ చట్టము రాష్ట్ర జోక్యములను కుదించి, బాలనేరస్థుల మనస్తత్వమునకు అనుకూలమైన సంస్కరణ విధానమును సూచించు అధికారమును బాల నేరస్తుల న్యాయస్థానమునకు ఇచ్చినది. ఈ బాలనేరస్థుల న్యాయస్థానము బాలనేరస్తుడు నేరము చేసినట్లు భావించినచో, అతనిని శిక్షించక, మందలించి ఇంటికి పంపివేయవచ్చును. 14 సం॥ మించియుండి సంపాదనాపరుడై యుండిన జరిమానా వేసి పంపవచ్చును. ఈ విధముగా బాలనేరస్థుల న్యాయస్థానము విశాల దృక్పథముతో ఏదైనా విధానము ద్వారా బాల నేరస్తులను విచారించును. న్యాయస్థానము ఒక నిర్ణయమునకు పూర్వము నిర్దిష్ట విధానములతో, బాలుని యొక్క మానసిక సామాజిక, పరిస్థితులను పర్యవేక్షణాధికారి యొక్క రిపోర్టును పరిగణనలోనికి తీసుకొనును.

ఇంతయేగాక, బాలనేరస్థుల న్యాయస్థానములో విచారణ విధానము కూడా కొన్ని సాధారణ గుణములు కలిగియున్నది. తల్లితండ్రులు, లేక సంరక్షకుడు పోలీసు అధికారి, సంస్కరణ కార్యకర్తలు సహకారముతో న్యాయస్థానములు సాధారణ పద్ధతుల ద్వారా కేసులను విచారించును. కేసు విచారణ రహస్యముగా ఏ విధమైన ప్రచారమునకు తావివ్వక జరుగును. బాలనేరస్థులకు బేడీలు వేయరాదు. పోలీసు అధికారులు తమ యూనిఫారంలో కాకుండా సాధారణ డ్రస్సు వేసుకొని రావలయును. పెద్ద వయసు& నేరస్తులకు లభించు రక్షణయే బాలనేరస్తులకు కూడా వర్తించుట లేకపోతే న్యాయస్థానములు బాల నేరస్తులను చిన్న చూపుతో చూడగలరను వాదన కూడా గలదు.

బాల నేరస్తుల న్యాయస్తానములకు అవసరమైన సహాయ సహకారములు అందుటకు అనేక కారణములు కలవు. అనాదిగా దేశములోయున్న ఆచారము ప్రకారము తల్లిదండ్రులు పిల్లల బాధ్యత వహించవలసియున్నది. బాలనేరస్థుల హక్కులను పరిరక్షించు పితృస్వామ్య బాధ్యత ప్రభుత్వము పై కూడయున్నది. రెండవది ఆర్థిక, సామాజిక, పరిస్థితుల దృష్ట్యా నడుస్తున్న బాలలను సరిదిద్ది వారిని సరియైన ప్రయోజన మార్గములలో నడిపించు ఆవశ్యకత ప్రభుత్వముపై యున్నది. బాలహక్కులు భంగము కాకుండా చూడు పరిరక్షణ ఈ విధానములోనే యున్నది. 1978లో సవరించబడిన బాలల చట్టము 1960 ప్రకారము బాల నేరస్తులకు నిర్దేశించిన న్యాయస్థానము గాక. "నిర్లక్ష్యము చేయబడిన బాలురు"కు ప్రత్యేకమైన బాల సంక్షేమ సంస్థను ఏర్పాటు చేయవలెను. ప్రాథమిక విచారణ తరువాత అవసరమైతే బాల నేరస్తుల న్యాయస్థానము మరియు బాల సంక్షేమ సంస్థ కేసులను మార్చుకొను వచ్చును. వీలయినంతవరకు బాల సంక్షేమ విషయములలో స్థిరమైన రక్షణ జాగ్రత్తల నిమిత్తం సేవా సంస్థల సహకారము తీసుకొనవచ్చును. బాలనేరస్తుల హక్కు పరిరక్షణలో భాగముగా ఈ చట్టములో న్యాయవాదులు వాదించరాదను నిబంధనను సవరించబడినది.

సంస్థాగతము చివరి అవకాశముగాయున్నప్పటికి బాలలను యుక్త వయస్సు వారినుండి, రక్షణ నిమిత్తమై, వారియొక్క వీలుగోరి విడిగా యుంచవలెను. సంప్రదాయములో సంస్కరణ చేపట్టుట ఏ విధముగాను సంస్థలను తక్కువగా అంచనా వేయరాదు. సముదాయ పరంగా సంస్కరించుట వలన వీలులేనప్పుడు సంస్థాగత చికిత్స ప్రాముఖ్యము వహిస్తుంది. చురుకు సంస్థలను జైలు సంస్కరణ ఉద్యమములో బాల నేరస్థులపట్ల సామాజికపర అభివృద్ధి యున్నందువలన బాల నేర్థుల సంస్కరణ పెద్దలకు భిన్నముగా సంస్థపరముగా జరుగును. కాని సంస్థాగత చికిత్స విచక్షణారహితముగా జరుగుచున్నదని తీవ్ర అసంతృప్తి చేలరేగిచున్నది. నేరతత్వ శాస్త్రవేత్తలు అన్యాయపద్ధతులలో ఈ సంస్థపర చర్యల యువ నేరస్తులపై వారియొక్క నడవడిక మార్పు పై తీవ్ర వ్యతిరేక ప్రభావమును కలిగియున్నదని ఆందోళన వ్యక్తం చేసినారు. దీని ఫలితంగా సంస్థాగత చర్యలు అవసరమైన బాలలను వర్గీకరించి వారికి అవసరమైన తర్ఫీదునిచ్చుట దిశగా హేతుబద్ధముగా విభజించడమైనది.

ఈ సంస్థలను బాగుగా పరిశీలించగా 3 రకములైన ఆధునిక ధోరణులు చూడవచ్చును. అవి:

(1) వివిధరకములైన బాలలను వారి యొక్క వ్యక్తిత్వము పునరావాస అవసరములను బట్టి సంక్షేమ పథకములను అనుసరించి సంస్థాపర వనరులను బహుముఖములుగా విభజించబడినది.

(2) సంస్థలలోయున్న వారికే సంస్కరణ విధానములు.

(3) వ్యక్తిగత సమస్యలు వ్యక్తిగత గుణముల దృష్టిలో యుంచుకొని, సంస్కరణలు వీలయినంతవరకు వ్యక్తీకరించబడినవి.

ఇటీవల కాలములో నేర విచారణ స్మృతి 1973, బాలల చట్టము 1960లలో చేసిన సవరణలు బాల నేరస్థుల ఉన్న నాణ్యమైన సంస్కరణ సేవలపై గుర్తించబడిన ప్రభావమును కలిగియున్నది. నేర విచారణ స్మృతి 1973 ప్రకారము గుర్తించబడిన వయస్సుకంటె తక్కువగా యున్న బాలురను, ఇతర కారణములు వ్రాత పూర్వకముగా నమోదు చేయకపోతే, ప్రత్యేక విధానము

ద్వారా నిర్వహించవలెను. బాల చట్టము 1960 ప్రకారము బాల నేరస్థులకు మరణశిక్ష, జైలు శిక్ష, జరిమానా కట్టకపోతే సరియైన పూచీకత్తు ఇవ్వకపోతే జైలుకు పంపు శిక్షలు విధించరాదు. అదే విధముగా బాలనేరస్తులను ఇతర పెద్దవయస్సు నేరస్తులతో కలిపి నేరారోపణ గాని, విచారణ గాని చేయరాదు. 1978 సం॥లో చేసిన సవరణల మేరకు "సరియైన సంస్థ" ను సక్రమముగా నిర్వచించబడినది. "నిర్లక్ష్యము చేయబడిన బాలుడు" అనుపదమును విశదముగా నిర్వచించబడినది. దీని ప్రకారము "సరయైన జాగ్రత్తలు, పర్యవేక్షణ చేయలేని తల్లితండ్రులు సంరక్షకుల పిల్లలను" కూడా ఈ నిర్వచనము క్రింద తీసుకొనిరాబడినది. గౌరవ మేజిస్ట్రేటులను రద్దు పరచిన తరువాత ఇప్పుడు గుర్తింపు పొందిన సంస్థలకు, బాల నేరస్తుల న్యాయస్థానముతోను సామాజిక సేవ కార్యకర్తలు కలిసి పని చేస్తున్నారు. బాలల యొక్క వ్యక్తిత్వము బహువిధముగా వికసింపచేయుట ముఖ్యమైన బాధ్యతగా మార్పుచెందినది. విడుదల తరువాతి సంరక్షణ జాగ్రత్తలు నిర్ణయించబడినవి.

బాల నేరస్తుల సంఖ్య పెరుగుట, సరియైన రూపకల్పన చేసిన పద్ధతులు ప్రస్తుత కాల సమస్యలకు సామాజిక వాతావరణమునకు అనుగుణముగా మారకపోవుట అను సమస్యలను ప్రతి రాష్ట్రములోను బాల నేరస్థుల సంస్కరణ సేవలు ఎదుర్కొనుచున్నవి. కుటుంబములలోను బాలల నడవడికను సక్రమముగా అజమాయిషీ చేయుపద్ధతులను దేశమంతటా బాలనేరాలను నివారించే ఒకేవిధానమును రూపొందించవలయును. ఒక విధముగా సంస్థాగత విధానములను బాలురకు యుక్తవయస్సు నేరస్థులకు విడివిడిగా తగు విధముగా రూపొందించవలయును. సమాజములో బాలురకు సరియైన చికిత్స కల్పించనప్పుడు, సంఘములలోని పరిస్థితులు అందరికి సమాన సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అవకాశములు ఇవ్వలేనప్పుడు, ఈ బాధ్యతను బాల నేరస్తుల న్యాయ విధానములు నెరవేర్చవలసియున్నది. అందుకు సముదాయ పరమైన ఉచితంగా నిపుణుల సేవలు, ప్రభుత్వ జోక్యము, ప్రజల సహకారము అవసరమవుతాయి. ఈ సేవలలోని లోపాలు కంటికి కనబడుతున్నవి. ఈ లోపాలను సరియైన విధానములను రూపొందించి వాటి అమలు ద్వారా సవరించవలెను.

## 4.3.5 సమాజపర సంస్కరణ - సముదాయ పరసంస్కరణ :

ప్రజాశ్రేయస్సు దృష్ట్యా నేరస్తులను సంఘము నుండి విడదీయలేని సందర్భములలో అటువంటి నేరస్తులకు అవసరమైన సంస్కరణ సేవలను అందించు ఇతర సంస్థేతర విధానములను గురించి తీవ్ర అన్వేషణ జరిగినది. ఇందుకు అనేక కారణములు కలవు. చాలాకాలముగా యూవన్మందిచే ఆమోదించబడిన విధానము. జైలు శిక్ష ; చిన్న నేరములకు కూడా వేసిన తక్కువ జైలు శిక్ష కూడా దుర్వినియోగ పరచబడినది. పారిశ్రామికీకరణ మూలముగా సాంకేతిక, నాగరికత మార్పుల వలన, నేరములను అదుపు చేయుజైలు విధానముకూడా మారవలెనను అభిప్రాయము బలపడుచున్నది. విచక్షణారహితమైన జైలుశిక్షల వలన, నేర న్యాయ విధానములో మానవ హక్కుల పరిరక్షణ గురించి ఒత్తిడి పెరుగుచున్నది. నేర అదుపు మరియు సంస్కరణలు, సంస్థల మధ్య వ్యత్యాసములు వలన పై జరిగిన నేరశాస్త్ర పరిశోధనలు అధికారులను, విధానకర్తలను, సంస్కరణ విధాన అజమాయిషీపై చూపు మళ్ళించినది. ఇదియేకాక, జైళ్ళలోని సమ్మర్థము, వ్యయము పెరుగట, వ్యక్తిగత పరమైన సంస్కరణ విధానము సరిగాలేకపోవుట మొదలగునవి కూడా అడుగడుగునా చర్చనీయాంశముగా మారినది. సమాజపర సంస్కరణల పట్ల ప్రజల అభిప్రాయములు సేకరించుట చాలా ముఖ్యమైనది. ఒక వైపు శిక్షా పద్దతులు మానవీయతగా మారాలని అభిప్రాయముండగా మరొకవైపు విధ్వంసక, సామాజిక, ఆర్థిక నేరాలు మరియు లైంగిక నేరములు చేయు నేరస్తులను కఠినముగా శిక్షించవలెనను అభిప్రాయము వినబడుచున్నది. సామాజిక పర సంస్కరణ సేవలు అభివృద్ధి న్యాయ సంస్కరణ సిద్ధాంతములపై ఆధారపడి ఉన్నది. నేరస్థుల పర్యవేక్షణా చట్టము 1958 ప్రత్యేక విధానములతో రూపొందించబడిన చట్టము. ఈ చట్టము పర్యవేక్షణాధికారి కర్తవ్యములు వారి యొక్క అర్హతలు ఏ సందర్భములో పర్యవేక్షణ ఏర్పాటు చేయవలెను. పర్యవేక్షణ అదుపు ఎప్పుడు పర్యవేక్షణను రద్దుచేయవలెను సవివరంగా తెలియచేయుచున్నది. పర్యవేక్షణలో ఉన్న నేరస్థులకు ఉపాధికల్పన ఏర్పాటు చేయు సంక్షేమ

సేవా సంస్థలకు సంబంధించిన విధానములను రూపొందించినది. నేర విచారణ స్మృతి 1973లోని 360 సెక్షన్ ప్రకారము 21వసం॥లలోబడిన వ్యక్తిని జరిమానాతో గాని లేక 7 సం॥లోపల జైలు శిక్ష విధించగా నేరముల లేక 21వ సం॥లోబడి ఏ వ్యక్తినైనా, లేక స్త్రీనైన మరణ శిక్ష లేక యావజ్జీవ కారాగార శిక్షలు కాని నేరములలో శిక్షింపబడినప్పుడు సదరు నేరస్తునిపై పూర్వపరమైన శిక్షలు ఏవీ లేనప్పుడు కోర్టువారు ఏదైనా శిక్షన విధించుట బదులు స్వంత పూచీకత్తుతో జామీను దారులతో కాని, లేక కాని 3 సం॥ మించకుండా మంచి నడవడికను కలిగి ఉంటారని లేకపోతే కోర్టువారు ఆదేశించినప్పుడు శిక్షను అనుభవించగలనని బాండు వ్రాసి ఇవ్వమని కోరవచ్చును. 360 సెక్షను ప్రకారముగాని లేక పర్యవేక్షణ చట్టము 1958 ప్రకారముగాని లేక బాలల చట్టము 1960 లేక ఇతర ట్టము ప్రకారము యువ నేరస్తులకు తగిన శిక్షణ పునారావాసమును గురించి తన తీర్పులో తెలియజేయవలెను. అట్టి ఏర్పాటు చేయనప్పుడు తగిన కారణములను కూడా తెలియజేయవలెను. ఈ శిక్షా విధానము బాల, యువ నేరస్తుల పట్ల జైలు శిక్ష అనునది చివరి ఆయుధముగా ఉపయోగించవలెనని చెప్పుచున్నది.

పర్యవేక్షణ విధానము స్వేచ్ఛాభంగము కలగని సెక్షన్లను పెంచవలెనని కోరబడుచున్నది. పర్యవేక్షణ విధానము నేరస్తుడు, అతని కుటుంబము, సంఘమునకు మాత్రమే ప్రయోజనమ గాక రాష్ట్రమునకు కూడా ఆర్థికముగా ప్రయోజనకారిగా యున్నది. పర్యవేక్షణ మరి ఇతర విధానములలో పర్యవేక్షణాధికారులని వారికి అవసరమైన శిక్షణ ఖర్చు ఉండినను, సంస్థపర సంరక్షణ, నేరస్తుని తలసరి ఖర్చులతో పోల్చినప్పుడు చాలా స్వల్పము. ఇంతయేగాక జైలులో యున్న నేరస్తుని కంటె పర్యవేక్షణలోయున్న నేరస్తుడు అంగీకరించబడిన నియమాలకుబద్ధుడై యుంటాడు. నేర న్యాయపరిధికి అవతల, నేరములను ప్రోత్సహించు కారణములను అరికట్టుటలో పర్యవేక్షణ విధానము, జైలులోని నేరస్తుని పర్యవేక్షణ కంటే చాలా సమర్థనీయము. దేశమంతటా 1971వ సంవత్సరమునకు నేర పర్యవేక్షణ సంవత్సరముగా కొనియాడినందువలన జాతీయ సామాజిక రక్షణ సంస్థచే రూపొందించబడిన పర్యవేక్షణ విధానముల వలన దానికి ప్రథమ స్థానమును కల్పించబడినది.

సంస్థాగత పర్యవేక్షణ కంటె ఆరుబయలు పర్యవేక్షణ అవసరము గుర్తించబడినప్పటికిని, ఎక్కడనుండి ఈ విధానమును మొదలు పెట్టవలెనను విషయము గుర్తించుట చాలా కష్టముగాయున్నది. సామాజికపర సంస్కరణలు చాలా లోకానగా యున్నందువలన నేరస్తులను కట్టడి చేయగల జైళ్ళు మేలని అనేక మంది అభిప్రాయపడుతున్నారు. నేర న్యాపరిధిలోయున్నవారిలో అనేక మంది సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అవకాశములు దక్కని అట్టడగు స్థాయికి చెందినవారైయున్నారు. అటువంటి వారికి బయట వాతావరణము కంటె సంస్థాగత సౌకర్యములలోనే భద్రత భావము కలిగియుంటారు. కావున సామాజిక పర సంస్కరణలు శాస్త్రీయబద్దతగా యుండవలెను. లేనిచో ఈ పద్దతులను తమ స్వప్రయోజనాలకు ఉపయోగించుకొని, ఈ విధానమునకు అగౌరవము తేగలరు. ఇటువంటి పరిస్థితులలో సంఘమునకు ఏ విధముగాను ఉపయోగపడని నేరస్థులు ఉన్నప్పుడు జైలు విధానమునకు స్వస్తి పలికి సామాజిక సంస్కరణలను ప్రోత్సహించుట అభిలషణీయముకాదు.

## 4.3.6 ప్రస్తుత రీతులు :

చట్ట విరుద్ధముగా ప్రవర్తించు వారి హక్కులను పరిరక్షించుట అను సామాజిక విధానము వలన సంస్కరణ సేవల ప్రభావము గుర్తించి పునరాలోచన జరుగుచున్నది. జైళ్లలో యున్న నేరస్థుల కనీస హక్కులకు భంగము ఏర్పడుతున్నందువలన సమాజ జీవనములో మానవ హక్కుల ప్రశ్నతో సంస్కరణ అజమాయిషీ కలగలసి యున్నది. అనేక కేసులలో అత్యున్నత న్యాయస్థానము నేర న్యాయవిధానములలో మానవహక్కులను కాపాడుటకు అవసరమైన యంత్రాంగ ఏర్పటు గురించి రాష్ట్రములను హెచ్చరించినది. నేర విచారణనెదుర్కొంటున్న ఖైదీలు దయనీయస్థితి, ఖైదీల పట్ల అమానుష చర్యలు, యువ నేరస్థులు, మహిళా ఖైదీలు, మానసిక శారీరక వికలాంగ ఖైదీలు ఎదుర్కొంటున్న అమానవీయ పరిస్థిఉలు అత్యున్నత న్యాయస్థానమును కలవరపరిచినాయి. అందువలన ఇప్పుడు చట్ట,న్యాయ అధికారపరమైన సంస్కరణలు సత్వరన్యాయ

సహాయ అందించు దిశగా పయనించుచున్నది. ప్రజా జీవనమనకు సమాజమునకు హాని కల్గించని వారికి వసరమైన సామాజికపర సంస్కరణలు, యుక్తవయస్సు వారికని, మహిళలకు ప్రత్యేక విధానముల గురించి ఆలోచించవలసియున్నది. నాణ్యమైన సంస్కరణలు విషయమై వివిధ స్థాయిలలో అవసరమైన నిర్ణయముతీసుకొను విచక్షణ జ్ఞానము ఏర్పడినది. అదుపులోయున్న వ్యక్తుల ప్రాథమిక హక్కులకు భంగము కలుగు విధానాలు న్యాయస్థాన జోక్యముతో న్యాయసమీక్షకు గురిఅవుతున్నది.

ఈ సందర్భముగా భారత సుప్రీం కోర్టు వెలువరించిన అనేక తీర్పులలో ఇంకను జైళ్ళలో ఖైదీల దయనీయస్థితిని, సంస్కరణ విధాన వైఫల్యమును వెలుగులోనికి తీసుకొని వచ్చినవి. సంరక్షణలో యున్న వ్యక్తి, సంరక్షణాధికారి మధ్యగల సంబంధము, గాంధీగారి అభిప్రాయము ప్రకారము జైళ్ళ అసుపత్రులుగా మారి, ఈ సంబంధము చికిత్సా విధానముగా మార్పు చెందవలెను. ప్రతి మనిషి యొక్క లోపలి మనిషి తన తప్పును తెలిసికొని జైళ్ళలో తపో జీవనము గడిపి తన బాహ్య విలువలను అనుసరించి మార్పు చెందినపుడే సమాజ నమ్మకము బలపడుతుంది. నేరస్తుని శిక్షించుటయేగాక, మార్పును కూడా తీసుకొని వచ్చుటయే జైలు శిక్ష యొక్క ముఖ్య లక్ష్యము'' అని సుప్రీం కోర్టు అభిప్రాయపడినది.

సంస్కరణ అజమాయిషీ ప్రస్తుతము తన సిద్ధాంత పరముగాను, అమలు చేయుటలోను అనేక సవాళ్ళను ఎదుర్కొంటున్నది. నేరములు అదుపునకు సంస్కరణ అజమాయిషీ శాస్త్రీయ పరముగా పరీక్షించబడిన విధానము అని ఒప్పుకొనువచ్చును. బాధ్యతలను నిర్వహించువారిలో సమగ్ర అవగాహన లోపము ప్రజాపరముగా పరస్పర విరుద్ధ భావములు కలిగియున్నది. నేరాధికారిలోయున్న బాధ్యతకంటె అదుపులో ఉన్న ఖైదీ యొక్క హక్కులతో రాజీపడలేకపోవుచున్నది. సంస్కరణ మార్గము వెనకున్నన మానవతాదృక్పథము బలముగాయున్నందువలన, శిక్షా విధానము పురాతనమైనందువలనను, బలహీనంగాయున్నందువలన, ఒకదానిలో ఒకటి ఇమడలేకపోయినది. అయినప్పటికిని నేర న్యాయములో సంస్కరణ సిద్ధాంతము నాగరిక మానవుని విలువైన సంపాదనగా చెప్పవచ్చును. ఆలోచనకు ఆచరణకు మధ్యగల ఖాళీలను తగ్గించుటకు వివరించుటకు తగిన ప్రయత్నములు జరుగుచున్నది. సంస్కరణ సేవలు తమపై తాము ఆధారపడి నిలిచి అందుబాటులో యున్న సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక విధానములను వినియోగించుకొని కొత్త పద్దతులను కార్యక్రమములను రూపొందించుకొనవలెను. సంస్కరణ యొక్క భవిష్యత్తు మానవ సమాజము పై ఆధారపడియున్నది.

## 4.3.7 సంగ్రహము

నేర అదుపు విధానములో పునరావాసము విద్య మొదలగు ప్రయత్నములు సంస్కరణ అజమాయిషీలో ఒక భాగము. సంస్కరణ అజమాయిషీలో జైళ్ళు ప్రాముఖ్యతను కలిగియున్నది. సంస్కరణ అజమాయిషీలో పెద్ద సంస్కరణలతో బాల నేరస్తుల సంస్కరణ కూడా ముఖ్యమైనది. సామాజికపర సంస్కరణ, సంస్కరణ విధానములో సంస్థేతర చికిత్సా విధానముపై ఆధారపడి యున్నది.

## 4.3.8 ముఖ్యపదములు

(1) సంస్కరణ

(2) సామాజిక సంస్కరణ

(3) సంస్కరణ పాలనావిధానము

**అభ్యాసములు**

1) సంస్కరణ పాలనావిధానము, దాని స్వభావము, పరిధిని వివరించండి.

2) సామాజిక సంస్కరణ అనగానేమి. సామాజిక సంస్కరణ సేవల ఆవశ్యకతను వివరించండి.

## 4.3.9 చదువదగిన గ్రంథాలు


1. Barnes H E and Teeters N.K. - New Horizons in Criminology
2. Reekless, W.C. - Criminal Behaviour
3. Yilliny, J.K - Criminology and Penology
4. Swetherland E.H. - Principles of Criminology
5. Shaco. C and MC Kay H.D. - Social Factors in Juvenile delinarian
6. Rao, S. Venugopala - Facets of Crime in India
7. Chandra, S - Sociology of Deviation in India

పూర్తి అనుకూల అభిప్రాయములను అందించినారు. చివరగా ఈ జైలు పనికార్యక్రమములు ఇంకా అర్థవంతముగా ఉండవలెనంటే వివిధ రకములైన పని కార్యక్రమములను ఖైదీల యొక్క ఇష్టా ఇష్టతలను వదలివేయవలెనని అభిప్రాయపడినారు. ఇప్పుడు ఉన్న వృత్తివిద్యలను కూడా ఆధునికమైన యంత్రములను పరిచయము చేస్తూ, అభివృద్ధి చేయవలెను. జైలు కర్మాగారములోని పనిలలో అధిక ఉత్సాహముతో పాల్గొంటారు.

కొన్ని సమయములలో ఖైదీలు జైలు పని కార్యక్రమములతో అసంతృప్తిచెంది, నిరుత్సాహముతో "నిదానముగా చేయు పద్ధతులు" అనుసరించడము లేకపోతే తమతో పని చేసేవారితోను, పర్యవేక్షణాధికారులతో తగాదాలు పెట్టుకుంటారు అని మోహంతీ అభిప్రాయపడినారు మరియు బలవంతము, భయము వలన చాలా మంది నేరస్థులు వెలుపలికి ఉత్సాహమును చూపించి తమను అప్పగించిన పనిలో నిమగ్నమైనప్పటికిని మానసికముగా వారు సంతోషముగా ఉండరు. కావున జైలుపని, కార్యక్రమములు విజయవంతము కావాలనుటే, ఖైదీలు, అధికారుల మధ్య సమన్వయము అవసరము. ఖైదీలను ప్రత్యేక కార్యక్రమములకు ఎన్నికచేయుటకు ముందు వారి యొక్క గత చరిత్ర, ఆర్థిక, సామాజిక, స్థితిగతులు సామాజిక శాస్త్రజ్ఞునిచే విశ్లేషించబడవలెను. ఇట్టి విశ్లేషణ జరిగిన పిమ్మట ఖైదీలకు అనుగుణమైన కార్యక్రమములలో చేర్చుకొనుట వలన సంస్కరణ మరియు పునరావాస ఉద్దేశ్యములు ఫలవంతమగును. అన్ని జైళ్ళలో కాక పోయినను, కనీసము ప్రతి జిల్లా జైలుకు తరలించి అతనిని విశ్లేషించి అందుకు అనుగుణమైన వృత్తివిద్యా శిక్షణ లభించు జైలుకు పంపవలెను.

పని సమయములలో జరుగు ప్రమాదములకు అవసరమైన భీమా పథకములను ఏర్పాటు చేయవలెను. ఎక్కువ కాలము జైలు శిక్ష అనుభవించు వారికి సామూహిక భీమా పథకమును ప్రవేశపెట్టవలెను. నేరస్థుని కుటుంబ సభ్యులు నేరములో పాల్గొనక ఉండినట్లయితే వారికి అవసరమగు ఆర్థిక సహాయమును ప్రభుత్వము అందచేయవలెను. జైలులోని వేతనాలు, బయట వేతనాలతో సమానముగా ఇవ్వవలెను. ఇందుకుగాను కనీస వేతనముల చట్టమును పరిశీలించి, వీలయితే ఆ వేతనములను ఇచ్చు అవకాశములను పరిశీలించవలెను. అధికముగా పనిచేయునపుడు ఇచ్చు అధిక వేతనము ప్రోత్సాహకరముగా ఉండవలెను. జైలు పరిశ్రమల పనితీరురును పునర్వవస్థీకరించుట చాలా అవసరము.

షరతులపై విడుదల చేయు విధానమును కొద్దిగా మార్పుచేయుట వలన పునరావాస సమస్యలను పరిష్కరించుట సలభమగును.

### *సంగ్రహము*

భారత దేశములో జైలు సంస్కరణలు 1836 నుండి మొదలైనది. స్వాతంత్ర్యమునకు పూర్వము మొదటి అఖిల భారత జైలు సంఘము (1836-38), రెండవ జైలు సంఘము (1864),భారత జైళ్ళ సంఘము(1919-20), స్వాతంత్ర్య అనంతరము అఖిల భారత జైలు పుస్తక సంఘము (1957-59)లను జైళ్ళ సంస్కరణ చరిత్రలో మైలురాళ్ళుగా పేర్కొనవచ్చును.

శిక్షలో సంస్కరణ ఒక భాగముగా అనేక కార్యక్రమములను జైళ్ళలో ప్రవేశపెట్టినందువలన ఖైదీలు అనేక రకములైన వృత్తి విద్యా మరియు సాధారణ విద్య శిక్షణను పొందగలరు.

### *ముఖ్యపదములు*

1) జైలు / కారాగారము

2) పర్యవేక్షణ/ పరిశీలన

3) జైలు సంస్కరణలు

**అభ్యాసములు**

1) భారతదేశములో జైలు సంస్కరణలను గురించి సంక్షిప్తముగా వివరించండి?

2) ఈ క్రింది వాటి పై సంగ్రహ వ్యాఖ్యలు వ్రాయండి;

అ)పెన్సిల్‌వేనియా జైలు పద్ధతి

ఆ) ఆబర్న్ జైలు పద్ధతి.

**ప్రశ్నలు**

1)శిక్ష యొక్క ఉద్దేశ్యములను, మార్పులను గురించి విశదముగా వ్రాయండి?

2) శిక్షా సిద్ధాంతములు పై విశద వివరణను ఇవ్వండి?

3) భారత దేశములో తప్పు సరిదిద్దుకొను సేవలను (సంస్కరణలను) వివరించండి.

4) భారతదేశములోని జైళ్ళను గురించి వివరణ ఇవ్వండి.

5) "శిక్ష" అనుపదము "చికిత్స" అను పదముగా మార్పుచేయబడినది. సంస్కరణ సిద్ధాంతములతో దీనిని సమర్థించండి.

6) ఖైదీలలోని సంస్కరణ పునరావాస నేపథ్యములో జైలులో ప్రవేశ పెట్టబడిన పని కార్యక్రమమముల అభివృద్ధి గురించి విశదీకరించండి.

**పరిశీలన గ్రంథములు**

1) న్యూటిటస్ రెయిడ్ నేరము, నేరశాస్త్రము.

2) స్టీఫెన్ స్కాఫర్, నేరశాస్త్రము, నేరశాస్త్రములోని సిద్ధాంతములు.

3) హెచ్. ఎ. లేమర్ జాన్సన్ - నేరము సరిదిద్దుట మరియు సంఘము

4) డొనాల్డ్ ప్లయర్ - జైలు - జాతి

5) హోవర్డ్ బెకర్ - సామాజిక సమస్యలు - ఆధునిక పరిశీలన

6) ఆహుజారాం - జైలు పద్ధతులు

7) బి.జార్జ్ ఓల్డ్ - సిద్ధాంత పరమైన నేర శాస్త్రము.

-------- X X X X X X---------

# 4.4 జైళ్ళు - జైలు వ్యవస్థ మరియు సంస్కరణలు

## 4.4 లక్ష్యం :

జైలు వ్యవస్థ పద్ధతులు మరియు జైలు సంస్కరణలను గురించి వివరించుట ఈ పాఠము యొక్క ఉద్దేశ్యములు.

## విషయసూచిక :

4.4.1 పరిచయము

4.4.2 ఫెన్సిల్వేనియా జైలు వ్యవస్థ

4.4.3 ఆబర్న్ జైలు విధానము

4.4.4 భారత జైలు పద్ధతి

4.4.5 సంగ్రహము

4.4.6 ముఖ్యపదములు

4.4.7 అభ్యాసములు

4.4.8 నమూనా ప్రశ్నలు

4.4.9 చదువదగిన గ్రంథాలు

## 4.4.1 పరిచయము :

అమెరికాలో అమలులో ఉండిన పురాతన శిక్షా విధానములైన మరణ శిక్ష, అంగవిచ్ఛేదము, తీవ్రముగా కొట్టుట, తగలబెట్టుట మొదలగు కౄరమైన శిక్షలకు బదులుగా జైలు విధానముల ప్రయోగాత్మకముగా ఉపయోగించబడినది. 1682 సం॥ ముందు జైలు జీవితము దుర్భరము, బాధాకరము మరియు కఠినముగా ఉండెడిది. ఇది తీవ్ర విమర్శలకు గురై అమానుష శిక్షా పద్ధతులకు వ్యతిరేకముగా ప్రజాభిప్రాయాలు ఏర్పడినది. ఈ ఘటన 1682 "పెన్" హక్కుల పత్రము విడుదల దోవతీసినది. ఈ పత్రము జైలు విధానములో సంస్కరణల నిమిత్తము జారీ చేయబడినది. ఇందులో ముఖ్యాంశములు:-

1) ఖైదీలను జామీను పై విడుదల చేయు పద్ధతిని ఏర్పాటు చేయాలి.

2) తగిన కారణము లేక ఖైదు చేయబడిన వ్యక్తులకు తాము పొందిన నష్టమునకు రెండింతలు నష్టపరిహారమును చెల్లించవలెను,

3) ఖైదీలు తమ కిష్టమైన ఆహారమును నివాసము పరిమితంగా కోరుకునే అవకాశమును ఇవ్వవలెను.

4) నేరస్థులను బహిరంగముగా శిక్షించుట రద్దు చేయవలెను.

ఆపద్భందువు అను ధార్మిక సంస్థ సభ్యుల యొక్క మానవతావాదము మరియు చాకచక్యము వలన జైళ్ళవి పద్ధతిలో సంస్కరణలు ప్రథమముగా వెలుగులోనికి వచ్చినది. 1775 సం॥న అసెంబ్లీలో అపద్భందువు సభ్యుల విప్లవము ఫిలడెల్ఫియా

జైలును కొత్త పద్ధతితో పునర్నిర్మించడమైనది. ఏప్రిల్ 1790 సం॥న అసెంబ్లీ చట్టము ప్రకారము ఫిలడెల్ఫియాలోని వాల్‌నట్ స్ట్రీట్ జైలును ప్రథమముగా ఏర్పాటు చేసిన నేరస్థుల పశ్చాత్తాపము చెందు ఖైదుగా ఏర్పాటు చేయబడినది.(సిరోహి 1992 పుట 114)

ఫిలడెల్ఫియా జైలు అనేక విధములైన అధికార అజమాయిషీ సమస్యలను ఎదుర్కొన్నందు వలన పనితనము యొక్క విలువ పడిపోయినది. తరువాత ఫెన్సిల్వేనియా మరియు ఆటార్న్‌లలో కొత్త జైళ్ళు వచ్చినది. ఈ రెండు జైలు పద్ధతులు వాటి యొక్క పనితీరును సమీక్షించెదము.

## 4.4.2 ఫెన్సిల్వేనియా జైలువ్యవస్థ :

అమెరికా దేశములో ఫెన్సిల్‌వేనియా జైలు విధానమును 1821వ చట్టము ప్రకారము ఫెన్సిల్‌వేనియా జైలు విధానము ప్రారంభించబడినది. ఈ విధానము ప్రకారము నేరస్థున్ని రాత్రింబవళ్లు ఏకాంతగా బంధించెడివారు. ఇతర ముద్దాయిలతో సంభాషించుటకు, కలియుటకు అనుమతించెడివారు కారు. ఇందువలన అతను తన తప్పును గురించి చింతించి మెల్లగా పశ్చాత్తాపముతో మార్పుచెందెడివారు. ఇతర ముద్దాయిలతో సంభాషించుటను నిరోధించుట వలన ఇతర నేరపద్ధతులను తెలుసుకొనే అవకాశముండదు. కాని ఖైదీని ఏకాంతములో చాలా కాలము పాటు ఉంచుటవలన అతని యొక్క మానసిక పరిస్థితిపై తీవ్ర గాయమును ఏర్పరచునని, తరువాత తెలుసుకొన్నారు. అటుపిమ్మట జైలు అధికారులు ఏకాంతవాస ఖైదీలతో మాట్లాడు విధముగా నిబంధనలు మార్చబడినది. రాష్ట్ర గవర్నరు శాసన సభసభ్యులు, న్యాయాధికారులు ఫిలడెల్ఫియా, పిట్స్‌బర్గ్, మరియు లాండ్‌సన్‌టర్ మేయర్లు పోలీసు కమీషనర్లు మొదలైన వారు ఖైదీలను సందర్శించివారి సమస్యలను తెలుసుకొనేడివారు. అయితే బంధువులు, స్నేహితులు ఇతర ఖైదీలు మాత్రము కలిసి సంభాషించుటకు వీలు లేదు. ఇటువంటి వేర్పాటు ఏకాంతవాసము తీవ్ర పరిణామములను చూపుట వలన సంస్కరణ పద్ధతికి వ్యతిరేక పరిస్థితులు ఏర్పడినది. అటుపిమ్మట ఖైదీకి పనిచేయు అవకాశమును కల్పించినను ఆపనిని ఏకాంత గదిలోనే చేయవలసినందువలన కష్టములు ఎక్కువైనది. ఖైదీలను సమూహముగా ఏర్పరచి పని చేయించువిధానము లేదు. మొత్తము మీద ఫెన్సిల్వేనియా జైలు పద్ధతి సంస్కరణ పునరావాస సిద్ధాంతమునకు అనుగుణముగా లేనందున ఈ ప్రయోగము విఫలమైనది. ఇంతే కాక చాలా ఖరీదైనదే కాక అనుకూలమైన ఫలితమును ఇవ్వలేదు. ఈ కారణముల వలన పెన్సిల్‌వేనియా జైలు పద్ధతిని 1913లో పూర్తిగా రద్దు చసిన ఆధునీకత గల "ఆబర్న్" విధానమును అభివృద్ధి చేసినారు.

## 4.4.3 ఆబర్న్ జైలు విధానము :

ఈ జైలు పద్ధతిని అమెరికా సంయుక్త రాష్ట్రములలో 1821వ చట్టము ప్రకారము ఏర్పాటు చేయబడినది. ఫెన్సిల్వేనియ పద్ధతికి ఆధునికత జోడించిన విధానము. ఆబర్న్ పద్ధతిలో జైళ్ళను మూడు తరగతులుగా విభజించినారు. మొదటి తరగతిలో తీవ్రమైన నీచమైన నేరస్థులను ఏకాంతముగా ఎల్లప్పుడు ఉంచెడివారు. రెండవతరగతికి చెందినవారిని వారిలో మూడు రోజులు మాత్రము గదులలో ఉంచెడివారు. మూడవ తరగతిలోని వారిని వారమునకు ఒక రోజు ఉంచెడివారు. రెండు సం॥ అనుభవము తరువాత ఏకాంత శిక్ష తీవ్ర పరిణామములకు దారి తీసినందువలన విఫలమైనది. (సిరోహి, 1992 పుట 115). అటుపిమ్మట శాసనసభా సంఘము సలహాల మేరకు ఈ విధానములో మార్పులుతేబడినది. ఈ సంఘము యొక్క సలహా మేరకు ఖైదీలు పగలు సమయమున అందుకు కలసి పనిచేయుటకు అనుమతి ఇవ్వబడినది. అయితే పని సమయములలో అందరు నిశ్శబ్దమును పాటించవలెను. రాత్రుల యదు వారిని ఏకాంతముగా ఉంచెడివారు. ఫెన్సిల్వేనియా జైలు పద్ధతిలో రాత్రింబవళ్ళు ఏకాంతముగా ఉండెడివారు. ఈ ఆబర్న్ పద్ధతి పనితీరుపై ప్రొఫెసర్ గిల్ "దండనతో క్రమశిక్షణను, భయముతో పనిని చేయించెడు పద్ధతి" ఇది అని వ్యాఖ్యానించెను. పని సమయములలో గాని, ఖాళీ సమయములలో గాని ఒకరితోనొకరు సంభాషించుకొనుటను

నిషేదించుటవలన వారిలో బానిసత్వం భావన చోటు చేసుకున్నది. ఇటువంటి అసంతృప్తి భావన వారి యొక్క సంస్కరణ విధానముపై తీవ్ర ప్రభావము చూపినది. ఈ పద్ధతిలో శారీరక వ్యాయామము ఆటలకు తగిన ఏర్పాట్లు లేవు. పర్యవేక్షణాధికారి లోపల ఉన్నవారితో మాట్లాడకపోవడం వలన జైలు లోపల వారికి వారే కొత్త వారన్న భావన ఏర్పడినవి.

1876సం॥న న్యూయార్క్‌లో ఎల్‌మిరా సంస్కరణ సంస్థ ప్రారంభించబడినది. ఇందులో మంచినడవడిక గలవారికి నడక వ్యాయామము ఉన్నప్పటికి ఆబర్న్ జైలులో కంటెను ఇక్కడ క్రమశిక్షణ చాలా కఠినముగా ఉండేది. 1933 సం॥ఇల్లనాయిస్‌లో రిసెప్షన్ సంస్థను ప్రారంభించుటతో అసలైన సంస్కరణల కాలము మొదలైనది. ఇందులోని జైలు గదులలోనికి బాగుగా గాలి, వెలుతురు వచ్చేది. ఇందులో వారికి చదువుకొనుటకు, వ్రాసుకొనుటకు , కొత్త విషయములు తెలసుకొనుటకు ఏర్పాట్లతోబాటు శారీరక వ్యాయామము మరియు వినోద అవకాశములు ఉండేది. ఏకాంత వాసము ఆలోచనను పూర్తిగా తొలగించబడి ఖైదీలు ఒకరితో ఒకరు అధికారులతో సంభాషించుటకు పూర్తి స్వతంత్ర్యము ఇవ్వబడినది. కొన్ని నిబంధనల మేరకు ఖైదీలు తమ బంధువులను, కుటుంబ సభ్యులతో కలిసే అవకాశము ఇవ్వబడినది.

## 4.4.4 భారత జైలు పద్ధతి :

1836 సంవత్సరమున మెఖలే సభ్యుడిగా ఉన్న సంఘమును ఏర్పాటు చేయుటతో భారత దేశములో జైలు సంస్కరణ చరిత్ర మొదలైనది. దీనికి ముందు భారత దేశములోని జైళ్ళలో క్రమశిక్షణా రహితముగా అవినీతి. ఖైదీలను స్వార్థప్రయోజనాలకు వాడుకొను దుర్భర పరిస్థితులు ఉండేది. ప్రథమ అఖిల భారత జైలు కమిటి(1836-38) ఖైదీలను జైలు బయట రోడ్లు వేయుటకు మురికి కాలువల శుభ్రం చేయుటకు ఉపయోగించు విధానమును తప్పుపట్టినది. రెండవ జైలు కమిటి(1864) ఖైదీలకు మంచి బట్టలు ఆహారము, వైద్య సదుపాయములను జైలు గదిలో ఒక్కొక్క వ్యక్తికి అవసరమైన కనీస జాగాను ఏర్పాటు చేయాలని సూచించినది. భారత జైళ్ల సంఘము, (1919-20) జైళ్ళ శిక్ష నేరస్థులకు సంస్కరించి పునరావాసము ఏర్పాటు చేయుట దీని ముఖ్య ఉద్దేశ్యమని ప్రకటించినది మరియు జైళ్ళలో సంక్షేమ కార్యక్రమాల ఆవశ్యకతను గురించి ఒత్తిడి చేసినది. 1894 సం॥న జైలు చట్టము అమలుకు వచ్చినది. కాని భారత జైళ్ళ కమిటీ (1919-20) భారత జైళ్ళ అజమాయిషీ జైళ్ళలోని సంస్కరణలకు చాలా వెనుకబడియున్నది మరియు ఖైదీని ఒక వ్యక్తిగా గుర్తించక జైలు అజమాయిషీ యంత్రాంగములో ఒక భాగముగా భావించినది. ఒక ఖైదీపై మానవీయత మరియు నాగరికత ప్రభావము గుర్తించలేదు అని అభిప్రాయపడినది. 1919-20 మధ్యకాలములోని జైలు సంఘము తక్కువ కాలము జైలు శిక్షను విధించుటను చట్టబద్ధముగా రద్దు పరచుటకు అవసరమైన చర్యలు తీసుకొనవలెనని గట్టిగా అఖిలభారత జైళ్ళ ప్రతి సంఘము(1957-59) మూడు నెలలకు తక్కువగా మన న్యాయస్థానములు శిక్ష విధించరాదని సిఫార్సు చేసినది.

భారత జైలు కమిటి(1919-20) తమ రిపోర్టులో జైలు అజమాయిషికి సంబంధించిన అనేక విషయములు అనగా జైలు సిబ్బంది, ఖైదీల వర్గీకరణ మరియు విభజన, ఖైదీల శ్రమ మరియు ఉత్పత్తులు, క్రమశిక్షణ మరియు శిక్ష జైళ్ళలో సంస్కరణల ప్రభావము, జైలు పారిశుభ్రత, వైద్య సదుపాయములు, విడుదలైన పిమ్మట ఖైదీలకు అవసరమగు సహాయము పర్యవేక్షణ మరియు సంస్కరణ బడుల అజమాయిషి విపులముగా వివరించినది. జైలులోని వాతావరణ స్వభావము నేరస్థుని పై సంస్కరణ ప్రభావము కలిగి యుండి భవిష్యత్తులో నేరములు చేయుటకు విముఖుడైయుండవలెనని ఈ కమిటి అభిప్రాయపడినది. అనేక రాష్ట్రములు జైళ్ళలోని పరిస్థితుల అభివృద్ధికి గాను అనేక సంఘములను నియమించినాయి. ఉదా:- పంజాబు జైలు సంస్కరణ కమిటీలు(1919 మరియు 1948) ఉత్తరప్రదేశ్ జైలు సంఘములు(1929,38 మరియు 1946) ముంబాయి(1939 మరియు 46) మైసూరు(1941) బీహారు (1948) మద్రాసు(1950) మరియు ట్రావన్‌కూర్ కొచ్చిన్ (ఇప్పుడు కేరళ) (1953)

మొదలగునవి. ఇంతయేకాక అవసరమైనపుడు జైలు ఇన్‌స్పెక్టర్ జనరల్స్ సమావేశము ఏర్పాటు చేసి జైలు అజమాయిషీ పరిస్థితులను మెరుగుపరచు విషయమై సలహాలను ఇవ్వబడుతుంటాయి. ఈ సలహాల ఆధారముతో కొన్ని రాష్ట్రములలో ఖైదీలకు సంక్షేమ కార్యక్రమాలు చేబడుతున్నాయి. ఇందు ఫలితముగా విద్యా కార్యక్రమాలు, సదుపాయాలు, వైద్య సదుపాయాలు, వినోద సదుపాయాలు, ఖైదీల వర్గీకరణ శిక్షా తగ్గింపు విధానము మరియు ఇతర రాయితీలు మొదలగునవి వారికి ఏర్పాటు చేయడమైనది.

**1972**వ సంవత్సరమున నియమించబడిన వర్కింగ్ గ్రూపు జైళ్ళలో క్రిక్కిరిసి ఉండుట ఖైదీలకు శిక్షణ మరియు జైళ్ళలోని సదుపాయములను మెరుగుపరుచుటకు రాష్ట్ర ప్రభుత్వమును అవసరమైన ఆర్థిక సహాయము మొదలగు విషయములపై తమ సూచనలను ఇచ్చినది. **1980**వ సంవత్సరమున కేంద్ర ప్రభుత్వంచే జస్టిస్ ఏ.ఎం.ముల్ల నేతృత్వంలోని జైళ్ళ సంస్కరణ సంఘము భారత దేశంలోని జైళ్ళలోని సమస్యలను వాటికి అవసరమైన పరిష్కార మార్గములను గురించి **1893**వ సం॥న మార్చినెల తమ నివేదకను సమర్పించినది.

ముల్లా సంఘము యొక్క నివేదకకు పూర్వమే **1952**సం॥న అంతర్జాతీయ సాంకేతిక సహాయ పథకం క్రింద భారత దేశంలోని జైళ్ళ అజమాయిషీపై తగు సూచనలు ఇచ్చుటకుగాను డా॥ డబ్ల్యూ.సి.రెక్లెస్ మనదేశమును సందర్శించెను. అతని యొక్క సలహాల మేరకు జైలు సంపుటిని **1960**వ సం॥న రూపుదిద్దుకున్నది మరియు రాష్ట్ర జైలు సంపుటిలు కూడా ఇందులో సూచనల మేరకు తగు మార్పులు చేసుకోవాలి. కాని అనేక రాష్ట్రములు ప్రస్తుతము అమలులో ఉన్న జైలు సంపుటీలలో ఈ సలహాలను చేర్చనందు వలన ఈ ప్రయత్నములు సఫలీకృతము కాలేదు.

నేరస్థుల పర్యవేక్షణా చట్టము **1958** కూడా కొంత మంది ముద్దాయిలను సంస్కరణ మరియు పునరావాసము ఉద్దేశించిన ఫలితము సాధించుట కొరకై న్యాయస్థానములు కొన్ని షరతులపై విడుదల చేయవచ్చును.

ఖైదీలకు సంస్కరణ పునరావాస సౌకర్యముల కలుగ చేసినప్పటికిని భారత దేశంలో జైళ్ళలోని నేరముల సంఖ్య పెరుగుతూనే ఉన్నది. ఖైదీలు తమకు గల స్వేచ్ఛను, హక్కులను, భావ వ్యక్తీకరణను తమ కుటుంబ సభ్యులతో గల సంబంధమును పోగొట్టుకొనుచున్నారు. ఖైదీలు మరియు అధికారుల మధ్య ఉన్న సమస్యలను పరిశీలించి అందుకు అవసరమైన శాశ్వత పరిష్కారము కనుగొనుట ప్రస్తుత ముఖ్యావసరము. దీనితోబాటు శిక్షాశాస్త్ర విజ్ఞానులు కూర్చొని చర్చించి జైలు విధానమునకు ప్రత్యామ్నాయమును కనుగొనుట ఆసన్నమైనది.

నేర కారణములకు సంబంధించి అనేక సిద్ధాంతములు వెలుగు చూసినందువలన నేరశాస్త్రజ్ఞులు మరియు సాంఘిక సంస్కర్తలలో నేరస్థునిపై గల అభిప్రాయములో మార్పువచ్చినది. నేరస్థుడు తన పరిస్థితుల ప్రభావము వలన సంఘముచే తయారు చేయబడుతాడని అభిప్రాయము. కావున నేరస్థుని నేర అలవాట్లను, నడవడికను సంస్కరించి సంఘములో పునరావాసము కల్పించు ప్రయత్నములకు గట్టి పునాది వేయబడినది. ఇందులో చాలా ముఖ్యమైనది జైళ్ళల్లో అనేక కార్యక్రమములను ప్రవేశపెట్టుట వలన నేరస్థుడు ఇరుకు నిర్భంధములో ఉన్నట్లుగా గాక ఖైదీలకు అవసరమైన వివిధ వృత్తి మరియు విద్యా శిక్షణా కేంద్రముగా ఉండును **(గోష్1986)**.

ఖైదీ ఏవిధమైన పనిలేక సోమరిగా వదులుటవలన అనేక విధములైన మానసిక దౌర్బల్యమునకు గురియగునని అనుభవము తెలియజేయుచున్నది. నేరమును చేయుటవలన తాను ఎందుకు పనికిరాకుండా పోయాయని ఇతరుల దయాదాక్షిణ్యముపై పరాన్న జీవి వలె బ్రతక వలెనని న్యూనతాభావము ప్రథముగా ఏర్పడును. ఇంతయేకాక అతి యొక్క మనస్సు అనేక దురాలోచనలకు లోనవుతాడు. సంస్కరణ ప్రక్రియకు వ్యతిరేక పరిస్థితి ఏర్పడుతుంది. ఇటువంటి సమస్యలను అధిగమించుటకై ఖైదీలను ఉత్పాదక పనులలో నిమగ్నులు చేయుట వలన వారి యొక్క శక్తి సామర్థ్యములు ఉపయోగకర

పనులకు తిప్పవచ్చును. ఉత్పాదక పనులలో నిమగ్నులగు వలన మానసికముగా, శారీరకముగా, ఆరోగ్యవంతులుగా నుండుటయే కాక తమకు తమ కుటుంబమునకు అవసరమగుటకు కొంత ధనమును సంపాదించుటయేకాక వారి పోషణ నిమిత్తమునకై రాష్ట్ర ప్రభుత్వములు ఖర్చు పెడుతున్న ఆర్థిక భారములను కూడా తగ్గించవచ్చును. ఈ విధమైన ఏర్పాట్లు వలన వారిలో స్వయంకృషిపై నమ్మకం ఏర్పడి విడుదల తర్వాత పునరావాసమునకు తగిన ఆత్మవిశ్వాసము పెరుగును. ఏదో ఒక పనులలో నిమగ్నులగుట వలన జైళ్ళలో క్రమశిక్షణ పెరిగుటయేకాక శిక్షాకాలము యొక్క విసుగుదలను దూరము చేస్తుంది. జైళ్ళలోని పనులు పునరావాస సిద్ధాంతమునకు దగ్గర సంబంధమును కలిగియుండవలెను. జైళ్లలోని పని కార్యక్రమాలు ఖైదీలలో ఒక విధమైన ఆత్మవిశ్వాసము, గౌరవమును పుట్టిస్తుంది మరియు ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనుట వలన సామాజిక ఆమోద నడవడిక విలువలను మౌళిక భావములను ఒప్పుకొని మనస్తత్త్వమునకు దారి తీస్తాయి. అందువలన సామాజిక బాధ్యత గల జీవితమునకు మళ్ళిస్తాయి. (జాన్సన్ 1964), అలెగ్జాండర్(1957) ప్రకారము పనిలోనే నిర్మాణాత్మకత ఉన్నది. ఉత్పాదకత పని అనగా శారీరక శ్రమయేకాక ఉత్సాహభరితమైన మనస్సుకూడా అనునది. నిర్మాణాత్మక పనులలో నిమగ్నులైన ఖైదీలు అదుపులో ఉన్నప్పటి సోమరితనము యొక్క ప్రమాదమును అధిగమించుటయేకాక ఆరోగ్యవంతమైన ప్రయోజనకరమైన ఆలోచనలు అభివృద్ధి అవుతాయి.

సంస్కరణా సాహిత్యములో జైళ్ళలో పని కార్యక్రమ కొత్త పని నిపుణతను పెంచుటలోనూ మరియు క్రమశిక్షణతో కలసి పనిచేయు ఆలోచనలను పెంపొందింపచేయుటలో ప్రముఖపాత్ర వహించు సిద్ధాంతము ఇదియే. (గిల్లిన్1935, ఫాక్స్ 1952, వానబస్‌కిర్క్ 1966, గార్డన్1967, సెల్లిన్1967, కాయర్డ్1972, హోర్డ్‌కిన్ 1972, వాంక్ అండ్ ఫ్రాన్‌క్ 1973 మరియు ఇతరులు)

మనదేశములో జైలు పని కార్యక్రమములపై కొద్దిపాటి పరిశోధనలు మాత్రమే జరిగినవి. (ఉదా:-పిళ్ళై 1959, తప్పాన్1960, విద్యాభూషన్ 1970, రాజ్ 1970, ఖాన్ 1976, శ్రీవత్సవ1977, ఖాన్ మరియు ఉన్నీథన్ 1978, 79, త్రివేది 1978, సింగ్ 1979, చదా 1983, మరియు మహంతి 1990) లక్నో జైలులోని పని కార్యక్రమములపై పరిశోధనలో త్రివేది(1984) ఖైదీల పని కార్యక్రమములను ఈ క్రింది విధంగా వర్గీకరించెను:-

**1) వృత్తివిద్యా**

1)వ్యవసాయము

2) గాయములకు కుట్టు, గుడ్డల నేత

3) చేనేత

4) మరమగ్గములు మరియు అద్దకము

5) కుట్టుపని

6) కాగితములు తయారీ

7) గింజల నుండి నూనె తీయుట

8) దర్వాజాలు, కిటికీలు తయారు చేయుట

**2) జైలులోపలివారికి సేవలు**

1) వంటగది/ వంటచేయుట

2) గుమస్తాపని

3) గోదాములు / వస్తువులు ఉంచుస్థలములు

4) ఇతర సేవలు/ మంగళి, చాకలి మొదలగునవి.

**3) అజమాయిషీ విభాగము**

1) ఊడ్చుట / శుభ్రపరచుట

2) రాజ్‌కమాన్

3) తోటపని

**4)నేరస్థ అధికారులు**

1) రాత్రిపహారాదారులు

2) కార్యనిర్వహణాధికారులు

3) పర్యవేక్షకులు

లక్నోలోని నవీన జైలులో వ్యవసాయ విభాగం క్రింద వ్యవసాయ నిమిత్తము 60 ఎకరాల భూమిలో 30 మంది ఖైదీలు పనిచేస్తూ ఉంటారు. కాని పైరు నాటు సమయములలో మరియు కోత కాలములో ఇంకా ఎక్కువమంది ఖైదీలు పనిచేస్తారు. గ్రామీణ జీవితమునకు అలవాటుపడి వ్యవసాయపనులలో అనుభవము, నైపుణ్యము గలవారు వ్యవసాయ విభాగంలో పనిచేస్తారు. వీరందరూ ఒక సహకార సంఘమును స్థాపించుకొని దాని ద్వారా ఆధునిక వ్యవసాయ పరికరములు అనగా ట్రాక్టర్లు మరనాగళ్ళను, ఏర్పాటు చేసుకొని ఉన్నారు. బ్యాంకులు నుండి ఋణములు తీసుకొని గొట్టపు బావులను త్రవ్వుకొని, పశువులను, సమకూర్చుకున్నారు. వ్యవసాయ రంగంతోపాటు మరమగ్గములు మరియు అద్దకములు విభాగము కలదు. త్రివేది యొక్క క్షేత్ర పరిశీలన కాలంలో బోధనా సిబ్బంది పర్యవేక్షణలో 37 మంది ఖైదీలు మేజాగుడ్డలు మహిళా నేరస్థులకు అవసరమగు చీరలు ఇతర నేరస్థులకు అవసరమగు యూనిఫారం నిమిత్తమై ముతక గుడ్డలను మరమగ్గములపై నేయుటను గమనించినారు. చేతితో తయారుచేయు కాగితము విభాగములో 13 మంది ఖైదీలు వివిధ రకములైన కాగితములు తయారు చేయుటలో నిమగ్నులై ఉన్నారు. చేనేత విభాగంల 35 మంది ఖైదీలు "దుర్రి" "నవ్వారు", "టవళ్ళు", "తివాచీలు" మరియు ముతక గుడ్డలను నేయుచుండినారు. ప్రభుత్వ కార్యాలయములలో "దుర్రి"లకు విపరీతమైన ఆదరణ కలదు.

ఖైదీల సేవా విభాగంలో కొంత మంది ఖైదీలు వంట కార్యక్రమములలోనూ, కొంతమంది గొదాముల బాధ్యతను స్వీకరించి యుండినారు. కులవృత్తుల ఆధారంగా కొంతమంది ఖైదీలు మంగళి, చాకలి వృత్తులను పారిశుద్ధ్య పనులను చేయుచుండిరి. మంచి గుణము మరియు సత్ప్రవర్తన గల ఖైదీలు పహారాదారులుగా కార్యనిర్వహణాధికారులుగాను మరియు పర్యవేక్షకులుగా నియమించబడి ఉన్నారు. కాని ఇటువంటి జైలు పని కార్యక్రమములు భవిష్యత్తు పునరావాస కార్యక్రమములకు ఏవిధముగాను సంబంధంలేకుండా ఉన్నది.

మోహన్ ఎటల్(1988) ఒరిస్సాలోని 13 జిల్లా జైళ్ళలో 366 మంది ఖైదీలను జైళ్ళలోని వృత్తి విద్యాకార్యక్రమాలను పై వారి అభిప్రాయమును సేకరించినారు. లైకర్ట్ యొక్క 5 పాయింట్ల ప్రాతిపదికను ఉపయోగించి ఎన్నిక పద్ధఇ, పని పరిస్థితులు

ఖైదీలు పాల్గొను వివరములు విడుదల తరువాత ఈ శిక్షగా కార్యక్రమాల వలన వారు పొందగలిగిన ప్రయోజనములను గురించి సమాచారము సేకరించినారు. ఖైదీలు వృత్తి శిక్షణా కార్యక్రమములు అయిన కమ్మరి(5), చేనేత(284), వడ్రంగము(26), కుట్టపని(34) పీచుతో తయారు చేయు వస్తువులు(2) పుస్తకముల బైండింగ్(3) ముద్రణ శాల(5) సోఫాసెట్లు తయారి(7) మొదలగు వాటిపైన మాత్రమే ఖైదీల అభిప్రాయముపై విశ్లేషణ జరపబడినది. వృత్తి విద్యా శిక్షణా కార్యక్రమములలో నాలుగు పద్ధతులను పరిశీలనకు తీసుకుంటే, ఈ కార్యక్రమమములకు వ్యతిరేకముగా 2.05% మాత్రము గట్టిగా వ్యతిరేకముగా చెప్పగా, 22.27% ప్రతికూల అభిప్రాయములు ఇవ్వగా 22.75% ఎటువంటి అభిప్రాయమును తెలుపలేదు. అనుకూలముగా 50% మంది చెప్పగా, 2.93% హత్యా నేరముపై శిక్ష అనుభవిస్తున్నవారు అనుకూల అభిప్రాయము అందించినారు. మొత్తంమీద హత్యానేరము పై శిక్ష అనుభవిస్తున్నవారు ఈ కార్యక్రమములపై పూర్తి అనుకూల అభిప్రాయములను అందించినారు. చివరగా ఈ జైలు పనికార్యక్రమములు ఇంకా అర్ధవంతముగా ఉండవలెనంటే వివిధ రకములైన పని కార్యక్రమములను ఖైదీల యొక్క ఇష్టా ఇష్టతలకు వదలివేయవలెనని అభిప్రాయపడినారు. ఇప్పుడు ఉన్న వృత్తివిద్యలను కూడా ఆధునికమైన యంత్రములను పరిచయము చేస్తూ, అభివృద్ధి చేయవలెను. జైలు కర్మాగారములోని పనులలో అధిక ఉత్సాహముతో పాల్గొంటారు.

కొన్ని సమయములలో ఖైదీలు జైలు పని కార్యక్రమములతో అసంతృప్తిచెంది, నిరుత్సాహముతో "నిదానముగా చేయు పద్ధతులు" అనుసరించడము లేకపోతే తమతో పని చేసేవారితోను, పర్యవేక్షణాధికారులతో తగాదాలు పెట్టుకుంటారు అని మోహంతీ అభిప్రాయపడినారు మరియు బలవంతము, భయము వలన చాలా మంది నేరస్థులు వెలుపలికి ఉత్సాహమును చూపించి తమను అప్పగించిన పనిలో నిమగ్నమైనప్పటికిని మానసికముగా వారు సంతోషముగా ఉండరు. కావున జైలుపని, కార్యక్రమములు విజయవంతము కావాలనుటే, ఖైదీలు, అధికారుల మధ్య సమన్వయము అవసరము. ఖైదీలను ప్రత్యేక కార్యక్రమములకు ఎన్నికచేయుటకు ముందు వారి యొక్క గత చరిత్ర, ఆర్థిక, సామాజిక, స్థితిగతులు సామాజిక శాస్త్రజ్ఞునిచే విశ్లేషించబడవలెను. ఇట్టి విశ్లేషణ జరిగిన పిమ్మట ఖైదీలకు అనుగుణమైన కార్యక్రమమములలో చేర్చుకొనుట వలన సంస్కరణ మరియు పునరావాస ఉద్దేశ్యములు ఫలవంతమగును. అన్ని జైళ్ళలో కాక పోయినను, కనీసము ప్రతి జిల్లా జైలుకు తరలించి అతనిని విశ్లేషించి అందుకు అనుగుణమైన వృత్తివిద్యా శిక్షణ లభించు జైలుకు పంపవలెను.

పని సమయములలో జరుగు ప్రమాదములకు అవసరమైన భీమా పథకములను ఏర్పాటు చేయవలెను. ఎక్కువ కాలము జైలు శిక్ష అనుభవించు వారికి సామూహిక భీమా పథకమును ప్రవేశపెట్టవలెను. నేరస్థుని కుటుంబ సభ్యులు నేరములో పాల్గొనక ఉండినట్లయితే వారికి అవసరమగు ఆర్థిక సహాయమును ప్రభుత్వము అందచేయవలెను. జైలులోని వేతనాలు, బయట వేతనాలతో సమానముగా ఇవ్వవలెను. ఇందుకుగాను కనీస వేతనముల చట్టమును పరిశీలించి, వీలయితే ఆ వేతనములను ఇచ్చు అవకాశములను పరిశీలించవలెను. అధికముగా పనిచేయునపుడు ఇచ్చు అధిక వేతనము ప్రోత్సాహకరముగా ఉండవలెను. జైలు పరిశ్రమల పనితీరురును పునర్వవస్థీకరించుట చాలా అవసరము.

షరతులపై విడుదల చేయు విధానమును ప్రబేషన్, పెరోల్ లో పద్దతులను కొద్దిగా మార్పుచేయుట వలన పునరావాస సమస్యలను పరిష్కరించుట సలభమగును.

## 4.4.5 సంగ్రహము

భారత దేశములో జైలు సంస్కరణలు 1836 నుండి మొదలైనది. స్వాతంత్ర్యమునకు పూర్వము మొదటి అఖిల భారత జైలు సంఘము (1836-38), రెండవ జైలు సంఘము (1864),భారత జైళ్ళ సంఘము(1919-20), స్వాతంత్ర్య అనంతరము అఖిల భారత జైలు పుస్తక సంఘము (1957-59)లను జైళ్ళ సంస్కరణ చరిత్రలో మైలురాళ్ళుగా పేర్కొనవచ్చును.

శిక్షలో సంస్కరణ ఒక భాగముగా అనేక కార్యక్రమములను జైళ్ళలో ప్రవేశపెట్టినందువలన ఖైదీలు అనేక రకములైన వృత్తి విద్యా మరియు సాధారణ విద్య శిక్షణను పొందగలరు.

### 4.4.6 ముఖ్యపదములు

1) జైలు / కారాగారము

2) పర్యవేక్షణ/ పరిశీలన

3) జైలు సంస్కరణలు

### 4.4.7 అభ్యాసములు

1) భారతదేశములో జైలు సంస్కరణలను గురించి సంక్షిప్తముగా వివరించండి?

2) ఈ క్రింది వాటి పై సంగ్రహ వ్యాఖ్యలు వ్రాయండి;

అ) పెన్సిల్వేనియా జైలు పద్ధతి

ఆ) ఆబర్న్ జైలు పద్ధతి.

### 4.4.8 నమూనా ప్రశ్నలు

1) శిక్ష యొక్క ఉద్దేశ్యములను, మార్పులను గురించి విశదముగా వ్రాయండి?

2) శిక్షా సిద్ధాంతములుపై విశద వివరణను ఇవ్వండి?

3) భారత దేశములో నేరసంస్కరణ సేవలను (సంస్కరణలను) వివరించండి.

4) భారతదేశములోని జైళ్ళను గురించి వివరణ ఇవ్వండి.

5) "శిక్ష" అనుపదము "చికిత్స" అను పదముగా మార్పుచేయబడినది. సంస్కరణ సిద్ధాంతములతో దీనిని సమర్ధించండి.

6) ఖైదీలలోని సంస్కరణ పునరావాస నేపథ్యములో జైలులో ప్రవేశ పెట్టబడిన పని కార్యక్రమముల అభివృద్ధి గురించి విశదీకరించండి.

### 4.4.9 చదువదగిన గ్రంథాలు


1. Reid, Sue Titus - Crime and Criminology
2. Schafer stephen - Theories of Criminology
3. Johnson, Elmer H - Crime, Correction and Society
4. Clemmer, Donald - The prism Community
5. Becker, Howard - Socia problems, A Modern Approach
6. Ahuja, Ram - The prism system
7. Vold, George, B - Theoretical Criminology

పాఠం - 1

# యూనిట్ V- చికిత్స, నిరోధం

## (Treatment and Prevention)

## ప్రొబేషన్, పెరోల్ మరియు రిమాండ్ గృహాలు

## (Probation, Parole and Remand Homes)

### V.1.0. లక్ష్యాలు :

ఈ పాఠం యొక్క ప్రధాన లక్ష్యాలు ఇవి,

- నేరస్థులను బాగుపరిచే పద్ధతులను వివరించడం;
- తిరిగి వారు నేరాలు చేయకుండా నిరోధించే పథకాలను తెలియజేయడం.

### విషయక్రమం:

**V.1.0. లక్ష్యం**

**V.1.1. ఉపోద్ఘాతము**

**V.1.2. ప్రొబేషన్**

**V.1.3. భారతదేశంలో ప్రొబేషన్ పద్ధతి**

**V.1.4. ప్రొబేషన్ ఆఫ్ అఫెండర్స్ చట్టం, 1958**

**V.1.5. పెరోల్**

**V.1.6. పెరోల్ అధికారి పాత్ర**

**V.1.7. రిమాండ్ గృహాలు**

**V.1.8. సారాంశము**

**V.1.9. కఠిన పదాలు**

**V.1.0. స్వయం సమీక్ష ప్రశ్నలు.**

### V.1.1. ఉపోద్ఘాతం:

నేరనిరోధక పరిపాలనా వ్యవస్థలో కారాగారాలు ప్రధానాంశాలు. నేరస్తుడిని సంస్కరించడం, అతనికి పునరావాసాన్ని కల్పించడమే జైలు శిక్ష యొక్క ప్రధాన లక్ష్యం. సంస్కరణ ప్రక్రియలోని ప్రధానదశలుగా నేరస్తుడిని నేరానికి ప్రోద్బలం చేసిన పరిస్థితులను అధ్యయనం చేయడం, నేరస్తుడి నేర ప్రవర్తనను చికిత్సాపరంగా పరిశీలించడం, నేరస్తుడిని బాగు చేయడానికి కావలసిన ప్రణాళికను రూపొందించడం అనే దశలను పేర్కొనవచ్చు. సంస్కరణ ప్రక్రియను విజయవంతంగా అమలు జేయవలెనంటే సంస్కరణ సంస్థాగతంగా ఉండకూడదు. నేరస్తులను సంస్కరించడంలో సంస్థాగత పద్ధతులకన్నా సంస్థేతర పద్ధతులు ఎక్కువ ఉపయోగకరంగా ఉంటాయన్న వాదన ఆధారంగా నూతన నేరసంస్కరణ పద్ధతులు ఆవిర్భవించినాయి. ఈ సంస్థేతర సంస్కరణ పద్ధతులలో ముఖ్యమైనవి పరివీక్ష (Probation), పెరోల్ (Parole) .ఈ రెండు పద్ధతులలో సంస్కరణ సేవలు సాముదాయిక పద్ధతిలో అందజేస్తారు. ఈ సంస్కరణ పద్ధతులను గురించి ప్రస్తుత పాఠంలో తెలుసుకుందాం.

### V.1.2. ప్రొబేషన్ (Probation) :

'ప్రొబేషన్' అనే పదం లాటిన్ భాషలోని 'ప్రొబేటస్' (Probatus) అనే పదం నుంచి ఉద్భవించింది. ఈ పదానికి 'పరీక్షించబడిన' (Tested) లేదా "ఋజువు చేయబడిన" (Proved) అనే అర్థాలున్నాయి. ప్రొబేషన్ పద్ధతిలో నేరస్తుడిగా ఋజువయిన వ్యక్తిని

కారాగారానికి పంపడానికి బదులుగా, కోర్టు కొన్ని షరతులను విధించి విడుదల చేస్తుంది. నేరస్తుడిని ప్రొబేషన్ పై విడుదల చేసినట్లయితే అది పూర్తిగా నేరస్తుడిని వదిలివేసినట్లుగా కాదు. నేరస్తుడిపై ప్రొబేషన్ అధికారి నిఘా ఉంటుంది. ప్రొబేషన్ అధికారి నిఘాలో సలహాలనివ్వడం, పరివీక్ష (Surveillance) , ఇతర సేవలు కూడా ఇమిడి ఉంటాయి. ప్రొబేషన్‌లో జైలుశిక్ష అమలును తాత్కాలికంగా ఆపివేస్తారు. కోర్టు విధించిన ఉత్తర్వుల ప్రకారం ప్రవర్తించకపోయినా, లేదా విధించిన షరతులను ఉల్లంఘించినా నేరస్తుడి ప్రొబేషన్ రద్దవుతుంది. అంటే నేరస్తుడిని తిరిగి కారాగారానికి పంపివేయడం జరుగుతుంది. అందువల్లనే "శిక్ష విధించే సమయంలో న్యాయాధికారులు నిర్ణయించే అంశం"గా ప్రొబేషన్‌ను పరిగణిస్తారు.

ప్రొబేషన్‌ను స్వల్పకాలిక జైలుశిక్షకు ప్రత్యామ్నాయంగా ప్రారంభించినప్పటికీ ఈనాడు దాదాపు అన్ని నేరాలకు విధించే శిక్షలకు ప్రత్యామ్నాయంగా విధిస్తున్నారు. అయితే మరణశిక్ష, యావజ్జీవ కారాగార శిక్షలు మాత్రం ప్రొబేషన్ పరిధిలోనికి ఇంకా రాలేదు. 'ప్రొబేషన్'ను సాధారణంగా "నేరస్తుడి శిక్షను న్యాయస్థానం రద్దు చేయడం' అనే అర్థంలో ఉపయోగిస్తారు. కొన్ని షరతులు విధించి నేరస్తుడిని న్యాయస్థానం విడుదల చేస్తుంది. అతడు ఇతర సముదాయ సభ్యులతో కలసి జీవించడానికి ప్రొబేషన్ పద్ధతి అవకాశాన్ని కల్గిస్తుంది. అయితే న్యాయస్థానం నేరస్తుడి ప్రవర్తనను పర్యవేక్షించడానికి ప్రొబేషన్ అధికారిని నియమించవచ్చు; లేదా ప్రొబేషన్ అధికారి పర్యవేక్షణ లేకుండానే నేరస్తుడిని విడుదలచేయవచ్చు.

ప్రొబేషన్ పద్ధతిని 1958 వ సంవత్సరంలో కేంద్ర ప్రొబేషన్ చట్టం (Central Probation Act) ద్వారా మనదేశంలో ప్రవేశపెట్టినారు. ఈ చట్టం ప్రధానోద్దేశ్యం, చిన్న చిన్న నేరాలు చేసిన నేరస్తులను జైలులో వేయడం కన్నా వారిని సంస్కరించి నేరాలు చేయకుండా చేయడం; వారికి పునరావాసాన్ని కల్పించడం.

'ప్రొబేషన్' పద్ధతికి మూలాధారమైన తాత్విక సిద్ధాంతాన్ని ఈ విధంగా వర్ణించవచ్చు. 'నేరస్తుడిని సంస్కరించవలెనన్నా, పునరావాసాన్ని కల్పించవలెనన్నా ప్రధానంగా గమనించాల్సిన అంశాలు, అతని స్వేచ్ఛను హరించకపోవడం, కుటుంబ జీవితాన్ని కొనసాగించడానికి అతనికి వీలుకల్పించడం, అతని సామాజిక - ఆర్థిక బాధ్యతలను నిర్వర్తించడానికి అవకాశాన్ని కలుగజేయడం.'

ఈ ప్రొబేషన్ పద్ధతి ఫలితంగా నేరస్తుడు సంస్కరింపబడతాడు; దానితో బాటుగా సమాజంలో నేరాలను అరికట్టవచ్చు. అంటే ప్రొబేషన్ పద్ధతి " నేరస్తులను సంస్కరించడం ద్వారా నేరాలను నిరోధించడం" అనే ఉద్దేశ్యం ఆధారంగా రూపొందింది. తమతమ అలవాట్లను, ప్రవర్తనను మార్చుకోగలిగే బాల, యువనేరస్తులను ఈ పద్ధతి ద్వారా సంస్కరించడానికి ఎక్కువగా వీలుంటుంది. కరడుగట్టిన నేరస్తులకు, ప్రవర్తనను మార్చుకోవడానికి నిరాకరించే వారికి ప్రొబేషన్ పద్ధతి అంతగా ఉపయోగపడదు.

నేరస్తుడిని ప్రొబేషన్‌పై విడుదల చేయడం ప్రొబేషన్ అధికారి సమర్పించే పరిశోధనా నివేదిక (Investigation Report) పై ఆధారపడి ఉంటుంది. నేరస్తుడి మూర్తిమత్వము, అతని గుణగణాలు, అతని అవసరాలు, అతను ఎదుర్కొన్న సమస్యలు, అతను నివసించే ప్రదేశం, అతనికి ఇతర వ్యక్తులతో గల సంబంధాలు, అతడు నేరం చేయడానికి దారితీసిన కారకాలు - మొదలయిన అంశాలను ప్రొబేషన్ అధికారి తన రిపోర్టులో వివరిస్తాడు. " ఎంపిక చేయబడిన నేరస్తులకు విధించే సంస్థేతర చికిత్స"గా ప్రొబేషన్‌ను ప్రపంచమంతటా అంగీకరిస్తారు. ఈ పద్ధతి విజయవంతమైనదని, ప్రభావవంతమైనదని మొత్తం ప్రపంచమంతటా గుర్తించారు. సముదాయంలోనే ఉంటూ, నైతిక చికిత్స పొందితే నేరస్తులు త్వరగా సమాజ స్థితిగతులతో సర్దుకోగలరన్న విషయాన్ని ఈనాడు అందరూ అంగీకరిస్తున్నారు.

టాఫ్ (Talf : 1959) ప్రొబేషన్‌ను ఈ విధంగా వివరించినాడు.

" క్రిమినల్ కేసులో శిక్షవిధించే అంతిమ తీర్పును వాయిదా వేయడమే ప్రొబేషన్. ఈ పద్ధతిలో నేరస్తుడికి సముదాయంతో సర్దుబాటు చేసుకోవడానికి, తన ప్రవర్తనను మెరుగు పరుచుకోవడానికి అవకాశాన్ని ఇవ్వడం జరుగుతుంది. ఈ పద్ధతిలో తరుచుగా న్యాయస్థానం కొన్ని షరతులు విధించి నేరస్తుడి శిక్షను వాయిదా వేస్తుంది." " నేరస్తుడి శిక్షాకాలాన్ని వాయిదా వేసిన సమయంలో అతడు సత్ప్రవర్తనను కలిగి ఉండటానికి సహాయపడే ఒక అంతస్తు" గా ప్రొబేషన్‌ను సదర్లాండ్, క్రెసే (Sutherland and Cressey - 1965) లు వివరించినారు.

ప్రొబేషన్ యొక్క ప్రధాన లక్షణాలు ఇవి:

1. ప్రొబేషన్ సంస్కరణాత్మకమైనది.

2. శిక్షను విధించిన తరువాతనే ప్రొబేషన్ ఆవిర్భవిస్తుంది.
3. నేరస్తుడు విడుదల అయిన తర్వాత తిరిగి శిక్షాకాలాన్ని జైలులో గడపవలసిన అవసరం లేదు.
4. ఒక నిర్ణీత సమయంలో సత్ప్రవర్తన కలిగి ఉండాలన్న నియమాన్ని విధించి శిక్షనుంచి విడుదల చేసే పద్ధతి.
5. ప్రొబేషన్‌కు కావలసిన మార్గదర్శకత్వాన్ని, సహాయాన్ని రాజ్యం అందిస్తుంది. (Sahay: 1981)

## V.1.3 భారతదేశంలో ప్రొబేషన్ పద్ధతి :-

మనదేశంలో 1876 సంవత్సరం నాటికే ప్రొబేషన్ పద్ధతి ఉపయోగంలోకి వచ్చింది. క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ (Cr.P.C.) లోని 562, 563, 564 సెక్షనులు నేరస్తులను కొన్ని షరతులను విధించి విడుదల చేయవచ్చునని పేర్కొంటాయి. అయితే ఈ నిబంధనలు, 21 సంవత్సరాల లోపు వయస్సుగల పురుషనేరస్తులకు, లేదా మరణశిక్ష లేదా ద్వీపాంతరవాస శిక్ష విధించే నేరాలు కాక ఇతర నేరాలు చేసిన స్త్రీ నేరస్తులకు వర్తిస్తాయి. అంతేకాక మొదటిసారిగా నేరం ఋజువైన నేరస్తులను, వారి వయస్సు, నేర చరిత్ర, ప్రవర్తన, గతంలో అతని ప్రవర్తన, నేరం చేయడానికి దారితీసిన పరిస్థితులు మొదలయిన అంశాలను దృష్టిలో ఉంచుకొని శిక్షించడానికి బదులుగా న్యాయస్థానం వారిని ప్రొబేషన్‌పై విడుదల చేయవచ్చు. ఈ సందర్భంలో నేరస్తుడు న్యాయస్థానం విధించిన షరతులను అమలు పరుస్తానని సెక్యూరిటీలతో గాని, సెక్యూరిటీలు లేకుండా గాని తయారు చేసిన ఒక హామీ పత్రం(Bond) పై సంతకం చేయాలి. ఒకవేళ ఈ విధంగా విడుదలైన నేరస్తుడెవరైనా షరతులను ఉల్లంఘించినట్లయితే వారంటు ద్వారా అతనిని కోర్టు ముందర హాజరు పరచాలి. కోర్టు అతనికి తగిన శిక్షను విధిస్తుంది. అయితే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని ఈ నిబంధన చాలాకాలం వరకు ఉపయోగంలోకి రాలేదు.

1923 వ సంవత్సరంలో భారతీయ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 562 వ సెక్షనును సవరించారు. నేరస్తులను కొన్ని షరతులను విధించి విడుదల చేయడానికి న్యాయ స్థానాలకు ఈ సవరణ మరిన్ని అధికారాలను కల్పించింది. అయితే భారత ప్రభుత్వచట్టం, 1935 రాష్ట్ర ప్రభుత్వాలను ఏర్పరిచే వరకు ప్రొబేషన్ పద్ధతికి ప్రాచుర్యం లభించలేదు. 1935 సంవత్సరం తర్వాతనే బొంబాయి, మద్రాసు, పంజాబు, మధ్యప్రదేశ్ (అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్), అస్సాం, బెంగాల్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు ప్రొబేషన్‌పై నేరస్తులను విడుదల చేయడానికి అధికారాలు కల్పిస్తూ ప్రథమ నేరస్తుల ప్రొబేషన్ చట్టాలను" (First Offenders Probation Acts) చేసినాయి.

అయితే "ప్రథమ నేరస్తుల ప్రొబేషన్ చట్టాన్ని" రూపొందించడానికి పూర్వంనుంచే మద్రాసు, బెంగాల్, బొంబాయి ప్రాంతాలలో బాలల చట్టాల ఆధారంగా బాలనేరస్తులను ప్రొబేషన్ పర్యవేక్షణలో ఉంచేవారు. 1931 సంవత్సరంలో దేశానికంతటికీ వర్తించే "అఖిల భారత ప్రొబేషన్ బిల్లు"ను ప్రవేశపెట్టడం జరిగింది. అయితే స్వాతంత్ర్యోద్యమ ఫలితంగా దేశంలో ఏర్పడిన పరిస్థితుల ఫలితంగా దీనిని చట్టంగా చేయడానికి అవకాశం లేకపోయింది. అయితే అప్పటి ప్రావిన్షియల్ ప్రభుత్వాలు అఖిల భారత స్థాయిలో తయారు చేసిన బిల్లుకు అనుగుణంగా తమ తమ ప్రాంతాలలో శాసనాలను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది. దీనికనుగుణంగానే మధ్యప్రదేశ్, మద్రాసు, ఉత్తరప్రదేశ్, బొంబాయి (మహారాష్ట్ర) ప్రావిన్సులలో ప్రొబేషన్ చట్టాలను రూపొందించడం జరిగింది. ఇతరప్రావిన్సు సవరించబడిన క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని నిబంధనలు అమలులో ఉండేవి. స్వాతంత్ర్యానంతరం దేశం అంతటా వర్తించే "ప్రొబేషన్ ఆఫ్ అఫెండర్స్ చట్టం, 1958 (The Probation of Offenders Act, 1958) అమలులోకి వచ్చింది.

## V.1.4 ప్రొబేషన్ ఆఫ్ అఫెండర్స్ చట్టం, 1958 :-

ఈ చట్టం ప్రొబేషన్ యొక్క లక్ష్యాలను, ఉద్దేశ్యాలను తెలుపుతుంది. ఈ చట్టం ప్రకారం, ప్రొబేషన్ అధికారి నిర్వహించవలసిన విధులు ఇవి :

1. తన పర్యవేక్షణలో ఉన్న బాలల ఇంటి పరిస్థితులు, సామాజిక స్థితి, ప్రవర్తన, గుణగణాలు, ఆరోగ్యం మొదలయిన అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం;
2. బాలల న్యాయస్థానానికి క్రమం తప్పకుండా వెళ్ళడం, తన నివేదికను న్యాయస్థానానికి సమర్పించడం;
3. బాలలను వారి ఇళ్ళలో, ఉద్యోగస్థలాలలో లేదా పాఠశాలలో తరచూ కలవడం, నెలవారీ నివేదికలను సమర్పించడం;
4. బాల నేరస్తులకు సంబంధించిన డైరీలు, కేసుఫైళ్ళు, రిజిష్టరులను తయారు చేయడం;

5. న్యాయస్థానం నుంచి గాని లేదా రిమాండ్ గృహం నుంచిగాని సర్టిఫైడ్ పాఠశాలలకు లేదా తగినవ్యక్తి / సంస్థలకు (Fit Person Institutes) బాలలను తరలించినపుడు వారితో వెళ్ళడం;
6. బాలలను తరుచుగా కలుస్తూ ఉండటం;
7. పర్యవేక్షణలో ఉన్న బాలలకు, లైసెన్స్‌పై విడుదలైన బాలలకు సలహాలనివ్వడం, సహాయపడటం; వారికి ఉపాధిని కల్పించడానికి ప్రయత్నించడం;
8. రిక్రియేషనల్ క్లబ్బులను నిర్వహించడం;
9. బాలలను లేదా బాలనేరస్తులను హామీపత్రం హామీ ద్వారా విడుదల చేసినట్లయితే హామీదారు షరతులను పాటించేలా చూడటం;
10. న్యాయస్థానం అప్పజెప్పిన ఏ ఇతర పనినైనా చేయడం;

పైన పేర్కొన్న ప్రొబేషన్ అధికారి విధులను పరిశీలించి చూస్తే ప్రొబేషన్ అధికారి తన పర్యవేక్షణలో ఉన్న వారిని సంస్కరించి, పునరావాసం కల్పించే బాధ్యతను చేపడతాడన్న విషయం సుస్పష్టమవుతుంది.

ప్రొబేషన్ ఆఫ్ అఫెండర్స్ చట్టం, 1958లోని 4వ సెక్షను ప్రకారం మరణశిక్ష లేదా యావజ్జీవ కారగార శిక్ష విధించిన నేరస్తుడిని తప్ప ఏ ఇతరనేరస్తుడినైనా అతని వయస్సు, గత నేరచరిత్రలలో ప్రమేయం లేకుండా ప్రొబేషన్‌పై విడుదల చేయవచ్చు.

ఈ చట్టాన్ని 1958లో రూపొందించి, అమలుపరిచినప్పటికీ, ఈ చట్టంలోని వివిధ అంశాలను ఈనాటి వరకూ సమర్ధవంతంగా లమలు చేయలేదనే చెప్పవచ్చు. దీనికి గల కారణాలలో ప్రధానమైనవి - ప్రొబేషన్ అధికారుల సంఖ్య తక్కువగా ఉండటం; న్యాయస్థానం, పోలీసులు, ప్రొబేషన్ ఆఫీసర్ల మధ్య సమన్వయం లోపించడం; ప్రొబేషన్ అధికారులకు వృత్తిపరమైన శిక్షణ లేకపోవడం; ప్రజల భాగస్వామ్యం లోపించడం మొదలైనవి.

ముగింపు వాక్యాలలో చెప్పవలెనంటే ప్రొబేషన్ ఒక సంస్కరణ చర్యగా, పునరావాస వ్యవస్థగా విజయవంతంగా అమలు కావాలంటే ప్రభుత్వం, ప్రొబేషన్ అధికారులు, ప్రొబేషన్ పర్యవేక్షణలో ఉన్నవారు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు తమ వంతు పాత్రలను సరిగా నిర్వహించవలసి ఉంటుంది.

## V.1.5 పెరోల్ (Parole):

' పెరోల్ ' (Parole) అనే పదం ఫ్రెంచి భాషలోని 'పెరోల్ ద ఆనర్' (Parole d 'houneur'= word of honor) అనే పదం నుంచి వ్యుత్పన్నమైంది. పెరోల్‌లో కారాగార శిక్ష అనుభవిస్తున్న నేరస్తుడిని కొన్ని ప్రవర్తనా నిషేధాలను నియమించి కారాగారం నుంచి విడుదల చేస్తారు. ఈ విడుదలను పెరోల్‌బోర్డు నిర్ణయిస్తారు. కొన్ని ముందుగానే పేర్కొన్న షరతులు అమలు చేసినట్లయితే పెరోల్‌పై విడుదలైన నేరస్తుడు తన శిక్షాకాలంలో మిగిలిన సమయాన్ని జైలు బయట పెరోల్ అధికారి పర్యవేక్షణకు లోబడి గడపవచ్చు. నేరస్తుడు తిరిగి కారాగారానికి రావలసి ఉంటుందా, లేదా అన్న విషయాన్ని పెరోల్ సూపర్‌విజన్ అధికారుల నివేదికను, సమీక్షించిన తర్వాత 'పెరోలింగ్ అధికారి' నిర్ణయిస్తారు. సమాజ పరిరక్షణ, నేరస్తులను సంస్కరించి పునరావాసం కల్పించడం అనే ద్వివిధ పాత్రలను పెరోల్ నిర్వహిస్తుంది. చారిత్రకంగా చూస్తే, పెరోల్ పద్ధతి సైన్యానికి సంబంధించిన నియమావళిలోని అంశం. సైనిక న్యాయం(Military Law) లో యుద్ధఖైదీని, తిరిగి వస్తానని అతడు హామీ ఇస్తే ఆ హామీ ఆధారంగా అతనిని విడుదల చేయడాన్ని వివరించడానికి పెరోల్ (Parole) అనే పదాన్ని ఉపయోగించారు.

పెరోల్‌ను ఒక చికిత్సా కార్యక్రమంగా పేర్కొనవచ్చు. ఈ పద్ధతిలో కారాగారంలో (Correctional institution) కొంతకాలం శిక్షను అనుభవించిన ఖైదీని కొన్ని షరతులను విధించి అతని శిక్షాకాలాన్ని కొన్నాళ్ళపాటు పెరోల్ అధికారి ఆధ్వర్యంలో వాయిదా వేస్తారు.

బర్న్స్, టీటుర్స్ (Burnes and Teeters : 1966) పెరోల్‌ను ఈ విధంగా నిర్వచించినారు.

" పెరోల్ ఒక షరతులకు లోబడిన విడుదల (Conditional Release)

"ఖైదీ తన శిక్షాకాలాన్ని కారగారంలో కొంతకాలం గడిపిన తర్వాత అతనిని కొన్ని షరతులను విధించి విడుదల చేయడమే పెరోల్."

ప్రొబేషన్ వలెనే, పెరోల్ కూడా సమాజ సంక్షేమం, వ్యక్తి సంక్షేమం కోసం పాటుపడే చికిత్సాత్మక కార్యక్రమం. పెరోల్‌లో ఖైదీని విడుదల చేసినప్పటికీ అతనిపై నియంత్రణ ఉంటుంది. ఈ పద్ధతిలో ఖైదీ సముదాయంలో మామూలు జీవితాన్ని గడపడానికి వీలవుతుంది. అంతేకాక ఖైదీకి అవసరమైనప్పుడు మార్గదర్శకత్వం కూడా లభిస్తుంది. న్యాయస్థానం ఖైదీకి పెరోల్‌ను మంజూరు చేయవలెనంటే, ఖైదీ కారాగారంలో ఉన్నప్పుడు సత్ప్రవర్తనను కలిగి ఉండాలి.

షరతులకు లోబడిన విడుదలకు ఖైదీని మానసికంగా సంసిద్ధం చేయడం, విడుదల కోసం ఖైదీలను ఎంపిక చేయడంలో తగిన జాగ్రత్తలు వహించడం, పెరోల్ అధికారుల పర్యవేక్షణ సక్రమంగా నిర్వహించడం - అనే అంశాలలో తగిన జాగ్రత్త తీసుకున్నట్లయితే పెరోల్ ఒక సంస్కరణ ప్రక్రియగా విజయాన్ని సాధించగలుగుతుంది.

భారతదేశంలో పెరోల్ పద్ధతి అవసరం ఎంతైనా ఉంది. ఈ పద్ధతికి ఇంకా సరైన ఆదరణ లభించలేదనే చెప్పవచ్చు.

ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ సోషల్ సైన్సెస్ నిర్వచనం ప్రకారం ' పెరోల్ అంటే శిక్షా సంస్థ చేత కొన్ని షరతులకు అనుగుణంగా, కొన్ని షరతులను విధించి ఖైదీని విడుదల చేయడం." ఈ నిర్వచనాన్ని వివిధ రాష్ట్రాలు వేర్వేరు అర్థాలలో ఉపయోగిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్ మరియు హర్యానా రాష్ట్రాలు ఈ అంశంపై ప్రత్యేక చట్టాలను రూపొందించాయి. అయితే దేశం అంతటా పెరోల్‌కు సంబంధించిన నియమనిబంధనలలో ఏకరూపతను తీసుకొనిరావడం కోసం ఇటీవల 'సెంట్రల్ అడ్వయిజరీ బోర్డ్ ఆన్ కరెక్షనల్ సర్వీసెస్' ఒక ' నమూనా పెరోల్ నియమావళి' (Model Parole Rules) తయారు చేసింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 401 సెక్షనును తొలగించి దాని స్థానంలో పెరోల్‌కు సంబంధించిన కేంద్ర శాసనాన్ని రూపొందించాలన్న అభిప్రాయం కూడా బాగా ప్రాచుర్యంలో ఉంది.

ఆదర్శప్రాయమైన పెరోల్ పద్ధతికి ఉండవలసిన లక్షణాలను ఎన్.వి.పరంజపే (N.V.Paranjape : 1993) ఈ విధంగా పేర్కొన్నారు.

1. పెరోల్ పద్ధతి సమాజానికి, ఖైదీకి ఉపయోగపడవలెనంటే పర్యవేక్షణ, మార్గదర్శకత్వం, సహాయం అనే అంశాలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది.
2. పెరోల్ పై విడుదల అవబోయే ముందుగానే ఖైదీలకు పెరోల్ నియమావళి, నిబంధనలను గురించి సరైన అవగాహన కల్పించాలి. ఈ శిక్షణా విధిని వర్గీకరణ కమిటీలకు (Classification Committees) అప్పచెప్పవచ్చు.
3. పెరోల్‌పై విడుదల అయిన వెంటనే గౌరవనీయమైన ఉపాధి, అనుకూలమైన సమాజ ప్రతిస్పందన లభిస్తుందన్న నమ్మకాన్ని ఖైదీలకు కలుగజేయాలి. దీనివల్ల ఖైదీలలో ఆశ, ఆత్మవిశ్వాసం, సమాజం పట్ల బాధ్యత ఏర్పడతాయి. అంతేకాకుండా వారిలోని ఆత్మన్యూనతాభావాన్ని పోగొట్టుకోవడానికి వారు సంసిద్ధులవుతారు.
4. పెరోల్‌పై విడుదలైన ఖైదీలు వివిధ సాంఘిక ఏజెన్సీల ద్వారా సమాజంలో పునరావాసాన్ని ఏర్పరచుకొంటారు. ఈ సందర్భంలో ఖైదీలకు పునరావాసాన్ని ఏర్పరిచే విధంగా ప్రజల సహకారాన్ని పొందడానికి కావలసిన అన్ని ఏర్పాట్లను పెరోల్ అధికారులు చేయాల్సి ఉంటుంది.
5. పెరోల్ బోర్డులపై  రాజకీయ ఒత్తిడులేవీ ఉండకూడదు. తగిన సామర్థ్యం, నిర్భయధోరణి గలవారినే ఈ బోర్డులలో సభ్యులుగా నియమించాలి. పెరోల్ బోర్డు సభ్యులను శాశ్వత ప్రాతిపదిక లేదా ఫుల్-టైమ్ అధికారులుగా నియమించాలి.
6. పెరోల్ ఏజెన్సీలకు సంబంధించిన ఇతర సిబ్బందిని కూడా ఫుల్-టైమ్ సిబ్బందిగానే నియమించాలి. కేవలం అనుభవం ఆధారంగానే కాకుండా, అర్హతలు, ఉద్యోగ నిర్వహణకు కావలసిన శిక్షణను కూడా ప్రాతిపదికగా తీసుకుని వారిని నియమించాలి.

'సరైన పెరోల్ వ్యవస్థ'లో క్రింద పేర్కొన్న అంశాలుండాలని 'అమెరికన్ కరెక్షనల్ అసోసియేషన్' (1969) పేర్కొన్నది.

1. శిక్ష, పెరోల్ చట్టాలలో వెసులుబాటు
   (Flexibility in Sentence and Parole Laws)
2. తగిన అర్హతలు గల పెరోల్ బోర్డు
   (Qualified Parole Board)

3. తగిన అర్హతలు గల పెరోల్ సిబ్బంది
   (Qualified Parole Staff)
4. రాజకీయ, రాజకీయోతర ప్రభావాల నుంచి స్వేచ్ఛ.
   (Freedom from Political or Improper influences)
5. ప్రభుత్వ పరిపాలనా నిర్మితిలో ఒక అంతస్థును, స్థానాన్ని ఖైదీకి అప్పజెప్పడం.
   (Parole assigned to a workable position in the government administrative structure)
6. సక్రమమైన పెరోల్ పద్ధతి
   (Proper Parole Procedure)
7. విడుదలకు ముందుగానే ఖైదీని సంసిద్ధం చేయటం.
   (Pre-release Preparation within the institution)
8. పెరోల్ పరిశోధన
   (Parole Research)
9. ఖైదీల పట్ల ప్రజాభిప్రాయం సరైన విధంగా ఉండటం.
   (Proper Public attitude towards the Parole)

పెరోల్ పద్ధతి యొక్క ఉద్దేశ్యాలను టాస్క్‌ఫోర్స్ రిపోర్ట్ ఆన్ కరెక్షన్స్ (The Task Force Report on Corrections : 1961) ఈ విధంగా వివరించింది.

1. సరైన సమయం, విడుదలైన తరువాత ఖైదీయొక్క ప్రవర్తన, చేసిన నేరపు తీరు, ఖర్చు అనే ప్రమాణాల ఆధారంగా జైలుశిక్షను అనుభవిస్తున్న ప్రతిఖైదీని విడుదల జేయడం.
2. పెరోల్ పద్ధతి ద్వారా సాధ్యమైనంత ఎక్కువ మందికి పునరావాసాన్ని కల్పించడం.
3. విడుదలైన నేరస్తులు తిరిగి నేరాలకు పాల్పడకుండా చూడటం.
4. విడుదలైన నేరస్తులు హింసాత్మక కార్యక్రమాలలో పాలు పంచుకోకుండా చూడటం.
5. పెరోల్ పరిపాలన పట్ల సముదాయం యొక్క విశ్వాసాన్ని పెంపొందింపజేయటం.

### V.1.6 పెరోల్ అధికారి పాత్ర (Role of Parole Officer)

పెరోల్‌పై విడుదలైన ఖైదీలకు మార్గదర్శకత్వం వహించడంలో, పర్యవేక్షణ బాధ్యతను నిర్వహించడంలో పెరోల్ అధికారి నిర్వహించే పాత్ర అతి ముఖ్యమైనది. పోలీసు అధికారిని పెరోల్ అధికారిగా నియమించరాదు. కారాగారవాసంలో ఖైదీ వ్యక్తిగతంగా ఎదుర్కొనే వివిధ సమస్యలను సరిగా అవగాహన చేసుకోగలిగే వ్యక్తినే పెరోల్ అధికారిగా నియమించాలి.

పెరోల్ అధికారి తన పర్యవేక్షణలో ఉన్న విడుదలైన ఖైదీలకు (Paroles) తిండి, బట్ట, వసతి సమకూర్చవలసిన బాధ్యత వహిస్తాడు. విడుదలైన ఖైదీలు జూదమాడటం, మాదక ద్రవ్యాలు, మద్యపానం వంటి వ్యసనాలకు లోనుకాకుండా చూడటం, ఆయుధాలను ధరించడం, నేరస్తులతో సాంగత్యం చేయడం వంటి పనులకు దూరంగా ఉండేలా చూడటం, నిర్ణయించిన తేదీనాటికి ఖైదీ తిరిగి కారాగారానికి వచ్చేలా చూడటం - ఇవన్నీ పెరోల్ అధికారి నిర్వహించవలసిన బాధ్యతలు.

పెరోల్ పద్ధతి అటు సమాజానికి, ఇటు నేరస్తునికి ఎంతో ఉపయోగకారి. పెరోల్ పద్ధతి యొక్క ఉపయోగాలలో ప్రధానమైనవి ఇవి:

1. పెరోల్ పద్ధతిలో మానసికంగా, సామాజికంగా సంసిద్ధుడైన తర్వాతనే నేరస్తుడిని కారాగారం నుండి విడుదల చేస్తారు. ఈ విడుదల అతడు తన సముదాయంతో కలసి జీవించడానికి తగిన అవకాశాన్ని కలుగజేస్తుంది. విడుదల అయ్యే అవకాశాలు లేకపోతే ఖైదీ మానసికంగా కృంగిపోవడమేగాక, తిరిగి పునరావాసమయ్యే పరిస్థితులు కూడా తగ్గిపోతాయి.

---

1. American Correctional Association : Manual of Correctional Students : Washington, D.C. 1969)

2. పెరోల్‌పై విడుదల లభిస్తుందన్న విషయం ఫలితంగా ఖైదీలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అతడు తన ప్రవర్తనలో సర్దుబాటు చేసుకోవడానికి ప్రయత్నిస్తాడు. తద్వారా విడుదలైన తర్వాత సముదాయంలో కలిసిమెలసి జీవించగలుగుతాడు. ఈ రకమైన ధనాత్మక ధోరణి / ఆశావాదం (Positive Stance) ఖైదీ పునరావాసాన్ని సులువు చేస్తుంది. కారాగారం, శిక్షా సంస్థల పనిని విజయవంతం చేస్తుంది.
3. పెరోల్ పద్ధతిలో ఖైదీపట్ల సమాజం చూపే ధోరణి ప్రధానమైన అంశం. ఖైదీ తన సముదాయంలో తిరిగి స్వేచ్ఛగా, సంతృప్తికరంగా జీవనాన్ని కొనసాగించడానికి అతని పట్ల సమాజం వెలిబరిచే విశ్వాసం ఎంతగానో ఉపకరిస్తుంది.
4. నేరస్తుడు కారాగార శిక్షననుభవిస్తున్న కాలంలో తన కుటుంబంతో విడిపోయి జీవించాల్సిన కాలాన్ని పెరోల్ పద్ధతి తగ్గిస్తుంది. అతడు తిరిగి తన కుటుంబపరమైన విధులను, సాముదాయిక బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడానికి వీలును కల్గిస్తుంది.
5. సముదాయంతో సర్దుబాటు చేసుకోవడానికి, స్వేచ్ఛగా జీవించడానికి నేరస్తుడికి కావలసిన సహాయ సహకారాలను పెరోల్ పర్యవేక్షణాధికారి అందజేస్తాడు.
6. పెరోల్ పద్ధతిలో నేరస్తుడికి కారాగారశిక్షతో పోల్చినట్లయితే పునరావాసానికి కావలసిన విత్త సహాయం కూడా లభిస్తుంది.

## V.1.7. రిమాండ్ గృహాలు:

సాధారణంగా ప్రైవేటు సంస్థలు రిమాండ్ గృహాలను నిర్వహిస్తాయి. ప్రజలనుంచి, ప్రభుత్వం నుంచి ఈ గృహాల నిర్వహణకు కావలసిన ధన సహాయాన్ని ప్రైవేటు సంస్థలు పొందుతాయి. నేర పరిశోధన, నేర విచారణ జరుగుతున్న కాలంలో బాలలకు ఈ గృహాలలో ఆవాసాన్ని కల్పిస్తారు. అంతేకాక రిమాండ్ గృహాలు అనాధలకు, ఎవరూ పట్టించుకోని బాలలకు ఆవాసాన్ని కల్పిస్తాయి. రిమాండ్ గృహంలో ఉన్న కాలంలో వారి ప్రవర్తనను, వ్యక్తిగత లక్షణాలను కొంతమంది శిక్షణ పొందిన అధికారులు పర్యవేక్షిస్తూ ఉంటారు.

మంచి రిమాండ్ గృహానికి ఈ లక్షణాలుంటాయని ఆహుజా (Ahuja : 1997, Rp- 360) పేర్కొన్నారు.

1. వేర్పాటు (Segregation)
2. విద్య (Education)
3. శిక్షణ (Training)
4. వినోద సౌకర్యాలు (Recreational facilities)
5. ఆరోగ్య పరిరక్షణ (Health care)
6. క్రమశిక్షణ (Controlled Discipline)
7. సమర్థవంతమైన పర్యవేక్షణ (Effective Supervision)

1993 గణాంకాల ప్రకారం దేశం మొత్తంలోని 25 రాష్ట్రాలలో కేవలం 14 రాష్ట్రాలలో, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే రిమాండ్ గృహాలున్నవి. ఈ గృహాలు బాలురకు, బాలికలకు వేర్వేరుగా ఉంటాయి. రిమాండ్ గృహాలలోని వారి ఆరోగ్య సంరక్షణ కోసం ఫుల్‌టైమ్ మరియు పార్ట్-టైమ్ ప్రాతిపదికపై వైద్యులను నియమిస్తారు. మహారాష్ట్రాలో అత్యధిక సంఖ్యలో రిమాండ్ గృహాలున్నాయి. మహారాష్ట్ర తరువాతి స్థానాలను వరుసగా గుజరాత్, కర్ణాటక, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బీహార్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఆక్రమిస్తాయి.

## V.1.8 సారాంశం:

ప్రొబేషన్ పద్ధతిలో కొన్ని షరతులను విధించి నేరస్థులను కారాగార శిక్షనుంచి విడుదల చేస్తారు. ప్రొబేషన్ అధికారి పర్యవేక్షణలో నేరస్థుడు తనకు కావలసిన సలహాలను, సహకారాన్ని పొందుతాడు. నేరస్థుడికి పునరావాసాన్ని కల్పించడం ద్వారా సమాజాన్ని రక్షించాలన్న సిద్ధాంతమే ప్రొబేషన్‌కు పునాది. తమతమ అలవాట్లను, పద్ధతులను మార్చుకోవడానికి ప్రయత్నించే నేరస్తులకు సహాయాన్ని అందివ్వడం కోసం ప్రొబేషన్ పద్ధతి ఆవిర్భవించింది. ఎంపిక చేసిన నేరస్థులను సంస్థేతర చికిత్సా పద్ధతుల ద్వారా సంస్కరించే పద్ధతే ప్రొబేషన్. పెరోల్‌ను ఒక చికిత్సా పద్ధతిగా వర్ణించవచ్చు. ఈ పద్ధతిలో కొంతకాలం కారాగార శిక్షను అనుభవించిన నేరస్థుడిని పెరోల్ అధికారి

పర్యవేక్షణలో కొంతకాలం పాటు ఉంచిన తరువాత విడుదల చేయడం జరుగుతుంది.

## V.1.9 కఠిన పదాలు:

ప్రొబేషన్; పెరోల్; కరెక్షనల్ సంస్థ; ప్రొబేషన్ అధికారి.

## V.1.10 నమూనా ప్రశ్నలు:

1. ప్రొబేషన్, పెరోల్‌ల మధ్య తేడాను వివరించి, నేరస్థులకు పునరావాసాన్ని కల్పించడంలో వీటి పాత్రను వివరింపుము.
2. లఘుటీక వ్రాయుము.
   (a) ప్రొబేషన్ అధికారి పాత్ర
   (b) ప్రొబేషన్ ఆఫ్ అఫెండర్స్ చట్టం
   (c) రిమాండ్ గృహాలు.

**పాఠం - 2**

# యూనిట్ V

## బాలనేరస్తుల సంస్కరణ పాఠశాలలు

## (Reform and Correctional Schools for Juvenile Delinquents)

### 2.0 లక్ష్యం :-

ఈ పాఠం యొక్క ఉద్దేశ్యం -

- H భారతదేశంలో బాలనేరస్తులను సంస్కరించి, పునరావాసం కల్పించే కార్యక్రమాలను, వారిని క్రమశిక్షణలోనికి తీసుకుని రావడానికై ఉద్దేశించిన పద్ధతులను క్లుప్తంగా వివరించడం.

### విషయక్రమం:

**2.0 లక్ష్యం**

**2.1 ఉపోద్ఘాతం**

**2.2 బాల న్యాయచట్టం-1986**

**2.3 సంస్థాపరమైన చికిత్సా కార్యక్రమాలు**

**2.4 సారాంశము**

**2.5 ముఖ్యపదాలు**

**2.6 నమూనా ప్రశ్నలు**

### 2.1 ఉపోద్ఘాతం :

ఇటీవలి కాలంలో భారతదేశంలో పారిశ్రామికీకరణ, నగరీకరణలు అతి వేగంగా ఏర్పడటంతో బాలనేరం ఒక ప్రధాన సామాజిక సమస్యగా ఏర్పడింది. ప్రజలందరూ ఈ సమస్యను గురించి చర్చించడం ప్రారంభమైంది. వయస్సులో పెద్దవారు చేసే నేరాలను అరికట్టవలెనంటే బాలనేరాన్ని నియంత్రించడం, నిరోధించడం అత్యవసరమని అందరూ భావిస్తున్నారు. ఈనాడు శిక్ష కన్నా నేరనిరోధానికి, చికిత్సకే ఎక్కువ ప్రాధాన్యత ఉంది. నేరాల విచారణ, తీర్పు ప్రక్రియలలో శిక్షంచడం కన్నా బాలల సంరక్షణే ప్రధానాంశంగా పరిగణించడం జరుగుతున్నది. సంస్కరణ ప్రక్రియ ఫలవంతం కావలెనంటే సంస్థాపరమైన చికిత్సలో వయస్సు, లింగవిభేదం, మూర్తిమత్వం, కుటుంబనేపథ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత నివ్వవలెనన్న అభిప్రాయం బాగా ప్రచారంలోకి వచ్చింది. విడుదల తర్వాత సమాజంలో సామాజికంగా, ఆర్థికంగా ఉపయోగపడే విధంగా నేరస్తుడిని సంస్కరించడమే సంస్థాపరమైన కార్యక్రమాల ప్రధానోద్దేశం.

### 2.2 బాలన్యాయ చట్టం, 1986 (The Juvenile Justice Act 1986)

వ్యక్తిగత సంరక్షణ, విద్య, వృత్తి విద్యా శిక్షణల నివ్వడం ద్వారా సమాజంలో పునరావాసాన్ని పొందేలా బాలలను సంస్కరించడమే బాలన్యాయచట్టం ప్రధానోద్దేశ్యం. బాలన్యాయచట్టం యొక్క ప్రధాన లక్షణాలను గోయల్ (1997) ఈ విధంగా పేర్కొన్నారు.

1. బాలలు ఎట్టి పరిస్థితులోనూ కారాగారంలో లేదా పోలీసు లాకపులో ఉండే అవకాశం రాకుండా దేశం మొత్తానికి వర్తించే బాలన్యాయ నిబంధనావళిని రూపొందించడం. ఈ ఉద్దేశంతోనే జువెనైల్ బోర్డులను, బాలల న్యాయస్థానాలను స్థాపించినారు.
2. బాలల అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని బాలనేర నిరోధం, బాల నేరస్తుల చికిత్సకోసం ప్రత్యేకమైన విధానాలను రూపొందించడం.
3. బాలన్యాయవ్యవస్థ పరిధిలోకి చేరే వివిధ సంవర్గాలకు చెందిన బాలల సంరక్షణ, చికిత్స, అభివృద్ధి, పునరావాసానికి కావలసిన సదుపాయాలను, యంత్రాంగాలను సూచించడం. అబ్జర్వేషన్ గృహాలు, ఎవరూ పట్టించుకోని పిల్లల(Neglected Juveniles) కోసం బాలగృహాలు (Juvenile Homes), బాలనేరస్తుల కోసం ప్రత్యేక గృహాలను (Special Homes) స్థాపించడం ద్వారా ఈ

లక్ష్యాన్ని సాధించడం జరిగింది.

4. బాలన్యాయ పరిపాలన కోసం నేరపరిశోధన, విచారణ, న్యాయ నిర్ణయం, సంరక్షణ, చికిత్స, పునరావాసం మొదలైన అంశాలకు సంబంధించిన ప్రమాణాలను, కొలమానాలను (Standards) రూపొందించడం.
5. బాలన్యాయవ్యవస్థ మరియు బాలల సంక్షేమం కోసం పాటుపడుతున్న స్వచ్ఛంద సంస్థలకు మధ్య కావలసిన సంబంధాలను, సమన్వయాన్ని అభివృద్ధి పరచడం; ప్రధానంగా ఆయా సంస్థల పాత్రలను, బాధ్యతలను నిర్వచించడం.
6. బాలలకు సంబంధించిన ప్రత్యేక నేరాలను, ఆయా నేరాలకు విధించే శిక్షలను పేర్కొనడం;
7. అంతర్జాతీయ ప్రమాణాలకు, ముఖ్యంగా 'యునైటెడ్ నేషన్స్ స్టాండర్డ్ మినిమమ్ రూల్స్ ఫర్ ది అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జువైనల్ జస్టిస్" (United Nations Standard Minimum Rules for the Administration of Juvenile Justice) కు అనుగుణంగా దేశమంతటా బాలన్యాయవ్యవస్థను అమలులోకి తేవడం.

## 2.3 సంస్థాపరమైన చికిత్సా కార్యక్రమాలు (Institutional Treatment Programmes)

బాలలకు సంస్కరణ, పునరావాసాలను కల్పించే ఉద్దేశ్యంతో అబ్జర్వేషన్ గృహాలు, బాలల గృహాలు, ప్రత్యేక గృహాలు అనే మూడు రకాల సంస్థలను స్థాపించవలెనని బాలన్యాయచట్టం, 1986 (The Juvenile Justice Act, 1986) పేర్కొన్నది.

### (i). అబ్జర్వేషన్ గృహాలు (Observation Homes)

విచారణ జరుగుతున్న కాలంలో బాలలకు తాత్కాలికంగా ఆవాసాన్ని కల్పించే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వాలు అబ్జర్వేషన్ గృహాలను స్థాపించి, నిర్వహించ వచ్చునని బాలన్యాయ చట్టం పేర్కొంటుంది. ఈ గృహాలు బాలలకు ఆవాసాన్ని ఏర్పరుస్తాయి; చికిత్సా పరమైన వైద్య పరీక్షలను నిర్వహిస్తాయి; వృత్తిపరమైన శిక్షణనిస్తాయి. దీనితో బాటుగా బాలల గుణగణాలు, మానసికస్థితి, కుటుంబనేపథ్యం, విద్యాపరమైన నేపథ్యం, శక్తి సామర్థ్యాలను అబ్జర్వేషన్ గృహాల సిబ్బంది నిశితంగా పరిశీలిస్తారు. ఈ అధికార సిబ్బంది బాలలను సరిగా అవగాహన చేసుకునే ఉద్దేశ్యంతో వారి ఇళ్ళకు కూడా వెళ్ళి వారి కుటుంబనేపథ్యాన్ని పరిశీలిస్తారు. ఈ పరిశీలనల ఆధారంగా బాలలను ప్రొబేషన్‌పై విడుదల చేయవచ్చా? లేక బాలలగృహం, ప్రత్యేక గృహాలకు పంపివేయాలా? అనే అంశంపై తమ అధికారిక సిఫారసును చేస్తారు. (పవార్ : 1997 Pp. 65-66).

అబ్జర్వేషన్ గృహాలలో కనీసపు వసతులు లేవని, సాధారణంగా ఎక్కువ జనాభాతో కిటకిటలాడుతూ ఉంటాయని ఈ గృహాలకు సంబంధించిన పరిశోధనా ఫలితాలు తెలియజేస్తున్నాయి. ఎవరూ పట్టించుకోని బాలలతో సహా బాలనేరస్తులను కూడా ఈ గృహాలలో ఉంచుతారు. దీని ఫలితంగా ఎవరూ పట్టించుకోని బాలలు వివిధ సమాజ వ్యతిరేక చర్యలను నేర్చుకోవడానికి అవకాశం కలుగుతుంది. ఈ సంస్థలలో శిక్షణ పొందిన, అంకిత భావం కలిగిన సిబ్బంది కనిపించరనే చెప్పవచ్చు. అందువల్లనే ఈ గృహాలు ఉద్దేశించిన చికిత్సా కార్యక్రమాలను అంతగా ఎవరూ పట్టించుకోవడం లేదనే చెప్పవచ్చు. ఈ పరిస్థితులతో బాటు, ఆర్థిక పరమైన ఇబ్బందులు కూడా ఉండటంతో బాలల సంస్కరణ, పునరావాస కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించడం లేదు.

### (ii) బాలల గృహాలు (Juvenile Homes)

బాల న్యాయ చట్టంలోని 9వ సెక్షను ప్రకారం ఎవరూ పట్టించుకోని బాలల (Neglected Juveniles) కోసం రాష్ట్రప్రభుత్వం బాలల గృహాలను స్థాపించి నిర్వహించవచ్చు. అంతేకాక ఈ చట్టం ప్రకారం బాలలను ఎవరూ పట్టించుకోని బాలలుగా నిర్ణయించి బాలల గృహాలకు పంపినట్లయితే వారికి నివాసాన్ని కల్పించడమే గాక, విద్య, వృత్తి పరమైన శిక్షణలకు అవకాశాలను కల్పించాలి. బాలలు తమతమ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి, నైతిక రుగ్మతలు, దోపిడీలనుంచి రక్షించుకోవడానికి తగిన సత్తాను పెంచుకోవడానికి తగిన సౌకర్యాలను కల్పించాలి. బాలల గృహాలు బాలల సమగ్రాభివృద్ధి, మూర్తిమత్వ వికాసాలకు కావలసిన అన్ని వసతులను సమకూర్చాలి.

### (iii) ప్రత్యేక గృహాలు (Special Homes)

బాలనేరస్తుల కోసం కావలసినన్ని ప్రత్యేక గృహాలను రాష్ట్ర ప్రభుత్వం స్థాపించి, నిర్వహించవలెనని బాలన్యాయ చట్టంలోని

10వ సెక్షను పేర్కొన్నది. ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం బాల నేరస్తుడుగా పరిగణింపబడిన బాలలకు ఆవాసం, విద్యాసౌకర్యాలు, వృత్తి శిక్షణ, పునరావాసం కల్పించడం ప్రత్యేక గృహాల విధి. ఈ గృహాలు బాలల శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి కావలసిన అన్ని వసతులను కల్పిస్తాయి.

బాలన్యాయ చట్టంలోని 10వ సెక్షనులోని 4వ సబ్ - సెక్షన్ ప్రకారం బాల నేరస్తులను వారివారి వయస్సు, చేసిన నేరాల స్వభావాన్ని బట్టి వర్గీకరించి వేరు పరచాలి.

సాధారణంగా బాలల గృహాలు, ప్రత్యేకగృహాలలో బాలలకోసం రెండు రకాల కార్యక్రమాలను చేపడతారు. ఇవి:

**మొదటిది** - బాలలకు కావలసిన కనీస వసతులైన ఆవాసం, తిండి, బట్ట, ఆరోగ్య సంరక్షణ, వినోదాలను ఏర్పాటు చేయడం.

**రెండవది** - శిక్షకుల (Instructors) ద్వారా విద్య, వృత్తిపరమైన శిక్షణ నివ్వడం.

వయస్సు, శారీరక-మానసిక ఆరోగ్యం, బాలల గృహంలో లేదా ప్రత్యేక గృహాలలో ఉండవలసిన గడవు, చేసిన నేరంతీరు, వ్యక్తిత్వం వంటి అంశాల ఆధారంగా బాలనేరస్తులను వర్గీకరించడం ఫలితంగా ఈ కార్యక్రమాలు మరింత ప్రభావవంతమౌతాయి. ఈ రెండు రకాల కార్యక్రమాలతో బాటుగా బాలల సామాజిక - సాంస్కృతికాభివృద్ధి కోసం సాంస్కృతిక సమావేశాలు; తల్లిదండ్రుల - బాలల / ప్రత్యేక గృహాలలోని బాలలు - సిబ్బంది పాల్గొనే సమావేశాలు; సాముదాయిక కృషి; ఇతర సంస్థలకు వెళ్ళి రావడం; విహార యాత్రల వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలన్నిటి ప్రధానోద్దేశం - బాలలు తమనుతాము ఆరోగ్యవంతమైన మూర్తిమత్వం గలవారుగా మలచుకోవడానికి, సముదాయంలో స్వతంత్రంగా సుఖమయజీవితాన్ని గడపడానికి తగిన సహాయ సహకారాలను అందివ్వడం. ఈ లక్ష్యాన్ని సాధించడం కోసం బాలల సంస్థలలో క్రమశిక్షణపై ఆధారపడిన ప్రవర్తనను తీసుకునిరావడం కోసం కొన్ని నియమనిబంధనలను అమలుపరుస్తారు. (Pawar : 1997 Pp.68).

బాలన్యాయ చట్టం, 1986 అమలులోకి రాక ముందు వివిధరాష్ట్రాలలో బాల నేరస్తుల చికిత్స, రక్షణ, పర్యవేక్షణ, శిక్షలకు సంబంధించిన నియమాలను తెలిపే బాలల చట్టాలు అమలులో ఉండేవి. బాలనేర నిర్మూలన నిరోధక కార్యక్రమాలు మనదేశంలో 1850వ సంవత్సరం నుండి అమలులోకి వచ్చినాయి. ఈ సందర్భంలో 1850 వ సంవత్సరంలో ప్రవేశపెట్టిన ఉమీద్వారీ చట్టం(Apprentices Act, 1850), 1857 వ సంవత్సరంలో ప్రవేశపెట్టిన సంస్కరణ పాఠశాలల చట్టం (Reformatory Schools Act, 1857) అనే శాసనాలను తొలి బాలనేర నిర్మూలనా శాసనాలుగా పేర్కొనవచ్చు. మొట్టమొదటి బాలల చట్టాన్ని మద్రాసు రాష్ట్రంలో (ఇప్పటి తమిళనాడు) 1920 వ సంవత్సరంలో ప్రవేశపెట్టినారు. ఆ తరువాత 1922 వ సంవత్సరంలో బెంగాల్ రాష్ట్రంలో, 1924వ సంవత్సరంలో బొంబాయి (ఇప్పటి మహారాష్ట్ర) రాష్ట్రంలో అమలు పరిచినారు. అయితే బాలన్యాయ చట్టం, 1986 అమలులోకి రావడంతో వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని బాలలచట్టాలు రద్దయినాయి. అయినప్పటికీ బాలల సంస్కరణ, పునరావాసాల కోసం బాలల చట్టాలలో పేర్కొన్న అంశాలను పరిశీలించడం అవసరం.

### (iv) సంస్కరణ పాఠశాలలు (Reformatory Schools)

బాల నేరస్తుల చికిత్స, సంస్కరణల కోసం రూపొందించిన చట్టాలలో ముఖ్యమైనది 1857లో రూపొందించిన సంస్కరణ పాఠశాలల చట్టం. 15 సంవత్సరాలలోపు బాలురను న్యాయస్థానం ఈ పాఠశాలలకు పంపించవచ్చునని సంస్కరణ పాఠశాలల చట్టం పేర్కొంటుంది. వారు సంస్కరణ పాఠశాలలో గడపవలసిన కనిష్ఠ సమయం 3 సంవత్సరాలు; గరిష్ఠ సమయం 8 సంవత్సరాలు. సంస్కరణ పాఠశాలలోని 15 సంవత్సరాల వయస్సు నిండిన బాలలను బోరస్టల్ పాఠశాలలకు పంపుతారు. సంస్కరణ పాఠశాలల చట్టం క్రింద లక్నో, హిస్సార్, హజారీబాగ్, సికింద్రాబాద్, జబల్పూర్‌లలో సంస్కరణ పాఠశాలలను స్థాపించినారు. ఈ పాఠశాలలో విద్యా శిక్షణతో బాటుగా టైలరింగ్, బొమ్మల తయారీ, తోలు వస్తువులను తయారు చేయడం, వ్యవసాయపు పనులలో వృత్తి పరమైన శిక్షణనిస్తారు. అయితే సంస్కరణ పాఠశాలలో బాలలు నేర్చుకొన్న వృత్తిపరమైన శిక్షణ వారు విడుదలైన తర్వాత వృత్తిపరమైన ఉపాధిని సంపాదించుకోవడానికి అనుగుణంగా లేదని పరిశోధనా ఫలితాలు ఋజువు చేసినాయి. బాలల చట్టాలు అమలులో లేని రాష్ట్రాలలో ఈ పాఠశాలలను స్థాపించినారు.

(v). **బోర్‌స్టల్ పాఠశాలలు (Borstal Schools)**

15 నుంచి 21 సంవత్సరాల మధ్య వయస్సు గల (బాలల చట్టాలు అమలులో ఉన్న ప్రాంతాలలో 16 నుంచి 21 సంవత్సరాల వయస్సు) బాల నేరస్తులకు తగిన చికిత్సను అందివ్వడం కోసం బోర్‌స్టల్ పాఠశాలలను స్థాపించినారు. ఈ పాఠశాలల ప్రధానోద్దేశం - వయోధికులైన నేరస్తులకు, బాలనేరస్తులకు వేర్వేరుగా చికిత్సనందజేయడం. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కేరళ, కర్ణాటక రాష్ట్రాలలో బోర్‌స్టల్ పాఠశాలలున్నాయి.

బోర్‌స్టల్ పాఠశాలలు రెండు రకాలు:

(1) బంధిత పాఠశాలలు

(2) స్వేచ్ఛా పాఠశాలలు

స్వేచ్ఛా బోర్‌స్టల్ పాఠశాలకు ప్రత్యేకంగా చుట్టూకాపలాతో ప్రహరీగోడ ఉండే భవనం ఏదీ ఉండదు. బంధిత బోర్‌స్టల్ పాఠశాల సాధారణంగా జైలు భవనంలో ఉంటుంది. ఈ పాఠశాలకు గట్టి బందోబస్తు కూడా ఏర్పాటు చేయబడి ఉంటుంది. బాలనేరస్తుల వయస్సు, విద్యాస్థాయి, గుణగణాల ఆధారంగా వారి శిక్షణా కార్యక్రమాలను నిర్ణయిస్తారు. బోర్‌స్టల్ పాఠశాలలో గడపవలసిన కాలం సాధారణంగా రెండు లేదా మూడు సంవత్సరాలు. విడుదల తర్వాత బాలలు ప్రొబేషన్ అధికారి పర్యవేక్షణలో ఉంటారు. బాలుడు పొందిన శిక్షణకు అనుగుణమైన ఉపాధిని కల్పించే బాధ్యతను ప్రొబేషన్ అధికారి నిర్వహిస్తాడు.

సాధారణంగా బోర్‌స్టల్ పాఠశాలలోని బాలలు తమతమ కుటుంబ సభ్యులతో ఉత్తరప్రత్యుత్తరాల ద్వారా, వారి రాకపోకల ద్వారా నిరంతరం సంబంధాన్ని కలిగి ఉంటారు. కొన్ని పాఠశాలలో 'పంచాయతీ పద్ధతి' అనే పద్ధతి ద్వారా పాఠశాల నిర్వహణ బాధ్యతను బాలనేరస్తులే నిర్వహిస్తారు. ఈ పాఠశాలలోని శిక్షణ కొంత కఠినంగానే ఉంటుంది. అయితే బాలలు తిరిగి నేరస్తులుగా మారకుండా భయపెట్టాలన్న ఉద్దేశ్యంతో ఈ పాఠశాలలో కఠినమైన శిక్షణనిస్తారు.

## 2.4 సారాంశం:-

ఈనాడు మనదేశంలోని ప్రధాన సామాజిక సమస్యలలో బాలనేరం ఒకటి. ఈ సమస్యను తగ్గించడం కోసం రూపొందించిన కార్యక్రమాలు సంస్థాపరమైన చికిత్సకు ఎక్కువ ప్రాధాన్యాన్నిస్తాయి. వివిధ సంస్థాగత చికిత్సా కార్యక్రమాలు మనదేశంలో అమలులో ఉన్నాయి. వీటిలో ప్రధానమైనవి - అబ్జర్వేషన్ గృహాలు, బాలల గృహాలు, ప్రత్యేక గృహాలు, సంస్కరణ పాఠశాలలు, బోర్‌స్టల్ పాఠశాలలు.

## 2.5 ముఖ్యమైన పదాలు:

1. అబ్జర్వేషన్ గృహాలు (Observation Homes.)
2. బాలల గృహాలు (Juvenile Homes.)
3. బోర్‌స్టల్ పాఠశాలలు (Borstal Schools.)
4. బాలన్యాయ చట్టం (Juvenile Justice Act.)

## 2.6 నమూనా ప్రశ్నలు :

1. బాలనేరస్తులను సంస్కరించడంలో సంస్థాగత చర్యల అవసరం, పాత్రను వివరింపుము.
2. లఘుటీక వ్రాయుము.

(a) అబ్జర్వేషన్ గృహాలు

(b) బోర్‌స్టల్ పాఠశాలలు

(c) బాలల గృహాలు.

పాఠం - 3

# యూనిట్ V

## బహిరంగ కారాగారాలు

## (Open Prisons System)

### 3.0 లక్ష్యం:-

బహిరంగ కారాగారాల పద్ధతి యొక్క తాత్వికత, ఉద్దేశ్యాలను వివరించడమే ఈ పాఠం యొక్క ఉద్దేశ్యం.

### విషయక్రమం:

**3.0 లక్ష్యం**

**3.1 ఉపోద్ఘాతము**

**3.2 నిర్వచనం**

**3.3 బహిరంగ కారాగారల సైద్ధాంతికత, లక్ష్యాలు**

**3.4 సారాంశము**

**3.5 ముఖ్య పదాలు**

**3.6 నమూన ప్రశ్నలు**

**3.7 చదువవలసిన గ్రంథాలు**

### 3.1 ఉపోద్ఘాతం:

మానవుడి ప్రవర్తనకు సంబంధించిన పరిజ్ఞానం పెరిగేకొద్దీ నేరాల కారణాలకు సంబంధించిన సిద్ధాంతాలలో విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. నేరస్తులు కావాలని నేరాలు చేయరని ప్రవర్తనా శాస్త్రవేత్తలు వివరిస్తారు. వ్యక్తులను నేరస్తులుగా మార్చేవి వారు జీవిస్తూ వర్తిస్తూ ఉన్న పరిస్థితులే. సమాజంలో నేరాన్ని ప్రేరేపించే పరిస్థితులున్నట్లయితే వ్యక్తి నేరస్తుడవుతాడని ప్రవర్తనా శాస్త్రవేత్తలు వివరిస్తారు. ప్రవర్తనా శాస్త్ర నేరసిద్ధాంతాన్ని అందరూ అంగీకరించడంతో శిక్షను విధించడానికి 'నేరాన్ని' కాకుండా 'నేరస్తుల అవసరాల'ను ప్రమాణంగా తీసుకోవడం ప్రారంభమయింది. నేరస్తులను 'రోగగ్రస్తులు'గానూ, శిక్షను 'చికిత్స'గానూ వర్ణించసాగినారు. ఈ రకమైన వివరణనిచ్చే సిద్ధాంతాన్ని సంస్కరణ సిద్ధాంతమని పేర్కొంటారు. క్రొత్త తరానికి చెందిన నేర శాస్త్రవేత్తలు ఈ సంస్కరణ సిద్ధాంతాన్ని బలపరుస్తారు. వీరి అభిప్రాయం ప్రకారం, నేరస్తుడిని శిక్షించడం కన్నా, అతడు తిరిగి సమాజంలో జీవనాన్ని గడపడానికి కావలసిన చికిత్స నందివ్వడం ద్వారానే నేరాన్ని నిరోధించవచ్చు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఉపయోగించే యంత్రాంగాలలో 'బహిరంగ కారాగారాల పద్ధతి' (Open Prisons System) అతి సమర్థవంతమైనది. ఇతర బంధిత కారాగారాలలోవలె భౌతిక నిరోధాలు, అవరోధాలేవీ ఈ కారాగారంలో ఉండవు. అంతేకాక నేరస్తుడు సముదాయంతో పరస్పరచర్యలను కొనసాగించడానికి వీలవుతుంది. (విభూతి, 1992, Pp. 415)

### 3.2 నిర్వచనం:-

'ప్రివెన్షన్ ఆఫ్ క్రైమ్ అండ్ ది ట్రీట్‌మెంట్ ఆఫ్ అఫెండర్స్'' (Prevention of Crime and the Treatment of Offenders) పై సమావేశమైన తొలి యునైటెడ్ నేషన్స్ కాంగ్రెస్ (1985) నిర్వచనం ప్రకారం 'బహిరంగ కారాగారం' (Open Prison) అంటే 'గోడలు, తాళాలు, ఊచలు, సెక్యూరిటీ గార్డులు వంటి పారిపోవడానికి వీలులేని అవరోధాలేవీలేని కారాగారం.' ఈ పద్ధతి నేరస్తుడి స్వయం క్రమశిక్షణ, బాధ్యత తీసుకునే స్వభావం పైన ఆధారపడి ఉంటుంది.

ఉత్తరప్రదేశ్ జైల్ ఇండస్ట్రీస్ ఎంక్వయిరీ కమిటీ (1955-56) బహిరంగ కారాగారాన్ని ఈ విధంగా వివరించింది. ''సమాజ వ్యతిరేక చర్యలు చేసే వ్యక్తిని మంచి పౌరునిగా తయారు చేయడమే శిక్షయొక్క ప్రధానోద్దేశ్యం. సహకారంపై ఆధారపడిన సామాజిక

జీవనాన్ని గడిపేలా ఖైదీలను తయారు చేయవలెనంటే బంధిత కారాగారాల కన్నా బహిరంగ శిక్షా సంస్థలే సత్ఫలితాలనిస్తాయి.''

వత్స (Vatsa:1992) అభిప్రాయం ప్రకారం ''కరడు గట్టిన నేరస్తులకు తగిన చికిత్సనిచ్చి పునరావాసాన్ని ఏర్పాటు చేయడంలో బహిరంగ శిక్షాసంస్థలు ఒక ప్రధానమైన నవ్యకల్పన అని చెప్పవచ్చు. ఈ సంస్థలలో సాంప్రదాయిక కారాగారాలలో వలె బంధించే జైలు గదులేవీ ఉండవు. కారాగారంలో శిక్షననుభవిస్తున్న వారిలో స్వయం - క్రమశిక్షణ, స్వయం-పురోగతి అభివృద్ధి చెందేలా చేసే వ్యవస్థాపరమైన నిర్మితి ఉండటం ఈ బహిరంగ శిక్షాసంస్థల లక్షణం. నేరస్తుడిని నాలుగుగోడల మధ్య బంధించే కారాగారానికి, స్వేచ్ఛా సముదాయానికి మధ్య వారధిలాగా బహిరంగ కారాగారం పనిచేస్తుంది. ఏ సమస్యలు లేకుండా నేరస్తుడు సామాజిక జీవన స్రవంతిలో కలిసిపోయేలా తయారు చేయడమే ఈ బహిరంగ కారాగారాల విధి''. నేరస్తుడి వ్యక్తిగత గౌరవ మర్యాదలకు భంగం కలుగని రీతిలో, అతని ప్రవర్తనలో సరైన మార్పును తీసుకుని వచ్చేటటువంటి వాతావరణాన్ని కల్పించే శిక్షాపద్ధతులలో బహిరంగ కారాగారం చాలా ముఖ్యమైనది.

సరైన సామాజిక విలువలను నేర్చుకుని సమాజంలో సక్రమైన పౌరునిగా జీవనం గడపడానికి కావలసిన అవకాశాలను కల్పించడం బహిరంగ కారాగారాల ప్రధానోద్దేశ్యం. (విభూతి : (Vibhute:1992 Pp. 416)).

### 3.3 బహిరంగ కారాగారాల సైద్ధాంతికత, లక్ష్యాలు :-

1. బహిరంగ కారాగారాలలో గోడలు, తాళాలు, ఆయుధాలు ధరించిన కాపలాదారులు, ప్రత్యేక సెక్యూరిటీ గార్డులు వంటి పారిపోకుండా చేసే కట్టుదిట్టాలు ఏవీ ఉండవు. సభ్యులు స్వీయ క్రమశిక్షణతో ఉంటారని, వారికిచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేయరన్న అభిప్రాయమే బహిరంగ కారాగారాలకు భూమిక.
2. సభ్యుల విద్యాస్థాయి, వృత్తి నైపుణ్యాలు పెంచడం ద్వారా సమజంలో వారు సక్రమంగా సర్దుబాటు చేసుకునేలా వివిధ కార్యక్రమాలను ఈ బహిరంగ కారాగాలలో అమలు పరుస్తారు.
3. సభ్యులు ఉత్పాదకమైన పనిలో నిమగ్నమయినట్లయితే సమాజానికి భారంగా మారరు. అంతేకాక, వారు చేసిన పనికి చెల్లించే ప్రతిఫలం వారి గౌరవ మర్యాదలను రక్షిస్తుంది. ప్రభుత్వానికి వారు పరాన్న జీవులు కారన్న అభిప్రాయం వారిలో కల్గుతుంది. బహిరంగ కారాగారాలలో నేరస్తులు తమ భవిష్యత్తులో కూడా ఉత్పాదకమైన ఉపాధిని పొందేలా వృత్తిపరమైన శిక్షణనివ్వాలి.
4. నేరస్తులలో బహిరంగ కారాగారాలకు ఎవరిని పంపాలన్న విషయాన్ని వైద్య, మానసిక, సామాజిక అంశాల పరిశోధన ఆధారంగా నిర్ణయించాలి.
5. బహిరంగ కారాగార పద్ధతిలో వివిధ పునరావాస, సంస్కరణ కార్యక్రమాలను అమలు పరచడంలో కారాగార వాసులకు, అధికారులకు మధ్య పరస్పర విశ్వాసం ఉండాలి.
6. సంస్కరణ కార్యక్రమాలను అమలు పరచవలెనంటే ప్రజల సహకారం, ముఖ్యంగా సముదాయంలోని వ్యక్తుల సహకారం చాలా అవసరం. సముదాయంలోని వ్యక్తులతో నేరస్తులు స్వేచ్ఛగా మెలగడం ద్వారానే తమ నైతిక ప్రవర్తనను మార్చుకొని, సమాజంతో తిరిగి సర్దుబాటు చేసుకోగలుగుతారు.
7. నేరస్తుల నైతిక ప్రవర్తన, స్వయం క్రమశిక్షణల ఆధారంగా, 'ఫర్లో' (Furlough) వంటి పద్ధతులను అమలు పరచవచ్చు. 'ఫర్లో' అంటే నేరస్తుడు తన కుటుంబ విధులను నిర్వర్తించడానికి, కుటుంబ సంబంధాలను పరిరక్షించుకోవడానికి వీలుకలిగేలా కొంతకాలం పాటు కారాగారం వెలుపల జీవించడానికి అవకాశాన్ని కల్పించడం.
8. స్వల్పకాలిక కారాగారవాస శిక్షల వల్ల ఏర్పడే దుష్ఫలితాలను తగ్గించడానికి బహిరంగ కారాగారాలు ఎంతోగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా కారాగారవాసిని నేరస్తుడుగా సమాజం వేలెత్తి చూపకుండా చేయడంలో బహిరంగ కారాగార పద్ధతి ప్రధానపాత్ర వహిస్తుంది.

వివిధ రాష్ట్రాలలో బహిరంగ కారాగారాలను ప్రయోగాత్మకంగా ప్రారంభించినారు. ఈ ప్రయోగం ఉత్తరప్రదేశ్‌లో విజయాన్ని సాధించింది. మహారాష్ట్రలోని పైఠాన్‌లో స్థాపించిన బహిరంగ కారాగారంలో విద్య, పని-చికిత్స (Work-Therapy) అనే పద్ధతుల ద్వారా నేరస్తుల పునః సాంఘికీకరణను విజయవంతంగా అమలు పరిచినారు. 1995 సంవత్సరం నాటికి 12 రాష్ట్రాలలో 24 బహిరంగ

కారాగారాలను స్థాపించినారు. తొలి బహిరంగ కారాగారాన్ని ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి జిల్లాలోని ఛకియా తహసీల్‌లో 1952, అక్టోబర్ 1వ తేదీన సంఘసంస్కర్త అయిన డా.సంపూర్ణానంద్ ప్రారంభించారు. ఈ కారాగారానికి 'సంపూర్ణానంద్ కాంప్ ఛకియా' అని పేరుపెట్టారు. అప్పటి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జి.బి.పంచ్ ఈ బహిరంగా కారాగార ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఛకియాలోని సంపూర్ణానంద్ శిబిరంలోని నేరస్తులు చంద్రప్రభా నదికి వచ్చే వరదలను అరికట్టడానికి ఆనకట్ట కట్టారు. ఈ ఆనకట్ట పని నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో కొనసాగింది. పనిచేసిన నేరస్తులందరికీ ఇతర కూలీలతో సహా వేతనాలను చెల్లించారు. ఈ శిబిరం అక్టోబరు 1953 వరకు కొనసాగింది. ఈ ఏడాది కాలంలో ఎన్నో పోటీ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. వీటిలో ముఖ్యమైనవి, శిబిరాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పనిస్థలానికి సరైన సమయానికి వెళ్ళడం, పనిలో సమర్ధత చూపడం. ఈ పోటీలలో విజేతలయిన నేరస్తులను యాత్ర స్థలాలకు తీసుకుని వెళ్ళడం, సినిమా చూడటానికి అనుమతినివ్వడం వంటి ప్రోత్సాహకాలను ఇచ్చారు. ఈ శిబిరంలో మొత్తం 4,228 మంది ఖైదీలు దశలవారీగా పాల్గొన్నారు. వీరిలో 19 మంది తప్పించుకుని పోగా ఇద్దరు రుగ్మతతో చనిపోయినారు. ఈ శిబిరాన్ని పర్యవేక్షించడానికి కేవలం ఒకే అధికారి ఉండేవాడు. ఈ శిబిరంలోని ఖైదీలు సంపాదించిన మొత్తం 3,32,135 రూ॥లు. దీనిలో 1,88,701 రూ॥లు శిబిరం నిర్వహణ ఖర్చుల కోసం ప్రభుత్వానికి చెల్లించినారు. ఈ శిబిరాన్ని 1953, అక్టోబరు మూడవ తేదీన మూసివేసినారు.

ఆ తరువాత ఉత్తరప్రదేశ్‌లోని నవ్‌ఘర్, షాఘర్, సారనాథ్, నానక్‌సాగర్, మఘోలా, సితార్‌గంజ్, మార్కుండి ప్రాంతాలలో బహిరంగ కారాగారాలను స్థాపించినారు. నేరస్తుల ఎంపిక, వారికి అప్పజెప్పేపని, వేతనాల తీరు, నిర్వహణ ఖర్చులు, సెలవులు, విద్యా కార్యక్రమాలు, వినోద సౌకర్యాలు కల్గించడం మొదలయిన విషయాలలో ఎన్నో సవరణలు చేసినారు. అధికారుల నియామకం, సత్ప్రవర్తన ఆధారంగా శిక్ష తగ్గించడం, వైద్య సౌకర్యాలు, కుటుంబ సభ్యులతో భేటీకి ఏర్పాటు చేయడం, ప్రార్థన చేసుకోవడానికి అవకాశాలు కల్పించడం వంటి విషయాలలో కూడా ఎన్నో మార్పులు, చేర్పులు ఏర్పడినాయి.

బహిరంగ కారాగారాలు మొత్తం మీద బంధిత కారాగారాల కంటే ఎక్కువ విజయాన్ని సాధించినాయని చెప్పవచ్చు.

అయితే భవిష్యత్తులో బహిరంగ కారాగారాలు విజయాన్ని సాధించవలెనంటే ఎన్నో సమస్యలను ఎదుర్కోవలసి వస్తున్నది. వీటిలో ప్రధానమైనవి. నేరస్తులు తాము చేయవలసిన వృత్తి పనిని తామే ఎంచుకునే అవకాశం లేదు. విడుదల తర్వాత వారెలా జీవనం గడుపుతున్నారో తెలుసుకోవడానికి తగిన అవకాశాలు లేవు. వారి చిరునామాలు కూడా సక్రమంగా నమోదు కావడంలేదు. అంతేకాక నేరస్తుల విడుదల తర్వాత వారికి ఉపాధి సౌకర్యాలను కల్పించడం జటిలమైన సమస్యగానే మిగిలిపోయింది. బంధిత కారాగారాలలోగాని, బహిరంగ కారాగారాలలోగాని నేరస్తులు సక్రమమైన పద్ధతిలో పునరావాసం చెందవలెనంటే వారి భవిష్యత్ప్రణాళికను, ఆ ప్రణాళికల అమలును దృష్టిలో పెటుకుని పథకాలను రూపొందించాలి. ఈ ప్రయత్నంలో కేవలం ప్రభుత్వమేకాక ప్రభుత్వేతర సంస్థలు కూడా ప్రధాన పాత్ర వహించాలి.

ఆహుజా (1997) మాటలలో చెప్పవలెనంటే నేరశాస్త్రజ్ఞుల దృష్ట్యా నేరచికిత్సా సమస్యలో రెండు ప్రధానాంశాలుంటాయి. మెదటిది, నేర శిక్షణా సంస్థలు సమర్థవంతంగా పనిచేసేలా నిర్వహణా సామర్థ్యతను పెంచాలి. రెండవది, వ్యవస్థను సంస్కరించడంలో మానవీయ దృక్పథం ఉండాలి. నేర చికిత్స కేవలం సమర్థవంతంగానే కాదు; మానవీయంగా కూడా ఉండాలి.

### 3.4 సారాంశం:

నేర శాస్త్రవేత్తలు నేరస్తులను శిక్షించడం కన్నా, వారిని రోగపీడితులుగా భావించి చికిత్స చేయవలెనని భావిస్తారు. బహిరంగ కారాగారాలను ఈ లక్ష్యం కోసమే స్థాపించినారు. బహిరంగ కారాగారాలు స్వయం క్రమశిక్షణపై ఆధారపడిన సంస్థలు. నేరస్తులు పారిపోకుండా నిరోధించే భౌతిక వస్తుసామగ్రి ఏదీ ఈ కారాగారాలలో ఉండదు.

### 3.5 ముఖ్యమైన పదాలు:

బహిరంగ కారాగారం, (Open Prison)

బంధిత కారాగారం (Closed Prison)

పునరావాస నైతిక సూత్రాలు (Rehabilitative Ethics)

### 3.6 నమూనా ప్రశ్నలు:

1. బహిరంగ కారాగారాన్ని నిర్వచించి, వివరింపుము.
2. బహిరంగ కారాగార ఉద్దేశ్యాలు, తాత్త్విక సిద్ధాంతాలను వివరింపుము.
3. భారతదేశంలో బహిరంగ కారాగార పద్ధతిని ప్రయోగించిన తీరును వివరింపుము.
4. నేరస్తుల పునరావాసం, సంస్కరణలలో ప్రొబేషన్, పెరోల్‌ల పాత్రను చర్చింపుము.
5. బాలనేరస్తుల పునరావాసంలో వివిధ శిక్షణా పాఠశాలల పాత్రను పరీక్షింపుము.
6. నేరస్తుల పునరావాస, సంస్కరణలలో బహిరంగ కారాగారాల పనితీరును విపులంగా వివరింపుము.
7. భారతదేశంలో 'విడుదలైన ఖైదీలకు' అందజేసే చికిత్సానంతర సేవలను విమర్శనాత్మకంగా పరీక్షింపుము.

### 3.7 చదువవలసిన గ్రంథాలు:

1. Tappon, Paul. W - Crime, Justice and Correction.
2. Reekless, W.G. - Hand Book of Practical Suggestions for the Treatment of Adult and Juvenile Offenders.
3. Reid, Sue Tifus - Crime and Criminology
4. Ahuja, Ram - Social Problems in India
5. Ahuja, Ram - The Prison System
6. Mohanty, S - Crimes and Criminals.

# 5.4 భారతదేశంలో చికిత్సానంతర రక్షణ సేవలు
## (After Care Correctional Services in India)

**5.4.0. లక్ష్యం:-**

భారతదేశంలో చికిత్సానంతర సేవల భావన, లక్ష్యాలు, ఆచరణలను వివరించడమే ఈ పాఠం యొక్క లక్ష్యం.

**విషయసూచిక**


**5.4.1** ఉపోద్ఘాతం.

**5.4.2** చికిత్సానంతర రక్షణ.

**5.4.3** చికిత్సానంతర రక్షణ యొక్క ఉద్దేశ్యాలు.

**5.4.4** భారతదేశంలో చికిత్సానంతర రక్షణ సేవలు.

**5.4.5** సారాంశం.

**5.4.6** ముఖ్యమైన పదాలు.

**5.4.7** నమూనా ప్రశ్నలు.


**5.4.0 ఉపోద్ఘాతం:-**

ప్రస్తుత కాలంలో నేరస్తులను సామాజిక రుగ్మతకు గురైన రోగులుగా పరిగణిస్తున్నారు. ఈ సామాజిక రుగ్మతలకు సరైన విధంగా రోగనిర్ణయం చేసి చికిత్సనందివ్వడం ద్వారా నేరస్తులను సంస్కరించవచ్చునని సంస్కరణ సిద్ధాంతం పేర్కొంటుంది నేరస్తుల సంస్కరణ, పునరావాసాలను సులభతరం చేసే ఉద్దేశ్యంతో ప్రొబేషన్, పెరోల్‌వంటి పద్ధతులను అవలంభిస్తున్నారు. దీనితో బాటుగా నేరస్తులను కారాగారంలో బంధించకుండా, వారు సమాజంతో సర్దుబాటు చేసుకోవడానికి వీలు కలిగేలా బహిరంగ కారాగార విధానాన్ని కూడా అనుసరిస్తున్నారు. అయితే ఈ పద్ధతులన్నీ సులభంగా మార్చడానికి వీలున్న ప్రవర్తన గలవారు, తొలిసారిగా నేరం చేసినవారు, చిన్న చిన్న నేరాలు చేసిన వారి విషయంలో ఉపయోగపడుతున్నాయి. వీరితోబాటుగా కరడుగట్టిన నేరస్తులు కొన్ని సంవత్సరాలపాటు బంధిత కారాగారాలలో జీవనం గడుపుతున్నారు. వీరు విడుదల అయిన తర్వాత సమాజంతో అంత త్వరగా సర్దుకోలేరు. ఈ సందర్భంలో చికిత్సానంతర సేవల ప్రాముఖ్యత ఎంతైనా ఉంది.

కారాగారంలో కొంతకాలం గడిపిన నేరస్తుడిని సమాజమేగాక, అతని సముదాయం కూడా వెంటనే ఆహ్వానించదు. నేరస్తుడిని సమాజంలోని సభ్యులు మానసికంగా నేరస్తుడిగానే చూస్తారు. కొన్ని సందర్భాలలో అతని కుటుంబ సభ్యులు కూడా అతనికి కావలసిన మానసిక స్థైర్యాన్ని అందివ్వరు. తత్ఫలితంగా విడుదలైన నేరస్తుడు పునరావాసం చెందడంలో ఎన్నో ఇబ్బందులకు గురవుతాడు. ఈ అంశాలన్నింటిని దృష్టిలో ఉంచుకుని, విడుదలైన నేరస్తుడు పునరావాసం చెందడంలో ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారంగానే "చికిత్సానంతర రక్షణ సేవలు" (After Care Services) అభివృద్ధి చెందినాయి.

**5.4.2 'చికిత్సానంతర రక్షణ' భావన** (Concept of After-care) :-

నేర చికిత్సా చక్రంలో చికిత్సానంతర రక్షణ ఒక ప్రధాన భాగమనవచ్చు. దీని ప్రధాన లక్ష్యాలు - నేరస్తుడికి ఎదురయ్యే

సామాజిక పృథఃక్కరణ, ఆశ్రితత్వాలను తగ్గించడం, నేరస్తుడికి సామాజిక లోపాలను అధిగమించడంలో సహాయాన్నందివ్వడం, కారాగార నివాసం ఫలితంగా అతడు ఎదుర్కొనే అంతస్తు పరమైన సమస్యలను తగ్గించడం, అతడు మానసికంగా, సామాజికంగా, వృత్తిపరంగా అతిత్వరగా సమాజంతో సర్దుబాటు చేసుకునేలా దోహదపడటం చికిత్సానంతర రక్షణలో కారాగార శిక్షను అనుభవించిన నేరస్తుడికి రక్షణ కల్పించే వివిధ కార్యక్రమాలు, అతడు తన కుటుంబం, సముదాయాలతో పునరావాసాన్ని పొందడానికి దోహదపడే కార్యక్రమాలు ప్రధానాంశాలని "రిపోర్ట్ ఆఫ్ ది అడ్వయిజరీ కమిటీ ఆన్ ఆఫ్టర్ కేర్ ప్రోగ్రామ్స్" పేర్కొన్నది.

నేరచికిత్సా కార్యక్రమాలలో నేరప్రవర్తన పునరావృతం కాకుండా చేసే ప్రధాన అంశంగా చికిత్సానంతరం సేవలకు అత్యధిక ప్రాముఖ్యత ఉన్నది. కారాగారం నుండి విడుదలైన వెంటనే నేరస్తుడు ఎన్నో సామాజిక, మానసిక సమస్యలను ఎదుర్కొంటాడు. వీటిలో కొన్ని – కుటుంబ సభ్యులతో సంబంధ బాంధవ్యాలు తెగిపోవడం, సరైన ఉపాధి సౌకర్యాలు దొరకకపోవడం, కారాగార వాసి అని సమాజంచేత చిన్నచూపు చూడబడటం మొదలయినవి. ఈ సమస్యలను ఎదుర్కొనవలెనంటే అతనికి సానుభూతి, సముదాయం నుంచి సహాయ సహకారాలు లభించాలి. లేకపోతే అతనికి వేరే దారేదీ దొరకక తిరిగి నేరస్తుడిగా మారుతాడు. నమూనా జైలు మాన్యువల్ ప్రకారం చికిత్సానంతర రక్షణను విడుదలైన నేరస్తుడికి అత్యధిక రక్షణ కల్పించేదిగా వర్ణించవచ్చు. కారాగారంలోని కృత్రిమ, నియమబద్ధమైన జీవితం నుండి అన్ని సందేహాలను, క్లిష్టతలను దాటుకుని సముదాయంలో తిరిగి పునరావాసం చెందడానికి ఒక వారధిగా చికిత్సానంతర రక్షణ సేవలు నేరస్తుడికి ఉపయోగపడతాయి.

### 5.4.3 చికిత్సానంతర రక్షణ యొక్క ఉద్దేశ్యాలు:-

నమూనా జైలు మాన్యువల్ ప్రకారం చికిత్సానంతర సేవల ఉద్దేశ్యాలు ఇవి :-

1. సహాయం, మార్గదర్శకత్వం, రక్షణ, సలహాలు, సహకారాలను అందివ్వడం;
2. విడుదలైన నేరస్తుడు తన మానసిక, సామాజిక, ఆర్థిక సమస్యలను అధిగమించడంలో కావలసిన సహాయాన్ని అందివ్వడం;
3. కారాగారవాసం ఫలితంగా కుటుంబ సభ్యుల పట్ల ఇతరులు చూపించే చిన్నచూపు **(Social Stigma)** ను నిర్మూలించడంలో సహాయపడటం;
4. నేరస్తుడు సముదాయంతో పునరావాసం చెందడం కోసం తన అలవాట్లను, విలువలను, అభివృత్తులను మార్చుకోవలసిన అవసరం ఉందని అతనికి నచ్చచెప్పడం;
5. విడుదలైన నేరస్తుడు విడుదల తర్వాత తన చుట్టూ ఉన్న వారితో సమాయోజనం చెందడానికి దోహదపడటం;
6. వ్యక్తి తన కుటుంబం, ఇరుగుపొరుగువారు, పని మరియు సముదాయాలతో సంతృప్తికరమైన రీతిలో సర్దుబాటు చేసుకునేలా ప్రోత్సహించడం;
7. వ్యక్తి ఆత్మస్థైర్యంతో, స్వయం-విశ్వాసంతో సమాజానికి ఉపయోగపడే పౌరునిగా విధులను నిర్వహించడంలో తోడ్పడటం;
8. విడుదల తర్వాత వ్యక్తి వృత్తిపరంగా, ఆర్థికంగా, సామాజికంగా, అభివృత్తిపరంగా సర్దుబాటు చేసుకుని, చివరకు పునరావాసం చెందే విధంగా అతనికి సహకరించడం;
9. కారాగార శిక్షను అనుభవించిన ఖైదీలు అన్నివిధాలుగా స్వేచ్ఛాసముదాయంలో పునరావాసం చెందడానికి కావలసిన అన్ని చర్యలను తీసుకోవడం.

### 5.4.4 భారతదేశంలో చికిత్సానంతర రక్షణ సేవలు (After Care Services In India) :-

కారాగారం నుండి విడుదలైన ఖైదీల పునరావాసం విషయంలో చికిత్సానంతర రక్షణ సేవల ప్రాముఖ్యతను తెలుసుకున్నప్పటికీ, మనదేశంలో 20వ శతాబ్ది చివరి వరకూ ఈ దిశలో చేపట్టిన చర్యలు చాలా తక్కువ అనే చెప్పవచ్చు. ఆర్థిక, విత్తపరమైన అవకాశాలు లేకపోవడం, నేరానికి సంబంధించిన ఆర్థిక, మానసిక ఆధారాలకు చెందిన పరిజ్ఞానం లేకపోవడం, అధికారులలో సహజంగా కనిపించే అలసత్వం కారణంగా మనదేశంలో ఇటీవలి వరకూ చికిత్సానంతర సేవలకు ఇవ్వవలసినంత ప్రాముఖ్యతను ఇవ్వలేదు.

చికిత్సానంతర సేవల తొలి ప్రయత్నం 1893వ సంవత్సరంలో అప్పటి కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రారంభమయింది. తొలి చికిత్సానంతర సేవ "క్లాండా మార్టిన్ నిధులు" (Clanda Martin Funds) పేరిట చిన్న చిన్న నిధులను పోగు చేయడంతో ఆరంభమయింది. ఖైదీలు విడుదలయిన తర్వాత క్రొత్త జీవితాన్ని ప్రారంభించడానికి ఈ నిధుల నుండి ఆర్థిక సహాయాన్ని అందించేవారు. 1894వ సంవత్సరంలో మనదేశంలో తొలిసారిగా ఉత్తరప్రదేశ్‌లో "విడుదలైన ఖైదీల సహాయ సమాజాన్ని" (Discharged Prisoners Aid Society) స్థాపించారు. ఆ తరువాత, ఇదే కోవకు చెందిన సమాజాలను 1921-1933 సంవత్సరాల మధ్యకాలంలో అప్పటి మద్రాసు, సెంట్రల్ ప్రావిన్సులు, పంజాబ్, బెంగాల్, బొంబాయి ప్రాంతాలలో స్థాపించినారు. అయితే నిధుల కొరత, ప్రభుత్వ సహకార లోపం ఫలితంగా ఈ సమాజాలలో కొన్ని మూతపడినాయి. అయితే ఉత్తరప్రదేశ్ నేరనిరోధక సమాజం (Uttar Pradesh Crime Prevention Society), అఖిల భారత నేరనిరోధక సమాజం (All India Crime Prevention Society), మద్రాసు విడుదలైన ఖైదీల సహాయ సమాజం (Madras Discharged Prisoner's Aid Society), మహారాష్ట్ర, రాష్ట్ర ప్రొబేషన్ మరియు చికిత్సానంతర సంఘం (Maharashtra State Probation and Aftercare Association) ఇంకా పనిచేస్తూ ఉన్నాయి. 1928వ సంవత్సరంలో బెంగాల్‌లో 'ది వెస్ట్ బెంగాల్ ఆఫ్టర్‌కేర్ అసోసియేషన్ ఫర్ జువైనెల్ అండ్ అడోలిసెంట్ అఫెండర్స్" అనే సంస్థను స్థాపించినారు. ఈ సంస్థ బోర్‌స్టల్, రిఫార్మెటరీ పాఠశాలల నుండి విడుదలైన బాల, యువనేరస్తుల పునరావాసం కోసం కృషి చేస్తుంది. చాలాకాలం నుండీ పూనాలో "నవ జీవన్ మండల్" అనే స్వచ్ఛంద సంస్థ విడుదలైన ఖైదీల పునరావాసం కోసం కృషి చేస్తున్నది. పంజాబ్, ఢిల్లీలలో కూడా కొన్ని స్వచ్ఛంద సంస్థలు చికిత్సానంతర సేవలను అందిస్తున్నాయి.

ప్రతి జిల్లాలో విడుదలైన ఖైదీలకు చికిత్సానంతర రక్షణ సేవలను అందించడానికి కనీసం ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పరచవలెనని ముల్లా కమిటీ సిఫారసు చేసింది. "చికిత్సానంతర సేవలను అందించే విధంగా స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించడం ప్రభుత్వం విధి" అని ఈ కమిటీ భావించింది. ఈ స్వచ్ఛంద సంస్థలకు కావలసిన ఆర్థిక, ఇతర సహాయ సహకారాలను అందివ్వాలని, స్వచ్ఛంద కార్యకర్తలు అందించే సేవలను సామాజికంగా గుర్తించాలని ఈ కమిటీ అభిప్రాయపడింది. (జైళ్ళ సంస్కరణపై అఖిల భారత కమిటీ నివేదిక, 1980-83 **Vol-II p.267**)

చికిత్సానంతర కార్యక్రమాలపై సలహా సంఘం, 1955 నివేదిక పేర్కొన్న సిఫారసుల ప్రకారం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చికిత్సానంతర సేవల కార్యక్రమాలను చేపట్టినాయి. వివిధ రాష్ట్రాలలో, కేంద్రపాలిత ప్రాంతాలలోని ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ ఆర్థిక సహాయంతో చికిత్సానంతర సేవలను అందిస్తున్నాయి. స్వచ్ఛంద సంస్థల ద్వారా చికిత్సానంతర సేవలను అందిస్తున్న రాష్ట్రాలలో ముఖ్యమైనవి - ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, త్రిపుర రాష్ట్రాలు.

వివిధ కమిటీలు చికిత్సానంతర సేవల ప్రాముఖ్యత ఆధారంగా ఎన్నో సిఫారసులను చేసినప్పటికీ మనదేశంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్సానంతర సేవలు సంతృప్తికరంగా లేవనే చెప్పవచ్చు. కారాగార శిక్షననుభవించిన వారి పట్ల సమాజం చిన్నచూపు, ప్రజల అయిష్టత, కుటుంబ సహకారం లోపించడం అనే కారణాల ఫలితంగా మాజీనేరస్తుల పునరావాసం ఎన్నో

ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. విడుదలైన నేరస్తులు తమ సామాజిక ఆర్థిక పునరావాసం కోసం అందుబాటులో ఉన్న చికిత్సానంతర సేవలను ఉపయోగించుకోలేక పోతున్నారు. దీనికి కారణాలుగా ప్రభుత్వ సహాయం కొరత, వ్యవస్థాపరమైన సౌలభ్యాలు తగినంతగా లేకపోవడం, సరైన ఆర్థిక సత్తా లేకపోవడం, శిక్షణ పొందిన ఉద్యోగుల కొరత, శిక్షణా సదుపాయాల లేమి అనే అంశాలను పేర్కొనవచ్చు. ఈ విషయాన్నే ప్రఖ్యాత సమాజ శాస్త్రవేత్త శ్రీవాత్సవ (1977) ఈ విధంగా వివరించినాడు. "ఆధునిక శిక్షా పద్ధతులు నేరస్తుడు తిరిగి చట్టాన్ని పాటించే వ్యక్తిగా పునరావాసం పొందాలని భావిస్తాయి". అయితే నేరస్తులు సముదాయంతో తాదాత్మ్యం పొందేంతవరకూ, సముదాయం వారి సంక్షేమం పట్ల శ్రద్ధ చూపితే తప్ప నేరస్తుల పునరావాసం సాధ్యమవదు".

నేరస్తుల పునరావాసం ఏ ఒక్కరి బాధ్యత కాదు. సముదాయ సభ్యులు, ప్రభుత్వం – ఒక సంపూర్ణ దృక్పథంతో కృషిచేయాలి. వీటితో బాటుగా ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చేపట్టే కార్యక్రమాల పట్ల ప్రజలకు సరైన అవగాహన ఉండాలి. అప్పుడే చికిత్సానంతర సేవలు సరైన ఫలితాన్ని ఇవ్వగలుగుతాయి.

సారాంశం:-

నేరనిరోధక చర్యలలో చికిత్సానంతర రక్షణ అతి ప్రధానమైనది. నేరస్తుడి సామాజిక పృథఃక్కరణ, ఆశ్రితత్వాలను తగ్గించడం చికిత్సానంతర సేవల ప్రధానలక్ష్యం. ఈ సేవలు నేరస్తుల పట్ల సమాజం చూసే చిన్నచూపును తగ్గించి, వారి సత్వర పునరావాసానికి దోహదపడతాయి. ఒకసారి నేరం చేసినవారు తిరిగి నేరం చేయకుండా చికిత్సానంతర సేవలు ఉపయోగపడతాయి.

### 5.4.6 ముఖ్యమైన పదాలు (Key Words):-

చికిత్సానంతర రక్షణ (After Care)

చిన్నచూపు చూడటం (Stigma)

పునఃనేరం చేయడం (Recidivision)

### 5.4.7 నమూనా ప్రశ్నలు:-

1. నేరనిరోధక కార్యక్రమాలలో చికిత్సానంతర రక్షణ భావనను వివరింపుము.
2. నేరస్తుల పునరావాసంలో చికిత్సానంతర రక్షణ యొక్క పాత్రను వివరింపుము.

### 5.4.8 నమూనా ప్రశ్నలు:-


1. బ్రిజ్ మోహన్ : India's Social Problems.
2. జోషి N.C. : Readings Social Defence.
   భాటియా U.B.
3. మూర్తి M.V. : Beggar Problem in Greater Bombay.
4. మదన్ G.R. : India Social Problems Vol.I
5. కుమరప్ప J.M. : Out Beggar Problem : How to tackle it?


Dr. M.V. LAXMI DEVI

యూనిట్ - 6

# 6.1 సామాజిక సమస్యలు - నిరోధం, పునరావాసం

## భిక్షుక సమస్య (Beggary)

### 6.1.0 లక్ష్యం :-

ఈ పాఠం యొక్క లక్ష్యాలు - భిక్షుక సమస్యను సామాజిక సమస్యగా వివరించడం; దాని కారణాలను తెలుసుకోవడం; నిరోధ చర్యలను వివరించండం.

విషయసూచిక


6.1.1 ఉపోద్ఘాతం

6.1.2 'భిక్షాటన' భావన

6.1.3 నిర్వచనం

6.1.4 భిక్షుక వృత్తికి కారణాలు

6.1.5 నిరోధ, పునరావాస చర్యలు

6.1.6 స్వచ్ఛంద సంస్థల పాత్ర

6.1.7 సారాంశం

6.1.8 ముఖ్యమైన పదాలు

6.1.9 నమూనా ప్రశ్నలు

6.1.10 చదవదగిన గ్రంథాలు


### 6.1.1 ఉపోద్ఘాతం:-

మానవులందరూ భగవంతుని సృష్టే. మనమంతా ఏదో ఒక రూపంలో ఒకరితో ఒకరం సంబంధాన్ని కల్గిఉంటాం. మనమందరం అవసరాలలో వ్యక్తికి సహాయపడటం, ముఖ్యంగా రోగగ్రస్తులు, అంగవైకల్యంతో బాధపడుతున్నవారికి చేయూత నందివ్వడం మన నైతిక బాధ్యత అని భావిస్తాం. ఈ పరోపకార విశ్వాసాల వల్లనే శారీరక వికలాంగులకు, ఇతర వైకల్యాలతో బాధపడుతున్నవారికి, అవసరంలో ఉన్నవారికి ఆర్థిక సహాయాన్ని అందివ్వడం జరుగుతుంది. హిందువులు అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడం ఒక పుణ్యకార్యంగా భావిస్తారు. మనదేశంలో గతంలో భిక్షాపాత్ర ధరించి యాచించే సాధువులను గౌరవించేవారు. క్రమంగా కాలం గడుస్తున్న కొద్దీ 'యాచించడం' అనే పదానికి అర్థం మారిపోయింది. ఈనాడు మనదేశం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలలో భిక్షాటన ఒకటి. శారీరకంగా పని చేయగల శక్తి ఉన్నవారెందరో భిక్షుక వృత్తిని అవలంభించడం ద్వారా పరాన్నజీవులుగా బ్రతుకుతున్నారు. సాధారణంగా ప్రజాస్థలాలయిన ప్రార్థనాస్థలాలు, రైల్వేస్టేషన్‌లు, బస్టాండులు, పార్కులు, మార్కెట్ స్థలాలు మొదలయిన జనసమ్మర్దం గల ప్రాంతాలలో భిక్షుకులు యాచిస్తూ కనిపిస్తారు. దీనితోపాటు పట్టణాలలో, నగరాలలో బాలలు భిక్షుకవృత్తి చేపట్టడం కూడా చాలా ఎక్కువయినది. కొన్ని ప్రాంతాలలో అనాథలయిన బాలబాలికలను భిక్షుకులుగా మార్చివేసే ముఠాలు కూడా పని

చేస్తున్నాయి. కొందరు భిక్షుకులు వివిధ నేర, సమాజ వ్యతిరేక కార్యక్రమాలు కూడా చేస్తుంటారు. భిక్షుకులు సమాజానికి ఉపయోగపడకపోగా ఒక సమస్యగా పరిణమిస్తున్నారు. ఈ సామాజిక సమస్య ఏర్పడటానికి కేవలం భిక్షుకులుగా జీవనం సాగిస్తున్నవారు మాత్రమే గాక, ప్రజలు, ప్రభుత్వం, సమాజం కూడా కారణమే.

### 6.1.2. 'భిక్షాటన' భావన:-

అభివృద్ధి చెందుతున్న దేశాలన్నిటిలో భిక్షాటన ఒక సామాజిక సమస్యగా కనిపిస్తుంది. సామాజిక అవ్యవస్థాపనకు, సామాజిక క్రమం లేకపోవడానికి భిక్షాటన ఒక సూచిక. సాధారణంగా మనం రోడ్డుపైన భిక్షకుడు కనిపిస్తే, మనం అతని స్థితికి జాలిపడి ఎంతో కొంత డబ్బును అతనికి ఇస్తాం. ఆ తర్వాత ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోతామే గాని అసలు భిక్షాటన ఎందుకు ఏర్పడుతున్నదో ఆలోచించడం. అయితే ఈనాడు మనదేశంలోని పట్టణాలలో, నగరాలలో భిక్షుక వృత్తి ఒక ప్రధాన సామాజిక సమస్యగా ఏర్పడింది. అందువల్లనే ప్రభుత్వం, సమాజ శాస్త్రవేత్తలు ఈ సమస్యను తగ్గించవలెనని భావిస్తున్నారు.

ఈనాడు, భారతదేశంలో భిక్షుకుల సంఖ్య పెరుగుతూ ఉంది. 1951 జనాభా గణాంకాల ప్రకారం భారతదేశంలో 5 లక్షల మంది భిక్షకులుండేవారు. 1975 సంవత్సరం నాటికి వీరి సంఖ్య 50 లక్షలకు పెరిగిందని కొన్ని ప్రయివేటు సంస్థలు చేసిన అధ్యయనాలు పేర్కొంటున్నాయి. 1975 సంవత్సరంలో లెక్కవేసిన ఈ 50 లక్షల మంది భిక్షుకులలో 8 లక్షలమంది గ్రుడ్డివారు, 3 లక్షల మంది చెవిటి-మూగవారు, 1 లక్షమంది పిచ్చివారు, 1.5 లక్షమంది కుష్ఠురోగులు. ప్రతి సంవర్గంలోను 15% బాలభిక్షుకులు.

ఆధునిక సమాజ శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం భిక్షుకవృత్తి ఒక సామాజిక-ఆర్థిక-వైయక్తిక సమస్య. భిక్షుకులు సమాజానికి బరువుగా మారతారు కాబట్టి భిక్షుకవృత్తి ఒక సామాజిక సమస్య. నాగరిక సమాజంలో భిక్షుకులు ఉండటం, వ్యక్తులకు తిండి, వసతి సమాజం కల్పించలేక పోతున్నదనడానికి సూచిక.

దేశ ఆర్థికవ్యవస్థకు భిక్షుకవృత్తి ఒక ఆటంకంగా ఉంటుంది. కాబట్టి దీనిని ఆర్థిక సమస్యగా కూడా వివరించవచ్చు. భిక్షుకవృత్తి నవలంభించే వారు పనిచేయగల సామర్థ్యం ఉన్నప్పటికీ ఇతరుల శ్రమపై ఆధారపడి జీవిస్తూ ఉంటారు. దేశంలో భిక్షుకుల సంఖ్య అధికమయితే దేశ ఉత్పాదకత స్థాయి కూడా తగ్గుతుంది.

భిక్షాటన ఒక వైయక్తిక సమస్య కూడా. ఈ వృత్తిని అవలంభించే వారికి గౌరవ మర్యాదలు లభించవు. జీవన స్థితిగతులు అస్థిరంగా ఉంటాయి.

### 6.1.3 నిర్వచనం:-

అవసరాలున్న ప్రతివ్యక్తీ భిక్షుకుడు కాడు. భిక్షాటనను నిర్వచించడానికి కొన్ని అంశాలను దృష్టిలో ఉంచుకోవలెను. యాచకుడు/భిక్షుకుడు ఈ క్రింది లక్షణాలను కలిగి ఉంటాడు.

1. జీవనోపాధికి ఏవిధమైన ఆధారం లేక యాచనపైననే ఆధారపడటం;
2. ఇంటింటికి తిరుగుతూ, వీధులలో, మతపరమైన ప్రదేశాలలో, రైల్వేస్టేషన్ వంటి ప్రదేశాలలో భిక్షమెత్తుతూ ఉండటం;
3. జీవితాంతం లేదా, అనాధ గృహాలలో చోటు దొరికేంతవరకూ భిక్షాటనపైననే ఆధారపడి ఉండటం;

"ఎవరైతే ఇతర వ్యక్తులను భిక్షాటన ద్వారా కాని, పాటల ద్వారా కాని, నాట్యం ద్వారా కాని, అవయవలోపాలను చూపించడం ద్వారా కాని, సానుభూతిని పొంది దానధర్మాలు స్వీకరిస్తుంటాడో ఆ వ్యక్తిని" భిక్షుకుడని చెప్పవచ్చు.

బొంబాయి భిక్షుకుల చట్టం, 1945 భిక్షుకుడిని ఈ విధంగా నిర్వచించింది. "ప్రజాస్థలాలలో పాటలు పాడుతూ, నాట్యం ద్వారా కాని, భవిష్యత్తు-చెపుతామంటూ కాని, వస్తువులను అమ్ముతూకాని, తమ శరీరంపై గల గాయాలను ప్రదర్శించడం ద్వారా కాని, అవయవలోపాలను, రుగ్మతలను పేర్కొనడం ద్వారా గాని, జంతువులను ఆడించడం ద్వారా గాని, ఏ ఇతర పద్ధతుల ద్వారా గాని దానధర్మాలను స్వీకరించడాన్ని భిక్షాటన" అని నిర్వచించవచ్చు. "వీధులలో తిరుగుతూ, ఇంటింటికి తిరుగుతూ లేదా నివాస స్థలంలోనికి లేదా వ్యాపార స్థలంలోకి ప్రవేశించి తనకోసం, తనపై ఆధారపడిన వారికోసం దానధర్మాలు తీసుకోవడం భిక్షాటన" అని హైదరాబాద్ ప్రివెన్షన్ ఆఫ్ బెగ్గరీ ఆక్ట్ నిర్వచించింది.

### *6.1.4 భిక్షుకవృత్తికి కారణాలు:-*

భిక్షుకవృత్తికి దారితీసే కారణాలు గుర్తించడం అంత సులభమైన పనికాదు. క్లుప్తంగా ఈ కారణాలను క్రింద పేర్కొన్న విధంగా వర్గీకరించి వివరించవచ్చు.

**A. సామాజిక కారణాలు:-**

భిక్షుకవృత్తి సమాజం నుండి ఉద్భవించిన ఒక సమస్య. భిక్షుకుల సంఖ్య పెరగడానికి సామాజిక కారణాలు తోడ్పడతాయి. ఇవి:-

**(i) *కుటుంబ అవ్యవస్థాపన:-*** సామాజిక నిర్మితి అనే సౌధానికి కుటుంబం ఒక మూలస్తంభం. వ్యక్తుల ప్రవర్తనను, చర్యలను, మానవ సంబంధాలను కుటుంబం నియంత్రిస్తుంది. కుటుంబంలో ఏర్పడే ఏ చిన్న అలజడైన, ఉదాహరణకు తల్లిదండ్రుల మరణం, భర్త చనిపోవడం, కుటుంబం విచ్ఛిన్నతకు దారితీస్తుంది. విఘటిత కుటుంబాల నుండి వచ్చే బాలలు చాలా సందర్భాలలో భిక్షుకులుగా మారతారు.

**(ii) *సాముదాయక అవ్యవస్థాపన:-*** సాముదాయక వ్యవస్థాపనలోని వైఫల్యం కూడా భిక్షుక సమస్యకు దారితీస్తుంది. సాంప్రదాయక సముదాయిక వ్యవస్థాపనలయిన కులసమితులు, గ్రామపంచాయితీలు, మఠాలు, దేవాలయాలు పేదవారికి, శారీరక అంగవైకల్యం గల వారికి, అవసరాలు గల వారికి తగిన రక్షణను కలిగించ లేకపోతున్నాయి. దీని ఫలితంగా పేదవారు, వైకల్యాలతో బాధపడుతున్నవారు తమ జీవనానికోసం భిక్షుక వృత్తినాశ్రయిస్తారు.

**(iii) *తల్లిదండ్రుల నియంత్రణ సరిగా లేకపోవడం:-*** గ్రామీణ ప్రాంతాల నుండి చాలామంది పేదకుటుంబాలు పట్టణాలకు, పారిశ్రామిక ప్రాంతాలకు జీవనోపాధి కోసం వలస వస్తారు. ఈ కుటుంబాలలో తల్లిదండ్రులు పనిచేయడం కోసం బయటకు వెళ్ళడంతో వారి పిల్లలను సంరక్షించే వారెవరూ ఉండరు. ఈ కుటుంబాలలోని పిల్లలు నేరస్తుల ముఠాలతో సాంగత్యం ఏర్పరచుకోవడంతో నేరప్రవర్తన అలవాటు చేసుకుంటారు. వీరు పొగత్రాగడం, మద్యపానం, జూదం వంటి వ్యసనాలకు లోనయినప్పుడు ఈ పనులకు కావలసిన డబ్బును సంపాదించడానికి భిక్షుకవృత్తిని ఆశ్రయిస్తారు.

**(iv) *సామాజిక ఆచారాలు:-*** జైన్, భట్ వంటి కులాలకు చెందినవారు, బెరియా వంటి ఆదిమ తెగవారు భిక్షాటనను సాంప్రదాయిక వృత్తిగా భావించి భిక్షమెత్తుతారు.

**B*)* *ఆర్థిక కారణాలు:-*** భిక్షుక సమస్యకు సామాజిక కారణాలే కాక ఆర్థిక కారణాలు కూడా ప్రధాన కారణాలే. ఆర్థిక కారణాలలో ముఖ్యమైన కారణాలు ఇవి :

**(i) పేదరికం:** జనాభా గణాంకాల ప్రకారం, మనదేశ జనాభాలో దాదాపు 40% ప్రజలు పేదరికపు రేఖకు దిగువన జీవిస్తున్నవారే.

పేదరికం వల్ల పేదవారి తలసరి ఆదాయం అతి తక్కువగా ఉంటుంది. పేదవారిలో కొందరు సక్రమ మార్గం ద్వారా కనీస అవసరాలయిన తిండి, బట్ట, వసతిని సంపాదించుకోలేని స్థితిలో ఉంటారు. వీరు తమ మనుగడకోసం భిక్షుక వృత్తిని అవలంభిస్తారు.

**(ii) నిరుద్యోగిత, అల్పోద్యోగిత :–** మనదేశంలో లక్షలాదిమంది నిరుద్యోగులున్నారు. దేశ ఆర్థిక పరిస్థితి వీరందరికీ ఉపాధిని సమకూర్చే స్థితిలో లేదు. దీనితోపాటు జనాభా పెరుగుదల కూడా అధికంగా ఉండటంతో దేశ వ్యవసాయరంగంలోని ఉద్యోగితా స్థాయి అవసరాలకు సరిపోయినంతగా లేదు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలలోని పేదవారు ఉపాధిని వెతుక్కుంటూ నగరాలకు వలస వస్తున్నారు. అయితే సాంకేతిక శిక్షణ ఏదీ ఉండక పోవడంతో నగరాలలో ఉపాధి దొరకదు. అటు గ్రామీణ రంగంలో, ఇటు నగరాలలో ఉపాధిని సంపాదించుకోలేక వీరిలో చాలామంది భిక్షుకవృత్తిని చేపడుతున్నారు.

**(iii) లాభసాటి వ్యాపారం :–** కొంతమంది కష్టించి పనిచేయడానికి ఇష్టపడక సులభమార్గంలో ధనార్జన చేయడం కోసం భిక్షాటనను చేపడతారు. వంశపారంపర్యంగా భిక్షాటన చేసేవారికి ఇది లాభసాటియైన వృత్తి. దీనికితోడు భిక్షుకులు కొందరు పిల్లలను దొంగిలించి, తీసుకునిపోయి, కొంతకాలం పోషించి, భిక్షుక వృత్తిలో శిక్షణ నిచ్చి, ధనార్జన చేస్తారు.

**C. మతపరమైన కారణాలు:–**

మతపరమైన కారణాలలో ముఖ్యమైనవి ఇవి :

**(i) మతపరమైన నమ్మకాలు:–** ప్రాచీన హిందూ విశ్వాసాలు మనలను సాధువులకు, ఫకీర్లకు దానధర్మాలు చేసేలా ప్రోత్సహిస్తాయి. ధర్మాలు చేయడం పుణ్యకార్యంగా పరిగణించబడుతుంది. విచక్షణ లేకుండా దానధర్మాలు చేయడం వల్ల భిక్షుక వృత్తి ప్రబలుతుంది.

**(ii) విచక్షణా రహితంగా దానధర్మాలు చేయడం :–** ప్రజల మత విశ్వాసాలు, మతపరమైన బలహీనతలు భిక్షుకవృత్తిని ప్రోత్సహిస్తాయి. భారతీయులు వెనుక, ముందు ఆలోచించకుండా భిక్షుకులకు దానధర్మాలు చేస్తూ ఉంటారు. భగవంతుని దయకు పాత్రులు కావడం కోసం పండుగ సందర్భాలలో, పర్వదినాలలో భిక్షుకులకు తిండి, బట్టలను అందజేయడం పవిత్ర కార్యంగా పరిగణిస్తూ ఉంటారు. ఈ రకమైన ఆచారాలు భిక్షుక వృత్తిలో జీవించేవారి సంఖ్య పెరగడానికి దారితీస్తాయి.

**D. జైవిక కారణాలు :–** జైవిక కారణాలలో ప్రధానంగా పేర్కొనదగినవి –

**(i) వృద్ధాప్యం :–** చాలా మంది వయోవృద్ధులు తమ జీవితపు చివరి దశలో ఏ పని చేయడానికి శక్తి లేకపోవడంతో భిక్షుకవృత్తిని ఆశ్రయిస్తున్నారు. మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విఘటితం కావడంతో వయోవృద్ధులకు కుటుంబం అందించే సహకారం క్రమంగా తగ్గిపోతున్నది. దీనితో వృద్ధాప్యంలో తమను పోషించేవారు లేని పేదవారు భిక్షుకులుగా మారుతున్నారు.

**(ii) రుగ్మతలు:–** వైద్య విజ్ఞానం ఈనాడు ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ సామాన్య జనానికి అందుబాటులో ఉండటంలేదు. పేదవారు తమ రుగ్మతలను పోగొట్టుకోవడానికి తగినంత ఆర్థిక సత్తాలేనివారు. ఆర్థిక, సామాజిక సహాయం లభించని పేదవారు భిక్షుకులుగా మారతారు.

**(iii) శారీరక లోపాలు:–** చెవిటి, మూగతనం, అంధత్వం వంటి శారీరక లోపాలు వ్యక్తులను నిస్సహాయులుగా మారుస్తాయి. వీరిని పోషించేవారెవరూ లేనట్లయితే భిక్షుక వృత్తిలోకి ప్రవేశిస్తారు.

**ఫలితాలు:–** భిక్షాటన ఫలితాలు ఎన్నో రకాలుగా ఉంటాయి. వ్యక్తి మూర్తిమత్వాన్ని, అతని కుటుంబాన్నే కాక, భిక్షుక వృత్తి యొక్క చెడు ప్రభావం మొత్తం సమాజంపైన ఉంటుంది. భిక్షుకవృత్తి వైయక్తిక, కుటుంబపరమైన, సామాజిక అవ్యవస్థాపనకు ఒక సూచికగా వివరించవచ్చు.

చాలామంది భిక్షుకులు రుగ్మతలతో బాధపడుతూ, అజ్ఞానాంధకారంలో జీవిస్తూ ఉంటారు. వీరి పిల్లలు కూడా భిక్షుకులుగానే జీవనం సాగిస్తారు. కొన్ని సందర్భాలలో అమాయకులైన పిల్లలను కొందరు సమాజ-వ్యతిరేక శక్తులు దొంగిలించుకొనిపోయి భిక్షుకులుగా తయారుచేస్తారు. మనదేశంలో బాలభిక్షుకుల సమస్య ఒక ప్రధాన సామాజిక సమస్యగా తీవ్రరూపం దాల్చింది.

భిక్షుకుల ద్వారా చర్మవ్యాధులు, టి.బి., కుష్టు, సుఖ వ్యాధుల వంటి రుగ్మతలు సమాజంలో వ్యాపిస్తుంటాయి.

భిక్షుకులు శాంతి భద్రతల రక్షణకు కూడా సమస్యగానే పరిణమిస్తారు కొందరు భిక్షుకులు పగలు ఇంటింటికీ తిరుగుతూ భిక్షమెత్తుతూ, రాత్రిళ్ళు దొంగతనాలు చేస్తూ ఉంటారు. కొందరు శారీరకంగా బలిష్ఠంగా ఉన్న భిక్షుకులు అపహరణ, జూదమాడటం, బ్లాక్-మెయిలింగ్, స్మగ్లింగ్, వ్యభిచారం వంటి సమాజ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటూ ఉంటారు. భిక్షుక వృత్తి సమాజ-వ్యతిరేక వాతావరణాన్ని ఏర్పరచడమే కాక నేరాలకు కూడా దారితీస్తుంది.

స్త్రీభిక్షుకులు సామాజిక వాతావరణాన్ని కలుషితం చేస్తారు. నగరాలలోని స్త్రీ భిక్షుకులు కొందరు రాత్రివేళల్లో వ్యభిచార వృత్తిని అవలంభిస్తారు. నిరాశ్రయత, పేదరికం ఫలితంగా భిక్షుకులైన స్త్రీలు ఎన్నో రకాలుగా దోపిడీకి గురవుతూ ఉంటారు.

### 6.1.5 నిరోధ, పునరావాస చర్యలు:-

భిక్షుక సమస్య సమాజానికి చెడుగా పరిణమించింది. సమాజంలోని బలహీన వర్గాల వారికోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశ పెట్టినప్పటికీ, నగరాలలో, పట్టణాలలో భిక్షుకుల సంఖ్య నానాటికీ పెరుగుతూనే ఉంది. ఆధునిక సభ్యసమాజంలో భిక్షుక వృత్తి ఒక నిరంతర సమస్యగా కనబడుతున్నది. అభివృద్ధి పథంలో పయనించే మనదేశానికి భిక్షుక వృత్తి ఒక ఆటంకంగా ఏర్పడింది. అందువల్లనే భిక్షుక వృత్తి సమస్యను పరిష్కరించడానికి భారతప్రభుత్వం ఎన్నో నిరోధ, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. వీటిలో కొన్నింటిని క్రింది పేరాలలో చర్చించడమైంది.

#### (i) భిక్షుక సమస్యను నిరోధించే శాసనాలు:-

భిక్షుక సమస్యను నిరోధించాలంటే శాసనాలు, చట్టాలు ఉండటం అవసరం. ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాలు చాలా సంవత్సరాల క్రితమే భిక్షాటనను నేరంగా ప్రకటించినాయి. మనదేశంలో బ్రిటీష్‌వారి హయాంలో ఈ సమస్యను నియంత్రించడానికి యూరోపియన్ వాగ్రన్సీ చట్టం, 1874 అమలుపరిచినారు. రైల్వే స్థలాలలో, రైలు బండిలో భిక్షాటన చేయడాన్ని భారతీయ రైల్వేల చట్టం, 1941 నిషేధిస్తుంది.

స్వాతంత్ర్యానంతరం మనదేశంలోని వివిధ రాష్ట్రాలు భిక్షాటనను నిషేధిస్తూ చట్టాలు, నియమనిబంధనలను ప్రవేశపెట్టినాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, గుజరాత్, హర్యానా, జమ్ము మరియు కాశ్మీర్, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, మైసూరు, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ. ఈ చట్టాలు భిక్షాటనకు పాల్పడిన వ్యక్తిని జరిమానా లేదా జైలు శిక్ష లేదా రెండు రకాల శిక్షలతో శిక్షించాలని పేర్కొన్నాయి. ఈ చట్టాలు శారీరకంగా ధృఢంగా ఉన్న భిక్షుకులు, బాల భిక్షుకులు, వైకల్యం గల భిక్షుకులు అనే వర్గీకరణల నేర్పరచినాయి.

#### (ii) పునరావాస కేంద్రాల ఏర్పాటు:-

భిక్షుక సమస్య పరిష్కారానికి కేవలం శాసనాల రూపణ మాత్రమే సరిపోదు. ప్రభుత్వం, ప్రజలు కలసికట్టుగా పని చేసినప్పుడే భిక్షుక సమస్యను అరికట్టవచ్చు. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలలో రక్షణ గృహాలను స్థాపించినారు. అయితే దేశంలోని భిక్షుకులందరికీ రక్షణ కల్పించేటంతగా ఈ గృహాలు లేవు. నిజానికి మొత్తం భిక్షుకులలో 10% మాత్రమే ఈ గృహాలలో నివాసం పొందుతున్నారు.

భిక్షుకుల సంఖ్యను తగ్గించడానికి తీసుకోవలసిన మరొక చర్య, భిక్షుకులను ఈ రక్షణ గృహాలలో నిర్బంధంగా చేర్చడం. అయితే ఈ గృహాలలో వారికి సరైన పోషణ, వృత్తిపరమైన శిక్షణను అందించాలి. తద్వారా రక్షణ గృహాలు/భిక్షుక గృహాల నుండి విడుదలైన తర్వాత వారు ఉపాధిని సంపాదించుకోగలుగుతారు. అయితే వృత్తిపరమైన శిక్షణ వంటి సదుపాయాలు భిక్షుక గృహాలలో చాలా తక్కువగానే ఉన్నాయి. ఉన్న సదుపాయాలు కూడా భిక్షుకుల పునరావాసానికి ఏవిధంగానూ తోడ్పడవు. ఒకవేళ భిక్షుకులను ఈ గృహాలలో నిర్బంధించినప్పటికీ సరైన ఆర్థిక సహాయం లేకపోవడంతో వారు తిరిగి భిక్షుకవృత్తినే ఆశ్రయిస్తారు.

### *(iii) రిసెప్షన్ కేంద్రాలు (Reception Centres):-*

భిక్షుకులను పునరావాస కేంద్రాలకు పంపడానికి ముందు వారిని రిసెప్షన్ కేంద్రాలకు పంపడం అవసరం. ఈ కేంద్రాలలో భిక్షుకుని కుటుంబ నేపథ్యం, మూర్తిమత్వ లక్షణాలు, అతడు భిక్షుకుడిగా మారడానికి దారితీసిన పరిస్థితులు, మొదలయిన అంశాలను పరిశీలించి విశ్లేషిస్తారు. ఈ విశ్లేషణను సమాజశాస్త్రవేత్తలు, మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు వైద్యులు, ఇతర టెక్నికల్ శాస్త్రజ్ఞులు సభ్యులుగా గల బృందం చేస్తుంది.

### (iv) పేదరికం నిర్మూలన:-

భిక్షుక సమస్య యొక్క కారణాలలో పేదరికం ప్రధానమైనది. అందువల్ల పేదరిక నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతో ఉంది. పేదరికాన్ని నిర్మూలించవలెనంటే లభ్యమయ్యే మానవ, ప్రకృతి వనరులను సరైన పద్ధతిలో ఉపయోగించుకోవాలి. ఆర్థికాభివృద్ధికి సరైన ప్రణాళిక, వ్యవసాయాధారిత పరిశ్రమలలో పెరుగుదలను ఈ సందర్భంలో అవసరమైన చర్యలుగా పేర్కొనవచ్చు. ప్రభుత్వం ఎన్నో పేదరికపు నిర్మూలనా పథకాలను ప్రవేశపెట్టినప్పటికీ అవినీతి, సరైన మూల్యాంకనా వ్యవస్థ లేకపోవడంతో ఈ పథకాలు అంతగా విజయాన్ని సాధించలేకపోయినాయి.

### *(v) పని గృహాలను ఏర్పాటు చేయడం (Provision of Workhouses) :-*

శారీరక దారుఢ్యంగల భిక్షుకులకు ఈ గృహాలలో పారిశ్రామిక శిక్షణ నివ్వడం ద్వారా వారి పునరావాసానికి తోడ్పడవచ్చు. మనదేశంలో పనిగృహాల సంఖ్య చాలా తక్కువగా ఉంది. భిక్షుకులకు ఉపాధి సౌకర్యాలు కల్పించడం కోసం పనిగృహాలను స్థాపించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

### *(vi) విరాళాల సేకరణ (Collection of Donations) :-*

గతంలో వేసిన అంచనాల ప్రకారం, భారతదేశంలో ప్రతి భిక్షుకుడు సగటున రోజుకు రెండు రూపాయలు సంపాదిస్తాడు. దేశంలో 50 లక్షల మంది భిక్షుకులున్నారు. అంటే వీరు సాలుకు రూ.365 కోట్లు సంపాదిస్తున్నారు. దీనినే మరోవిధంగా చెప్పవలెనంటే మనదేశ ప్రజలు ఏడాదికి 365 కోట్ల రూపాయలు భిక్షుకులకు విరాళమిస్తున్నారు. అయితే ఈ ద్రవ్యాన్ని అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తే కేవలం భిక్షుక సమస్యేకాక ఇతర సామాజిక సమస్యలను కూడా పరిష్కరించవచ్చు. ప్రభుత్వం ఈ దిశలో గట్టి చర్యలు తీసుకోవాలి.

## *6.1.6 స్వచ్ఛంద సంస్థల పాత్ర (Role of NGO's) :-*

ఎన్నో స్వచ్ఛంద సంస్థలు భిక్షుకుల అవసరాలను గుర్తించి, వారికి పునరావాసాన్ని కల్పించడానికి అంకితభావంతో పనిచేస్తున్నాయి. భిక్షుకులలో కొందరు సోమరితనంతో పనిచేయకుండా భిక్షమెత్తుతుంటారు. ఈ రకమైన భిక్షుకులను అరెస్టు చేయడంలో పోలీసు సిబ్బందికి స్వచ్ఛంద కార్యకర్తలు తోడ్పడతారు. అయితే బాలభిక్షుక సమస్యను నిర్మూలించే కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ సహాయంతో చేపట్టవలసిన అవసరం ఉంది. బాల భిక్షుకులకు ప్రత్యేక గృహాలను స్వచ్ఛంద సంస్థలు

ఏర్పాటు చేయాలి. వారికి నైతిక, సామాజిక విద్యను అందివ్వాలి. బాల భిక్షుకుల మానసికాభివృద్ధికి మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు, సోషల్‌వర్కర్ల మార్గదర్శకత్వంతో వివిధ చర్యలను చేపట్టాలి. వైకల్యాలతో బాధపడుచున్న భిక్షుకులకు తగిన శిక్షణ నిచ్చి ఉపాధి కల్పించడంలో కూడా స్వచ్ఛంద సంస్థలు ప్రధానపాత్ర వహిస్తాయి.

### *6.1.7 సారాంశం:-*

భిక్షుకవృత్తి సామాజిక అవ్యవస్థాపనకు ఒక సూచిక, ఒక సామాజిక సమస్య. దీనికి సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక కారణాలు వంటి ఎన్నో కారణాలున్నాయి. వీటిలో కొన్ని కుటుంబ అవ్యవస్థాపన, సామాజిక ఆచారాలు, సాముదాయిక అవ్యవస్థాపన, పేదరికం, నిరుద్యోగిత, అల్పోద్యోగిత, మతపరమైన విశ్వాసాలు, వృద్ధాప్యం, రుగ్మతలు, శారీరక అసమర్థతలు.

### *6.1.8 ముఖ్యమైన పదాలు :-*

పునరావాసం
నిరుద్యోగిత
భిక్షాటన

### *6.1.9 ప్రశ్నలు - నమూనా*

1. భారతదేశంలో భిక్షాటనకు కారణాలను, ఫలితాలను, విమర్శనాత్మకంగా పరీక్షించుము.
2. భారతదేశంలో భిక్షాటనకు కారణాలను పేర్కొన్ని, ప్రభావవంతమైన నిర్మూలనా కార్యక్రమాలను వివరింపుము.
3. భారతదేశంలో భిక్షాటనకు కారణాలను, దాని నిరోధక చర్యలను చర్చింపుము.
4. భారతదేశంలో భిక్షుకుల సమస్యలను పరీక్షించి వారి పునరావాసానికి కావలసిన చర్యలను సూచింపుము.

### *6.1.10 చదువదగిన గ్రంథాలు:-*

1. బ్రిజ్ మోహన్ : India's Social Problems
2. జోషీ N.C : Readings in Social Defence
భాటియా U.B
3. మూర్తి, (M.V) : Beggar Problem in Greater Bombay
4. మదన్, G.R : Indian Social Problems Vol. I
5. కుమరప్ప, (J.M) : Our Beggar Problem : How to tackle it ?

**Dr. M.V. Laxmi Devi**

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| యూనిట్ 1 : పాఠం - 1.1 | సామాజిక అవ్యవస్థ - సామాజిక అవ్యవస్థ భావనలు | 1 - 4 |
| యూనిట్ 1 : పాఠం - 1.2 | సామాజిక అవ్యవస్థ - వివిధ విశ్లేషణ రీతులు | 1 - 4 |
| యూనిట్ 1 : పాఠం - 1.3 | వైయక్తిక అవ్యవస్థ | 1 - 5 |
| యూనిట్ 1 : పాఠం - 1.4 | కుటుంబ అవ్యవస్థ | 1 - 6 |
| యూనిట్ 2 : పాఠం - 2.1 | నేరశాస్త్రం - సిద్ధాంతాలు | 1 - 7 |
| యూనిట్ 2 : పాఠం - 2.2 | విచలనం - అపరాధం, నేరం - భావనలు | 1 - 7 |
| యూనిట్ 2 : పాఠం - 2.3 | నేరశాస్త్రం-దృక్పథాలు : ప్రామాణిక, నూతన ప్రామాణిక, సకారాత్మక మరియు జైవిక, మనోవైజ్ఞానిక మరియు ఆర్థిక దృక్పథాలు | 1 - 9 |
| యూనిట్ 2 : పాఠం - 2.4 | నేరశాస్త్రం - సామాజిక దృక్పథం | 1 - 8 |
| యూనిట్ 3 : పాఠం - 3.1 | నేరముల అంశములు మరియు నేరస్థుల పద్ధతులు | 1 - 12 |
| యూనిట్ 3 : పాఠం - 3.2 | నేరముల రకములు - స్వభావము మరియు వ్యాప్తి | 1 - 5 |
| యూనిట్ 3 : పాఠం - 3.3 | నేరస్థుల తెగలు | 1 - 6 |
| యూనిట్ 3 : పాఠం - 3.3 | నేరస్థుల తెగలు (పార్ట్ 1లో ముద్రించిన 3.3 పాఠం తరువాయి) | 1 - 3 |
| యూనిట్ 3 : పాఠం - 3.4 | బాలనేరాలు | 1 - 16 |
| యూనిట్ 4 : పాఠం - 4.1 | శిక్ష- ఉద్దేశ్యములు-మారుతున్న ధోరణులు | 1 - 14 |
| యూనిట్ 4 : పాఠం - 4.2 | శిక్ష - సిద్ధాంతాలు | 1 - 8 |
| యూనిట్ 4 : పాఠం - 4.3 | నేరస్థుల సంస్కరణ పరిపాలన విధానము | 1 - 10 |
| యూనిట్ 4 : పాఠం - 4.4 | జైళ్ళ - జైలు వ్యవస్థ మరియు సంస్కరణలు | 1 - 8 |
| యూనిట్ 5 : పాఠం - 5.1 | ప్రొబేషన్, పెరోల్ మరియు రిమాండ్ గృహాలు | 1 - 8 |
| యూనిట్ 5 : పాఠం - 5.2 | బాల నేరస్థుల సంస్కరణ పాఠశాలలు | 1 - 4 |
| యూనిట్ 5 : పాఠం - 5.3 | బహిరంగ కారాగారాలు | 1 - 4 |
| యూనిట్ 5 : పాఠం - 5.4 | భారతదేశంలో చికిత్సానంతర రక్షణ సేవలు | 1- 4 |
| యూనిట్ 6 : పాఠం - 6.1 | సామాజిక సమస్యలు - నిరోధం, పునరావాసం | 1 - 7 |
| యూనిట్ 6 : పాఠం - 6.2 | వేశ్యావృత్తి | 1 - 6 |
| యూనిట్ 6 : పాఠం - 6.3 | మాదక ద్రవ్యాల వ్యసనం | 1 - 6 |
| యూనిట్ 6 : పాఠం - 6.4 | సామాజిక విపత్తు, నిర్వాసితత్వం | 1 - 5 |

యూనిట్ – VI

పాఠం - 6.2

# వేశ్యావృత్తి

# (PROSTITUTION)

## 6.2.0. లక్ష్యం :

ఈ పాఠం యొక్క ఉద్దేశ్యాలు వేశ్యావృత్తి, అర్థం, కారణాలను, ఫలితాలను తెలుసుకుని, వేశ్యావృత్తి నిరోధక చర్యలను వివరించడం.

## విషయసూచిక :


6.2.1 ఉపోద్ఘాతము

6.2.2 కారణాలు

- 6.2.2.1. పారిశ్రామికీకరణ
- 6.2.2.2. మతపరమైన నియంత్రణ తగ్గిపోవడం
- 6.2.2.3. వైవాహిక సంబంధం సంతృప్తికరంగా లేకపోవడం
- 6.2.2.4. వేగంగా ఏర్పడుతున్న సామాజిక సమస్య
- 6.2.2.5. పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలు

6.2.3. ఫలితాలు

- 6.2.3.1. వేశ్యావృత్తి - వైయక్తిక అవ్యవస్థాపన
- 6.2.3.2. వేశ్యావృత్తి - కుటుంబ అవ్యవస్థాపన
- 6.2.3.3. వేశ్యావృత్తి - సుఖ వ్యాధులు
- 6.2.3.4. సమాజంపై వేశ్యావృత్తి ప్రభావం

6.2.4. నిరోధ పద్ధతులు

- 6.2.4.1. చట్టపరమైన చర్యలు
- 6.2.4.2. ప్రభావవంతమైన సామాజిక చేయూత వ్యవస్థ

6.2.5. వేశ్యావృత్తిని ప్రోత్సహించేవారిని కఠినంగా శిక్షించడం

6.2.6. లైంగిక ప్రమాణాలకు సంబంధించిన విద్యనందివ్వడం

6.2.7. పునరావాస కార్యక్రమాలు

- 6.2.7.1. ప్రభుత్వ కార్యక్రమాలు
- 6.2.7.2. స్వచ్ఛంద సంస్థల పాత్ర

6.2.8. సారాంశము

6.2.9. నమూనా ప్రశ్నలు

6.2.10. చదువదగిన గ్రంథాలు

## 6.2.1. ఉపోద్ఘాతము :

వేశ్యావృత్తి అతి ప్రాచీనమైన ఆచారం. ఈ సమస్య ప్రపంచమంతా వ్యాపించి ఉన్నప్పటికీ, దాని విస్తృతి నగర, పారిశ్రామిక ప్రాంతాలలో ఎక్కువగా ఉన్నదని చెప్పవచ్చు. కేవలం డబ్బు సంపాదించే ఉద్దేశ్యంతో స్త్రీ అనేక మంది పురుషులతో లైంగిక సంబంధాన్ని కల్గి ఉండటాన్ని 'వేశ్యావృత్తి' అనవచ్చు. ఈ సామాజిక సమస్యను నిరోధించడానికి, అరికట్టడానికి ఎన్నో చర్యలు తీసుకున్నప్పటికీ, వేశ్యావృత్తి ఇంకా కొనసాగుతూనే ఉన్నది. మౌర్యుల కాలంలో వేశ్యావృత్తి ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమంగా అమలులో ఉండేది. అశోకుని పాలనా కాలంలో, గుప్తుల యుగంలో, హర్షవర్ధనుడి పాలనా కాలంలో వేశ్యావృత్తి అమలులో ఉండేది. మొగలుల పరిపాలనా కాలంలో, ఆ తరువాత బ్రిటిష్ వారి పాలనా కాలంలో కూడా వేశ్యావృత్తి కొనసాగుతూనే ఉంది. ఈనాడు మన దేశంలో వేశ్యావృత్తిపై ఆధారపడి జీవించే వారెందరో. పెద్ద పెద్ద నగరాలలో, పట్టణాలలో వేశ్యావృత్తిపై ఆధారపడి జీవనాన్ని సాగించేవారు, కాల్ గర్ల్స్ ఎందరో కనిపిస్తారు. ఆధునిక యుగంలో స్త్రీల స్వేచ్ఛ అధికం కావటంతో లైంగిక నిషేధాలు పాటించడం తగ్గిపోవడం, తత్ఫలితంగా వేశ్యావృత్తి విస్తృతి పెరగడం ఏర్పడినాయని కొందరు భావిస్తారు. వేశ్యా గృహాలకు చెందిన ఏజెంట్లు, గ్రామీణ ప్రాంతాల నుండి పేద యువతులను మాయమాటలు చెప్పి మభ్యపెట్టి వేశ్యావృత్తిలోకి ప్రవేశపెడుతూ ఉంటారు. కొన్ని సందర్భాలలో డబ్బు కోసమో, ఇతర లాభాల కోసమో స్వంత భార్యను ఇతర పురుషులకు కామతృప్తిని అందివ్వడానికి తార్చే భర్తలు కూడా మనకు తారసిల్లుతారు.

ఈనాటి సమాజంలో వేశ్యలు, తార్పుడుగాళ్ళకు, మాఫియా నేర ముఠాలకు సంబంధాలు ఏర్పడటం మనందరినీ కలవర పెడుతున్నది. వేశ్యలు, తార్పుడు గాళ్ళు వివిధ నేరాలలో, ముఖ్యంగా మందుల రవాణా (Drug Trafficking), స్మగ్లింగ్, బ్లాక్-మార్కెటింగ్, జూదం వంటి నేరాలలో పాల్గొంటూ ఉంటారు. అంతే కాకుండా చాలా మంది వేశ్యలు అటు మద్యపానానికో, లేక చరస్, హెరాయిన్, కొకైన్ వంటి మాదక ద్రవ్యాలకో బానిసలుగా ఉంటారు. యువతులు తెలిసో, తెలియకో వేశ్యావృత్తిలోకి ప్రవేశిస్తే వారు ఇక తమ స్వేచ్ఛను పొందే అవకాశమే ఉండదు. వారి జీవితం తార్పుడు గాళ్ళు, గూండాల వశమవుతుంది. వేశ్యలు చాలా సందర్భాలలో లైంగిక వ్యాధులకు లోనవుతారు. వారికి తగిన వైద్య సౌకర్యం కూడా అందుబాటులో ఉండదు.

### 6.2.2. కారణాలు :

**6.2.2.1. పారిశ్రామికీకరణ :** భారతదేశంలోని సాంప్రదాయిక విలువల వ్యవస్థలో పారిశ్రామికీకరణ, నగరీకరణల ఫలితంగా ఎన్నో మార్పులు ఏర్పడినాయి. దీనితో బాటుగా ఈనాడు పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాలలో ఉద్యోగాలు చేస్తున్నారు. స్త్రీ పురుషుల మధ్య ఏర్పడిన సాన్నిహిత్యం కొన్ని సందర్భాలలో లైంగిక నేరాలకు దారి తీస్తుంది. ప్రమోషన్ కోసమో, లేదా పై ఆఫీసరు వద్ద నుండి తమకు ఏదైనా లాభం చేకూరుతుందన్న ఆశతోనో కొందరు ఉద్యోగినులు తమ కంటే పై స్థాయిలో ఉన్న పురుష ఉద్యోగులతో వైవాహికేతర సంబంధాలు పెట్టుకుంటారు. పేదరికం కూడా వేశ్యావృత్తికి దారి తీస్తుంది.

**6.2.2.2. మత పరమైన నియంత్రణ తగ్గిపోవడం :** హిందూ వివాహాన్ని ఒక మతపరమైన సంస్కారంగా భావిస్తారు. హిందూ వివాహ చట్టం, 1955 వైవాహికేతర సంబంధాలను నియంత్రిడమేగాక, ఒక భార్య బ్రతికి ఉన్నపుడు రెండవ భార్యను వివాహమాడటాన్ని నిషేదించింది. అయితే ఆధునిక భారతీయ సమాజంలో వివాహానికి సంబంధించిన మత పరమైన నిషేధాలను ఎవరూ అంతగా పట్టించుకోవడం లేదు. వైవాహికేతర, వివాహపూర్వ సంబంధాలు తరచుగా ఏర్పడుతున్నాయి. వివాహానికి పూర్వం స్త్రీ తన కన్యాత్వాన్ని రక్షించుకోవడం, వివాహానంతరం భర్తను కోల్పోయిన విధవలు తమ లైంగిక వాంఛలను అణచివేసుకోవాలన్న నిషేధాలను చాలా మంది ఉల్లంఘిస్తున్నారు. ఆదాయ సంపాదన కోసం కాల్‌గర్ల్స్‌గా పని చేస్తున్న కాలేజీ విద్యార్థినులు నగరాలలో మనకు కనిపిస్తారు.

**6.2.2.3. వైవాహిక సంబంధం సంతృప్తికరంగా లేకపోవడం :** మైథున వాంఛ ఒక జైవిక సహజాతం. ఈ వాంఛను సక్రమ మార్గంలో తీర్చుకోవడానికి ఉద్దేశించిన సంస్థే వివాహం. గతంలో చిన్న వయస్సులోనే వివాహాలు జరిగేవి కాబట్టి వైవాహికేతర పద్ధతులలో లైంగిక వాంఛను తీర్చుకోవడానికి ప్రయత్నాలు చేసేవారు కాదు. అంతేకాక లైంగిక వాంఛ యొక్క తీవ్రత వ్యక్తిని బట్టి మారుతూ

ఉంటుంది. భార్యా భర్తలు తమ తమ జీవిత భాగస్వామితో సంతృప్తి పొందనప్పుడు వేశ్యల సాంగత్యం చేసే అవకాశముంది. భర్త వేశ్యా గృహంతో, భార్య తన బాయ్ ఫ్రెండుతో లైంగిక సంతృప్తి పొందడం కోసం సంబంధాలనేర్పరచుకొంటారు.

**6.2.2.4. వేగంగా ఏర్పడుతున్న సామాజిక పరివర్తన, సామాజిక అవ్యవస్థాపన :** సామాజిక పరివర్తన అతి వేగంగా ఏర్పడుతున్నపుడు సామాజిక అవ్యవస్థాపన ఏర్పడుతుంది. సామాజిక నియంత్రణా ఏజెన్సీలు సక్రమంగా పని చేయలేవు. దీని ఫలితంగా ప్రమాణ రాహిత్యం, పాత్ర సంఘర్షణ, వైవాహిక పరమైన ఇబ్బందులు, ఇంకా ఎన్నో సమాజిక సమస్య లేర్పడతాయి. కుటుంబ సభ్యుల మధ్య సత్సంబంధాల నేర్పరిచే కుటుంబ ప్రమాణాలు సభ్యుల ప్రవర్తనను నియంత్రించలేవు. తత్ఫలితంగా కుటుంబ సభ్యుల మధ్య అసంతృప్తి, తన్యత పెరుగుతాయి. అవ్యవస్థితి కుటుంబంలో వైవాహిక సంతోషం ఉండదు. ఈ స్థితిలో భర్తగాని, భార్యగాని అక్రమ మార్గాలను అనుసరించవచ్చు.

**6.2.2.5. పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలు :** పారిశ్రామికీకరణ, నగరీకరణ ఫలితంగా నగరాలు, పట్టణాల సంఖ్య పెరిగింది. నైపుణ్యం లేని శ్రామికులు జీవనోపాధిని వెతుక్కుంటూ నగరాలకు వలస రావడం కూడా అధికమయింది. అయితే అన్ని వసతులున్న ఇళ్ళకు చెల్లించలేక వీరిలో చాలా మంది గుడిసెలలో, నగరపు పొలిమేరలలో జీవిస్తూ ఉంటారు. ఈ ప్రాంతాలు సాధారణంగా మురికివాడలు, మురికివాడలలోని సామాజిక వాతావరణం న్యాయబద్ధమైన జీవితాన్ని గడపడానికి అనుకూలంగా ఉండదు. జూదమాడటం, వేశ్యావృత్తి, మద్యపాన వ్యసనం, ఇతర నేర కార్యకలాపాలకు మురికివాడలు ఆలవాలాలు. ఈ మురికివాడలలో నివసించే పేదవారు తమ లైంగిక తృప్తి కోసం వేశ్యల వద్దకు వెడతారు. గ్రామీణ ప్రాంతాలలో పేదరికంతో మగ్గుతున్న కుటుంబాల నుంచి వచ్చిన స్త్రీలు ఆదాయాన్ని సంపాదించడానికి సులభమైన మార్గమని వేశ్యావృత్తిని చేపడతారు.

బోంగర్ అనే నేర శాస్త్రవేత్త అనైతిక వాతావరణం, చిన్న వయస్సులో ఉద్యోగం చేయడం, పేదరికం వంటి కారణాల వల్ల స్త్రీలు వేశ్యావృత్తిలోకి ప్రవేశిస్తారని పేర్కొన్నాడు. ఇదే విధంగా వేశ్యావృత్తికి కారణాలుగా పేదరికం, అధిక జనాభా, తక్కువ జీతాలు అనే అంశాలను లీగ్ ఆఫ్ నేషన్స్ అడ్వయిజరీ కమిటీ ఆన్ సోషల్ క్వశ్చన్స్ పేర్కొన్నది.

పైన పేర్కొన్న కారణాలతో బాటు మానసికంగా లోపాలు ఉండటం, మానసిక-ఉద్వేగాత్మక లక్షణాలను కూడా వేశ్యావృత్తికి దారితీసే కారకాలుగా పేర్కొనవచ్చు.

## 6.2.3. ఫలితాలు :

**6.2.3.1. వేశ్యావృత్తి - వైయక్తిక అవ్యవస్థాపన :** భారతదేశం వంటి లైంగిక పక్షపాతవైఖరి గల దేశాలలో వేశ్యావృత్తిని చేపట్టిన స్త్రీలను సమాజం చిన్న చూపు చూడటమే గాక బహిష్కరిస్తుంది. అంతేకాక వేశ్యల సాంగత్యం కోరుకునే పురుషులను అంతగా పట్టించుకోరు. అయితే వేశ్యావృత్తి స్త్రీ, పురుషులరువురిలో వైయక్తిక అవ్యవస్థాపనను ఏర్పరుస్తుంది. మరో విధంగా చూస్తే వైయక్తిక అవ్యవస్థాపన పొందినవారే వేశ్యావృత్తిలో జీవిస్తారనవచ్చు. అవివాహిత వైవాహికేతర సంబంధ ఫలితంగా గర్భవతి అయినట్లయితే ఆమెను వేశ్యగా ముద్రించడం సమాజంలో తరుచుగా జరుగుతూ ఉంటుంది. వేశ్యలు సామాజిక ప్రతిష్ఠ, గౌరవం మొదలయిన వాటిని కోల్పోయి, బ్రతుకును భారంగా గడుపుతూ ఉంటారు. వేశ్యలకు పుట్టిన పిల్లలను కూడా సమాజం చిన్న చూపు చూస్తుంది. వేశ్యా గృహాలలోని బాలికలు కూడా యుక్త వయస్సు రాగానే వేశ్యలుగా జీవిస్తారు. ఇదే విధంగా వేశ్యా గృహాలలోని బాలురు తార్పుడు గాళ్ళుగానో, నేరస్తులుగానో, సమాజ వ్యతిరేక శక్తులుగానో జీవనం సాగిస్తారు.

**6.2.3.2. వేశ్యావృత్తి - కుటుంబ అవ్యవస్థాపన :** వివాహితులైన స్త్రీ గాని, పురుషుడుగాని వేశ్యావృత్తిలో జీవిస్తున్నారని తెలిస్తే వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు వారిని చిన్న చూపు చూస్తారు. కుటుంబ విఘటనకు, భార్య భర్తలు విడాకులు తీసుకోవడానికి ఈ పరిస్థితి దారి తీస్తుంది. ఒక కుటుంబంలోని ఎవరైనా ఒక వ్యక్తి వేశ్యావృత్తిని ఆశ్రయించినట్లు తెలిసినా మొత్తం కుటుంబం విమర్శకు, చిన్న చూపుకు, వైమనస్యానికి లోనవుతుంది. ఒక వేళ ఆ వ్యక్తి కుటుంబ పోషణ బాధ్యత కలవాడైతే ఆ కుటుంబం మొత్తం అవ్యవస్థితమవడమేకాక, వివిధ రకాల సామాజిక - ఆర్థిక, మానసిక సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది.

**6.2.3.3. వేశ్యావృత్తి - సుఖ వ్యాధులు :** ఎయిడ్స్, సిఫిలిస్, గనోరియా వంటి లైంగికంగా సంక్రమించే సుఖ వ్యాధులు వేశ్యా సాంగత్యం వల్ల వ్యాప్తి చెందుతాయి. సిఫిలిస్ వ్యాధి గ్రస్తులు ఊపిరితిత్తులు, ఎముకలు, లివర్, నేత్రాలు, నాడీ వ్యవస్థకు సంబంధించిన వివిధ రుగ్మతలకు గురవుతారు. సిఫిలిస్ ప్రాణాంతకమైన రుగ్మత. సిఫిలిస్ రోగగ్రస్తురాలైన తల్లికి పుట్టిన సంతానం కూడా వివిధ బలహీనతలతో పుడతారు. గనోరియా కూడా వివిధ రుగ్మతలకు కారణమే. గనోరియా రోగులు, కీళ్ళ నొప్పులు, ఎండోకార్డిటిస్ వంటి రోగాలకు గురవుతారు. సాధారణంగా గనోరియా రోగుల సంతానం గ్రుడ్డివారుగా పుడతారు. వీటితో బాటు మరొక ప్రాణాంతకమైన రుగ్మత ఎయిడ్స్ (AIDS - Acquired Immuno Deficiency Syndrome) ఈ వ్యాధి లైంగికంగా HIV (Human Immue Deficiency Virus) సంక్రమించడంతో వస్తుంది. నగరాలలోని వేశ్యలలో చాలా మంది ఎయిడ్స్ బారిన పడినవారే. వీరితో లైంగికంగా పాల్గొన్న వారికి ఎయిడ్స్ వ్యాధి సోకుతుంది.

**6.2.3.4. సమాజంపై వేశ్యావృత్తి ప్రభావం :** వేశ్యావృత్తి వల్ల సంక్రమించే ఎయిడ్స్ వ్యాధి వ్యక్తిని, అతని కుటుంబాన్ని నాశనం చేస్తుంది. సమాజంలోని చాలా మంది వ్యక్తులు ఈ వ్యాధి గ్రస్తులు కావడం సమాజానికి హానికరం. ఈనాడు ఎయిడ్స్ వ్యాధిని రోగగ్రస్తుడైన వ్యక్తికి సంబంధించిన ఆరోగ్య సమస్యగా కాక మొత్తం సమాజాన్ని ప్రభావితం చేసే ఒక సామాజిక - ఆర్థిక - సాంస్కృతిక సమస్యగా పరిగణిస్తున్నారు.

తాము నివసిస్తున్న ప్రాంతంలో వేశ్యా గృహాలున్నట్లయితే యువకులకు వివాహ పూర్వ లైంగిక సంబంధాలు ఎలా ఉంటాయో తెలుసుకోవాలన్న కోరిక కలగడమే గాక వారు వేశ్యల సాంగత్యాన్ని అభిలషిస్తారు. దీని ఫలితంగా వారి భావి జీవితం కుంటుపడుతుంది. ఈనాటికీ సలహా సంఘాలను ఏర్పాటు చేయడం, లైంగిక వ్యాధులను నయం చేసే వైద్యశాలలను స్థాపించడం, వేశ్యలకు పునరావాసం కల్పించడం - ప్రభుత్వానికి తలనొప్పి కల్గించే అంశంగానే ఉంది.

## 6.2.4. నిరోధ పద్ధతులు (Methods of Prevention)

**6.2.4.1. చట్ట పరమైన చర్యలు (Legal Measures) :** వేశ్యా వృత్తి సమాజ ప్రమాణాలు ఉల్లంఘన కాబట్టి దానిని పూర్తిగా నిషేధించవలెనని చాలా మంది న్యాయశాస్త్ర నిపుణులు భావించారు. అయితే ఇట్లాంటి నిషేధం స్వైరిత లైంగిక వాంఛలను పెంచుతుందనే వారు కూడా ఉన్నారు. అందువల్లనే లైంగిక వ్యాపార సమస్యను నియమబద్ధం చేయాలని భావించారు. 1956 సంవత్సరంలో మన పార్లమెంటు సప్రెషన్ ఆఫ్ ఇమ్మోరల్ ట్రాఫిక్ ఆక్ట్ (The Suppression of Immoral Traffic Act) ను రూపొందించింది. 1986 సంవత్సరములో ఈ చట్టాన్ని సవరించి ఇమ్మోరల్ ట్రాఫిక్ ప్రివెన్షన్ చట్టం (Immoral Traffic Prevention Act, 1956) గా పునర్నామకరణం చేసినారు.

స్త్రీలను వారి ఇష్టానికి విరుద్ధంగా వేశ్యావృత్తిలో ప్రవేశపెట్టడాన్ని నిషేధించే ఎన్నో నియమాలు భారతీయ శిక్షా స్మృతి (Indian Penal Code) లో ఉన్నాయి. అనైతిక ప్రయోజనాల కోసం స్త్రీని కాని, బాలికను గాని అపహరించడం నేరమని IPC లోని 366 వ సెక్షన్ పేర్కొంటుంది. 18 సంవత్సరాల లోపు వయస్సు గల బాలికను అపహరించడం కూడా ఈ సెక్షన్ ప్రకారం శిక్షార్హమైన చర్యే. 18 సంవత్సరాల లోపు వయస్సు గల వ్యక్తిని అనైతిక ప్రయోజనాల కోసం కొనడం, అమ్మడం, అద్దెకు ఇవ్వడం వంటి పనులు చట్టరీత్యా నేరాలని భారతీయ శిక్షాస్మృతిలోని 372వ సెక్షన్ పేర్కొంటుంది. వేశ్యను వైద్య పరీక్ష చేయడానికి, రోగగ్రస్తులయిన వేశ్యలను చికిత్స పూర్తయేవరకు అస్పత్రిలో నిర్బంధించడానికి ది కాంటాజియస్ డిసీజెస్ ఆక్ట్ (The Contagious Diseases Act of 1868) అవకాశాన్ని కల్గించింది.

**6.2.4.2. ప్రభావవంతమైన సామాజిక చేయూత వ్యవస్థ (Effective Social Support System) :** భారతదేశంలో వేశ్యావృత్తి సమస్యకు చట్టపరమైన నియమ నిబంధనలు నియంత్రించలేకపోయినాయి. దీనికి గల కారణాలలో చట్టపరమైన నిబంధనలను అమలు పరిచే సామాజిక చేయూత వ్యవస్థ లేకపోవడం ప్రధానమైనదని చెప్పవచ్చు. కుటుంబ సభ్యులు, వైద్యులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు, ప్రజలు అందరూ సమన్వయంతో ప్రయత్నించినపుడే ఈ సమస్యను పరిష్కరించడానికి వీలవుతుంది. అయితే వీరిలో

అంకిత భావంతో పని చేయడం లోపిస్తున్నది. స్వచ్ఛంద సంస్థలు ప్రజలను వేశ్యా వృత్తి వల్ల కలిగే అనర్థాలను వివరించడానికి ప్రయత్నిస్తున్నాయి. దీనితో బాటుగా ఎయిడ్స్ వ్యాధి ప్రజలను కబళించక ముందే గుర్తింపు (Identification), ప్రేరణ (Motivation) సలహా (Counselling), లైంగిక విద్య (Sex-Education), చికిత్స (Treatment), అనంతర సర్వీసుల (After - Care Services), కు సంబంధించిన సాముదాయిక చర్యలను చేపట్టవలసిన అవసరం ఉంది.

## 6.2.5. వేశ్యావృత్తిని ప్రోత్సహించేవారిని కఠినంగా శిక్షించడం :

ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని వేశ్యావృత్తిని ప్రోత్సహించే వారిని చట్టరీత్యా కఠినంగా శిక్షించాలి. వేశ్యా వృత్తిని ప్రోత్సహించే తార్పుడు గాళ్ళు, వేశ్యా గృహాల యజమానులు, పోలీసులు మొదలయిన వారిని గుర్తించటం ప్రజలు తమ బాధ్యతగా గుర్తించడం చాలా అవసరం. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వేశ్యావృత్తి బారిన పడకుండా యువకులను రక్షించాలి.

## 6.2.6. లైంగిక ప్రమాణాలకు సంబంధించిన విద్యనందివ్వడం :

కళాశాలల్లో, ఉన్నత పాఠశాలలో లైంగిక విద్యను బోధించవలసిన అవసరం ఉంది. వైవాహికేతర వేశ్యా సాంగత్యం వల్ల ఏర్పడే వివిధ ఫలితాలను బహుళ దిశా దృక్పథంతో పరిశీలించవలసిన ఉంది. విద్యార్థులకు వేశ్యావృత్తి యొక్క చెడు ఫలితాలను వివరించే పాఠ్యాంశాలను వారి సిలబస్‌లో చేర్చాలి. అంతేకాక అత్యాచారం, స్వలింగ రతి, వివాహం వంటి విషయాలకు సంబంధించిన చట్టాలను విమర్శనాత్మకంగా చర్చించాలి. లైంగిక నియమాలను ఉల్లంఘిస్తే కఠిన శిక్ష విధించడం జరుగుతుందన్న విషయాన్ని విద్యార్థులకు తెలియజేయాలి.

ఎదిగిన పిల్లల ప్రవర్తనను వారి తల్లిదండ్రులు పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకవేళ పిల్లలు లైంగిక నియమాలు ఉల్లంఘిస్తూ ఉంటే, వారి ప్రవర్తనను సక్రమ మార్గంలోకి మార్చడానికి కావలసిన చర్యలను తీసుకోవాలి.

## 6.2.7. పునరావాస కార్యక్రమాలు

**6.2.7.1. ప్రభుత్వ కార్యక్రమాలు :** భారతదేశంలో వేశ్యావృత్తి అనాది నుంచి వస్తున్న ఆచారం. అమాయక బాలికలెందరో బలవంతంగా ఈ వృత్తిలోకి నెట్టబడిన సందర్భాలెన్నో. ఈ అమాయక స్త్రీలను, బాలికలను పునరావాసం, చేయూతనిచ్చే కార్యక్రమాలు ద్వారా అందుకోవలసిన నైతిక బాధ్యత ప్రజలు, ప్రభుత్వానిదే. భారతదేశంలో వేశ్యావృత్తికి గురైన స్త్రీలను రక్షించే వివిధ పునరావాస కేంద్రాలు పని చేస్తున్నాయి. వీటిలో ముఖ్యమైనవి రెస్క్యూ గృహాలు, విజిలెన్స్ గృహాలు, రిమాండ్ గృహాలు, స్త్రీ - సదనాలు, అనాథ శరణాలయాలు, నారీ నికేతన్‌లు, రక్షణ గృహాలు.

అయితే నిధుల కొరత కారణంగా ఈ సంస్థలు లబ్దిదారులకు తగిన సేవలను అందివ్వలేకపోతున్నాయి. వేశ్యా వృత్తి బాధితులకు లాభాన్ని కల్గించడానికి కొన్ని నియతమైన పునరావాస చర్యలను ఈ విధంగా పేర్కొనవచ్చు.

1. సరైన మేరకు చికిత్సా కేంద్రాలను ప్రభుత్వం స్థాపించాలి.
2. ఒక క్రమంలో నిర్ణీత కాల వ్యవధిలో సరైన విత్త సహాయాన్ని అందివ్వడం
3. అంకిత భావంతో అనాథలకు సేవలను అందించే శిక్షణ పొందిన ఉద్యోగులను నియమించడం.
4. ఉపాధి సౌకర్యాలు లభించేలా విద్య, వృత్తి పరమైన శిక్షణను ఇవ్వడం.
5. ప్రజల మనస్సులలో వేశ్యల పట్ల గల చిన్న చూపును తగ్గించాలి.
6. రక్షిత గృహాలలోని వారికి మానసిక పరమైన, సమాజ శాస్త్రీయ, జైవిక చికిత్సా సౌకర్యాలను కల్గించాలి
7. వేశ్యావృత్తి బారి నుండి విడుదల పొందిన వారు సముదాయంతో పునరావాసం పొందడానికి కావలసిన అనంతర సేవలను స్వచ్ఛంద సంస్థలతో కలసి ప్రభుత్వం ఏర్పరచడం.

**6.2.7.2. స్వచ్ఛంద సంస్థల (NGO's) పాత్ర :** వివిధ చికిత్సా కేంద్రాల నుండి విడుదలైన వేశ్యలకు చికిత్సానంతర సేవలనందివ్వడంలో ఎన్జీవోలు ప్రధాన పాత్ర వహిస్తాయి. వేశ్యా వృత్తిలో జీవనం గడిపిన స్త్రీలు జన జీవన స్రవంతిలో మిళితం కావడానికి కావలసిన నైతిక పరమైన అండదండలను ఈ సంస్థలు అందిస్తాయి. ఈ స్వచ్ఛంద సంస్థలు వేశ్యల పట్ల సమాజం చూసే చిన్న చూపును తగ్గించగలవు. వేశ్యల పునరావాస ప్రక్రియలో సాంఘిక, ఆరోగ్య కార్యకర్తలు ప్రధాన పాత్ర వహిస్తారు. స్వచ్ఛంద కార్యకర్తలు గ్రామ పెద్దలు, సముదాయంలోని ప్రముఖ వ్యక్తులైన ఉపాధ్యాయులు, పంచాయితీ సభ్యులకు నచ్చజెప్పడం ద్వారా వేశ్యల పునరావాసానికి తోడ్పడతారు.

## 6.2.8. సారాంశము :

డబ్బు కోసం శరీరాన్ని అమ్ముకునే స్త్రీని వేశ్య అంటారు. పారిశ్రామికీకరణ, మతం యొక్క నియంత్రణ సన్నగిల్లడం, అసంతృప్తికరమైన వైవాహిక సంబంధాలు, సామాజిక అవ్యవస్థాపన, వేగంగా ఏర్పడుతున్న సామాజిక పరివర్తన, పేదరికం మొదలైన కారణాలు వేశ్యా వృత్తికి కారణాలు. వేశ్యావృత్తి ఫలితాలలో వైయక్తిక అవ్యవస్థాపన, కుటుంబ అవ్యవస్థాపన, లైంగిక వ్యాధులు ముఖ్యమైనవి. సప్రెషన్ ఆఫ్ ఇమ్మోరల్ ట్రాఫిక్ చట్టం, 1956 వేశ్యావృత్తిని నిర్మూలించడానికి తీసుకున్న చట్టపరమైన చర్య. భారతీయ శిక్షాస్మృతిలో కూడా దీనిని నిరోధించడానికి కొన్ని నియమాలున్నాయి.

## 6.2.9. నమూనా ప్రశ్నలు :

1. భారతదేశంలో వేశ్యావృత్తి సమస్యను విమర్శనాత్మకముగా పరీక్షించి, దానిని నియంత్రించడానికి, నిరోధించడానికి కొన్ని చర్యలను సూచించుము
2. వేశ్యావృత్తికి గల కారణాలను వివరించి, సమాజం, కుటుంబాలపై దాని ఫలితాలను వివరింపుము
3. వేశ్యావృత్తికి గల కారణాలను, ప్రభావవంతమైన పునరావాస కార్యక్రమాలను పేర్కొనుము.

## 6.2.10. చదువదగిన గ్రంథాలు :


1. Ram Ahuja : Social Problems in India
2. Ram Ahuja : Sociology of Youth Sub-Culture
3. Leelamma Devasia & V.V. Devasia : Female Criminals and Female Victims
4. Gupta, J.L. : Challenges to the Fair Sex
5. Pal, B.K. : Problems and Concern's of Indian Women.

**పాఠం - 6.3**

# మాదక ద్రవ్యాల వ్యసనం

# (DRUG ADDICTION)

## 6.3.0. లక్ష్యం :

మందుల వ్యసనం యొక్క అర్థాన్ని వివరించడం, మందుల వ్యసనానికి బానిసలైన వారి లక్షణాలను, మందుల వ్యసనానికి సంబంధించిన సిద్ధాంతాలను దానికి గల కారణాలను, నిరోధాత్మక, పునరావాస కార్యక్రమాలను వివరించడం ఈ పాఠం యొక్క లక్ష్యం.

## విషయసూచిక :


6.3.1. ఉపోద్ఘాతము

6.3.2. మాదక ద్రవ్యాలు మందుల ట్రాఫికింగ్

6.3.3. మందుల వ్యసనానికి కారణాలు

6.3.4. మందుల వ్యసనపు కారణాలను తెలిపే సిద్ధాంతాలు

6.3.5. భారతదేశంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం

6.3.6. మాదక ద్రవ్యాల వ్యసనాన్ని తగ్గించడానికి చేపట్టిన కార్యక్రమాలు

6.3.7. తల్లిదండ్రుల పాత్ర

6.3.8. తుదిపలుకు

6.3.9. సారాంశము

6.3.10. కఠిన పదాలు

6.3.11. చదువదగిన గ్రంథాలు


## 6.3.1. ఉపోద్ఘాతము :

ఈనాడు మానవ జాతి మనుగడకే ముప్పు కలిగించేటంతగా మందుల వ్యసనం పెరిగిపోయింది. మందుల వ్యసనాన్ని జీవితాన్ని నాశనం చేసుకోవడంగా పేర్కొనవచ్చు. చాలా పాశ్చాత్య దేశాలలో మందుల వ్యసనాన్ని ప్రధాన సామాజిక సమస్యగా పరిగణిస్తారు. గత రెండు దశాబ్దాలుగా మన దేశంలో మందుల వ్యసనం ప్రధానమైన సామాజిక సమస్యగా ఏర్పడింది. మన దేశం కేవలం మందుల వ్యాపారానికి కేంద్రంగా ఏర్పడటమే గాక, దేశంలో మందుల వ్యసనానికి బానిసలయిన వారి సంఖ్య కూడా పెరిగింది. నిమ్న ఆదాయ వర్గాలవారే కాక ఉన్నత, మధ్య వర్గాల యువత కూడా ఈ వ్యసనానికి లోనయినారు.

'మందు'ను ఏదైనా రుగ్మతను నయం చేయడానికో, రోగ నిర్ణయం చేయడానికో లేదా ఆ రుగ్మతను నిరోధించడానికో ఉపయోగించే పదార్థంగా నిర్వచించవచ్చు. మందును తీసుకున్న వారి శారీరక స్థితిని లేదా రుగ్మత స్థితిని తెలుసుకోవడానికి ఉపయోగించే పదార్థం లేదా ఉత్పత్తిని 'మందు' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచించింది. ఏదైనా మందును వైద్య పరమైన అవసరాల కోసం కాక, శారీరక, మానసిక

బలహీనతలను కల్గించే విధంగా ఉపయోగించడాన్ని 'మందుల దుర్వినియోగం' (Drug Abuse) అని నిర్వచించవచ్చు. చట్టబద్ధమైన మందుని దుర్వినియోగం చేయడం, లేదా చట్ట విర్ధుంగా తయారైన మందుని ఉపయోగించడమే 'మందుల దుర్వినియోగం'. దీని వల్ల వ్యక్తులకు శారీరకంగా, మానసికంగా చెడు కలుగుతుంది. మందుల దుర్వినియోగానికి ఉదాహరణగా గంజాయి పొగ పీల్చడం, హెరాయిన్, క్రోనిన్, ఎల్.ఎస్.డి వంటి మందులను తీసుకోవడం, మార్ఫిన్ ఇంజక్షన్‌లను తీసుకోవడం, ఆల్కహాలు త్రాగడం మొదలయిన వాటిని పేర్కొనవచ్చు.

వైద్య పర్యవేక్షణ లేకుండా మందులు తీసుకుంటూ, మందులు తీసుకోకపోతే శారీరకంగా, మానసికంగా తీరని వేదనను అనుభవించే వ్యక్తిని మందుల వ్యసనానికి బానిస (Addict) అని నిర్వచించవచ్చు. 'మాదక ద్రవ్యాలపై ఆధారపడటం' (Drug Dependence) అంటే మాదక ద్రవ్యంగా ఒక మందును తరచుగా, అలవాటుగా ఉపూయోగించడం. ఈ 'ఆధారపడటం' మానసికంగా ఉండవచ్చు లేదా శారీరకంగా ఉండవచ్చు. ఒకే మందును మళ్ళీమళ్ళీ వాడినట్లయితే వ్యక్తి దానికి అలవాటు పడతాడు. అంతేకాక, ఆ మందును ఉపయోగించడం మానేస్తే బాధకు లేదా రుగ్మతకు గురవుతాడు. ఈ రకమైన స్థితిని 'శారీరకంగా ఆధారపడటం'గా వివరించవచ్చు. రోజూ మాదక ద్రవ్యాన్ని ఉపయోగించే వ్యక్తి క్రమంగా ప్రతిరోజూ మందు మోతాదును పెంచకపోతే సంతృప్తి పొందలేడు.

## 6.3.2. మాదక ద్రవ్యాలు, మందుల ట్రాఫికింగ్ (Drug Trafficking)

మందుల వ్యసనం యొక్క ప్రధాన లక్షణాలివి :

1. మందు / మాదక ద్రవ్యాన్ని ఏదో విధంగా తీసుకోవాలన్న ప్రబలమైన వాంఛ ;
2. మోతాదును పెంచే ధోరణి ;
3. మందు ప్రభావంపై శారీరకంగా, మానసికంగా ఆధారపడటం,
4. వ్యక్తికి, సమాజానికి హానికారకమైన ప్రభావం ఉండటం.

## 6.3.3. మందుల వ్యసనానికి కారణాలు

మందుల దుర్వినియోగం, మాదక ద్రవ్యాల వ్యసనానికి వివిధ కారణాలున్నాయి. ఈ కారణాలను స్థూలంగా నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు.

1. **మానసిక కారణాలు :** ఉదాహరణకు తన్యతను తగ్గించడం, డిప్రెషన్‌నుంచి విముక్తులవడం, నవ్యోత్సాహాన్ని పొందడం, ఆత్మ విశ్వాసాన్ని పెంచుకోవడం, ఊహాశక్తిని మరింతగా పెంచుకోవడం కోసం మాదక ద్రవ్యాలను ఆశ్రయించడం
2. **సామాజిక కారణాలు :** స్నేహితుల చేత గుర్తింపు పొందడం, సామాజిక విలువలను ఎదిరించడం, సామాజిక అనుభవాలను సుగమం చేసుకోవడం.
3. **శారీరక కారణాలు :** మెలకువతో ఉండటం, లైంగికానుభవాన్ని సంతృప్తికరంగా పొందడం, నిద్రపట్టడం, నొప్పి నుండి ఉపశమనం.
4. **ఇతర కారణాలు :** అధ్యయనంలో మెరగుదల, మతపరమైన ఆలోచన పెరగడం, ఆత్మజ్ఞానం కలగడం, వైయక్తిక సమస్యల పరిష్కారం.

కొందరు వ్యక్తులు పేదరికం, నిరుద్యోగిత, న్యాయబద్ధమైన ఆశలు, కోరికలు నెరవేరకపోవడం, సామాజిక అన్యాయం, అసమానతలు, లంచగొండితనం, ఆశ్రిత జన పక్షపాతం వంటి సమస్యలకు గురవడం వల్ల మాదక ద్రవ్యాలకు బానిసలవుతారు. అంతేకాక మన దేశంలో మందులు, మాదక ద్రవ్యాలు సులువుగా లభ్యమవడం కూడా ఈ సమస్యకు కారణమని పేర్కొనవచ్చు. మందుల వ్యసనానికి లోనయ్యేవారు తరుచుగా

1. పురుషునిగా అధికారం వహించడంలో సమస్యలనెదుర్కొనేవారు
2. డిప్రెషన్, అపజయాన్ని ఎదుర్కోలేకపోవడం, ఎందుకూ పనికిరాని వారమని భావించడం వంటి మానసిక స్థితి కలవారు.
3. అతి త్వరగా అసహనాన్ని పొందేవారు
4. ప్రకర్షణలు, తన్యతలు సహించరానివని భావించేవారు.

గత రెండు దశాబ్దాలుగా భారతదేశంలో జరిపిన అధ్యయనాలు కొన్ని వాస్తవాలను వెలుగులోకి తెచ్చినాయి. వీటిలో ముఖ్యమైనవి 'మందుల దుర్వినియోగం' నేర్చుకున్న ప్రవర్తన - వ్యక్తులు తమ సమ వయస్సులు, పరిచయస్తులు, కుటుంబ సభ్యుల నుంచి మాదక ద్రవ్యాలు, మందుల దుర్వినియోగాన్ని అలవరచుకుంటారు. మందుల వ్యసనపరుల కుటుంబ సంబంధాలు ప్రేమ రహితంగా, అసాధారణంగా ఉంటాయి.

## 6.3.4. మందుల వ్యసనపు కారణాలను తెలిపే సిద్ధాంతాలు :

మందుల వ్యసనపు కారణాలను తెలిపే సిద్ధాంతాలను స్థూలంగా నాలుగు రకాలుగా వర్గీకరించి పరిశీలించవచ్చు. ఇవి : శారీరక, మానసిక, సామాజిక - మనోవిజ్ఞానపరమైన, సమాజశాస్త్రీయ సిద్ధాంతాలు.

**1. శారీరక సిద్ధాంతం (Physiological Theory) :** ఈ సిద్ధాంతాన్ని రూపొందించిన వారిలో మోర్డోన్స్ (Mordones), స్కిల్ వర్త్ (Skilworth), రాండాల్ఫ్ (Randolph),, నిమురిచ్ (Nimurich) ముఖ్యమైనవారు. ఈ సిద్ధాంతం ప్రకారం వ్యక్తులు శారీరక అవసరాల కోసం మందుల వ్యసనానికి లోనవుతారు.

**2) మనో విజ్ఞాన శాస్త్ర సిద్ధాంతం (Psychological Theory) :** మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు మూర్తిమత్వ సిద్ధాంతం, సత్తా సిద్ధాంతం, ఆత్మగ్లాని సిద్ధాంతాల ఆధారంగా మందుల దుర్వినియోగం, మాదక ద్రవ్యాలపై ఆధారపడటం అనే అంశాలను వివరిస్తారు.

**ఎ) రీ ఇన్ఫోర్స్‌మెంట్ సిద్ధాంతం (Reinforcement Theory)** : అబ్రహాం విల్కర్ (Abraham Wilker) అభిప్రాయం ప్రకారం మాదక ద్రవ్యాన్ని తీసుకోవడం వల్ల కలిగే సంతోషాన్ని తరుచుగా పొందడం కోసం వ్యక్తులు మందుల వ్యసనానికి లోనవుతారు.

**బి) మూర్తిమత్వ సిద్ధాంతం (Personality Theory)** : కొన్ని మానసిక అవసరాలు తీర్చుకోవడం కోసం, లేదా కొన్ని రకాల మానసిక లోపాలను కప్పి పుచ్చుకోవడం కోసం వ్యక్తులు మాదక ద్రవ్యాలను ఆశ్రయిస్తారని ఈ సిద్ధాంతం పేర్కొంటుంది.

**సి) సత్తా సిద్ధాంతం (Power Theory)** : సత్తా సిద్ధాంతాన్ని మెక్ క్లెలాండ్ (Mc Clelland) ప్రతిపాదించినాడు. వ్యక్తి తన అవసరాలను ప్రదర్శించడం కోసం మందుల (ఆల్కహాల్) దుర్వినియోగానికి పాల్పడతారని మెక్‌క్లెలాండ్ భావించినారు. కొద్ది మోతాదులో, అప్పుడప్పుడూ మద్యం తీసుకునే వ్యక్తి మద్యం తీసుకున్నప్పుడు తన సామాజిక సత్తా పెరిగిందని భావిస్తే, త్రాగుబోతు మద్యపానం ఫలితంగా తన వైయక్తిక సత్తా పెరుగుతుందని భావిస్తాడు.

**డి) ఆత్మగ్లాని సిద్ధాంతాలు (Weakend - Self Theory)** : ఆధునిక జీవన పరిస్థితులకు భయపడే వ్యక్తులు, తమకు రక్షణ లేదని భావించి మందుల వ్యసనానికి బానిసలవుతారని ఈ సిద్ధాంత కర్త పీలే (Peele) పేర్కొన్నాడు.

**3) సామాజిక - మనో విజ్ఞాన పరమైన లేబిలింగ్ సిద్ధాంతం (Socio - Psychological Labelling Theory) :** ఈ సిద్ధాంతాన్ని రూపొందించిన బేకర్ (Becker), ఎరిక్‌సన్ (Erickson) లు వ్యక్తిని సమాజం త్రాగుబోతు, మాదక ద్రవ్యాల బానిస అని పిలవడంతో త్రాగుబోతుగా, మాదక ద్రవ్యాలపై ఆధారపడే వ్యక్తిగా మారతాడు.

అయితే ఈ సిద్ధాంతం త్రాగుబోతు, మాదక ద్రవ్యాల బానిసగా మారకముందు వ్యక్తి మాదక ప్రవర్తనకు ఎట్లా అలవాటు పడతాడో వివరించదు.

**4) సమాజ శాస్త్రీయ సిద్ధాంతం (Sociological Theory)** : సమాజ శాస్త్రీయ సిద్ధాంతం ప్రకారం సామాజిక వాతావరణం వ్యక్తులను మాదక ద్రవ్యాలకు అలవాటు పడేలా చేస్తుంది. మాదక ద్రవ్యాలను తీసుకోవడం వ్యక్తికి అతని తోటి వ్యక్తుల ద్వారా ముఖ్యంగా సన్నిహిత సమూహాలలోని వ్యక్తుల ద్వారా అలవడుతుందని సదర్లాండ్ ప్రతిపాదించిన భేదాత్మక సంఘీభావ సిద్ధాంతం (Differential Association Theory) సూచిస్తుంది. లక్ష్యాలకు, సాధనాలకు మధ్యగల అంతరం వ్యక్తిలో తన్యతను పెంచుతుందని మర్టన్ పేర్కొన్నాడు. సక్రమమైన సాధనాల ద్వారా లక్ష్యాలను సాధించలేని వ్యక్తి నిస్పృహకు గురవుతాడు. ఇట్లాంటి స్థితిలో అతడు మాదక ద్రవ్యాలను ఉపయోగించడానికి అలవాటు పడతాడు. అల్బర్ట్ కోహెన్ (Albert Cohen) ప్రతిపాదించిన ఉప సంస్కృతి సిద్ధాంతం (Sub culture theory) ప్రకారం వయోజనుల ఉప సంస్కృతి విలువల మధ్య ఏర్పడే ఘర్షణే మాదక ద్రవ్యాలపై ఆధారం అనే సమస్యకు కారణం. సామాజిక అంగీకార సిద్ధాంతం ప్రకారం వ్యక్తికి, సమాజానికి మధ్య సామాజిక బంధం బలహీనమవడం వల్ల మందుల వ్యసనం ఏర్పడుతుంది.

## 6.3.5. భారతదేశంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం :

దేశం మొత్తంలో ఎందరు మాదక ద్రవ్యాలకు బానిసలయ్యారన్న వివరాలు భారత ప్రభుత్వ సంక్షేమ మంత్రిత్వ శాఖ వద్ద లేనప్పటికీ, 1989 సంవత్సరములో 33 నగరాలలోని మాదకద్రవ్యాల దుర్వినియోగం, మాదక ద్రవ్యాల వ్యసనపరులు, మందుల వ్యసనపు నిరోధ సర్వీసులను అంచనా వేయడం కోసం ఈ శాఖ ఒక అధ్యయనాన్ని చేపట్టింది. ఈ అధ్యయనం మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేసే వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించింది.

ఈ అధ్యయనం ప్రకారం ముంబాయి నగరంలో 1988 సంవత్సరానికి 1,54,880 మంది మాదక ద్రవ్యాల వ్యసనపరులున్నారు. అమృతసర్‌లో మొత్తం జనాభా 7.8 లక్షలయితే, ఒక లక్షమందిలో 1,584 మంది ఈ వ్యసనానికి లోనయినవారే. ఢిల్లీ నగరంలో వీరి సంఖ్య 5,000. దిమాపూర్‌లోని జనాభాలో 10 శాతం హెరాయిన్, గంజాయి, ఛరస్, భయ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడినవారు. భువనేశ్వర్‌లో వీరి సంఖ్య మొత్తం జనాభాలో 20 శాతం. జోధ్‌పూర్ నల్లమందును తయారుచేసే నగరం. ఈ నగరంలో 10,000 నుంచి 50,000 మంది, అంటే 2 శాతం మాదక ద్రవ్యాల వ్యసనపరులు. కాన్పూరులో వీరి సంఖ్య 34,768. వీరిలో చాలా మంది హెరాయిన్, బ్రౌన్ సుగర్‌లను ఉపయోగిస్తారు. మద్రాసులో గంజాయి, బ్రౌన్ సుగర్ ప్రధానంగా ఉపయోగించే మాదక ద్రవ్యాలు.

## 6.3.6. మాదక ద్రవ్యాల వ్యసనాన్ని తగ్గించడానికి చేపట్టిన కార్యక్రమాలు :

మాదక ద్రవ్యాల వ్యసనాన్ని తగ్గించడానికి సంక్షేమ మంత్రిత్వ శాఖ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో కొన్ని సందేశాలను తయారుచేసింది. ఇది 'మాదక ద్రవ్యాలు వద్దు, జీవితం ముద్దు', "డ్రగ్ అబ్యూజ్ ఈజ్ లైఫ్ అబ్యూజ్", "స్వేచ్ఛగా జీవించండి". (Bron free, live fee)

1. మాదక ద్రవ్యాల వ్యసనాన్ని తగ్గించడానికై 1985 సంవత్సరములో "నార్కోటిక్ డ్రగ్స్ అంగ్ సైక్రోటోపిక్ సబ్‌స్టన్సెస్ చట్టాన్ని" అమలు పరిచినారు. ఈ చట్టానికి 1987 సంవత్సరములో చేసిన సవరణ ప్రకారం ఈ చట్టం ప్రకారం శిక్షార్హులైన వ్యక్తులకు ప్రథమ తప్పిదానికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 2 లక్షల రూపాయల జరిమానా విధించవచ్చు. తిరిగి అదే నేరాన్ని చేస్తే శిక్షాకాల పరిమితి 30 సంవత్సరాలకు, 3 లక్షల రూపాయల వరకు జరిమానా విధించవచ్చు.

చట్ట విరుద్ధంగా కొద్ది మోతాదులో మాదక ద్రవ్యాన్ని ఎవరైనా వ్యక్తి తన దగ్గర పెట్టుకున్నా ఈ చట్టం అతనిని శిక్షిస్తుంది. ఈ చట్టం ప్రకారం మాదక ద్రవ్యాల వ్యసనపరులను గుర్తించడం, చికిత్స, విద్య, అనంతర సేవలు, పునరావాసం, సామాజిక గుర్తింపు వంటి సేవలనందించే సంస్థలను ప్రభుత్వం స్థాపించాలి. ఈ నియమాలను ఖచ్చితంగా అమలు పరచడం ద్వారా మందుల వ్యసనాన్ని తగ్గించవచ్చు.

2. మందుల దుర్వినియోగంపై నాలుగంశాల చర్యా ప్రణాళికను భారత ప్రభుత్వ సంక్షేమ మంత్రిత్వ శాఖ తయారుచేసింది. ఈ ప్రణాళికలోని అంశాలు : 1) గుర్తించడం, ప్రేరణ, కౌన్సిలింగ్, చికిత్స,అనంతర సేవలకు సంబంధించిన సాముదాయిక చర్య, 2) మాదక ద్రవ్యాల దుర్వినియోగం వల్ల ఏర్పడే ఫలితాలను అందరికీ తెలియజేయడం. 3) సేవలనందించేవారికి శిక్షణ నివ్వడం, 4) ఈ కార్యక్రమాల అమలు కోసం స్వచ్ఛంద సంస్థలతో కలసి పనిచేయడం; డీ - అడిక్షన్ కార్యక్రమాల కోసం స్వచ్ఛంద సంస్థలకు విత్త సహాయం చేయడం.

3. వివిధ నగరాలలో స్వచ్ఛంద సంస్థలు కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినాయి. ఈ కేంద్రాలు వివిధ చికిత్సా పద్ధతులగు సమాచార సేకరణ, పునరావాస ఏజెన్సీలతో సమన్వయం, దత్తాంశ సేకరణ, వైయక్తిక, సమూహ చికిత్స ద్వారా మానసిక స్థైర్యాన్ని కల్గించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తాయి.

4. ప్రజలకు తెలియజేయడం, నిరోధ విద్య (Public Awareness and Prevention Education) : మాదక ద్రవ్యాల వ్యసనపు దుష్పలితాలను తెలియజేయడం కోసం టెలివిజన్, రేడియో, ఫిల్మ్ షోలు, వీధి నాటకాలు, ఊరేగింపుల వంటి వివిధ సాధనాలను ఉపయోగించుకోవాలి. విద్యా సంస్థలలో సామాజిక - సాంస్కృతిక కార్యక్రమాలను, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించవచ్చు.

5. సముదాయ స్థాయిలో డీ-అడిక్షన్ క్యాంపులను ఏర్పాటు చేయడం : స్వచ్ఛంద సంస్థల సహాయంతో వ్యసనపరులు నివసించే సముదాయాలలోనే డీ-అడిక్షన్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నారు. దీని ఫలితంగా సముదాయం, కుటుంబ సభ్యుల సహకారంతో వ్యసన పరులను సక్రమ మార్గంలోకి తీసుకుని రావడానికి అవకాశముంటుంది.

6. మాదక ద్రవ్యాలను చట్ట విరుద్ధంగా అమ్మే వారితో చేతులు కలిపే పోలీసు సిబ్బంది, ఇతర ఉద్యోగులను కఠినంగా శిక్షించడం : చట్టాన్ని అమలు పరిచే యంత్రాంగం, చట్టంలోని వివిధ నియమాలను కఠినంగా అమలు పరచాలి, నియమాల ఉల్లంఘనను కఠినంగా శిక్షించాలి.

## 6.3.7. తల్లిదండ్రుల పాత్ర (Role of Parents) :

మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని తగ్గించడంలో తల్లిదండ్రులు ఈ అంశాలలో ప్రధాన పాత్ర వహిస్తారు.

1. పిల్లల సమస్యలను ఓపికతో తెలుసుకుని, సమస్యనెలా ఎదుర్కోవాలో నేర్పించడం,
2. పిల్లల ఇష్టాయిష్టాలను తెలుసుకోవడం, వారి స్నేహితులెవరో తెలుసుకోవడం
3. ఆల్కహాలు, మాదక ద్రవ్యాలు వంటివి ఏవీ తీసుకోకుండా పిల్లలకు ఒక ఉదాహరణగా నిలవడం
4. ఇంట్లోని మాదక ద్రవ్యాలు ఎక్కడున్నాయో, ఎవరు, ఎట్లా ఉపయోగిస్తున్నారన్న విషయాన్ని గమనించడం.
5. మాదక ద్రవ్యాల గురించి తెలుసుకోవడం

## 6.3.8. తుదిపలుకు (Conclusion) :

మానవజాతి మనుగడకు మాదకద్రవ్యాల వ్యసనం హానికారి. ఈ వ్యసనానికి లోనయిన వారిని తిరిగి మామూలు మనుషులను చేయడంలో కుటుంబం, స్వచ్ఛంద సంస్థలు ప్రధాన పాత్ర వహిస్తాయి. ఈ సమస్యను తగ్గించడానికి చేపట్టిన వివిధ చర్యలలో ప్రతి సంవత్సరం జూన్, 26వ తేదీని "ఇంటర్నేషనల్ డే అగైనెస్ట్ డ్రగ్ అబ్యూజ్ అండ్ ఇలిసిట్ ట్రాఫికింగ్" (International Day Against - Drug Abuse and Illicit - Trafficking) ప్రధానమైనవి. ఈ సమస్యను నిరోధించడానికి ఎన్నో చట్టాలు, ఏజెన్సీలు ఉన్నప్పటికీ మనమందరం కలసికట్టుగా పని చేసినప్పుడే ఆ ప్రయత్నాలు విజయవంతమౌతాయి.

## 6.3.9. సారాంశము :

మాదక ద్రవ్యాలు దుర్వినియోగం ఒక ప్రధాన సామాజిక సమస్య. ఈ దృగ్విషయంలోని మౌలిక భావనలు మాదక ద్రవ్యాల దుర్వినియోగం, మాదక ద్రవ్యాలపై ఆధారపడటం, మాదక ద్రవ్యాల వ్యసనం. మందుల వ్యసనానికి వివిధ సామాజిక, మానసిక, శారీరక కారణాలు దారి తీస్తాయి. దీనికి సంబంధించిన సిద్ధాంతాలను శారీరక, మానసిక, సామాజిక మనో విజ్ఞాన, సమాజ శాస్త్రీయ సిద్ధాంతాలుగా వివరించవచ్చు.

## 6.3.10. కఠిన పదాలు :

మాదక ద్రవ్యాలు (Drugs)

మాదక ద్రవ్యాల దుర్వినియోగం (Drug Abese)

మాదక ద్రవ్యాలపై ఆధారపడటం (Drug Dependence)

అబెరెంట్ ప్రవర్తన (Aberrant - behaviour)

## 6.3.11. చదువదగిన గ్రంథాలు :


| | | | |
|---|---|---|---|
| 1. | Social Problems in India 2nd Edition , 1997 | : | Ram Ahuja |
| 2. | Indian Social Problems Vol I Social Disorganisation | : | G.K. Madan |
| 3. | The Traffic in Narcotics and Drug Addiction (1990) | : | S.K. Ghosh |
| 4. | Drug Abuse in India, Report of the Export Committe, 1977 | : | Ministry of Health and Family Welfare, New Delhi. |
| 5. | Drug Addiction with special reference to India, 1955 | : | R.N. Chopra and I.C. Chopra |

## పాఠం - 6.4

# సామాజిక విపత్తు, నిర్వాసితత్వం

## (Social Disaster and Displacement)

### 6.4.0. లక్ష్యం :

సామాజిక, విపత్తులకు దారితీసే కారణాలను, పునరావాస కార్యక్రమాలను వివరించడమే ఈ పాఠం యొక్క ఉద్దేశ్యం

### విషయసూచిక :


6.4.1. ఉపోద్ఘాతము

6.4.2. సామాజిక విపత్తు, నిర్వాసితత్వం

6.4.3. పునరావాస కార్యక్రమాలు

6.4.4. కఠిన పదాలు

6.4.5. నమూనా ప్రశ్నలు

6.4.6. చదువదగిన గ్రంథాలు


### 6.4.1. ఉపోద్ఘాతము :

ఇటీవలి కాలంలో భారతదేశంలో ప్రాకృతిక విపత్తులు, మానవకృత విపత్తులు అతి సాధారణమైన విషయాలయినాయి. ప్రాకృతిక విపత్తు తక్షణమైనది, ముందుగా ఊహించడానికి వీలులేనిది. కాలుష్యం, వాతావరణంలో ఓజోను పొర క్షీణించడం, వడ గాడ్పులు, చలి గాడ్పులు, మంచు పర్వతాలు కూలిపోవడం, వరదలు, భూకంపాలు, ఉప్పెనలు, తుఫానులు, కరువు కాటకాలు, మొదలయినవన్నీ ప్రాకృతిక విపత్తుల కోవలోకి చేరినవే. ప్రజలు బాధ్యతా రహితంగా ప్రవర్తించడం ఫలితంగా, రైలు ప్రమాదాలు, విమాన ప్రమాదాలు, బస్సు ప్రమాదాలు వంటి విపత్తులేర్పడతాయి. సినిమాహాళ్ళలో, మురికి వాడలలో, జన్మ సమ్మర్దం అధికంగా గల ప్రాంతాలలో సంభవించే అగ్ని ప్రమాదాలు కూడా ఈ కోవకు చెందినవే. కొద్ది మంది వ్యక్తుల బాధ్యతారహిత ప్రవర్తన ఫలితంగా ఎందరో అమాయకులు బలైన "భోపాల్ గ్యాస్ దుర్ఘటన" వంటి ప్రమాదాలు ఏర్పడతాయి.

### 6.4.2. సామాజిక విపత్తు, నిర్వాసితత్వం (Social Disaster and Displacement)

ఏ సామాజిక విపత్తు అయినా, దాని నష్టాన్ని సాధారణంగా భౌగోళిక ప్రదేశంలో ఎంత మేరకు నష్టాన్ని కలిగించిందో తెలుసుకోవడం ద్వారా ఆ విపత్తు తీవ్రతను విశ్లేషిస్తారు. విపత్తు తీవ్రమైనదైతే లేదా చాలా కాలం కొనసాగితే ఆ ప్రదేశంలో నివసించే వారు తాత్కాలికంగా గాని, శాశ్వతంగా గాని తమ నివాసాలను కోల్పోయి నిర్వాసితులవుతారు. ఇటీవల కొందరు పరిశోధకులు డార్జిలింగ్‌కు దగ్గరలో గల కొండ చరియలు విరిగిపడటానికి అనుకూలంగా ఉన్న ప్రదేశాన్ని అధ్యయనం చేసినారు. వీరి అధ్యయనం ప్రకారం ప్రణాళికారహితమైన, అవ్యవస్థితమైన నగరీకరణ ఫలితంగా ఈ ప్రాంతంలో ప్రాకృతిక విపత్తు సంభవించే అవకాశాలు పెరిగినాయి. ఈ అభిప్రాయాన్నే జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా యొక్క మాజీ డైరెక్టరు శ్రీ డా. అశిష్ ఘోష్ కూడా బలపరిచినారు.

సామాజిక విపత్తు మూలంగా నిర్వాసితులయిన ప్రజలకు పునరావాసం కల్గించడం, సహాయాన్ని అందివ్వడం అంత సులువైన పనికాదు. ప్రాకృతిక, మానవకృత విపత్తుల ఫలితంగా ఎందరో ప్రజలు నిర్వాసితులై తాత్కాలికంగా పునరావాస కేంద్రాలలోనో లేదా శాశ్వతంగా నూతన సెటిల్మెంట్ కాలనీలలోనో జీవిస్తూ ఉంటారు. ప్రధాన ఆనకట్టల నిర్మాణం ఫలితంగానో, గనుల త్రవ్వకం ఫలితంగానో నిర్వాసితులైన వ్యక్తులనెందరినో మనం రోజూ చూస్తూనే ఉంటాం. ప్రభుత్వం వీరికి చెల్లించే నష్ట పరిహారం వారు పొందిన నష్టాన్ని పూడ్చేలా ఉండదు.

సమస్య స్వభావం, తీరును బట్టి సామాజిక విపత్తు కారణాలు మారుతూ ఉంటాయి. ప్రధానమైన ప్రాకృతిక, మానవకృత విపత్తుల కారణాలను తెలుసుకుందాం.

**తుఫానులు (Cyclones) :** సౌరాష్ట్రలోని ఖాండ్లా రేవు పట్టణం, సమీప ప్రాంతాలలో ఏర్పడిన తుఫాను ఫలితంగా ఎన్నో వేల మంది ప్రాణాలు కోల్పోయారు. కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. 1999 సంవత్సరంలో అక్టోబరు నెలలో ఒరిస్సాలో సంభవించిన ఉప్పెన ఫలితంగా పదివేల మంది చనిపోయారు. లక్షల మంది నిర్వాసితులైనారు. ప్రతి ఏడాది సంభవించే తుఫానుల ఫలితంగా వ్యవసాయిక పంటలు, ఇతర ఆస్తి ధ్వంసమవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థవంతమైన విపత్తును ఎదుర్కొనే వ్యవస్థను ఏర్పరచకపోవడంతో రక్షణ కార్యక్రమాలు సరైన సమయంలో ప్రారంభమవడంలేదు. కొన్ని సందర్భాలలో విపత్తు సంభవించిన తర్వాత కొన్ని వారాల వరకు సహాయ కార్యక్రమాలేవీ నిర్వాసితులకు అందుబాటులోకి రావు. విపత్తుల ఫలితంగా కలరా, జ్వరాలు, జలుబు, దగ్గు వంటి రుగ్మతలు వ్యాపించడంతో నిర్వాసితులు మరింత ఇక్కట్లకు గురవుతారు.

తుఫానులకు కారణం వాతావరణంలో అల్ప పీడనం ఏర్పడటం, అతి వేగంతో గాడ్పులు వీచడం, భారీ వర్షాలు కురవడం.

**భూకంపం (Earth Quake) :** ఉత్తర ప్రదేశ్‌లోని ఉత్తర కాశీ, మహారాష్ట్రలోని లాతూర్‌లో సంభవించిన భూకంపాలు ఎన్నో వేల మంది నిర్వాసితులను చేయడమే కాక ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలిగించినాయి. భుజ్‌లో ఏర్పడిన భూకంపం కూడా ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలిగించింది. భూకంపాలు రావడానికి అవకాశమున్న ప్రదేశాలలో భూకంపాల తీవ్రతను ఊహించడం కోసం ఎన్నో గణాంక పద్ధతులున్నాయి. అంతేకాక శాస్త్రజ్ఞులు ఒక ప్రాంతంలోని భూకంపాల కేంద్రాన్ని కూడా అంచనా వేయగలరు. ఈ పద్ధతులలో ముఖ్యమైనవి గటెన్ బర్గ్ ప్రతిపాదించిన పౌనఃపున్య సంబంధ పద్ధతి, గంబెల్స్ గణాంకాల పద్ధతి. భూకంపాలు రావడానికి అవకాశమున్న ప్రాంతాలలో ఉపగ్రహం ఆధారంగా ఏర్పడే భావ ప్రసారాలు కూడా ముఖ్యమైన పాత్ర వహిస్తాయి.

భూమి లోలోపల ఏర్పడే ఒత్తిడుల ఫలితంగా భూకంపాలు ఏర్పడుతాయి.

**వరదలు (Floods) :** భారతదేశంలో మానవులు ప్రకృతిలోని సమతౌల్యాన్ని మార్చడానికి చేస్తున్న ప్రయత్నాల వల్ల వరదలేర్పడుతున్నాయి. ప్రతి ఏడాదీ అస్సాంలో బ్రహ్మపుత్రా నదికి వచ్చే వరదలు ఫలితంగా ఆస్తి, ప్రాణ నష్టంతో బాటు కాజిరంగా నేషనల్ పార్క్‌లోని వన్య ప్రాణులకు కూడా ముప్పు వాటిల్లుతున్నది. అదే విధంగా ఒరిస్సాలోని మహానదికి వచ్చే వరదలు వల్ల కోస్తా ప్రాంత వాసులకు విపత్తు సంభవిస్తున్నది. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలో సంభవించిన వరదలు కూడా ప్రజలను ఎన్నో ఇక్కట్లకు గురి చేసినాయి. వరదల ఫలితంగా ఎక్కువగా నష్టపోయేవారు నదీ తీరాలలో నివసించేవారు.

వరదల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి రెండు మార్గాలున్నాయి. ఇవి. 1) నిర్మితీయ (Structural) కార్యక్రమాలు, 2) నిర్మితీయేతర (Non-Structural) కార్యక్రమాలు. మొదటి కోవకు చెందిన కార్యక్రమాలలో ఆనకట్టలు కట్టడం, మురుగునీటి పారుదల కోసం ఏర్పాటు చేయడం ముఖ్యమైనవి. నిర్మితీయేతర కార్యక్రమాలలో వరద రావడానికి అవకాశమున్న ప్రాంతం నుంచి ప్రజలను మళ్ళించడం ప్రధానమైనది. నదీ తీరాలలో అడవుల పెంపకం ఫలితంగా కూడా వరదలు తగ్గుతాయి.

భారీ వర్షాలు కురవడం వరదలకు కారణం. తుఫానుతో కూడిన భారీ వర్షం కాల పరిమితి, తీవ్రత, అడవుల తీరు, భూగర్భ జలాల స్థాయి, భూమి తీరు మొదలయిన అంశాలన్నీ వరదలకు కారణాలే. మానవ కృతమైన వరదలు మరింత భయానకమైనవి. ఉదాహరణకు సరైన పరిరక్షణ లేని, సక్రమంగా నిర్మించని ఆనకట్టలు తెగడం. వర్షాకాలంలో పరిశ్రమల నుంచి వచ్చే కలుషిత వ్యర్థ జలాలు మానవకృత వరదలను ఏర్పరుస్తాయి.

మానవ కృతమైన విపత్తులైన రోడ్డు, రైలు, విమాన ప్రమాదాలు కూడా ఎందరినో బలి తీసుకుంటాయి. అసమర్థమైన విపత్తు నిర్వహణ ఈ స్థితిని మరింత దయనీయంగా మారుస్తుంది. ప్రజాస్థలాలలో అకస్మాత్తుగా ఏర్పడే అగ్ని ప్రమాదాలు, విష వాయువుల లీకేజి, అంటు వ్యాధుల వ్యాప్తి ప్రజల జీవితాన్ని దుర్భరం చేస్తాయి. ఇటీవలి కాలంలో మన దేశంలో మానవకృత విపత్తులు మరింత హానికరంగా తయారయినాయి.

## 6.4.3. పునరావాస కార్యక్రమాలు (Rehabilitation Programmes) :

సహాయ, పునరాస కార్యక్రమాలలో ప్రభుత్వం పాత్ర పాక్షికంగా సహాయపడుతుంది. ప్రాకృతిక విపత్తులు సంభవించినప్పుడు స్వచ్ఛంద సంస్థలు అందించే సహాయం ఎంతో విలువైంది. ప్రాకృతిక సంక్షోభాలేర్పడినప్పుడు సహాయ పడటంలో రెడ్ క్రాస్ సంస్థ ఒక శతాబ్దికి పైగా ప్రధాన పాత్ర వహిస్తున్నది. ఆహారపు పొట్లాలను అందివ్వడం, దుస్తులు, కంబళ్ళు, మందులు మొదలైన సహాయాన్ని అందివ్వడం ఈ సంస్థ చేపట్టిన కార్యక్రమాలు. సామాజిక విపత్తులకు గురైన వ్యక్తులకు "కేర్" (CARE) సంస్థ కూడా సహాయాన్ని అందిస్తున్నది.

ఎన్నో స్వచ్ఛంద సంస్థలు విపత్తులకు గురైన వారికి, సహాయ పునరావాస సేవలను అందిస్తున్నప్పటికీ, వారి కార్యకర్తలకు శిక్షణ నిచ్చే సౌకర్యాలేవీ అందుబాటులో లేవు. రామకృష్ణ మిషన్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, ఆనంద్ మార్గ్ వంటి సంస్థలు కూడా విపత్తు సంభవించిన వెంటనే సహాయం అందివ్వడానికి ముందుకు వస్తాయి. ఈ సంస్థల కార్యకర్తలు కొంత శిక్షణ పొందినవారు. మన దేశంలో స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విపత్తు యొక్క తక్షణ ప్రభావం తగ్గేటంత వరకూ నిర్వాసితులను ప్రభుత్వం లేదా స్వచ్ఛంద సంస్థలు ఏర్పరచిన రక్షణ శిబిరాలలోకి తరలిస్తారు. ఈ సందర్భంలో నిర్వాసితులు కొన్ని సమస్యలను ఎదుర్కొంటారు. ఈ సమస్యలను తక్షణ ప్రాతిపదికపై ఎదుర్కోవలసిన అవసరం ఉంది. ఇవి. (1) కుటుంబం అదృశ్యమవుతుంది. (2) వ్యక్తులు మానసికమైన షాక్‌కు గురవుతారు. (3) వ్యక్తులకు కావలసిన వారితో సంబంధాలు తెగిపోతాయి. వారిని గుర్తించడం, తిరిగి కలపడం చాలా ముఖ్యమైన అంశాలు. (4) శిబిరంలో ఆరోగ్య, పారిశుధ్య సమస్యలు తలెత్తుతాయి. (5) బాలలను పట్టించుకునేవారెవరు ఉండకపోవడంతో వారు వివిధ రుగ్మతలకు లోనవుతారు. (6) వ్యక్తులకు వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన సరైన సమాచారాన్ని అందించే యంత్రాంగాలేవీ ఉండవు. (7) ప్రథమ చికిత్సా అవసరాలు (8) రక్షణ శిబిరంలోని వంట పనిని సక్రమంగా నిర్వహించాల్సి ఉంటుంది. ఈ సమస్యలను పరిష్కరించడంలో స్త్రీ స్వచ్ఛంద కార్యకర్తలు ప్రధాన పాత్ర వహిస్తారు.

రక్షణ శిబిరం లేదా పునరావాస కేంద్రాన్ని స్థాపించేటప్పుడు ఈ అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి. ఇవి. (1) ప్రదేశం, (2) శిబిరం లే అవుట్, (3) ఆహారపు అవసరాలు, (4) నీటి అవసరాలు, (5) పారిశుధ్యం, (6) రక్షణ, (7) సమాచారం, (8) బాలల సమస్యలు, (9) తప్పిపోయినవారు, దొరికినవారి సమాచారం, ఇతరసేవలు, (10) పనిముట్లు, (11) స్వచ్ఛంద కార్యకర్తల నివాసం, (12) శిబిరం డైరెక్టరు, పరిపాలన.

శిబిరం / పునరావాస కేంద్రం స్థాపించడానికి తగిన ప్రదేశాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యమైన అంశం. ఆ ప్రదేశంలో సరైన నీటి పారుదల, పారిశుధ్య సౌకర్యాలుండాలి. రక్షణ రీత్యా సురక్షితంగా ఉండాలి. టెలిఫోను, వైర్‌లెస్, వంటి సమాచార సౌకర్యాలు, రవాణా సౌకర్యాలు ఉండాలి. శిబిరానికి దగ్గరలో పాఠశాల, పోస్టాఫీసు, పోలీసు స్టేషను, ఆస్పత్రి, మురుగునీటి పారుదల సౌకర్యాలు, బావులు

చెరువు బోరు బావి, మార్కెట్ వంటి సౌకర్యాలుండాలి. నీటి ద్వారా వ్యాప్తి చెందే రుగ్మతలను అరికట్టవలెనంటే వంటపనికి, పాత్రలను శుభ్రపరచడానికి తగిన నీటి సౌకర్యాలుండాలి. మూత్రశాలలు, చెత్త పదార్థాలు పడవేయడానికి కావలసిన సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయాలి.

ప్రాకృతిక విపత్తులేర్పడినప్పుడు శాంతి భద్రతల సమస్యలు కూడా ఏర్పడతాయి. రాత్రి పూట గస్తీ తిరిగే స్వచ్ఛంద కార్యకర్తల దళాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంటుంది. పెట్రోమాక్స్, హరికేన్ లాంతర్ల ద్వారా శిబిరంలో లైటు సౌకర్యాలను ఏర్పరచాలి. వీటితో బాటుగా ఒక సమాచార కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలి.

విపత్తులేర్పడినప్పుడు అందరికన్నా ఎక్కువ కష్టాలను ఎదుర్కొనేవారు బాలలే. స్వచ్ఛంద కార్యకర్తలు వారిని ఆటలనాడించడం, విద్యా సౌకర్యాన్ని ఏర్పరచడం, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం అనే అంశాల పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలి. బాలల మనో విజ్ఞాన శాస్త్రంలో శిక్షణ పొందిన స్వచ్ఛంద కార్యకర్తలను ఈ శిబిరాలలో నియమించాలి.

విపత్తుకు లోనయినవారికి సంబంధించిన వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు వారి సమాచారాన్ని అందించే ఏర్పాటును రక్షణ శిబిరంలో ఏర్పరచాలి. చట్టపరమైన సంక్లిష్టతల నుంచి తప్పించుకోవడానికి ఈ సేవలనందించేవారు స్థానిక పోలీసు యంత్రాంగంతో సమన్వయాన్ని ఏర్పరచుకోవాలి.

రక్షణ, సహాయ కార్యక్రమాల నిర్వహణలో అనుభవమున్న స్వచ్ఛంద కార్యకర్తను శిబిరం పర్యవేక్షకుడుగా నియమించాలి. పక్షపాత వైఖరి లేకుండా శిబిరాన్ని నిర్వహించవలసిన బాధ్యత పర్యవేక్షకుడిదే. విపత్తుకు గురైన వారిని సానుభూతితో చూడటం చాలా అవసరం. క్లిష్టమైన పరిస్థితులలో పర్యవేక్షకుడు సదవగాహనను కల్గి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## 6.4.4. కఠిన పదాలు :

సామాజిక విపత్తు (Social Disaster)

సామాజిక నిర్వాసిత్వం (Social Displacement)

మూల్యాంకన (Evaluation)

పునరావాసం (Rehabilitation)

## 6.4.5. నమూనా ప్రశ్నలు

1. భారతదేశంలో భిక్షుకవృత్తికి కారణాలను పేర్కొని, సమర్థవంతమైన నిరోధ పద్ధతులను సూచించుము
2. వేశ్యావృత్తి అనగానేమి ? సమాజంలో వేశ్యావృత్తికి కారణాలను, ఫలితాలను చర్చింపుము
3. భారతదేశంలో వేశ్యావృత్తిని నిరోధించడానికి సమర్థవంతమైన పద్ధతులను వివరింపుము
4. "మాదక ద్రవ్యాల వ్యసనం ఒక సామాజిక సమస్య". ఈ వాక్యాన్ని బలపరుస్తూ, మాదక ద్రవ్యాల వ్యసనానికి దారి తీసే కారణాలను, ఫలితాలను పేర్కొనుము.
5. వివిధ రకాల సామాజిక విపత్తులను వివరిస్తూ, నిర్వాసితుల స్థితిని పరీక్షింపుము.
6. సామాజిక విపత్తులకు దారితీసే కారణాలను వివరించుము. విపత్తులకు గురైన వారి పునరావాసానికి సమర్థవంతమైన కార్యక్రమాలను సూచించుము.

### 6.4.6. చదువదగిన గ్రంథాలు :


| | | | |
|---|---|---|---|
| 1. | Devasia. L. and Devasia V.V. | : | Female Criminals and Female Victims |
| 2. | Ahuja Ram | : | Crime Against Women |
| 3. | Borland, Marrie | : | Violence in Family |
| 4. | Chapman, J.K. and Gates, M. | : | The Victimisation of Women |
| 5. | Ahuja, Ram | : | Sociology of Youth Sub-Culture |
| 6. | Carey J.L. | : | The College Drug Scene |
| 7. | Merton, R.K. and Nisbert R.A. | : | Contemporary Social Problems |
| 8. | Moorthy, M.V. | : | Beggar Problems in Greater Bombay |
| 9. | Kumarappa, J.M. | : | Our Beggar Problem : How to Tackle it ? |
| 10. | Brij Mohan | : | Indian Social Problems |